ఆశ్చర్య రామాయణము

V

యుద్ధకాండము

లక్కావఝ్ఝల వేంకటకృష్ణశాస్త్రి



తిరుమల తిరుపతి దేవస్థానములు

తిరుపతి

ఆశ్చర్య రామాయణము

యుద్ధకాండము

(ఆంధ్ర తాత్పర్య సహితము)

రామాయణకేసరి, రామాయణతీర్థ

లక్కావఝ్ఝుల వేంకటకృష్ణశాస్త్రి

ప్రచురణ

తిరుమల తిరుపతి దేవస్థానములు, తిరుపతి.

2005

ASCHARYA RAMAYANAMU
Yuddha Kanda

Author
Lakkavajjhala Venkata Krishna Sastry

T.T.D. Religious Publications Series No.682
T.T.D. First Edition : 2005
Copies : 1000

Published by
Sri A.P.V.N. Sharma, I.A.S.,
Executive Officer,
Tirumala Tirupati Devasthanams,
Tirupati - 517 501.

D.T.P. By
Keerthi Offset,
Tirupati.

Printed at :
Nageswara Binding Works,
Kovvur - 534 350.
on behalf of T.T.D.s

ముందు మాట

హైందవ సంస్కృతీ సాహిత్యంలో ఇతిహాస పురాణాల్లో రామాయణ భారత, భాగవతాలు ముఖ్యమైనవి. అందు రామాయణ మెంత మొదటిదో ప్రాచీనమైందో అంతగా మార్గదర్శకమైంది కూడ. మానవజీవితంలో ఆదరింపవలసిన ఆచరింపదగిన అనేక ధర్మాలలో ఉత్తమోత్తమ ధర్మాన్ని నిరూపించింది రామాయణ మొక్కటే. అందుకే రామోవిగ్రహవాన్ ధర్మః అన్నారు పెద్దలు. అట్లే రామునివలె నడుచుకో, రావణునివలె నడుచుకోవద్దు అని కూడా నీతిని బోధించారు మనకు.

కాగా అట్టి రామాయణాన్ని ఆనాటి ఆదికవి వాల్మీకి మొదలు నేటి కవిసమ్రాట్ విశ్వనాథ సత్యనారాయణవరకు అనేకులు అనేక భాషల్లో అనేకకాలాల్లో అనేక పద్య గద్య ద్విపద నాటక యక్షగాన జానపద బుఱ్ఱకథ గేయకథ పాటలు మొదలుగా అనేక ప్రక్రియల్లో రచించిన వారున్నారు. అట్లే సంపూర్ణ కథనేగాక ఆయా ముఖ్య రసవత్తర సన్నివేశాల ప్రధానంగా కూడా రచనలు చేసిన వారున్నారు. ఇంకా రచింపబడవచ్చును కూడా. అంతటి ఆదరణ, మహిమ, అవకాశం వున్న కథాభాగం రామాయణమని చెప్పక తప్పదు. పైగా వుపాసకులకు వుపయోగపడే గాయత్రీ మొదలగు అనేక మంత్రాలలో రామతారకమంత్రంవలె అందివచ్చిన చిన్నమంత్రం మరొక్కటి లేదు. కాబట్టి వాల్మీకి ఆ రామనామ జపంతోనే మునియై రామాయణ రచయిత అంతటివాడు కాగలిగినాడు.

ఇక గ్రంథం రచనమబట్టి ఒక్క సంస్కృతంలోనే సుమారు నలభైవరకు రామాయణాలున్నట్లు తెలుపబడింది. అయితే మూలకథ వొకటే యైనా కొన్ని సన్నివేశాలతో భావాలతో అంతో యింతో భేదాలుండవచ్చుగాక. ప్రధానమైన మూలకథలో ధర్మబోధనలోమాత్రం ఏమాత్రం మార్పు లేకపోవడంతో ఆ అన్ని రామాయణాలూ నేటికీ నిలిచివున్నాయి. లేకుంటే భారతీయ సంస్కృతిలో వాటికి మనుగడయే వుండే అవకాశమే లేదు.


ప్రస్తుతం ఈ ఆశ్చర్య రామాయణ గ్రంథకర్త సంస్కృత భాషాధ్యాపకులేగాక బహుముఖంగా బహుపురాణ శాస్త్ర పండితులు కూడా.

పైగా తనకాలానికే రామాయణ కేసరి, రామాయణ తీర్థ మొదలగు బిరుదాంకితులు **శ్రీమాన్ లక్కావఝ్ఝుల వేంకటకృష్ణశాస్త్రి గారు**, విజయవాడ వాస్తవ్యులు. సరళమైన సంస్కృతభాషలో శ్లోకరూపంగా సుమారు పైచెప్పబడిన నలుబది రామాయణాల సంగ్రహ స్వరూపాన్ని ఆశ్చర్యరామాయణమనే పేరుతో లోకాని కందించి ఎంతో మేలు చేశారు మూలం సంస్కృతంలో వున్నా దానికి తెలుగు వచనంలో తాత్పర్యం కూడా తానే రచించి సాదారణ పాఠకులకుకూడా దీన్ని చదివి ఆనందించడంలో ఎంతో అనుకూల్యం కల్పించారు కాకుంటే ఈ గ్రంథరచనాకాలం బహుశః గడచిన 3వ దశాబ్దం కావడంతో తెలుగు కూడా గ్రాంథికభాషలో సాగింది అయినా అది కూడా సరళంగానే వుందనడంలో సందేహంలేదు. రచయితా పాఠకులూ ఇద్దరూ లాభపడ్డారు. ధన్యులయ్యారు మరి.

ఇక ఈ ముద్రణ ప్రచార విషయంలో రచయితచే యిప్పటికే రెండు మూడు సార్లు ముద్రింపబడి లోకంలో బహుళ ప్రచారంలో వున్న గ్రంథమిది. వారి అనంతరం వారి కుమారులు **లక్కావఝ్ఝుల రామచంద్రరావుగారు** దీని ముద్రణకు తిరుమల తిరుపతి దేవస్థానంవారికి అందజేశారు. రామాయణ ప్రాశస్త్యాన్ని బట్టి దానియొక్క బహుముఖ ప్రయోజనాన్ని ఆదరించి పౌరాణిక గ్రంథంగా దీన్ని ప్రస్తుతం ప్రచురించడం జరిగింది ఈ సంస్థయొక్క దార్మిక ప్రచార ప్రణాళికలో యిది కూడా ఒక భాగమే కాక దీనిని కూడా ప్రజలు ఆదరించి శ్రీ వేంకటేశ్వరస్వామివారి కృపకు పాత్రు లగుదురుగాక యని ఆశిస్తున్నాం.

కార్యనిర్వహణాధికారి
తి.తి. దేవస్థానములు, తిరుపతి.

కృతిసమర్పణము



శ్లో॥ శ్రీభద్రాచలరామచంద్ర! చరణద్వంద్వే త్వదీయే మయా
లక్కావఝ్ఝల కృష్ణనామక భవద్దాసేన సంగుంభితమ్।
భక్త్యాచాంకితరూపతో ఽర్పిత మిదం త్వాశ్చర్య రామాయణం
జీయా దారవిచంద్రతారకమలం మచ్ఛ్రేయసే భూయసే॥

విజ్ఞప్తి

ఓ మహాశయులారా! నే నింతకుఁబూర్వము సుందర కాండాంతము 7 సంపుటములను ముద్రించి ప్రకటింపజేసిన విషయము మీకు విదితమైనదే. ఇపుడు శ్రీ రామచంద్రమూర్తి వానర సైన్యముతో లంకకు బయనమగుట మొదలు పట్టాభిషేకాంత కథాపర్యంతముగ యుద్ధకాండాత్మక మగు నెనిమిదవ సంపుటమును గూడ ముద్రింపించి భక్తజన సమక్షమున సమర్పించి ధన్యుడనైతినని చెప్పుకొనుట కవకాశము సంభవించుటచే గొప్ప సంతసముగా నున్నది. మధ్య మధ్యను, అనివార్యమయిన కారణముల వలనను, కాగితము దుర్లభమగుట వలనను, శరీరము ననారోగ్యముగా నుండుట వలనను, ఈ గ్రంథమును ముద్రించుటలో నాలస్య మయినది. ఈ సంపుటములోఁ గూడఁ బ్రయోజనకరము లయిన యనేక నూతన కథావిశేషములను సమకూర్చి రెండు మూడు శ్లోకములు తప్ప మిగిలిన శ్లోకముల నన్నిటిని స్వయముగ రచించినవానినే చేర్చి యాంధ్ర తాత్పర్యమును గూడ వ్రాసి సులభశైలిచే నాచే రచింపబడిన, ఈ గ్రంథము సహృదయుల కందఱకు నాదరణీయముగా నుండునని యభిప్రాయపడుచుంటిని. ఈ సంపుటమున ముద్రణ ప్రమాదము వలనగాని, నా ప్రమాదమువలన గాని తప్పు లున్నయెడల వానిని సవరించి యీ గ్రంథమును సాంగముగ జదివి సహృదయు లగు వారలు సదభిప్రాయము నిచ్చి నా శ్రమను సఫలము చేయుదురు గాక యని ప్రార్థించుచుంటిని. ఇదియునుంగాక యీ కృతిపోషకులగు వారలకు శ్రీరామచంద్రమూర్తి సకల శ్రేయస్సుల నిచ్చుగాక యని పట్టాభిరామునిఁబ్రార్థించుచు విరమించుచుంటిని.

ఇట్లు గ్రంథరచయిత

లక్కవఝ్ఝుల వేంకట కృష్ణశాస్త్రి.

పండితాభిప్రాయము

మహామహోపాధ్యాయ; కళాప్రపూర్ణ, కవిసార్వభౌమ, ఆంధ్రవ్యాసేత్యాది బిరుదాంచితులును, ఆంధ్రభారతేత్యాది శతాధిక గ్రంథకర్తలును నగు బ్రహ్మశ్రీ **కవిరాజ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారి యభిప్రాయము -**

లోగడ నేనీ యాశ్చర్య రామాయణము నందలి సుందర కాండముం జదివి దానిపై నా యభిప్రాయము నొసంగితిని. ఇప్పుడు యుద్ధకాండము చాలభాగము విని యుంటిని. శ్రీ వేంకటకృష్ణశాస్త్రిగారి కవిత్వము నాతికఠిన మృదు మధుర శైలినుండి సర్వజనానందకరంబగు నని చెప్పుట సర్వజన సమ్మతము. ఇక్కాలమున శాస్త్రిగారింబోలి సంస్కృత కవిత్వము రచించు వారరిదియని ముమ్మాటికిం జెప్పనొప్పు. ఆశ్చర్యరామాయణమం దనేకాశ్చర్యము లుండి పాఠకుల మనంబు లాకర్షించు ననుట సత్యదూరము కాదని విన్నవించుచున్నాను.

రాజమహేంద్రవరము,
23-9-44.

శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి

పండితాశయః

లక్కావఝ్ఝుల మంజువంశతిలకై ర్విశ్వంభరాదైవతైః
శ్రీమద్వేంకట కృష్ణశాస్త్రి విబుధై శ్శ్రీరామ భక్తాగ్రగైః,
నానారామ కథాసుధాబ్ధిమథనా త్పీయూష మత్యూర్జితం
ప్రాదుర్భూతమహోమహోజ్జ్వల మభూ దాశ్చర్యరామాయణమ్.
ఆశ్చర్య భూతస్వకథా ప్రసంగా
దాశ్చర్య రామప్రభూ తత్త్వబోధాత్,
ఆశ్చార్య కృద్భావ పదార్థబంధా

దాశ్చర్య రామాయణకం బభూవ. 2

శ్రీరామచంద్ర పదపంకరుహైకభక్తి
ర్విద్విత్ప్రపూజ్యకవితావనితానురక్తిః
ధర్మైకనిష్ఠిత మతి ర్ధవళాచ కీర్తి
స్సర్వం కవేస్తు రమణీయతరం చరిత్రమ్. 3

గద్యపద్య రచనాసు విదగ్ధో రామకామగవి రాగవిముగ్ధః,
రాజితాఖిలకలో ద్విజరాజః రాజతేఽయ మధికం కవిరాజః. 4

సానందం విరచయ్య పుస్తకమిదం సర్వార్థచింతామణిం
విద్వా న్వేంకట కృష్ణశాస్త్రి కవిరా డ్విద్యోతతాం సర్వశః
ఆశ్చార్యాత్మ సమర్పణేన పఠతా మాశ్చర్యరామాయణ
గ్రంథోఽయం భువి సర్వదా విజయతాం కల్యాణ హేతుస్సతామ్. 5

మూలుపూరు సుబ్రహ్మణ్యం శాస్త్రీ
అనంతవరం
హల్ మకాం, గుడివాడ.

పండితాభిప్రాయము

శ్రీమ త్పరదేవతాయై నమః

శ్రీమద్వేంకట కృష్ణశాస్త్రి రచితం చిత్రాతి చిత్రాంచితం
మార్ద్వీక స్థిరపాక రమ్యమధురం ప్రాంచత్కథా బంధురమ్,
నానాగ్రంథ విశేషభావ కలితం జ్ఞానప్రదం కామ్యదం
సాంద్రం సాంస్కృతికం సదా విజయతా దాశ్చర్యరామాయణమ్

విద్వాన్
భమిడిపాటి అయ్యప్పశాస్త్రి, శతావధాని
రిటైర్డు సీనియర్ పండిట్, బోర్డు హైస్కూలు
(కృష్ణా)

పండితాభిప్రాయము

మ. అనపద్య ప్రతిభా కవిత్వచణ! మీ యాశ్చర్యరామాయణం
బును ప్రత్యక్షర మింపుసొంపెసఁగ, నామూలాగ్రమున్ జూచి, సం
జనితానందము చెందినారము; మహాశ్చర్యంబుగా రాము పా
వనచారిత్ర మనేక చందములచే వర్ధిల్లునాన్ సత్యమౌ. 1

తే. లలితమైన మువ్వంపు గులాబి పూవు
భాతి మృదు పద భావ సంపదలచేత
సహజ సుందరాలంకార సౌకుమారి
తరుణ మొదవిన మీ కవితాకుమారి. 2

ఉ. కావున పండితప్రకర కౌతుకదాయినియై య శేష భా
షా విషయప్రచారముల సల్పుచు, సర్వగృహాంగణంబులన్
భూవలయంబునం దెచట బొల్చు నపూర్వ యశోవిలాసియై
దీవెనపూపు టారతుల దీర్చితి మిట్లు సగౌరవంబుగన్ 3

ఇట్లు కవిజన వినతులు,

కోట సుబ్రహ్మణ్య సోదరకవులు,

అష్టావధానులు, కనిగిరి.

విషయసూచిక

మంగళాశాసనము.

సమాప్తి.

ఆశ్చర్య రామాయణే
యుద్ధ కాండః

ధ్యానశ్లోకాః

శుక్లాంబరధరం విష్ణుం శశివర్ణం చతుర్భుజమ్।
ప్రసన్నవదనం ధ్యాయే త్సర్వవిఘ్నోపశాంతయే॥

సంసారతాప యుక్తానాం జంతూనాం హతచేతసామ్।
శ్రీమద్రామాయణాఖ్యాన పీయూషం భేషజం స్మృతమ్॥

కూజంతం రామరామేతి మధురం మధురాక్షరమ్।
ఆరుహ్య కవితాశాఖాం వందే వాల్మీకి కోకిలమ్॥

మనోజవం మారుత తుల్యవేగం
జితేంద్రియం బుద్ధిమతాం వరిష్ఠమ్।
వాతాత్మజం వానరయూథ ముఖ్యం
శ్రీరామదూతం శిరసా నమామి॥

శ్రీరాఘవం దశరథాత్మజ మప్రమేయం
సీతాపతిం రఘుకులాన్వయ రత్నదీపమ్।
ఆజానుబాహు మరవిందదళాయతాక్షం
రామం నిశాచర వినాశకరం నమామి॥

మాతా రామో మత్పితా రామభద్రో
భ్రాతా రామో మత్సఖా రాఘవేశః।
సర్వస్వం మే రామచంద్రో దయాళు
ర్నాన్యం దైవం నైవ జానే న జానే॥

శ్రీరామచంద్ర శ్రితపారిజాత
స్సమస్తకల్యాణ గుణాభిరామః।
సీతాముఖాంభోరుహ చంచరీకో
నిరంతరం మంగళ మాతనోతు॥

శ్రీరామచంద్ర పరబ్రహ్మణే నమః

ఆశ్చర్యరామాయణే

యుద్ధకాండః ప్రథమస్సర్గః

యుద్ధకాండమున మొదటిసర్గ

శ్రీభద్రాచలరామచంద్ర మఖిలాభీష్టార్థసంధాయకం
సీతాలక్ష్మణసంయుతం హనుమతా త్వానమ్య సంసేవితమ్
ప్రాచార్యాదిపరంపరా మృపి విలోక్యానేకకోశా నహం
కుర్వే సంప్రతి యుద్ధకాండ మతులం త్వాశ్చర్య రామాయణే. 1

సీతాలక్ష్మణులతో గూడ హనుమంతునిచే సేవింపబడుచు భక్తులు కోరిన కోర్కెల నొసంగు శ్రీరామచంద్రమూర్తిని నమస్కరించి పిమ్మట శ్రీమద్రామాయణ గురుపరంపరను వాల్మీకి, వశిష్ఠ, విశ్వామిత్రాది రచయితలను నమస్కరించి యనేక రామాయణములను పరిశీలించి నేనిప్పు డీయాశ్చర్య రామాయణమున యుద్ధకాండమును నిరుపమానముగా రచించుచున్నాను.

జానక్యా ప్రహితం పురా పవనజే నాత్మార్థ మత్యుత్తమం
చూడారత్మ మథో నిజే కరతలే నిక్షిప్య రామప్రభౌ,
పశ్యత్యేవ సముత్పపాత గగనం తద్దివ్యరత్నం కరా
ద్దివ్యం రూప మథాఽశ్రితా నిజపదం *ప్రాపాంగనా రూపిణీ. 2

---

*అంగనారూపిణీతి:- చూడామణి సంబంధినీ పౌరాణికీ కథేయ మత్రానుసంధేయా. పురా రత్నమాలా నామ కాచన వైకుంఠే విష్టరశ్రవసో దాసీ స్థితా. స్వనియుక్త కార్యాకరణేన తస్యా మతిక్రుద్ధో భగవా నేకదా త్వం శిలారూపిణీ భవేత్యశపత్. సాచ తతః శ్రీహరిం శాపావధిం ప్రార్థయతిస్మ. స చ తామేవ మనుజగ్రావా. శ్రీరామావతారకాలే పునస్త్వం మమ ప్రేమపాత్రభూతా భవిష్యసీతి. సా చ తతో మనుష్యలోకే భూగర్భే మణిరూపేణ పపాత. సాచ క్రమా ద్గంగాగర్భతలం ప్రవిశ్య చిరం స్థితా.• అథ కదాచన మత్స్యజీవీ స్వీయజాలం గంగాంభసి ప్రసారయతిస్మ. తద్రత్నంచ తస్మిన్విలగ్న మభూత్. తత స్సోప్యనర్ఘ మిదమితి విజ్ఞాయ రాజ్ఞే జనకాయ పారితోషికతయా దదౌ. అథ తేన తస్మి న్రత్నపరీక్షకాణాం సందర్శితే తే చ తస్యామూల్యతా మూచుః, తతో రాజా మత్స్యజీవినే తత్సదృశం పారితోషికం వితీర్య తత్స్వకన్యాశిరసి శిరోరత్న భూతం కారయామాస. తదేవాద్య భూమిజా రామచంద్రాయ ప్రత్యయార్థం హనుమతా ప్రేషయామాస. రామచంద్రేఽప్యధునా తన్నిజకరే విన్యస్య ప్రేమ్ణా సతి పరిశీలయతి తద్దివ్యాంగనారూపేణ పరిణతం, సాచ తత స్స్వామికటాక్షపాత్ర భూతా రామనామకృతవతీ నిజపద మగా దితి.

ఇంతకు ముందు సీతాదేవి హనుమంతునిచే తనకంపిన సాటిలేని శిరోరత్నమును శ్రీరామచంద్రప్రభువు చేతిలో నుంచుకొని చూచుచుండగనే యారత్న మాకసమున కెగిరి దివ్యరూపము గల స్త్రీ రూపమును నొంది తనస్థానమును జేరెను.

పశ్చాన్మారుతనందనో ఽంబునిధి మప్యుత్తీర్య గోష్పాదవ
ద్దృష్ట్వా భూమిసుతా మశోకవనికాం భఙ్క్త్వాచ లంకాపురీం,
దగ్ధ్వా స్వాంతిక మాగతో ఽవనిసుతా క్షేమం త్వవాదీచ్చయ
*స్తోతుం తం మనసాన్వితో రవిసుతం ప్రత్యాహ రామస్తతః. 3

ఏ హనుమంతుడు గోష్పాదమునువలె సముద్రమును దాటి సీతా దేవినిఁ జూచి యశోకవనమును భంగపఱిచి లంకను దహించి తన యొద్ద కేతెంచి సీతాదేవియొక్క కుశలవార్తనుఁ దెల్పెనో, యా భృత్యాగ్రణి యగు నాంజనేయుని నుతింపఁ దలచి శ్రీరామచంద్రమూర్తి పిదప సుగ్రీవునితో నిట్లు పల్కెను.

ఈ చూడామణి వృత్తాంతము బృహన్నారదీయ పురాణమున నిట్లున్నది. పూర్వము రత్నమాల యను దాసి వైకుంఠమున విష్ణుమూర్తి వారికి దాస్యము చేయుచుండెను. ఆమె యొకప్పుడు తన కాజ్ఞాపించిన పనిచేయకునికి కోపించి శిలవు కమ్మని భగవంతుడు శపింపగా, శాపాంతము నామె ప్రార్థించెను. అప్పుడు విష్ణుమూర్తి కనికరించి దాని కిట్లానతిచ్చెను. నేను శ్రీరాముడనై యవతరించినప్పుడు తిరిగి నాకు ప్రేమాస్పదురాలవు కాగలవని చెప్పెను. పిమ్మట నా దాసి మనుష్యలోకమున భూగర్భమున మణిరూపిణియై పడి క్రమముగా గంగాజలమధ్యమును బ్రవేశించి చాలకాల ముండెను. తరువాత నొకప్పుడు చేపలబట్టుటకై మత్స్యజీవి పల్లెవాడు వలను వేయగా నామణి వలలో పడెను. పిమ్మట నతడు దానినింజూచి విలువకల మణి యని తెలిసికొని జనకమహారాజున కామణిని బహుమానముగా నిచ్చెను. పిమ్మట జనకుడు రత్న పరీక్షకులకు జూపింప నీరత్న మమూల్యమని తెల్ప; దానికి వగు బహుమాన మామత్స్యజీవి కొసంగి పంపి, యారత్నమును తన కన్యారత్నమగు సీతాదేవికి శిరో రత్నముగ జేసెను. ఇప్పుడు దానినే సీతాదేవి హనుమంతునిచే నమ్మకము నిమిత్తమై శ్రీరామచందమూర్తి వారి కంపెను. దానినిపుడు ప్రేమచే చేతిలో నుంచికొని పరిశీలించు చుండగా నది దివ్యాంగనారూపమును దాల్చి శ్రీరామచంద్రమూర్తి వారికటాక్షమునకుం బాత్రమై శ్రీ రామనామమును జేసికొనుచు తన స్థానమున కేగెను

*స్తోతుం త మితి "ప్రత్యక్షే గురవస్స్తుత్యాః పరోక్షే మిత్రబాంధవా, కర్మాంతే దాసభృత్యాశ్చ, న కదాచన పుత్రకా" ఇతి వచనా ద్ధనుమత స్సకాశా త్సీతాప్రవృత్తిం నిశమ్య కృతకార్యే భృత్యే స్వామిన ఉచితాం వృత్తిం లోకేభ్య ఉపదేష్టు మేవ పౌనఃపున్యేన హనుమంత మస్తౌషీ ద్రామ ఇతి వేద్యమ్.

*శ్రీరాముడు హనుమంతుని నుతింపవచ్చునా? యని సందేహ ముండవచ్చు కాని నుతింపవచ్చు నని ఈ కారిక వలన గన్పడును. ఎట్లన, "ప్రత్యక్షమున గురువులను, పరోక్షమున మిత్రులను, బంధువులను, తాను చెప్పినపని చేసినే పిమ్మట దాసులను భృత్యులను, నుతింపవచ్చును. కాని పుత్రుల నెప్పుడు నుతింపఁగూడ"దని యభియుక్త వచనము. కనుక శ్రీరామచంద్రమూర్తి కార్యాంతమున హనుమంతుని నుతించుట సమంజసమే యని తెలియదగును.

సుగ్రీవాద్య కృతం సమీరణసుతే నానేన కార్యంతు య
*న్నోశక్యం మనసాऽపి కర్తుమవనావ్యేన నో ద్యా పరః,
లంకాం రావణపాలితాం తు నగరీం కోను ప్రవిష్టః పున
ర్జీవన్ కోను వినిష్క్రమే ద్వద సమో నా స్త్యస్య లోకత్రయే. 4

ఓ సుగ్రీవా! యిప్పు డీ యాంజనేయుడు చేసిన కార్యమును పృథివిలో మఱొక్కడు మనస్సుచే గూడ చేయజాలడు కదా! ఇందుకు సందేహము లేదు. ఏమన, రావణుడు పాలించు లంకాపురము నెవ్వడు సాహసించి ప్రవేశింపగలడు? ప్రవేశించుగాక, ఎవ్వడు బ్రదికి బయటికి తిరిగి రాగలడు? చెప్పుము. ముల్లోకములలో నితనికి సాటియగువాడు లేడు.

*నూనం కార్యకృతా సమీకరణం కృతే నాలం భవాం స్తోషితః
కించానేన సలక్ష్మణోऽహమపి **మద్వంశోऽపి సంరక్షితః,
కిం త్వేవం ప్రియవక్తు రస్య సదృశం నోయత్కరో మ్యద్య త
న్నూనం తస్య ఋణీ భవా మ్యహ మితి ప్రాప్నోమి తాపం ముహుః. 5

*నోశక్యం మనసేతి, తస్యాయమాశయః. ప్రథమం సాగర ఏవ న హి తర్తుం శక్యః, తీర్త్వాపి లంకా న ప్రవేష్టుం, ప్రవిశ్యాపి న ధర్షయితుం, ధర్షయిత్వాపి న తతో నిర్గంతు మితి భావః కించ లోకే స్వామినియుక్తకార్యకరణ మేవ భృత్యస్య దుర్లభం ప్రకృతే న హి కేవలం స్వామియుక్త కార్యకరణేన భృత్యకార్యం నిర్వ్యూఢ మనేన. కిం త్వనియుక్త ప్రకృత కార్యానుకూల కరణేనాపీతరదుష్కరం కార్యం హనుమతా కృతమితి తథోక్తమితి వేద్యమ్. అనేన హనుమతస్సూత్తమత్వ ముక్తం భవతి. యస్తుస్వామినయుక్త మేవ న కరోతి సోऽధమ ఇతి. స్వామిని యుక్త కార్యమాత్రానుష్ఠాతా మధ్యమ ఇతి. స్వామ్యనియుక్త ప్రకృత కార్యానుకూల కార్యాంతరానుష్ఠాతా తూత్తమ ఇతి శ్రవణా దితి.

మఱొక్కనికి మనస్సుచేగూడ చేయ సాధ్యము కాదనుచోట భావ మేమనగా మొదట సముద్రమే దాట నలవికానిది. సముద్రమును దాటినను లంకను ప్రవేశించుటకు సాధ్యమా? ప్రవేశించినను గెలువ సాధ్యమా? గెలిచినను నచ్చటినుండి బ్రతికి బయటపడ సాధ్యమా? అని భావము మఱియు లోకములో భృత్యుడు ప్రభువు చెప్పిన పనినే చేయడు. ప్రస్తుతమున హనుమంతుడు ప్రభువు చెప్పిన పని మాత్రము చేసి యూరుకొనలేదు. చెప్పనిదైనను ప్రస్తుతోప యుక్తము నితరులకు జేయ నశక్యము నగు కార్యాంతరమును జేసెను. కాన నిత డుత్తము డన దగును ప్రభువు చెప్పినపని కూడ చేయనివా డధముడు. చెప్పిన పని మాత్రము చేయువాడు మధ్యముడు చెప్పిన పని జేసి తదనుకూలనుగు మఱొక్క పనికూడ సాధించుకొని వచ్చిన భృత్యు డుత్తముడు కదా? అని భావము.

**మద్వంశోऽపి సంరక్షిత ఇతి-అస్యాయమాశయః యది. హనుమతా సీతా న దృశ్యేత, తదాऽహం తావ దాత్మానం జహ్యాం, తతో మద్వియోగ మసహమానా లక్ష్మణాదయోపి తథా కుర్యుః, తతో వైదేహీదర్శనే నానే నాత్మహననరూపాదధర్మా త్సర్వేऽపి వయం సంరక్షితా ఇతి భావః

ఓ సుగ్రీవుడా! నీవు చెప్పినపని నెఱవేర్చి హనుమంతుడు నిన్ను సంతోషపెట్టుటయే కాక నన్ను, లక్ష్మణుని, నా వంశమును సంరక్షించెను, ఇట్టి ప్రియవాదియగు నితనికి నేనేమిచ్చినను సరిపోదు. కాన నిశ్చయముగా నితనికి నేను ఋణస్థుడ నైతినని మాటి మాటికి పరితాప పడుచున్నాను.

ఇత్యుక్త్వా పునరేవ మాహ రవిజం ధ్యాత్వా క్షణం రాఘవో
నూనం సుష్ఠు కృతం సమీరతనయేనైతేన తుష్టో ఽభవమ్,
కిం త్వేవం శుచ మాప్తవా నహ మలం భూయో ఽంబుధే ర్దుస్తరం
పారం దక్షిణ మద్య వానరచమూః ప్రాప్తా కథం స్యాదితి. 6

ఇట్లు చెప్పి శ్రీరామచంద్రమూర్తి యొకక్షణ మాలోచించి సుగ్రీవునితో మరల నిట్లనియెను. మన హనుమంతుడు నిశ్చయముగా చాల మంచిపని చేసెను. దీనికి నేను సంతసించితిని కాని, మన వానర సైన్యము దుస్తరమైన సముద్రమును దాటి దక్షిణతీరమున జేరుటెట్లని తిరిగి చాల దుఃఖించుచుంటిని.

తచ్ఛ్రుత్వా ఽ ఽహ రఘూత్తమం రవిసుత శ్శోకాపనోదం వచః
కింను త్వం పరితాప మేషి భగవ న్నృద్ధః ప్రకృత్యా యథా,
మైవం భూస్త్వ్ జ తాప మాశు భువనే మైత్రీం కృతఘ్నో యథా
నోపశ్యామి శుచః పదం రఘుపతే! *విజ్ఞాతవార్తస్య తే. 7

ఆ వాక్యమును విని సుగ్రీవుడు దుఃఖమునుఁబోగొట్టువాక్యము నిటుల బల్కెను. శ్రీరామచంద్రా! నీవు భగవంతుడవయ్యు ప్రాకృత పురుషునివలెఁ బరితాపపడెదవేమి? కృతఘ్నుడు మైత్రిని విడిచినట్లు నీవు పరితాపమును వేగముగా విడువుము. శ్రీరామా! సీతాదేవి *కుశల వార్త తెలిసిన పిమ్మట కూడ దుఃఖమేల? యని యోదార్చెను.

నా వంశమును గూడ రక్షించె ననుట కిది యభిప్రాయము-హనుమంతుడు సీతను గాంచనిచో నేను ప్రాణములను విడువవలసివచ్చెడిది. నన్ను నెడబాసి యుండలేక లక్ష్మణాదులును నట్లే ప్రాణములను బాసిన వారయ్యెడివారు కదా. హనుమంతుడు సీతను గాంచి తత్కుశలవార్తను మాకు చెప్పి యోదార్చి మేమందరము నాత్మహత్యను గావించుకొనకుండ నుండునట్లు చేసెనని భావము.

*విజ్ఞాతవార్తస్యేతి అయమాశయః *ఏతావత్పర్యంతం సీతానుపలంభరూపనిమిత్తాశుగాసీత్. ఇదానీం తు తద్వార్తోపలంభా చ్ఛుచో నిమిత్తం నా స్తీతి భావః.

* కుశలవార్త తెలిసినపిమ్మటకూడ దుఃఖింపవలసిన కారణము కనుపించ దనుచోట భావమేమనగా. ఇదివరకు సీత యెచ్చట నున్న వృత్తాంతము తెలియలేదు గనుక దుఃఖ మనివార్యము. ఇప్పుడు తెలిసినది గనుక దుఃఖింపఁగారణము లేదని భావము.

నూనం త్వద్గుణచింతనేఽ పి న చ తే శోకావకాశో ధ్రువం
భావిజ్ఞానయుతోఽ సి నీతివిదసి ప్రాజ్ఞోఽ సి రామప్రభో,
ఉత్సాహస్య వినాశినీం త్యజ మతిం యోగీ కుబుద్ధిం యథా
సంతార్యాబ్ధి మిమాం చమూం రిపుపురం ప్రావేశయేయం ధ్రువం. 8

రామచంద్రా! నీ సద్గుణములబట్టి విచారించినను నీకు దుఃఖింపఁ బనిలేదు. నిశ్చయము. రాబోవు విషయముల నెఱుంగుదువు. నీతి నెఱుంగుదువు. ప్రాజ్ఞుడవు. యోగి దుర్బుద్ధిని విడిచినట్లు నీవుగూడ నుత్సాహనాశకరమగు దుఃఖమును విడువుము. నే నీ వానర సైన్యమును సముద్రమును దాటించి శత్రుపురమున (లంకను) ప్రవేశ పెట్టెదను; నిశ్చయము.

తతో రిపుజయం చాపి కారయిత్వా మహీసుతామ్,
ఆనయిష్యామ్యహం నూనం త్యజ తాపం మహామతే. 9

పిమ్మట శత్రువులనుగూడ జయించి భూపుత్రిని నేను తీసికొని వచ్చెదను. నిశ్చయము. ఇంక తాపమేల? విడువుము.

కించేదం శృణు రామచంద్ర! నితరా ముత్సాహహీనస్య వై
సర్వార్థా విలయం ప్రయాంతి బహవోఽ నర్థాస్సమేయుర్విభో
సర్వేఽమీ కపయ స్త్వదర్థ మనలం చాపి ప్రవేష్టుం ధ్రువమ్
సోత్సాహాస్త దలం శుచా రిపుజయే యత్నస్తు కార్య స్త్వయా. 10

రామచంద్రా! మఱొక్కమాట వినుము, ఉత్సాహము లేనివానికి అన్ని పనులును చెడిపోవుటయేకాక యనర్థములు కూడ సంభవించును. ఈ వానరు లందఱును నన్ను సంతోషపెట్టుటకై యవసరమైనచో నగ్నిలో దుముకుటకు సైతముత్సాహము కల్గియున్నారు నిశ్చయము. కాన దుఃఖమేల? ఊరడిల్లి శత్రుజయమునకై యత్నింపుము.

సేతుబంధోఽ ధునా కార్య స్తత్కృతౌ నగరీ రిపోః,
దృష్టా భవే త్పురే దృష్టే హతం విద్ధి దశాననమ్. 11

ముందు సేతునిర్మాణము చేసినచో సముద్రమును దాటి శత్రునగరమును గాంచవచ్చును. లంకను జూడగల్గితిమేని రావణుని సంహరించినట్లే యని భావింపుము.

సేతుబంధ మకృత్వాబ్ధౌ సురైర్వాపి రఘూత్తమ!
న హి సమ్మర్దితుం శక్యా రావణస్య పురీ ధ్రువమ్. 12

సేతువును నిర్మించనిచో దేవతలకైనను లంకాపురిని జయింప నలవి కాదు; నిశ్చయము.

శ్రీరామాంబునిధౌ తు సేతుకరణే సైన్యం కపీనాం ద్రుతం
తీర్ణం స్యాదసురేశ సైన్యవిహితప్రత్యూహకే సత్యపి,
సర్వేఽమీ కపయో మహాబలయుతా శ్శౌర్యప్రధానా స్తతో
లంకా మానయితుం క్షమా దశముఖాద్యైస్సాక ముత్పాట్యతామ్. 13

ఓ శ్రీరామచంద్రా! సముద్రముపైన సేతువు గట్టినచో, వానర సైన్యము మార్గమున రాక్షసు లెన్ని విఘ్నము లొనర్చినను శీఘ్రముగా దాటగలదు. ఈ వానరు లందఱును శౌర్యవంతులు, మహాబలులును గాన రావణాదులతో గూడ లంకను బెకలించి తీసికొని కూడ రాగలరు.

తస్మా దంబుధిలంఘనస్య తు భవా నాలోచయే త్సాధనం
పశ్చా త్పాదపవృష్టిభిస్తు కపయో విధ్వంసిష్యం త్యరీన్,
ఉక్త్వా కిం బహుధా భవాన్రఘుపతే! నూనం జయీ స్యాత్తథా
పశ్యామ్యద్య నిమిత్తజాలమపి మే స్వాంతం ప్రహృష్టం స్థితమ్. 14

కనుక నీవు సముద్రమును దాటుటకు సాధన మాలోచింపుము. పిమ్మట మనవానరులు వృక్షములతో శత్రువుల నశింపజేతురు, వేయి మాటలేల. ఇట్లు గావించినచో నీవు తప్పక జయము గాంతువు. ఇప్పుడు మనకు జయించు శుభశకునములు గన్పట్టుచున్నవి, నా మనస్సు సంతోషము కల్గియున్నది. ఇదికూడ శుభ శకునమే.

సుగ్రీవస్య వచో నిశమ్య తు తతో రామోఽవద న్మారుతిం
వార్ధేర్లంఘన మాంజనేయ! తపసా తచ్ఛోషణే నాథ వా,
తద్బంధేన చ కర్తు మస్మ్యహ మలం శక్తో న హీ ద్వాపరో
లంకాయాం కతి సంతి దుర్గపరిఘప్రాకారముఖ్యా వద. 15

శ్రీరామచంద్రమూర్తి సుగ్రీవుని వాక్యమును విని తరువాత హనుమంతునితో నిట్లు పలికెను, హనుమంతా! యీ సముద్రమును తపో బలముచేగాని, లేక దానిని నా బాణములచే నింకింపజేసిగాని, లేక సేతువు కట్టిగాని దాటగలను. సందేహము లేదు. నీవు లంకను చూచివచ్చితివి కదా. ఆచట దుర్గము లెన్ని యున్నవో, అగడ్త లెన్ని కలవో, ప్రాకారము లెన్ని కలవో చెప్పుము.

కించ రాక్షససైన్యస్య పరిమాణం చ రక్షసామ్,
సదనాని తథా ద్వారసంఖ్యాం గుప్తిక్రియాం వద. 16

మఱియు రాక్షస సైన్యమెంత? రాక్షసుల గృహము లెన్ని? వాటికి రక్షణ పద్ధతి యెట్లు చేసినారు? చెప్పుము.

కించ లంకాసమృద్ధిం చ విభాగం తద్బలస్య చ,
చతురంగవినిర్దేశం తత్త్వతో మే భవాన్ వదేత్. 17

ఓ హనుమంతుడా! లంకలో నైశ్వర్యవిశేషము లేవో, రాక్షస సైన్యము నెట్లు విభాగించిరో, చతురంగబలములో నేనుగు లెన్నియో, గుఱ్ఱము లెన్నియో, రథము లెన్నియో, కాల్బలము లెన్నియో నీవు యథార్థము చెప్పవలసినది.

ఇత్యుక్తః పవనాత్మజో రఘుపతిం ప్రత్యాహ చైవం తతో
లంకా హృష్టజనా ప్రమత్తగజయుక్పూర్ణా రథై ర్వాజిభిః,
దుర్గమ్యా చ పరైస్తు తత్ర విపులద్వారాణి చత్వారి వై
తత్రేషూపలయంత్రసాధనచయ స్సంస్థో మహాన్రాఘవ! 18

శ్రీరామచంద్రమూర్తి యిట్లడుగగా హనుమంతు డీరీతిని చెప్పఁ దొడంగెను. లంకలో నందఱు సంతోషముతో గూడినవారలై యున్నారు. లంకాపురి రథములతో, గుఱ్ఱములతో నిండియున్నది. ఆచట శత్రువులు చొరలేరు. నాలుగు పెద్ద ద్వారములు నలు దిక్కుల సింహద్వారములుగా నచట నున్నవి. అచట విరోధులను జంపు బాణములు మొదలగు యుద్ధసాధనములు గల యంత్రము లెన్నెన్నియో పెద్దపెద్దవి యున్నవి.

ఆగచ్ఛేద్యది శత్రుసైన్య మసురై ర్యంత్రైస్తు తద్ధన్యతే
ద్వారేష్వప్యధికం కృతా బహుశతఘ్న్యోఽప్యాశరాణాంగణైః,
ప్రాకారోఽపి మహాన్ సువర్ణరచితో రత్నాంచితావాంతర
స్తత్రాగాధతమాః స్థితాశ్చ పరిఘా గ్రాహాదిస్సంయుతాః. 19

శత్రుసైన్య మచటి కేతెంచినచో నచ్చటి రాక్షసు లాయంత్రములతో జంపుదురు. ద్వారములలో ననేకముగా మరఫిరంగుల నమర్చి యుంచిరి. మధ్యమధ్య రత్నములు కూర్చిన బంగారపు ప్రాకారము. కాన కోటగోడకూడ భేదింప శక్యము కానిది. ఇదియునుంగాక అచ్చట పట్టణము చుట్టు

భయంకరమైన మొసళ్ళు మున్నగు జల జంతువులతో నిండియున్న లోతైన యగడ్తలు గలవు.

తత్ర ద్వారసమీప ఏవ బహవో౽తిష్ఠన్ దృఢా స్స్ర క్రమా
స్త్రాయన్తే రిపుసైనికాగమవిధౌ యంత్రైః పురీం తే౽భితః,
తేష్వేకో బలవాన్ దృఢశ్చ నితరాం తేషూత్తరద్వారగ
స్సో౽ కంప్యశ్చ తతో బభూవ నిఖిలే ష్వన్యై ర్ధ్రువం రాఘవ! 20

ఆ నలుదిక్కులనున్న సింహద్వారముల దగ్గర నభేద్యమైన వంతెనలు, అగడ్తలు దాటుటకు యంత్రములతో గట్టిరి. శత్రుసైన్యము లా మార్గమున వచ్చినచో రాక్షసులు యంత్రములతో లంకను గాపాడుచుందురు. వంతెనలు తలుపులవలె నడ్డుపడును. అనగా యంత్రముల మరలు త్రిప్పినచో సింహద్వారము కప్పబడిపోవును. ఉత్తరద్వారమునందున్న వంతెన చాల బలము కలది. ఎవ్వరును దానిని (యంత్రపు వంతెనను) గదలింపలేరు.

లంకాయాం తు చతుర్విధోత్తమ మహాదుర్గాణి సంతి క్రమా
న్నాథైకం జలదుర్గమన్య దవస ద్గ్రావేయ మన్య ద్వనమ్,
అన్య త్కృత్రిమ మద్రిశృంగవసతీ లంకాపురీ శోభతే
నానాయంత్రశతఘ్ని కాశ్చ పరిఘా స్సంశోభయన్తిస్మ తామ్. 21

ఇంక లంకామాహాత్మ్యము చెప్పెదను వినుము, ఆ లంకలో వరుసగా నాలుగుదుర్గములు కలవు. 1 జలదుర్గము, రెండవది రాళ్లతో గట్టబడిన కృత్రిమ దుర్గము, మూడవది వనదుర్గము, నాల్గవది పర్వత దుర్గము. లంక పర్వతశిఖరములమీద నున్నది. యంత్రములు, ఫిరంగులు, అగడ్తలు మొదలగునవి ధాటుటెట్లు ? ఇంక సైన్యముల గూర్చి చెప్పెదను.

పూర్వద్వారతలే౽యుతం స్థిత మభూ త్తద్రక్షసాం దక్షిణం
ద్వారం వై నియుతాధికాశరవరా రక్షన్తి సాస్త్రాయుధాః,
ద్వారం తు ప్రయుతం నిశాచరవరా రక్షం త్యలం పశ్చిమం
రక్షో న్యర్బుద మత్ర పాతి సతతం ద్వారం తథైవోత్తరమ్. 22

తూర్పు ద్వారమును పదివేలమంది రాక్షసులును, దక్షిణద్వారమును శస్త్రాస్త్రములతో గూడిన లక్ష రాక్షసులును, పశ్చిమద్వారమును పదిలక్షలమంది

రాక్షసులును, ఉత్తరద్వారమును కోట్లకొలది రాక్షసులును గాపాడుచున్నారు. కాన దుర్గములు దాటినను ద్వారముల దాటి లోపలికిఁ బ్రవేశించుట కష్టము.

మధ్యస్కంధ ముపాశ్రితా ఽ ఽ శరచమూస్సంపూర్ణకోటిః స్థితా
భగ్నా రాఘవ! సంక్రమా అపి మయా తత్రోత్తమాః కేచన,
ప్రాకారా స్త్వవసాదితాశ్చ పరిఘా స్సంపూరితా స్సర్వతో
దగ్ధా తన్నగరీ బలం చ గమితం నాశం మయార్ధాధికమ్. 23

లంక మధ్యభాగమున సంపూర్ణముగ కోటి సంఖ్యగల రాక్షసు లున్నారు. ఈ లంకాపురము మొదట చూచినప్పు డిట్లుండెను. కాని దీనిని నెట్లు జయించగలమని భయపడకుము. నేను పెద్ద పెద్ద వంతెనలు పడగొట్టియు, ప్రాకారములను విరుగగొట్టియు, నగడ్తలను బూడ్చియు, లంకను దగులబెట్టియు, నందున్న సైన్యములో సగము పైగా సైన్యమును నశింపజేసి వచ్చితిని.

యేన కేనా ప్యుపాయేన తరేమ యది వారిధిమ్,
లంకా వినాశితైవ స్యా ద్వానరైరితి వేద్యతామ్. 24

లంక యెట్లయిన నుండుగాక! ఏ యుపాయముచేనైన సముద్రమును దాటితిమేని మన వానరులచే లంక నశింపచేయబడగలదని తలంపుము.

మైందో ఽ హం ద్వివిదశ్చ వాలితనయో నీలో నళో జాంబవా
న్విక్రాంతః పనసశ్చ వారిధి మలం సంప్లావ్య లంకాపురీమ్,
గత్వా తా మచల ప్రతోరణయుతాం ప్రాకారజాలాన్వితాం
నూనం నాశయితుం క్షమా స్తవ బలే నాన్యేన చాలం విభో! 25

ఓ రామచంద్రప్రభూ! వానరసేన యంతయు బోవలసిన పనిలేదు. మైందుడు, ద్వివిదుడు, నంగదుడు, నీలుడు, జాంబవంతుడు, పనసుడు, నలుడు నేను గలిసి సముద్రమును దాటి యాలంకాపురిని ప్రాకారములతో, పురద్వారములతోగూడఁ బడగొట్టి నాశనముచేసి రాగలము. ఇంక నీ బలముగాని తక్కిన వానరసైన్యముయొక్క సాహాయ్యముగాని యపేక్షించము, కాన మమ్ములను బంపినఁ జాలును.

మధ్యే కపీనాం తు సుసారభూతాన్
కుర్వంతు చైనం త్వితి రామచంద్ర!
క్షిప్రం సమాజ్ఞాపయ సన్ముహూర్తే
ప్రస్థాన మప్యా శ్వభిరోచయ త్వమ్. 26

ఓ రామచంద్రా! ఈ వానరులలో బలవంతు లెవరో నిర్ణయించి వారిని శీఘ్రముగా మంచి ముహూర్తమున బ్రయాణమున కాయత్తము కండని యాజ్ఞాపింతువుగాక.

ఏవం తేన సమీరితో రఘుపతి స్సంచింత్య సూర్యాత్మజం
ప్రాహాస్మిన్ విజయే ముహూర్తసమయే యానే జయస్సంభవేత్,
ప్రస్థానం త్వభిరోచయేఽ హ మధునా మధ్యంగతే భాస్కరే
హృత్వా భూమిసుతాం క్వ యాస్యతి దశగ్రీవోఽపి జీవన్నసౌ. 27

ఈ తీరుగా హనుమంతుని పల్కులు విని రామచంద్రమూర్తి యాలోచించి సుగ్రీవునితో నిట్లనెను. సుగ్రీవా! ఈ విజయ ముహూర్తమున ప్రయాణమైనచో దప్పక మనకు విజయము కలుగును. ఇప్పుడు సూర్యు డాకాశమధ్యమున నున్నాడు. అభిజిన్ముహూర్తము. కాన ప్రయాణమున కాయత్తపడుచుంటిని. రావణుడు సీతాదేవి నెత్తుకొని పోయి బ్రతికి యెక్కడికి పోగలడు? అని మఱియు నిట్లనెను.

పీత్వా దుర్విష మాతురాఽమృతమథస్స్పృష్ట్వేవ సా జానకీ
ప్రస్థానం మమ వై నిశమ్యతు గతా స్యా జ్జీవితాశాం పునః,
యానేవాద్య వినా విచారవికలేష్వస్మాసు సా జీవితే
నైరాశ్యం తు గతా భవిష్యతి తత స్సంచోదయేత్త్వాం చమూమ్. 28

సుగ్రీవా! నా విరహతాపార్తయగు జానకి నా ప్రయాణ వార్తను విన్నచో, విషపానముచే మూర్ఛితురా లయిన దాని కమృతస్పర్శమైన చందమున మరల బ్రదుకునం దాశ కలదగును. మనము ప్రయాణము చేయక యిప్పు డిక్కడనే విచారించుచు నుందుమేని యా సీత బ్రతుకునందు నిరాశురా లగును. కనుక సైన్యమును ప్రయాణమున కాజ్ఞాపింపుము.

కించాఽద్యోత్తరఫల్గునీ జయకరీ తారాపి మే సాధనీ
ధన్యా న్యద్య సముద్భవంతి శకునా న్యూర్ధ్వం చ *వామాక్షి మే,
భూయః ప్రస్ఫురతి ధ్రువం హి విజయోఽప్యాహత్య రక్షోఽధిపం
సీతా మానయితుం క్షమే యది కృతం ప్రస్థాన మర్కాత్మజ!. 29

*వామాక్షిప్రస్ఫురతీతి - నను పురుషస్య దక్షిణనేత్ర స్ఫురణం శుభకర మితి ప్రతీతే స్సద్భావేతద్విరుద్ధతయాఽత్ర వామాక్షిస్ఫురణం విజయసూచకమితి కథ ముక్తమితిచే దత్రోచ్యతే. సంగరప్రయాణేతరకాలేషు పురుషస్య దక్షిణ నేత్రస్ఫురణస్య శుభసూచకత్వేఽప్యాహవప్రయాణకాలే వామనేత్రస్ఫురణ మేవ శుభసూచక మతి జ్యోతిశ్శాస్త్రే సంధృశ్యతే. తథాహి. శ్లో. నేత్రస్యాధః స్ఫురణమసకృత్సంగరే భంగహేతు, ర్నేత్రోపాంతే హరతి నయనం నేత్రమూలే చ మృత్యుః,

సుగ్రీవా! మఱియు నీ సమయమున నుత్తర నక్షత్రము. జయప్రదమైనది, నాకు సాధనతారయు నైనది, శుభకరములైన శకునము లగుచున్నవి. నా యెడమకంటిపై మిక్కిలి యదురుచున్నది. జయము తప్పదు. ఈ ప్రయాణ ముహూర్తబలమువలన రావణ సంహారము గావించి సీతాదేవిని తీసికొని రాగలము.

ఇత్యుక్త్వా కారయిత్వా చ వానరాన్ గమనోన్ముఖాన్,
సౌమిత్రి ణార్కజాద్యైశ్చ రామో౽పి గమనోన్ముఖః. 30

శ్రీరాముడు ఇట్లు సుగ్రీవునితోఁ జెప్పి వానర సైన్యమును వెంటనే పయన మగునట్లు చేసి తాను లక్ష్మణునితోడను సుగ్రీవాదులతోడను వెంటనే ప్రయాణోన్ముఖుడయ్యెను.

*అష్టత్రింశసమాంత్యమాస విలస చ్ఛ్రీపౌర్ణమాస్యాం తదా
సూర్యే మీనగతే కవౌ వజగతే జీవే చ సింహం గతే,
మందే చాపగతే ధ్వజే చ మహిజే స్వక్షేత్రగే వృశ్చికే
సోమే చో త్తరగే స్వశత్రునగరం నిష్క్రాన్తవాన్ రాఘవః. 31

నేత్రస్యోర్ధ్వం హరతి సకలం మానసం దుఃఖజాతం, వామే చైవం ఫల మవికలం దక్షిణే వైపరీత్యం" ఇతి.

నా యెడమకంటిపై నదురుచున్నది. ఇచ్చట నొక సంశయము కలుగును. ఏమనగా పురుషులకు కుడికన్నదురుట శుభసూచకమని వాడుక యుండ నిచట నెడమ కన్నదరుట శుభసూచకముగా శ్రీ రామచంద్రమూర్తి యెట్లు చెప్పెననియెడి ప్రశ్నకు సమాధాన మిటుల గ్రహింపబడినది. యుద్ధప్రయాణము కంటె నితర కాలములలో కుడికన్నదురుట మంచిది కాదని యుద్ధసమయములో మాత్రము ఎడమ కన్నదురుట మంచిదని జ్యోతిశ్శాస్త్రమున గన్పడును. ఎట్లన, కంటి క్రింద నదరినచో యుద్ధములో పరాజయ మనియు, కంటికి చివర నదరినచో కంటికే హాని యనియు, కంటి మొదట నదరినచో మృత్యువనియు, కంటి పైనదిరినచో సమస్తమైన మనోదుఃఖములు పోవుననియు, నిట్లెడమకన్నదురుటకు ఫలము చెప్పబడినది, మఱియు కుడికన్నదురుట కీ ఫలములు విపరీతములని చెప్పబడెను. కాన నెడమకంటిపై నదరుట శుభసూచకమని రామ చంద్రమూర్తి వచనము సమంజస మైనదియే యని తెలియదగును.

*అత్రేద మవధేయం-శ్రీరామస్య గోచారవశాచ్చంద్ర లగ్నస్య కర్కటకత్వేన తద్రాశేః దనస్థానే జీవః, భాగ్యస్థానే రవిః రాజ్యస్థానే శుక్రః షష్ఠస్థానే శని కేతూ, తృతీయే చంద్రః, కేతో స్సప్తమే రాహో రవశ్యస్థేయత్వేన వ్యయే రాహుః. ప్రాయశో రవే ర్బుధస్య పురస్థితత్వనియమా ద్రాజ్యస్థాన ఏవబుధః గోచారవశా దవసన్. ఏతేషు కుజరాహువినా సర్వే౽పి శుభప్రదాఏవ. తత ఏవ రామస్య విజయో౽వశ్యం భావీతి వక్తుం శక్యతే. పంచమే భౌమస్య వ్యయే రాహో శ్చానిష్టఫల ప్రదత్వేనైవ రామస్య నాగాస్త్ర బంధాది క్లేశో౽పి సంభవిష్య తీతి వేద్యం.

* ఇచ్చట నీ క్రింద విధముగఁ తెలిసికొన దగినది. శ్రీరామచంద్రునకు గోచారమునుబట్టి చంద్రలగ్నము కర్కటకముగాన, ఆ రాశికి ధన స్థానమున బృహస్పతియు, భాగ్యస్థానమున

*శ్రీరామచంద్రమూర్తి తనకు ముప్పది యెనిమిదవయేట చివర నెలలో ఫాల్గుణమాసములో వచ్చు పూర్ణిమరోజున గోచారరీత్యా సూర్యుడు మీనరాశి యందును, శుక్రుడు మేషరాశి యందును, బృహస్పతి సింహరాశి యందును, శని కేతువులు ధనూరాశి యందును, అంగారకుడు వృశ్చికరాశియందును, చంద్రుడు కన్యారాశియందును ఉండగా లంకాపురమునుగూర్చి ప్రయాణ మయ్యెను.

పశ్చాత్తే కపయోఽపి సూర్యతనయాజ్ఞప్తా యుయుత్సాన్వితాః
కేచి ద్గండశిలాభృతోఽవనిరుహానన్యే వహంత స్తతః
నిష్ఠమ్యాతిరయా వ్రజన్త ఇతి తే గర్జంతి రాత్రించరా
హంతవ్యా దశకంధరోఽపి తరసాఽస్మాభిస్తు శాఖామృగైః. 32

పిమ్మట వానరులందఱు సుగ్రీవాజ్ఞ చేకొని యుద్ధముచేయ నుత్సాహముతో బయలుదేరిరి. అందులోఁ గొందఱు వానరులు పెద్ద పెద్ద కొండరాళ్ళను, మఱికొందఱు పెద్దపెద్ద చెట్లను నాయుధములకు బదులుగఁ జేతఁ బట్టుకొని బయలుదేరిరి. వీరలందఱు నిటుల బయలు దేరి వేగముగఁ బోవుచు "రావణుని రాక్షసులను వెంటనే వెళ్ళి చంపవలయు" నని పెద్ద కేకలు పెట్టుచు గర్జించుచుఁ బోవుచుండిరి.

క్ష్వేళంతశ్చ ప్లవంత స్తే, గచ్ఛంతః పథి వానరాః,
మధూని చ సుగంధీని, ఫలాని వివిధా న్యలమ్.
భక్షయంతః పతంతశ్చ, పాతయన్తోఽపరా న్ముదా,
మహోత్సాహయుతా భూమిం, ఖంచావృత్య వ్రజన్తి వై. 33-34

ఆ వానరులు గంతులు వైచుచు నెగురుచు మార్గమున నడుచుచు నితర వానరులను సంతోషముతోఁ బడద్రోయుచు మద్యములను ద్రావుచు పండ్ల నారగించుచు నొడ లెరుగక పడుచు లేచుచు నమితోత్సాహముతో భూమ్యాకాశములను వ్యాపించి వెళ్లుచుండిరి.

రవియు, రాజ్యస్థానమున శుక్రుడును, షష్ఠస్థానమున శని కేతువులును. తృతీయమున చంద్రుడును. మఱియు నైదవయింట కుజుడు నున్నట్లుల దెలియదగును. బుధరాహువుల సంగతి యేమన, బుధుడు సూర్యునకు రెండవ యింట తరచుగ నుండును గాన పదవయింటనే బుధుడున్నటుల దెలియ బడును. రాహువు తప్పక కేతువున కేడవయింటియందుండును గాన పండ్రెండవ యింటిలో నుండినటు తెలియగలదు. ఈ నవగ్రహములలో కుజరాహువులు తప్ప మిగిలిన యేడు గ్రహములు శుభస్థానముల యందుండుటచే విజయము రామునకుఁ గలుగునని యిందుచే సూచించబడుచున్నది, కుజ రాహువులు దోషము గలవారు గనుకనే శ్రీరామునకు నాగాస్త్రబంధాది క్లేశములు గలుగునని యా రెండు గ్రహముల వలనను సూచితమగుచున్నవి.

మార్గరక్షాకృతే పూర్వం, నియుక్తా రాఘవేణ యే,
నీలాదయో౽పరే చాపి, కుముదాద్యా శ్చ వానరా.
ద్రుత మగ్రే వ్రజంతిస్మ, రామభక్తివశా త్పునః,
స్వయమేవ ప్రవృత్తాశ్చ తేషు గచ్ఛంతి కేచన. 35-36

మార్గశోధనమునకై ముందుగఁ బోవునట్లు శ్రీరామునిచే నాజ్ఞాపింపఁబడిన నీలుడు మొదలగు వానరులును. కుముదుడు మొదలగు వారును వేగముగ ముందు మార్గశోధన చేయుచు నడుచుచుండిరి. కొందఱు వానరు లాజ్ఞాపితులు కాకపోయినను గూడ శ్రీరాముని యందుండెడి భక్తిపరవశతచే తమంతట తామే ముందు పరుగు లిడుచుండిరి.

బహుభి ర్వానరై స్సాకం, పురస్తా దృషభో బలీ,
నీలశ్చ కుముదశ్చాపి, వ్రజన్తిస్మ మహాబలాః. 37

బలవంతుడయిన ఋషభుడు, నీలుడు, కుముదుడు మొదలగు మహాబలశాలురు విస్తారమయిన వానర సైన్యముతో ముందు బోవుచుండిరి.

సుగ్రీవో రాఘవశ్చాపి సౌమిత్రి ర్మధ్యసంస్థితాః,
బలిభి ర్బహుభి ర్వీరై ర్వానరై స్సహితా యయుః. 38

సుగ్రీవుడును శ్రీరామలక్ష్మణులును మధ్యనున్న వారలై బలవంతులయిన యనేక వానర వీరులతో గూడి వెళ్ళుచుండిరి.

పశ్చా చ్ఛతవలి ర్వీర స్సుషేణః కేసరీ తథా,
పనసో జాంబవా న్మైందో వేగదర్శీ చ వానరః,
నైకకోటి పరీవారా గచ్ఛంతి స్మాంగరక్షకాః. 39½

వారికి వెనుక వైపున శతబలి యను వానరుడును, సుషేణుడు, కేసరి, పనసుడు, జాంబవంతుడు, మైందుడు నను వానరు లనేక కోట్లసైన్యముతో నంగరక్షకులుగా నుండి నడుచుచుండిరి.

పశ్చాద్దరీముఖో రంభః ప్రజంఘః ప్రఘస స్తదా,
వానరాం స్త్వరయంతస్తే, వవ్రజు ర్దక్షిణాం దిశమ్. 40½

తరువాత దరీముఖుడు; రంభుడు; ప్రజంఘుడు, ప్రఘనుడు, అను వానరులు కపి సైన్యమును తొందరించుచు దక్షిణదిశకు బోవుచుండిరి.

జ్ఞాత్వా రాఘవశాసనం తు కపయస్తే వర్జయిత్వా పురీః
గ్రామాంశ్చాపి సుదూర ఏవ మహతా ఘోషేణయుక్తా యయుః,
శూరాః పార్శ్వతలే స్థితా రఘుపతే రాశు ప్లవంతో ముదా
గచ్ఛంతిస్మ బలాధికా స్త్వహమికాయుక్తా యయు స్సత్వరమ్. 41½

ఆ వానరులు శ్రీరామాజ్ఞను దెలిసికొనిన వారలుగాన పురములను గ్రామములను విడిచి చాలదూరముగా నడుచుచు సంతసముతో కిలకిలారావముల జేయుచు బోవుచుండిరి. శ్రీరాముని ప్రక్కనున్న శూరులును, వానరులును సంతోషముతో గంతులు వైచుచు వేగముగఁ బోవుచుండిరి. శ్రీరాముని ప్రక్కనున్న వానరులు కాక మఱి కొందఱు వానరులును, నేను ముందు నేను ముందని యహమహమికతో వేగముగ సంతసముతోఁ బోవుచుండిరి.

శ్రీమన్మారుతనందనేన మహతా సన్వాహ్యమాన స్తదా
శ్రీరామ శ్శుశుభే ఒంగదేన తు తథైవోఢస్సుమిత్రాసుతః,
తౌ ద్వౌ సూర్యనిశాకరావివ సుసంస్పృష్టౌ గ్రహోభ్యాం తదా
రేజాతే రవిసూను పూజితతమౌ ద్వాభ్యాం సమూఢౌ పునః. 42 ½

హనుమంతుని భుజములమీద శ్రీరామచంద్రమూర్తియును, అంగదుని భుజములమీద లక్ష్మణుడు నెక్కి సుగ్రీవునిచేఁ బూజితులై పోవుచున్న రామలక్ష్మణు లిరువురును గ్రహములచే వహింపబడుచున్న సూర్యచంద్రుల వలెఁ బ్రకాశించుచుండిరి.

ఏవం యామ్యదిశం వ్రజంత మనద చ్ఛ్రీరాఘవం లక్ష్మణో
భ్రాతస్తే భవితా జయో ధ్రువ మిదం హత్వా దశాస్యం పునః,
వైదేహీం సమవాప్య సిద్ధి మతులాం కార్యస్య సంప్రాప్తవా
న్నూనం త్వం భవితాసి కారణ మహం వచ్మి శృణు త్వం పునః. 43½

ఈ విధముగ దక్షిణదిశ కభిముఖముగ వెళ్ళుచున్న శ్రీరాముని గాంచి లక్ష్మణు డిటులఁ బలికెను. అన్నా! రామచంద్రా! నీకుఁ దప్పక జయము కలుగగలదు, రావణుని సంహరించి సీతాదేవిని దిరిగి పొందెదవు. కార్యసిద్ధిని నిశ్చయముగఁ బొందగలవు. దీనికిఁ గారణమును జెప్పెదను వినుము.

భూమ్యాం ఖే చ నిమిత్తం జాల మధునా పశ్యామ్యభీష్టం మహ
త్సేనా మప్యనువాతి వాయు రధునా శీతో ఒనుకూలో మృదుః,
కించాభా త్యమల స్త్రిశంకు రపి చాభూవ న్ప్రసన్నా దిశ
స్సూర్యో ఒ భూ ద్విమలో విశాఖభ మలం రారాజతే చాంబరే. 44½

భూమిపై నాకాశమునందును శుభప్రదములగు శకునములు గాన వచ్చుచున్నవి. చల్లగా మెల్లగా ననుకూలమయిన వాయువు వీచు చున్నది. స్వచ్ఛముగ త్రిశంకు నక్షత్రము ప్రకాశించుచున్నాడు. దిక్కులు ప్రసన్నములుగా నున్నవి సూర్యుడు ప్రకాశించుచున్నది. ఇక్ష్వాకుల నక్షత్రమయిన విశాఖ నక్షత్రము మిక్కిలి ప్రకాశమానముగ నున్నది.

నక్షత్రం త్వభిపీడ్యతే ధ్వజశనిద్వంద్వేన తద్రక్షసాం
రక్షోనాశ ఉపస్థితోఽ పి చ వనాన్యాఢ్యాని పుష్పైః ఫలైః,
ఆపశ్చాపి భవంతి నిర్మలతయా సైన్యం కపీనాం త్విదం
తేజశ్శాలి చ దృశ్యతే సుశకునాన్యన్వీక్ష్య తుష్టో భవ. 45 ½

ఇంక, అరిష్టసూచకముగూడ రాక్షసులకుఁ గన్పడుచున్నది. రాక్షసుల నక్షత్రమయిన మూల నక్షత్రము శని కేతువులచే నాక్రమింప బడినందున రాక్షసుల కరిష్టము తప్పదు. ఇంకను మనకు శుభశకునములు గానవచ్చుచున్నవి. వనరులు పుష్పములచే ఫలములచే నిండియున్నవి. ఉదకములు నిర్మలములుగా నున్నవి మన కపి సైన్యము సంతోషముతో ప్రకాశముతో నున్నది. ఈ శుబశకునములను గాంచి సంతసింపుము.

ఏవం సౌమిత్రిణా సమ్యక్ఛోదితో రఘునందనః,
నిమిత్తాని నిరీక్ష్యాథ శుభాని ముముదేఽధికమ్. 46½

ఇవ్విధముగ లక్ష్మణునిచే బాగుగ బోధింపబడిన రామచంద్రమూర్తియు లక్ష్మణుడు చెప్పిన శుభశకునములను జూచి మిక్కిలి సంతోషపడెను.

జగ్ము ర్మారుతరంహసో రఘుపతే రర్థేఽర్పిత స్వాశయాః
వీర్యోద్రేక బలాన్వితే కిల మిథ స్సందర్శయంతః స్థితాః,
కేచి ద్యాంతి రయేన కేచి దపరే తూత్పేతు రన్యే పున
శ్చక్రుస్తే వనగోచరాః కిలకిలా మన్యే బభంజు ర్ద్రుమాన్. 47½

ఆ వానరులు వాయువేగముగ బోవుచున్నవారలై రాముని ప్రయోజనము నందే దృఢసంకల్పులై తమ పరాక్రమమును బలమును ఉద్రేకమును పరస్పరము గనబరచుచుండిరి. ఆ వానరులలో గొందఱు వేగముగఁ బోవుచుండిరి. కొందఱు పై కెగురుచుండిరి. మఱి కొందఱు కిలకిలారావములు చేయుచుండిరి. కొందఱు చెట్లను విరుగకొట్టుచుండిరి.

కేచిత్త్వేళాం ప్రకుర్వంతి కేచి చ్ఛైలాధిరోహణం,
కుర్వంతి చ పరే నాదా న్మహతో న్యముచం స్తదా,
కేచి చ్ఛిలాద్రుమై ర్వీరా, విచిక్రీడుశ్చ వానరాః. 48-49

కొందఱు గర్జించుచుండిరి. మరికొందరు కొండల నెక్కుచుండిరి. ఇంకను కొందఱు సింహనాదములను జేయుచుండిరి. కొందఱు ఱాళ్ళతోను చెట్లతోను నాడుచుండిరి.

*దేవ్యా త్వంజనయాఽర్చితో రఘుపతి ర్మార్గే పరీవీరయు
క్తస్త్యై భూరివరా న్వితీర్య మహతా సైన్యేన యుక్తస్తతో,
నిర్గత్యాశు పురేవ మారుతిభుజస్కంధాధిరూఢో ద్రుతం
యాతిస్మాభ్యధికం కపీశ్వరచమూం ప్రోత్సాహవాచో వదన్. 50

*అంజనయార్చితో రఘుపతి రితి. అంజనాదేవ్యాతిథ్య విషయస్తు వేంకటేశ్వరమాహాత్మ్యే వారాహే ప్రపంచితః. తథాహి. ఏతస్మిన్విషయే వారాహపురాణే వేంకటేశ్వరమాహాత్మ్య సంస్థితా కథేయ మత్రానుసంధేయా, తథాహి ఋశ్యమూకాచలా త్తస్మా ద్వానరై ర్బహుభిర్వృతః. రావణస్య వధార్థాయ కృతోద్యోగ స్సకార్ముకః, శేషాచలసమీపే తు యదా రామ స్సమాగతః, తదాసత్యంజనా దేవి వాయుసూనో ర్మహాత్మనః, జననీ పురతో గత్వా రామం రక్తాంతలోచనం, నమస్కృత్య మహాభాగా వచనం చేద మబ్రవీత్, ప్రతీక్షన్తీ మహాబాహో త్వదాగమన మద్భుతమ్, తిష్ఠామ్యస్మి న్గిరౌ రామ మునయోఽపి చ కాననే, తపః కుర్వన్తి సతతం త్వదాగమనకాంక్షయా, తా స్సర్వా న్సమనుజ్ఞాప్య గన్తు మర్హసి సువ్రత, ఇత్యుక్తః ప్రాహ రామోఽపి హనూమాన్మాతరం ప్రతి, కాలాత్యయో భవే ద్దేవి మయి తత్ర సమాగతే, మమేదానీం వరారోహే కార్యస్య మహతీ త్వరా, పునరాగమనే దేవి తథా భవతు సున్దరి ఇత్యుక్తం రాఘవేణైత ద్వాక్యం శ్రుత్వా మహామతిః హనూమా న్ప్రణతో భూత్వా వాక్యం చైత దువాచహ, స్థాతవ్య మత్ర భవతా యత్ర కుత్రాపి సర్వథా, యస్మా చ్ఛ్రాంతా మహాసేనా వానరాణాం తరస్వినామ్, సుస్వాదు కంద మూలోఽయ మఞ్జనాఖ్యో మహాగిరిః, ఇత్యుక్తో వాయుపుత్రేణ శ్రీరామః ప్రాహ మారుతిం, జానేఽహ మఞ్జనాసూనో తథాపి వచనం తవ, శ్రోతవ్యం హి మహాబాహో గచ్ఛాగ్రే త్వం హరీశ్వర ఇత్యుక్త్వా వాహినీం తాం చ కర్ష న్పర్వత మాయయౌ, శాపమోక్షం చ యక్షాణాం కేషాంచి త్పర్వతోత్తమే, దత్వా రామోఽఞ్జనాదేవ్యా ఆశ్రమం పుణ్యవర్ధనమ్, సంప్రాప్యతు మహాభాగా-మాపృచ్ఛ్య రఘునందనః, తత్ర పుష్కరిణీం గత్వా లక్ష్మణాద్యై స్సమన్వితః, కృత్వా స్నానం మహాతీర్థే సర్వత్ర విజయప్రదే, ఫలమూలాని చానీయ మహర్షిభ్యో వితీర్యచ, పృథక్పృ క్కుటీం కృత్వా తస్థౌ సూర్యసుతాదిభిః, సుస్వాదుఫలమూలాని మధూని సుబహూని చ, ఆనీయ వాయుపుత్రస్తం పూజయామాస రాఘవమ్, తతో రామ స్సుసంహృష్ట స్సుగ్రీవప్రముఖై స్సహ, న్యవస త్సుసుఖం రామ స్స్వగేహ ఇవతత్రవై, వానరాశ్చ మహాత్మానో గోలాంగూలా మహాబలాః, సర్వత స్తత్ర పుష్పాణి మూలాని చ ఫలాని చ, మధూని స్వాదుతీర్థాని భక్ష్యజాతా న్యనేకశః, భక్షయిత్వా మదోన్మత్తా శ్చేరు స్తత్ర సహస్రశః, ఆప్లవంతఃప్లవంతశ్చ గర్జంతశ్చ ప్లవంగమాః, చేరు స్తే వానరా స్సర్వే ముదితా బలగర్వితాః, లంకాం సమూల ముత్పాట్య త్రికూటం వా మహాగిరిం, ఆనేష్యామో వయం సింధుం తరామ శ్చంద్రభాస్కరౌ, గృహ్ణీమ ఇతి తే 'సర్వే బ్రువంతః కోటిశః స్థితాః, తతః ప్రభాతే విమలే రామో రాజీవలోచనః, వితీర్య

*ఇవ్విధముగ వానరసైన్యముతో శ్రీరామచంద్రమూర్తి వెళ్ళుచు మార్గ మధ్యమునం దంజనాదేవిచే సభక్తికమ్ముగా(బూజింప(బడెను. ఆమె పూజకు మెచ్చి వరమ్ము లిచ్చి మునుపటివలెనే హనుమంతుని భుజములపై నధిష్ఠించి వేగముగా గొప్పవానరసైన్యముతో నుత్సాహపఱచు వాక్యముల బలుకుచు వెళ్ళుచుండెను.

వాంజనాదేవ్యై వరా నాపృచ్ఛ్య తాం పునః, సహసైన్యై ర్మహాతేజాః ప్రతస్థే విజిగీషయా, ఇతి.

*అంజనాదేవి రామున కాతిథ్యము చేసిన విషయము వరాహపురాణమున వేంకటేశ్వర మాహాత్మ్యమున విస్తృతముగ గన్పడును, ఆకథ యిచట ననుసంధేయము. (అది యెట్లన) "రావణవధార్థమై దనుర్బాణధారియై ఋశ్యమూక పర్వతమునుండి రామచంద్రమూర్తి వానర సైన్యముతో బయలుదేరి శేషాచల సమీపమునకు వచ్చుచుండగా హనుమంతుని తల్లియైన యంజనాదేవి రామచంద్రమూర్తి కెదురుగ వచ్చి యాయనకు నమస్కరించి యీ క్రింది విధముగ(బ్రార్థించెను. రామచంద్రా! యీ పర్వతమునందలి యీ వనమున నేనును మహర్షులును గూడ నీ రాకకు నిరీక్షించుచు నిచట తపస్సు చేసికొనుచున్నాము, మమ్ముల నందరిని ననుగ్రహించి వెళ్ళుమని ప్రార్థింప రామచంద్రమూర్తి యంజనాదేవితో నిటుల(జెప్పెను "దేవీ! నాకు గాలాతిక్రమణము గలుగును. కార్యము యొక్క తొందర యెక్కువగా నున్నది నేను తిరిగివచ్చునపుడు నీ కోరిక ప్రకారము జరుగుగాక" యని పలుకగా, నా వాక్యము విని యాంజనేయుడు చేతులు జోడించి రామచంద్రమూర్తి నిటుల(బ్రార్థించెను "రామచంద్రప్రభూ!యీవానర సైన్యమంతయు నెడతెగకుండ నడచుచుండుటవలన శ్రమ చెందియున్నకారణముచే నెచ్చట నైనను నొకచోట విశ్రమించ వలసిన యవసర మున్నది. ఇదియునుంగాక, వానరులందరకు నిచ్చట సమృద్ధిగ మధురమైన కందమూల ఫలాదులు లభించును" అన హనుమంతా! నీ మాట తప్పక వినవలసియుండును గాన నీవు ముందు నడువుము. నేను వానర సైన్యము నంతను దీసికొని వచ్చెద "నని చెప్పి వెంటనే సైన్యము నంతను దీసికొని యంజనా పర్వతమునకు రామచంద్రమూర్తి వచ్చి యచ్చట శాపగ్రస్తులయి యున్న కొందఱు గంధర్వులకు శాపవిముక్తిని గలుగజేసి పిదప అంజనాదేవి యాశ్రమమునకు వచ్చి యామెచే(పూజింప(బడి యామె నడిగి యచ్చటనుండి స్వామి పుష్కరిణికి సౌమిత్రి సుగ్రీవాదులతో గలిసి వెళ్ళి యా తీరమున స్నానము చేసి వచ్చునపుడు కందమూల ఫలాదులు కూడ తీసికొనివచ్చి మహర్షుల కిచ్చి పిమ్మట నచ్చట వేరువేరుగ(బర్ణ కుటీరములను గల్పించుకొని సుగ్రీవాది వానరులతో నచ్చట నా దినముండెను హనుమంతుడు మధురమయిన ఫలములను దీసికొనివచ్చి రామచంద్రమూర్తి మొదలగువారి కిచ్చి యతిథిపూజ చేసెను. రామచంద్రమూర్తియును మిక్కిలి సంతోషముతో సుగ్రీవాది వానరులతో గూడ నచట స్వగృహమునందువలె సుఖముగ నా దినమంతయు గడిపెను. వానరులును జాంబవంతుడు మొదలగు భల్లూకములును (ఎలుగుబంట్లు) ఆ పర్వతమునందు తేనెను మధురమయిన ఫలమును స్వాదు జలమును నాస్వాదించియు భక్షించియు త్రాగియు నచట ప్రమత్తులయి సంచరించుచుండిరి. ఆ వానరులలో కొందఱు సంతోషము కొలది గంతులు చిందులు వైచుచు, మఱి కొందఱు సింహనాదము చేయుచు బల గర్వితులయి సంచరించుచుండిరి - ఆ వానరు లందరు నిట్లు గర్జించుచుండిరి. (ఏమన)"లంకనుగాని,త్రికూటపర్వతమును గాని,పెకలించి తీసికొని రాగలము, సముద్రమును దాటగలము. సూర్యచంద్రులను సైతము పట్టుకొనగలము"అని కోట్లకొలది వానరులు గర్జించుచుండిరి. పిదప ప్రాతః కాలమున రామచంద్రమూర్తి అంజనాదేవికి వరముల నిచ్చి యామె నడిగి సుగ్రీవాది వానరులతో దిరిగి లంకకు బోవుటకు(బ్రయాణమయ్యె నని.

పశ్చాత్తత్కపివాహినీ ప్రముదితా సుగ్రీవసంరక్షితా
యుద్ధోత్సుక్యవశా మ్ముహూర్త మవస న్నక్వాపి మార్గే పునః,
నానాచిత్ర విచిత్ర కాననదీః పశ్యం త్యగా దధ్వని
ప్రాలేయాచలతుల్య మద్రి మధికం సహ్యాభిధం సా చమూః 51

పిమ్మట నా వానర సైన్యము సుగ్రీవునిచే రక్షింపబడుచు యుద్ధము చేయు నుత్సాహముచే మార్గములో నెక్కడను ముహూర్త కాలమైన నిలువక, అనేక చిత్ర విచిత్రములైన నదులను, అరణ్యములను మార్గమధ్యమున గాంచుచు హిమవత్పర్వతముతో సాటియగు సహ్యాద్రినిఁ జేరెను.

తచ్ఛైలే వకుళాశ్చ చూతపనసాశోకాదయో భూరుహో
నైకే సంతి ఫలోత్కరేణ సమితా వాప్యోఽప్యనేకా స్థ్సితాః
కించాద్రౌ తు జలాశయాశ్చ బహవోఽతిష్ఠం స్తతో వానరాః
స్నాత్వా తత్ర జలం నిపీయ బుభుజు స్స్వైరం ఫలా న్యప్యలమ్. 52

ఆ పర్వతమున పొగడచెట్లు, మామిడిచెట్లు, పనసచెట్లు, అశోక వృక్షములు మొదలగు ననేక వృక్షములు ఫలభారముచే వంగినవై యున్నవి. మఱియు నట దిగుడు బావులు, సరస్సులు ననేకము లున్నవి. కనుక వానరు లాకొలకులలో స్నానముచేసి జలంబుల ద్రావి స్వేచ్ఛగా ఫలంబుల దిని తృప్తినందిరి.

తతో నిర్గత్య మలయం సమనుప్రాప్య రాఘవః
వానరానీకసంయుక్తః క్రమా త్సింధు ముపాగతః,
ప్రావేశ్య సర్వసైన్యం చ తత్తీరే స్వయమాస సః. 53½

తరువాత శ్రీరామచంద్రమూర్తి వానర సైన్యముతో బయలుదేరి మలయ పర్వతమును జేరి క్రమముగా సముద్రతీరమును జేరెను.

ఇత్యాశ్చర్య రామాయణే యుద్ధకాండే ప్రథమ స్సర్గ స్సమాప్తః.
ఇట్లాశ్చర్య రామాయణ యుద్ధకాండమున ప్రథమ సర్గము సమాప్తము.

****

ద్వితీయ సర్గః - రెండవ సర్గ

పశ్చాత్తజ్జలధిం నిరీక్ష్య సహసోద్ధూ తాంబురాశిం తథా
నక్రాద్యై ర్జలజంతుభి ర్భయకరం ప్రాహార్క్యజం రాఘవః,
సుగ్రీవాఽద్య వయం మహోదధి మిమం ప్రాప్తా విచింతాఽస్తి సా
యా నః పూర్వ మభూ దముం న హి తరేమోపాయచింతాం వినా. 1

అనంతరము రామచంద్రమూర్తి మొసళ్లు మొదలగు జల జంతువులచే బయంకరమై యెప్పుచున్నదియును, గాలిచే పైకెగురగొట్ట బడుచున్న జలరాశి గలదియు నగు సముద్రమును జూచుచు సుగ్రీవునితో నిటులఁ బల్కెను. సుగ్రీవా! మనము సముద్రతీరమునకు జేరితిమి. కాని కిష్కింధలో నున్నపుడు మనకు సముద్రతరణ విషయమైన యే విచారము కలిగెనో, ఆ విచార మిప్పుడును గలుగుచున్నది ఏదైన గొప్ప యుపాయముచే దీనిని దాట సాధ్యము కాని, యుపాయము నాలోచింపకుండ దాట సాధ్యము కాదు.

ఏత ద్వానరసైన్య మద్య తు యథా పారం పరం తు వ్రజే
న్మంత్రస్తు క్రియతాం తథాఽద్య నిఖిలై రస్మాభి రా శ్వర్క్యజ!
తావ త్సింధుతటే తు వానరచమూ స్సంస్థాప్యతాం వై త్వయా
త్యక్త్వాఽఽత్మీయచమూం న కశ్చిదపి నా గచ్ఛే త్పరత్ర ధ్రువమ్. 2

సుగ్రీవా! మన వానరసైన్య మంతయు నిపుడు సముద్రపు టవతలి యొడ్డునకు జేరు నుపాయమును మన మందఱము కలిసి యాలోచింపవలసి యున్నది. అంతవరకు సముద్రతీరమున వానర సైన్యమును-నిలుపవలసినది. వానర సైన్యములో నొకడుకూడ నితర స్థలమునకుఁ జీలిపోకుండ నుండునటుల నాజ్ఞాపింపుము.

శ్రుత్వా తద్వచనం తతో రవిసుత స్సౌమిత్రిణా సంయుత
స్తీరే వారినిధే ర్మహీరుహయుతే సేనాం తతోఽ వేశయత్,
తచ్ఛాఖామృగవాహినీ జలనిధి స్సంశోభతేఽ న్యో యథా
తద్వేలావన మేత్య తత్ర కపయః పశ్చా న్నివిష్టాశ్చ తే. 3

రామచంద్రమూర్తి యిటుల చెప్పగా వెంటనే సుగ్రీవుడు లక్ష్మణునిగూడ దోడు తీసికొని వృక్షరాజములతో నొప్పుచున్న సముద్ర తీరమున సేనల నన్నిటిఁ బ్రవేశపెట్టెను. అచ్చట విడిసిన వానర సైన్యము రెండవ సముద్రమువలె నొప్పుచుండెను. ఆ వానరు లందఱు నచట సముద్రతీరము నందలి వేలావనమున నుండిరి.

ఏవం వానరవాహినీ జలనిధే స్తీరే నివిష్టా సతీ
వాతోద్ధూత తరంగ మాశరగణై స్సంసేవితం సర్వతః,
ఆకీర్ణం చ భుజంగమై ర్జలచరై రన్యైశ్చ ఘోరం తథా
పశ్యన్తీ వరుణాలయం ప్రముదితా తస్థౌ చ వేలావనే. 4

అచ్చట నివసించిన వానరసైన్యము, గాలిచే నెగుర గొట్టబడుచున్న తరంగములు గలదియును; రాక్షసులతోను, మొసళ్ళతోను, జలసర్పములతోను, ఇతర జలజంతువులతోను భయంకరమయిన సముద్రమును జూచుచు సంతోషముతో వేలావనమునం దుండెను.

సేనా సా చ నివేశితాంబుధితటే నీలేన సర్వా తతో
మైందశ్చ ద్వివిదశ్చ వానరవరా వేతా వుభౌ జాగ్రతౌ,
తద్రక్షార్థ మలం విచేరతు రథో సౌమిత్రి మేత ద్వచః
ప్రాహైవం రఘునందనో వికలహృద్భూమ్యాత్మజా సంస్మృతేః. 5

సేనాపతియగు నీలుడు, ఏ సేన లెచ్చట నుండవలయునో, అచ్చట నా ప్రకారము దింపిన పిదప, మైందుడు, ద్వివిదుడు నను వానరవీరు లిరువురును జాగరూకులై యా సైన్యముల రక్షణమునకై యిటునటు దిరుగుచుండిరి. పిదప రామచంద్రమూర్తికి సముద్రమున కవతలి యొడ్డుననే కదా సీత యున్నదని యామె స్మృతికి రాగా, నపుడు వికల మనస్కుడై లక్ష్మణునితో శ్రీరామచంద్రమూర్తి యిటుల బలికెను.

*లోకే కాలగతౌ వినశ్యతి మహాన్ శోకోఽపి నూనం మమ
ప్రాయోభూ ద్విపరీత మద్య తదలం శోకోఽభివృద్ధో మమ
దుఃఖం మే నహి దూరగావనిసుతే త్యాహోస్వి దన్యైర్హృతా
సీతాఽభూదితి కింతు భూమితనయా ప్రాయో వృథై తీతి శుక్. 6

లక్ష్మణా! లోకములో సాధారణముగ నందఱికి దుఃఖము గలిగినచో నది కాలక్రమముగ నశించును. అనగా మొదట నున్న దుఃఖము తరువాత గొన్ని దినముల కుండదు. ఇది లోకసామాన్య విషయము. ఇది నాకు విపరీతముగ నున్నది. నానాటికి సీతను విడిచిన దుఃఖము వృద్ధి యగుచున్నది. కాని తగ్గుట లేదు. సీత దూరమునం దున్నది కదా యని కాని, లేక యామెను రావణు డపహరించెనని కాని నేను వగచుట లేదు. *సీతకు వయస్సంతయు వ్యర్థమైపోవుచున్నది కదా యని దుఃఖించుచుంటిని.

---

*భూమితనయా ప్రాయో వృథైతీతి శుగితి-తస్యాయ మాశయః- భూమిజాయా యౌవన మతివర్తతే; వార్ధకం సమేష్యతీతి వా; తద్యౌవన మహం నానుభూతవా నితివా; రామస్య శోకః న భవతి కింతు, "న త్వాం కుర్మి దశగ్రీవ భస్మ సా"దిత్యాది వచనానుసారేణ దశముఖం భస్మసా త్కర్తుం సమర్థాపి భూమిజా మద్రక్షణసామర్థ్యం విశ్వస్య మమాపకీర్తిర్భవి తేతి మత్వా భూమిజా సర్వదా మామేవ స్మృతవతీ దుఃఖితా భూత్. ఏవం స్థితే తస్యా ఉపకృతి మేతావదహం కించిదపి కర్తు మశక్తో ఽభూవ మిత్యేవ రామస్య శోకః. న తు తద్యౌవన మననుభూత వా నహ మితి వేద్యమ్ ఏవమే మహా భారతే ఽ పి సందృశ్యతే. ద్రౌపదీవస్త్రాపహరణ కాలే శరణాగతయా తయా "గోవింద పుండరీకాక్ష రక్ష మాం శరణాగత"మిత్యుచ్చరితం. గోవింద నామాద్యాపి మాం బాధయతీ త్యజ్ఞాతవాసా సంతరిక స్వదౌత్య నిష్క్రమణ సమయే శ్రీకృష్ణే నైనం ప్రతిపాదితమ్ -"గోవిందేతి యదాక్రందత్, కృష్ణా మాం దూర వాసినం, ఋణం ప్రవృద్ధమివ మే హృదయా న్నాపసర్ప "తీతి తతో భక్తాక్రందనధ్వని మాకర్ణ్య భగవాం స్తత్కష్ట నివారణ పర్యంతం పరితాప మాప్నోతీతి వేద్యమ్.

సీత వయస్సంతయు వ్యర్థమైపోవుచున్నది కదా యని దుఃఖంచుచుంటిని -దీనిభావ మేమనగా-సీతాదేవియొక్క యౌవనము గడచి పోయినది ముదిమివచ్చుననుకాని యామెయౌవనమును నేననుభవించ నైతి నని కాని శ్రీరామునకు దుఃఖము కాదు. ఇక నెందుకనగా, "ఓ రావణా!నాభర్త యొక్క యనుజ్ఞ లేకపోవుటవలన నిన్ను భస్మము చేయకుండ నుంటినని, రావణునితో పూర్వము సీత చెప్పిన మాటను బట్టి యామె రావణుని భస్మము చేసినచో నా కపకీర్తిగలుగు ననియుఁ దలంచి యెప్పుడును నన్నే స్మరించుచు దుఃఖించుచున్నది. ఇట్టి స్థితిలో నే నామెకుఁ గొంచెమైనను నింతవఱకు నేమియు నుపకారము చేయలేకపోతి నని శ్రీరామచంద్రమూర్తి దుఃఖపడుచుండెనని పైదాని భావమని తెలియదగినది.

ఇవ్విధముగ నే మహాభారతమున గూడ గన్పడును. దుశ్శాసనుడు నిండుసభలో వస్త్రముల నొలుచునపుడు ద్రౌపది "గోవిందా, నన్ను రక్షింపు" మని గోవిందనామ ముచ్చరించెను ఆ గోవిందా! యను మాట తనను పదుమూడు సంవత్సరములనుండి బాధించు చున్నదని పదునాలుగవ సంవత్సరమున తాను రాయబారము పోవుటకు ముందు కృష్ణుడు పాండవులతో నిట్లుఁజెప్పెను. "ధర్మరాజా! నీవు యుద్ధము చేయుదువుగాక, చేయకపోదువుగాక ! దూరములో నున్న నన్ను వస్త్రాపహరణ కాలమున ద్రౌపది, గోవిందా! యని పిలిచెను. దూరస్థుడనుగా నుండుటచే ఆ దుష్టుల నేమియు చేయజాల నైతిని, గోవిందా యనుమాట నా హృదయమునుండి తొలగిపోక ప్రతిదినము ఋణము వడ్డీతో బెరిగినట్లు పెరుగుచున్నది. ఆ అప్పు నేను దీర్చుకొనవలసి యున్నది"యని చెప్పెను. అందువలన భక్తుల యాక్రందనమును భగవంతుడు విని వారి కష్టములను దీర్చువఱకు మిగుల పరితాపపడుచుండు నని తెలియదగినది.

సత్యం బ్రవీమి సౌమిత్రే! తద్వియోగ మితఃపరమ్,
సోఢుం చ న హి శక్నోమి దహ్యేఽహం మదనాగ్నినా. 7

లక్ష్మణా! నేను యథార్థము చెప్పుచున్నాను. ఇంక సీతా వియోగమును సహింపజాలను. నా శరీరము దహించుకొని పోవుచున్నది.

సౌమిత్రే జనకాత్మజా దశరథస్యాపి స్నుషా మే ప్రియా
శేతే రాత్రిచరీవశం గతవతీ తన్మధ్యగా సా కథమ్,
పఙ్క్త్యాస్యోరసి సాయకా నహ మలం నిక్షిప్య సీతాం కదా
ప్రత్యాహర్తు మలం భవామి చ కదా శోకం విమోక్ష్యా మ్యహమ్. 8

లక్ష్మణా! జనక చక్రవర్తికి కూతురై యుండి, దశరథమహారాజునకుఁ గోడలయి యుండియు, నాకుఁ బ్రేయసీ యయ్యు రక్కసుల మధ్య వారి వశములో నుండవలసి వచ్చెగదా! ఆమె యెట్లు పరుండు చున్నచో గదా! రావణుని వక్షఃస్థలము బ్రద్దలగు నటుల బాణములను బ్రయోగించి వానిని హతమార్చి సీత నెప్పుడు తీసికొని రాగలనో కదా!ఎప్పుడు నే నీ దుఃఖమును విడుతునో కదా యని పలికెను.

శోకం మద్విరహోదితం మహిసుతా నూనం కదా వా త్యజే
ద్దుఃఖం భూతనయా వియోగజనితం మోక్ష్యామ్యహం వా కదా
ఏవం చింతయతోఽస్య హంసవిహగ స్తత్రాగత స్సత్వరం
దృష్ట్వా దక్షిణ దిక్సమాగత మిదం ప్రాహాథ తం రాఘవః. 9

మఱియు తనలో నా విరహదుఃఖమును సీతాదేవి యెప్పుడు విడువ గలదు. నేను సీతావియోగ దుఃఖము నెప్పుడు విడువగలను? అని శ్రీరాముడు చింతించుచుండ నచ్చటికి నొక హంస వచ్చెను. దక్షిణ దిక్కునుండి వచ్చిన హంసను గాంచి శ్రీరామచంద్రమూర్తి యిటుల బల్కెను.

పశ్చాద్గమిష్యసి సరః ప్రతి మానసం
తత్పాథేయ ముత్సృజ బిసగ్రహణాయ భూయః
మాం తావ దుద్ధర శుచా దయితా ప్రవృత్త్యా
స్వార్థా త్సతాం గురుతరా ప్రణయ క్రియైవ. 10

ఓ హంసా! తరువాత మానస సరోవరమున కేగవచ్చును. తామర తూండ్లు తెచ్చుకొనవచ్చును. ఇప్పుడు నీ నోట నములుచున్న తామర తూండ్లు విడిచి స్పష్టముగా సీతాదేవి వృత్తాంతము చెప్పి సీతా వియోగదుఃఖితుడ నగు నన్నుద్ధరింపుము. సజ్జనులకు స్వార్థముకంటె పరోపకారమే గొప్పది కదా!

ఏవం కథయత స్తస్య చిరా ద్భార్యావియోగినమ్,
హంసం విహంగమం హంసీ తజ్జాయాఽన్వేషిణీ పతిమ్.
తత్రాగతా సతీ దైవా న్మిళితాఽభూ తత్తః పరమ్,
*శాపముక్తా వుభౌ సద్యో దివ్యరూపధరౌ తతః.
నత్వా చ రాఘవం స్తుత్వా చోక్త్వా సీతాసుఖస్థితిమ్,
తన్మేళనం ద్రుతం తస్య విమానేన దివం గతౌ. 11-13

---

*శాపముక్తా వుభా వితి-హంసపత్రిణా వేతౌ పురా కౌ? ఏతయోః కో వా కిమర్థం శాపం దదా విత్యత్రేయం పౌరాణికీ గాథానుసంధేయా-పురా కస్మింశ్చి దగ్రహారే వకుళాంబేతి కాచన పతివ్రతా స్థితా తత్సదనాంతికస్థ నికేతనే పరనిందాపరాయణౌ ద్విజదంపతీ న్యవసతామ్. జాయాపతీ చ తావేతస్యాం వకుళాంబికాయాం దోషారోపణం కుర్వంతా వేవావసతామ్. తదపవాదవచనా న్యసహమాన స్తత్పతి స్స్వజాయా మాత్మనో నికేతనా న్నిష్కాసితవాన్. సా చ తతఃపరం దుఃఖితా తజ్జాయావతీ త్వేవం శశాప, యతో మా మగతికాం పతత్త్రిణీ మివ యువా మకురుతా మతో యువా మగతికౌ పతత్రిణౌ భూత్వా చ జాయాపతీ వియోగదుఃఖ మహమివానుభవిష్యథ ఇతి-తత స్తావుభా వపి పశ్చాత్తప్తౌ తత్పాదయో ర్నిపత్య శాపవిముక్తిం ప్రార్థయామాసతుః స్వభావతోఽతిమృద్వీ సాప్యేవ మనుజగ్రాహ, యదా యువయో శ్శ్రీరామచంద్ర సందర్శనం భవితా తదా శాపవిముక్తి ర్భవితేతి. పశ్చాత్తావేవ జాయాపతీ కాలక్రమేణ హంసపతత్త్రిణా వుద్భూతౌ క్రమా జ్జాయాపతీ చ భూత్వా వియోగ దుఃఖ మనుభవతః. స్వప్రేయసీ మన్వేషయ న్నుమా న్పతత్రీ దక్షిణస్యా దిశ ఆగచ్ఛ న్రామేణ సంధృష్టః ప్రేయసీ కుశల వార్తాంచ సంపృష్టః ఏతస్మి న్నంతరే దైవా త్తజ్జాయాపి తత్రగతా. స్వభర్త్రా మిళితా. రామానుగ్రహేణ తావుభావపి శాపవిముక్తౌ దివ మగాతా మితి.

* శాపవిముక్తులయిరి. ఈ హంసపక్షులు పూర్వ మెవ్వరు? వీరల కెవ్వ రెందునకై శాపమిచ్చి రను విషయములో నీ క్రింది పురాణగాథ యనుసంధానము చేసికొనదగినది.

పూర్వకాలమున నొక యగ్రహారమున వకుళాంబయను నొక పతివ్రత యుండెను. ఆమె గృహమునకు ప్రక్కనున్న గృహములో భార్యాభర్త లిరువురు బ్రాహ్మణదంపతు లుండిరి. వార లిరువురు పరాపవాదము పరనిందచేయు స్వభావము గలవారు. ఆ దంపతులు వకుళాంబ యను పతివ్రతయందు లేనిపోని దోషముల నారోపించుచు నామె భర్తకు కల్పితకథలను జెప్పుచు నామెయందు భర్తకు ద్వేషము గలుగునట్లు చేయగా, భర్త ఆ యపవాదమును భరింపలేక తన భార్యయయిన వకుళాంబను తన గృహమునుండి వెడల గొట్టెను. ఆమె పిదప మిక్కిలి దుఃఖపడి యా బ్రాహ్మణ దంపతుల మూలకముగ తనకు భర్తృవియోగము సంభవించినది

శ్రీరాముడు ఆ రీతిగ బలుకుచుండ జిరకాలమునుండి భర్త నెడబాసిన యాడుహంస భర్తను వెదకుటకు వచ్చి దైవయోగమున నచ్చట పతియగు మగహంసను గలిసికొనెను. పిమ్మట నా హంసదంపతులు *శాపవిముక్తులై యప్పుడే దివ్యరూపధరులై శ్రీరాముని నమస్కరించి స్తుతించి సీతాదేవీ కుశలవార్తను చెప్పి విమాన మెక్కి స్వర్గమునకు వెళ్ళినవి.

పశ్చా దస్తంగతే భానౌ లక్ష్మణాశ్వాసిత శ్చ సః
కాలే తు పశ్చిమాం సంధ్యా ముపాస్య న్యవస త్సుఖమ్. 14

పిమ్మట సూర్యు డస్తమించగా శ్రీరామచంద్రమూర్తి లక్ష్మణునిచే నోదార్చబడి సంధ్యావందనము చేసి సుఖముగా నుండెను.

తతో రఘుపతి స్తస్యాం రాత్రౌ సూర్యాత్మజాదిభిః,
సేనేయం మహతీ తీర్ణా కథం స్యాద్దుస్తరాంబుధిమ్,
ఇత్యబ్ధితరణోపాయం చింతయ న్నవస త్సుఖమ్. 15

పిమ్మట నారాత్రియందు సుగ్రీవాదులతో నీ వానరసైన్యము దుస్తర మగు నీ సముద్రము దాటుటెట్లని సదుపాయము నాలోచించుచు సుఖముగ నుండెను.

ఇత్యాశ్చర్య రామాయణే యుద్ధ కాండే ద్వితీయ స్సర్గః సమాప్తః
ఇట్లు యుద్ధ కాండమున ద్వితీయసర్గము ముగిసినది.
****

యని తెలిసికొని వారి నీ విధముగ నామె శపించెను. ఓ దంపతులారా!నన్ను దిక్కులేని పక్షిని వలె మీరు చేసినందున మీరుకూడ పక్షులై నేను భర్తృవియోగదుఃఖ మనుభవించునట్లు మీరుకూడ పరస్పర మెడబాటుగలిగి వియోగదుఃఖ మనుభవించెదరు గాక యని శపించెను. పిదప వారలు పశ్చాత్తాపపడి యామె పాదములమీదఁబడి శాపవిముక్తిని ప్రార్థింపగా, స్వభావముచే కారుణ్యము గల వకుళాంబ వారలయందు గనికరము జూపుచు నిట్లు శాప విముక్తిని జెప్పెను. ఓ దంపతులారా! మీకు శ్రీరామచంద్రమూర్తి దర్శన మయిన తోడనే శాపవిముక్తి గలుగుగాక యని చెప్పెను ఆ దంపతులు మృతినొంది హంసపక్షులయి పుట్టి, క్రమముగ దంపతులు కూడ నయి శాపవశము చేతనే పరస్పర మెడబాటు గలిగి యొకరినొకరు వెదకు కొనుచుండ మగపక్షి దక్షిణదిశనుండి వచ్చుచుండగా రామచంద్రమూర్తి దానినిఁజూచి సీతా కుశలవార్త నడుగుచున్నంతలో దైవవశముచే మగహంసను వెదకుకొనుచు నాడుహంసకూడ నచ్చటకువచ్చి తన భర్తను గలిసికొనగలిగెను. కలిసికొనుటయే కాక రామ దర్శనముచేతను తదనుగ్రహముచేతను శాపవిముక్తులై దివ్యరూపధారులై స్వర్గమునకు విమానముతో వెళ్ళిరి - అని.

తృతీయసర్గః - మూడవ సర్గ

లంకాయాం పవనాత్మజేన తు కృతం కర్మాతిఘోరం ముహు
స్సంస్మృత్యా ఽ ఽశరనాయకో ఽతిచకితః కృత్వాసదో మంత్రిణః,
ఆహూయా ప్యఖిలా న్విభీషణముఖాన్ సాపత్రపో ఽవాఙ్ముఖః
ప్రాహైవం దశకంధర స్సదసి తా న్నీతి ప్రధానం వచః. 1

(రామచంద్రమూర్తి సైన్యముతో సముద్రతీరమునకు వచ్చినట్లు చెప్పి యిప్పుడు లంకలో నీలోపుగా జరిగిన వృత్తాంతము చెప్పబడుచున్నది.) లంకలో రావణుడు హనుమంతునిచేఁ జేయబడిన యశోకవనభంగము మొదలగు ఘోరకృత్యములను మాటిమాటికిఁ బిలిచి యాసభలో సిగ్గుచేఁ దలవంచుకొని మంత్రులతో నీతియుక్తమగు వాక్యమిట్లు పలికెను.

నూనం దుష్ప్రసహా పురీ తు కపినా సేయం ప్రవిష్టా తథా
భగ్నా ఽశోకవనీ చ తేన మహిజా దృష్టా పురీ ధర్షితా,
ప్రాసాదో ఽపి తథా కృతో ఽసురవరా నైకే హతాశ్చాభవన్
లంకా ఽప్యావిలతా మనాయి సచివైః కర్తవ్య మాలోచ్యతామ్. 2

ఓ మంత్రులారా!నిశ్చయముగ మన లంక యెవ్వరికిని బ్రవేశింప శక్యము కానిది. అట్టి లంకను ఒక వానరమాత్రుడు ప్రవేశింప గలిగెను. ప్రవేశించుటయే కాక మన యశోకవనమును రూపు మాపెను. సీతను జూచెను. చైత్యప్రాసాదమును విఱుగఁగొట్టెను. పట్టణము నంతయు నల్లకల్లోలము చేసెను. రక్కసులను జంపెను. ఒక్క వానరుని నివారింప లేనివారలు పెక్కు వానరులు వచ్చిన, నేమి చేయగలరు? కావున కర్తవ్యమును మంత్రు లయిన మీరందఱు నాలోచింపవలయును.

వక్తవ్యం చ భవద్భి రద్య భవితా యద్వ్యక్త మత్యుత్తమం
లోకే ప్రాహు రనుత్తమం తు విజయం సన్మంత్రమూలం బుధాః,
మిత్త్రైర్బంధుభి రాత్మమంత్రిభి రలం మంత్రస్తు కార్యో నృపై
స్సర్వే తే ఽత్ర వసంతి కార్య మధునా యుష్మాభి రాలోచ్యతామ్. 3

ఓమంత్రులారా!మీరందఱు నాలోచించి, యే మార్గము యుక్తమో యుత్తమమో చెప్పుడు లోకములో నీతిశాస్త్ర వేత్తలు విజయమునకు మంత్రాలోచనమే మూల మని చెప్పుదురుగదా! రాజులు మంత్రాలోచనమును తమ మేలుగోరు బంధుగులతోను, మిత్రులతోను, మంత్రులతోను చేసి కార్యము నారంభింపవలెను. అట్టి వారందఱు నిచ్చటనే యుండిరి. ఇప్పుడు కర్తవ్యము నాలోచించి మీరలు చెప్పెదరు గాక.

నూనం వానరవాహినీపరివృతో లంకాం నిరాతంకతో
రామః ప్రాప్స్యతి సంతరిష్యతి సుఖం వారాంనిధిం సానుజః,
నోచే ద్బాణశతై స్తు శోషయతి వా సింధుం తు నో ద్వాపరః
కిం చాథో నగరే ప్రవిశ్య కపయః కుర్యు ర్విరుద్ధం ధ్రువమ్. 4

ఎవడో తుంటరి క్రోతివాడు గంతులుపెట్టి పోయిన మాత్రాన నింత యాలోచనము చేయవలయునా' అని యందురేమో యని చెప్పుచుండెను ఇంతమాత్రముతో సరిపోదు రామచంద్రమూర్తి వానరసైన్యముతో నిరాటంకముగా సముద్రమును దాటి లంకలో బ్రవేశించును సముద్రము నెట్లు దాటునని తలంపకుడు. తన యమోఘమైన బాణములచే సముద్రము నింకింపజేసికూడ దాటగలడు. సందియము లేదు. వానరు లెట్లయిన లంకలో బ్రవేశించి కూడని పనులుగూడఁ జేయుదురు. నిశ్చయము

తస్మా దాలోచ్యతాం యచ్చ యుక్తం హితకరం భవేత్,
ఇత్యుక్తా రాక్షసా శ్శత్రుబలాజ్ఞానవశా త్తదా,
నీతిబాహ్యా దశముఖం ప్రాహు రేవ మబుద్ధయః. 5½

కావున, మనకు మేలు గలుగునట్లు యుక్తముగ నాలోచింపుడని రావణుడు చెప్పగా, నా రాక్షసులు నీతిబాహ్యులుగాన శత్రువుయొక్క బలమును దెలిసికొనలేక రావణునితో నీ క్రిందివిధముగఁ బలికిరి.

రాజన్ కింను విషాద మేష్యతి భవాన్ పూర్వం జితా భోగిపూ
ర్యక్షేశోఽపి జిత స్త్వయాఽఽహృత మభూ త్తత్పుష్పకం వై మహత్!
త్వద్భీతే రసురో మయ స్తవ పురా కన్యాం దదా వాత్మనః
కించాభూ న్మధురాక్షసోఽపి వశతాం నీత స్త్వయా హ్యాహవే. 6½

ఓ రావణప్రభూ! నీవేల విచారపడెదవు? నాగలోకమును జయించితివి. కుబేరుని గెల్చి పుష్పకవిమానమును దెచ్చితివి. నీవలని భయముచే మయుడను రాక్షసుడు తన కొమరితయగు మండోదరిని నీకొసంగెను. యుద్ధరంగమున మధువను రక్కసుని లోబరచు కొంటివి. ఇట్టి నీవు మానవమాత్రు డొకడు లంకకు వచ్చునని భయ పడియెదవేల?

పూర్వం తత్రభవాన్ భవాంస్తు వరుణం తస్యాత్మజాం శ్చాజయః
కించ త్వం శృణు పన్నగాశ్చ విజితా నాగాధిపో నిర్జితః,
శంఖ స్తక్షక వాసుకీ చ విజితా దేవా స్తథా నిర్జితా
మాయా శ్చావగతా స్త్వయా బహువిధా రాజన్ యమో నిర్జితః. 7½

మహాత్మా! నీవు చేసిన పనుల నింకను జెప్పెదము, వినుము. పూర్వము నీవు వరుణదేవుని నతని పుత్రులనుగూడ గెల్చితివి. పాతాళమున ఆదిశేషుడు తక్షకుడు వాసుకి మొదలగు పన్నగులను గెల్చితివి. స్వర్గమున దేవతలను జయించితివి. అనేక విధములయిన మాయలను దెలిసికొంటివి. యమునిగూడ గెల్చితివి.

తస్మాత్తే సదృశో న హి ధ్రువమయం రామః కియా న్మానుషః
కించాల్పాః కపయోఽపి తిష్ఠతు భవా నత్రైవ సర్వే వయమ్,
గత్వా జేతు మలం భవేమ చ కపీ న్సర్వాం స్తథా రాఘవా
వస్మ స్వన్యమనస్సు మారుతసుతోఽకృత్యం చకారేదృశమ్. 8½

ఇందఱను జయించిన నీకు రాము డెట్లు సమాను డగును? అతడొక సామాన్య మానవుడు. అతడెంత? వానరులా అల్పులు, వీరివిషయమై యింత యాలోచన ఏల? నీ విచటనే యుండుము. మేమందఱము వెళ్లి రామలక్ష్మణులను వానరుల నందఱనుగూడ జయించి రాగలము. హనుమంతుడు వచ్చి లంక ఉగుల పెట్టినప్పుడు మీర లెక్కడికి వెళ్ళితిరని యనియెదరేమో, మే మందఱము పరాకుగా నుండుటచే నింతపని నతడు చేసెను.

జిత్వా స్వర్గ మలం సురై రభినుతః పూర్వం భవా నప్యభూ
న్నూనం కేవలమానుషా ద్రఘుపతేః కార్యాత్త్వయా నాపి భీః,
పుత్త్రం త్విం ద్రజితం భవా న్రణకృతే స్సంప్రేషయే చ్చేత్కపీ
న్సర్వానప్యయ మేక ఏవ విలయం నేష్య త్యరం రాఘవౌ. 9½

ఇదియునుంగాక స్వర్గలోకమును జయించి యచ్చటి దేవతలచేఁ బూజింపబడితివి. అట్టి నీవు కేవల సామాన్యమానవుని వలన భయపడవలసిన పనిలేదు. ఇంతయేల? నీ కుమారుడయిన యింద్రజిత్తుని నొకనిఁ బంపినఁ జాలును. అతడు సర్వనాశనమును జేయ సమర్దుడు.

పశ్చా దంబుదసన్నిభో ఽసురవరో నామ్నా ప్రహస్తః పునః
ప్రాహైవం తు చమూపతి ర్దశముఖం కృత్వాంజలిం మస్తకే,
దేవశ్చాపి భవంత మాహవతలే జేతుం న శక్తాః పురా
యుద్దే కిం పునరాశ రేశ కపయో మర్త్యాస్తు భక్ష్యాస్తవ. 10½

(సభలోని రక్కసు లిట్లు చెప్పిన పిమ్మట మంత్రులు సేవాపతులు మొదలగువార లిట్లనుచుండిరి. వారిలో ప్రహస్తుడను సేనాపతి లేచి రావణునితో నిట్లు చెప్పదొడగెను.) మేఘమువలె నల్లనివాడయిన ప్రహస్తుడను సేనాపతి రావణునితో నిట్లు చెప్పెను. ప్రభువర్యా! నీకేల యీ విచారము, దేవతలుకూడ యుద్ధములో నిన్ను జయింప జాలరుగదా! ఇక క్రోతులా నీ యెదుట నిలిచి యుద్ధము చేయగలవా? మన కాహారము లయిన మానవులా యుద్ధము నీతోఁ జేయునది

పూర్వం తేన హనూమతా కృత మిదం లంకాపురీధర్షణం
నూనం రాత్రిచరప్రమాదవశతో జాతం న చ ద్వాపరః
యాస్య త్యద్య సమీరసూను రసుభిః కుత్రాధునా వా విభో
కర్తుం భూమి మిమా మవానరయుతాం శక్తో ఽహ మాజ్ఞాపయ. 11½

హనుమంతుడు లంకాపురినంతను అల్లకల్లోలము చేయుట రాక్షసులు ప్రమాదముతో నుండుటచే (అనగా మమ్ము నెదిరించు వా డెవ్వడు?అని యేమఱి యుండుటచే) తటస్థించెను గాని, లేకపోయిన ప్రాణములతో పోవగలడా? ఇప్పుడు మాత్ర మా క్రోతి ప్రాణములతో నెచ్చటకుఁ బోగలడు? చతుస్సముద్రపర్యంతమయిన యీ భూమిపై వానరులను వారు లేకుండఁ జేసెదను.

పశ్చా ద్దుర్ముఖ ఏవ మాహ దనుజాధీశం విధాయాంజలిం
నాథాహం పరిఘం ప్రగృహ్య గతవాన్రామం తథా లక్ష్మణమ్,
సుగ్రీవాంగదముఖ్యవానరవరై స్సాకం విహత్యాశు తే
ప్రాప్స్యే మ్యంతిక మాశు మా మధిపతే ఽస్మాకం సమాజ్ఞాపయ. 12½

ఇట్లు ప్రహస్తుడు చెప్పిన పిదప దుర్ముఖుడు లేచి చేతులు జోడించి రావణునితో నిట్లు చెప్పదొడగెను. రాక్షసరాజా! నే నొకడనే యీ నిమిషమునఁ బోయి పరిఘను జేతబట్టి సుగ్రీవాది వానరసహితముగా రాముని దెగటార్చి నీయొద్దకు వచ్చెదను. నా కాజ్ఞ నిమ్ము.

తతః కౌంభకర్ణి ర్నికుంభో ఽసురస్తం
దశాస్యం ప్రతీదం వచః ప్రాహ నమ్రః,
భవంతస్తు సర్వే వసం త్వత్ర తూర్ణం
హనిష్యా మ్యహం తం సమూలం తు రామమ్. 13 ½

పిదప కుంభకర్ణుని కొడుకయిన నికుంభుడు లేచి నమ్రతతో రావణుని గూర్చి యిటులఁ బలికెను. రాక్షసరాజా! మీర లందఱు నిచ్చట నే యుండుడు. నిశ్చయముగ రాముని సమూలముగ నే నొక్కడనే హతమార్చి వచ్చెదను.

పశ్చా ద్వజ్రహనుః ప్రాహ దశానన మిదం వచః,
భక్షయిష్యా మ్యహం సర్వా న్వానరాంశ్చ నరావపి. 14½

పిదప వజ్రహను వనువాడు రావణునితో నిటుల జెప్పెను. మహాప్రభూ! దీనికింత యాలోచన మేల? నే నొక్కడనే పోయి నరులను, వానరులను గూడ నందఱను భక్షించి వచ్చెదను.

యజ్ఞహా రభసశ్చాథ మహాపార్శ్వో మహోదరః,
సూర్యశత్రుశ్చ సుప్తఘ్నో దుర్ధర్ష శ్చేంద్రజి త్తథా.
వజ్రదంష్ట్రో ఽతి కాయశ్చ విరూపాక్ష శ్చ పట్టసాన్,
ప్రగృహ్య పరిఘా న్బాణా న్భ్రామయంతో ఽబ్రువ న్ప్రభుమ్. 15-16 ½

పిదప యజ్ఞహుడు, రభసుడు, మహాపార్శ్వుడు, మహోదరుడు, సూర్యశత్రువు, సుప్తఘ్నుడు, దుర్ధర్షుడు, ఇంద్రజిత్తు, వజ్రదంష్ట్రుడు, అతికాయుడు, విరూపాక్షుడు ప్రహస్త నికుంభాదుల మార్గము ననుసరించి వారివారి యాయుధములను జేతఁబట్టి త్రిప్పుచు రావణునితో నిటుల బలికిరి.

రామం లక్ష్మణసంయుతం రవిసుతం లంకాపురీధర్షకం
సామీరిం చ కపీ న్పరానపి వయం హన్యామ నూనం విభో,
కించైక స్తవ సూను రింద్రజి దయం సర్వా న్హనిష్యత్యరం
తూష్ణీం తిష్ఠ విముంచ శోక మధునా త్వం నస్సమాజ్ఞాపయ. 17½

ఓ రాక్షసరాజా! రామలక్ష్మణులను, వానరరాజైన సుగ్రీవుని, లంకాపురి నల్లకల్లోలము చేసిన హనుమంతుని, నితరవానరుల నందఱను మేమిపుడే వెళ్ళి చంపి వచ్చెదము. మేమందఱముకూడ నక్కర లేదు. ఒక యింద్రజిత్తే వారల నందఱను హతము చేసి రాగలడు. నీ విచటనే యూరకయుండుము విచారమును విడువుము, మమ్ముల నాజ్ఞాపింపుము.

మృత్యుంజయం సమభ్యర్చ్య వరా న్యోఽన్యసుదుర్లభాన్,
ప్రాప, యో మఘవానంచ బద్ధ్వా చానీతవా న్పురీమ్,
తవాత్మజే స్థితే తస్మి న్వికలః కిం భవా నభూత్. 18-19

రాక్షసరాజా! ఏ యింద్రజిత్తు మృత్యువును జయించిన పరమేశ్వరుని వలన దుర్లభములైన వరములను బొందియుండెనో, ఏ మహాశయుడు దేవేంద్రుని బంధించి లంకకు దెచ్చెనో, అట్టి నీ కొడుకుండ నీ వేల విచారపడుచుంటివి?

ఏవం పౌరుషవాక్యాని వదత స్తా న్నిశాచరాన్
వారయి త్వోపవేశ్యాథ ప్రాంజలి స్స న్విభీషణః,
నమస్కృత్యాఽశరాధీశం ప్రాహైవం ధర్మతత్పరః 20-21
కార్యస్య సాధనే నీతా *వుపాయత్రయ మీరితం.

ఈ ప్రకార మాయుధముల జేతఁబట్టి పౌరుషవాక్యములను బలుకుచున్న యందఱను నివారించి వారివారి స్థానములఁ గూర్చుండబెట్టి విభీషణుడు సోదర ప్రేమచే రావణునిగూర్చి నమస్కారపూర్వకముగ నిట్లు చెప్పదొడగెను.

*తదుపాయై రసాధ్యే తు కార్యే దండః ప్రకీర్తితః,
ప్రథమోక్తా నుపాయాం స్త్రీ న ప్రయుజ్యైవ సోదర,
దండోపాయప్రయత్నస్తు రిపౌ యుక్తో భవేన్న హి. 22½

అన్నా! *కార్యమును సాధించుటకు సామదానభేదములను మూడుపాయములే రాజనీతియందుఁజెప్పబడినవి. ఈ మూడుపాయములచే కార్యము సాధింపబడదేని దండోపాయమును బ్రయోగింపవలయు నని

---

*ఉపాయత్రయ మీరిత మితి-ఏవమేవ కామందకే సందృశ్యతే,"సామాదీనా ముపాయానాం త్రయాణాం విఫలేన యే, వినయే న్నయసంపన్నో దండం దండ్యేషు ధర్మబ్"దితి

*కార్యమును సాధించుటకు సామదానభేదములను మూడుపాయములే కామందకమను నీతిశాస్త్రములందు నివ్విధముగనే కన్పడును. (ఏమన") "సామదానభేదములను నుపాయములు మూడును విఫలము లయినపుడు దండోపాయమును బ్రయోగింపవలయు"నని.

నీతిశాస్త్రమునఁ జెప్పబడెను. మొదటఁ బ్రయోగింపవలసిన సామదాన భేదోపాయములను మూడిటి నుపయోగింపకయే దండోపాయమునకు (యుద్ధమునకు) ప్రయత్నించుట యుక్తముగా లేదు.

ఏవ మేవ స్తువం త్యేతే కార్య మాయోధనం తు యైః,
తద్విధాయక శాస్త్రం తు స్మారయామి తవాధునా,
***పురుషా వింశతిః ప్రోక్తా యోద్ధవ్యా నీతికోవిదైః. 23-24**

అన్నా!మనవారలు వీరు యుద్ధమును బొగడుచున్నారుగదా!ఎవరితో యుద్ధము చేసిన జయము గలుగునో, ఆ విషయమును దెల్పు శాస్త్రములను నీకుఁ దెలిసినను జ్ఞాపకము చేయుదును. వినుము *ఇరువది రకముల పురుషులతోనే యుద్ధము చేయవలయునని నీతి వేత్తలు చెప్పుదురు. (వారిలో రామచంద్రమూర్తి చేరడని భావము.)

భ్రాత స్సంశృణు వచ్మి తథ్య మబల శ్శాఖామృగః కశ్చన
ప్రాప్యైతాం నగరీం విధాయ విబుధైః కర్తుం త్వశక్యం పురా,
కర్మాద్యపి భయావహం జనకజాం దృష్ట్వా యయౌ స్వేచ్ఛయా
రామస్యాంతిక మాశరాః పునరిమే నాత్రస్థితాః కిం తదా. 25

ఓ సోదరా! సత్యముగ నొక వాక్యమును చెప్పెదను వినుము. బలము లేని యొక వానరుడు మన లంకాపురి కరుదెంచి దేవతలు సైతము చేయలేని భయంకర మగు కృత్యమును గావించి సీతాదేవిని జూచి స్వేచ్ఛగా శ్రీరాముని యొద్ద కేగెను. అప్పు డీ రాక్షసు లిక్కడ లేరా?

---

*పురుషా వింశతిః ప్రోక్తా ఇతి-"బాలో వృద్ధో దీర్ఘరోగీ తథా జ్ఞాతిబహిష్కృతః, విరక్త ప్రకృతిశ్చైవ దేవబ్రాహ్మణ నిందకః, దుర్భిక్ష వ్యసనోపేతో విషయే త్వతిసక్తిమాన్, భీరుకో భీరుకజనో లుబ్ధో లుబ్ధజన స్తథా, అనేక చిత్తమంత్రశ్చ దైవ చింతక ఏవ చ, దైవోపహతకశ్చాపి బలవ్యసనసంయుత, అదేశస్థో బహురిపు ర్యుక్తో కాలేన యశ్చన, సత్యధర్మవ్యపేతశ్చ వింశతిః పురుషా అమీ ఏ తైస్సందిం న కుర్వీత నిగృహ్ణీయాత్తు కేవలమ్, ఇతి.

* ఇరువది రకముల పురుషులతో-

బాలుడు, వృద్ధుడు, దీర్ఘరోగి, జ్ఞాతులచే బహిష్కరింపబడిన వాడు, విరక్తి గలవాడు, దేవబ్రాహ్మణులను నిందించువాడు, దారిద్ర్య కష్టముతో నున్నవాడు, భోగలంపటుడు, భయస్వభావము గలవాడు, లుబ్ధుడు, ఏకాభిప్రాయము కాని యాలోచన ప్రకారము చేయువాడు, దైవసాహాయ్యము లేనివాడు, చతురంగ బలసంబంధ మయిన వ్యసనము గలవాడు; ఎక్కువ శత్రువులు గలవాడు, ఒకని యాజలో నుండువాడు, సత్యధర్మములకు దూరమైనవాడును - ఈ మొదలయిన యిరువది పురుషులతో యుద్ధము చేయవలయును పై వారలతో సంధి చేసికొనగూడదు. (అని నీతిశాస్త్రమున చెప్పుడు)

ఏతాదృ క్ఛతకోటివానరయుత స్సూర్యాత్మజేనాన్వితః
సంయుక్త స్త్వనుజేన రాఘవవిభు స్తీర్త్వాంబుధిం సత్వరమ్,
లంకా మేష్యతి నూన మాహవతలే యోద్ధుం బలాఢ్యై స్తుతై
రేతేషు ప్రభవే త్సమీరజమహాశౌర్యాతిదూరేషు కః. 26

ఇట్టి నూరుకోట్ల వానరులతో సుగ్రీవునితో లక్ష్మణునితో శ్రీరామచంద్రమూర్తి సాగరము దాటి లంకకు రాగలడు. నిశ్చయము. యుద్ధ రంగమున బలాఢ్యులైన వారితో యుద్ధము చేయుటకు హనుమంతుని శౌర్యమునకు జాలని మన రాక్షసులలో నెవ్వడు సమర్థుడు?

కించ యుద్ధనిమిత్తం చ కిమస్తి దనుజేశ్వర!
మారితా దనుజాః పూర్వం తేన మారుతసూనునా,
ఏవం త్వయా చే త్కథితం వచ్మి తత్కారణం శృణు. 27½

రాక్షసేంద్రా! ఇప్పుడు రామునితో యుద్ధమునకు మాత్రము కారణ మేమున్నది? లేకేమి? రాముడు వాయుపుత్రునిచే మన రాక్షసులను జంపింపలేదా యందువేని దానికి కారణము జెప్పెద వినుము.

ఆత్మజాయా పరై ర్లోకే హృతా యది తదా పునః,
కోను తిష్ఠతి తేజస్వీ తూష్ణీం వద దశానన!
స్వజాయాన్వేషణే రామః ప్రేషయామాస మారుతిమ్,
సీతాం నిరీక్ష్య గచ్ఛంతం ప్రథమం మారుతిం పునః.
ఆతాడయ న్నిమే దైత్యా స్స్వరక్షార్థం తు మారుతిః,
రాక్షసా న్హతవా న్నూనం దోష స్తస్య న విద్యతే. 28-30½

లోకమున నితరులు తన భార్యను హరించినప్పుడు పరాక్రమము గలవా డెవ్వడైన నూరకుండునా? శ్రీరాముడు హనుమంతుని సీతాన్వేషణమునకై పంపెను. ఆ సీతాదేవిని గాంచి వెళ్ళుచుండగా మున్ముందు మన రాక్షసులు హనుమంతుని గొట్టిరి అతడాత్మరక్షణకై మన రాక్షసులను జంపెను. నిశ్చయము. ఇందతని తప్పేమున్నది?

రామేణ యోద్ధు మధునా యతసేఽధిప త్వం
తే తత్కృతాఽపకృతి రీదృగితి త్వమేవ,
బ్రూహ్యేశరేశ! గహనస్థితతత్కళత్రం
హృత్వాఽపకార మధికం కృతవాం స్త్వ మాదౌ. 31½

రాక్షసేంద్రా! రామునితో నిపుడు యుద్ధము చేయఁ బ్రయత్నించుచున్నావు గదా! ఆయన నీకుఁ జేసిన యపకార మేదియో యిట్టిదని నిరూపించి నీవే చెప్పుము. మొదట నెవ్వరి కెవ్వ రపకారము చేసిరని విచారింతము. ఎచ్చటనో యడవిలో నున్న రాముని భార్య నపహరించి తెచ్చి యాయనకు మొదట నపకారము చేసినవాడవు నీవే కదా.

ఖరాదయో హతాః పూర్వం రాఘవేణేతి చే ద్భవాన్,
వదతి భ్రాత రస్యాపి కారణం భగినీ తవ,
తత్రాపి దోషలేశోఽస్తి రాఘవే న హి రావణ. 32-33

అన్నా! ఖరదూషణాదులను ముందు రాముడేగదా చంపెనని యనియెదవేమో కాని, దానికి కారణభూతురాలు నీ చెల్లెలే యై యున్నది. ఆ ఖరదూషణాదులను జంపుటలోగూడ రాముని తప్పు లేదు. అనగా శూర్పణఖ ఖరదూషణాదులను రాముని మీదికి దండెత్తి పంపగా వారలు రాముని మీదికి యుద్ధమునకు బోయిరి. తనప్రాణమున కపాయము వచ్చినపుడు తమ్ము తాము రక్షించుకొనుటకు రాముడు ఖరదూషణాదులతో యుద్ధము చేసెను. (రాముని తప్పులేదని, భావము.)

పరదారాపహరణ మాయుః కీర్తిం వినాశయేత్,
లంకానివాసినాం నూనం నాశహేతు ర్మహీసుతా.
భవిష్యతి న సందేహ స్త్యజ్యతా మధునాఽపి వా,
యుద్ధకారణ మేవాద్య న భవే త్తేన తే పునః. 34-35

రాక్షసేంద్రా!పరదారాపహరణము వలన ఆయువు, కీర్తియు గూడ నశించును. ఈ లంకలోని వారి కందఱకు, అపాయము కలుగుటకు సీతయే కారణము. ఇందుకు సందియము లేదు. ఇప్పుడైనను మించలేదు, సీతను విడిచిపెట్టుము. అట్లు చేసినచో నీకును ఆ రామునకు నిక యుద్ధకారణమే లేకపోవును.

కాముక స్సన్నహం సీతాం లంకాం నానీతవా న్ధ్రువమ్,
కింతు మత్సోదరా స్తేన హతా స్తద్రామ మాహవే.
హంతు మేవాత్ర మహిజా మహ మానీతవా నితి,
వదే ద్యది భవాం స్తే స్యా త్సీతయా కిం ప్రయోజనమ్.
త్యక్త్వా తాం రాక్షసై స్సాకం వ్రజే ద్రామాంతికం భవాన్,
యోద్ధుం తదా పురీయం స్యా ద్రక్షితా న చ తేఽయశః. 36-38

నేను సీతను కాముకుడనై తీసుకొని రాలేదు. ఖరదూషణాదులను రాముడు చంపెను గాన యుద్ధమున రామునిగూడ నేను జంపవలయునని యాయనను యుద్ధమునకు లాగుటకై సీత నిచటకు దెచ్చితి నని యనియెద వేమో! అట్లయినచో సీతతో నేమిపని? ఆమెను విడిచిపెట్టి రాక్షసులతో రామునిమీదికి నీవే యుద్ధమునకు బొమ్ము. అప్పుడు లోకము మెచ్చును. (అనగా, అతని తమ్ములను జంపిన హేతువుచే రావణుడు యుద్ధమునకు వచ్చెనని లోకము మెచ్చునని భావము.) సీతను విడిచి యచ్చటకే యుద్ధము చేయబోయినచో నీకు నపకీర్తియు నుండదు. లంకయు సురక్షితముగా నుండును.

భ్రాతస్త్వం శృణు రాఘవోఽమితబలో ధర్మానురక్త స్తథా,
యత్ర స్థాస్యతి ధర్మబుద్ధి రతులా తత్ర స్థిత స్స్యాజ్జయః.
తాదృ గ్ధర్మయుతేన రామవిభునా యోద్ధుం ప్రయత్నస్తు తే
యుక్తో నైవ భవే త్సమర్పయ మహీజాతాం తు తస్మై ద్రుతమ్. 39

అన్నా! వినుము. రామచంద్రమూర్తి సామాన్యబలము కలవాడుకాడు మఱియు దేహబలమునకు దోడు ధర్మబలము గలవాడు. కావున నెచ్చట ధర్మముండునో, అచ్చటనే జయముగూడ నుండును. అట్టి ధర్మాత్ముడగు రామునితోఁ గయ్యమునకుఁ బ్రయత్నించుట మంచిది కాదు. వెంటనే సీతను రామునకు సమర్పింపుము.

మదుక్త వచనం తాత శృణోతి యది నో భవాన్,
రాక్షసై స్సహ లంకేయం వినష్టా స్యా ద్ద్రుతం విభో. 40

తండ్రీ! నేను చెప్పినమాటను నీవు వినకపోతివేని (అనగా సీతను రామచంద్రమూర్తికి సమర్పింపవేని) రాక్షసులతో సహితము లంకాపట్టణము నాశన మైపోవును.

న కేవలం భవా న్రాజా మమ భ్రాతేతి గౌరవాత్,
తత్ప్రీతితశ్చ నత్వాఽహం వచ్మి మద్వచనం శృణు. 41

నీవు నాకు రాజవుమాత్రమే కావు. అన్నవు కావున గౌరవముతోను భ్రాతృ ప్రేమచేతను నమస్కరించి యింతగా జెప్పుచుంటిని. నా మాటను వినుము.

భ్రాత ర్మామనుగృహ్ణీష్వ కృపాం కురు మయి ప్రభో,
పథ్యం శుభకరం తేఽహం వచనం వచ్మి తచ్ఛృణు. 42

అన్నా! నన్ననుగ్రహింపుము. నా యందు దయయుంచుము, నీకు మేలు గలుగునట్టి యథార్థ మయిన మాటను జెప్పుచున్నాను. వినుము.

ఏవ మాత్మహితం తస్మి న్వదత్యపి దశాననః,
త ద్వచ శ్శ్రవణేఽభీష్టం హితోఽసురనాయకః,
విరమ్య సదస స్తూర్ణ మగా దాత్మనికేతనమ్. 43½

ఇవ్విదముగఁ దన మేలుగోరి విభీషణుడు చెప్పుచున్నను నతని మాటలను వినుటయం దిష్టము లేక రావణుడు నాటిదినము సభ చాలించి యింటికి వెడలిపోయెను

ఇత్యాశ్చర్య రామాయణే యుద్ధకాండే తృతీయ సర్గ స్సమాప్తః
ఆశ్చర్యరామాయణమున యుద్ధ కాండమున మూడవ సర్గము సమాప్తము
****

చతుర్ధశ స్సర్గః - నాల్గవ సర్గ

తతః పరదినే ప్రాతః పున ర్బోధయితుం హితమ్,
దశాననస్య భవనం నిర్జగామ విభీషణః. 1

పిమ్మట మరునాటి యుదయమున విభీషణుడు మరల హితబోధ చేయుటకై రావణుని గృహంబున కరిగెను. (ఉదయమున విభీషణుడు వెళ్ళిన కారణ మేమనగా రావణుడు స్నానసంధ్యాజపములు చేసికొను కాలముగాన శాంతచిత్తుడుగ నుండుననియుఁ దనమాటలను శాంతముతో వినుననియు దలచి యుదయమున వచ్చెనని తెలియదగును.)

తత్ర గత్వా దశాస్యం తం రక్షోద్విజగణార్చకమ్,
నమస్కృత్య తదా ప్రాహ ప్రాంజలి స్స న్విభీషణః. 2

విభీషణు డచ్చటకు వెళ్ళి రాక్షసబ్రాహ్మణులఁ బూజించుచున్న రావణునకు నమస్కరించి దోసిలొగ్గి భక్తితో నిటులఁ బలికెను.

భ్రాత ర్మే వచనం శ్రోతు మనిచ్ఛత్యపి వై త్వయి,
త్వయి ప్రేమవశా ద్భూయో వక్తుమాగాం తవాంతికమ్. 3

ఓ సోదరా! నా మాట నీవు విన గోరకపోయినను సోదరప్రేమచే మరలఁ జెప్పుటకు నీ యొద్దకు వచ్చితిని.

సాధ్వీ భూమిసుతా యదాఽత్రభవతాఽఽనీతా తదారభ్య వై
రక్షోధీశ బహూని దుష్టశకునా న్యత్రోద్భవంతి ధ్రువమ్
నాగ్ని ర్భాతి విశేషతః పరివృతో ధూమేన శాలా స్వలం
కించోధాంసి గవాం పయోవిరహితా న్యత్యంతశుష్కాణి చ. 4

ఓ రాక్షసేంద్రా! పతివ్రతయగు సీతాదేవిని నీ వెప్పు డీ లంకకుఁ దెచ్చితివో, అప్పటి నుండి యిచ్చట దుశ్శకునములు గానవచ్చుచున్నవి. వానిని గొన్నిటిని జెప్పెదను, వినుము. అగ్నిశాలలో అగ్ని మిక్కిలి పొగతోఁ గూడుకొని ప్రకాశించుట లేదు. ఆవుల పొదుగులు పాలు లేక యెండిపోయినవి.

చక్రాకారతయా గృహేషు గరుడా నూనం భ్రమంతి ప్రభో
కించాగ్న్యాయతనేషు పన్నగవరాః ప్రాయ శ్చరంత స్థ్సితాః,
సర్వేఽ ప్యత్ర విదం త్యథాపి చకితా స్తే నాబ్రువ న్కించన
భ్రాత స్త్వం తు మయా సమీరిత మిదం పృష్ట్వాఽసురా న్విద్ధ్యరమ్. 5

గ్రద్దలు గ్రహముల పైన చక్రాకారముగా దిరుగుచున్నవి. అగ్ని శాలలలో సర్పములు ప్రాకుచున్నవి. ఈ సంగతి లంకలోనివారి కందరికిఁ దెలిసినను నీకు భయపడి చెప్పరైరి. నీవు సోదరుడవని నేను జెప్పితిని. నేను జెప్పినది నిజ మగునో కాదో నీవు విచారించి తెలిసికొనుము.

తచ్ఛ్రుత్వాఽథ విభీషణం దశముఖః క్రుద్ధో వచః ప్రాహ తమ్
రేరే ప్రాణభయం కిమాగత మభూ దేవం వృథా జల్పసి,
రామో భూమిసుతాసమీప మపి నో ప్రాప్తుం సమర్థో భవే
ద్దైవై శ్చాపి సమేత్య వా రఘుపతి ర్మేఽగ్రే న హి స్థాస్యతి. 6

పిదప రావణుడు విభీషణుని మాటలు విని కోపముతో నిటులఁ బలికెను ఓరీ! అది యట్లుండనిమ్ము ఇప్పుడు నాకు వచ్చిన ప్రాణభయ మేమి? రాముడు దేవతలను సహాయముగా దీసికొనికూడ సీత యొద్దకు రాలేడు. నా యెదుట నిల్వలేడు

ఇత్యుక్త్వా రావణః క్రుద్ధ స్సంత్యజ్య చ విభీషణమ్,
పున స్సభాం గత శ్శీఘ్రం భూయో మంత్రయితుం హి తైః. 7

ఇట్లు రావణుడు కోపముతోఁబలికి విభీషణుని విడిచి మరల వేగముగ హితులతో నాలోచించుటకై సభ కేతెంచెను.

ప్రహస్తాద్యసురైః పూర్ణాం సభాం వీక్ష్య సమంతతః,
సేనాపతిముఖా నేవం ప్రాహ పఙ్క్తిముఖ స్తతః. 8

ప్రహస్తుడు మొదలగు మంత్రులతో నిండియున్న సభను తేరిపార జూచి రావణుడు వారితో నిటులఁబలికెను.

ప్రతికార్యం సదైతావ ద్భవతాం మత మాశ్రితః,
కృతవా నహ మద్యాపి భవతాం సమ్మతం యథా.
ప్రవర్తేఽహం సమాలోచ్య వక్తవ్యం మద్ధితైషిభిః,

కుంభకర్ణో౽పి చాగా ద్వ్యై సభా మేతం సముత్థితః.
సో౽యం దక్షిణబాహు ర్మే సమేతిస్మ సభా మిమామ్,
తదాగమనతో నూనం సభేయం పూర్ణతాం గతా. 9-11

ఓ మంత్రులారా! ఇంతవర కే పని చేసినను మీ యభిప్రాయమును కనుగొని మీమీ యిష్టము చొప్పున జేయుచుంటిని. ఇప్పుడును మీ యిష్టము చొప్పుననే చేయుదును. నా మేలును గోరిన మీరలు చక్కగ నాలోచించి చెప్పవలయును. నాకుఁ గుడిభుజము వంటి వాడైన కుంభకర్ణుడు నిదురనుండి లేచి సభకు వచ్చినందున సభ నిండుసభగా నిపుడున్నది.

ఏతావత్తు మదాశయో౽పి *భవతాం నోక్తో౽ద్య వచ్మ్యాశరాః
వైదేహీం గహనే స్థితాం రఘుపతే ర్జాయాం సురూపా మహమ్,
కామేనైవ సమానయం మహిసుతా నోరీచకారాపి మాం
భుజాతాపగమే భవే న్మమ మృతి ర్యుద్ధే౽స్తి తద్వాపరః. 12

*ఓ మంత్రులారా! నా మనస్సులోని యభిప్రాయమును నేను మీ కింతవరకు జెప్పియుండలేదు. ఇప్పుడు చెప్పుచున్నాను, వినుడు. జనకుని కొమార్తెయును, రాముని భార్యయును, త్రిలోకసుందరియు నగు సీత దండకవనమునం దుండగా నే నామెను కామముచే లంకకు దెచ్చితిని. కాని యామె యింతవరకు నన్నంగీకరింపలేదు. యుద్ధములో నేను చత్తునో చావనో సందియము కాని, సీత లేకపోయినచో మాత్రము కామాగ్నిచే నేను చచ్చుట నిజము.

కిం చ రామో౽ర్కజాతాద్యై ర్వానరై స్సహితో౽ంబుధేః,
తీరే సమేత్య స్థితవాం స్తరిష్యతి చ వారిధిమ్.
హత్వా రామం యథా సీతాం లభే౽హం సచివోత్తమాః,
తథోపాయం సమాలోచ్య భవంతః కథయంతు మే. 13-14

---

*భవతాం నోక్త ఇతి-అనే నైతావద్రావణకృతసీతాపహరణవృత్తాంతో హనుమత్కృత లంకాదహన పర్యంతం కేషాంచి దేవ జ్ఞాతపూర్వో న తు సర్వేషా మిత్యవగమ్యతే. అంతఃపుర స్త్రీణాం కాసాంచి ద్విజ్ఞాతః తద్వారతో విభీషణో౽పి తతస్తతో జ్ఞాతవా నితివేద్యమ్

*దీనిని బట్టి జూడ రావణుడు సీతను రహస్యముగా నుంచి నట్లును ఏ కొందరికో తెలిసినను ఈ విషయ మందఱకు తెలియనట్లును; హనుమంతుడు వచ్చి లంకను దగుల పెట్టిన తర్వాత అందరికి తెలిసినట్లును గోచరించుచున్నది

ఓ మిత్రులారా! రాముడు మనపై దండెత్తుటకై సుగ్రీవాది వానరులతో బయలుదేరి సముద్రతీరమునకు వచ్చి విడిసియున్నటుల దెలియుచున్నది. అంతవరకు వచ్చినవాడు సముద్రమును గూడ నెట్లో దాటి రాగలడు, ఇప్పుడు కర్తవ్య మేమనగా, రాముని నెట్లో చంపి సీత దక్కునట్లు చేసికొనుట నా ముఖ్యోద్దేశము. దీనికి దగిన సలహా మీరు చెప్పవలయును.

తచ్ఛ్రుత్వా కుంభకర్ణస్తు క్రుద్ధో వాక్యమువాచ తమ్,
క మాపృచ్ఛ్య భవా న్సీతాం రామలక్ష్మణరక్షితామ్.
ఆనీతవా నభూ త్కార్యం సమాలోచ్య భవా న్పునః,
కృతవా న్వాఽధునా కృత్వా కార్యం తే మంత్రణం పునః.
న యుక్తమితి మన్యేఽహం కార్యస్య కరణా త్పురా,
మాదృశా న్పృష్టవాం శ్చేత్త్వ ముపాయం తు వదేమహి. 15-17½

రావణుడు పై విధముగ జెప్పుచుండగా, కుంభకర్ణుడు లేచి కోపముతో రావణునితో నిటులఁ బలికెను. రాక్షసేంద్రా! మొదట నీ వెవనితో సంప్రదించి రామలక్ష్మణులచే రక్షింపబడుచున్న సీతను నీ విచటకు దొంగిలించి తెచ్చితివి? మొదట చక్కగ నాలోచించి కార్యము చేయవలయునే? సీతను నీ విచటకుఁ దీసికొనిరాక పూర్వమే నాబోంట్లను నీ వడిగియున్నచో మేము మంచి సలహా చెప్పియుదుము గదా!

ప్రాణాపాయస్య సమయే విచారే కిం ఫలం భవేత్,
రాజకార్యే ష్వలం మంత్రం ప్రథమం యః కరోతి సః,
స్వకార్యస్య వినాశేఽపి విచారం న గతో భవేత్. 18

ప్రాణముమీదికి వచ్చిన తర్వాత నీ విప్పు డాలోచించిన ఫల మేమి? రాజ కార్యములలో మొదట జక్కగ నాలోచించి ప్రారంభించిన కార్యము, పిమ్మట చెడిపోయినను విచార ముండదు

భ్రాత స్త్వం త్వతిదుష్టకార్య మధికాపాయాన్వితం దుస్సహం
పూర్వం వై కృతవా నభూ రనుచితం హ్యద్యాపి ధన్యో భవాన్,
యద్రామస్తు తథా భవంతమనఘ స్సంవీక్ష్య వైనావధీ
త్తత్రై వాత్మకళత్ర చౌర్యసమయే తస్యాద్య తుష్టో భవ. 19½

అన్నా! మిక్కిలి యపాయకర మయినదియు దుస్సహ మైనదియు ననుచితము నగు దుష్టకార్యమును జేసితివి, ఇప్పటికి నీవు చాల ధన్యాత్ముడ వేయని చెప్పవచ్చును. ఎందువలననగా, సీత నపహరించు కాలము రాముడు నిన్ను జూచియుండినచో నప్పుడే నిన్ను హతమార్చి యుండును. అట్లు దిక్కులేనిచావు గలుగనందుకు నీవు సంతోషింపుము.

యద్య ప్యనుచితం కర్మ త్వయా కృత మజానతా,
సర్వం సమీకరిష్యామి స్వస్థచిత్తో భవ ప్రభో! 20½

అన్నా! నీవు తెలిసియో తెలియకయో అనుచితమయిన పని చేసితివి. చేసినదానికి వగవ పనిలేదు. సర్వమును నేను సమకూర్చెదను. నీవు స్వస్థచిత్తుండవై యుండు మని చెప్పి విరమించెను

మహాపార్శ్వ స్సముత్థాయ ప్రాహైవ మథ రావణమ్,
ప్రాణైః కంఠగతై ర్వాపి న త్యాజ్యా భూమిజా త్వయా. 21½

పిమ్మట మహాపార్శ్వుడు లేచి రావణునితో నిటుల ఁబలికెను. ప్రాణము కంఠగత మైనను (అనగా ప్రాణముమీదికి వచ్చినను) సీతను మాత్రము నీవు విడువగూడదు.

కుంభకర్ణేంద్రజిన్ముఖ్యాః పంచషా వా వయం విభో!
సమూలం రాఘవం హంతుం సమర్థా స్తదలం భియా. 22½

రాక్షసేంద్రా! కుంభకర్ణుడు, ఇంద్రజిత్తు మొదలగు మే మైదారుగురమే రాముని సమూలముగా హతము చేయ సమర్థులము నీవు బయపడవలసిన యవసరము లేదు.

పశ్చాత్తత్ర నిశాచరా దశముఖం ప్రాహు స్తదైవం విభుమ్
సంహార శ్చ కియా న్భవిష్యతి విభో! శాఖామృగాణాం తు నః
రామార్థే పరిచింతనం త్విద మహో బ్రహ్మాస్త్రపాత శ్చకే
లంకాదగ్ధృకపీంద్రసంహృతికృతి స్త్వేకాఽధునా చింత్యతామ్. 23½

పిమ్మట సభలోని రక్కసులు తమ ప్రభువగు రావణునితో నిటుల పలికిరి. రాక్షసేంద్రా! కోతులను జంపుట యనగా మా కెంతపని. రాముని విషయమై యింత యాలోచన పిచ్చుకమీద బ్రహ్మాస్త్ర ప్రయోగమువలె నున్నది. మన మాలోచించవలసినది యొక్కటి మాత్ర మున్నది, అది యేదన?లంకను దగులబెట్టిన కోతిని జంపు విషయమై యాలోచించవలెనని.

తతో విభీషణః ప్రాహ రావణం ప్రాంజలి ర్వచః,
రాక్షసానాం రంజనం తు తవ కార్యం మహాప్రభో!
తేషా మపకృతి ర్నూన మయుక్తా దశకంధర! 25

పిమ్మట విభీషణుడు లేచి చేతులు జోడించి రావణునితో నిటులఁ బలికెను. రాక్షసేంద్రా! రాక్షసులను సంతోషపెట్టుట నీవు చేయవలసిన పని, కాని రాక్షసుల కుపద్రవము గలుగునట్లు చేయుట నీకు యుక్తమయిన పని కాదు.

త్వయైకేన కృతం పాప మేకేన న గతం భవేత్,
ఆవరిష్యతి సర్వాంశ్చ లంకాపురనివాసినః.
మహాద్రిసన్నిభా నూనం కపయో ఽత్ర సమాగతాః,
సమావృత్య పురీం సర్వాం పీడయేయు రిమాః ప్రజాః. 26-27

అన్నా! నీవొక్కడవు చేసిన పాపము నీతోనే పోదు. లంకలో నున్న యందఱకు నది చుట్టుకొనును, ముందు జరుగబోవునది చెప్పెదను వినుము. పర్వతాకారము గల వానరులు ఇచటకు వచ్చి లంకనంతను ముట్టడించి స్త్రీలు పురుషులను వివక్షత లేకుండ నందఱను బాధించెదరు.

యేన త్వం తు పురా జిత స్సురపతేః పుత్రేణ నూనం విభో
యే నైకేన శరేణ సోఽపి నిహత స్తం మన్యసేఽల్పం త్వహో,
ఏతస్మాదధికం కిమస్తి భువనే మౌర్ఖ్యం దశగ్రీవ! హా
పూర్వం రామహతో విరాధదనుజ స్తద్దీనవీర్యః కిము? 28

అన్నా! నీవొక సంగతిన్ని బాగుగ నాలోచించుము. పూర్వము ఏ వాలి నిన్ను జయించి తన పట్టణమునకుఁ దీసికొనిపోయి నిన్ను బంధించి ముప్పుతిప్పలు పెట్టెనో; ఆ వాలిని రామచంద్రమూర్తి యొక బాణముచేఁ జంపివేసెను. నిన్ను జయించిన వాలిని సంహరించిన రాముని తృణప్రాయముగా దలచుచుంటివి. ఏమి నీ మూర్ఖత? ఇంతకంటె మూర్ఖత్వ మున్నదా? ఇపియునుంగాక విరాధుని రామచంద్రమూర్తి యొకదెబ్బతో చంపెనుకదా! ఆ విరాధుడుమాత్రము నీకంటె తక్కువవాడా? ఇవన్నియు నాలోచింప వేమి?

న కుంభకర్ణేంద్రజితౌ చ రాజం, స్తథా మహాపార్శ్వ మహోదరౌ చ,
నికుంభకుంభౌచ తథా ఽతికాయ, స్స్థాతుం న శక్తా యుధి రాఘవాగ్రే.29

అన్నా! నీవెవరిమీద నాధారపడియుంటివో వార లెవ్వరును రాముని ముందు నిలువలేరు. ఈ కుంభకర్ణుడు కాని, ఇంద్రజిత్తు కాని లేక మహాపార్శ్వ మహోదరులు కాని; నికుంభుడు, కుంభుడు, ప్రహస్తుడు, అతికాయుడు మొదలగువార లెవ్వరుగూడ రామునిముందు నిలువ జాలరు ఇది నిజము.

సీతాం చ సత్కృత్య మహాధనేన, దత్వా చ రామాయ సుఖీభవ త్వమ్,
నోచే న్న రామేణ విమోక్ష్యసే త్వం, గుప్త స్సురేంద్రైరపి శంకరేణ. 30

కావున సీతను సర్వాభరణ భూషితురాలనుగా జేసి తీసికొని వెళ్ళి రామునకు సమర్పించితివేని నీవు మేము రక్కసులు గూడ సుఖపడుదుము. నేను జెప్పిన చొప్పున నీవు వినవేని శంకరు డంతవానిచే నీవు దాచబడినను రాముని బారినుండి నీకు విముక్తి గలుగదు. ఇది ముమ్మాటికి నిజము.

తచ్ఛ్రుత్వా మేఘనాద స్తు ప్రాహైవం పితరం తదా,
తాతాయం సోదరో ఽప్యేవం శత్రుపక్ష ముపాశ్రితః,
నిర్లజ్జ స్సదసి బ్రూతే విరుద్ధవచనాని హా. 31½

ఆ విభీషణుని వచనములను విని యింద్రజిత్తు మండిపడుచు లేచి తండ్రితో నిటుల బలికెను. తండ్రి! వీడు నీకు సోదరుడయి యుండియు శత్రుపక్షములో దూరి, సిగ్గు లేక సభలో నెట్లు విరుద్ధముగ వదరుచుండెనో చూడుము.

ధైర్యేణ విక్రమేణాపి సాహసేన బలేన చ,
శౌర్యేణ రహిత స్సో ఽయం ధ్రువం న హి పుమా న్విభో 32½

తండ్రి! ఇతడు (విభీషణుడు) శౌర్యము, ధైర్యము, విక్రమము, సాహసము, బలము లేని నపుంసకుడని చెప్పవలయును.

తన్నిశమ్య వచః ప్రాహ మేఘనాదం విభీషణః,
బాలోఽస్యలం కుమార! త్వం న హి పక్వా చ తే మతిః.
మంత్రాలోచనశక్తి స్తేయతో నాభూ త్తవాధునా,
యథార్థం న విజానాసి మతిం తే యే సమాశ్రితాః,
గచ్ఛేయు రఖిలా స్తేఽరం వినశ్యేయు ర్న సంశయః 33-35

ఇంద్రజిత్తు మాటలు విని విభీషణుడు శాంతముతోనే యివ్విధముగ నింద్రజిత్తుతోఁ బలికెను. కుమారా! నీవు పిల్లవాడవు. నీ బుద్ధి యింకను పరిపక్వము కాలేదు. అందువలననే మంత్రాలోచనశక్తి నీకు లేకపోయెను. నీవు యథార్థము దెలిసికొనజాలవైతివి నీమతి ననుసరించినయెడల సర్వనాశనము తప్పక జరుగును. సందియము లేదు.

తతో విభీషణం ప్రాహ రావణః కాలచోదితః,
అగృహ్ణ న్స్వహితం వాక్యం మ్రియమాణ ఇవౌషధమ్. 36

పిదప రావణుడు కాలచోదితుడై తన హితమును దాను దెలిసి కొనలేక మృత్యు వాసన్నమైన వాడు ఔషధమును గ్రహింపనట్లు విభీషణుని వచనము గ్రహింపనివాడై యతనితో నిట్లు పలికెను.

జ్ఞాతిశ్చే దనలేన కిం ఫలమితి న్యాయోఽస్తి లోకత్రయే
జ్ఞాతీనాం ప్రకృతి స్తథా భవతి హి స్వజ్ఞాత్యనర్థార్థితా,
ఐశ్వర్యప్రదతా గవా మివ గుణ స్సర్వేంద్రియాణాం జయో
విప్రాణాం ప్రకృతిర్యథా చపలతా స్త్రీణాం స్వభావో యథా. 37

ఓరి విభీషణా! జ్ఞాతి యొకడుండినచో నింక నిప్పుతో పనిలేదను సామెత ముల్లోకములలో నున్న విషయమే. గోవులకు ఐశ్వర్యము నిచ్చుటయు, బ్రాహ్మణులకు ఇంద్రియ నిగ్రహము, స్త్రీలకు చపలత్వము, జ్ఞాతులకు తన జ్ఞాతివ రల శ్రేయస్సును సహింపలేక పోవుటయు (కీడుతలపెట్టుట)స్వభావమే యని పలికెను

అనుజీవ్యభవా న్మత్త స్త్వేతావ ద్గురువ త్కథమ్,
నిర్లజ్జో భాషతే నూనం లోకత్రితయశిక్షకః.
భవా న్మాం శిక్షయతి వా హన్మ్యేవాహం న సంశయః,
కిం తు పూర్వకృతం తేఽద్య సంస్మృత్య తు వధోచితమ్,
త్యజామి త్వాం విమూఢత్వమిత శ్శీఘ్రం వ్రజాధునా. 38-39½

ఓరీ! యింత పర్యంతము నీవు నా వలన బ్రదుకుచు ములోకములను శిక్షించిన నన్ను గూడ గురువువలె శిక్షించుచున్నావా?నిన్నిపుడే చంపివేయుదును. కాని నీపూర్వపు కృత్యమును (నీవు పూర్వము చేసిన యుపకారమును)దలంచి నీవు వధార్హుడ వయినను నిన్ను క్షమించితి. ఈ క్షణము నీవిచట నుండి వెడలిపొమ్ము.

ఇత్యేవం రాక్షసేంద్రేణ కథితో ఽపి విభీషణః,
సోదరస్య సమూలస్య వినాశస్తు భవేదితి,
మన్వానః ప్రాహ తం భూయో భ్రాతృప్రేమవశంగతః. 40-41

ఇట్లు రావణుడు పలికినను, సోదరుడగు రావణుడు సమూలముగా నశించిపోవునని తలంచి భ్రాతృ ప్రేమకు వశుడై విభీషణు డంతిమ సందేశముగా (తుది పలుకుగ)ఇట్లు తిరిగి రావణునితోఁ బలికెను.

భ్రాత్ర స్తేకుశలం బ్రవీమి భవతా శ్రావ్యం మదీయం వచో
నీత్వా భూమిసుతాం సమర్ప్య విభవే రామాయ దోషో మమ,
క్షంతవ్యో భవతేతి తస్య చరణద్వంద్వం త్వయా స్పృశ్యతాం
యద్యేవం క్రియతే పురీవయ మమీ సంరక్షితా స్స్యుర్భవాన్. 43

అన్నా! రావణా! నీకు క్షేమకరమగు వాక్యమును చెప్పెదను. నీవు నామాట వినుము. సీతాదేవిని తీసికొనిపోయి జగత్ప్రభవగు శ్రీ రామచంద్రమూర్తికి సమర్పించి నాతప్పు క్షమించి కావుమని ఆయన పాదపద్మము లంటి ప్రార్థించితివేని నీవును లంకాపురియు మేమును రక్షింపబడుదమని విభీషణుడు చెప్పెను.

*స్వదుర్దశానిస్తరణస్య సాధనం, ప్రీత్యావహం చ శ్రవణేన కేవలమ్,
వచో ఽప్యగృహ్ణ న్ననుజస్య రావణ, స్తమాహ చైవం పరుషం విధేర్వశ. 44

---

*అస్యాయమాశయః-"నాసంవత్సరవాసినే"ప్రబ్రూయా దిత్యాదరేణ గురూపసదనయు క్తస్య పాదయోః పతితస్య వక్తవ్యమ్. అస్య దురవస్థాం నిరీక్ష్య హిత ముక్త్వా నయం విభీషణః. దూరస్థేన చే దుక్తం పరిత్యాజ్యం. సాక్షా దనుజతయా ప్రత్యాసన్నేనోక్తం కథం త్యాజ్యం? కించ పరుష మప్యుక్తవాన్. శ్రవణసమనంతరం 'స్థితో ఽస్మి గతసందేహ' ఇతి వా వక్తవ్యం. త్వయా ఉపకారః కృతిఇతి స్తోత్రం వా కర్తవ్యం. సదృశప్రత్యుపకారాభావేన అనుతాపో వా కర్తవ్యః. తద్విహాయ శత్రూ న్ప్రతి వక్తవ్య ముక్త్వా నితి భావః తథా కథనే (రావణ)ఇతి(విధేర్వశ)ఇతి పదద్వయం హేతుభూతమితి వేద్యమ్.

*విభీషణ వాక్యమును గ్రహించక రావణుడు పరుష వాక్యమునుగూడ బల్కెననుచోట నిది యాశయము. ఒక ధర్మమును బోధింపవలసినప్పుడు సంవత్సరము తనయొద్దనుండి

తన దుర్దశను దాటుటకు సాధనమును, విన్నమాత్రముచేత ప్రీతికరము నగు విభీషణుని వాక్యమును రావణుడు కాలవశంగతుడై గ్రహించక పోవుటయేకాక పరుష వాక్యమునుగూడ నిట్లు బలికెను.

జ్ఞాతీనాం వ్యసనేషు హృష్యతి పరం తద్గతివర్గో ధ్రువం
కించైతద్ద్విపగీతమస్తి చ తథా వచ్మి శృణు త్వం చ తత్,
నాగ్ని ర్నోభయకృ న్నశస్త్రనిచయో నో పాశజాలం తథా.
జ్ఞాతీనాం నివహాద్యథా భయ మరేః పక్షం శ్రితా న్నోభవేత్. 45

ఓ విభీషణా! దాయాదుల సహజగుణము నాకు తెలియదా? దాయాదులకు కష్టము కలిగిచో వాని దాయాదులు సంతోషింతురుగదా! గజగీతను జెప్పెద వినుము. పూర్వము పద్మవనమున మానవులారా! మీ పగ్గములకు మేము భయపడము. మీరు వేయు మంటకు భయపడము. శస్త్రాస్త్రములకు భయపడము. కాని శత్రువులలో జేరి మా రహస్యములను వెల్లడిచేయు మా దాయాదులకు మాత్రము భయపడెదము, అని యేనుగులు చెప్పెను (అనగా మమ్ము బట్టుకొను నుపాయము మీతో వచ్చిన యేనుగులు చెప్పును కాన, వాటికి భయపడెద మని భావము.)

నివసే చ్ఛత్రుణా వాపి శత్రుపక్షశ్రితేన చ,
క్రుద్ధేనాశీవిషేణేవ న కదాచన సజ్జనః.
ఇతఃపరం విమూఢాత్ర భాషసే చేద్ధ్రువం పునః,
హనిష్యామీతి తేనోక్త స్సచివైస్సహ సో పరి
ఉత్ప్లుత్య గగనం తత్ర స్థితః ప్రాహ విభీషణః,
స్వస్తి తేఽస్తు వ్రజిష్యామి సుఖీభవ మయా వినా

యాశ్రయించుచు పాదములమీద బడి భక్తిచేయని వానికి జెప్పగూడదని ధర్మసూత్రమున జెప్పబడినది. ఇచ్చట విభీషణుడు, అన్నయగు రావణుని దురవస్థ జూచి భరించలేక మేలు కలుగు మాటగదా యని యడుగకయే చెప్పెను. ధర్మసూత్రమును బాటించలేదు. దూరపు బంధువు చెప్పినచో వినకపోవు గాక. సాక్షాత్తు తమ్ముడు గనుక దగ్గిర బంధువు. అతడు చెప్పినను నేల వినగూడదు? వినకపోవుటయే కాక పరుష వాక్యమును బలికెను. వినిన పిమ్మట రావణుడు సందేహము తీరినదని యనవలసినది. లేక నా కుపకారము గావించితివని విభీషణుని బొగడవలసినది. తగిన యుపకారము చేయలేనప్పుడు పశ్చాత్తాపమైన బడవలసినది. ఇది ఏదియులేక శత్రువులతో బలుకవలసినట్లు పలికెను. అట్లు పల్కుటలో రావణుడు (లోకములను బీడించువాడు) విధివశంగతుడు (మృత్యువాసన్నమైనవాడు) అను నీ పదములు కారణము లని యెఱుంగునది.

భవతే హితవక్తాఽత్ర న నివారయితా ధ్రువమ్,
హితైషిణా మయోక్తం తు వచనం న శ్రుతం త్వయా.
గతాయుషో న గృహ్ణంతి సుహృద్భిః పరికీర్తితమ్,
ఇత్యుక్త్వాఽగా న్ముహూర్తేన రామచంద్రాంతికం తు సః. 46-50

ఓరీ! శత్రువుతో గాని, శత్రుపక్షము నాశ్రయించి పైకి మిత్రుడుగా నుండువారితో గాని సహవాసము చేయుట, బుసకొట్టుచున్న త్రాచుపాముతో సహవాసము చేయుటవంటిదే, కాన చెప్పుడు వారితో నివసింప గూడదు;ఇటు పిమ్మట నీ విచట మాట్లాడినచో నిన్ను జంపుటయే నిజము - అని కఠినముగ బలుకగా విభీషణుడు తన నలుగురు మంత్రులతో గగనమున కెగిరి యచ్చట నుండి రావణునితో నిటుల బలికెను. అన్నవుగాన నీ హితముగోరి జెప్పితిని. నీవు వినకపోతివి. నీకు శుభము గలుగుగాక! నన్ను విడిచి నీవు సుఖముగా నుండుము. నీ వధర్మము చేసినను నీకు హితము చెప్పువాడు కాని యధర్మము నుండి నిన్ను మరలించువాడుకాని యిందులో నొక్కడైనను లేడు. అందరు ఇచ్చకము చెప్పువారలే, కాని నీ హితము గోరి నేను చెప్పగా నీవు వినకపోతివి. కాలము సమీపించినవారలు తమ మిత్రులు చెప్పిన మంచి మాటలను నీవలె వినరు - అని పలికి క్షణకాలములో తన మంత్రులతో గూడ రామచంద్రమూర్తి సమీపమునకు వచ్చెను.

ఇత్యాశ్చర్య రామాయణే యుద్ధకాండే చతుర్థ స్సర్గ స్సమాప్తః
ఆశ్చర్యరామాయణమున యుద్ధ కాండమున మూడవ సర్గము సమాప్తము

****

పంచమ సర్గః - పంచమ సర్గ

గత్వైవం తు విభీషణో రఘుపతే స్స్వీయప్రవృత్తిం పున
స్సుగ్రీవాది కపీంద్రమూలక మథో విజ్ఞాపయిష్య న్కపీన్,
ప్రాహైవం కపిసత్తమా శ్శృణుత మే వాక్యం శరణ్యార్థినో
నామ్నా ఽహం తు విభీషణో దశముఖభ్రాతా కనిష్ఠో ఽభవమ్. 1

విభీషణుడు పైన చెప్పిన విధముగ నలుగురు మంత్రులతో రామచంద్రమూర్తి యున్నచోటునకు వెళ్ళి తనరాకను సుగ్రీవాది వానరుల ద్వారా రామచంద్రమూర్తికిఁ దెలియపరుప దలచి యావానరోత్తములతో నిటులఁ బలికెను. శరణార్థినై వచ్చిన నా విన్నపమును మీర లాలకింపుడు. నేను విభీషణుడను పేరుగలవాడను. రావణుని కనిష్ఠసోదరుడను.

లంకేశ స్త్వనిశమ్య *ధర్మవచనం ప్రోక్తం మయా వానరా
స్సందుష్యాపి చ నైకధా నిజపురా న్నిర్వాసయామాస మామ్,
తస్మా ద్రామవిభుం కృపానిధి మముం ప్రాప్తుం శరణ్యం పునః
ప్రాప్తో ఽహం త్విహ మాం వదంతు విభవే తస్మై భవంతో ద్రుతమ్. 2

---

*ధర్మవచనమితి :- నన్వత్రేయ మాశంకా - జ్యేష్ఠేన కనిష్ఠస్య ధర్మబోధనం న్యాయ్యం. న తు కనిష్ఠేన, విభీషణేన జ్యేష్ఠస్య దశాననస్య ధర్మోపదేశకరణం సమంజస మితి చే దత్రోచ్యతే - నహి హితోపదేశవిషయే జ్యేష్ఠకనిష్ఠయో ఽన్వేతి, జ్యేష్ఠేన కనిష్ఠస్యేవ కనిష్ఠేనాపి జ్యేష్ఠస్య హితో పదేశకరణే న దోష ఇతి వేద్యం. ఏవం చ జ్ఞానాజ్ఞా ఏవ ముఖ్యే, ఇత్యధోలిఖిత వచన మేవ ప్రమాణం భవతి. తథాహి;- "పిత్రూ నధ్యాపయామాస శిశు రాంగిరసః కవిః. పుత్రకా ఇతి హోవాచ జ్ఞానేన పరిగృహ్యతాన్, అజ్ఞం హి బాలమిత్యాహుః పితేత్యేవ చ మంత్రద"మితి. తస్మా ద్విభీషణస్య కనిష్ఠత్వేపి మూర్ధత్వాచ్చ, విభీషణేన దశాననంప్రతి హితోపదేశకరణం న దోష ఇతి వేద్యమ్. అపిచ "వరం హుతవహజ్వాలాపంజరాంతర్వ్యవస్థితిః న శౌరిచింతావిముఖజనసం వాదవైశస"మితి వచనా ద్రావణగృహే వస్తు మనిచ్ఛ న్విభీషణో ద్రుత మాజగామ రామాంతిక మితి, యదుక్తం సమంజస మేవేతి వేద్యమ్.

*ధర్మవాక్యములను-ఇచ్చట నొక యాశంక కలుగును. ఏమనగా-పెద్దవాడు చిన్నవానికి హితోపదేశము, ధర్మబోధనము చేయవచ్చును. కాని చిన్నవాడైన విభీషణుడు పెద్దవాడైన రావణునకు ధర్మబోధనము చేయుట సమంజసము కాదను నాశంక కిట్లు సమాధానము గ్రహింపదగినది. హితోపదేశమునందు పెద్ద చిన్న లక్కఱలేదు. పెద్దవాడు చిన్నవానికి వలె చిన్నవాడు పెద్దవానికి హితోపదేశము చేయవచ్చును. ఇందు జ్ఞానాజ్ఞానములే ముఖ్యములని యీ క్రింది వచనమే ప్రమాణము. "అంగీరసుడు పిల్లవాడై యుండియు తన తండ్రులకు చదువు

వానరులారా! రావణుడు నేను జెప్పిన *ధర్మవాక్యములను వినకపోవుటయే కాక నన్ననేక విధముల దూషించి తన పురము నుండి వెడలగొట్టెను. అందువలన దయాసముద్రు డగు శ్రీరామచంద్రమూర్తిని నేను శరణు వేడుటకు వచ్చితిని. నన్ను గురించి మీరలు శ్రీరామచంద్రమూర్తితో విన్నవింపవలయును.

విశ్వామిత్రమఖాభిరక్షక మథో చాహల్యయా పూజితమ్
శ్రీమాహేశ్వర చాపఖండనకరం భూమ్యాత్మజాతోద్వహమ్,
పశ్చాద్భార్గవగర్వహారక మిమం శ్రీరామచంద్రం వినా
కం యాయాం శరణం నరాధమ మహం భ్రాత్రా వినిష్కాసితః. 3

విశ్వామిత్ర యాగసంరక్షకుడును, అహల్యాశాపవిమోచకుడును, శివ ధనుర్భంజకుడును, పరశురామ గర్వనిర్వాపకుడు నగు శ్రీరామచంద్రుడు తప్ప రావణునిచే నిట్లు వెడలగొట్టబడి దిక్కులేని పక్షినై యున్న నాకు మఱియొకడు రక్షకుడు లేడని యిచ్చటకు వచ్చితిని.

దుష్కార్యం భవతా కృతం రఘుపతే ర్జాయాపహారాత్మకం
భ్రాత స్త్వం ద్రుత మద్య భూమితనయాం నీత్వా చ తస్యాంతికమ్,
దత్వా తత్పదపంకజే తు శరణం యాహీ త్యహం ప్రోక్తవాం
స్తస్మా న్మాం దశకంధరో నిజపురా న్నిష్కాసయామాస హ. 4

వానరులారా! నన్నతడు వెడలగొట్టుటకుఁ గల కారణమైన నేను జేసిన హితోపదేశమును జెప్పెదను వినుడు. అన్నా! శ్రీరామచంద్రుని భార్యయగు సీతామతల్లిని నీ వపహరించి దుష్కార్యమును జేసితివి. ఇప్పుడైనను నీవు సీతను వెంటబెట్టుకొని శ్రీరాముని సన్నిధికేగి సీతను సమర్పించి యాయన చరణకమలములను శరణుపొందుమని నేను జెప్పగా, నా హితవచనముల నతడు వినకపోవుటయే కాక తన పురము నుండి కూడ నన్ను వెడలగొట్టెను.

చెప్పెను పుత్రులారా! యని వారిని బిలిచెను కాన అజ్ఞానము గలవాడు బాలుడనియు, జ్ఞానము గలవాడు చిన్నవాడైనను తండ్రివలెఁ బూజనీయు"డనియు చెప్పబడినది కావున విభీషణుడు వయస్సున చిన్నవాడైనను జ్ఞానముచే పెద్దవాడు కావున. రావణుడు వయస్సున పెద్దవాడైనను మూర్ఖుడు గావున విభీషణు డుపదేశించుట తప్పు కాదని తెలియదగును ఇదియును గాక "శౌరి చింతలేని రావణుని గృహమునందు నివసించుట విభీషణునకు మండుచున్న నిప్పులో నడుగుపెట్టి నట్లగును. "కాన జాగుచేయక రాముని సన్నిధికి వచ్చుట కూడ సమంజసమనియే తెలియదగును.

**త్యక్త్వా దారాంశ్చ పుత్త్రాంశ్చ బంధూ న్మిత్రాణి సంపదః,
రాఘవం శరణం నూనం ప్రాప్తవా నస్మి సాంప్రతమ్. 5

**ఓ వానరులారా! దారపుత్త్రాదులను, బంధువులను, మిత్రులను, సంపదను విడిచి రామచంద్రమూర్తిని శరణు పొందుటకు నేనిచటకు వచ్చితిని.

**అత్రేయ మాశంకా సముదేతి:-విశ్రవః పితామహ వరప్రదానవిభవ విదితనిఖిల ధర్మబృందేన విభీషణేవ జ్యేష్ఠో భ్రాతా పితృసమ ఇతి పితృవ దనువర్తనీయో జ్యేష్ఠభ్రాతా, బాల్యాత్ప్రభృతి పరిపోషకశ్చ రావణః సపది సన్నిహితే శత్రౌ క్షుద్రబుద్ధినేవ తేన నూనం కథం పరిత్యక్తః? త్యజతునామ కథంచిత్, అథాపి న యుక్త మభిగంతుం తస్య ప్రహర్తారం, అభిగచ్ఛతునామ, నోచిత మస్య స్థాన మభిలషితుం; అభిలషతు నామ, నౌపయిక మస్య వధోపాయం నిర్దేష్టు మితి. అత్ర కేచిత్ రావణస్య నిరవధికదోషదూషితత్వాత్ "గురోరప్యవలిప్తస్య కార్యాకార్య మజానతః, ఉత్పథం ప్రతిపన్నస్య పరిత్యాగో విధీయతే"ఇతి స్మరణా ద్విభీషణేన సంత్యక్తో రావణ ఇత్యాహుః.

అన్యే కేచి దేవ మాహుః - విభీషణస్య బ్రహ్మదత్త వరప్రభావేన జ్ఞానసంపన్నత్వేన సర్వవేదాంతవేద్య స్సర్వలోకేశ్వర శ్రీమన్నారాయణ ఏవ లోకోజ్జీవనాయ భూమ్యాం శ్రీరామరూపేణావతతారేతి నిర్విశంకం జ్ఞాతవానేవాయమ్. ఏతాదృశవిశేషవిజ్ఞానవతో విభీషణస్య స్వానుష్ఠేయధర్మేషు సామాన్యవిశేషధర్మపరీక్షాం విధాయ సామాన్యధర్మం విహాయ విశేషధర్మ మాత్రానుష్ఠాన మేవ కర్తవ్యం భవతి. ప్రకృతే పరమాత్మభూత శ్రీరామచంద్రానుసరణం విశేషధర్మ, జ్యేష్ఠానువర్తనం సామాన్యధర్మః, ఏతయోరవిరోధే ద్వావప్యనుష్ఠేయా వేవ. విరోధే విశేషధర్మ ఏవానుష్ఠేయః ధర్మద్వయానుష్ఠానతాత్పర్యేణైవ రావణస్య బహుధా నీతి బోధన మయ మకరోత్. అథా ప్యసురప్రకృతి ర్దశాననో హితమపి తద్వచో నోరీచకార. తతో రావణసాంగత్యరూపం సామాన్యధర్మం విహాయ విశేషధర్మభూతాం శ్రీరామసేవాం కర్తుమేవ సగతవానితి తస్మి న్న కోపి దోష ఇతి వేద్యమ్.

నను రాజ్యాపేక్షయా విభీషణేన రామసమీపగమనం కృతఘ్నతా దోషాపాదక మితిచేన్న. న తదపేక్షయా రామసమీపం ప్రతి గతవా నయ మితి వక్ష్యమాణోత్తరకాండ శ్లోకేన విస్పష్టం భవతి. తథాహ- "యావత్ప్రజా ధరిష్యంతి తావ త్త్వం తు విభీషణ, రాక్షసేంద్ర మహావీర్య లంకాస్థస్త్వం ధరిష్యసి, శాసిత స్త్వం సఖిత్వేన కార్యం తే శాసనం మమ; ప్రజాస్సంరక్ష ధర్మేణ నోత్తరం వక్తు మర్హసీతి"

ఏవం చ విభీషణస్య అనన్యప్రయోజనతయా శ్రీరామాశ్రితత్వాదేవ ఇక్ష్వాకు కులధనభూత శ్రీరంగనాథం సమభ్యర్చితుం శ్రీరామో ప్యన్యేషా మవితీర్య విభీషణాయ దత్తవానితి వేద్యం. అత్రేద మనుసంధేయం త్యజే దేకం కులస్యార్థే గ్రామ స్యార్థే కులం త్యజేత్, గ్రామం జనపదస్యార్థే ఆత్మార్థే పృథివీం త్యజే దితి. ఆత్మానం సతతం రక్షే ద్దారై రపి ధనై రపి, ఇతిచ వచనసద్భావాత్, సోపాధిక బంధవో రక్షకా నభవేయు రిత్యాశయేన నిరుపాధికబంధుభూతం శ్రీరామచంద్రం దారాత్మజాది సర్వస్వపరిత్యాగపూర్వకం శరణం ప్రాప్తవా నయ మితి పరమార్థః.

*ఇచ్చట నొక యాశంక కలుగును (ఏమన) బ్రహ్మ, విశ్రవసుడు మొదలగువారి వరప్రదాన మహిమచే సకలధర్మములను దెలిసిన విభీషణుడు. *"జ్యేష్ఠభ్రాత తండ్రితో సమానుడను వాక్యముచే తండ్రివలె సేవింపదగినవాడును. మఱియు, బాల్యము నుండియుఁ దనను బోషించినవాడు

నగు రావణుని శత్రువతనిపై దండెత్తి వచ్చినపుడు క్షుద్రబుద్ధివలె నెట్లు వదిలిపెట్ట సమకట్టెను? వదిలితే వదలుగాక! రావణుని జంపబూనిన రామునొద్ద కా పోవలెను! పోవు గాక, రావణుని రాజ్యము తనకుఁ గావలెనని రాముని వేడుట యుక్తమా? వేడుగాక, రావణుడు చచ్చుటకుఁదగిన యుపాయము చెప్పుట యెంతయు దగదు: అని యాక్షేపణ గలుగును. కాని యీ యాక్షేపణములకు సమాధానము నిట్లు కొందఱు చెప్పుదురు. (ఏమన) "కార్యాకార్య విచక్షణత లేక దుర్మార్గములోఁ బ్రవేశించిన గురువునైనను బరిత్యజింపవలయును" అను వచనమును బట్టి తప్పులకు బుట్టినిల్లైయున్న రావణుని వదలిపెట్టుట విభీషణునకు దోషము కాదని కొందఱు సమాధానము చెప్పుదురు. మఱికొంద రీవిధముగ నీ విషయమునఁజెప్పెదరు. ఎట్లనగా-విభీషణుడు బ్రహ్మయిచ్చిన వరప్రభావముచే గొప్ప జ్ఞానసంపన్ను డగుటచే సకల వేదాంత వేద్యుడై సర్వలోకేశ్వరుడైన శ్రీమన్నారాయణమూర్తియే లోకోజ్జీవనార్థమై శ్రీరామచంద్రమూర్తిగా భూమియం దవతరించెనని నిస్సంశయముగ దెలిసికొనినవాడు. కనుక యిట్టి విశేష విజ్ఞానము గల విభీషణునకు తాననుష్ఠించు ధర్మమును వదలి విశేషధర్మమును మాత్రమే యనుష్ఠింప దగియున్నది. ప్రకృతమున పరమాత్మమైన శ్రీరామచంద్రుని సేవించుట విశేషధర్మము. అన్న ననుసరించుట సామాన్య ధర్మము. ఈ రెండు ధర్మములకు పరస్పర విరోధము లేనపుడు సామాన్య విశేష ధర్మములు రెండును అనుష్ఠింపదగినవే. ఈ రెండు ధర్మములను పరస్పరవిరోధము గలిగినపుడు విశేష ధర్మములను అనుష్ఠింపఁ దాత్పర్యముతోనే విభీషణుడు రావణునకు బహువిధములుగ నీతిబోధను జేసెను కాని రాక్షసప్రకృతి గల రావణుడు విభీషణుని హితవచనముల నంగీకరింప డయ్యెను. అందువలన రావణసాంగత్యరూప మగు సామాన్య ధర్మమును విడిచి శ్రీరామసేవారూప విశేష ధర్మమును విభీషణు డనుష్ఠించుకు రావణుని విడిచి వెళ్ళెను. కాన విభీషణుని దోషము లేశము లేదని (కొందరు చెప్పెదరు) ఇందుపై నొక యాశంక కలుగును. ఎట్లన - ఇంతవఱకుఁ దన కుపకరించిన రావణుని వదలి రాజ్యాపేక్షచే రాముని నాశ్రయించుట విభీషణునకు కృతఘ్నత కాదా యను నాక్షేపమున కిట్లు సమాధానము దెలిసికొనదగినది. రాముడే బలాత్కారముగ రాజ్య మిచ్చినట్లును నీ క్రింది యుత్తరకాండ శ్లోకములవలన దెలియబడుచున్నది. ఎట్లన "ఓ విభీషణా! లంకలోనుండి యచ్చటి ప్రజలను బరిపాలింపవలెను. మిత్రుడ నగుటచే నే నీ విషయమున శాసించుచుంటిని. నీ కిష్టము లేక పోయినను నా శాసనమును బట్టి ధర్మముగ రాక్షసులను బరిపాలింపవలెను. నీవు మాఱుమాట చెప్పవద్దు"అని యుండుటచే విభీషణుడు ఇతర ఫలాపేక్ష లేక రాముని నాశ్రయించినవాడు గనుకనే యిక్ష్వాకుమహారాజు నాటినుండియు తద్వంశీయులకు కులధనముగా వచ్చుచున్న శ్రీరంగనాయక విగ్రహమును శ్రీరామచంద్రమూర్తి యితరు లెవ్వరికి నియ్యకుండ విభీషణున కిచ్చెనని తెలిసికొనదగును, ఇచ్చట నీ క్రిందివిషయముగూడ గమనింపదగినది. ఏమనగా - "వంశమును రక్షించు నిమిత్త మొకని వంశమును బుట్టినవానిని విడువవలయును. గ్రామము రక్షించు నిమిత్తము వంశమును విడువవలయును. దేశమును రక్షించుటకై గ్రామమును విడువవలయును. తన్ను రక్షించుకొను నిమిత్తమీ పృథ్వినే విడువవలయు"నని యుండుటచేతను, మఱియు, భార్యను ధనమును గూడ వదలియైనఁదనను రక్షించుకొనవలెనని యుండుట చేతను సోపాధిక బంధువు లెవ్వరును రక్షకులు కాజాల రనియు, నిరుపాధికబంధు వగు శ్రీరామచంద్రమూర్తియే తనను రక్షించు వాడనియుఁ దలచి సర్వసంగ పరిత్యాగపూర్వకముగా శ్రీరాముని విభీషణుడు శరణు జొచ్చెనని పరమార్థమై యున్నది.

భూమిజాతాపహరణసమకాలే మయా పునః,
నిర్గమే కరణీయేఽపి బహువారం హితం వచః.
వక్తుం దశానన స్యాహం విలంబం కృతవాం స్తతః,
పాపీయా నహ మేవాస్మి న్విషయే వానరోత్తమాః.
దోషోఽయం క్షమ్యతా మేవం వక్తవ్యం రాఘవం ప్రతి,
నిశమ్య తద్వచస్తూర్ణం సుగ్రీవోఽగాద్రఘూత్తమమ్. 6-8

ఓ వానరులారా! రావణుడు సీత నపహరించిన కాలముననే నే నతనిని విడిచి బయలుదేరి రావలసిన మాట నిజమే కాని యనేక పర్యాయములు రావణునకు హితబోధచేసిన వినునేమో యను నాశతో నతనికిఁ బలుమారులు చెప్పిచూచుటకై నే నాలస్యము చేసితిని. అందువలన నిజముగ ఈ విషయమున నేను పాపినే. సందియము లేదు. నా దోషమును దీనిని క్షమింప వేడుచున్నానని కూడ రామచంద్రమూర్తితో మీరలు చెప్పవలసినది-ఇట్లు చెప్పుచున్న విభీషణుని మాటలను విని సుగ్రీవుడు వెంటనే రాముని సమీపమునకు వెళ్ళెను.

విభీషణవచ శ్శ్రుత్వా రాఘవే ణాభయం ద్రుతమ్,
విభీషణాయ దత్తంచే న్మూలచ్ఛేదో భవేదితి,
భీత్యాగతోఽజాత స్తం ప్రాహైవం రఘునందనమ్. 9 ½

సుగ్రీవుడు రాముని సన్నిధికి వెళ్ళిన కారణ మేమనగా, విభీషణుడు చెప్పిన మాటలను రామచంద్రమూర్తి కూడ విని శరణాగతుడై వచ్చితినని విభీషణుడు చెప్పినందున వెంటనే నీ కభయ మిచ్చితినని రామచంద్రమూర్తి తొందరపడి యనునేమో యని భయపడి రామునితో నభయము నీయవద్దని చెప్పుటకు సుగ్రీవుడు వెళ్లెను. కాని విభీషణుని గ్రహింపుమని చెప్పుటకు నచటకు వెళ్ళలేదు. ఇట్లు సుగ్రీవుడు వెళ్ళి రామచంద్రమూర్తితో నీ విధముగఁ జెప్పదొడగెను.

నూనం కామచరా స్సమస్తకపటోపాయాశ్చ రాత్రించరాః,
కిం చాదృశ్యతయైవ సంచరితు మప్యత్యంతశక్తా విభో.
కాలేఽస్మి న్వినిహంతు మేవ కపటం వేషం గృహీత్వాధునా
సంప్రాప్త స్తవసన్నిధిం పున రయం త్వాగా ద్దశాస్యానుజః. 10 ½

రామప్రభూ! రాక్షసులు కామరూపులు,కామచారులు, మాయోపాయము గలవారును. ఇతరులకుఁ గనుపడకుండగ దిరుగువారు గూడనై యుండిరి.

ఈ జాతి స్వభావ మిట్టిది. ఇప్పుడు రావణుని తమ్ముఁడు అన్నతోఁ దాను గలహించినట్లు చెప్పి మనలో చేరి యవకాశము కలిగినపుడు మనలను జంపుటకై కపటవేషముతో నీ సన్నిధికి వచ్చెను.

సోఽయం పఙ్క్తిముఖేన నూన మసుర స్సంప్రేషితోఽత్రాగతో
యద్వానీతివిశారదోఽయ మధునా త్వాగా త్స్వయం వా విభో,
నూనం న స్సమయే నిహంతు మనసా ప్రాపాంతికం తేఽసుర
స్సోఽయం కేవలభక్తితో న హి సమాయాతో ధ్రువం రాఘవ! 11½

రామచంద్రా! రావణుడు పంపగా వీడు వచ్చెనో లేక సామాద్యుపాయములను జక్కగా దెలిసినవాడు గనుక వాడు పంపకపోయినను వాడే స్వయముగ వచ్చెనో, యెట్లు వచ్చినను సమయము వచ్చినప్పుడు మనలను జంపు సుద్దేశముతోనే వచ్చినవాడుకాని కేవల భక్తితో వచ్చిన వాడు మాత్రము కాడుసుమా!

**షడ్విధం బల మేవ స్యా ద్విశ్వాసార్హం రఘూత్తమ!
నాసౌ తద్బలమధ్యస్థ స్తదయం త్యజ్యతాం త్వయా. 12½

రామచంద్రా! ఆఱువిధములయిన బలములనే నమ్మవచ్చును గాని యీ వచ్చినవాడు పై యాఱువిధములగు బలములలో చేరనివాడు గాన మనము వీనిని విశ్వసింపక త్యజించుటయే యుత్తమము. లేక పోయినచో వీనివలన అపాయము వచ్చును.

న కేవలం రాక్షసోఽయం సాక్షా చ్ఛత్రుసహోదరః
కించైకో నాగత స్సోఽయం కిం చ నాశస్త్రభృ ద్విభో,
చతుర్భి స్సచివై స్సోఽయం సమాగా చ్ఛస్త్రపాణిభిః
గదాపాణి స్స్వయం చాయం విశ్వాసార్హో న హి ధ్రువమ్. 13-14½

**షడ్విధం బల మితి-"మౌలం భృత్యం సుహృచ్ఛ్రేణీ ద్విష దాటవికం బలం"ఇతి షడ్విధాని బలాని. తత్ర పరంపరయా ప్రాప్తం బలం మౌలం, వేతనదానేన సంస్థాపితం బలం భృత్యబలం, మిత్త్రైః స్సంప్రేషితం బలం సుహృద్బలం, జనపదాదిభ్య స్స్వాగతం శ్రేణీబలం, స్వారాత్యరాతిప్రేషితం బలం ద్విషద్బలం, కిరాతాదిబల మాటవికబలం చేతి.

*ఆఱువిధములయిన బలములు ఏవి యనగా 1. మూలబలము. 2.జీతమిచ్చి చేర్చినది భృత్యబలము. 3.మిత్రులు పంపినది సుహృద్బలము. 4.గ్రామములనుండి వచ్చినది శ్రేణీబలము 5.మన విరోధులకు విరోధులు పంపగా వచ్చిన బలము ద్విషద్బలము; 6. కిరాతాదుల బలము - ఆటవికుల బలము - అని తెలియనగును.

రామచంద్రా! ఈ వచ్చినవాడు కేవలము రాక్షసుడు కాడు. సాక్షాత్తుగ నీ శత్రుసహోదరుడు. ఇదియునుం గాక ఒక్కడు రాలేదు. నలుగురిని వెంటబెట్టుకొని వచ్చెను, ఇతడు నిరాయుధుడుగా వచ్చినవాడును గాడు, గదాపాణియై వచ్చెను. వీనితో వచ్చిన వారలుకూడ శస్త్రపాణులయి యున్నారు. ఇట్టివానిని విశ్వసింప గూడదు. వెంటనే త్యజింపవలెను.

****సో ఽయం రాత్రిచరో ధ్రువం రఘుపతే కాకో ప్యులూకాన్యథా**
సైన్యంతు ప్రవిశ న్నథాంతర మలం సంవీక్ష్య చాస్మా న్ధ్రువమ్,
హన్యాదేవ న సంశయ స్త దధునా తీవ్రేణ దండేన త
త్పంక్త్యాస్యస్య సహోదరస్తు సచివై స్సాకం ద్రుతం వధ్యతామ్. 15

రామచంద్రా! ఉపాయశాలియగు శత్రువయిన యీ రాక్షసుడు మనసేనలోఁ బ్రవేశించి నమ్మకముగ దిరుగుచు సమయము దొరికినపుడు శత్రువులయిన మనలను జంపును. పూర్వము *ఒక కాకి గ్రుడ్లగూబల నిటులనే చంపెను. కాన శత్రువు నెప్పుడును నమ్మరాదు. వీనిని వీని యనుచరులను గూడ వెంటనే చంపవలెను. (అని సుగ్రీవుడు చెప్పెను.)

త చ్ఛ్రుత్వా వచనం సమీరజముఖా న్ప్రాహాథ రామో హరీన్,
సుగ్రీవేణ యదుక్త మద్య సకలై రత్రస్థితై స్త్వచ్ఛ్రుతమ్,

**కాకో ప్యులూకా న్యదేతి - పౌరాణికీ కథేయ మత్రానుసంధేయా- కాకానా ములూకానాం చ సర్వదాపి విరోధేవ. దివా ఉలూకా బహిరాగతా శ్చే త్తా న్వాయసానిహన్యుః, తథా నిశాయా ములూకా గతా వాయసాన్హన్యుః ఏవంస్థితే ఏకదా త్వేక వాయససంఘస్య చోలూకసంఘస్యచ కలహః ప్రచలతిస్మ. తదా త్వేక శ్చిరజీవీ, ఉలూకేషు ప్రవిశ్య, కాకవధోపాయం భవతాం బ్రవీమీ త్యులూకా న్విశ్వాస్య, తేషు ప్రసుప్తే ష్వేకదా దివా స్వాత్మీయా నాహూయ, తై స్సమం మిళిత్వా, సమాలోచ్య చ, తద్రంధ్రేషు శుష్కతృణ విన్యాసపూర్వక మగ్నిం ప్రజ్వాలయామాస. తేన సర్వేప్యులూకామృతాః. తథైవాయ మ ప్యంతర మన్వీక్ష్య సర్వాన ప్యస్మాన్హనిష్యతి. తతో నవిశ్వసనీయో ఽయ మిత్యాశయః.

**ఒక కాకి గ్రుడ్లగూబల నిటులనే చంపెను. - ఇచ్చట నొక ప్రాచీన కథ యనుసంధేయము కాకులకును గ్రుడ్లగూబలకును నెల్లప్పుడును విరోధమే, పగలు గ్రుడ్లగూబలు బయటికి వచ్చినయెడల వానిని కాకులను జంపును. ఇటుండ నొక కాకుల గుంపునకును, నొక గుడ్లగూబల గుంపునకును కలహము జరుగుచుండెను. అప్పుడొక కాకి యుపాయముచే గ్రుడ్లగూబల గుంపులో బ్రవేశించి కాకుల నన్నిటిని జంపు నుపాయము మీకు జెప్పెదనని గ్రుడ్లగూబలను నమ్మింపజేసి యవి యేమఱుపాటుతో నుండగా నొక నాటి పగలు కాకులన్నిటిని బిలుచుకొని వచ్చి గ్రుడ్లగూబల తొఱ్ఱలలో నెండుగడ్డి కూరి నిప్పంటింపగా గ్రుడ్లగూబలన్నియు చచ్చెను. కావున నిపుడు వచ్చిన యీ విభీషణుడు కూడా నటులనే చేయును గాన వీనిని నమ్మరాదని యభిప్రాయము.

వక్తవ్యం భవతాం మతం ద్రుత మహం శ్రోతుం తదిచ్ఛా మ్యహమ్,
త్వి త్యుక్తాః కపిసత్తమా రఘుపతిం ప్రాహు స్తదైవం పునః. 16½

విభీషణునిగురించి సుగ్రీవు డింతవరకు చెప్పిన మాటలను రామచంద్రమూర్తి విని హనుమంతుడు మొదలగువారితో నిట్లు పలికెను. ఓ హనుమదాది వానరులారా! సుగ్రీవుడు చెప్పిన విషయ మంతయు మీరందఱు వినియున్నారుగదా! గొప్ప కార్యము చేయవలసి వచ్చినప్పుడు ఒకడు చెప్పినదానితోనే సంతోషపడుట మంచిదికాదు. కాన మీమీ యభిప్రాయములను గూడ చెప్పిన వినగోరుచున్నాము. కాన జెప్పవలెనని యడుగగా వారలు రామచంద్రమూర్తితో నిటుల బలికిరి.

అజ్ఞాతం తవ నాస్తి కించన విభో సర్వేషు లోకేష్వపి
జ్ఞాత్వాఽప్యద్య సుహృత్తయాఽభవాన్పృచ్ఛత్యనల్పోఽపి నః,
ఇత్యుక్త్వాఽంగదముఖ్యవానరవరా న్ప్రాహు స్తదా తే వచః
ప్రత్యేకం తు వదంతు ముఖ్యసచివా స్స్వీయాశయం తూత్థితాః. 17½

మహాప్రభూ! నీకుం దెలియనిది, మావలన నీవు దెలిసికొనఁదగినది, ముల్లోకములలో కొంచెమైనను లేదు. నీకుఁ దెలిసినను మాయందు నీకున్న ప్రేమచేత మమ్ముల నిట్లడుగుచుంటివి అని పలికి అంగదుడు మొదలగువారితో వారిట్లనిరి "అంగదాదులారా! అందఱు కలసి యొక్కటిగఁ జెప్పుటకంటె ముఖ్యులగువారలు వారి వారి యభిప్రాయములను ప్రత్యేకముగ జెప్పుదురుగాక" యని (వానరులు పలికిరి).

పశ్చా దంగద ఏవ మాహ వచనం లోకే శఠా స్స్వాశయం
సంఛాద్యైవ చరంతి వీక్ష్య నితరాం రంధ్రం హనిష్యం త్యరీన్
తస్మాచ్ఛత్రుసకాశతోఽయ మసురః ప్రాప్త స్తత స్సర్వథా
శంక్యో, నైవ భవే దయం రఘుపతే! విశ్వాసయోగ్యో. ధ్రువమ్. 18½

అనంతరము అంగదుడు లేచి తన యభిప్రాయము నిటుల జెప్పదొడగెను. రామచంద్రప్రభూ! ద్రోహబుద్ధి గలవాడు తమ దుష్ట బుద్ధిని దాచిపుచ్చి, మిత్రుడుగనే కనబడుచు సమయము వచ్చినపుడు తన శత్రువులను జంపగలడు. కాన నిపుడిచటకు వచ్చినవాడు శత్రువునొద్ద నుండి వచ్చినవాడుగాన సందేహింపదగిన వాడేగాని, నమ్మదగినవాడు మాత్రము కాడు.

నిశ్చిత్యార్థ మనర్థ మస్య సుగుణా స్సంవీక్ష్య సంగృహ్యతామ్
దోషాధిక్యనిదర్శనే ధ్రుత మయం సంత్యజ్యతాం రాఘవ!
శ్రుత్వా తద్వచనం త్వథాఽఽహ శరభ శ్చారోఽద్య సంప్రే ష్యతాం,
సమ్యక్తం పరిశీల్య తేన నితరాం కార్యోహి తత్సంగ్రహః. 19½

రామచంద్రా! క్రొత్తగా వచ్చినవానిని చేరదీయబోవునపుడు గుణ దోషములను జక్కగాఁ బరిశీలించి, యర్థానర్థములను సైతము నిశ్చయించి గుణము లెక్కువగ వానియందుఁ గన్పడినచో వానిని జేర్చుటయు దోషము లధికముగ గన్పడినచో వానిని విడుచుటయు జేయుమని నాయభిప్రాయమని చెప్పగా: పిదప శరభుడను వానరోత్తముడు లేచి యిటుల జెప్పెను, రామచంద్రా! వీనిని మన సైన్యములో నిపుడే కలుపుకొనక దూరముననే యుంచి యొక చారు నెవ్వని సైనను బంపి వాని వలన వచ్చినవాని మంచి చెడుగులను దెలిసికొని, గ్రహింపదగిన వాడని తేలినపుడు వానిని పరిగ్రహింపుమని చెప్పెను.

విచక్షణో ఋక్షపతి స్తమాహ వై, సుబద్ధవైరారిసకాశత స్త్వయమ్
అదేశకాలేఽధిప న స్సమాగతో,విశంకనీయో భవతీతి మే మతమ్. 20½

పిమ్మట జాంబవంతుడు లేచి యిటులఁ బలికెను. రామచంద్రా! మనయందు బద్ధవైరముగల రావణుని సమీపము నుండి వీడు వచ్చిన వాడు గనుకను, దేశముకాని దేశముననను, కాలముకాని కాలము లోను వీడు వచ్చినవాడు గనుకను, వీడు సందేహింప దగినవా డనియే నా యభిప్రాయము (దేశముకాని దేశమనగా నూరామడ దూరములో మన మింకను నిచ్చట నుంటిమే ఇప్పుడేమి యుపద్రవము తనకు వచ్చినదని యిచటకు రావలెనని యభిప్రాయము. కాలము కాని కాల మనగా తనమాట యన్న వినలేదని వారిని నాపత్కాలములో విడిచివచ్చుట కాలవిరుద్ధ మని భావము)

మైందః ప్రాహ తతో నయానయ విశేషాభిజ్ఞ ఏత ద్వచో
నూనం సౌమ్యగిరా దశాస్యసహజ స్సోఽయం త్వయా. పృచ్ఛ్య తామ్,
జ్ఞాత్వైవం తు తదీయభావ మథ యత్కార్యం కురు త్వంతు త,
చ్ఛ్రుత్వా తద్వచనం సమీరతనయః ప్రోవాచ తం ప్రాంజలిః. 21½

పిదప నీతివిదుడగు మైందుడను వానరుడు లేచి యిటులఁ జెప్పెను. రామచంద్రా! వానిని దగ్గరకు బిలిచి మంచిమాటలతో వానిని గదలించి మాట్లాడించి చూడుము. ఆ ధోరణిలో వాని యభిప్రాయము తెలిసికొని పిదప దండింపదగిన వాడని తోచిన దండించుట కాని, పరిగ్రహింపదగిన వాడని తోచినచో పరిగ్రహించుట కాని చేయుము. ఇట్లు చెప్పిన పిదప హనుమంతుడు లేచి యిటులఁ బలికెను.

నాధిక్యా న్నచ వాదనా న్నచ పరం కామా న్న సంఘర్షణా
ద్రాజ న్నద్య వదామి కింతు వచనం పథ్యం బ్రవీమి ధ్రువమ్
దౌరాత్మ్యం సహజే నిరీక్ష్య నితరాం సంచింత్య తే విక్రమం
నూనం తేఽంతిక మాగతోఽయ మధునా సాపేక్ష ఏవాసురః. 22 ½

రామచంద్రా! తక్కిన యందఱికంటె హనుమంతుడు గొప్పవాడని యనిపించుకొనుటకు గాని, వాదమునకు గాని, సంఘర్షణకుగాని, లేక వానియందు ప్రేమచేత గాని, యిప్పుడు నేను జెప్పుటలేదు. నిజస్థితిని జెప్పెదను వినుము. సర్వరాక్షస వినాశకరమైన సీతాపహారణరూపమైన దుర్మార్గము రావణుని యందుండుటను బట్టియు, ఖరదూషణాదులను వధించిన నీయొక్క పరాక్రమమును వినియుండుటను బట్టియు, నేదియో యొక ప్రయోజనమున కపేక్షించి నీ సమీపమునకు మంచిబుద్ధితోనే యితడు వచ్చెను.

శక్యోనైవ భవే ద్ద్రుతం రఘుపతే వేత్తుం పరస్యాశయో
యత్ప్రోక్తం సచివై స్తవాద్య వచనం దోషోఽస్తి తస్మిన్ధ్రువమ్,
జాత్వస్య బ్రువతో విభో రఘుపతే! నో లక్ష్యతే దుష్టతా
కించైతస్య వచః ప్రసన్న మసుర స్సోఽయం తతో గృహ్యతామ్. 23 ½

రామచంద్రా! పరుల మనస్సులోని యభిప్రాయములను దెలిసికొనుట చాల కష్టమైన పనియై యున్నది. వచ్చినవాని యభిప్రాయమేమో తెలిసికొనలేక యీ వానరు లెవరియిష్టము వచ్చినట్లు వారలు చెప్పినారు. వీరు చెప్పిన మాటలయందు దోషము గన్పడు చున్నది. ఎదుటివాని మనశ్శుద్ధిని తెలిసికొనుటకు వాని చేష్ట, ఆకారము, భాష, సాధనములుగా నుండును. వీనిమాటలలో గాని, యితరములగు నాకారచేష్టాదులలో గాని దోషమేమియు, గన్పడదు. ఇతని వాక్కు ప్రసన్నముగా నున్నది. ఆకారభాషాదులను బట్టి నిర్దోషిగా గన్పడుచున్నందున తప్పక యితనిని బరిగ్రహింపుము.

కించేదం శృణు వాలినో వధ మయం శ్రుత్వాఽభిషిక్తం త్వయా
సుగ్రీవం చ నిశమ్య, తేఽంతిక మరం త్వాగా త్ఫలాపేక్షయా,
భక్తోఽయం త్వయి తత్ర మే న విశయః పూర్వం త్విత స్తత్పురే
సందృష్టోఽపి చ భాషితశ్చ నితరాం సోఽయం త్వయా గృహ్యతామ్.24½

రామచంద్రా! ఇదియునుంగాక యింకొక విషయము చెప్పెదను వినుము. ఏదియో ఫలము నపేక్షించి వచ్చియుండునని చెప్పితిని. ఆ ఫల మేమనగా నీవు పూర్వము దుర్నీతిపరుడగు వాలిని వధించి సుగ్రీవునకు రాజ్య మిచ్చినటుల విన్నవాడుగాన రావణుని జంపి రాజ్యమును తనకిమ్మని ప్రార్థించుట కైనను బుద్ధిపూర్వకముగా నీయొద్దకు వచ్చియుండ వచ్చును. ఇతడు నీయందు భక్తి భావము కలవా డనుటలో నేమియు సందియము లేదు. నేను లంకకు వెళ్ళినపు డితనిని నేను జూచి మాట్లాడియుంటిని. ఇతడు పరిగ్రహింప దగినవాడు. సందియము లేదు.

పశ్చా దేవ మువాచ తా న్రఘుపతిః కాచి ద్వివక్షాఽ స్తి మే
పంక్త్యాస్యస్య సహోదరం ప్రతి వచ శ్శ్రావ్యం భవద్భిర్మమ,
సంప్రాప్తం *సుహృదాశయేన సతతం నాహం త్య జేయం ధ్రువమ్
దోషో యద్యపి తస్య తిష్ఠతు మహాం స్తేన క్షతి ర్నో భవేత్. 25½

ఇట్లు హనుమంతుడు చెప్పగా పిదప రామచంద్రమూర్తి యిట్లు సుగ్రీవాది వానరులతో బలికెను. మిత్రులారా! మీ యభిప్రాయములను జెప్పితిరి.

---

*సుహృదాశయేనేతి-తస్యాయ మాశయః-సుగ్రీవాది మతాంతరప్రకారేణ స దోషత్వా న్న పరిగ్రాహ్య ఇతి, హనుమన్మతేన తు పరిగ్రాహ్య ఇతి వచనపరిశీలనే అపరిగ్రహే పరగ్రహేచ సదోషత్వ నిర్దోషత్వ రూపకారణే దృశ్యేతే. మన్మతే తు సదోషో వా నిర్దోషో వా భవతు; శరణాగత ఇతి వాక్యప్రయోక్తృత్వ మేతస్య పరిగ్రహే ముఖ్యహేతు రితి కథయతి, సుహృదాశయేనేతి. సుహృదాశయేన వాస్తవమిత్రత్వా భినయమాత్రేణాఽపీత్యర్థః. మిత్రభావో నామ శరణాగతత్వ మిత్యర్థః. దోషో యద్యపీత్యాది వాక్యతాత్పర్య మిద మవధేయం-యద్యపి సుగ్రీవాదిభి రుక్తా దోషా నసంత్యే వాస్మిన్, సంతు వా తతోప్యధికాః, తద్దోష స్తమేవ బాధయే న్నతు మాం. కింతు ఆశ్రిత రక్షకో రామ ఇతి కీర్తిః. స్వర్గఫలం చ, మమ సంభవే దత స్సవిభీషణో దుష్టో వా భవతు, మమ న కాపి క్షతి రితి భావః.

మిత్రభావముతో వచ్చినవానిని దీని యభిప్రాయ మిట్లు తెలియ దగినది. వీడు దుష్టుడు కాన నంగీకరింపరాదను సుగ్రీవాదుల మతానుసార మితడు పరిగ్రహింప దగనివాడని తేలినను, ఫలాపేక్షచే వచ్చినవాడు గావున ఇతడు నిర్దుష్టుడు కావునను పరిగ్రహింప దగినవాడను హనుమన్మతమును బట్టియు,విచారించితే వదలి పెట్టుటలో, పరిగ్రహించుటలోను సదోషత్వము,

విభీషణుని గుఱించి నా యభిప్రాయమును నేను దెలిపెదను. మీరు వినుడు. నాకు స్వభావసిద్ధమైన గుణమొకటి యున్నది. అది యేదన *మిత్రభావముతో వచ్చిన వానిని (అనగా శరణని వచ్చినవానిని) వదలిపెట్టకపోవుటయే. కాన నతనిని నేను విడువ నిచ్ఛయింపను. వానియెడ దోషముండిన నుండుగాక. అందువలన మనకు వచ్చిన హాని లేదు. శరణాగతరక్షణమే నాకు కర్తవ్యము.

కించేదం శృణు రాక్షసస్తు నితరాం దుష్టో ఽస్త్వదుష్టోఽథవా
నూనం మే రజనీచరోఽల్పమపి వాకర్తుం త్వశక్తోఽప్రియమ్,
నో మే భీః క్రియతాం త్వయాఽపి న చ భీ స్స్వార్యాత్మజాతాధునా,
సర్వా నంగుళిమాత్రతోఽసురవరా నిచ్ఛ న్నిహన్యా మహమ్. 26½

సుగ్రీవా! యిది వినుము. నీవు చెప్పిన ప్రకారము, ఈ వచ్చిన రాక్షసుడు చెడ్డవాడు కాని, లేక హనుమంతుని మాట చొప్పున మంచివాడు కాని, యెవడైనను కానిమ్ము, నీవు చెప్పునది యేమన, మనలో బ్రవేశించి కాకులు, గూబలను చంపినట్లు చంపునని కదా నీకు భయము. వీడు స్వల్పముగ గూడ నా కపకారము చేయలేడు. వీడొకడే కాదు, రాక్షసు లందఱు కలిసివచ్చినను వారి నందరిని నొక వ్రేలితో జచ్చునటుల మీటి పారవేయుదును. నా కాభయ మేమియు లేదు. నీవుకూడ భయపడకుము.

పూర్వం స్వీయకళత్రసంహృతికరః కశ్చి త్కపోతే న తు
స్వైర్మాంసై శ్శరణం గతోఽర్చిత ఇతి ప్రాచీనగాథా త్వయా,
కిన్నాశ్రావి హి కింపున ర్నరపతి ర్మాదృగ్గనోఽర్కాత్మజ
ప్రోక్తాం కణ్వసుతేన కండుమునినా గీతా మిమాం త్వం శృణు. 27½

నిర్దోషత్వము గారణములుగా గన్పడుచుండెను, కాని పరిగ్రహాపరిగ్రహములలో నా మతప్రకారము, అవి కారణములు కావు. శరణాగతుండ నని యత డుచ్చరించుటయే పరిగ్రహించుటలో కారణము - అని తెలుపుటకే మిత్త్రభావముచే వచ్చినవానిని వదలునది లేదని చెప్పెను. ఇచ్చట మిత్రభావ మనగా శరణాగతియే యని తెలియదగును. దోషముండినను నుండుగాక! యను దాని భావ మేమనగా సుగ్రీవాదులు చెప్పినట్లు, అతని యందేవిధమయిన దోషములు లేనేలేవు. అతనియందు దోషములున్నచో నెక్కువ కూడ నుండుగాక, అతని దోషమతనికే యుండును. నా కేమియు గలుగదు. ఆశ్రితుని రక్షించినాడను కీర్తియు, దానివలన స్వర్గఫలమును గలుగును. కాన, అతడు దుష్టుడైనను నాకు బాధలేదని భావము.

ఓ సుగ్రీవా! శరణాగత రక్షణమును గురించిన ప్రాచీనమైన కపోతోపాఖ్యానమును నీవెపుడును వినియుండ లేదా? పక్షులకు సహజశత్రువయిన బోయవాడు మగపావురముయొక్క భార్యయయిన ఆడుపావురమును జంపినను. వాడు ఆకలిబాధచేఁ జావసిద్ధమయి తానున్న చోటునకు రాగా, మగపక్షి తన మాంసము నా బోయవాని కాహారముగా నిచ్చి రక్షించెను. పక్షియే యటుల రక్షింపగా, శరణు అని వచ్చిన వానిని వదలిపెట్టుట నా యట్టివానికి ధర్మమా?ఈ విషయమున పూర్వము కణ్వమహర్షి కుమారుడైన కండుమహర్షి చెప్పిన ధర్మగీతములను జెప్పెద వినుము.

బద్ధ్వా చాంజలి మాత్మసన్నిధిగతం కశ్చిద్రిపుం వా జనో
నోహన్యా చ్ఛరణాగతం స తు నరం దృప్తోఽపి వాఽఽర్తోఽపి వా,
అన్యేషాం శరణాగతో రిపు రలం ప్రాణా న్పరిత్యజ్య వా
సంరక్ష్యశ్చ కృతాత్మనా భువి సతాం ధర్మోఽయ మత్యుత్తమః. 28½

చేతులు జోడించుకొని నన్ను రక్షింపుమని తన సమీపమునకు వచ్చిన శత్రువు నైనను నెవ్వడును చంపరాదు. శరణాగతు డైనవాడు శత్రువైనను, ఆర్తుడైనను, దృప్తుడైనను తన ప్రాణము పోవుట సహించియైనను వానిని గాపాడవలయును. ఇది సజ్జను లగువారి ధర్మము.

మోహాద్వా యదివా భయా ద్భువి జన శ్శక్త్యోఽపి రక్షార్థినం
యో నో రక్షతి తస్య పుణ్య మఖిలం సోఽరక్షితోఽ రక్షితః,
సంగృహ్యైవ మృతో వ్రజే దితి పరో ధర్మస్సతాం శ్రూయతే
తస్మాద్వ్యైతదరక్షణేఽస్తి సుమహా న్దోషోఽర్కజాత! ధ్రువమ్. 29 ½

శరణాగతుని రక్షించితినేని వీడు పిదప మనలను జంపునని భయము చేతగాని, మోహముచేత గాని, తన శక్తికొలది రక్షింపనివాని సుకృతము నంతను రక్షింపబడనివాడు మృతినొందినవాడై వెంటగొనిపోవును అని ధర్మము వినబడుచున్నది. కావున శరణాగతుని రక్షింపనిచో గొప్ప దోషము గలుగును.

ధర్మిష్ఠం చ ఫలోదయం మునివచ స్తథ్యం కరిష్యా మ్యహమ్
కించాహం సకృదేవ తేఽస్మ్యహ మితి ప్రోక్తేఽపి సూర్యాత్మజ!
భూతేభ్యోఽప్యభయం దదామి సతతం చేదం వ్రతం త్వస్తి మే
తస్మా దానయ తం మయాఽభయ మలం దత్తం హ్యాముష్య ధ్రువమ్.30½

సుగ్రీవా! శరణాగతరక్షణము ధర్మయుక్తమని, స్వర్గాదిఫల ప్రదమని కండుమహర్షి వచనముల వలన స్పష్టపడుచున్నందున ఆమునివచనము శాస్త్రబద్ధుడనైన నేను యథార్థముగ నాచరించెదను. ఇదియునుం గాక "నీవాడను నేను. నన్ను రక్షింపు"మని ఒక పర్యాయము పలికిన మాత్రాన గూడ సర్వభూతములకు అభయ మిచ్చెదనని నాకు వ్రతమున్నది. అందువలన ఈ వచ్చిన వానికి అభయ మిచ్చితిని గాన వెంటనే యిటకు వానిని దీసికొని రమ్ము-(సర్వభూతములకు అనుటచే ఏ జాతివాడైనను, ఎంతటి పాపియైనను, పశువు, పక్షి యైనను శరణాగతు డైనచో రక్షించు వ్రతము రామున కున్నదని తెలియదగును.)

ప్రాప్తోఽయం తు విభీషణోఽస్తు యదివా పఙ్త్క్యాననోవా స్వయం,
దాతవ్యం హ్యభయం మయేతి వచనం శ్రుత్వాఽర్కజః ప్రాహ తమ్,
ధర్మజ్ఞాఽస్తి కిమత్ర చిత్ర మధునా బ్రూతే యదేవం భవాన్
శుద్ధం వేత్తి విభీషణం రఘుపతే! మేఽద్యాంతరాత్మా ధ్రువమ్. 31½

సుగ్రీవా! ఈ వచ్చినవాడు శత్రువు తమ్ముడు కాక సాక్షాచ్ఛత్రువైన రావణుడైనను సంతోషమే. వానికైనను నేను అభయ మివ్వలసియుండును. అని చెప్పుచున్న రాముని వాక్యములను సుగ్రీవుడు విని శ్రీరామచంద్రునితో నిటుల బలికెను. రామచంద్రా! ధర్మజ్ఞుడ వైన నీవిట్లు చెప్పుటలో నాశ్చర్య మేమియున్నది? అనగా శరణాగతు డెట్టివాడైనను రక్షించెద నను నీ మాటలో నాశ్చర్యము లేదు. ఇదియునుంగాక, రామచంద్రా! వీడు ద్రోహి కాడు. నిర్మలచిత్తము గలవాడని నా యంతరాత్మ కూడ చెప్పుచున్నది.

అద్యారభ్య విభీషణోఽపి సదృశోఽస్మాభి శ్చిరం తిష్ఠతా
త్త్వాప్నో త్వాశు తు న స్సఖిత్వ మితి తచ్ఛ్రుత్వావచో రాఘవః,
దేవేంద్రస్తు గరుత్మతేవ నితరాం మైత్రీం విధాతుం దృఢా,
మిచ్ఛం స్తేన విభీషణేన తు ముదా తం త్వాహ్వయామాస సః. 32½

రామచంద్రా! పై కారణములచే విభీషణు డీక్షణమునందే మాతో స్నేహితుడై మాతో సమానుడై యుండు గాక అని సుగ్రీవుడు చెప్పగా రామచంద్రమూర్తి విని యింద్రుడు గరుత్మంతునితో స్నేహము చేసినట్లు విభీషణునితో మైత్రిని జేయు నిచ్చతో విభీషణు నాహ్వానించెను.

పశ్చా త్సో௨పి విభీషణో௨ంబరతలా ద్భూమిం తదా௨లోకయ,
న్నీర్వై స్సాక మరం రఘూత్తమపదద్వంద్వే నిపత్యా௨హ తమ్,
పశ్చా స్యస్య సహోదరో௨హ మధునా తద్వంచిత స్త్వాం పున,
శ్ర్శుత్వా లోకశరణ్య ముత్తమభవ త్పాదాంతికం చాగతః. 33½

పిదప విభీషణుడు తన నలువురు మంత్రులతో నేల చూచుచు నాకాశము నుండి దిగి, రామచంద్రమూర్తి పాదములపై బడి, ప్రణమిల్లి యిటుల బలికెను, రామచంద్రా! నేను రావణుని తమ్ముడను. అతడు నన్నవమానించిన కారణముచే సర్వలోక శరణ్యుడ వయిన నీపాదములచెంత జేరితిని.

నామ్నా௨హం తు విభీషణో రఘుపతే జాత్యైవ రాత్రించరో
నో శీలేన నిశాచరో௨హ మభవం తథ్యం బ్రవీమి ప్రభో!
సంత్యక్తా నగరీ ధనాని చ మయా దారాశ్చ మిత్రాణి చ
ప్రాయ స్త్వద్గత మేవ జీవిత మిదం రామప్రభో! మే ధ్రువమ్. 34½

రామచంద్రా! నా పేరు విభీషణు డందురు. నేను జాతిచే రాక్షసుడనే కాని స్వభావముచే రాక్షసుడను గాను. నేను యథార్థము చెప్పుచుంటని. నీకెవ్వరును రక్షకులు లేరా! యని యందువేమో! చిరకాలము నుండి నివసించు లంకాపురిని దారపుత్రాదులను బందుగులను మిత్రులను సంపదలను సర్వము వదలిపెట్టితిని. కావున నా కెవ్వరును రక్షకులు లేరు. నేను, నా జీవితము నీ యధీనములయి యున్నవి (అనగా నా యోగక్షేమములకు నీవే దిక్కవు).

ఇత్యుక్త్వా ప్రాంజలి ర్భూత్వా స్తోతుం త ముపచక్రమే
నమస్తే రామ! రాజేంద్ర! నమ స్సీతామనోహర!
నమస్తే చండకోదండ! నమస్తే భక్తవత్సల!
అహో! త్వత్పాదసద్భక్తి నిఃశ్రేణిం ప్రాప్య రాఘవ
ఇచ్ఛామి ము క్తిసౌధం తు సమారోఢు మహం విభో. 35-37

అని యిట్లు విభీషణుడు చెప్పి, చేతులు జోడించి, రామచంద్రమూర్తిని స్తుతింప మొదలిడెను. రామచంద్రా! రాజేంద్రా! నీకు నమస్కారము. ఓ సీతామనోహరా! నీ కభివందనము. ఓ కోదండరామా? నీకు దండము. ఓ భక్తవత్సలా! నీ కభివందనము, స్వామీ! నీ పాదారవిందములయందు భక్తి యనెడి నిచ్చెన ద్వారా ముక్తి యను సౌధము నెక్కుటకుఁ గోరుచుంటిని.

నమ స్సీతాపతే! రామ! త్రాహి మాం భవసాగరాత్,
ధన్యోఽస్మి కృతకృత్యోఽస్మి సాంప్రతం తవదర్శనాత్.
త్వత్పాద దర్శనాదేవ విముక్తోఽస్మి న సంశయః,
న యాచే రామరాజేంద్ర! సుఖం విషయసంభవమ్.
త్వత్పాదకమలే సక్తా భక్తి రేవ సదాస్తు మే. 38-39½

ఓసీతాపతీ! నీకు నమస్కారము. రామచంద్రా! నన్ను సంసార సముద్రము నుండి యుద్ధరింపుము. నీ దర్శనముచే నేను ధన్యుడను, కృతకృత్యుడను. నీ పాదారవింద సందర్శనము చేతనే నేను ముక్తుడ నైతిని, ఇందుకు సందియము లేదు. రామచంద్రా! విషయ సౌఖ్యమును నేను వాంఛింపను. నీ పాదకమలములయందు నిశ్చల మయిన భక్తిభావము నాకు సర్వదా యుండునట్లు నీ వనుగ్రహింపవలయును.

ఏవం తేన విభీషణేన నితరాం శ్రీరామచంద్ర స్తుతః
ప్రా హైత ద్వచనం విభీషణ మహం త్వద్భక్తిసంతోషితః,
ధ్యాత్వా మాం తు విమోక్ష్యతి ధ్రువమలం సంసారవారాంనిధే
ర్భక్తి స్తే భవతా దచంచలతమా నిత్యానపాయి న్యరమ్. 40½

ఇట్లు విభీషణుడు స్తుతింపగా అతని భక్తికి సంతసించి, రామచంద్రమూర్తి విభీషణునితో నిటులఁ బలికెను. విభీషణా!నన్ను నిరంతరము ధ్యానించుటచే నీవు తప్పక సంసారబంధము నుండి విముక్తుడవు కాగలవు. నీకు అచంచలమైన వైష్ణవభక్తి శాశ్వతముగా నుండ గలదు.

పశ్చా దేవ మువాచ లక్ష్మణమపి శ్రీరామచంద్రప్రభు
ర్లంకారాజ్యతలేఽభిషేక మధునా కుర్యా మిహై వాస్య త
ద్గత్వా చానయ సాగరా జ్జలమితీ త్యుక్త్వా తటే వారిధే
ర్లంకాం తత్సికతామయీం హనుమతా శీఘ్రం తదాఽకారయత్. 41½

ఇట్లు రామచంద్రమూర్తి విభీషణునితోఁ జెప్పి పిదప లక్ష్మణునితో నిటులఁ బలికెను. లక్ష్మణా! విభీషణునకు లంకారాజ్యమున కిప్పుడే, యిక్కడనే పట్టాభిషేకము చేసెదను. నీవు సముద్రోదకమును దీసికొనిరమ్ము అని చెప్పి పిమ్మట హనుమంతునిచే సముద్రతీరమున నొక యిసుకతిప్పను లంకనుఁగా జేయించెను.

సాక్షాదేవ విభీషణం రఘుపతి స్తత్రోపవేశ్య ద్రుతం
సాముద్రేణ జలేన సూర్యజముఖై ర్యుక్తో ఽభ్యషించ త్తదా,
పశ్చా దేవ మువాచ తం రఘుపతిః పఙ్క్త్యాననస్యానుజం
లంకారాజ్యతలే ఽధునైవ తు మయా పట్టాభిషిక్తో భవాన్. 42½

రామచంద్రమూర్తి హనుమంతునిచే నిర్మింపబడిన యిసుకతిప్ప లంకయందు విభీషణుని గూర్చుండబెట్టి, సుగ్రీవాది వానరులతో సముద్రోదకముచే విభీషణుని నభిషిక్తుని చేసెను. ఇట్లభిషిక్తునిగా జేసి రామచంద్రమూర్తి విభీషణునితో నిటుల బలికెను. విభీషణా! లంకారాజ్యమునకు నిన్నిపుడే పట్టాభిషిక్తునిగా నేను జేసితిని.

యావ చ్చంద్రదివాకరౌ తు భవత స్తావ ద్భవాంస్తు ధ్రువం
లంకారాజ్య మిదంతు ధర్మనిరత స్సంపాలయే ద్వై భవాన్,
సందేహం త్యజ మానసే దశముఖం హన్యా దయం వా న వే
త్యాత్మానం కురు సుస్థిరం దశముఖం హన్యాం సమూలం త్వహమ్. 43½

సూర్యచంద్రాదు లున్నంత పర్యంతము లంకారాజ్యమును నీవు ధర్మముగఁ బరిపాలింపుము. రామచంద్రమూర్తి రావణుని సంహరింపగలడో, సంహరింపలేడో అను సంశయమును నీవు మనస్సులో పెట్టుకొనకుము. రావణుని సమూలముగా నశింప జేసెదను. మనస్సునం దేసంశయము నుంచుకొనకుము.

*యావ న్మమ కథా లోకే తావ ద్రాజ్యం విభీషణ!
కృత్వా మమ పదం దివ్యం యోగిగమ్యం సనాతనమ్.
సపుత్రపౌత్రస్సగణస్సంప్రాప్నుహి మహామతే! 45

---

*అత్రేద మవధేయం-"అన్నం పానం ధనం వస్త్రమాయు రారోగ్యమేవ చ, గృహ భూజీవనోపాయాన్న యాచే చ్ఛరణాగతః, ప్రత్యహం యాచ్యమానోఽపి, భగవాం స్తస్య యాచితం, న దదా త్యస్య తత్కర్మవశా ల్లభ్యం లభేత సః అయాచకప్రసన్నాయ సర్వం దద్యా ద్ధరి స్స్వయం, తస్య తత్పూర్వకర్మాది విచారస్తు న విద్యతే, కర్మాధారజనే తావ ద్యావ ద్దేయం తదేవ తత్, ధదాతి తస్య భగవదాధారా యాఖిలం త్వహం, దద్యామేవ న సందేహ ఇతి తద్వచనం పునః, అనుసృత్య రఘూత్తంసం నాపృచ్ఛత్స విభీషణః, తథాఽపి సోఽనుజ గ్రాహ బాల్యే బ్రహ్మణ మప్యయం, వరప్రదాన సమయే నామరత్వం విధిం పునః, యయాచే విధి రేవాస్మై దదా వమరతాం స్వయం, తద్యాచకదశాస్యాయ నామరత్వం దదౌ విధిః, తతో నిష్కామవృత్త్యా తు సర్వభారం హరౌ పునః, నిక్షిప్య సంస్థితా నూనం భవేమ యది వై వయం,

విభీషణా! నా కథ (రామకథ) యెంతతదనుక భూమియందుండునో అంతతదనుక నీవు రాజ్యమును బరిపాలించి, పిదప నీవు నా దివ్యపదమును పుత్త్రపౌత్త్రాది సహితముగాఁ జేరగలవు.*

ఏతస్మి న్నంతరే తత్ర సంస్థితా వానరాః పునః,
పరస్పర మిదం వాక్యం ప్రాహు రత్యంతవిస్మితాః. 45½

ఈ సమయమున నచ్చటనున్న వానరులందఱు పరస్పరము నిట్లు విస్మయముగ మాట్లాడుకొనుచుండిరి.

సుగ్రీవస్య ప్రతిజ్ఞాతం యత్పురా రాఘవేణ తు,
తదా సమాప్త మభవ న్న చేదం తాదృశం ధ్రువమ్.
లంకాయాం రాక్షసా నూనం మహాంతో బలిన స్తథా,
కథం పరిణమే ద్యుద్ధం న జ్ఞాతుం శక్యతేఽధునా.

స్వయం తు భగవానేవ యోగక్షేమౌ విచారయేత్, ఇతి-ఏవమేవ గీతావాక్య మపి దృశ్యతే. తథాహి-"అనన్యా శ్చింతయంతో మాం యే జనాః పర్యుపాసతే, తేషాం నిత్యాభియుక్తానాం యోగక్షేమౌ వహా మ్యహ మితి"అత్ర కాచి దాశంకా సముదేతి. విభీషణేన నిష్కాముకేన శ్రీరామానుగృహీత మపి రాజ్యం నమమేతి కథం నోక్త మిత్యస్యేదం సమాధేయం. "మజ్జీవితం త్వద్గత మితి"పూర్వోక్తవిభీషణ వచనపరిశీలనే విభీషణో రామాధీన ఇతి స్పష్టీభవతి. అతో రామాజ్ఞోల్లంఘనదోష భియా విభీషణేన లంకారాజ్య మురరీకృత మితి వేద్యమ్.

*ఇచ్చట నీ విషయము గమనింపదగినది? "అన్నము, పానము, ధనము, వస్త్రము, అయువు, ఆరోగ్యము, గృహము, భూములు, జీవనోపాయము, వీనిని శరణాగతుడు భగవంతుని యాచింపరాదు. ప్రతిదినము వీడు భగవంతుని యాచించినను భగవంతుడు వానికీయడు, పూర్వజన్మకృతానుసారముగ నవి లభింపవలసినవే. "యాచింపకుండ నుండువానికి సర్వమును నేనిచ్చెదను. వాని పూర్వకర్మ విచారముతో నాకు పనిలేదనియు, కర్మముపై నాధారపడిన వానికి కర్మయెంత యియ్యవలెనో, యంతయే యిచ్చును. నామీద నాధారపడినవానికి నేను సర్వము నిచ్చెదను"అను భగవద్వచనము ననుసరించి విభీషణు డడుగ కుండినను రాజ్యమును శ్రీరామచంద్రమూర్తి యనుగ్రహించెను. విభీషణుడు బాల్యమున బ్రహ్మను గూర్చి తపస్సు చేసినపుడు అమరత్వము నడిగిన రావణునకు బ్రహ్మ యమరత్వమును (చావు లేకపోవుట) నీయక యడుగని విభీషణునకు బ్రహ్మదేవు డమరత్వము నిచ్చెను. దీనివలన మనము నిష్కామపు వర్తనము గలిగియుంటిమేని సర్వభారము భగవంతునిపై వైచితిమేని మన యోగక్షేమములు ఆయనయే విచారించుకొనునని తెలుచున్నది. గీతావాక్యముకూడ నిట్లే కన్పడుచున్నది, "ఎవ్వరనన్యమనస్కులై నన్నుపాసించెదరో, వారియొక్క యోగ క్షేమములను నేను వహించెద"నని. ఇచ్చటనొక యాశంక కలుగుచున్నది. విభీషణుడు నిష్కాముడుగా వచ్చెను గదా, రామచంద్రమూర్తి రాజ్యము నిచ్చెనని చెప్పినపుడు నాకక్కరలేదని యేల చెప్పియుండ లేదను నాశంకకు సమాధాన మిటుల గ్రహింపదగినది. నేను నాజీవితము కూడ రామచంద్రా! నీయధీనములని చెప్పిన విభీషణుని వచనమును విచారించినచో రాముని యధీనములో విభీషణు డున్నట్లు స్పష్టమగు చుండుటవలన రామాజ్ఞ నుల్లఘించిన దోషము వచ్చునను భయముచే విభీషణుడు లంకారాజ్య మంగీకరించెను. కాని రాజ్యాపేక్షచే గాదని తెలియదగును.

లంకారాజ్యం తు తే దత్త మితి రాఘవభాషణమ్,
విభీషణం ప్రతీదానీ మవిచార్య ప్రకీర్తితమ్
ఇతి తద్వచనం శ్రుత్వా రాఘవః ప్రాహ సాదరమ్
శృణ్వతాం వానరాణాం తు వాక్య మేత ద్విభీషణమ్. 47-50

రామచంద్రమూర్తి సుగ్రీవునకు వానరరాజ్యము నిచ్చెదనని ప్రతిజ్ఞ చేసినను ఆపని వెంటనే తేలిపోయినది, విభీషణునకు లంకారాజ్యము నిచ్చెదనని చెప్పుట యట్టిది కాదు. ఎందుచేననగా, లంకలో నున్న రాక్షసులందఱు బలవంతులు, గొప్ప వారలు నయియుండిరి. రామరావణుల యుద్ధము తుదకెట్లు పరిణమించునో తెలిసికొన వీలులేదు. లంకారాజ్యమునకు నీకిపుడే పట్టము కట్టితినని విభీషణునికి గూర్చి రామచంద్రమూర్తి చెప్పుట విచారింపకుండగఁ జెప్పిన మాటగా నున్నదని వానరులు చెప్పుకొనుచుండగా నావాక్యములు రామచంద్రమూర్తి విని వానరులు వినునట్లు విభీషణునితో నిటులఁ బలికెను.

ఇంద్రాద్యైః పరిరక్షితో ఽపి చ సురై ర్భ్రాతా మయా తే హత
స్స్యాదే వాత్ర న సంశయో ఽస్తి సమరే హన్యాం న చే ద్రావణమ్,
దద్యాం కోసలరాజ్యమేవ మమ తే నూనం దశాస్యానుజ,
ప్రాణైః కంఠగతై రపి ధ్రువ మహం నో వచ్మ్యసత్యం పునః. 51½

ఓ విభీషణా! ఇంద్రాదిదేవతలచే రక్షింపబడినను గూడ నీయన్న యగు రావణుని జంపుట నిశ్చయము. ఇందుకు సందియము లేదు. ఒక పక్షమున రావణుని నేను జంపలేకపోయి నీకు లంకారాజ్యము నీయలేని కల్పములో నా కోసలరాజ్యమును నీకిచ్చి వేయుదును. ప్రాణముమీదికి వచ్చిననుగూడ నేనన్నృత మాడువాడను కాను.

యావత్త్వం దశకంధరం వినిహతం కృత్వా తు లంకాం శుభాం
దాస్యా మ్యాశరనాయకానుజ! భవేత్తే న్యాసభూతా త్వియమ్,
లంకే ఽయం హనుమత్కృతాపి చ భవేత్ఖ్యాతా చ తస్యాఖ్యయే
త్యుక్తే తద్రఘునందనేన నితరాం తం తుష్టువు ర్వానరాః. 52

విభీషణా! రావణుని నేను సంహరించి నిజమైన లంకారాజ్యమును నీకిచ్చువఱకు నిప్పుడు హనుమంతునిచే గల్పింపబడిన సైకతరూప మయిన యీలంక న్యాసభూతముగ (దానికిబదులుగ) నుండగలదు. హనుమంతునిచే

నీ కొఱకుఁ గల్పింపబడిన యీ సైకతరూపమయిన లంక హనుమంతుని పేరుతో (అనగా హనుమల్లంక యని) భూమి యందు ప్రసిద్ధమై యుండుగాక, అని యిట్లు చెప్పుచున్న రామచంద్రమూర్తిని వానరులు బహువిధముల స్తుతించిరి.

పశ్చా త్ప్రాహ విభీషణం రవిసుతస్త్వాలింగ్య తం సాదరం
సర్వేఽమీ వయ మద్య రాఘవవిభో ర్దాసానుదాసా ధ్రువమ్,
ముఖ్య స్తత్రభవా నతో దశముఖ స్సద్యో వినశ్యే ద్యథా
సాహాయ్యం తు విధాతు మర్హసి తథా త్వం చాశరేశానుజ! 53

పిమ్మట సుగ్రీవుడు విభీషణుని కౌగిలించుకొని యిటుల సాదరముగ బలికెను. విభీషణా! మనమందరము రామచంద్రప్రభువునకు దాసాను దాసులము. ఈ యందఱిలో నీవు ముఖ్యుడవు కావున రావణునిఁ బరిమార్చుటలో నీవు ముఖ్యముగా రామచంద్రమూర్తికి సహాయము చేయవలెను.

ఇత్యుక్తస్స విభీషణోఽర్కతనయం నమ్రోఽవద త్ప్రాంజలి
ర్నూనం తద్రఘునందనస్య తు కియా న్సాహ్యం విధాతుం త్వహమ్,
కింత్వేతస్య రఘూత్తమస్య నితరాం దాస్యం కరిష్యా మ్యహం
భక్త్యా నిర్మలయా సదా రఘుపతే రాజ్ఞాకర స్స్యా మహమ్. 54

ఇట్లు సుగ్రీవుడు చెప్పుటతోడనే విభీషణుడు నమ్రతతో నిటులఁ బలికెను. మిత్రమా! రామచంద్రమూర్తికి సహాయము చేయుటకు నే నెంతవాడను. నేను జేయగలిగినది రామచంద్రమూర్తికి దాస్యము మాత్రమే. ఆ దాస్యము మాత్రము నిర్మలమయిన భక్తితో చేసెదను. రామచంద్రమూర్తి యాజ్ఞకు నేను బద్ధుడనై యుందును.

నిశాచరవధే సాహ్యం లంకాయాశ్చ ప్రధర్షణే,
*రావణస్య వధేచాహం కుర్యా మత్ర న సంశయః. 55

---

*"రావణస్య వధే చాహ మితి :- అత్రేద మవధేయం. సాక్షా ద్దశాననానుజేన విభీషణేన జ్యేష్ఠభ్రాతుః పితృసమస్య వధే సాహాయ్యకరణ బుద్ధ్యుదయో వా, రావణస్య సహోదర నిష్కాసనే బుద్ధ్యుదయో వా, పురా దశాననం ప్రతి కుబేరేణ వితీర్ణ శ్శాప ఏవ కారణమితి వేద్యం, తథాహి- "దశాస్య! సోదరోఽహం యత్త్వయా నిష్కాసితోఽభవం, తత స్త్వాం సోదరః కశ్చి త్సమయే తు విముచ్యవై, వైరిణా తే మిళిత్వా త్వాం నాశయిష్యతి చ ధ్రువం, ఇతి శాపం దదౌ పూర్వం కుబేరస్తు దశాననం, తచ్ఛాపప్రేరితో నూనం దశాస్యస్తు విభీషణం, వినిష్కాసిత వా న్సోఽపి తత్యాజ చ దశానన" మితి పూర్వశాపోఽనుసంధేయః.

సుగ్రీవా! రాక్షసవధ విషయమునగాని, లంకను రూపుమాపుటలో గాని *రావణవధ విషయమై కాని నేను తప్పక సాహాయ్యముచేసెదను. ఇందుకు సందియము లేదు.

పశ్చా న్మారుతనందనో రవిసుత శ్చాప్యాహతు స్తం పున
స్సర్వే ఽమీ కపయో నయం జలనిధిం తర్తుం కథం శక్నుమః,
నోపాయః పరిదృశ్యతే ఽద్య భవతా సంచింత్య వాచ్యం హి నః
ప్రోక్త శ్చైవ మథాహ తౌ కపివరౌ పంక్త్యాననస్యానుజః. 56

ఇట్లు విభీషణుడు చెప్పగా విని సుగ్రీవుడును హనుమంతుడు నిర్వురును విభీషణునితో నిటుల ఁబలికిరి. మిత్రమా! మేమందఱము సముద్రము దాటునట్టి యుపాయమే మొదటఁ గనుబడుటలేదు. నీవు బాగుగ నాలోచించి సముద్రమును వానరులు దాటు నుపాయము చెప్పవలయును అని యడుగగా విభీషణుడు సుగ్రీవునితోను హనుమంతునితోను నివ్విధముగ ఁజెప్పెను.

శ్రీరామో ఽద్య సముద్రమేవ శరణం ప్రాప్నోతి భక్త్యా యది
ప్రాయ స్తస్య రఘూత్తమస్య పదవీం దాస్య త్యయం వారిధిః
శ్రుత్వా తద్వచనం సమీరణసుత స్సూర్యాత్మజో ద్వాపరం
గత్వా రాఘవ మూచతుర్దశముఖభ్రాత్రా తదుక్తం వచః. 57

ఓ మిత్రులారా! సముద్రమును దాటుట యెట్లని మీరలు నన్ను బ్రశ్నించితిరి, నాకుఁదోచిన యుపాయము చెప్పెదను వినుడు, రామచంద్రమూర్తి సముద్రునే శరణు పొందినచో సముద్రుడు రామచంద్రమూర్తికి మార్గము నిచ్చును. ఇది యన్నిటికంటె సులభోపాయముగా గన్పడుచున్నదని విభీషణుడు చెప్పగా నతనిమాటను విని సుగ్రీవుడును హనుమంతుడును వెంటనే యీ సంగతి రామచంద్రమూర్తికి వెళ్ళి చెప్పిరి.

---

*రావణవధ విషయమై సహాయము చేసెదనను విషయమున నీ విధముగఁదెలిసికొనదగినది- సాక్షాత్తుగ రావణుని సోదరుడు విభీషణునకు తండ్రితో సమానుడగు జ్యేష్ఠభ్రాత యయిన రావణునిఁజంపించుటకు బుద్ధిపుట్టుట కాని, లేక రావణునకు సోదరుడు విభీషణుని దన పట్టణమునుండి వెడల గొట్టింప బుద్ధిపుట్టుట కాని, యిది యంతయు పూర్వము రావణునికి కుబేరు డిచ్చిన శాపమే మూలముగా గలది యని గమనింప దగినది. ఆ కుబేరశాపమేమన; "నీ సోదరుడగు నన్ను నిష్కారణముగా లంకాపురమునుండి వెడలగొట్టితివి కాన, నీ సహోదరులలో నే యొకడు నీ కాపద సంభవించు సమయమున నిన్ను వదిలి నీ శత్రువుతో గలిసి నిన్ను సమూలముగా నాశనము చేయగలడు"అని పూర్వము రావణునిగూర్చి కుబేరుడు శాపమిచ్చిన కారణమున, ఆశాపముచే ప్రేరేపింపబడియే రావణుడు విభీషణుని వెడలగొట్టెను. విభీషణుడు రావణుని వదలి యతని శత్రువుతో గలిసె నను పూర్వశాప విషయ మిచ్చుట గమనింపదగినది.

తథేతి రాఘవో౽ప్యుక్త్వా దర్భా నాస్తీర్య వారిధేః,
తీరే హుతాశనో వేద్యాం యథా తత్ర వివేశ సః,
తత్రాగత శ్శుకో నామ రావణప్రేరితో౽సురః. 58½

రామచంద్రమూర్తియును విభీషణుడు చెప్పినది బాగుగ నున్నదని చెప్పి వెంటనే సముద్రతీరమున దర్భలను బఱచి యగ్నిహోత్రుడు యజ్ఞ వేదికయందుఁ బ్రవేశించినట్లు దర్భశయ్యాయందుఁ బ్రవేశించెను. ఇంతలో శుకుడను రక్కసుడు రావణునిచే బంపబడి సముద్రతీరమునకు వచ్చెను

ఆశ్చర్యరామాయణే యుద్ధకాండే పంచమస్సర్గ స్సమాప్తః.
ఆశ్చర్యరామాయణమున యుద్ధకాండమున పంచమసర్గము సమాప్తము.

****

షష్ఠమసర్గః - ఆఱవ సర్గ

శార్దూలో నామ దైత్యోఽథ నిశాచరపతేః పునః
గూఢచార స్సమభ్యేత్య దృష్ట్వా వానరవాహినీమ్,
రావణాంతిక మాగత్య ప్రాంజలి స్తం దశాననం
ప్రాహైతద్వచనం తత్ర సభాయాం సంస్థితం ద్రుతమ్. 1-2

శార్దూలు డను రావణుని గూఢచారి సముద్రతీరమునందున్న వానరసైన్యము నంతను జూచి తిరిగి రావణుని సమీపమునకు వచ్చి చేతులు జోడించి సభయందున్న రావణునితో నిటులఁ బలికెను.

దశాస్య! వానరానీకో ద్వితీయఇవ వారిధిః,
సముద్రస్య తటేఽతిష్ఠ ద్భ్రాతరా వపి రాఘవౌ.
వరాయుధధరౌ వీరౌ తత్తీరే సంస్థితౌ ధ్రువమ్,
కపీనాం బల మప్యాసీ త్సర్వతో దశయోజనమ్.
రక్షోధిప! భవాం స్తూర్ణం తథ్యం వేత్తు మిహార్హతి,
భేదోపప్రదానం వా సాంత్వం వాథ్య ప్రయుజ్యతామ్. 3-4-5

రావణప్రభూ! వానరసైన్యము లంక కేతెంచుటకై వచ్చి సముద్రతీరమున విడిసియున్నది. అది రెండవ సముద్రమువలె నున్నది. సోదరులయిన రామలక్ష్మణు లిరువురును శ్రేష్ఠమయిన యాయుధములను ధరించి యిచటకు వచ్చుటకై సముద్రతీరమున నున్న వారలు. వానరసైన్యము నెటుచూచినను పదియామడ వెడల్పు పొడవు కలిగియున్నది. రాక్షసరాజా! వారి సమాచారము తెలిసికొనుటకై యెవ్వనినైనను దూతను బంపు మని నా యభిప్రాయము. ఈ సమయమున సామమో, భేదమో, దానమో యుపయోగింప వలయును గాని దండోపాయము మాత్రము వ్యర్థము.

నిశమ్య వచనం తస్య సంచింత్య బహుధాత్మని,
శుక మాహూయ దనుజం ప్రాహైవం తు దశాననః. 6

ఆ శార్దూలుని మాటలను విని రావణుడు తన మనమునందుఁబరిపరి విధముల నాలోచించి పిదప శుకుడను రక్కసునిఁ బిలిచి యిటులఁ జెప్పెను.

సుగ్రీవనికటం గత్వా భవా న్మద్వచసా వదేత్,
అభిజాతోఽసి బలవా న్భ్రాతృతుల్య స్త్వ మర్కజ!
ఆవయో ర్న విరోధోఽస్తి న చ తేఽస్త్యర్థవిప్లవః,
రామస్య దయితాం చాహ మహరంచే త్తవాత్ర కిమ్,
తత స్సుగ్రీవ కపిభిః కిష్కింధాం వ్రజ సత్వరమ్. 7-8½

ఓ శుకుడా! నీవు సుగ్రీవునియొద్దకు వెళ్ళి నేను చెప్పితినని సుగ్రీవునితో నిటులఁ జెప్పుము. సుగ్రీవా! నీవు గొప్ప వంశమునందుఁ బుట్టినవాడవు, మఱియు గొప్ప బలము గలవాడవును, నాకు సోదరునితో సమానుడవును, గావున, అల్పబలము గల నీచవంశీకుడగు రామునితో నీకుఁ గావలసిన కార్యమేమి? ఇదియునుగాక రామునిస్నేహము వదలినంత మాత్రమున నీకు గలుగు నష్టమా లేదు. మనకుఁ బూర్వవిరోధ మేమయిన నున్నదనుకొందు మనినను నదియు లేకపోయెను. మనకు నిష్కారణముగాఁ గలహ మేల? రామునిభార్యను నే నపహరించిన నీకుఁగలిగిన నష్టమేమి? కావున నీవు కిష్కింధకు సేనలతో వెళ్ళి పొమ్ము. (అని చెప్పితినని నీవు సుగ్రీవునితో జెప్పుము.)

ఏవం రాక్షసరాజేన సమాదిష్ట శ్శుక స్తతః
విహంగమాకృతి స్తూర్ణం ఖ మాప్లు త్యాంబుధే స్తటమ్
సమాగతోఽంబరే స్థిత్వా సుగ్రీవం ప్రాహ వై వచః. 9-10

ఇట్లు రావణునిచే నాజ్ఞాపింపబడి శుకుడను రక్కసుడు చిలుకవలెనై యాకాశమార్గమునఁ బోయి సముద్రతీరమునకు వచ్చి యాకసముననే యుండి సుగ్రీవునితో నిటులఁ బలికెను.

త్వా మువాచ దశగ్రీవ స్సుగ్రీవ శృణు తద్వచః,
యద్యహం రామదయితా మహరం కా క్షతి స్తవ:
మమ త్వం భ్రాతృసదృశ స్తవ నా స్త్యర్థవిపవః,
కిష్కింధాం వ్రజతా చ్ఛీఘ్రం హరిభి స్సహితో భవాన్. 11-12

సుగ్రీవా! రావణుడు తాను జెప్పినట్లు నీతో నిటులఁ జెప్పుమనెను. నేను రాముని భార్య నపహరించినందు వలన నీకుఁ గలిగెడి నష్టమేమి? వాలినిబట్టి నీవు నాకు సోదరుని వంటివాడవు. నీకిందువలన గలిగెడి నష్టమా యేమియు లేదు. కావున నీవు వానరులతో కిష్కింధకు వెడలిపొమ్ము. (అని శుకుడు చెప్పెను)

ఇతి సందిష్టవృత్తాంతం వానరాః క్రోధమూర్ఛితాః,
పరిగృహ్యాంబరా త్తూర్ణం పాతయిత్వా చ భూతలే.
నిహంతు మయతం తైతం శుకం తు విహగాకృతిమ్,
శుక సైర్నిగృహీతో ఽథ ప్రాంజలిః ప్రాహ రాఘవమ్. 13-14

ఇట్లు చెప్పుచున్న శుకుడను రక్కసుని వానరులు క్రోధావేశముతోఁ బట్టుకొని పైనుండి క్రిందకు బడవేసి చావచితుకగొట్టు చుండగా, వానరులచేఁ గొట్టబడుచున్న యాశుకుడు రోదనము చేయుచు చేతులు జోడించి రామచంద్రమూర్తితో నిటులఁ బలికెను.

న దూతో వధ్యతే లోకే ఘ్నంత్యమీ వానరా స్తు మామ్,
రామచంద్ర! కృపాసాంద్ర! వానరా న్వారయ ప్రభో! 15

ఓ దయాసముద్రుడా! రామచంద్రా! ప్రభువు చెప్పిన మాటలను జెప్పెడి దూతయందు దోషముండదు గాన నతడు వధార్హుడు కాడు గదా! ఈ వానరులునన్ను నిష్కారణముగాఁ జంపుచుండిరి. వానరులను నివారింపుము.

ఇత్యుక్తో వారయామాస వానరా న్రాఘవః పునః,
పశ్చా త్ప్రాహ శుక స్సూర్యసుతం ప్రాంజలిసంయుతః.
దశాననస్య వక్తవ్యం యద్యస్తి వద సత్వరమ్,
ఇత్యుక్త స్తం శుకం ప్రాహ సూర్యపుత్రో ఽప్యరిందమః,
గత్వా మద్వచసా బ్రూహి దశాస్యాయ శుక! ద్రుతమ్. 16-17½

ఇట్లు శుకుడు ప్రార్థింపగా రామచంద్రమూర్తియును వానరులతో వానిని జంపవలదని చెప్పి వానరులను నివారించెను. పిదప శుకుడు చేతులు జోడించి సుగ్రీవునితో నిటులఁ బలికెను. ఓ వానర రాజా!నేను లంకకు

బోవుటతోడనే సుగ్రీవు డేమి చెప్పెనని రావణుడు నన్నడుగును గదా!చెప్పవలసిన దేమైన నుండిన యెడల జెప్పుమని యడుగగా. సుగ్రీవుడు శుకునితో నిటులఁ జెప్పదొడగెను. ఓరీ నేను జెప్పినట్లు రావణునితో నిటులఁ జెప్పుము.

అరే ర్మిత్రం భవా న్నైన మరి రేవ భవా న్మమ,
న మేஉసి మిత్రభూత స్త్వం వధ్య స్త్వంవాలివ న్మమ.
నానుకంప్యో నోపకర్తా న ప్రియోஉసి త్వ మాశర,
సపుత్రమిత్రం సామాత్యం హన్మ్యహం త్వాం దశానన!
క్షిప్రమేవ కరిష్యామి భస్మీభూతాం చ తే పురీమ్. 18-19-20

ఓరి రావణా! నాకు శత్రువయిన వాలికి నీవు మిత్రుడవు గాన. నీవు కూడ నాకు శత్రుడవే కాని మిత్రుడవు. కావు. కావున నీవుకూడ వాలివలె వధార్హుడవు, కాని దయచూపింపఁ దగినవాడవు కావు. నీవేమయిన నుపకారివా? కావు; హితుడవా కావు. కాబట్టి నిన్ను పుత్రమిత్రాదులతో గూడ జంపించి నీ లంక నంతను భస్మము చేసి వేయించెదను.

మహేంద్రాదిసురై ర్వానం గుప్తోஉ ప్యంతర్హితోஉపి వా,
పాతాళం వా ప్రవిష్టోஉపి గతోஉప్యర్కపథం భవాన్.
న మోక్ష్యతే రాఘవేణ త్రిషు లోకేషు తే పునః,
రక్షకం నానుపశ్యామి సురేష్వ ప్యసురేషు వా.
రామస్య లక్ష్మణస్యాపి సన్నిధౌ భూమిజాం భవాన్,
హృతవాం శ్చే దితః పూర్వం హత ఏవ భవా న్ధ్రువమ్. 21-22-23

నే నెచ్చటనో దాగియుండినచో నన్నేమి చేయగల వని యనియెదవేమో చెప్పెదను వినుము. నీవు ఇంద్రాది దేవతలచే రక్షింపబడినను. కనుబడకుండక నెచ్చటనైన దాగియుండినను. లేక పాతాళములో దాగినను, లేక యాకాశమున దాగినను, రాముని బారినుండి నీవు విముక్తుడవు కాలేవు. నిన్ను రక్షించువాడు ముల్లోకములలో దేవాసుర మనుష్యులలో నెవ్వడును కన్పడడు. తన భార్యను హరించినవుడు నన్నేమి చేసెనని యనియెదవేమో, వారలు చూచుచుండగా నీవు సీత నపహరించి నట్లయిన నింతకు పూర్వమెన్నడో నీవు చచ్చియుందువు,

ఇత్యుక్త శ్ఛిన్నపక్షశ్చ పురైవ కపిభి శ్శుకః,
దశాననాంతికం గత్వా నత్వా ప్రాహ దశాననమ్. 24

ఇట్లు సుగ్రీవుడు చెప్పగా మొదటనే వానరులచే రెక్క లూడ బెరుకబడిన యా పక్షిరూపము గల శుకుడు రావణుని సమీపమునకుఁ బోయి నమస్కరించి యిటులఁ బలికెను.

రక్షోధిప!వచ స్తేఽహం సుగ్రీవాయ న్యవేదయమ్,
గృహీతోఽస్మ్యహ మారబ్ధో హంతుం చ కపిభి ర్భృశమ్.
భిన్నపక్షోఽభవం పశ్చా ద్రాఘవః ప్రార్థితో మయా,
వానరా న్వారయామాస కృపాసాంద్రో ద్రుతం విభో.
రాక్షసానాం కపీనాం చ మైత్రీ జాతు న సంభవేత్,
సుగ్రీవస్య వచోఽప్యుక్త్వా పశ్చాదేవ మువాచ సః. 25-27

ఓ రాక్షస రాజా! నీవు చెప్పిన మాటలను బోయి సుగ్రీవునకు చెప్పితిని. ఆ సమయమున నచ్చటి వానరులు నన్ను బట్టుకొని రెక్క లూడదీసి కొట్టి చంపుటకు యత్నించుచుండ, రామచంద్రమూర్తిని బహువిధముల నేను బ్రార్థింపగా, దయానిధి యగు రామచంద్రుడు వానరులను నివారించెనుగాన నేను బ్రతికి ప్రాణములతో నిచటకు రాగలిగితిని. వానరులకును రక్కసులకును నెప్పుడు గాని మైత్రి పొసగదు-అని చెప్పి సుగ్రీవుడు రావణునితో జెప్పుచున్న మాటలనుగూడఁ జెప్పి పిదపఁ దన యభిప్రాయమును గూడ నిట్లు చెప్పదొడగెను.

స్వభావతోఽతికోపిష్ఠా వానరా స్తే దశానన,
సీతాం ప్రయచ్ఛ రామాయ లంకారాజ్యే విభీషణమ్,
అభిషిచ్య భవా న్రామం శరణం యాతు సత్వరమ్. 27-28

ఓ రాక్షసరాజా! వానరులు స్వతస్సిద్ధముగా మహాకోపిష్ఠులు. కాన వానరులు వచ్చి లంకమీదను బడగపూర్వమే సీతను దీసికొని వెళ్ళి రామచంద్రున కర్పింపుము. ఇంతమాత్రముచే నీ తప్పును సహింపడేమో కాన విభీషణుని లంకారాజ్యము నందభిక్తునిగా జేసి రాముని శరణుపొంది యాయన సేవచేసికొనుము.

తథ్యం బ్రవీమి దనుజేశ్వర!మామకీనం
శ్రావ్యం వచోఽద్య భవాతా హిత ముత్తమంచ
సీతాం సమర్పయ నచే ద్ద్రుతమేవ నూనం
రామాశుగై ర్మృతి మవాప్స్యసి చాత్మజాద్యైః. 29½

రాక్షసరాజా! నేను యథార్థమును జెప్పుచున్నాను, నా మాట వినుము. నేను నీ హితమును గోరి చెప్పితిని. యుత్తమ మయిన సంగతి. సీతను రామచంద్రమూర్తికి సమర్పింపని పక్షమున నీవు పుత్రమిత్ర పరివారముతో రామబాణములచే హతుడవు కాగలవు.

రామచంద్రః కృపాసాంద్ర స్తత స్తం శరణం భవాన్,
వ్రజే చ్చే ద్రాఘవో నూనం రక్షిష్యతి న సంశయః. 30½

ఓ రాక్షసరాజా! రామచంద్రమూర్తి పరమకృపాళుడు కావున నీవు శరణనినచో నవశ్యము నిన్ను రక్షింపగలడు. (అని శుకుడు చెప్పెను.)

తచ్ఛ్రుత్వా రావణః క్రుద్ధో ముహు ర్ధిక్కృత్య తం శుకమ్
వినిష్కాసితవా న్దూతై రాత్మగేహా ద్బహి ర్ద్రుతమ్. 31½

ఆ మాటలు విని రావణుడు మండిపడి వానిని దిట్టి వెంటనే తన గృహము నుండి భటులచే బయటికి వెడలగొట్టించెను.

ఏవం నిష్కాసిత స్తేన శుక స్సంత్యజ్య చాసురీమ్,
తనుం ద్విజోఽభవ త్సద్య *శ్శాపముక్తివశా త్పునః. 32½

---

*శాపముక్తిరితి-పురా కోఽయం శుకః, తస్య కోవా కిమర్థం శాపం దదా విత్యత్ర కథేయ మనుసంధేయా-తదాహి-శుకోఽపి బ్రాహ్మణః పూర్వం వసిష్ఠో బ్రహ్మవిత్తమః అయజ త్క్రతుభి ర్దేవా న్విరోధో రాక్షసై రభూత్, తస్య గేహం గతో జాతు కుంభజన్మా మునీశ్వరః అవకాశం విచిన్వానో వజ్రదంష్ట్ర శ్శుకాలయం కుంభజన్మాకృతిం ధృత్వా మాంసాన్నం తస్య గేహినీం, అయాచ త్సోఽపి మాంసం చ పక్త్వా తచ్ఛుకగేహినీ, భూత్వా తతోఽర్పయామాస మాంసాన్నం కుంభజన్మనే, తదా శప్త శ్శుక స్తేన త్వం రక్షో భవ మా చిరం, రక్షఃకృతం పున ర్జ్ఞాత్వా తేన సంప్రార్థితోఽబ్రవీత్, రామస్య దర్శనం కృత్వా బోధయిత్వా దశాననం, ప్రాప్స్యసి త్వం నిజం రూప మితిశాపవిమోచనం, స ఏవ ప్రోక్త వాం స్తస్మాచ్ఛుక శ్శాపవిముక్తిభాక్, ద్విజరూపం గతో భూయోఽ ప్యభూ ద్రాఘవదర్శనా" దితి

*శాపవిముక్తిచే-పూర్వ మీ శుకుడెవడు? వాని కెవ్వ రేకారణముచే శాపమిచ్చిరి? యను విషయమున నీ క్రింది కథ యనుసంధేయము. అది యెట్లన, పూర్వము శుకుడను బ్రాహ్మణు

ఇవ్విధముగా రావణునిచే బహిష్కరింపబడిన యా శుకుడను రక్కసుడు తన రాక్షస శరీరమును విడిచి వెంటనే *శాపవిముక్తిచే బ్రహ్మర్షిగా నయ్యెను.

ఆశ్చర్య రామాయణే యుద్ధకాండే షష్ఠస్సర్గ స్సమాప్తః

ఆశ్చర్య రామాయణమున యుద్ధకాండమున ఆరవ సర్గము సమాప్తము

****

డుండెను. అతడు బ్రహ్మవేత్తయును, అనేక క్రతువులచే దేవతల నారాధించిన వాడునయి యుండెను. యజ్ఞములో హవిర్భాగములను దేవతలకే యిచ్చుచు రాక్షసుల కీయని కారణమువలన రక్కసులతో నతనికి విరోధము గలిగెను. ఇట్లుండ నొకప్పుడు శుకుని గృహమునకు అగస్త్యుడు వచ్చియుండెను. శుకుని నెప్పుడు మోసగింతుమా యని యాలోచించుచున్న వజ్రదంష్ట్రుడను రాక్షసుడు శుకుని గృహమునకు అగస్త్యునివేషముతో వచ్చి నిజమయిన యగస్త్యుడు లేకుండగ జూచి, శుకుని భార్యతో మాంసభోజనము నాడు తనకు గావలయునని కోరెను. నిజమని నమ్మి యామె మాంసాన్నమును బచనము చేసెను. అగస్త్యవేషము వేసికొని వచ్చిన వజ్రదంష్ట్రుడు కన్పడకుండ బోయెను. నిజమయిన అగస్త్యుడు మధ్యాహ్న సమయమునకు నెచ్చటి నుండియో రాగా శుకుని భార్య మాంసాన్నమును అగస్త్యునకు వడ్డింపగా శుకుడే యాపని చేయించెనని యాగ్రహించి నీవు రాక్షసుడవు కమ్మని శుకుని శపించెను. శుకుడు తనకేమియు దెలియదని మొరపెట్టుకొనగా, ఇదియంతయు రాక్షసునిచే జేయబడినది యని యగస్త్యుడు తెలిసికొని శుకుని విషయమై ప్రసన్నుడై యిటుల శాపవిముక్తి ననుగ్రహించెను. ఓ శుకుడా! నీవు రాక్షస శరీరివై కొంతకాలము వరకు నిట్లుండి పిదప శ్రీరాముని సందర్శించి నీకు ప్రభువైన రావణునకు హితబోధచేసి వెంటనే శాపవిముక్తుడవై తిరిగి నీ బ్రాహ్మణరూపమును బొందగలవని యగస్త్యుడు శాపవిముక్తి ననుగ్రహించెను. కావున రామచంద్రమూర్తి దర్శనముచేసి రావణునకు హితబోధ చేసియు శుకుడు శాపవిముక్తుడై బ్రాహ్మణత్వము నొందెనని తెలియదగును.

సప్తమ స్సర్గః - ఏడవ సర్గ

పశ్చా ద్వారినిధే స్తతటే రఘుపతి స్త్యాస్తీర్ణదర్భేషు వై
స్వీయం దక్షిణబాహు మర్థివసుదం కృత్వోపధానం వ్రతీ,
శశ్యే దర్భశయే స్తువత్యథ మహీజాతాపతౌ వారిధిం
తిస్రస్తు వ్యతిచక్రముః కిల నిశా*నాదర్శయ త్స్వంతు సః. 1

*పిదప రామచంద్రమూర్తి సముద్రతీరమున మౌనవ్రతమును బూని యాశ్రితుల కనేక దానముల నొసగినట్టి తన కుడిభుజమును తల క్రింద దిండుగాఁబెట్టుకొని దర్భలపైఁ బరుండి సముద్రుని ధ్యానించుచుండెను. ఇట్లు రామచంద్రమూర్తి ధ్యానించు చుండ మూడు దినములు గడిచిపోయెను. కాని సముద్రుడు తన నిజరూపముతో దర్శన మీయకపోయెను.

---

*నా దర్శయ త్స్వంతు సః-నను మహాత్మనా రామేణాపి కృతా సముద్రశరణాగతిః కథం విఫలాభూ దితిచేదత్రేదం సమాధేయం. శరణాగతి రకించనానాం దీనానా మేవోపయుక్తాభవే న్నాన్యేషాం శక్తిమతామతో రామస్య దీనతాకించనతా రహితత్వేన రామకృత సముద్ర శరణాగతి ర్నఫలతి స్మేతివేద్యమ్-అపి చైతదన్యథాపి సమర్థ్యతే-శరణాగతి ర్మహాత్మన్యేవ ఫలతి నత్వల్పే తత ఏవ మహాత్మని రామే సుగ్రీవ విభీషణాదిభిః కృతా శరణాగతి ర్విఫలతాం ప్రాపేతివేద్యమ్-నన్వత్రేయ మన్యా చాశంకా సముదేతి రామదాసభూతస్య హనుమ మత ఏవ సాహాయ్యకృతా సరిత్పతినా ప్రత్యక్షవిషయ భూతస్య రామస్య కిమర్థం దర్శనం న దత్తమితి-అత్రేదం సమాధేయం రామనామస్థితం బలం న హి రామే స్థితం హనుమతో రామనామకృత స్తన్ముద్రికాధృతా గచ్ఛత స్తాదృశం గౌరవం సంబభూవ న త్వన్యస్య తాదృశం సంభవతి. న హి లోకే వ్యధికారిణాం భటైః స్సమర్థితం కార్య మధికారిభి స్స్వయం కర్తుం శక్యత ఇతి వేద్యం.

*ఇచట నొక సందియము గలుగును, (ఏమన) రామునంతటివాడు చేసిన శరణాగతి యేల వ్యర్థ మయ్యెను? అను నాశంకకు సమాధానమిటుల గ్రహింపదగినది. శరణాగతి దీనులకును. దరిద్రులకు నుపయోగించును గాని, సమర్థులకు నుపయోగపడక పోవచ్చును. అందువలననే సముద్రుని శరణాగతి రామునకు ఫలించలేదని చెప్పదగును. మఱియొక విధముగ నైనను సమర్థింపవచ్చును (ఎట్లన) శరణాగతి మహాత్ముల యెడ నుపయోగించును కాని, యల్పుల విషయమై చేసిన నది ఫలింపదు. సముద్రు డల్పుడు గాన నిచట ఫలింపలేదని తెలియదగును.

ఇచ్చట మఱియొక యాశంక గలుగును. రాముని దాసుడైన హనుమంతునకు సహాయము చేసిన సముద్రుడు ప్రత్యక్షముగా వచ్చియున్న రామచంద్రమూర్తికి దర్శన మిచ్చి యేల సహాయము చేయలేదని యాశంక కలుగును. కాని, దీని కిటుల సమాధానము చెప్పుకొనదగినది. రామనామము నందున్న బలము, రామునియందు లేదు. హనమంతుడు రామనామము చేసికొనుచు, రామముద్రికను చేతియందు ధరించి వెళ్ళు చుండినందుననే, యాగౌరవ మాయనకుఁ గలిగెను. రామనామము చేయకుండ రామదాసుడు కాకుండ మరియొకడు సముద్రమును దాటుచుండినచో నా గౌరవము లభింపదుగదా : లోకములో నధికారుల భటులు కార్యములను సమర్థించుకొని వచ్చినట్లు అధికారులు స్వయముగ సమర్థింపలే రనుట యనుభవసిద్ధ మని తెలియదగును.

రామశ్చాపి మతిం చాకర చ తదా వారాంనిధిం సంస్తువ
న్నూనం మే మరణం తు వాఽద్యతరణం సింధోరిదానీం భవేత్,
వార్ధి స్తస్య దదౌ న దర్శన మతః క్రుద్ధోఽరుణాంతాక్షియు
క్త్వాహైవం సహజం సమానయతు మే చాపం భవానాశుగాన్. 2

రామచంద్రమూర్తి యిట్టి తలంపుతో నుండెను. ఇప్పుడు సముద్ర తరణమైన కావలయును. లేదా మరణమైనను ప్రాయోపవేశముచేత నాకు జరుగవలయును అను పట్టుదలతో దర్భశాయిమై సముద్రుని ధ్యానించుచుండెను. కాని యతడు, దర్శనమీయని కారణముచే మిక్కిలి క్రుద్ధుడై కన్ను లెఱ్ఱచేసి లక్ష్మణునితో ధనుర్బాణములను వెంటనే తీసికొని రమ్మని రాముడు చెప్పెను.

నూనం లక్ష్మణ నిర్గుణే ప్రియవచస్సంభాషణం వార్దవం
దాంతిశ్చ ప్రశమః ఫలంతి హి సతోఽసామర్థ్య మేతే గుణాః,
నో సామ్నా లభతే జనో భువి జయం యద్వా యశో వా ధ్రువం
ధిక్స్యాదీదృశి దుర్జనే శమ మత స్త్వం త్వానయాఽరం ధనుః. 3

రామచంద్రమూర్తి లక్ష్మణునితో మఱియు నిట్లు చెప్పుచుండెను. లక్ష్మణా! చూచితివా! సముద్రుడు కానవచ్చుటలేదు. గుణహీనుల విషయమై మంచిమాటలు, నిష్కాపట్యము, శాంతము మొదలగునవి పనికిరావు. సామరస్యము లేక యిట్లు బ్రతిమాలుచుండెనని, గుణహీనుడు సత్పురుషుని తలంచును. లోకములో సామముచేత, విజయము కాని, కీర్తికాని, సంభవింపదు. ఛీ!యిట్టి దుర్మార్గుని విషయమై శాంతము కూడదు. కావున వెంటనే ధనువును దెమ్ము.

సౌమిత్రే ద్రుత మానయోత్తమశరా నాశీవిషై స్సన్నిభా
నద్యైవానుజ! సాయకై ర్జలనిధిం సంశోషయిష్యా మ్యహమ్,
సర్వేఽమీ కపయ స్తరంతు జలధిం పద్భ్యామితి ప్రోచ్చర
న్ధృత్వా చాప మరం స్థితో రఘుపతిః కాలాగ్ని కల్పస్తతః. 4

లక్ష్మణా! సర్పతుల్యము లయిన నాయుత్తమ శరములను గూడ వెంటనే తీసికొనిరమ్ము, ఇప్పుడే నాబాణములచే సముద్రమును శోషింప జేసివేసెదను. ఈ వానరులందరు కాలినడకతోనే సముద్రమును దాటుదురు గాక యని చెప్పుచు ధనుర్బాణములను జేతబట్టి కాలాగ్ని వలె మండిపడుచుండెను.

సంపీడ్యాఽథ ధను స్త్వకంపయ దలం లోకాం స్తదా వారిణో
వేగోఽభూ త్సుమహా నథోపరి సముత్పేతు స్తదీయోర్మయః,
పశ్చా చ్చాపవికర్షకం రఘుపతిం మామేతి చోక్త్వా ధను
స్సౌమిత్రిః పున రాదదే శరమపి ప్రాప్తానుకంపోఽంబుధౌ. 5

పిదప రామచంద్రమూర్తి విల్లును గట్టిగ బట్టుకొని నారితోడ లాగుచు, బాణములను సముద్రుని మీద వదల బోవుచుండ, లోకములు సైతము కంపించెను. ఆ యుత్పాతమునకు జలజంతువులతో గూడ, నుదకము పైకెగురుచుండెను. తరంగములు నాకసమున కెగురుచున్నట్లుండెను. ఇట్లు ధనుస్సు నాకర్షించుచు బాణములను వదలఁ బోవుచున్న రామచంద్రమూర్తిని లక్ష్మణుడు వద్దువద్దని, వారించుచు సముద్రునియందు దయగలవాడై రామునిచేతిలోని ధనుస్సును చేతితో బట్టుకొనెను.

మధ్యా ద్వారినిధే స్స్వయం రఘుపతే ర్భీత్యా సముద్ర స్తతో
మేరో రర్క ఇవోత్థితోఽమల మహా వైడూర్యతుల్యాకృతిః,
సంరక్తస్రగలంకృ తోఽబ్జనయనో రక్తాంబరః కాంచన
ధృత్వా సర్వసుమాన్వితాం శిరసి వైమాలాం సమాగా ద్ద్రుతమ్. 6

పిదప సముద్రజల మధ్యమునుండి బయలుదేరి సముద్రుడు (సముద్రాధిదేవత) రాముని బాణములకు భయపడి వెడలి వచ్చుచుండగా మేరుపర్వతమును విడిచి బయలుదేరి వచ్చు సూర్యునివలె నుండెను. సముద్రుడు వైడూర్యమణితో సమానమయిన యాకారము గలిగి పుష్పమాలికలచే నలంకరింపబడినవాడై పద్మపత్రములవంటి నేత్రములు గలిగి రక్తాంబరధారియై సమస్త దేవతాపుష్పములచే గ్రుచ్చబడిన పుష్పమాలికలనే శిరస్సునందు ధరించి తనలోని రత్నములను గానుకగా దీసికొని వేగముగా రాముని సన్నిధికి వచ్చుచుండెను.

రత్నాంజలి స్సమాగత్య సాగరో జానకీపతేః,
సమర్ప్యోపాయనం పశ్చాత్స్తోతుం సముపచక్రమే. 7

రత్నములను దోసిలియందుంచుకొని సముద్రుడు రాముని సన్నిధికి వచ్చి యాయనకు రత్నములను గానుకగా సమర్పించి పిదప రామచంద్రమూర్తి నీ విధముగా స్తుతింప నారంభించెను.

రక్షరక్ష జగన్నాథ! సర్వలోకాభిరక్షక!
జడబుద్ధి రహం మూర్ఖః కథం జానామి నిర్గుణమ్.
దండ ఏవ ధ్రువం లోకే సన్మార్గ ప్రాపకో భవేత్,
యథా పశూనాం లగుడో మూర్ఖాణాం తు జగత్పతే.
దేహి మేఽద్యాభయం రామ మార్గం తే విత రామ్యహమ్!
దశాననభయా దేవ నాగతోఽహం తవాంతికమ్,
క్షమస్వ మేఽపరాధం తు దేహి చాభయ మద్య మే. 8-9-10 ½

ఓ! జగదీశ్వరా! నన్ను రక్షింపుము. రక్షింపుము, సర్వలోకరక్షకా! జడబుద్ధి గల నేను, గుణాతీతుడ వగు నిన్ను నెట్లు తెలిసికొనగలను? పశువులకు దండము చూపించినతోడనే మంచి మార్గమున నడిచినట్లు నావంటి మూర్ఖులకు దండమే సన్మార్గప్రాపక మగును. రామా! నాకభయ మిమ్ము. నీకు మార్గము నిచ్చెదను. ఇంతదనుక రావణుని భయముచే నేను రాకపోతిని కాని వేరు కారణము లేదు.

ఇత్యుక్తో రఘునందనోఽతి ముదితః ప్రాహాంబుధిం మే శరో
మోఘో నైవ భవే దతో మమ శరః కస్మి న్ప్రదేశే పునః,
సంపాత్యో వద లక్ష్య మస్య మమ వై బాణస్య సందర్శయే
త్యేవం రామసమీరితో జలనిధి ప్రాహోఽథ తం ప్రాంజలిః 11½

ఇట్లు సముద్రుడు తనను ప్రార్థింపగా, రామచంద్రమూర్తి సంతసించి సముద్రునితో నిటుల బలికెను. ఓ సముద్రుడా! నాబాణ మమోఘ మయినది. ఈ బాణము నెచ్చట విడువవలయునో చెప్పుము అని రామచంద్రమూర్తి పలుకగా సముద్రుడు చేతులు జోడించి శ్రీరామునితో నిటుల బలికెను.

శ్రీరామ! ద్రుమకుల్య నామవిలసద్దేశో స్త్యుదీచ్యాం విభో
తత్రానేక మహోగ్రకర్మ నిరతా స్సంస్థా విభో దస్యవః,
ఆభీరప్రముఖా స్సదా మమ జలం పాపాః పిబంతి ప్రభో!
తత్సంస్పర్శ మహం సహే న చ తత స్తత్రాఽశుగః పాత్యతామ్. 12½

రామచంద్రా! నా మధ్యభాగమున ద్రుమకుల్యమను పేరుగల యొక ప్రదేశముత్తర దిక్కుగా నున్నది. ఆ ద్రుమకుల్యములో మహాభయంకర కృత్యముల

నాచరించు పాపాత్ములయిన, యాభీరులు మొదలగు దొంగలు నివసించుచున్నారు. ఆ పాపాత్ములు నా జలమును స్పృశించుచున్నారు. వారల స్పర్శను నేను సహింపలేను. కావున రామచంద్రా! నీ బాణ మచ్చట బడవేయుము.

ఇత్యుక్తో ఽవనిజాపతి శ్శర మరం తత్ర వ్యముంచ న్నిజం
తత్రత్యాఖిలదస్యవో ఽపి నిహతా స్తస్యాశుగస్యాహతేః,
కూపో ఽభూ త్కిల తత్ర కశ్చన మహాం స్తస్య ప్రదేశస్య చ
ప్రఖ్యాతం భువి నామ వై మరురితి ప్రాదా ద్వరం చాస్య సః. 13 ½

ఇట్లు సముద్రుడు చెప్పుటతోడనే రామచంద్రమూర్తి తన బాణమును ద్రుమకుల్యములో బడునట్లు వదలెను. ఆ బాణమచ్చట పడుటతోడనే యచ్చట నున్న పాపాత్ము లందరును హతులయిరి. ఆ బాణము వారలను హతము చేయుటయేకాక యా ప్రదేశములో జొచ్చుకొని పాతాళమువరకు భూమిని బ్రద్దలు చేసికొని పోయెను ఆ కారణముచే నచ్చట, వ్రణకూపమను పేరుగల యొక కూప మేర్పడెను. ఆ ప్రదేశ మంతయు బాణాగ్నిచే దగ్ధమయినందున నెడారిగా నయ్యెను. అందుచే నా ప్రదేశమునకు మరు కాంతారమని పేరు గలిగెను. ఆ మరుకాంతార ప్రదేశమునకు (నిర్జల ప్రదేశమునకు) రామచంద్రమూర్తి యీ క్రిందివిధముగ వరము లిచ్చెను.

దేశో ఽయం ఫలమూలపుష్ప సహితస్స్నేహేన యుక్త స్తథా
గోభిః క్షీరయితాభి రన్వితతమ స్స్యా దోషధీసంయుతః,
ఏవం వై వరదానతో రఘుపతేః పంథా శ్శివో ఽభూ త్తతః
ప్రాహైవం రఘునందనం జలనిధి ర్నత్వా తు తం ప్రాంజలిః. 14 ½

ఈ మరుకాంతార ప్రదేశము కందమూల ఫలపుష్పాదులతోను సమృద్ధిగ నుండుగాక. ఇచ్చట క్షీరసమృద్ధి గలవై గోవులుండుగాక! సమస్త మయిన యోషధులతో నీ ప్రదేశము నిండియుండు గాక! యని శ్రీరామచంద్రమూర్తి వరము లిచ్చుట వలన మరుకాంతార ప్రదేశము శుభప్రద మయ్యెను. పిదప సముద్రుడు చేతులు జోడించి రామచంద్రమూర్తికి నమస్కరించి యిట్లు చెప్పదొడగెను.

*దేవాయం నళనామకః కపివర శ్రీవిశ్వకర్మాత్మజః
పిత్రా దత్తవరోఽస్తి తేన సదృశః పిత్రా నళోఽయం ధ్రువమ్
సేతుం కర్తు మలం భవే దర మిహ త్వాదాయ శక్తిం పితు
స్తత్వం వచ్మి భవాంశ్చ ప్రుచ్ఛతు నళం శ్రీరామచంద్రప్రభో. 15 ½

*రామచంద్రా! వానర సైన్యమంతయు, సముద్రమును దాటుట కుపాయము జెప్పెదను. వానర సైన్యములో విశ్వకర్మ పుత్త్రుడగు నళుడను వానరోత్తము డున్నాడు, అతని తండ్రి యయిన విశ్వకర్మ సమస్తశిల్ప విద్యలు నేర్చుకొనకుండ వచ్చునట్లతనికి వరమిచ్చెను. కావున నతడుకూడ శిల్పములో దండ్రితో సమానుడుగాన సేతువును గట్టుటకు సమర్థుడై యున్నాడు. నేను జేయు నుపకార మేమనగా, అతడు నాలో బడవేయు శిలలు మొదలగునవి తరంగ వేగముచే గొట్టుకొని పోకుండ జలమును స్తంభింప జేయుదును. అతనిచే నీటిలో విసరబడిన కొండలు సైతము నీటిపై దేలియుండ గలవు. అతని కటుల తండ్రి వరము గలదు. నేను యథార్థము చెప్పుచుంటిని. నళుని బిలిచి, రామచంద్రా! నీవు కూడా నడుగుము.

ఇత్యుక్త్వాఽంతర్దధే పశ్చా త్సరితాంపతి రప్యథ,
రామచంద్రోఽపి సుగ్రీవ లక్ష్మణాభ్యాం సమన్వితః,
నళం ద్రుతం సమాహూయ సేతుబంధేఽనియోజయత్. 16-17

---

*పిత్రా దత్తవర ఇతి-కిమర్థం పురా విశ్వకర్మా స్వాత్మ జాయ వరం దదా విత్యత్రేయం పౌరాణికీ కథాఽనుసంధేయా

ద్విజస్య జాహ్నవీ తోయే సాలగ్రామో నళేన తు
బహువారం పరిత్యక్తో విశ్వకర్మాత్మజేన తం
త్యక్తం జలే తతోఽన్విష్య సమానీయ చ తం పునః
బాడబాయ దదాతిస్మ తత్కాలే స్వాత్మజాయ సః
దత్తవా న్శాప మప్యేవం త్వద్ధస్తాత్పాతితా జలే
తరిష్యంతి శిలాశ్చేతి తచ్ఛాపోఽత్ర వరోఽభవత్-ఇతి.

*తండ్రి వరము గూడ గలదు. విశ్వకర్మ తన పుత్త్రుడగు నళున కవ్విధముగ నెందుకై యెప్పుడు వరమునిచ్చెనను విషయమున నీ క్రింది పురాణగాథ యిచట ననుసంధేయము, (అది యెట్లన) ఒక బ్రాహ్మణుడు విశ్వకర్మ గృహములో దేవతార్చనము చేయుచుండెడివాడు. నళుడు చిన్న తనముచే దేవతార్చనలలోని సాలగ్రామమును దీసికొనిపోయి గంగలో బడవేయుచుండెను. తండ్రియగు విశ్వకర్మ ప్రతినిత్యము గంగలో వెదకిదెచ్చి తిరిగి బ్రాహ్మణున కిచ్చుచుండెడివాడు. తన కుమారుని దుష్కృత్యమునకుఁ గోపించి విశ్వకర్మ కుమారునకు శాప మిచ్చెను. పుత్రా! నీవు నీటిలో బారవేసిన శిలలు మునుగకుండగఁ బైకి దేలియే యుండుగాక యని (శాపమిచ్చెను.) ఆ శాపమే వరరూపక మయ్యె ననెడి కథ యిచ్చట ననుసంధేయము.

ఇట్లు సముద్రుడు రామచంద్రమూర్తితోఁ జెప్పి పిదప నంతర్ధానము నొందెను. రామచంద్రమూర్తియు సుగ్రీవ లక్ష్మణులతో సంప్రతించి నళుని వెంటనే పిలిచి సేతుబంధ రూపమగు కార్యమున నతని నియమించెను.

నళోఽపి రాఘవం నత్వా ప్రాహైవం రఘునందనమ్
అహం సేతుం కరిష్యామి సముద్రే రఘునందన!
తత్త్వం ప్రాహ సముద్రస్తు నాపృష్టః కస్యచి ద్వదేత్
ఇతి శాస్త్రానుసారేణ న తేఽహ మపదం విభో! **18-19**

నళుడును రామచంద్రమూర్తికి నమస్కరించి యివ్విధముగ విన్నవించెను. రామచంద్రా! సముద్రమునకు నేను సేతువును గట్టగలను. సముద్రుడు యథార్థమే చెప్పెను. ఇంతవఱకు నే నీ సంగతి నీకెందుకుఁ జెప్పలేదనగా నడుగనిదే చెప్పగూడదను శాస్త్రము ననుసరించి నేనింతదనుక నీకుఁ జెప్పియుండలేదు. (ఇదియునుంగాక యింతటి గొప్పపని నేను జేయుదునని చెప్పినను నమ్మిక కూడ నుండక పోవచ్చును. ఇప్పుడు సముద్రుడు చెప్పుట వలన నీకు నమ్మిక కలిగెను.)

దండ ఏవ భవేచ్ఛ్రేష్ఠో మనుజస్యేతి మే మతిః
దత్తవా న్దండభీత్యైవ మార్గం తే సరితాంపతిః,
సంస్మారితోఽహ మేతేన కరిష్యామి న సంశయః
గణాధిపతి పూజాం త్వం ప్రథమం కురు రాఘవ! **20-21**

రామచంద్రా! సామాద్యుపాయములలో దండోపాయముతో సమానమైనది మఱియొకటి లేదు. ఈ సముద్రుడు సామముచే నీ వెంతవేడినను మార్గ మిచ్చిన వాడు గాడు. బాణ మెక్కు పెట్టుట తోడనే దండించెదవను భీతితో నీకు మార్గమిచ్చెను. సముద్రుడు మంచి సమయమున మా తండ్రి యిచ్చిన వరము సంగతిని నాకు జ్ఞాపకము చేసెను. నేనవశ్యము సేతుబంధమును చేసెదను. మొదట గణాధిపతి పూజను నీవే చేయు మనెను.

ఇత్యుక్తో రాఘవ స్సద్య స్సంస్థాప్య తు గణేశ్వరమ్
సంపూజ్యారభమాణోఽభూ త్సేతుం వారినిధౌ పునః. **22**

ఇట్లు నళుడు చెప్పుటతోడనే రామచంద్రమూర్తి వెంటనే గణేశ్వరుని స్థాపించి పూజించి సముద్రమున సేతువు కట్టుటకు నారంభించెను.

నవగ్రహాణాం పూజార్ధం శిలాశ్చ నవ రాఘవః
నళహస్తేన సంస్థాప్య పూర్వం పశ్చా న్మహోదధౌ,
సేతు మారభమాణో ఽభూ త్తతో రామస్య కాచన
ఉదభూ దీదృశీ బుద్ధి స్స్వనామ్నా లింగ ముత్తమమ్,
స్థాపనీయ మితి ప్రాహ పశ్చా ద్రామో మరుత్సుతమ్. 23-24½

సేతువు కట్టుటకుఁ బూర్వమే నవగ్రహపూజ కూడ జేయ దలచి నళునిచే నవపాషాణములను స్థాపింపజేసి నవగ్రహములను బూజించి పిదప సేతువు నారంభించు సమయమున రామచంద్రమూర్తికి దనపేరుతో నొకలింగము గూడ నచట స్థాపింపవలయు నని యెడి బుద్ధి యుదయించెను. పిమ్మట హనుమంతునితో రామచంద్రమూర్తి యిటులఁ బలికెను.

గత్వా త్వం పవనాత్మజ ద్రుత మిత శ్శ్రీవారణాసీం శుభా
మాపృచ్ఛ్యైవ గిరీశ మానయ తతో లింగద్వయం తూత్తమమ్,
ఇత్యుక్తః పవనాత్మజో ఽపి చ తథేత్యుక్త్వా వినిర్గత్య సో ఽ
ప్యాకాశస్య పథా క్షణే శివపురీం వారాణసీ మాగతః. 25½

ఓ హనుమంతా! నీవు శీఘ్రముగఁ గాశీపట్టణమునకు బోయి నేను జెప్పితినని చెప్పి శంకరు నడిగి రెండులింగములను దీసికొని రమ్ము - అని రామచంద్రమూర్తి చెప్పుటతోడనే హనుమంతుడు తథాస్తని పలికి వెంటనే బయలుదేరి యాకాశమార్గమున బోయి క్షణములో వారణాసికిఁ జేరెను.

గత్వైవం గిరిశం ప్రణమ్య చ రఘూత్తంసస్య కార్యం పున
శ్శంభో రాశ్వనివేదయ త్పవనజ శ్శృత్వా వచో మారుతేః,
ప్రాహైవం గిరిశో ఽపి దక్షిణదిశం త్వాయామ్యహం చ ద్రుతం
లింగే ద్వే ఽపి మయాతే శుభకరే పూర్వంత్వితో మారుతే. 26½

ఇవ్విధమున హనుమంతుడు కాశినిఁ జేరి శంకరుని సమీపించి నమస్కరించి రామచంద్రమూర్తి లింగములు రెంటిని నిన్నడిగి తెమ్మని పంపెనని శంకరునితో జెప్పగా విశ్వేశ్వరుడును హనుమంతునితో నీ విధమున జెప్పెను. "హనుమంతా! యుత్తమమయిన రెండు లింగములను దాచి యుంచితివి. నేను గూడ దక్షిణ దిక్కునకు రానుద్దేశముతో నుంటిని. వెంటనే నేనుగూడ వచ్చెదను.

దక్షిణాశాం ప్రవృత్తేన సంప్రాప్తుం కుంభజన్మనా,
పురా ఽహం ప్రార్థితో ఽభూవం తద్దిశాయా స్సమాగమమ్.
తథేతిచ మయా ప్రోక్త స్తతో ఽగస్త్యోపి తాం దిశమ్,
గతవాం స్తద్వచ స్సార్థం కర్తుమాయామి సత్వరమ్. 27½

హనుమంతా! నేను దక్షిణదిక్కునకు నేల రాదలచితినో చెప్పెదను వినుము. అగస్త్యుడిచ్చట నుండి దక్షిణదిక్కునకు బోవునపుడు నన్ను గూడ దక్షిణదిక్కునకు రావలసినదిగాఁ బ్రార్థించెను. అవ్విధముననే వచ్చెదనని నేను జెప్పగాఁ బిదప నగస్త్యుడు దక్షిణదిక్కునకు బోయెను. అగస్త్యునితోఁ జెప్పిన మాటను సఫలము చేయుటకై నేను గూడ శీఘ్రములోనే వచ్చెదను.

ఇత్యుక్త్వా శంకర స్తస్మై లింగే ద్వేఽపి దదౌ ద్రుతమ్
తదనుజ్ఞా మవాప్యాథ మారుతి ర్గర్వ సంయుతః,
లింగద్వయయుతో రామసన్నిధిం ప్రతి నిర్గతః
విహాయసా పథైవాఽశు సమాయాతి స్మ వారిధిమ్. 29-30

ఇట్లు శంకరుడు చెప్పి రెండులింగములను వెంటనే హనుమంతు న కియ్యగా తదనుజ్ఞను బడసి హనుమంతుడు నచటనుండి బయలుదేరి మహాగర్వముతో రామకార్యమును సాధించువాడను నేనొక్కడనే కాని వేరొకడు లేదని గర్వముతో రామచంద్రమూర్తి సన్నిధికి గగనమార్గమున వచ్చుచుండెను.

సర్వాంతర్యామి రామోఽపి పావనే ర్దురహంకృతిమ్,
జ్ఞాత్వా సుగ్రీవ మాహైవం తద్గర్వోన్మూలనా ర్థ్యథో.
ముహూర్త సమయోఽత్యేతి నాగతః పవనాత్మజః,
తతోఽహం సైకతం లింగం స్థాపయిష్యామి సూర్యజ,
ఇత్యుక్త్వా సైకతం లింగం స్థాపయామాస తత్ర సః. 31-33

సర్వాంతర్యామి యయిన రామచంద్రమూర్తియు హనుమంతుని మనస్సులో గలిగిన దురహంకారమును దెలిసికొని, వాని గర్వపరిహారము చేయదలచి సుగ్రీవునితో నిటుల బలికెను. సుగ్రీవా! ముహూర్త సమయము దాటిపోవుచున్నది. హనుమంతు డింతవఱకు వచ్చి యుండనందున సైకతలింగమును (ఇసుకతో లింగమును) జేసి స్థాపించెద నని చెప్పి వెంటనే సైకతలింగము నొక దానిని జేసి స్థాపించెను. (ఆలింగమునకే రామలింగేశ్వరు డని ప్రసిద్ధి గలిగెను.)

కాలేఽస్మి న్రఘునందనోఽపి మనసా సస్మార వైకుంఠ స
చ్ఛ్రీమత్కౌస్తుభ దివ్యరత్న మరమేవాగాన్మరుద్వేగవత్,
కృత్వా వేగ మథాంతికం రఘుపతే రాగత్య నానావిధ
స్వర్ణామూల్యవిభూషణాని తు దదా వన్యాని రత్నాన్యలమ్. 34

రామచంద్రమూర్తి రామలింగేశ్వర ప్రతిష్ఠ చేయుకాలమున వైకుంఠమునందున్న తన దివ్య కౌస్తుభమణిని మనస్సులో స్మరింపగా గౌస్తుభమణి వాయువేగముతో రాముని సన్నిధికి వచ్చి యమూల్యమైన రత్నములను రాసులుగా సృష్టించి వేసెను.

భక్ష్య భోజ్యాది రాశీంశ్చ తత్క్షణే తద్దదౌ బహూన్,
తదా సస్మార చ మునీ న్రాఘవస్తేఽపి చాగతాః. 35

ఇదియునుంగాక కౌస్తుభమణి భక్ష్యభోజ్యాద్యన్న రాసులను గూడఁ దత్క్షణమున సృష్టించెను. అప్పుడు రామచంద్రమూర్తి మునులను స్మరింపగా వారలుకూడ నచటకు యోగశక్తిచే వచ్చిరి.

భక్ష్య భోజ్యాదిభి స్తేన మునయ స్తర్పితా స్తతః,
గృహీత్వా తే వ్రజంతి స్మ మధ్యమార్గే తు మారుతిః.
నిరీక్ష్య తా నువాచైవం తాపసాః కుత ఆగతాః,
భవంతో నవ్యభూషాభి ర్వసనైశ్చ విభూషితాః,
ఇతి మారుతినా పృష్టా స్తేఽప్యూచుః పవనాత్మజమ్. 36-37½

పిదప రామచంద్రమూర్తి మునులను భక్ష్యభోజ్యాదులచే సంతృప్తులనుగాఁ జేయుటయే గాక వస్త్రభూషణాదులను, రత్నములను గూడఁ బుష్కలముగా నివ్వగా నా మునులు నూతన వస్త్రభూషణాదులచే శోభిల్లుచు రత్నరాసులను మూటలు గట్టుకొని నెత్తిని బెట్టుకొని స్వస్థానములకు బోవుచుండ మధ్యమార్గములో నమ్మునీశ్వరులను హనుమంతుడు చూచి వారల నీవిధముగా బ్రశ్నించెను. ఓ తాపసోత్తములారా? నూతన వస్త్రాభరణాదులచే మీరలు శోభిల్లు చుంటిరి. మీర లెచ్చటనుండి వచ్చుచుంటిరి? అని హనుమంతు డడుగగా నమ్మునీశ్వరులు హనుమంతునితో నిట్లు చెప్పదొడగిరి.

రామచంద్ర స్త్వితః పూర్వం తీరే వారినిధేః పునః,
రామలింగ ప్రతిష్ఠాం తు కృతవాం స్తేన పూజితాః.
ఆయామో వయ మిత్యుక్తో మారుతిః క్రోధసంయుతః,
పవనేన సమో వేగే క్షణేనాగా త్తదంతికమ్. 39-40

ఓ వానరోత్తమా! రామచంద్రమూర్తి యింతకు బూర్వమే సముద్రతీరమున రామలింగేశ్వరునిఁ బ్రతిష్ఠించెను. ఆ సమయమున మేము శ్రీరామచంద్రునిచే సువర్ణ భూషణాదులచే సత్కరింపబడి, మా స్వస్థలములకు బోవుచుంటిమి.

అని మునులు చెప్పగా హనుమంతుడు మహాకోపము గలవాడై వాయువేగముతో క్షణకాలములో శ్రీరాముని సన్నిదికి వచ్చెను

సమేత్య రాఘవం ప్రాహ మారుతిః క్రోధసంయుతః,
రామచంద్ర! త్వయా వ్యర్థం శ్రమితో ఽహం ప్రతారితః.
ఇత్యుక్త్వా ఽ ఽత్మపదద్వంద్వం వాలం చ భువి తాడయన్,
నృత్యంశ్చ బహుధా ప్రాహ రాఘవం మారుతిః పున.
ఏవం హృది స్థితం చే త్త్వం కింను వారాణసీం తు మామ్,
వ్యర్థం ప్రేషితవా న్నామ సమానీతం మయాధునా,
లింగద్వయం వధేత్యుక్త్వా పాతయామాస భూతలే. 40

హనుమంతు డిట్లు వచ్చి రామచంద్రమూర్తితో నిటులఁ గోపముతో బలికెను. "రామచంద్రా! నీవు నన్ను వ్యర్థముగ శ్రమ పెట్టుటయే గాక వంచించిన వాడవు కూడనైతివి "అని పలుకుచుఁదన వాలమును నేలమీద గొట్టుచు గంతులు చిందులు ద్రొక్కుచు శ్రీరామచంద్రునితోఁదిరిగి యిట్లు బలికెను. 'రామచంద్రా! నీమనస్సులో నిట్టి దుస్సంకల్పమున్న యెడల నన్ను నీవు కాశీపురి కెందుకు వ్యర్థముగ పంపితివి?నేను తెచ్చిన ఈ రెండు లింగముల నేమి చేయవలయును? అని పలుకుచుఁ దనచేతిలో నున్న యా రెండు లింగములను నేలమీద విసరి పడవేసెను

నిశమ్య వచనం తస్య రాఘవః క్రోధసంయుతమ్
ప్రాహైవం మారుతిం సద్యో రామచంద్రో ఽపి సాంత్వయన్. 44

ఇట్లు కోపముతో బలుకుచున్న హనుమంతుని వచనములను రామచంద్రమూర్తి విని, సాంత్వనపూర్వకముగా నిటుల హనుమంతునితో బలికెను.

మారుతే ఽద్య కృథా తే ఽలం ముహూర్తాతిక్రమాద్భియా,
సంస్థాపితం మయా లింగం తదుత్పాట్య మరుత్సుత!
త్వయానీత మిదం లింగం తత్ర సంస్థాపయ ద్రుతమ్,
ఇత్యుక్తో మారుతి స్తుష్ట స్సముత్పాటయితుం బలాత్.
యతతేస్మ చ తల్లింగం న చచాల చ కించన,
తతః కృద్ధో మరుత్సూను ర్బలా ద్వాలేన తత్పునః,
సంవేష్ట్య లింగ మాకృష్య ఛిన్నవాలో ఽపతద్భువి. 45-47½

హనుమంతా!నీవు కోపగింపకుము. ముహూర్తము దాటి పోవునని యా ముహూర్త సమయమునకు సైకతలింగము నొక దానినిఁ జేసి యిచట ప్రతిష్ఠించితిని. ఇపుడు మిగిలిపోయిన దేమి యున్నది. ఆసైకతలింగమును బెల్లగించి నీవు తెచ్చిన లింగములలో నొక లింగము నచట స్థాపింపుము. అని రామచంద్రమూర్తి పలుకుట తోడనే హనుమంతుడు డా సైకతలింగమును బెకలింప, కొంచెమైనను గదల దయ్యెను. హనుమంతుడు మరింతకోపముతో తన బలము కొలది యా లింగమును దన తోకతో జుట్టి లాగుచుండెను. అట్లు తోకతో బలముగా లాగుటవలన తోక మధ్యకు తెగిపోయి హనుమంతుడు నేలమీద పడి మూర్ఛిల్లెను.

ఏవం నిపతితం భూమౌ మూర్ఛితం పవనాత్మజమ్,
సంస్పృశ్య స్వీయ హస్తేన తముత్థాప్యోపవేశ్య చ
భిన్నలాంగూల మప్యస్య దృఢసంధిం చకార సః. **48-49**

ఇట్లు భూమిమీదఁబడి మూర్ఛిల్లి యున్న హనుమంతుని రామచంద్రమూర్తి తన చేతితో దాకి నిమురుచు నతనిని లేవదీసి గూర్చుండ బట్టి యతని తెగిపోయిన లాంగూలమును సంధింపజేయఁ బూర్వమువలె దృఢసంధి గలది యయ్యెను. (అనగా రామచంద్రమూర్తి తెగిన ముక్కల నతికింపగా కలిసికొని పోయెను).

పశ్చా న్మరుత్సుతం ప్రాహ రాఘవో భక్తవత్సలః,
నూనం మయా పవనజ! శ్రమితో௨భూ ద్భవా న్వృథా.
లింగద్వయే త్వయా௨௨నీతే లింగ మేకం భవా నిహ,
సంస్థాపయతు తే నామ్నాప్రసిద్ధం భువి చాస్తు తత్.
అపరం లింగ మప్యత్ర గోపనీయం త్వయా పునః,
ఇత్యుక్తః పావని శ్చాహ గతగర్వో రఘూత్తమమ్. **51-53**

పిదప రామచంద్రమూర్తి భక్తవత్సలుడు గాన హనుమంతునితో నిటుల బలికెను"హనుమంతా! నా నిమిత్తము నిన్ను నిశ్చయముగ జాల శ్రమ పెట్టితిని. నీవు తీసికొని వచ్చిన రెండు లింగములలో నొక లింగము నిచట స్థాపింపుము. ఆ లింగము నీ పేరుతో భూమిపైఁబ్రసిద్ధమై యుండుగాత! రెండవలింగమును నిచ్చటనే జాగ్రత్తగ దాచియుంచుము."అని యిట్లు రామచంద్రమూర్తి చెప్పుటతోడనే హనుమంతుడు తన గర్వమును విడిచి చేతులు జోడించి రామచంద్రమూర్తితో నిట్లుపలికెను.

రామచంద్రాపరాధం మే క్షమస్వ రఘునందన!
యద్భాషితం యచ్చ కృతం తత్సర్వం క్షంతు మర్హసి,
ఇత్యుక్త్వా మారుతిశ్చాథ రామలింగేశ్వరోత్తరే,
స్థాపయామాస చైకం తు స్వనామ్నా లింగయోర్ద్వయోః.
రామచంద్ర స్తదా తస్మై దదౌ వర మనుత్తమమ్,
విశ్వనాథ! మనభ్యర్చ్య భవతాఽత్ర ప్రతిష్ఠితమ్.
మయా ప్రతిష్ఠితం లింగ మర్చయంతి జనాస్తు యే,
తేషాం భవే ద్వృథా రామలింగపూజా మరుత్సుత. 54-55-56

రామచంద్రా! రఘునందనా! నా యపరాధమును క్షమింపుము. నేను మాట్లాడిన మాటలను, నా చేతలనుగూడ క్షమింపవలెను - అని పలుకుచు రామేశ్వరున కుత్తరముగ రాముని యానతి చొప్పున విశ్వేశ్వర లింగమును బ్రతిష్ఠించెను. రామచంద్రమూర్తి పిదప హనుమల్లింగమున కీ విధమున వరమిచ్చెను. హనుమంతునిచేఁబ్రతిష్ఠింపబడిన యీ విశ్వేశ్వరలింగమును బూజింప కుండగ నాచే బ్రతిష్ఠింపబడిన లింగమును నెవరు ముందుఁ బూజించెదరో వారలకు రామలింగేశ్వర పూజాఫల ముండదు. వారల పూజ వ్యర్థము - అని వరము నిచ్చెను.

కిం చ త్వం పతితో యత్ర తత్ర తీర్థ మఘాపహమ్,
భవిష్యతి న సందేహః పావనం పవనాత్మజ!
ఇత్యుక్త్వా మారుతే ర్మూర్తిం మూర్తిం స్వీయా మథాంశతః,
తత్ర సంస్థాపయామాస రామచంద్రోఽప్యుదారహృత్. 57-58

ఇదియునుం గాక"నీ వెచ్చటబడితివో యా ప్రదేశము పాపకారకులకు, నపవిత్రులకును, మారుతి తీర్థము పుణ్యతీర్థముగా నుండు గాక" అని యిట్లు చెప్పి హనుమంతుని మూర్తిని తనమూర్తిని గూడ స్వాంశములతో నచట ప్రతిష్ఠించెను.

రామచంద్రమూర్తి తన యంశమున ప్రతిష్ఠించిన రామ విగ్రహమునకు సేతుమాధవుడని పేరుపెట్టెను. (శ్రీరాముని యర్చామూర్తి యిప్పటికిని గోచర మగుచున్నది.)

రామేశ్వరం సమభ్యర్చ్య పున స్తం రాఘవోఽప్యథ
ప్రాహ రామేశ్వరం ధ్యాయ న్ప్రాంజలి స్సవిశేషతః,
రాక్షసానాం వధం కర్తుం దశాననవధం తథా.

విధాతుం చాఽత్మశక్తిం త్వం మయి నిక్షిప్య శంకర.
మదీయ ముద్యమం శీఘ్రం సఫలం కర్తు మర్హసి,
ఇత్యేవం బహుధా తేన ధ్యాత స్స న్గిరిశ స్తదా.
సాక్షాత్కృత్య రఘూత్తంస మాలింగ్యైవ మువాచ తమ్,
రామచంద్ర! త్వ మేవాహ మహమేవ భవా న్ధ్రువమ్.
నావయో రీషదప్యస్తి భేదస్తు రఘునందన!
మనుతే యస్తు భేదం నౌ భవితా దుఃఖభా క్సదా,
ఇత్యుక్త్వా**పూర్వవృత్తం చ తస్మై ప్రోవాచ శంకర. 59-63½

**వ్యా-"పూర్వవృత్తమితి ఆనంద రామాయణాదిషు పూర్వవృత్తమేవం దృశ్యతే తథాహి, "రాఘవేంద్ర రఘు శ్రేష్ఠ! శృణు వృత్తం పురాతనం, ఏకదాహం పురా భూమ్యాం మలినాంబరసంయుతః, భిక్షార్థం కౌతుకా ద్విప్రరూపేణ వ్యచరం సుఖం, ఋషీణా మాశ్రమాద్యేషు హ్యటంతం మాంవిలోక్య చ, మద్రూపమోహితా స్సర్వా మునిపత్న్య స్సహస్రశః, మత్పృష్ఠే తా స్సమాజగ్ము ర్భర్తృభి ర్వారితా అపి, దదు శ్శాపం మహాఘోరం క్రోధసంవిగ్న మానసాః, పతత్వద్య మహేశాన! లింగం తే భువి నోఽగిరా, ఏవం ద్విజై ర్యదా శప్త స్తల్లింగం చ తదా భువి, న్యపత ద్విజనార్యోఽథ దృష్ట్వా మాం స్వాశ్రమాన్యయుః, తల్లింగం చ తతో భూమ్యాం గగనం వ్యాప్య సంస్థితం, తద్దృష్ట్వాచకితో వేధా, స్తస్యాంతం ద్రష్టు ముద్యతః, పశ్యత స్తస్య కోట్యబ్దై ర్నాంత మాసీచ్చ వేధసః, తదా మా మేత్య సవిధి ర్భయా ద్వృత్తం న్యవేదయత్, అకాలే ప్రలయ స్త్వద్య శంభో తేన భవిష్యతి, త్రిశూలో వేధసే దత్త శ్చేత్తుం సోఽప్యబ్రవీచ్చ మాం, కథం తేఽంగం, దారయేయం త్వమేవ ఛేత్తు మర్హసి, తతో మయాఽర్క ఖండాని తస్య చ్ఛిన్నాని రాఘవ, తాని ఖండాని భూమ్యాం చ తత్ర తత్రావతన్ద్రుతం, తాని ద్వాదశ లింగాని జ్యోతిస్సంజ్ఞాని రాఘవ, ఓంకార స్సోమనాథశ్చ త్ర్యంబకో మల్లికార్జునః, నాగేశో వైద్యనాథశ్చ కాశీవిశ్వేశ్వర స్త్వహం, కేదారేశో మహాకాలో భీమేశో ఘుసృణేశ్వర, ఏవ మేకాదశ జ్ఞేయాః జ్యోతిర్లింగా మయాకృతా, గంధమాదననామ్నైకో మేరో రీశానదిక్స్థితః, ఆసీ చ్చిరం న కస్యాపి మానవస్యాఽక్షి గోచరం, దదుర్వరం పునర్లింగం తవా స్త్వితి తు తాపసా, తేషులింగేషు సర్వేషు గంధమాదన నామకం, తల్లింగ మత్రపతితం సమీపే వర్తతేఽత్ర తత్, గంధమాదన లింగం మే పశ్య ద్వాదశ ముత్తమం, త్వత్ప్రతిష్ఠితలింగస్య త్వీశాన్యా మద్య వర్తతే, త్వత్ప్రతిష్ఠితలింగస్య ప్రసాదా త్ఖ్యాతి మేష్యతి, అస్యలింగస్య య జ్జ్యోతి ర్మదీయం త్వత్ప్రతిష్ఠితే, లింగే తు సైకతే వాక్యాన్మమ యాస్య త్యరం విభో, జ్యోతిర్లింగం ద్వాదశమం తథా రామేశ్వరాభిధం, భవత్యత్ర జనా స్సర్వే త్వద్వ్యారభ్య రఘూత్తమ, పూజోత్సవాదికం కర్మ యద్య త్కుర్యుర్గిరా మమ, తవైవ లింగే తత్సర్వమస్తురామేశ్వరే సదా-ఇతి.

**పూర్వవృత్తాంతము-ఈ విషయమున నితర రామాయణకథ యిచట ననుసంధేయము! రామచంద్రా! పూర్వవృత్తాంతము నొక దానిని చెప్పెదను వినుము. ఏమన నేనొకప్పుడు భూమియందు మలినవస్త్రమును ధరించి, వినోదమునకై బ్రాహ్మణవేషముతో భిక్షకై తిరుగుచుండగా ఋష్యాశ్రమములోపల మునిపత్నులు నన్ను జూచి మోహించి తమ భర్తలను గూడ లక్ష్యపెట్టక నన్ను వెంబడించిరి. మునులు నన్ను గుర్తింపలేక కోపావేశముతో "నీకు లింగపతన మగుగాక

**పిదప రామచంద్రమూర్తి రామలింగేశ్వరునకు పువ్వులతో పూజచేసి రామేశ్వరునికి చేతులు జోడించి విశేషముగా నీ విధముగ ధ్యానించుచుఁ బలికెను. ఓ రామలింగేశ్వరా!రాక్షసవధను చేయుటకు, నీ యాత్మశక్తిని గూడ నా యందు బ్రవేశ పెట్టి నాయుద్యమమును తొందరలో సఫలము చేయుము, ఇట్లు పలువిధముల రామచంద్రమూర్తి ధ్యానింపగా రామలింగేశ్వరాలయము నుండి శంకరుడు ప్రత్యక్షమై, రామచంద్రమూర్తినిఁ గౌగిలించి యిటులఁ బలికెను - రామచంద్రా! నీవే నేను. నేనే నీవు. మన యిర్వురికిని కొంచెమైనను భేదము లేదు. మన యిర్వురకును నెవ్వడు భేదమునుఁ దలంచునో వాడు దుఃఖముల పాలగును - అని చెప్పి తన పూర్వ వృత్తాంతమునుఁ జెప్పెను.

రామచంద్ర గిరా తేఽహ మగస్త్య ప్రార్థనావశాత్,
సంత్యజ్య వారణాసీం తు సమాగా మిహ తు ధ్రువమ్.
త్వల్లింగేఽహం వసామ్యత్ర మదనుగ్రహత స్తవ,
రామేశం యే నమస్యంతి బ్రహ్మహత్యాదిపాతకైః,

యని శపించిరి"ఇట్లు శపింపగానే లింగము నేలమీద పడెను. నేను వెంటనే యంతర్ధానము నొందితిని. మునిపత్నులు తమ తావుల కేగిరి. ఆ లింగము క్రమముగా వృద్ధినొంది, గగనమునకు వ్యాపించెను. బ్రహ్మదేవుడు భయపడి దాని యంతమును జూడఁబూనెను గాని. దాని యంతు తెలియదయ్యెను.

అప్పుడు బ్రహ్మ నా సన్నిధికి వచ్చి "స్వామి! అకాలప్రళయము సంభవించుచున్నది"అని పలుకగా, నేను త్రిశూలము నిచ్చి దానిని చేదింపుమని చెప్పగా, నీ యంగమును నేను ఛేదింప నొల్లను. నీవే ఛేదింపుమన త్రిశూలముతో దానినిఁ బండ్రెండు భాగములుగా ఛేదించితిని. అవి జ్యోతిర్లింగము లయ్యెను.

1.ఓంకారలింగము, 2.సోమనాథలింగము, 3.త్ర్యంబకలింగము, 4.మల్లికార్జునలింగము, 5.నాగేశ్వరలింగము, 6.వైద్యనాథలింగము, 7.విశ్వేశ్వరలింగము, 8. కేదారేశ్వరలింగము, 9. మహాకాళలింగము, 10. భీమేశ్వరలింగము, 11. ఘుసృణేశ్వరలింగము, 12. గంధమాదనలింగము. ఈ పండ్రెండు సర్వావతారమూర్తు లుద్భవించినవి. గంధమాదనలింగము మేరువు యొక్క ఈశాన్య భాగమున బడి యెవరికిని గానరాకుండ నుండి ప్రళయవాయువుచే నదికొట్టుకొని వచ్చి యిచట బడెను. నీవు ప్రతిష్ఠించిన సైకతలింగమున కీశాన్య భాగమున నున్నది. దీని నెవ్వరు నెరుగరు. నీవు సైకతలింగము నిచ్చట బ్రతిష్ఠించుటచే గంధమాదనలింగము గూడ ప్రఖ్యాతి గల దయ్యెను. ఆ జ్యోతిర్లింగమునందున్న తేజస్సు నీ సైకతలింగము నందుగూడ బ్రవేశించినది. నా పండ్రెండవ జ్యోతిర్లింగము రామేశ్వరలింగముగా జెప్పబడుచుండును. పూజోత్సవాదు లన్నియు రామేశ్వరలింగమునకు జరుగుగాక యని పూర్వవృత్తమును శివుడు రామునకు జెప్పెనని యానంద రామాయణ కథ యిచట ననుసంధేయము.

విముక్తా స్తే భవిష్యంతి రామచంద్ర! న సంశయః.
మదీయం గాంగ ముదక మిహానీయ జనాః పునః,
స్నాతుం యథా సమేయు స్త్వం వరం దేహి రఘూత్తమ!
ఏవం నిగదిత స్తేన రాఘవో உపి, వరం దదౌ. 64-67½

రామచంద్రా! నీ మాటచేతను అగస్త్యుని ప్రార్థనము కాశిని విడిచి వచ్చితిని. ఈ లింగమున నిచ్చట నివసించెదను. నాయనుగ్రహమువలన నీ రామేశ్వరలింగమును ఎవరు నమస్కరించెదరో, వారలు బ్రహ్మహత్యాది పాపముల వలన విముక్తు లగుదురు. నామణికర్ణికాతీర్థమును దీసికొని స్నానమునకు జనులు వచ్చునట్లు, రామచంద్రా! నీవు కూడ వరము నిమ్ము అని శంకరుడు పలుకగా, రామచంద్రమూర్తి సంతోషముతో నిటుల బల్కెను.

రామేశం తు నిరీక్ష్య సైకత మిదం సంకల్పపూర్వం సరో
నీత్వా గాంగజలే విసృజ్య చ తతో గాంగం సమానీయకమ్,
రామేశం త్వభిషిచ్య తేన జలధేర్దత్వా உ உత్మభారం తతో
బ్రహ్మ ప్రాప్స్యతి శంకర ధ్రువ మిదం సత్యం మదీయం వచః. 68½

ఈ సేతువు నొద్ద స్నానము చేసి రామేశ్వరుని దర్శించి నియమ పూర్వకముగ సంకల్పించి, సేతువుయొక్క యిసుకను భరణిలో నుంచుకొని కాశికి బోయి త్రివేణిలో ఆయిసుకభరిణిని బడవేసి, గంగోదకమును దెచ్చి రామేశ్వరున కభిషేకించి, నరుడు తన బలువును సముద్రున కప్పగించినవాడై బ్రహ్మమును పొంది సుఖించును. నామాట సత్యము.

సంకల్పరహితం గాంగం జలం రామేశసన్నిధిమ్,
నాయాస్య త్యాగతం చే త్స్యా త్సంకల్పః ప్రాక్తనో భవేత్.
న విచారయితుం శక్యం కారణం తత్ర శంకర,
ఏవం వదతి రామే உత్ర సమాగా త్కుంభసంభవః. 69-70½

ఇట్లు సంకల్పము లేక గంగ రామేశ్వరుని యొద్దకు రాజాలదు. వచ్చెనా! జన్మాంతరసంకల్పమైన నుండి తీరును. ఇందులో కారణ మవిచారణీయము. ఇట్లు శ్రీరామచంద్రమూర్తి పలువిధములుగ వరము లిచ్చుచుండగా నచటి కగస్త్యుడు వచ్చెను.

రామేణ పూజిత స్సోఽపి ప్రాహైవం కుంభసంభవః,
రామచంద్ర! కృపాసాంద్ర! తవానుగ్రహతోఽధునా.
చిరా దపేక్షిత స్సోఽయం విశ్వేశో దర్శనం దదౌ,
సంతుష్టోఽహ మహం చైకం నామ్నా మే లింగముత్తమమ్.
స్థాపయామ్యత్ర రామేశా దాగ్నేయేఽద్యైవ రాఘవ,
ఇత్యుక్త్వా స్థాపయామాస స్వనామ్నా లింగ ముత్తమమ్
పశ్చా ద్రామేశ్వరం స్తుత్వా విశ్వేశం రాఘవం తథా,
కుంభజన్మాఽబ్రవీ దేవం రామచంద్ర మిదం వచః. 71-74½

రామచంద్రమూర్తిచేఁ బూజింపబడి యగస్త్యు డిట్లు పలికెను. రామచంద్రా! నీ యనుగ్రహమువలన చిరకాలమునుండి ప్రార్థింపబడుచుండిన విశ్వేశ్వరుడు, ఇప్పటికి దర్శన మిచ్చెను. నాకు మిగుల సంతస మైనది. నేనొక లింగమును నా పేరుతో బ్రతిష్ఠించెదనని చెప్పి రామేశ్వరున కాగ్నేయ భాగమున నొక లింగమును బ్రతిష్ఠించెను. పిదప అగస్త్యుడు రామేశ్వరుని, విశ్వేశ్వరుని, రామచంద్రమూర్తిని స్తుతించి రామచంద్రమూర్తితో నిటుల బలికెను.

రామేశ్వరాభిధం తీర్థం రామసేతుపవిత్రితమ్,
క్షేత్రాణామపి సర్వేషాం తీర్థానామపి చోత్తమమ్.
దృష్టమాత్రే రామసేతౌ ముక్తి స్సంసారసాగరాత్,
యో నరో జన్మమధ్యే తు సేతుం భక్త్యాఽవలోకయేత్.
తస్య పుణ్యఫలం వక్ష్యే శృణు త్వం రఘునందన,
మాతృతః పితృత శ్చైవ ద్వికోటికులసంయుతః.
నిర్విశ్య శంభులోకం తు తతో మోక్షం సమశ్నుతే,
ఇత్యుక్త్వా రాఘవానుజ్ఞా మవాప్య గతవా న్మునిః,
శంకరోఽపి *వరాన్దత్వా త్వంతర్ధానం గతోఽభవత్. 75-79

---

*వరాన్దత్వేతి - "రామప్రతిష్ఠితం లింగం రామచంద్రేణ పూజితం తస్య స్మరణ మాత్రేణ యమపీడాఽపి నో బవేత్, రామప్రతిష్ఠితం లింగం యః పశ్యతి నర స్సకృత్ స నరో ముక్తి మాప్నోతి మమ సాయుజ్య మాప్నుయా దితి-స్కాం దేప్యేవం ప్రతిపాదితం - గణ్యంతే పాంసవో భూమౌ గణ్యంతే దివి తారకాః సేతుదర్శనజం పుణ్యం శేషేణాపి న గణ్యతే, శ్రీశైలం వేంకటాద్రిం చ కాశీం శ్రీరంగనాయకం, రామేశ్వరం ధనుష్కోటిం స్వభావా త్షష్టివర్షగ, న పశ్యేన్నా స్తికతయా గర్దభో భువి జాయతే, పాతుం పాతకినో జనా నశరణా న్త్రాతుం

*ఓ రామచంద్రా!యీ రామేశ్వర పుణ్యతీర్థము సమస్తమయిన పుణ్యతీర్థములకంటెను, సమస్తమయిన పుణ్యక్షేత్రముల కంటెను గూడ నుత్తమమయి యుండగలదు. ఈ రామేశ్వరుని గాని, సేతువును గాని, నెవ్వడు చూచునో, యతడు సంసారసాగరము నుండి విముక్తు డగును. ఎవ్వడు జన్మమధ్యమున రామేశ్వరుని సేతువును సందర్శించునో రామచంద్రా! వాని పుణ్యఫలమును, చెప్పెదను వినుము. అతడు తల్లివైపునను తండ్రివైపునను రెండుకోట్ల తరముల వారితో సహితముగ శివలోకమునందుండి ముక్తిని బొందును - అని వరప్రదాన పూర్వకముగఁజెప్పి యగస్త్యుడు రాముని యానతి నొంది తిరిగి తన స్థలమునకు వెడలిపోయెను. పిదప శంకరుడు కూడ *వరముల నిచ్చి యంతర్ధానము నొందెను.

తమస్సాగరం, జేతుం దానవరాజరావణ ముఖా న్నేతుం పురీం జానకీం, ప్రాప్తుం భూమితలే యశ స్సమధికం త్వాచంద్రతారం తథా, దాతుం శర్మ చ రాఘవేణ రచితం సేతుం నమస్కుర్మహే, ఇత్యాదినా రామేశ్వర సేతుమాహాత్మ్యం విశేషతః ప్రతిపాదితం గ్రంథవి స్తరభియా న ప్రపంచితమితి వేద్యం.

**వరములనిచ్చి - శంకరు డీక్రిందివిధముగ వరముల నిచ్చెనని తెలియదగును. (ఎట్లన)" రామచంద్రమూర్తిచే నిచటఁబ్రతిష్ఠింపబడిన యీ రామేశ్వరుని స్మరించిన మాత్రమున యమపీడ కలుగనేరదు. శ్రీరామునిచేఁబ్రతిష్ఠింపబడిన యీ రామేశ్వరలింగమును నెవడు చూచునో: అతడు ముక్తినొందును. నా సాయుజ్యమును బొందును"అని, స్కాంద మహాపురాణమున గూడ రామేశ్వర మాహాత్మ్యము విస్తృతముగ జెప్పబడినది. (ఎట్లన) భూమిపై రేణువులనైనను లెక్క పెట్టవచ్చుననియు, ఆకాశమండలి నక్షత్రముల గూడ లెక్క పెట్టవచ్చుననియు, రామేశ్వరుని సందర్శించి నట్టియు, సేతువును సందర్శించినట్టియు, పుణ్యమును మాత్రము వెయ్యి ముఖములు గల శేషుడు కూడ లెక్క పెట్టలే డనియు, జెప్పబడియున్నది. మరియు నచ్చటనే యీ విధముగ జెప్పబడి యున్నది "శ్రీ శైలమును, వేంకటాచలమును, కాశీని, శ్రీరంగనాయకుని, రామేశ్వరుని. ధనుష్కోటిని 60 సం|| వయస్సులోపల ఆస్తిక బుద్ధితో చూడనివాడు గార్దభమై (గాడిదయై) పుట్టునని (చెప్పబడెను) మరియు నిట్లు చెప్పబడియున్నది. "పాపాత్ములగు దిక్కులేని జనులను రక్షించుటకును. అజ్ఞానమను సముద్రమును శోషింపజేయుటకును, రాక్షసరాజయిన రావణుడు మొదలగు వారలను జయించుటకును, సీతాదేవిని దిరిగి యయోధ్యకు దీసికొని పోవుటకును, భూమియందు విశేషముగ సూర్యచంద్రాదు లున్నంత పర్యంతము, కీర్తిని బొందుటకును, సుఖము నిచ్చుటకును, రామచంద్రమూర్తిచే నిర్మింపబడిన సేతువు సాధన మయ్యెను. అట్టి సేతువునకు నమస్కారమని చెప్పబడినది. ఈ మొదలగు వచనములచే రామేశ్వర మాహాత్మ్యము, సేతుమాహాత్మ్యము చెప్పబడియున్నది. గ్రంథ విస్తరభీతిచే విస్తృతముగ వ్రాయబడలేదని తెలియదగును.

నళ మాజ్ఞాపయామాన రాఘవ స్సేతుబంధనే,
రామాజ్ఞయా సేతుబంధం వానరా స్తు చికీర్షవః.
వృక్షా నాచ్ఛిద్య చానీయ తత్ర తత్ర మహోదధౌ,
సంస్థాప్య సుదృఢాం స్తంభాం స్తేషు బద్ధ్వా దృఢాం స్తదా.
పాశాన్ద్వయోః పార్శ్వయో శ్చ పాతయంతి స్మ తత్ర తే,
శిలాశ్చ మహతీః కేచి ద్గిరీ నప్యపరే తదా.
ఆనీయ సన్నిధౌ తస్య కపయోఽపాతయ న్ద్రుతమ్,
హస్తద్వయేన తు నళ స్త్వనాయాసేన తా శ్శిలాః.
మహోదధౌ పాతయంశ్చ సేతుబంధం కరోతి సః. 80-83½

పిమ్మట రామచంద్రమూర్తి సేతువును నిర్మించుటకు విశ్వకర్మపుత్రుడగు నళున కాజ్ఞ నిచ్చెను. రాముని యానతిచే వానరు లందరును, సేతువును గట్టుటకు దగిన పరికరములను తీసికొని వచ్చుచుండిరి. కొందరు చెట్లను నరికి తీసికొని వచ్చుచుండిరి. మరి కొందరు సముద్రములో వరుస తీయుటకు స్తంభములు పాతుచుండిరి. మరికొందరు స్తంభములకు నిరుప్రక్కలయందును వరుసకొరకు త్రాళ్ళు కట్టుచుండిరి. కొందరు వానరులు పెద్ద పెద్ద బండలు తీసికొనివచ్చి, యచట బడవేయుచుండిరి. మరికొందరు కొండలను బెకలించి తీసికొనివచ్చి నళుని సన్నిధిలో బడవేయగా, నతడు అనాయాసముగా, నా శిలలను కొండలను సముద్రములో బడవేయుచు, సేతువును గట్టుచుండెను.

రామాజ్ఞావశతోఽఖి లేకపిచయే శ్శైలా నథాఽనీయతా
న్స్వస్మైదత్తవతి ప్రభావమహిత స్తాం స్తానథాద్రీన్నళః,
పశ్చా ద్వామకరేణ వారిధి జలే సంపాతయ న్నశ్రమా
త్సేతుం బంధయతిస్మ వారిధిజలే నోన్మజ్జితాస్తే పునః. 84

ఇవ్విధముగా వానరు లందరును రాముని యానతిచే పర్వతములను బెకలించుకొనివచ్చి తన కిచ్చుచుండగా, గొప్ప ప్రభావము గల నళుడు వాటి నన్నటిని దన యెడమచేతితో శ్రమము కొంచెమైనను లేక సముద్రములో పడవేయుచు సేతువును గట్టుచుండెను. నళుడు తన చేతితో సముద్రములో బడవేయు కొండ లన్నియు నీటిమీదను దేలుచుండెను. (ఇది యాశ్చర్యముగా నుండెను).

[1]యేమజ్జంతి నిమజ్జయంతి చ పరాం స్తే ప్రస్తరా దుస్తరే
వార్ధౌ తన్నళపాతితా అపి జలే మజ్జంతి నో కించన,
నై తేగ్రావగుణా న వానరగుణా నో వారిధేర్వా గుణా
శ్రీమద్దాశరథేః ప్రతాపమహిమా సోఽయం ధ్రువం మానవాః. 85½

ఏ బండలు నీటిలో బడవేయబడినపుడు, తాము మునిగెడివో? ఏబండలు ఇతరులను ముంచు స్వభావము గలవో? అట్టి బండలు సైతము నళునిచే సముద్రములో బడవేయబడి కొంచెమైనను మునుగుట లేదు. ఈ మునుగక పోవుట ఆ బండల గుణము కాదు. వానరుల ప్రభావము కాదు సముద్రుని గుణమునుకాదు. ఇక నేమనగా శ్రీరామచంద్రమూర్తియొక్క ప్రభావము అని తెలియదగినది.

[2]ఖలఃకరోతి దుర్వృత్తం నూనం పతతి సాధుషు
దశాననో హరత్సీతాంబంధనం చ మహోదధేః
వస్తుతో*మునిశాపేన బద్ధోవారినిధి ర్ధ్రువం. 86-87

దుర్మార్గు డెవ్వడో యొకడు చేసిన తప్పు నిష్కారణముగా *సాధువుల పై బడుచుండును. రావణుడు సీత నపహరించుటయా? సముద్రునకు బంధనమా! ఏమి యాశ్చర్యము? కాని వాస్తవమునకు మునిశాపమువలన సముద్రునకు బంధనము కలిగెను.

*మునిశాపేనేతి-----కదాచన దశాననస్య మునిరక్తపిపాసా సమజని----స్వీయవాంఛాం విజ్ఞాయ మహర్షయోఽప్యాత్మరిరక్షయా, సముద్రమధ్యే ప్రవిశేయు రిత్యాదావేవ దశానన స్సంచింత్య సరిత్పతిం ప్రత్యేవ మా వేదయతిస్మ. యది భవానపాంపతే మహర్షీణాం సహాయో భవే త్తదా త్వామహం నిహన్యామితి----తతస్తదాజ్ఞయా నిశాచరా అపి బహుధా విజృంభితా నానాదేశా న్పరిభ్రమంతో మునీ న్నిహత్య తదీయ రక్త మానయంతిస్మ-ఏవం స్థితే సముద్రమధ్య ప్రదేశే కస్మింశ్చిద్విపినే తపస్య న్డిండీరమహర్షి ర్మునిదిదృక్షయా కదాచన పంచవటీ మాగతః. తదా, మున్యన్వేషిభిర్నిశాచరై స్సోయం డిండీరోఽపి నిగృహీత శ్శృంఖలాభిశ్చ నిబద్ధో దైవా ద్విముక్తోఽ నిజ ప్రాణరిరక్షయా, స్వస్థలమాగతః. పరంతు స్వాభ్యంతరే, డిండీరముని స్తపస్యతీ త్యపాంనిధి రవిజ్ఞాయ, తత్తపఃప్రదేశం, వారిణా నిమగ్నం కృతవాన్. అథ తత్కృతస్య, ప్రజ్వల న్డిండీరోఽ ప్యపాంనిధయే శాప మేవం దదౌ. యథా, మాం నిశాచరా బబంధు, రేవం భగవా నేవ సరిత్పతే త్వాం బధ్నా, త్వితి. తత, స్సోఽపి ముని స్సముద్రఢిండీరే త్వాత్మానం సంగోప్య, స్వప్రాణరక్షామకరో, దతో డిండీరముని రితిప్రసిద్ధి రస్యాభూత్. డిండీరముని శాపాదేవ సోయ మపాంనిధి ర్నిబద్ధ ఇతిక్షేమేంద్ర రామాయణ కథాత్రానుసంధేయా.

**మునిశాపమువలన----ఏముని ,సముద్రునకు శాపమిచ్చెనను విషయమున నీ కథ

1,2 అన్యదీయా విమౌ శ్లోకౌ.

తత్కర్మాశు నిరీక్ష్య మారుతసుతః క్రుద్ధో బ్రవీ ద్రాఘవం
శ్రీరామాద్య కరద్వయేన తు మయా నీతాస్తు సర్వేఽచలాః,
వామేనైవ కరేణ వారిధి జలేఽనేనాఽశు సంపాతితాః
లజ్జా మే సముదేతి తన్నళ మహం హన్మ్యద్య మద్వంచకమ్. 88

హనుమంతుడు, తాను, వానరులుగూడ దీసికొనివచ్చిన కొండల నన్నిటిని నళు డనాయాసముగ నెడమచేతితో సముద్రములో బడవేయుచుండుట వలన కోపించినవాడై శ్రీరామచంద్రమూర్తితో నిటుల బలికెను. రామచంద్రా!నేను రెండు చేతులతో తీసికొని వచ్చుచున్న పర్వతముల నన్నిటిని నళుడు తన యెడమచేతితో సముద్రమున నిర్లక్ష్యముగఁ బడవేయుచుండుటవలన నాకు చాల సిగ్గగుచున్నది. కావున నేను నళుని జంపివేసెదను. నాకవమాన మతని వలన గలుగుటచే నిట్లు చేయదలచితిని.

తచ్ఛ్రుత్వాహ రఘూత్తమోఽనిలసుతం క్రోధేన తేఽలం పితుః
ప్రాపాయం వర మీదృశం తదచలా వార్ధౌ నిమజ్జంతి నో,
తస్మా దద్య మహోపకారకృ దయం నూనం నళో మారుతే
మాహాత్మ్యా త్పితురేత దస్య మహిమా నాభూ న్నలజ్జాస్తి తే. 89

యనుసంధేయము--పూర్వమొకప్పుడు రావణుడు మునులరక్తమును పానము చేయవలయునని కోరికగల వాడైతన కోరిక మునులకుఁ దెలిసినచో వారలే సముద్రపు లంకలలోనో దాగుటకుఁ బోయెదరని తలచి మొదటనే సముద్రున కీక్రింది విధముగ వర్తమానమంపెను. ఓ సముద్రుడా! నీవు మహర్షులకు స్థలమిచ్చి సహాయము చేసెద వేని నిన్ను జంపెదనని (తెలియజేసెను). పిమ్మట రావణుని యానతి చొప్పున రాక్షసులు విజృంభించి యనేక దేశములనుఁదిరిగి మునులను బాధించి వారిరక్తమును దీసికొని వచ్చుచుండిరి, ఇట్లుండగా, సముద్రమధ్యమున నొకయడవిలో డిండీరమహర్షి తపస్సు చేసికొనుచుండి పంచవటి యందున్న మునులను జూడదలచి యమ్ముని పంచవటికి రాగా, ఆ సమయమున మహర్షుల రక్తమునకై వచ్చిన రక్కసులు డిండీరముని నిఁ బట్టుకొని గొలుసులచే బంధించిరి. దైవవశమున రక్కసుల బారినుండి యీ డిండీరముని తప్పించుకొని తన స్థలమునకు వచ్చెను. కాని సముద్రుడు తన మధ్యమునందున్న మెట్టప్రదేశమున డిండీరముని తపస్సుచేసి కొనుచున్న సంగతి తెలియక యామెట్ట ప్రదేశమును సముద్రుడు నీటితో ముంచివేసెను. ఆత్మరక్షణము చేసికొనదలచి తన స్వస్థల మని వచ్చిన యామునికి నాశాభంగము గలుగుటవలన సముద్రుని మీద నాగ్రహము గలవాడై యాముని సముద్రుని క్రిందివిధముగ శపించెను. ఓ సముద్రుడా! నన్ను రక్కసులు పంచవటి కేగినపుడు బంధించినట్లు నిన్ను భగవంతుడే బంధించుగాక యని (శపించెను పిదప నమ్ముని యాత్మరక్షణమునకై యొక డిండీరములో (పెద్ద సముద్రపు నురుగులో) దాగియుండెను. అందుచేడిండీరముని యని ప్రసిద్ధి కలిగెను ఆడిండీరముని శాపముచేతనే సముద్రు డప్పుడు బంధింపబడె ననియెడి క్షేమేంద్రరామాయణ కథ యిచ్చట ననుసంధేయము.

ఆ హనుమంతుని మాటలను రామచంద్రమూర్తి విని హనుమంతునితో నిటుల బలికెను. హనుమంతా! నీ కోపమును మరలించు కొనుము. ఈ నళుడు తండ్రివలన నిట్టి వరమును బొందియుండుటచే సముద్రములో శిలలు మునుగుట లేదు. ఇందువలన నిత డీపని చేయు చుండెను. ఇందులో నితని మహిమమేమియు లేదు. కావున నీవు సిగ్గుపడవలసిన పనిలేదు.

హంతవ్యో న హి సోఽయ మిత్యభిహిత స్తూష్ణీం స్థితో మారుతిః
పశ్చాచ్చౌర్యపరేఽచలాం స్తనురుహైర్బద్ధ్వా సమానీయతాన్,
తస్మై సేతుకృతే నళాయ వితర త్యశ్రాంతభూతో నళో
వార్ధౌ వామకరేణ పూర్వవ దయం నిక్షిప్తవాన్సంస్థితః. 90

హనుమంతా! యితడు చంపదగినవాడు కాడు అని రామచంద్రమూర్తి చెప్పగా నంతటితో నూరకుండెను. శౌర్యవంతు డయిన హనుమంతుడు పిమ్మట నెచ్చటికో వెళ్ళి రోమమున కొక్కొక కొండను గట్టి తీసికొనివచ్చి సేతువు కట్టుచున్న నళున కందించుచుండ వాని నన్నిటినిగూడ నళుడు తన యెడమచేతితో శ్రమము కొంచెముగూడ జెందక సముద్రములో విసరివేయు చుండెను.

ఏవం స్వేన కృతేఽపి సేతుకరణం పూర్ణం న చాభూద్యతః
పశ్చా న్మారుతనందనోఽపి నితరా మాలోచ్య శీఘ్రం గతః,
కైలాసానయనాయ తం గిరివరం తూత్పాటితుం మారుతా
వ్యుద్యుక్తేసతి పార్వతీ తు చకితా ప్రాణేశ్వరం ప్రాహ తమ్. 91

ఇవ్విధముగ రోమమున కొక్కొక పర్వతమును గట్టి తీసికొని వచ్చుచుండినను సేతువు పూర్తికానందున హనుమంతు డాలోచించుకొని శీఘ్రముగ కైలాసపర్వతమును బెకలించి తెచ్చుటకయి యచ్చటి కేగెను. ఇట్లు వెళ్ళి హనుమంతుడు కైలాసమునుఁ బెకలించుచుండ పార్వతి పరమేశ్వరునితో నిటుల బలికెను.

నమోఽస్తు తే నాథ గిరీశ కస్మా, దయం గిరీంద్రోఽద్య చల త్యకస్మాత్,
భయం మమోదే త్యచల ప్రకంపా, న్నిమిత్త మాలోచయతా దముష్య. 92

నాథా! పరమేశ్వరా! నీకు నమస్కారము. ఈ కైలాసపర్వత మెందు వలననో యాకస్మికముగఁ గదలుచున్నది. నాకు భయము గలుగుచున్నది. ఇట్లు కదలుటకు గల కారణమును నీ వాలోచింపుము. (అని పార్వతి పరమేశ్వరునితో బలికెను.)

నిశమ్య తద్వచ శ్శంభు ర్విజ్ఞాయ నిఖిలం చ తామ్
ఉవాచ రామభక్తోఽయం సమేత్యోత్పాటితుం గిరిమ్,
యతతేస్మ న భేతవ్య మిత్యుక్తవతి శంకరే
ప్రమథాస్త్వాంజనేయేన యుధ్యంతి స్మాఖిలాశ్చ తే. 93-94

ఇట్లు పార్వతి పలుకగా, శంకరుడు విని పిదప పర్వతము కదలుటకు గల కారణమును దెలిసికొని పార్వతితో నిటులఁ బలికెను. ప్రేయసీ! రామభక్తుడైన హనుమంతుడు వచ్చి యీపర్వతమునుఁ బెల్లగించుటకుఁ బ్రయత్నించుచున్నాడు. నీవు భయపడవలదు అని శంకరుడు చెప్పుచుండగ, నీ లోపలనే ప్రమథగణములు హనుమంతునితోఁ గలియబడి యుద్ధముచేయ నారంభించిరి.

శ్రీరామ జయరామేతి శ్రీరామభజనం తతః,
కుర్వ న్సమీరతనయో నృత్యంశ్చ ప్రమథై స్సమం,
యోద్ధు మారబ్ధవా న్సర్వై ర్మహాబలపరాక్రమః. 95½

మహాపరాక్రమవంతుడగు హనుమంతుడు "శ్రీరామ జయరామ" యని రామభజన చేయుచు, గంతులు వేయుచు నా ప్రమథగణములతో నందఱితో యుద్ధము చేయుచుండెను.

ఏతస్మి న్నంతరే రామ స్తస్యాగ్రే మారుతేః పునః,
ప్రత్యక్షవిషయః ప్రాహ మారుతే శంకరస్య తే.
ఈషద్భేదోఽపి నా స్త్యేవ స ఏవ త్వం త్వమేవ సః,
అలం క్రోధేన నిర్గచ్ఛ సాగ్రం తత్సేతుబంధనమ్
ఇత్యుక్త్వా తన్నివార్యాథ రాఘవోఽదర్శనం గతః. 96½-98

ఈ సమయమున సర్వాంతర్యామియగు రామచంద్రమూర్తియు హనుమంతుని కార్యక్రమమును దెలిసికొని వెంటనే హనుమంతుని యెదుటఁ

దాను ప్రత్యక్షమై యిట్లు పలికెను. హనుమంతా! శంకరునకును నీకును గొంచెమైనను భేదము లేదు. నీవే యతడు, అతడే నీవయి యుంటివి. కావున నీవు కోపమును వదలి యిచటనుండి బయలుదేరుము. సేతుబంధము కూడ పూర్తి యయ్యెను. నీ కీ యుద్యమ మనవసరమని చెప్పి హనుమంతుని మరలించి తా నంతర్ధాన మయ్యెను.

మారుతి ర్విస్మయం ప్రాప్య కింకర్తవ్యత్వ మూఢధీః,
తతో ద్రుతం వినిర్గమ్య క్షణేనాగా దపాంనిధిమ్,
సేతుబంధో ఽతిపూర్ణో ఽభూ ద్దృష్ట్వా తం ముద మాప సః. 99

పిదప హనుమంతు డాశ్చర్యమును నొంది యేమి చేయుటకును తోచక యచటనుండి బయలుదేరి క్షణములో సముద్రతీరమునకు వచ్చి చూచెను, సేతుబంధము గూడ పూర్తియయ్యెను; ఆ సేతుబంధమును జూచి సంతోషించెను.

శతయోజన విస్తీర్ణం దశయోజన మాయతమ్,
సేతుబంధన మాసీద్వై సర్వతః పరిశోభితమ్. 100

ఆ సేతుబంధము పదియామడల వెడలుపు, నూరామడలు పొడవుగలదిగా నుండి యంతటి శోభాయమానముగా నుండెను.

ఆశ్చర్యరామాయణే యుద్ధకాండే సప్తమస్సర్గ స్సమాప్తః.

ఆశ్చర్యరామాయణమున యుద్ధకాండమున ఏడవ సర్గము సమాప్తము.

****

అష్టమస్సర్గః - అష్టమసర్గ

పశ్చా దేకవిచిత్రసంగతి రభూ ద్గర్వాతిరేకాన్వితో
గత్వా వాక్య మువాచ సేతు మఖిలం కృత్వా నళో రాఘవమ్,
ఏ కేనైవ మయా త్వబధ్యత మహా న్సేతు స్త్వయం వారిధౌ
గచ్ఛంతు ద్రుత మంబుధే స్తు కపయః పారంపరం స్వేచ్ఛయా. 1

పిమ్మట నొక యాశ్చర్యమయిన సంగతి జరిగెను. (అది యేమనగా) నళుడు పైవిధముగ సేతువును బూర్తిచేసి తనమూలకముగా సేతువు తయారయ్యెనని గొప్ప గర్వము మనస్సునందు గలవాడై రామచంద్రమూర్తి యొద్దకేగి యిటుల బలికెను. రామచంద్రా! నే నొక్కడనే సముద్రమున సేతువును బూర్తిఁ జెయగలిగితిని. స్వేచ్ఛగా వానరులిక సముద్రపు టవతల యొడ్డునకుఁ బోవచ్చును.

తద్గర్వం రఘునందనోఽపి నితరాం విజ్ఞాయ గర్వాంకురం
తస్యోన్మూలయితుం చకార మనసా సంకల్ప మేవం తదా,
ఏత ద్గర్వనివారణాయ జలధౌ వేతేన బద్ధోఽధునా
సేతు స్త్వస్తు వియు క్తసంధి రితి తత్సంకల్పమూలా త్తతః

తత్రత్య దృషదాం భిన్నా స్సంధయోఽప్యంబుధేః పునః,
కల్లోలై స్తాశ్శిలా స్సర్వా వ్రజంతీ త స్తత స్తదా. 2-3

రామచంద్రమూర్తి యతని మనస్సులోని గర్వమును దెలిసికొని వెంటనే దానిని బోగొట్టదలచి మనస్సునందిటుల సంకల్పించెను. ఇతని గర్వపరిహారమునకై యితడు సముద్రమునఁ గట్టిన సేతుబంధనమున గల రాళ్ళసంధు లన్నియు విడిపోయి రాళ్ళన్నియుఁ గదలిపోగాక; అని రామచంద్రమూర్తి మనస్సులో నిటుల సంకల్పము గలుగుటతోడనే, ఆ సేతువునందలి రాళ్ళసంధు లన్నియు విడిపోయి సముద్రతరంగములచే రాళ్ళు కదలి యిటునటు కొట్టుకొనిపోవు చుండెను.

నళ మాహ తతో రామో విశ్వకర్మసుతాధునా,
న దృశ్యతే సేతు రయం దృఢసంధి శ్శిలాః పునః.
విభిన్న సంధయోఽబ్ధౌతు కల్లోలై ర్యాంతి దూరతః,
గత్వా సమీకురు క్షిప్ర మిత్యుక్తోఽథ నళ స్త్వరమ్.
గత్వా నిరీక్ష్య తద్భిన్న శిలాసంధీ స్తు ఖిన్నహృత్,
విధాతుం దృఢసంధీ స్తాః కర్తు ముద్యుక్తవా న్ద్రుతమ్.
పరంతు తత్రయత్నస్తు విఫలో ఽభూ త్తతో నళః,
గతగర్వో రఘూత్తంస మవాప్యేదం వచోఽబ్రవీత్.
కృతేఽపి బహుధా యత్నే న శిలా దృఢసంధయః,
ఇతి తద్వచనం శ్రుత్వా రామః ప్రోవాచ తన్నళమ్.
రామేతి ద్వేఽక్ష రే శీఘ్రం సంలిఖ్య శిలయోర్ద్వయోః,
భవా న్సంస్థాపయే త్తత్ర దృఢసంధి ర్భవిష్యతి. 4-9

పిదప రామచంద్రమూర్తి నళునితో నిటులఁ బలికెను. ఓ నళుడా!యీ సేతువు పూర్తియయినట్లు చెప్పుచుంటివి కాని నీవు కట్టిన సేతువు బ్రద్ద లగుచున్నట్లు కన్పడుచున్నది. రాయి రాయి సందులు బాగుగఁ గలిసికొకపోవుట చేతను రాళ్ళన్నియుఁ గదలి సముద్రతరంగములచే నిటునటు దూరముగ కొట్టుకొని పోవుచున్నట్లు గన్పడుచున్నది. చూడుమని పలకగా, ఆ మాట విని గుండె బ్రద్దలై నళుడు తిరిగి వెళ్ళి సేతువును జూడగా, రాళ్ళసంధులు చీలి రాళ్ళు తరంగ వేగముచే నిటునటు గదలుచుండ నారాళ్లసంధుల నతుకుటకై నళుడు తీవ్రముగఁ బ్రయత్నించెను. కాని యతని ప్రయత్న మంతయు విఫలము కాగా, చేయునది లేక గర్వమంతయు దొలగి రామచంద్రమూర్తిని సమీపించి యిటులఁ బలికెను. రామచంద్రా! నే నెన్నివిధములఁబ్రయత్నించినను లాభము లేకపోయెను. రాయిరాయి సందులు అతుకుటలేదు. ఇది యాశ్చర్యముగ నున్నదని పలుకగా రామచంద్రమూర్తి యిటులఁ జెప్పెను. నళుడా! రెండురాళ్లు కలిసికొనవలయుననిన, రామా అను రెండక్షరములు రెండురాళ్ళపై వ్రాసి కలిపినచో నవి యతుకుకొనును.

ఇత్యుక్తో గతగర్వ స్స న్నళో గత్వా తథా పునః,
చకార దృఢసంధిశ్చ దృషదోస్తుద్వయో రభూత్,
ఏవం సర్వత్ర కృతవా న్సర్వత్రాభూ త్తథైవ తత్. 10 ½

ఇట్లు చేయుమని చెప్పగా వెంటనే నళుడు వెళ్ళి రాళ్లమీదను రామ అను రెండక్షరములు వ్రాసి యతికించుటతోడనే యతుక్కొని పోవుచుండెను. ఈ ప్రకారము విడిపోయిన రాళ్లమీద నన్నిటను నిటుల వ్రాసి యతికించెను. సేతువు గట్టిగా నుండెను.

పంచభి ర్దివసై స్సేతుం బబంధ శతయోజనమ్,
చకార ప్రథమేనాహ్నా యోజనాని చతుర్దశ,
ద్వితీయే దివసే చక్రే యోజనానాం తు వింశతిః,
తృతీయే దివసే చాపి యోజనా న్యేకవింశతిః.
ద్వావింశతి శ్చతుర్థేఽహ్ని పంచమే దివసే నళః,
యోజనానాం త్రయో వింశ చ్చకార మతిమాం స్తదా,
**ఫాల్గుణే బహుళే పక్షే త్వష్టమ్యాం పూర్తి మాప సః. 11-14

నళుడు నూరామడ పొడవు పదియామడ వెడల్పు గల సేతువు నంతను అయిదు దినములలో గట్టెను. మొదటి దినమున పదునాలుగామడ సేతువు కట్టెను. రెండవదినమున నిరువది యామడల దూరము సేతువుకట్టెను. మూడవదినమున నిరువది రెండామడల దూరము సేతువు కట్టెను. అయిదవదినమున నిరువది మూడామడల సేతువుకట్టెను. ఈ సేతువు ఫాల్గుణ బహుళ అష్టమితో బూర్తి యయ్యెను.

ఏతస్మి న్సమయే తత్ర సరటా కాచి దాగతా,
శ్రీరామదర్శనేనైవ పూర్వస్మృతి ముపాగతా.

**ఫాల్గుణ ఇతి. అత్రేద మవధేయం. ఫాల్గుణ బహుళ ప్రతిపద్దివసే శ్రీరామచంద్ర స్సమస్త వానరసహితోఽంబునిధే స్తీరం ప్రవివేశ. తస్మిన్నేవ దినే విభీషణా యాభయప్రదానం తద్దిన మారభ్య తృతీయాతిథ్యంతం త్రిషుదివసేషు దర్భశయనం. చతుర్థీమారభ్య త్వష్టమీపర్యంతం పంచసు దినేషు సేతుబంధః తస్మిన్నేవ దినే సువేలారోహణం చేతి వేద్యమ్.

**ఈ సేతువు ఫాల్గుణ బహుళఅష్టమితో బూర్తియయ్యె ననుటలో నీ విషయము గ్గమనింపదగినది. ఫాల్గుణ బహుళ పాడ్యమీదినమున రామచంద్రమూర్తి సర్వవానరసమేతుడై సముద్రతీరమునకు వచ్చి ప్రవేశించెను. ఆ దినముననే విభీషణున కభయ ప్రదానము నొసంగెను. ఆ పాడ్యమి మొదలు తదియ పర్యంతము మూడు దినములు రామచంద్రమూర్తి దర్భశాయియై సముద్రుని శరణుచొచ్చెను. చవితి మొదలు అష్టమి పర్యంతము అయిదు దినములు నళుడు సేతువును నిర్మించెను. అష్టమిదినముననే వీరలు సేతువు దాటి సువేలాద్రి పర్వతమునం బ్రవేశించిరి- యని తెలిసికొనదగినది.

విముక్త పాపపుంజా సా తత్సేవాం కర్తుమానసా,
యథాశక్తి తతో గత్వా లుఠంతీ సైకతే ద్రుతమ్.
సమేత్య సేతుబంధేఽస్మి న్ముంచంతీ సికతాం పునః,
గత్వా తత్ర లుఠంతీ సా పునరాగత్య తత్ర తు,
విసృజ్య సైకతం త్వేవం కరోతి స్మ ముదాన్వితా. 15-17½

ఈ సమయమున నచటకు నొక యుడుత వచ్చి రామదర్శన మగుటచేతఁ బూర్వస్మృతి గలదయి పాపవిముక్తురాలయి యెవ్విధముగ నైనను దాను గూడ యథాశక్తిగ రామసేవచేయు మనస్సు గలదై యిసుకలో బొర్లాడుచు సేతువు యొక్క మార్గమున, తన శరీరమునందంటుకొనిన యాయిసుకను దులుపుచుఁ ధిరిగి యిసుకలోకి బోవుచు దానిలో బొర్లాడి తిరిగి సేతుమార్గములో నా యిసుకను దులుపుచు నీ విధముగఁ జేయుచుండెను.

రామచంద్రస్య పదయో రధః పాషాణ వేధనం
యథా నభవితా నూనం తథా కర్తుమనా స్తదా
సరటా స్థవిరా సాపి తథా కుర్వం త్యభూద్ధ్రువమ్ 18-19

ఇట్లు చేయుటలో ద్దాని యభిప్రాయమేమనగా, శ్రీ రామచంద్ర మూర్తియొక్క పాదముల క్రింద రాళ్ళు మొదలగునవి గుచ్చుకోకుండగ మెత్తగా నుండుటకై యిసుకను దీసికొనివచ్చి యచ్చట యథా శక్తిగఁ బోయుచుండెనని తెలియదగినది.

ఏతస్మి న్సమయే సర్వే వానరాః కోటిశః పునః,
నిర్గత్య సేతుమార్గేణ వ్రజంతిస్మ క్రమా ద్భృశమ్.
సరటాచేష్టితం దృష్ట్వా రాఘవోఽపి తదాశయమ్,
విజ్ఞాయ పాదచా ర్యేవ సైకతే కల్పితే తయా.
వ్రజ న్నాత్మ పదద్వంద్వ సమీపం త్వాగతాం చ తామ్,
పరిగృహ్యాత్మ హస్తేన నిక్షిప్యాత్మాంగులీ నథ.
కృపయా పశ్యతి స్మాఽథో రాఘవస్స్పృశత స్తు సా,
**సద్యశ్శాపవిముక్తా సా దివం వవ్రాజ తత్క్షణే.

**శాపవిముక్తేతి---పురా కేయం సరటా? కోవా కిమర్థ మస్యా శ్శాపం దత్తవా నిత్యత్రేయం పౌరాణికీ గాథాఽనుసంధేయా---పురా కశ్చన బాడబసుతో వారణాసీం గత స్సకలశాస్త్రాణి సంపఠ్య పున స్స్వదేశ మాగత స్తత్ర తత్ర సభాసు వాదోపవాదైః ప్రతిపక్షా న్నిర్జిత్య సర్వత్ర సర్వైరపి సంశ్లాఘితో నివసతిస్మ. ఏతాదృశ గుణవత్పుత్రవా న్భవా నతీవ ధన్య ఇత్యాత్మానం చ పరేషు సంశ్లాఘయత్సు తత్పితా మమాత్మజోఽయ మనభిజ్ఞ స్తతోఽయం బహుధా భవద్భి

అద్యాపి సరటా దేహే దృశ్యం తేఽంగులి ముద్రికాః,
లోకేఽపి ప్రథమా నాభూత్సరటాభక్తి రిత్యలమ్. 20-24

*ఈ సమయమున వానరు లందఱును కోట్లకొలది బయలుదేరి సేతుమార్గమున సముద్రపు టవతలి యొడ్డునకుఁ గ్రమముగఁబోవుచుండిరి. ఈ యుడుతయొక్క చేష్టను రామచంద్రమూర్తి కనిపెట్టి దానియభిప్రాయమును

స్తోత్రతు మనర్హ ఇతి తైస్సహ వదతిస్మ. ఏవం పిత్రా కథనస్య కారణం పుత్ర స్తుతౌ తదాయుః క్షయ ఇతి శాస్త్రానుసరణ మేవ. న తు తస్మి న్విద్వేషః, తదవిజ్ఞాయ విప్రసుత స్స్వజనకే విద్వేషవా న్యేనకేనాపివా విధానే నాత్మపితృ హనన మంతరా స్వస్యయశో న సంభవే దితి మత్వా కస్మింశ్చి ద్దినే గృహాభ్యంతరే పితరం ప్రచ్ఛన్నతయా లగుడేన తాడయామాస. పుత్రకృత మేవేద మితి విజ్ఞాయ"వ్యాఘ్రో భవే ద్భవా"నితి త మాత్మజం శశాప, తతశ్శాపవశా త్కస్మింశ్చి ద్విపినే వ్యాఘ్రో భూత్వా తత్ర సంచరతి స్మ. ఏవం స్థితే కార్యవశా త్తత్పితా బాడబో మార్గవశా త్తద్విపినమార్గేణైవ గచ్ఛతిస్మ. తత్ర వ్యాఘ్రరూపీ పుత్ర ఏవ పితరం బాడబం నిహంతు ముద్యతోఽభూత్. తదా బాడబో విజ్ఞాయాత్రాపి హింసామేవ భవా న్కరోతి వేత్యుదీర్య పరేషా మబాధికా సరటా భవ త్విత్యుదీరయామాస. తత స్తేన శాపవిముక్తిం ప్రార్థిత స్సోఽప్యేవ మనుజగ్రాహ. యదా తే రామహ స్తస్పర్శ స్సంభవే త్తదా శాపవిముక్త స్సుగతిం భవా న్ప్రాప్స్యతీతి. తత ఏవ యథాశక్తి రామసాహాయ్యం కృతవతీయం సరటా రామానుగ్రహ పాత్రభూతా తత్పాణి సంస్పృష్టా శాపవిముక్తా దివంగతాభూ దితికథానుసంధేయా.

*శాపవిముక్తినొంది--పూర్వమీ యుడుత యెవ్వరు?ఎవడీ యుడుతవుగా నగుమని శాపమిచ్చె?నను విషయమున ఈ పురాణగాథ యనుసంధేయము. పూర్వము నందొక బ్రాహ్మణపుత్త్రుడు కాశీకి వెళ్ళి సకలశాస్త్రముల నభ్యసించి గొప్పపండితుడయి స్వదేశమునకుఁ దిరిగివచ్చి యచ్చటచ్చట సభాస్థలముల కేగి వాదోపవాదములచేఁ బ్రతిపక్షులను జయించుచు నన్నిచోట్లయందు నందఱిచే నింతవాడు లేడని కొనియాడబడుచుండెను. ఇదియునుంగాక యిట్టి గుణవంతుడగు పుత్త్రుడు నీకు లభించుటచే నీ వెంతధన్యాత్ముడవని యాబాలకునితండ్రిని గూడ నితరులు గొనియాడుచుండ నా బ్రాహ్మణుడు "మాపిల్లవాని కేమియురాదు. మీరింతగా వానిని గొనియాడ వలదని"యందఱితో బ్రాహ్మణుడు చెప్పుచుండెడివాడు. తండ్రి యిట్లు చెప్పుటకుఁగారణము కుమారుని స్తుతింపఁగూడదను శాస్త్రానుసరణమే కాని కుమారుని యందలి ద్వేషము కాదు. ఈ సంగతి కుమారుడు తెలిసికొనలేక తండ్రినిఁ జంపితేకాని తనకు దేశములోఁగీర్తిరానేరదనియు, దన కీర్తికి తండ్రి భంగకరు డనియు, దలంచి యొక దినమున తండ్రి బయటనుండి లోపలకు వచ్చుతరి దుడ్డుకఱ్ఱను ప్రచ్ఛన్నుడుగా నుండి తండ్రిమీద విసిరివేయగా ఆదెబ్బతో తండ్రి కొంతవడి మూర్ఛిల్లి పిదప లేచి "దుష్టమృగముగ నీవు జన్మించెదవు గాక"యని కుమారుని శపించెను. పిదప పితృశాపముచే నతడు వ్యాఘ్రమై యొక వనమునందుఁ గ్రుమ్మరుచుండెను. ఇట్లుండ నొకదినమున నతని తండ్రి యయిన బ్రాహ్మణుడు .గ్రామాంతరమునకు బోవుచు నాయరణ్య ప్రదేశముననే పోవుచుండ వ్యాఘ్రరూపముగా నున్న పుత్త్రుడు తండ్రియగు బ్రాహ్మణునిఁ జంపనుద్యమింపగా బ్రాహ్మణుడు తెలిసికొని "యిచ్చట గూడ హిం సే చేయుచుంటివా"యని పలికి యెవ్వరిని బాధింపకుండ నుండు నుడుతవుఁగా నీవు జన్మింపుమని పలుకగా పూర్వస్మృతి కలిగి వ్యాఘ్రరూపముతో నున్న యాపుత్త్రకుడు శాపవిముక్తి ననుగ్రహింపుమని తండ్రినిఁబ్రార్థింపగా బ్రాహ్మణు డనుగ్రహించి శ్రీరాముని హస్తస్పర్శము గలుగుటతోడనే నీకు శాపవిముక్తి గలిగి సద్గతిని బొందెదవని యనుగ్రహించెను. అందుచే నిపుడు రామహస్తస్పర్శ కలుగుటచే శాపవిముక్తి నొంది సద్గతిని బొందెనని తెలియదగును.

గూడఁ దెలిసికొనినవాడై కొంతదూరము పాదచారియై తాను గూడ సేతువుమీదను నుడుత యేర్పరచిన యిసుక మార్గమున నడచుచుండగా ఆ యుడుత తన పాదముల సమీపమునకుఁ దిరిగి రాగా, దానియుందుఁ గృపగలవాడై యాయుడుతను దనచేతిలోనికిఁదీసికొని దాని శరీరముపై తన చేతి వ్రేళ్ళనుంచి దానిని నిమురుచుఁ జూచుచుండగనే, ఆ యుడుత శాపవిముక్తి నొంది వెంటనే స్వర్గమున కేగెను. ఇప్పటికిని ఉడుతల వీపుమీదను వ్రేళ్ళ యొక్క ముద్రలు కన్పడుచుండుట కిదియే కారణ మనియు, ఉడుత భక్తియని లోకమునఁబ్రసిద్ధి కలుగుటకు దాని భక్తియే కారణ మనియు గ్రహింపదగినది.

పశ్చా న్మారుతీవాలినందన భుజారూఢౌ క్రమా ద్రాఘవౌ
సుగ్రీవాది సమస్త వానరయుతౌ తీర్త్వా చ సేతుం క్రమాత్,
రక్షోధీశపురాంతిక స్థిత సువేలాద్రేస్సమీపం గతౌ
రామస్యాక్షి తదాఽస్ఫుర చ్ఛుభకరం వామేతరత్తస్య వై. 25

అనంతరము శ్రీరామచంద్రమూర్తి హనుమంతుని భుజముమీదను, లక్ష్మణు డంగదుని భుజముమీదను, గూర్చుండి సుగ్రీవాది సమస్త వానరసైన్యములతో క్రమముగ సేతువును దాటి లంకకు సమీపము నందున్న సువేలపర్వత సమీపమునకుఁ జేరిరి. ఆ సమయమున రామచంద్రమూర్తి యొక్క కుడిక న్నాకస్మికముగ శుభసూచకముగ నదరెను.

శ్రీరాఘవో ఽనుజ మువాచ తతః ప్రహృష్టః
పస్పంద దక్షిణ మిదం నయనం ముహు ర్మే,
నూనం భవే ద్విజయ ఏవ మమానుజాత్ర
గత్వా ప్రవేశయ చమూం ఫలమూలదేశే. 26

అప్పుడు రామచంద్రమూర్తి లక్ష్మణునితో నిటులఁ బలికెను. లక్ష్మణా!నా కుడికన్ను మాటి మాటి కదురుచుండెను. నిశ్చయముగ నాకు విజయ మిచ్చుట గలుగును. నీవు వెళ్ళి కందమూల ఫలాదులు, నీరు గల ప్రదేశమును జూచి యచట మన సైన్యమునంతను వ్యూహముగా నుండునట్లు ప్రవేశపెట్టుము.

ఇత్యుక్త స్సోఽపి తాం సేనాం జలమూలఫలాన్వితే
వనోపకంఠదేశే తు ప్రావేశ్య చ విభజ్య చ,
గంధమాదన నామానం వామపార్శ్వే స్థితం తథా
సర్వేసేనాపతిం నీలం హృత్స్థానేఽంగద మాస్థితమ్.

ఋషభం దక్షిణే పార్శ్వే తత్సైన్యస్య స్థితం తథా,
సుషేణం జాంబవంతం చ వేగదర్శిన మాత్మవః.
సైన్యేన సహితం గర్భే సంస్థితం సూర్యనందనమ్,
పృష్ఠభాగే స్థితం కృత్వా భ్రాత్రా మధ్యే స్థిత స్స్వయమ్.
ఏవం తత్రాఖిలా సేనా గరుడ వ్యూహ మాశ్రితా,
లంకాపురాంతికే ఽతిష్ఠ న్మోదమానా యుయుత్సయా. 27-31

ఇట్లు రామచంద్రమూర్తి చెప్పుటతోడనే లక్ష్మణుడు సైన్యము నంతను ఫలములు నీరు గల యొక యుద్యానవన ప్రాంతమున విడియున ట్లేర్పరచి సర్వసైన్యమునకు నీలు నధ్యక్షునిగాఁ జేసి యా సైన్యముయొక్క హృదయస్థానములో నంగదు నుండునట్లును, సైన్యమున కెడమభాగమున గంధమాదనుని కుడిభాగమున ఋషభుని, గర్భమున సుషేణుని, జాంబవంతుని, వేగదర్శిని తమతమ సేనలతో నుండునట్లు చేసి సైన్యమునకు వెనుకభాగమున సుగ్రీవు డుండునటుల నేర్పరచి శ్రీరామచంద్రమూర్తి లక్ష్మణునితో గూడఁ దాను మధ్య భాగమున నుండెను.

ఇట్లు సమస్తమైన సేనయు గరుడవ్యూహమున దీరిన లంకాపురమున కనతిదూరములో యుద్ధమును జేయఁ గుతూహలముతో నుండెను.

ఆశ్చర్యరామాయణే యుద్ధకాండే అష్టమ సర్గ స్సమాప్తః

ఆశ్చర్యరామాయణమున యుద్ధకాండమున ఎనిమిదవ సర్గము సమాప్తము

****

నవసస్సర్గః - తొమ్మిదవ సర్గ

శ్రీరామాగమనప్రవృత్తి మసురాధీశస్య జాయా పున
శ్శ్రుత్వాఽత్యంత యాన్వితా పతి మువాచైవం తు మండోదరీ,
నాథ! త్వం మనుషే ధ్రువం రఘుపతిం రాజాత్మజం కంచన
త్యక్త్వా తద్భ్రమ మాశు విద్ధి త మిమం రామం జగద్రక్షకమ్. 1

రామచంద్రమూర్తి వానరసైన్యముతో గూడ సముద్రము దాటి వచ్చిన వార్తను మండోదరి విని, మిక్కిలి భయపడినదై, తన భర్తయగు రావణునితో నిటులఁ బలికెను. నాథా! రామచంద్రమూర్తిని నీవు సామాన్యుడయిన యొక రాజపుత్రునిగాఁ దలంచుచుంటివి. ఆ భ్రమను విడిచి రాముని జగద్రక్షకునిగాఁ దెలిసికొనుము.

సీతాస్వయంవరసభాం గతోభూద్ధి పురా భవాన్,
ఏకవారం గతం తత్ర భవా న్స్మరతు మానసే. 2

నాథా! నీవు పూర్వము సీతా స్వయంవర సభకుఁ బోయియుంటివి. అచ్చట నీకు జరిగిన యవమానమును మనస్సులో నొకమాఱు జ్ఞాపకము తెచ్చుకొనుము.

ధనుర్భంగస్య కరణే సమర్థోఽభూ న్భవా న్కిము,
పృథివ్యాం సంస్థితా స్సర్వే రాజాన శ్చక్రవర్తినః.
పరాక్రమా త్తు తే భీత్యా దాసభూతా ధ్రువం విభో,
తథాఽపి త్వం ధనుర్భంగం కర్తుం శక్తో భవా న్కిము. 3-4

నీవేమైన నచ్చట ధనువు నెక్కుపెట్టగలిగితివా? భూమిపై నున్న రాజులు చక్రవర్తులు నందఱు నీ పరాక్రమమునకు భయపడి దాసులయినమాట వాస్తవమేకాని నీవేమైనను శివధనుస్సు నెక్కుపెట్టుటకు సమర్థుడ వైతివా?

తద్ధనుస్స్పర్శమాత్రేణ రాఘవస్య స్వయం తదా,
ద్విధా భగ్న మితి త్వంతు జ్ఞాతవా నపి రాఘవమ్,
మనుషేఽల్పనరం త్వస్మా దాశ్చర్యం కిము విద్యతే. 5 ½

నీకుఁగూడ నెక్కుపెట్టుటకు సాధ్యము కాని యా శివధనుస్సును రామచంద్రమూర్తి స్పృశించినంతనే రెండు తునక లయ్యె ననెడి సంగతిని దెలిసియుండియు నీవు రాముని సామాన్యమానవ మాత్రునిగాఁదలచుటకంటె వేఱు చిత్రమేమున్నది?

విభో జానకీయం న సామాన్యనారీ
కుదృష్టిం తు తస్యాం త్యజ త్వం నమస్తే,
పరాశక్తి రేవ ధ్రువం జానకీ సా
వినాశాయ సీతా సుజాతా௨సురాణామ్. 6 ½

నాథా!యీ జానకి సామాన్యమానవ స్త్రీ వంటిది కాదు. ఆమెయందు కుత్సితదృష్టిని విడిచిపెట్టుము. నీకు నమస్కారము చేసెదను. ఆమె సాక్షాత్పరాశక్తియై యున్నది. రాక్షసులను నాశనము చేయుటకై యామె పుట్టినది యని తెలిసికొనుము.

అల్పమానవపత్న్యాం చ దుర్మతిం త్వాత్మనో బహిః,
కో௨పి ప్రకాశయే న్నైవ సాక్షా చ్చైతన్యరూపిణః.
రాఘవస్య కళత్రే తే పత్నీ భావోదయాత్పరమ్,
మౌర్ఖ్యం కిమస్తి భువనే విచారే వేత్తి తద్భవాన్. 7-8 ½

నాథా! లోకములో నెట్టి మూర్ఖు డైనను సామాన్యమానవ స్త్రీయందుగూడఁ దనకు గలిగిన దుష్టబుద్ధిని బయటికి వెల్లడింపడే. అట్టిస్థితిలో, సాక్షాచ్చైతన్యస్వరూపుడగు రామచంద్రమూర్తి యొక్క భార్యయందు నీకు వ్యామోహము గలుగుటకంటె మూర్ఖత్వము లేదని విచారించిన నీవు తెలిసికొనగలవు.

త్వయా௨ద్య క్రియమాణాద్వై ప్రయత్నా న్నాశ మంతరా,
ఫల మన్య ద్విభో నాస్తి నిశమ్య వచనం మమ.
నిష్కల్మషేణ మనసా సీతా మానీయ సత్వరమ్,
గత్వా సమర్ప్య రామస్య శరణం తం వ్రజే ద్భవాన్. 9-10½

నాథా! నీవు తలపెట్టిన యీ యుద్యమమువలన సర్వనాశనము తప్ప వేఱుఫలము లేదు. నామాటను నీవు విని నిష్కల్మషమైన మనస్సుతో సీతను వెంటనే తీసుకొనివెళ్ళి రామచంద్రమూర్తికి సమర్పించి శరణు పొందుము.

నాథ! నూనం స రామోఽపి శరణాగతరక్షకః,
విస్మృత్య దోషజాలం తే రక్షిష్యతి న సంశయః.
న చైవం క్రియతే నాథ! భవతా యది సత్వరమ్,
వినాశో భవితా శీఘ్రం సర్వేషాం రక్షసాం చ తే. 11-12½

నాథా! రామచంద్రమూర్తి నిశ్చయముగ శరణాగతరక్షకుఁడు గాన నీ తప్పులను మరచి నిన్ను దప్పక రక్షించును, సందియము లేదు. నేను చెప్పిన విధముగ నీవు చేయని పక్షమున నీవే కాక సర్వరాక్షసులకుఁగూడ వినాశము తప్పదు.

ఇదం శరీరం నహి కేవలం విభో, న భోగవాంఛాపరిపూర్త్యే ఽభూత్,
కిం త్వార్జనాయైవ శరీరమేత, ద్జ్ఞానస్య నూనంభవతి ప్రధానమ్. 13½

నాథా! యీ శరీరము కేవలము భోగములను గోరికలను బూర్తిచేసి కొనుటకై యేర్పడినది కాదు. ఇక నేమనగా, జ్ఞానసంపాదనమునకును, ధర్మమును సంపాదించుకొనుటకును శరీరము ప్రధాన సాధన మయిన దనియెడి సంగతిని మఱువకుడు.

సంపాద్యాపి శరీర మేత దతులం సంసారబంధద్రుమమ్
ఛేత్తుం నాథ! కుఠార మార్జయతి నో సుజ్ఞానరత్నం తు యః,
సంపాద్యాపి చ తుచ్ఛభోగనిరతో నూనం భవే ద్యో భువి
ప్రాయో మూర్ఖతమో న హి ధ్రువ మహో తస్మా త్సుమూర్ఖా త్పరః. 14½

ఇట్టి ధర్మసాధనమైన శరీరమును బొందిగూడ సంసార మను వృక్షమును ఛేదించుటకు సాధనమయిన జ్ఞానమను గొడ్డలి నెవ్వడు సంపాదింపలేడో, ఒక పక్షమున నట్టి జ్ఞానమును సంపాదించియు తుచ్ఛ బోగములయందు లంపటుడై యెవ్వడుండునో, అట్టి మూర్ఖునికంటె బరమమూర్ఖుడు వేఱు లేడని తెలియుము.

ధ్రువ మాత్మకరప్రాప్తరత్నం కాచమణిం తు యః,
మత్వా పాతయితుం దూరే యతతే కిం వదామి తమ్. 15½

నాథా! తనచేతికిఁ జిక్కిన రత్నమును గాజుముక్కనుగాఁ దలచి దూరముగఁ బారవేయువానిని గూర్చి నేనేమి చెప్పుదును? (అనగా సర్వలోకరక్షకు డయిన రామచంద్రమూర్తి నీ సమీపమునకు వచ్చి యున్నను దెలిసికొనలేక యుంటివని భావము).

లోకేఽంధస్య గతౌ తు కస్యచన దుష్కూపస్య మార్గాంతరే
సంప్రాప్తౌ పతనోన్ముఖే వినయనే తత్రాక్షిమాంస్తం పునః,
వక్ష్య త్యేన మథాంధకాఽత్ర పథి దుష్కూపోఽస్తి దూరం వ్రజే
త్యుక్తస్తేన జనోఽంధకోఽపి నితరాం దూరం వ్రజిష్య త్యరమ్. 16½

లోకములో నొక గ్రుడ్డివాడు త్రోవలోఁ బోవుచుండ మార్గమధ్యములోని యొక పాడునూతిలో గన్ను కన్పడక యతడు పడబోవు నంతలో కన్ను గలవాడు గ్రుడ్డివానితో "నాయనా! యిచ్చట పాడునుయ్యి యున్నది. దూరముగా వెళ్లుమని"చెప్పగా నతడు దూరముగ వెళ్లును. (అనగా తప్పుద్రోవ నెవ్వడైనను పోవుచున్నపుడు, ఈ మార్గమున నీవు వెళ్ళవద్దని యెవ్వడైనను దెలిసినవాడు చెప్పినపుడు వినవలయునని భావము.)

నేత్రదృష్టియుతో వాఽపి యస్తు కూపే పతిష్యతి,
నిరీక్ష్య తం హసే ల్లోకే న నివారయితా భవేత్. 17

నాథా! కన్నులుండినవాడు గూడ గ్రుడ్డివానివలె పాడునూతిలోఁ బడబోవునెడల వానిని నెవ్వడు నడ్డగించు వాడుండడు. ఇంతియే కాక వానిని జూచి లోకమంతయు బరిహసించును.

నాథ! త్వం బహువార మేక మబలే బ్రహ్మైవ సత్యం జగ
న్మిథ్యైవేతి తదా తదా మమ పున శ్శ్రుత్యంతసారం భవాన్,
పూర్వం శ్రావితవా నహో త్వ మధునా తద్వాక్సుధా ముత్తమాం
పాతుం నో యతసే కుతోఽనృతపదార్థా నీహసే త్వం కథమ్. 18½

నాథా! నీవు నాతో ననేకపర్యాయములు "బ్రహ్మ యొక్కటే సత్యము. జగత్తు మిథ్య, "యని, యుపనిషత్సారమును జెప్పియుంటివి. అట్టి వాక్యామృతమును నీ వేల గ్రోలుటకుఁ బ్రయత్నింపవు? అనృత జడ పదార్థములను నీ వేల గోరుచుంటివి?

శ్రీరామో జగదీశ్వరోఽవనిసుతా తత్ప త్న్యభూత్సా పున
స్సాక్షా చ్ఛక్తి రనాది రేవ తవ హా నాథాద్య తస్యాం పునః,
పత్నీ భావసముద్భవః కథ మభూ త్తేఽమంగళం స్యా త్తతో
నాశోఽప్యాశు భవేత్తవాశరపతే సర్వంకషో హ్యుద్యమః. 19½

నాథా! రామచంద్రమూర్తి సాక్షాజ్జగదీశ్వరుడు. ఆయన భార్య యయిన సీతాదేవి పరాశక్తియయి యున్నది. అట్టి యామెయందు నీకిట్టి కోరిక యుదయించుట యెంత యమంగళమైన పనియో తలంపుము. ఆయుద్యమమువలన నీకుఁ దప్పక చేటు వాటిల్లగలదు. నీయుద్యమము సర్వనాశకర మైనది.

నాథ! త్వం త్వధునైవ వా రఘుపతౌ త్యక్త్వాఽరిభావం సతీం
సీతా మర్పయ రామచంద్రవిభవే స్వీయాపరాధం పునః,
క్షంతుం ప్రార్థయ తం సచాశ్రితజనప్రీత శ్శరణ్యో హ్యభూ
త్తస్మాత్తేఽభయదాన మాశు వితరే ద్రక్షిష్యతి త్వాం ధ్రువమ్. 20½

నాథా! నీవిప్పుడైనను రామచంద్రమూర్తియందు విరోధభావమును విడిచి సీతను దీసికొనిపోయి యాయనకు సమర్పింపుము. ఇంత మాత్రముతో జాలదు. నాతప్పును మన్నింపుమని కూడఁ బ్రార్థింపుము. ఆ రామచంద్రమూర్తి యాశ్రితులయందు బ్రేమ గలవాడును శరణాగత రక్షకుడును గాన తప్పక వెంటనే నీ కభయము నిచ్చితీరును. ఇది నిజము.

సంస్మృత్య కార్తవీర్యం తు మానవా నపి మానయ,
స్మృత్వా వాలిభుజౌ నాథ! నావజ్ఞేయాశ్చ వానరాః. 21½

నాథా! కార్తవీర్యార్జునుని జ్ఞప్తిస్మించుకొని మానవజాతినిగూడ గౌరవింపవలసి యుండును. మరియు వాలియొక్క భుజపరాక్రమమును స్మృతికి దెచ్చుకొని వానరులను గూడ నిర్లక్ష్య భావముతో జూడకుము. (అనగా నిదివరకు నీవు నరుడయిన కార్తవీర్యార్జునుని వలనను, వానరుడైన వాలివలనను, పరాభవమును బొందియుంటివి. కాన నరులు వానరులు నా కెంతటివారలని తలంపకుమని భావము)

పులస్త్యవంశసంభూతో భవా న్నిత్యాగ్ని హో త్ర్యభూత్,
ఏతాదృశో భవా నీదృ క్కర్మ కర్తుం న చార్హతి. 22½

నాథా! నీవు పులస్త్య బ్రహ్మవంశములో జన్మించిన వాడవు ఇది యుండగాక నిత్యాగ్నిహోత్రివి ఇటువంటి నీవు జననింద్యమైన ఇట్టి దుష్కర్మము జేయుదగవు

త్వా మహం ప్రార్థయే సీతాం రాఘవాయార్పయ ద్రుతమ్,
కిం చ కారాగృహే బద్ధా న్విముంచ దివిజా నరమ్. 23½

నాథా! నేను చేతులు జోడించి ప్రార్థనా పూర్వకముగ వేడుచున్నాను నీవు సీతను రామచంద్రమూర్తికి సమర్పింపుము ఇంత మాత్రముతో చాలదు. కారాగృహములో బంధించి యుంచిన దేవతలను దేవతా స్త్రీలను గూడ విడిచిపెట్టి వేయుము.

నూనం విభో చిత్త సమున్నతిం తే, జానామి పుత్ర స్సురరా డ్జయాతి,
బాహూద్ధృతాద్రి స్త్వమితి ప్రభో!, తే భ్రాతా జగద్భక్షక ఇత్యభూద్ధీః. 24½

నాథా! నీకొక యహంభావ మున్నది. అది నాకుఁ దెలియును. (అదియేదన) నీకొడుకు (ఇంద్రజిత్తు) దేవేంద్రునిగూడ జయించి చెరసాలలో బంధింప గలిగెననియు, మఱియు నీవు చేతులతో కైలాసపర్వతము నవలీలగా నెత్తగలిగితి వనియు, నీ తమ్ముడైన కుంభకర్ణుడు జగత్తునంతయు భక్షింపగలిగినంత సమర్థత గల వాడనియు (నీ కహంభావ ముండెను)

తథాఽపి రామో బలవా న్సర్వేభ్యోఽపి న సంశయః,
పరదారావమర్శోఽపి నైహికాముష్మికార్థదః.
సంత స్త్విహ విగర్హంతే ఫలం నాస్తి పరత్ర చ,
అజీర్ణరోగిణా మాషచక్రాణీవ పరస్త్రియః,
న హి జీర్ణయితుం శక్యా భవంతి దనుజేశ్వర!. 25-27

మీరెంత బలవంతు లయినను మీ యందఱికంటెను గూడ రామచంద్రమూర్తియే బలవంతుడు. సందియము లేదు, ఇదియునుంగాక పరదారావమర్శము ఐహికాముష్మికములకు రెంటికిగూడ దూరమయినది. (ఎట్లన)పరస్త్రీకాముకుని సత్పురుషు లిహమున నిందించెదరు. పరమునందును ఫలముశూన్యము. నాథా! అజీర్ణరోగము గలవాడు మాషచక్రములను (గారెలను)

జీర్ణము చేసికొనలేనట్లు కాముకుడుగూడ పరస్త్రీలను జీర్ణము చేసికొనలేడు. (ఆ పాప మెప్పటికైనను పండి యాత్మ నాశనమునకు హేతువగునని భావము)

వాచం మే శృణుతా ద్ధ్వవా న్హితకరం నేదం శ్రుతం చే త్త్వయా
నాశ స్స్యాదిహ తే పరత్ర భవితా దండో యమేన ధ్రువమ్,
భో ప్రాణేశ్వర! రాఘవః ప్రతిజనేఽంతర్యామిరూపీ స్థితో
నైవం వేత్తి జనస్తు యో భువి యమ స్తం పాతయే ద్రౌరవే. 28

నాథా! నీకు హితమును గలుగజేయు మాటలనే నేను జెప్పితిని. నేను చెప్పినట్లు నీవు వినకపోయినచో నిచ్చట సర్వనాశనమును, పరమునందు యమదండనము తప్పదు. ప్రాణేశ్వరా! రామచంద్రమూర్తి ప్రతిజనునిలోను అంతర్యామిగా నున్నవాడు. ఈ విషయము గుర్తెరుగని వానిని యముడు తన రౌరవాది నరక కూపములో బడవేయును.

సత్యం వచ్మి శృణు త్వ మాశరపతే వాచం తు మేఽద్యాపి వా
నోచే త్కిం కరవా ణ్యహం చ సదనే దందహ్యమానే తదా,
తద్గేహాంతర సంస్థితావనకృతే తద్బంధుమిత్రాదయో
యత్నాత్త్వం స్వగృహాంతరా ద్బహిరరం త్వేహీతి వక్ష్యంతి తే. 29

నాథా! నేను నిజము చెప్పితిని. ఇప్పటికైనను నామాటను నీవు వినుము. నీవు విననిచో నేను జేయునది లేదు. లోకములో నొకని యిల్లు తగులబడుచుండును. ఆ సమయమున నా యింటిలో నున్న వారలను బయటికి దీయుటకు వాని బంధుమిత్రాదులు ప్రయత్నించుదురు. నాయనలారా! ఇంటిలోనుండి తప్పించుకుని బయటపడుడని చెప్పుదురు.

తిరస్కృత్య వచ స్తేషాం నివసే చ్చే ద్గృహాంతరే,
భస్మీభావం వ్రజే దాశు స ఏవ దనుజేశ్వర! 30

అట్లు చెప్పుచున్న బంధుమిత్రాదుల మాటలను బెడచెవిని బెట్టి తగుల బడుచున్న యింటిలోనే యింటివార లుండినచో వారలే భస్మమయి పోవుదురు. ఎవరును చేయునది లేదు.

నాద్యాపి వ్యతివర్తతే ధ్రువ మిదం కార్యం తత స్త్వం ద్రుతం
శ్రీరామస్య సమర్పయాఽవనిసుతాం త్యక్త్వా భిమానం విభో!
ఇత్యుక్తో దశకంధరోఽతికుపిత స్తా మాహ మండోదరీం
ధిక్త్వాం గచ్ఛ బహి స్త్వదీయవచసా కిం మేఽపసర్ప ద్రుతమ్. 31½

నాథా!యిప్పటికి గూడ కార్యము మిగిలిపోలేదు. అందువలన వెంటనే యిప్పుడైనను సీతాదేవిని రామచంద్రమూర్తికి సమర్పింపుము. అభిమానము నుంచు కొనకుము - అని యిట్లు మండోదరి హితబోధ చేయుచుండ రావణుడతి క్రుద్ధుడై మండోదరితో నిటులఁ బలికెను. ఛీ నీవిచ్చట నుండక బయటికిఁ బొమ్ము. నీ మాటలతో నాకుఁ బనిలేదు. దూరముగా వెంటనే తొలగిపొమ్ము. (అని రావణుఁడు ధిక్కరించెను.)

ఇతి సంతర్జితా తేన సాఽపి మండోదరీ తతః,
భయకంపితగాత్రాఽగా దంతఃపుర మరం పునః,
రావణోఽపి పరం కార్యం చింతయం స్తత్ర సంస్థితః. 31-32

ఇట్లు రావణునిచే భయపెట్టబడి మండోదరి భయముచే శరీర మంతయు వణకుచుండ నంతఃపురమునకు వెడలి పోయెను. రావణుడును పిదప కర్తవ్యము నాలోచించుచు నచ్చటనే యుండెను.

ఆశ్చర్య రామాయణే యుద్ధకాండే నవమ స్సర్గ స్సమాప్తః
ఆశ్చర్యరామాయణమున యుద్ధకాండమున తొమ్మిదవ సర్గము సమాప్తము.

****

దశమ స్సర్గః - పదియవసర్గ

పులస్త్య ప్రేషితః కశ్చి త్తదంతేవాస్యథాగతః,
దశానన మిదం వాక్యమువాచాంజలిపూర్వకమ్. 1

పిమ్మట పులస్త్య బ్రహ్మ తనశిష్యునిచే రావణునకు సందేశ మంప గోరిక గలిగి శిష్యుని బంపగా నతడు వచ్చి చేతులు జోడించి రావణునితో నిటులఁ బలికెను. (పులస్త్య బ్రహ్మ రావణుని తండ్రితండ్రియని తెలియదగినది.)

గురుర్మమ పులస్త్యస్తే దనుజాధిప! కంచన,
సందేశం ప్రేషయామాస వదేయం శృణుతా ద్భవాన్. 2

ఓ రావణా! నాగురువగు పులస్త్యుడు నీకొక సందేశమును నా ద్వారా పంపెను. దానిని జెప్పెదను వినుము.

భూతిం కామయమానై స్తు ద్రష్టవ్యా న హి సర్వదా,
చతుర్థ్యాం చంద్రరేఖేవ పరనారీ దశానన! 3

రావణా! సంపదను గోరువారలు వినాయక చవితి రోజున చంద్రుని వలెఁ బరస్త్రీని కామపూర్వకముగఁ జూడగూడదు.

శ్రీమచ్ఛంకర దివ్యమూర్ధవిలసద్గంగా తరంగావళి
క్రీడోల్లంఘన కృత్త్వదీయ యశసా సంక్షాళితా వై దిశః,
సోఽపి త్వం రఘురామపట్టమహిషీ సంబద్ధరాగోఽసి కిం
హా పౌలస్త్యకళంకభూత! మహిజాం శీఘ్రం విముంచాద్య వా. 4

రావణా! శంకరుని శిరస్సునందలి గంగయొక్క తరంగముల విలాసమును ధిక్కరించిన యే నీకీర్తిచే దిగంతములు సైతము క్షాళన చేయబడినవో (అనగా గంగాతరంగములవలె తెల్లనైన యే నీకీర్తి దిక్కు లన్నియు వ్యాపించెనో) అట్టి నీవు రాముని పట్టమహిషియగు సీతయందు బద్ధానురాగుడవగుటఁ జూడ మహాకష్టముగానునున్నది. పులస్త్య వంశమునకు. నీవు కళంకము తెచ్చుచున్నావు. కావున నీ విపుడైనను సీతను రామునకు బంపివేయుము. (ఇవ్విధముగా నీకు జెప్పుమని మా గురువు చెప్పుమనెనని పులస్త్య శిష్యుడు రావణునకుఁ జెప్పెను.)

నిశమ్య వచనం తస్య ప్రాహైవం తం దశాననః,
మయా పులస్త్యసందేశ శ్రుతో గచ్ఛ యథాగతమ్,
వద స్వర్గజితో మే౽పి ధర్మేణ కిమితి ద్రుతమ్,
ఇత్యుక్తో౽గా ద్ద్రుతం సో౽పి తత్సమీపం యథాగతమ్. 5-6

పులస్త్య శిష్యుడు చెప్పిన మాటలను రావణుడు విని యతనితో నిటులఁ బలికెను. ఓ శిష్యుడా! మీ గురువు నీ ద్వారా పంపిన సందేశమును వింటిని. నీవు వచ్చిన త్రోవనే వెంటనే పొమ్ము. మీ గురువుతో నీ క్రిందివిధముగ నేను జెప్పితినని చెప్పుము. స్వర్గమును జయించిన నా కీ ధర్మముతోఁ బనిలేదని (నేను జెప్పితినని చెప్పుము) ఇట్లు చెప్పగాఁ జేయునది లేక యా పులస్త్య శిష్యుడు వచ్చిన త్రోవనే వెళ్ళిపోయెను.

పశ్చాన్మాలీ సుమాలీ చ మాల్యవా న్మాతృబంధవః,
మాతామహో దశాస్యస్య సంమంత్ర్యతు పరస్పరమ్,
దశాననం బోధయితుం సమేత్యైవ మథా౽బ్రువన్. 7½

పిమ్మట రావణాసురుని తల్లితండ్రియగు మాల్యవంతుడు, అతని సహోదరులగు మాలియు, సుమాలియును, (మాతృబంధువులు) కలసి పరస్పరము నాలోచించి రావణునకు హితబోధ చేయుటకై యచటికి వచ్చి యిటులఁ బలికిరి.

పశ్యేమం జనకాత్మజాపతి రయం సేనాన్వితో౽ త్రా౽గతో
మూర్ధ్నో వై దశ ధారయన్నపి భవా న్నో పాయసం చింతకః,
దుర్మేధా౽ద్య తు కాలయాపన మలం కుర్వ న్కిమర్థం స్థిత
స్సీతాం దేహి తదీయచాపవిలసద్బాణ ప్రసారా త్పురా. 8½

రావణా! రామచంద్రమూర్తి వానర సేనాసమన్వితుడై మనలంకకు రానే వచ్చెను. నీకు పదితల లున్నను తగిన యుపాయము నాలోచింపవు. ఇప్పుడుకూడ శరపరంపరలు సాగక పూర్వమే సీతను దీసికొనిపోయి రామచంద్రమూర్తికి సమర్పింపుము

ఏకః పురా సూర్యసుతస్య దూత స్సమేత్య లంకామ్,
నిఖిలాం చ దగ్ధ్వా, గత స్తదానీం తవ వీరవర్యైః,
హా కిం కృతం ముంచ తతో మహీజామ్. 9-10

రావణా! నీవు బాగుగ మేము చెప్పెడి విషయమును గమనింపుము. సుగ్రీవుని యనుచరుడగు నొకకోతి యిచటకు వచ్చి లంకనంతను దహింపజేసి వెళ్ళెనుగదా! నీ వీరవర్గ మే మైన నతనిని జేయగలిగినదా? కావున నీవు రామునితో లేనిపోని కయ్యము పెట్టుకొనక వెంటనే సీతను విడిచి పెట్టివేయుము. అందువలన తగవు పోవును.

విరక్తయాఽనయా కిం తే బహ్వ్యో దివ్యాంగనా స్తవ,
సంతి తాభి స్సుఖం భుంక్ష్వ సమాలింగ ముహుస్తు తాః. 11

రావణా! నీకు దివ్యాంగన లనేకలుండగా విరక్తురాలగు(నీయం దనురాగము లేని) యీ సీతతో నీకేమి ప్రయోజనము? నీకంత కామముగా నుండిన నీయం దనురాగము గల దేవతా స్త్రీలతో సుఖ మనుభవింపుము. వారిని మాటిమాటికి నాలింగనము చేసికొనుము.

నిశమ్య వచనం తేషాం రావణః ప్రాహ తా న్పునః,
దండో రాత్రించరా నూనం కోశో మే ధనదః కిల.
జగత్త్రయం మదాయత్తం భావి కిం వదత ధ్రువమ్,
బంధుభావం సమాలోచ్య యుష్మాం స్తూష్ణీం త్యజా మ్యహమ్,
ఇతః పర మసంభాష్య యూయం వ్రజత సత్వరమ్. 11-13½

ఇట్లు చెప్పుచున్న మాతామహుల వాక్యములను విని రావణుడు వారలతో నిటుల(దిరిగి పలికెను. మీరు భయపడవలసిన పనిలేదు, సకల మాయలను గుర్తెరింగిన రక్కసులు నా యాజ్ఞాప్రకారము నడుచువారలయి యున్నారు నాకు ధనమునకా! కొరతలేదు. కుబేరుడే (నవనిధులు గలవాడే) నాకు ధనపుకొట్టుగా నున్నాడు. మూడులోకములు నా యధీనములో నున్నవి. ఇంక కావలసినదేమో చెప్పుడు. మీ రింతగ నన్ను దూలనాడుచు మాట్లాడినను మీరు నాకు మాతృబంధువులని తలంచి మిమ్ములను విడిచి పెట్టితిని. ఇటు పిమ్మట మాట్లాడకుండ తొందరగ నిచటినుండి పోవలయును.

ఏవం తిరస్కృతా స్తేన నిరాశాస్తే యథాగతమ్,
వవ్రజు ర్దనుజాధీశో రథారూఢ స్సభా మగాత్,
రావణోఽపి సభాం గత్వా మంత్రయామాస మంత్రిభిః. 14-15

ఇట్లు రావణునిచే తిరస్కరింపబడి వారలు వచ్చిన త్రోవనే వెడలిపోయిరి. పిదప రావణుడును సభాస్థలమునకు వెడలిపోయెను. సభకు వెళ్ళి కర్తవ్యమును గూర్చి మంత్రులతో నాలోచించుచుండెను.

విరూపాక్ష స్తదోత్థాయ రావణం ప్రాహ సాంజలిః,
దేవాఽస్మి న్సమయే సత్యం యుయుత్సా శత్రుభి స్తవ.
సమీచీనా న భవతి దశానన మహాప్రభో!
తత్కారణ మహం వచ్మి కృపయా శృణుతాద్భవాన్. 16-17

ఈ సమయమున విరూపాక్షుడను మంత్రి సభలో నుండి లేచి, చేతులు జోడించి యిటుల రావణునితోఁబలికెను. రాక్షసరాజా! నిజముగ నిపుడు శత్రువుతో నీవు యుద్ధము చేయబూనుట మంచిది కాదు. దానికిఁ గారణమును జెప్పెదను వినుము.

సీతారక్షాకృతే పూర్వం లక్ష్మణేన కృతాం భవాన్,
రేఖా ముల్లంఘితుం శక్తో నా ఽభూ ద్రామస్తు వారిధిమ్.
వానరానీకసహిత స్సముల్లంఘ్యాఽగతః ఖలు,
త్వత్తోఽప్యతో రామచంద్రో బలవా నితి మే మతిః. 18-19

నీవు సీతను దీసికొని వచ్చుటకు పంచవటికి వెళ్ళినపుడు సీతారక్షణమునకై సీతచుట్టు లక్ష్మణుడు గీసిన గీటునుగూడ దాటలేక పోతివి గదా! నీ శత్రువయిన రాముడు తానే కాక వానరసైన్యముతో గూడ నూరామడ వెడలుపు గల సముద్రమునుగూడ దాటగలిగెనే! కావున మీ యిరువురి తారతమ్యమును విచారించినచో నీకంటె నీ శత్రువగు రామచంద్రమూర్తి మిక్కిలి బలవంతుడని నా యభిప్రాయము.

యావల్లంకాపురీ దగ్ధా నాభూ న్మారుతినా విభో!
యావ ద్రామేణ చాఽంభోధౌ సేతుబంధో న వా కృతః.
తావదేవ త్వయా సీతా సమర్ప్యా రాఘవాయ హి,
అద్యవా జానకీ తస్మై దేయా రక్షోఽధిప! త్వయా. 20-21

రాక్షసరాజా! హనుమంతు డీలంకకు వచ్చి లంకనంతను దగుల బెట్టకపూర్వమే నీవు సీతను బంపివేయవలసినది. అట్లు చేయకపోయినను రాముడు సేతువును గట్టక పూర్వ మయినను సీతను దీసికొనివెళ్ళి రామునకు సమర్పించియుండిన బాగుగ నుండెడిది. అట్లును జరుపలేదు. గతమునుగూర్చి విచారించిన లాభము లేదు. ఇప్పుడైనను సీతను దీసికొనిపోయి నీవు రామచంద్రమూర్తికి సమర్పించుట మంచిపని యని నా యభిప్రాయము.

యదా సీతా ప్రవిష్టాఽత్ర తదాద్యస్మి న్పురే ధ్రువమ్,
నిమిత్తా న్యతిఘోరాణి దృశ్యంతే దనుజాధిప!
ఖరాః స్తనితనిర్ఘోషా వర్షంత్యబ్దాశ్చ శోణితమ్,
ప్రచలంతి చ ఛిద్యంతి దేవలింగాని చ ప్రభో.
గోషూద్భవంతి చ ఖరాః పన్నగా నకులైః స్సహ,
యుధ్యంతి చైవ మాదీని దృశ్యంతే బహుధా విభో. 22-24

రాక్షసరాజా! సీత లంకలోఁ బ్రవేశించినది మొదలుకొని యిచ్చట దుశ్శకునములు మెండుగ గోచరించుచున్నవి. వానిని జెప్పెదను వినుము - గాడిదలు ఉరుము లురుమునటుల శబ్దించుచున్నవి. మేఘములు రక్తమును వర్షించుచున్నవి. దేవాలయములలోని ప్రతిమలు కదలుచున్నవి. మఱియు, ఆవులకు గాడిదపిల్లలు పుట్టుచున్నవి. ముంగిసలతో సర్పములు కలియబడి యుద్ధము చేయుచున్నవి. ఇట్టి వెన్నియో దుర్నిమిత్తములు కనబడుచున్నవి.

వయం తే మంత్రిణ స్తస్మా ద్వదామో హితమేవ తే,
ఇత్యుక్తో రావణః ప్రాహ విరూపాక్ష మిదం వచః. 25

రాజా! మేము నీమంత్రులము గాన, నీ క్షేమమును గోరవలసిన వారలము గాన, నీకు హితమునే చెప్పుచున్నాము అని చెప్పగా రావణుడు విరూపాక్షునితో నిటులఁ బలికెను.

పూర్వం యస్య తు బాహవో దివిషదా మీశస్య గర్వాపహా
స్సోఽహం వై నరవానరాంస్తు విబలా న్సవీక్ష్య భీతోఽస్మి కిమ్?
మంత్రీస్యాద్విదుషాం మతి ర్భువి యథా కామాతురాణాం రతి
ర్మంత్రీ స్యాచ్చ యథాతథైవ బలినాం మంత్రీ ధ్రువం స్యాదసీః 26

విరూపాక్షా! ఎవ్వని బాహువులు దేవేంద్రుని గర్వమును గూడ నణచినవో, అట్టి నేను సామాన్య మానవులకును, వానరులకును భయపడెదనా? నిజముగ విచారించినచోఁ బండితులకు బుద్ధి మంత్రియై నట్లును, కాముకులకు రతి మంత్రియైనట్లును, బలవంతులగు మాబోట్ల కాయుధమే మంత్రియయి యుండును.

నిశమ్య వచనం తస్య సముత్థాయ మహోదరః
ప్రాంజలిః ప్రణతో భూత్వా ప్రాహైత ద్వచనం తతః. 27

రావణుని మాటలను విని మహోదరుడను మంత్రి సభలో లేచి చేతులు జోడించి నమస్కరించి రావణునితో నిటుల< బలికెను.

విభో ముఖప్రియా వాచ ప్రథమే ప్రీతిదా స్తతః,
పరిణామే భవేయు స్తా శ్రోతు ర్దుఃఖఫలప్రదాః. 28

రాజా! ముఖప్రీతికొఱకై యితరులు చెప్పెడి మాటలు మొదట సంతోషకరములుగా నున్నను తుదకు పరిణామములో దుఃఖహేతువు లగును.

పరం తు మధురా వాణి ప్రియా వా రాజ! తే గృహే,
రక్షావిధౌ సంపదాం తు ప్రమాణం నీతివా గ్భవేత్. 29

రాక్షసేశ్వరా! ప్రియమైన మధుర మయిన మాటలు గృహములో నొప్పుచుండును గాని, సంపదను రక్షించుకొను విషయమున నీతి వాక్కు లుపయోగపడును కాని, తియ్యనిమాట లుపయోగపడవు.

స్తుతి ప్రధానై ర్వచనై స్తు యేషాం, స్వామీ వ్రజేత్కష్ట మహాటవీం తు,
పశ్చాద్విభోరుద్ధరణే సమర్థా, భవంతి కింతే దనుజేశ! నూనమ్. 30

రాజా! ఎవ్వరు స్తుతి ప్రధానములగు మాటలచే రాజును వ్యసనమను నరణ్యమున< బ్రవేశపెట్టెదరో, వారలు తిరిగి తమ స్వామిని (ప్రభువును) ఉద్ధరించుటకు సమర్థులు కాజాలరు. ఇది నిశ్చయము.

మూకితైవ భవే త్స్వామినికటే పరమో గుణః,
మౌఖర్యా త్స్వామిభక్తానా ముచ్యతే వా గియం మయా. 31

ప్రభువుల సమీపమున నతని యనుచరులు మూకీభావమును (మాట్లాడకుండ నుండుటను) వహించి యుండుటయే పరమగుణము, కాని ప్రభుభక్తి పరాయణులుగా నుండువారలు తమ స్వామికి కష్టము గలుగబోవునపు డూరక యుండలేరు గాన నేనుగూడ ప్రభుభక్తుడ నగుటచే నీకు జెప్పుచున్నాను.

ప్రభో నదీ శ్రీః ఖలమిత్రతా చ సుకోమలాంగీ వనితా చ లోకే,
సదా భవేయుస్థ్సిరయౌవనా నో తథా ద్విషాం వై నియతిశ్చ నూనమ్. 32

రాజా! నదియు, లక్ష్మియు, దుర్జన మైత్రియు, సుందరియగు స్త్రీ యొక్క యౌవనము, శత్రువుల నియతియు- నివి యన్నియు లోకములో నస్థిరములని తెలిసికొన వలయును.

అకార్యే౽పి ప్రవిష్టానాం నృపాణాం సంపదః పునః,
శీఘ్రమేవ వినష్టా స్స్యుశ్చిరం ప్రాయో భవంతి నో. 33

అకార్యములో బ్రవేశించిన రాజులయొక్క సంపదలు తొందరలో నష్టమై పోవునుగాని చిరకాల ముండనేరవు.

ఆవాభ్యాం తే విభో! క్షేమం విచార్యేదం తు కథ్యతే,
మైథిలీ దీయతా మాశు నోచే త్స్యా ద్విప దాశు నః,
నిశమ్య వచనం తస్య ప్రాహైవం తం దశాననః. 34½

విరూపాక్షుడును నేనును నీ క్షేమమును జక్కగ విచారించి చెప్పుచుంటిమి. సీతను రామచంద్రమూర్తికిఁ దిరిగి యిచ్చివేయుము. అట్లు నీ విపుడైనను సీతను వదలక పోయినచో నీకే కాక లంకాపురవాసు లందఱకుగూడ చేటు వాటిల్లును. ఇట్లు మహోదరుడు చెప్పగా రావణుడు వానితో నిటులఁ బలికెను.

అలం భియా చ యువయో ర్యస్యా౽గ్రే త్రిదశా అపి,
న తిష్ఠంతి శరా మే౽రం ధ్రువం పాస్యంత్యసూ న్రిపోః. 35½

మహోదరా! విరూపాక్షుడు నీవును భయపడవలసిన పనిలేదు. నాముందు దేవతలు సైతము నిలుచుటకు భయపడియెదరు, నా బాణములు శత్రువుల ప్రాణములను శీఘ్రములోనే బలిగొనును.

మదాజ్ఞా శిరసా శక్రముఖై ర్దేవైశ్చ ధార్యతే,
భక్తి ర్మా శంకరే స్థానం లంకా జన్మా౽న్వయే విధేః.
స్వయం రావణనామా౽హం గుణా స్సర్వే మయి స్థితాః,
పరపక్షాశ్రితం వాక్యం మమ శ్రోత్రగతం న హి.
శాఖామృగాశ్రయం రామం సంత్యక్తం జనకేన చ,
దీనం చ కాననావాసం సమర్థం మనుషే కథమ్.
కించ మాం రక్షసా మీశం త్రిదశానాం భయావహమ్,
కథం మాం మన్యసే హీనం పక్షపాతేన తద్రిపోః. 36-39 ½

మహోదరా! దేవేంద్రుడు మొదలగు వారలే నా యాజ్ఞను శిరసావహించెదరు, భక్తియా నాకు శంకరునియందు. నే నుండెడి స్థానమా లంక, నా జననమా బ్రహ్మవంశమున, నా నామమా రావణుడు, (లోకములను ఏడ్పించువాడను), గుణము లన్నియు నొకచోటనే ప్రోగయి, నాయందున్నవి.

పరపక్షమునా శ్రయించి చెప్పెడి మీ మాటలు నా చెవిని దూరవు. కోతిమూక నా శ్రయించుకొని యున్నవాడును, తండ్రి వెడలగొట్టగా నడవుల పాలయి యున్నవాడును, దిక్కులేనివాడు, నగు నొక సామాన్య మానవు డయిన రాముని సమర్థునిగా నీ వెట్లు దలంచుచుంటివో, తెలియకుండ నున్నది. రాక్షసుల కందఱకు ప్రభువునయి దేవతలకు సయితము భయమును గలుగజేయు నన్ను హీనునిగా తలంచుట జూడ, నీకు శత్రువుమీద పక్షపాత మేదియో యున్నట్లు నేనూహించెదను.

అథ తం రావణం రుష్టం విజ్ఞాయ స మహోదరః,
రావణేనాభ్యనుజ్ఞాతో వ్రీడితో ఽగా న్నికేతనమ్. 40½

పిదప మహోదరుడు రావణునకుఁ దనమీదను కోపము వచ్చినట్లు తెలిసికొని రావణుని యనుజ్ఞ నొంది లజ్జపడుచు నింటికి వెడలి పోయెను.

పశ్చాద్దశాననో ఽమాత్యై ర్మంత్రయిత్వా విశేషతః,
లంకాయాం కారయామాస రక్షా మప్యతులాం ద్రుతమ్.
ప్రహస్తాద్యసుర శ్రేష్ఠాం శ్చతు ర్ద్వారేషు గుప్తయే,
ససైన్యా స్థాపయామాస లంకా రక్షావిధే స్తదా. 41-42½

పిదప రావణుడు సభలోనున్న మంత్రులతో నాలోచించి లంకాపుర రక్షణమునకై తగిన యేర్పాట్లను జేసెను. ప్రహస్తుడు మొదలగు సేనాపతులను నాలుగు ద్వారములయందుఁ దగిన సైన్యములతో లంకా రక్షణమునకై సిద్ధముగ నుండున ట్లేర్పాటు చేసెను.

ఆశ్చర్య రామాయణే యుద్ధకాండే దశమస్సర్గ స్సమాప్తః
ఆశ్చర్య రామాయణమున యుద్ధకాండమున పదియవ సర్గము సమాప్తము.

****

ఏకాదశ స్సర్గః - పదునొకటవ సరము

శ్రుత్వా దుస్తరసాగరం తు కపిభి స్సంతీర్ణ మబ్ధౌ పున
స్సేతో ర్బంధన మస్యపూర్వ మతులం చాఽకర్ణ్య పఙ్క్త్యాననః
ఆహూయాఽథ శుకం చ సారణమపి ద్వౌమంత్రిణౌ ప్రాహ తౌ
శీఘ్రం వానరవాహినీం ప్రతి యువాం గంతుం యతేథా ముభౌ. 1

దుస్తరమైన సముద్రమును సయితము వానరులు దాటినట్లును, సముద్రమున నపూర్వమైన సేతువును గట్టినట్లును, రావణుడు వినియుండుటచే శుక సారణులను మంత్రులను రప్పించి వారలతో నిటుల చెప్పెను. ఓ శుక సారణులారా! మీరలు వానర సైన్యముండిన చోటునకు వెళ్ళుటకుఁ బ్రయత్నింపుడు.

తత్ర వానరవాహిన్యాం ప్రవిశ్యోభావపి ద్రుతమ్,
తత్రత్య వానరానీకే యే చ ముఖ్యాః ప్లవంగమాః.
సుగ్రీవస్య చ రామస్య సచివా స్తత్ర యే స్థితాః,
మహాశూరా శ్చ యే తత్ర కపీనా మంతరే స్థితాః.
అదృష్టౌ కపివాహిన్యాం ప్రవిశ్యోభౌ ద్రుతం గతౌ,
తేషాం బలం చ మానం చ విజ్ఞాయాఽగంతు మర్హథః. 2-4

ఓ శుక సారణులారా! మీర లచ్చటకు వెళ్ళి వానర సైన్యమున బ్రవేశించి వానరులలో నెవ్వరు ముఖ్యులుగా నున్నారో, సుగ్రీవునకు రామునకును మంత్రులుగా నెవ్వరున్నారో, మఱియు వానరులలో మహాశూరు లెవ్వరో వానరుల బలమును, వారల పరిమాణమును యీ సంగతుల నన్నింటిని నెవ్వరికి మీరలు గుర్తింప బడకుండునట్లు కపివేషములతో నచట బ్రవేశించి దెలిసికొని రావలయును.

ఇత్యుక్త్వా రాక్షసౌ సద్యః కపిరూపధరా వుభౌ,
గత్వా సముద్రతీరేషు వనేషూపవనేషు చ.
సంస్థితం వానరబల మసంఖ్యేయం నిరీక్ష్య తౌ,
ప్రవిశ్య కపివాహిన్యాం శనైః ప్రచ్ఛన్నతాం గతౌ,
అమితం వానరబలం సంఖ్యాతుం చాక్షమౌ స్థితౌ. 5-6½

ఇట్లు రావణుడు చెప్పుట తోడనే వారలిరువురును వానర వేషములను ధరించి వెళ్ళి, సముద్ర తీరముల యందును, వనోపవనముల యందును, నివసించి యున్న యసంఖ్యాక మయిన యపారమైన వానర సైన్యమును వారలు చూచి వారల సైన్యములో తాముకూడ కపిరూపములతో బ్రవేశించి ప్రచ్ఛన్నులుగ నుండి యపార మయిన వానరులను లెక్కింప నసమర్థులయి యుండిరి.

ఏతస్మి న్నంతరే తత్ర వీక్ష్య తౌ ద్వౌ విభీషణః,
గృహీత్వా తా వుభౌ నీత్వా ప్రాహ రామ మిదం వచః. 7½

ఈ సమయమున కపివేషములతో నచ్చట నున్న శుక సారణులను విభీషణుడు కనిపెట్టి వారలను బట్టుకొని తీసికొని వెళ్ళి రామచంద్రమూర్తితో నిటుల (బలికెను.

శ్రీరామచంద్ర! కపివేషధరా వమీ ద్వౌ,
లంకాధిపస్య సచివౌ శుకసారణాఖ్యౌ.
చారా విమౌ ప్లవగ వేష ముపాశ్రితౌ ద్వౌ,
ద్రష్టుం ప్లవంగమబలం ధ్రువ మాగతౌ స్తః. 8½

ఓ రామచంద్రా! వానర వేషములను ధరించిన వీర లిరువురును రావణుని మంత్రులగు శుకసారణు లనువారలయి యున్నారు. వీరలు కపి వేషములను ధరించి మన వానరబలము నంతను బరిశీలించి పోవుటకు వచ్చియున్నారు.

పశ్చా త్తౌ వ్యథితౌ కృతాంజలిపుటౌ శ్రీరాఘవం ప్రాహతుః
పఙ్క్త్యాస్య ప్రహితౌ బలం తవ పరిజ్ఞాతుం త్విహావా ముభౌ,
ఆగావాఽత్ర న సంశయో రఘుపతే చారా విమౌ ద్వౌభవా
నావాం రక్షతు తే నమోఽస్తు కృపయా నౌ మోచ యాస్మాద్విభో. 9½

ఇట్లు తమ గుట్టునంతను విభీషణుడు రామచంద్రమూర్తితో చెప్పిన పిదప వారలు తమను జంపుదురని కడు విచార వ్యసనములను బొంది శ్రీరామచంద్రమూర్తితో చేతులు జోడించి యిటుల బలికిరి. "రామచంద్రా! నిశ్చయముగ విభీషణుడు చెప్పినటులనే రావణుడు పంపగా మీ వానర బలమును బరీక్షించుటకు వచ్చిన వారలము. ఇందుకు సందియము లేదు, కాని చారులుగా వచ్చిన మమ్ముల నిరువురను రామచంద్రప్రభూ! రక్షింపుము. నీకు నమస్కారము. ఈ విభీషణుడు మమ్ములను బ్రతుక నీయడు. కావున నితని చేతిలో నుండి మమ్ములను విముక్తులను జేయు"మని ప్రార్థించిరి.

ఇత్యుక్త శ్శుకసారణౌ ప్రతిహస న్నాహో౽థ తౌ రాఘవో
దృష్టం చే న్నిఖిలం బలం వయ మమీ సమ్య గ్యువాభ్యాం పునః,
దృష్టా శ్చే త్సుపరీక్షితా యది కృతం కార్యం యువాభ్యాం విభోః
గంతవ్యం చ యథాగతం న చ భయం మత్తో౽స్తి వాం చారయోః. 10½

ఇట్లు శుకసారణులు తనను ప్రార్థింపగా రామచంద్రమూర్తి మందహాసము చేయుచు నిటుల వారితోఁ బలికెను. శుకసారణులారా! మీర లిచట జూడవలసిన దంతయు జూచిన పక్షమునను మఱియు మమ్ముల నందఱను జక్కగఁ బరీక్షించుట పూర్తియైన పక్షమునను, మీ ప్రభువు చెప్పిన పనియంతయు జక్కబెట్టిన, యెడలను మీరలు వచ్చిన మార్గమున వెళ్ళిపొండు. గూఢచారులగు మీకు నా వలన భయ మేమియు లేదని తలంపుడు.

యద్వా కించి దిహా౽స్త్యదృష్ట మపి చే ద్వాయో౽ర్థథో వీక్షితుం,
కించా౽యం తు విభీషణో౽పి యువయోః కార్త్స్న్యేన సందర్శయేత్.
భేతవ్యం న హి జీవితం ప్రతి విముక్తాస్త్రౌ గృహీతావపి,
ప్రాయో నైవ వధార్హతా ముపగతౌ స్యాతాం హి దూతౌ సదా. 11½

ఓ శుకసారణులారా! ఇచ్చట నింకను జూడదగినది యుండినచో మీరలు చక్కగఁజూచి వెళ్ళవలయును. మీకుఁ దెలియని విషయములను మా విభీషణుడు మీతో గూడ వచ్చి యన్నిటిని మీకుఁ జూపించును. మీ జీవితమును గూర్చి భయపడకుడు. నిరాయుధులుగ నుండు చారులను బట్టుకొనినను జంపబడరని తలంపుడు.

వాచ్యో మే వచసా నిశాచరపతి ర్యానం భవద్భ్యాం పున
స్సీతాం మే హృతవా నభూత్కిల భవాన్యష్ట్వా పురా యద్బలమ్,
త త్సందర్శయ రాక్షసైస్సహ బలం లంకేశ్వర త్వం ద్రుతం
కల్యే శ్వ స్త్వయి భీషణం మమ పునః క్రోధం విమోక్ష్యామ్యహమ్. 12½

మీ ప్రభువయిన రావణునితో నేను జెప్పితినని యిట్లు మీరలు చెప్పవలయును, (ఏమన)ఏబలమును జూచుకొని నీవు సీత నపహరించితివో, ఓ లంకేశ్వరా! ఆ బలమును నీవు చూపింప సమయము వచ్చినది, రేపటిదినము ప్రాతః కాలమున భయంకర మయిన నాక్రోధము నంతను నీ మీదను వదలిపెట్టెదను. (అని రామచంద్రమూర్తి రావణునితో జెప్పుడని శుకసారణులకు జెప్పెను)

ఇత్యుక్త్వా రాక్షసౌ తౌ ద్వౌ జయేతి ప్రతినంద్య తమ్,
ఆగత్య నగరీం సర్వ మూచతూ రావణం ప్రతి. 13½

ఇట్లు చెప్పుటతోడనే యారక్కసు లిరువురును"జయ, విజయీభవ,"అని పలుకుచు రామచంద్రమూర్తిని గొనియాడుచు క్షణమాత్రములో లంకకు వచ్చి రావణునితో నిటులఁ బలికిరి.

రాజం స్త్వత్సహజేన తత్ర నితరా మావాం గృహీతౌ తతో
రామేణాఽమితతేజసా తు కృపయా ముక్తా వభూవాఽధిప!
తత్రత్యే ష్వఖిలేషు పూరుష వరా శ్చత్వార ఏవాఽవస
న్సౌమిత్రి శ్చ విభీషణ శ్చ కపిరా డ్రామశ్చ శత్రు స్తవ. 14½

రాక్షసరాజా! నీవు చెప్పినట్లు మేమిరువురము వానరసైన్యములోఁ బ్రవేశించి వారలను బరీక్షించుచుండగా, నీ తమ్ముడైన విభీషణుడు మమ్ములను బట్టుకొని చంప నుద్యుక్తుడై నంతలో ధర్మాత్ము డయిన యా రామచంద్రమూర్తి కృపతో మమ్ములను విభీషణుని బారినుండి వదలిపెట్టింపగా, ప్రాణములతో దిరిగి యిచటకు రాగలిగితిమి. అచ్చటనున్న వారలందఱిలో పురుషశ్రేష్ఠులు నలువు రుండిరి. 1. రామచంద్రమూర్తి, 2. లక్ష్మణుడు, 3.సుగ్రీవుడు, 4.విభీషణుడు, (అని తెలిసికొనుము.)

చత్వారోఽమితవిక్రమా స్తవ పురీం లంకామిమాం తే ధ్రువం
శక్త్యోన్మూలయితుం క్షమా హి నిఖిలా స్తిష్ఠంతు శాఖామృగాః,
హృష్టా వానరవాహినీ జలనిధే స్తీరే విభో! దక్షిణే
యుద్ధోత్సాహయుతా స్థితాఽల మధునా వైరేణ రామేణ తే. 15½

పైన చెప్పబడిన యానలువురు గూడ నపారమైన బలము గల వారలు. వారలు నలుగురు మాత్రమే నీలంకనంతను సమూలముగ నశింపజేయుటకుఁ జాలుదురు. ఇతరవానరు లందఱు నట్లుండ నిమ్ము. వానరసైన్య మంతయు సముద్ర దక్షిణతీరమున యుద్ధోత్సాహమున సంతోషముతో నుండెను. కావున మనము వారలను జయించుట కష్టము గావున రామునితో నీవు వైరము మానుట మంచిది.

శమం విధాయ రాజం స్త్వం సీతాం రామాయ దేహ్యరం,
నోచే దరం విభో! నూనం సర్వేషాం సంభవే ద్విపత్. 16½

రాక్షసరాజా! నీవు శాంతించి యిప్పుడైనను సీతను దీసికొని వెళ్ళి రామచంద్రమూర్తికి శీఘ్రముగ సమర్పింపుము, అట్లు చేయని యెడల నీకే కాక మా కందఱకుఁగూడ ముప్పు వాటిల్లుట నిశ్చయము.

నిశమ్య వచనం తస్య రావణః ప్రాహ సారణమ్
సర్వలోకభయా ద్వాపి నాహం దాస్యామి జానకీమ్,
భవా నలం పరిత్రస్తో వానరై ర్నిర్జితోఽపి వా
జానక్యాః ప్రతిదానం త్వం మన్యసే సాధు సారణ!. 17-18½

ఆ మాటలు విని రావణుడు సారణునితో నిటుల బలికెను. సారణా! లోకము లన్నియు నేకమయి నన్ను భయపెట్టినను గూడ నేను సీతను దిరిగి యిచ్చుట మాత్రము కల్లయని తెలిసికొనుడు. మీరు వారలను జూచి భయపడియో, లేక వానరులచే జయింప బడిన హేతువుచేతనో సీతను దిరిగి రామున కిచ్చి వేయుట మంచిదని తలంచుచుంటిరని నేను దలచుచుంటిని.

ఇత్యుక్త్వా శుకసారణద్వయయుతో నిర్గత్య సోఽప్యుత్తమం
ప్రాసాదం ద్రుత మాత్మనో రిపుబలం ద్రష్టుం సమారుహ్య వై,
దృష్ట్వా భూమితలం ప్లవంగమబలై స్సంపూర్ణ మాహోఽథ తం
నామ్నా సారణ మాత్మమంత్రిణ మిదం వాక్యం తు రక్షోఽధిపః. 19½

ఇట్లు చెప్పి రావణుడు శుక సారణులను గూడ వెంటనిడుకొని శత్రుసైన్యమును జూచుటకై తన మేడపై నెక్కి సముద్ర తీరభూమి యంతయు వానర సైన్యములతో నిండి యుండుటను జూచి సారణునితో నిటులఁ బలికెను.

కే శూరాస్తు మహబలా స్త్వపి చ కే తేషాం వదే ద్వై భవాం
స్తత్రత్య ప్లవగేషు సారణ! వదే స్త్వం కే ప్రధానా అపి
కేవా తేషు తు యూథపా వద మమేత్యుక్తోఽబ్రవీ త్సారణో
ముఖ్యాజ్ఞోఽథ వనౌకసాంత మవద న్ముఖ్యాంస్తదైవం విభుమ్. **20½**

ఓ సారణుడా! ఆవానర సైన్యములో మహాశూరు లెవ్వరో మరియు వారిలో మహాబల పరాక్రమవంతు లెవ్వరో, ఇంక నచ్చటి వారలలోఁబ్రధాను లెవ్వరో, మఱియు, వారిలో యూథనాయకు లెవ్వరో నాకు జెప్పుమని రావణు డడుగగా సారణుడు ముఖ్యు లయిన వారలను దెలిసినవాడు గాన వారిని జెప్ప నారంభించెను.

ధర్మో నో చలతే చ యత్ర నితరాం యో నాతివర్తేత తం
యో వేదాఽత్మభువోఽస్త్ర మవ్యసదృశం భింద్యాచ్ఛరై ర్వ్యోఽంబరమ్,
యస్మా ద్భీతిమనాపమృత్యురధికం యస్యోత్తమో విక్రమో
యజ్జాయాఽపహృతా త్వయా రఘుపతి స్తే సమ్ముఖే సంస్థితః. 21½

రావణా! ఎవ్వనినుండి ధర్మము చలింపదో. ఎవడు ధర్మము నతిక్రమింపడో, ఎవడు బ్రహ్మాస్త్రమును గూడ నెఱుగునో, ఎవడు తన బాణముచే నాకాశమును గూడ భేదింప గలడో, ఎవ్వనికి మృత్యువు సయితము భయపడునో, ఎవ్వని పరాక్రమము నిరుపమాన మయినదో, ఎవ్వని భార్యను నీవపహరించితివో, ఆ రాముడే నీ కెదురుగ నున్న వాడు.

తద్దక్షిణే పార్శ్వతలే తు యోఽభూ
జంబూనదాభోఽరుణనేత్రయుక్తః
స ఏవ రామస్య సహోదరోఽభూ
త్సౌమిత్రి నామాఽమితవిక్రమశ్చ. 22

ఆ రామునకు కుడిప్రక్కనున్న వాడును, బంగారుకాంతి గలవాడును, ఎఱ్ఱటి కన్నులు గలవాడు నగు నతడు రామునకు సహోదరుడగు లక్ష్మణుడు. అతడు కూడ రామునివలె నమిత బలవంతుడని తెలిసికొనుము.

ఆయోధనేఽతి కుశలో బలవా న్దుర్జయ శ్చ సః,
రామస్య తు బహిఃప్రాణ స్తదర్థే జీవితం త్యజేత్. 23

ఆ లక్ష్మణుడు - యుద్ధము చేయుటలో మిక్కిలి కౌశలము గలవాడు, మిక్కిలి బలవంతుడు. యుద్ధములో నెట్టివారికిని గెల్వరానివాడు. రామునకు బహిఃప్రాణ మయినవాడు. రాముని విషయమై తన జీవితమునుగూడ వదలిపెట్టుటకు సిద్ధముగ నున్నవాడు.

సవ్యపార్శ్వే స్థిత స్తస్య లంకారాజ్యేఽభిషేచితః,
విభీషణోఽనుజ స్తేఽభూ ద్తపూర్వోఽజ్ఞాహి తే విభో! 24½

రాముని కెడమప్రక్క నున్నవాడు రాక్షసరాజుగ లంకాపురమునకు, రామచంద్రునిచే సభిషేకము చేయబడిన, నీ తమ్ముడగు విభీషణుడే. అతడు నీకు విదితమైనవాడే.

మధ్యేస్థితం విద్ధి దశాననప్రభో!, రవే స్తనూజం కపిరాజ్యపాలకం,
హత్వాతు రామ స్తవ మిత్రతాం గతం, శక్రాత్మజం తత్పద మస్య దత్తవాన్. 25½

క్రోతుల నడుమ కొండవలె నున్నవాడు వానరరాజగు సుగ్రీవుడు. రామచంద్రమూర్తి నీకు మిత్రు డయిన వాలిని జంపి యతనిరాజ్యమును సుగ్రీవున కిచ్చెను.

సోఽయం కోటిసహస్ర వానరపతి ర్భ్రాత్రా సమో విక్రమే
యుద్ధోత్సాహయుతోఽస్తి రాక్షసవిభో! సర్వేఽపి శాఖామృగాః,
తస్యాఽజ్ఞాం పరిపాలయంతి నితరాం శ్రీరాఘవార్థే పునః
ప్రాణాం స్త్యక్తు మపి ధ్రువంహి కపయ స్సిద్ధా స్తదీయాఽజ్ఞయా. 26½

రాజా! ఆ సుగ్రీవు డనేకకోట్ల వానరులకు రాజును, అన్నయగు వాలితో సమానమైన పరాక్రమము గలవాడును, నీతో యుద్ధము చేయుట కుత్సాహముతో నున్నవాడునయి యున్నాడు. వానరు లందరు నతని యాజ్ఞను బరిపాలింతురు. రామకార్యమునకై సుగ్రీవాజ్ఞచే నందఱును తమ ప్రాణములను విడుచుటకుఁగూడ సంసిద్ధులయి యున్నారు.

బద్ధ్వా స్వీయకరద్వయం రఘుపతే రగ్రేస్థితం వానరం
శైలాకారతనుం తు విద్ధి నగరీం దగ్ధ్వా గతం మారుతిమ్,
బాల్యేత్వత్తు మియేష భాస్కరమపి భ్రాంత్యా ఫలస్యాధిప!
ప్రాయస్తు త్రిసహస్రయోజనపథం గత్వా క్షణేనాఽంబరే. 27½

రాజా! చేతులు జోడించి రాముని కెదుఱుగఁ బెనుగొండవలె నున్న వాడు నీ లంకను తగులబెట్టి సీతను జూచి వెళ్ళిన హనుమంతుడు. అతడు పుట్టుటతోడనే క్షుద్బాధకు తాళజాలక యేదియో పండని భ్రమపడి క్షణములో మూడువేలామడమల దూరము పైకెగిరి సూర్యుని మ్రింగబోయిన మహాబలశాలి.

తత్సమీపే స్థితం విద్ధి వాలిసూనుం మహాబలమ్,
సోఽయం పిత్రా సమో రాజన్బలే వా విక్రమేఽపివా. 28

రాజా! వానికి సమీపములో నున్నవాడు మహా బలపరాక్రమశాలి యగు వాలిపుత్త్రు డయిన అంగదుడు. అతడుకూడ బలపరాక్రమములలో తండ్రితో సమానుడు.

బలాగ్రే సంస్థితం విద్ధి నీలం నామ చమూపతిమ్,
యస్య నాదేన లంకేయం వేపతే మహతా విభో,
సహస్రయూథపాధ్యక్ష స్సోఽయం హ్యమితవిక్రమః. 30

రాజా! వానరసైన్యమున కంతకును ముందు నిలబడినవాడు నీలుడను సేనానాయకుడు అతడు బొబ్బరించినపుడు మన లంకయంతయు కంపించును. అతడు వేల యూథనాయకుల కధిపతి యయిన సేనాపతియు, మహా బలశాలియునై యున్నాడు.

యో దైవాసురసంయుగే దివిషదా మీశస్య సాహ్యం మహత్
కృత్వా ప్రాప్య వరా న్బహూ న్సురపతే రాయోధనేఽమర్షణః,
యో మృత్యోరపి నోద్విజే దపిచ యో ఋక్షేశ్వరోఽభూద్విభో
వృద్ధం జాంబవదాహ్వయం త మధిప! త్వం విద్ధి ఋక్షేశ్వరమ్. 31½

రాజా! ఎవ్వడు దేవాసుర యుద్ధములో దేవేంద్రునకు గూడ గొప్ప సహాయము చేసి యతనివలన ననేకము లయిన వరములను బొందెనో, మఱియు, యుద్ధములో దుస్సహుడో, ఎవడు మృత్యువునకుగూడ భయపడడో, ఎవడు ఎలుగుబంట్ల కన్నిటికిని రాజో, ఆ ముసలిభల్లూకము జాంబవంతుడను ఋక్షరాజు (ఎలుగుబంట్లకు ప్రభువు.).

తదంతికస్థితా స్సర్వే యూథపా స్తా న్వదా మ్యహమ్,
రాక్షసానా మధీశ! త్వం విజానీహి క్రమేణ తాన్. 31 ½

ఆ జాంబవంతునకు సమీపములో నున్న వారలందఱును యూథనాథులు (ఒక్కొక్క సైన్యమునకు ప్రత్యేకముగ నధిపతులు) రాక్షసరాజా! వారి పేర్లను వినుము.

రంభో యూథపతి ప్రమా ధ్యథ మహావీరో గవాక్ష స్తతో
విక్రాంతః పనసో గజశ్చ గవయో మైందోఽమృతప్రాశకః,
తాదృ గ్ద్వి ద్వివిద స్తత శ్శతబలి ర్వీర స్సుషేణో నళః
సర్వే వానరయూథపా స్తవ పురీం తూత్పాటితుం తే క్షమాః. 33½

రంభుడు వాని తర్వాత నున్నవాడు ప్రమాథియను యూథనాథుడు, పిమ్మటమహా వీరుడగు గవాక్షుడు, వాని పిదప పరాక్రమశాలియగు పనసుడు, పిమ్మట గజుడు. గవయుడు, పిమ్మట అమృతము తాగినట్టి మైంద ద్వివిదులు,

అనంతరము శతబలి, వాని తర్వాత మహావీరుడగు సుషేణుడు, పిదప నళుడు. ఈ పైవారందఱును యూథపతులు. రాజా! పై యూథపతులే నీలంక నంతను బెల్లగించుటకు గూడఁ జాలియున్నారు.

ఇత్యుక్త్వో రావణః క్రుద్ధో ఘూర్ణయన్నయనే౽రుణే,
ప్రాహ తౌ సన్నికర్షా న్మే గచ్ఛతం త్వరితం యువామ్. 34½

ఇట్లు సారణుఁడు చెప్పగా రావణుడు క్రుద్ధుడై కన్ను లెఱ్ఱజేసి త్రిప్పుచు శుకసారణులతో నిటులఁ బలికెను. ఓ శుకసారణులారా! మీరలు శత్రుపక్షము నాశ్రయించి మాట్లాడుచుంటిరి కాన నాదగ్గర నుండి వెడలిపొండని హుంకరించెను.

ఇత్యుక్తౌ రాక్షసౌ సద్యో జయేతి ప్రతినంద్య తమ్,
దూరా దపసృతౌ తూర్ణం తావుభౌ శుకసారణౌ. 35½

ఇట్లు రావణుఁడు భయపెట్టగా, శుకసారణులు "జయ విజయీభవ" అని రాజును గొనియాడి యచ్చోటినుండి దూరముగఁ దొలఁగి పోయిరి.

విద్యుజ్జిహ్వం సమాహూయ మాయావిద మనంతరమ్,
ప్రాహ తం మాయయా౽౽వాం తాం రాఘవస్య ప్రియాం ద్రుతమ్.
మోహయిష్యావహే తస్మా చ్ఛిరో మాయామయం భవాన్,
పరిగృహ్యా౽శు రామస్య సశరం చాప ముత్తమమ్,
నిర్గచ్ఛేతి తదుక్తస్స న్విద్యుజ్జిహ్వ స్తథా౽కరోత్. 36-38

పిమ్మట రావణుఁడు మాయలమారియగు విద్యుజ్జిహ్వుఁడను రక్కసునిఁ బిలచి, వానితో నిటులఁ బలికెను. ఓరీ విద్యుజ్జిహ్వుడా! మన మిర్వురము సీతయొద్దకుఁ బోయి యామెను మాయతో మోహింపజేయవలయును. కాన నీవు మాయామయ మయిన రామశిరస్సును గల్పింపుము. రాముని ధనుర్బాణములను గల్పించి, వానిని జేతపట్టుకొని నా వెంటరమ్ము- అని చెప్పగా, అటులనే మాయామయ మగు రామశిరస్సును ధనుర్బాణములను గల్పించి సిద్ధముగ నుండెను.

ఉభౌ వశోకవనికాం గతౌ దీనాం మహీసుతామ్,
అపశ్యతాం తత స్సీతా ముపసృత్యా౽హ రావణః. 39

పిమ్మట రావణ విద్యుజ్జిహ్వు లిరువురును. బయలుదేరి యశోకవనమున కేగి దీనురాలయిన యా జానకినిఁ జూచిరి. పిమ్మట రావణుడు సీతను సమీపించి యిటులఁ బలికెను.

భద్రేఽనేకవిధం మయా ప్రతిదినం త్వం సాంత్వ్యమానాఽపి యం
సంశ్రిత్యైవ సునిష్ఠురం తు వచనం మాం ప్రత్యవోచః పురా
భర్తా తే నిహతో మయాఽఽహవతలే తస్యోత్తమాంగం మయా
నూనం దర్శయితుం తవాఽత్ర సుభగే చాఽనీత మన్వీక్ష్యతామ్. 40

ఓ జానకీ! నేను బ్రతిదినము నిన్ననేకవిధములుగ బ్రతిమాలి చెప్పితిని. కాని నీ వెవ్వనిమీద నాధారపడి పరుషవాక్యములనుగూడ నన్ను బలికితివో, ఆ నీ భర్తయగు రాముని యుద్ధరంగములో నేను జంపివేసితిని. నీకు నమ్మిక గలుగుటకై యారాముని శిరమును, ధనుర్బాణములను గూడ నిచటకు దెచ్చితిని, చూడుమనెను.

మూర్ఖే! సంత్యజ దుర్మతిం మృతిమతా కిం త్వం కరిష్యస్యహో
సర్వాసాం మమ దేవి పట్టమహిషీ స్త్రీణాం భవ త్వం ద్రుతమ్,
హంతుం మాం సముపాగత స్తవ పతి ర్వారాంనిధే రుత్తరం
తీరం వానర వాహినీపరివృతో భాస్వాం స్తదాఽస్తంగతః. 41

ఓ మూఢురాలా! నీవు దురభిప్రాయము నిప్పుడైనను వదలుము. మృతినొందిన వానితో నింక నీ కేమి ప్రయోజన మున్నది? ఇంకను మృతుడైన వానిమీదబడి యేడ్చుట యాశ్చర్యముగా నున్నది. ఇప్పుడైనను నాయంతః పుర స్త్రీలకందఱికి నీవు పట్ట మహిషివిగా నుండుము. నీ భర్త యెట్లు చచ్చెనో వినుము. వానరసైన్యములతో గూడ నీ భర్త సముద్రపుటవతలి యొడ్డునకు వచ్చెను. అప్పటికి సూర్యాస్తమయ మయ్యెను.

పశ్చా త్ప్రహస్తప్రహితాశరా స్తా, న్సాఖామృగా న్సంహరతి స్మ నూనమ్,
తస్మి న్నిశీథేఽంతర మన్వవేక్ష్య, చిచ్ఛేద రామస్య శిరః ప్రహస్తః. 42

పిమ్మట నా సేనాపతియగు ప్రహస్తుడు పంపిన రక్కసులు వానరుల నందఱిని రాత్రియందు సంహరించిరి. ఇది నిజము. ప్రహస్తు డా యర్ధరాత్రి సమయముననే యవకాశమును జూచుకొని రాముని శిరస్సును ఛేదించెను.

విభీషణః ప్రహస్తేన నిగృహీతో మమానుజః
తతో ఽవశిష్టప్లవగై ర్దేవర స్తే పలాయితః. 43

నా సోదరుడు విభీషణుని గూడ ప్రహస్తుడే చంపివేసెను. పిమ్మట నీ మఱఁది యగు లక్ష్మణుడు మిగిలిన వానరులతో సహా పారిపోయెను.

సుగ్రీవో హనుమాం శ్చాపి రాక్షసై రభ్యహన్యత,
ఏవం సర్వే మృతా స్తేషాం విముంచాఽఽశా మితఃపరమ్. 44

సుగ్రీవుని హనుమంతునిగూడ రాక్షసులు ముట్టడించి చంపివేసిరి. ఇవ్విధముగ నందఱును మృతినొందిరి. ఇటు పిమ్మట వారల యాశను విడిచి పెట్టుము (అని రావణుడు సీతతోఁజెప్పెను.)

విద్యుజ్జిహ్వ మథాఽఽహూయ ప్రాహైవం దనుజాధిపః,
త్వయాఽఽనీతం శిర స్తస్య భూమిజాయై ప్రదర్శయ. 45

పిదప రావణుడు దూరముగ నిలబడియున్న విద్యుజ్జిహ్వుడను రక్కసునిఁ బిలిచి "ఓరీ నీవు తీసికొనివచ్చిన రామశిరస్సును సీతకుఁ జూపింపుము" అని వానితోఁ జెప్పెను.

ఇత్యుక్త స్సోఽపి రామస్య శిర స్త్వానీయ సత్వరమ్,
దర్శయామాస సీతాయై సశరం చాపి తద్ధనుః. 46

ఇట్లు చెప్పుటతోడనే రాముని శిరస్సును ధనుస్సునుగూడ వెంటనే తీసికొనివచ్చి విద్యుజ్జిహ్వుడు సీతకు జూపించెను.

సీతా వీక్ష్య శిరశ్చ కార్ముకమపి ప్రాణేశ్వరస్యాఽత్మనో
భర్తు స్తత్సదృశం ముఖం చ నయనే కేశాం స్తదీయాం స్తతః,
చిహ్నై రప్యఖిలై స్తు తత్పతిశిరో విజ్ఞాయ సా దుఃఖితా
క్రోశంతీ కురరీ యథా బహువిధం స్వీయాం జగర్హే జనిమ్. 47

సీతాదేవి తన ప్రాణేశ్వరుని శిరస్సును ధనుర్బాణములనుఁ జూచి యా శిరమునందలి ముఖమును భర్తయొక్క ముఖమునుగాను, నేత్రములు భర్త నేత్రము లనియు, వెంట్రుకలు రామునివే యని గుర్తులచే దానిని భర్తృశిరమునుగా దెలిసికొని మిక్కిలి దుఃఖపడి యాడులేడివలె నేడ్చుచు తన జీవితమును నిందించుకొనుచుండెను.

సంస్మృత్యాపిచ కైకయీం బహుతదాత్వేవం జగర్హే చ సా,
కైకేయి! త్వ మితఃపరం భవ ముదం ప్రాప్తాయతో మే పతిః,
నూనం భాస్కరవంశభూషణ మయం రక్షోధిపేనాఽహత
స్తస్మాత్త్వం కులమూల నాశనకరీ జాతాఽసి నూనం భువి. 48

ఇంతియే కాక, సీతాదేవి తన చిన్నత్త యయిన కైకనుగూడ నీ విధముగ దూషింప దొడగెను. ఓ కైకయి! సూర్యవంశ భూషణమగు నా భర్తను రక్కసులు చంపివేసినందున నిటుపిమ్మట నీవు మహాసంతోషముతో నుండుము. ఇట్టి పని నీవు రాముని నిర్హేతుకముగ నడవులపాలు చేసినందున నీవు నిజముగ కుల నాశనమునకై పుట్టియుంటి వని చెప్పదగును.

య శ్చీరవసన స్సాకం మయా ప్రస్థాపితో వనమ్,
తేన తే విప్రియం కి న్ను కృతం కలహకారిణి. 49

ఓ కలహకారిణి!ఏ రామచంద్రుని నారబట్టలను గట్టింపజేసి నాతోగూడ నడవులపాలు నీవు చేసితివో, ఆ రామచంద్రమూర్తి నీకుఁ జేసిన యపకార మేమిటో చెప్పుము.

ఇత్యుక్త్వా విలలాప భూమితనయా మూర్ఛాం గతా సా క్షణం
చైతన్యం పున రేత్య రాఘవశిర శ్చాఽఽఘ్రాయచాఽహాథ సా,
భార్యాదోషనిమిత్తకా పతిమృతి స్స్యా దిత్యవన్యాం శ్రుతే
ర్మద్వైగుణ్యా వశా దభూత్తవ మృతి ర్ధర్మానురక్తే రపి. 50

ఇట్లు సీత కైక నుద్దేశించి పలుకుచు విలపించి క్షణకాలము మూర్ఛితురాలయి తిరిగి కొంత తెలివినొంది యా రామశిరస్సును దగ్గరకుఁ దీసికొని మరణమునకు భార్యయొక్క దోషమే మూలమని విని యుండుటచే నాథా! ధర్మాభిమానివగు నీయొక్క యకాలమరణమునకు నాదోషమే కారణ మయినది.

మగ్నాం దుస్సహశోకరూపజలధౌ త్రాతుం తు మా ముద్యత
స్త్వం చాఽప్యద్య హతోఽన్యభాగ్య మధునా వక్ష్యా మ్యహం కి మ్మమ,
శ్వశ్రూ ర్మే భవతా హతేన తు యథా ధేను ర్వివత్సా కృతా
దీర్ఘాయు స్తవ యై ర్ద్విజైస్తు కథితం మిథ్యాహ్యభూ త్తద్వచః. 51

నాథా! సహింపశక్యము కాని దుఃఖసముద్రములో మునిగియున్న నన్నుద్ధరించుటకుఁ బ్రయత్నించు నీవుగూడ రక్కసులచే హతుడవయితివి. నా దురదృష్టమును గూర్చి యింక నేను జెప్పవలసిన దేమి యున్నది. నా యత్తయగు కౌసల్య మృతినొందిన నీచేత దూడలేని యావువలెఁ జేయఁబడెగదా! నా చేతిని జూచి దీర్ఘసుమంగలీత్వము నాకు, నీకుఁ బూర్ణాయుర్దాయ మున్నదని చెప్పిన జ్యోతిష్కులమాట లన్నియు నన్ృతము లయ్యె గదా.

కిం మాం న ప్రతిభాషసే సహచరీం న ప్రేక్షసే కి న్ను మాం
మత్పాణిగ్రహణే పురా ఽ ఽర్య భవతా యత్సంశ్రుతం త త్స్మర,
ప్రాణేశాద్య సుదుఃఖితాం నయ చ మాం లోకాంతరం త్వం ద్రుతం
కల్యాణైరుచితా యదంగమధునా శ్వైనై స్తు తత్కృష్యతే. 52

నాథా! నాతో మాట్లాడవేల? నీ సహచరినగు నన్నుఁ జూడవేమి? నా పాణిగ్రహణ సమయమున నీవు ప్రతిజ్ఞా పూర్వకముగ బలికిన వాక్యములను స్మరింపుము. ప్రాణేశ్వరా! ఇప్పుడు దుఃఖములో నున్న నన్ను గూడ నీవుపోయిన లోకాంతరమునకు తీసికొనిపొమ్ము, నాథా! యే నీశరీరము సుగంధద్రవ్యములచే నలంకరింప దగినదో, ఆశరీర మిపుడు డేగలు మొదలగు వానిచే నాకర్షింపఁబడుచున్నది గదా! ఎంతకష్టము.

కౌసల్యా తవ సౌప్తికం వధ మిమం రక్షోవశస్థాం చ మాం
శ్రుత్వా తత్క్షణమేవ భిన్నహృదయా సా జీవితాశాం త్యజేత్,
మద్ధేతో రఘునా ప్రహస్తహతకేనైవం హతో ఽసి ప్రియా
నాహం తే కులపాంసనీ తవ పునర్మృత్యుర్ధ్రువం హా ఽస్మ్యహమ్. 53

నాథా! కౌసల్యాదేవి నీవు నిద్రించుచుండగా రాక్షసులు వధించిన సంగతిని నేను రాక్షసుని వశములో నున్న విషయమును, విని యా క్షణముననే గుండె బ్రద్దలై జీవితమును వదలిపెట్టును. నాథా! నా నిమిత్తమయి యొక తుచ్ఛరాక్షసునిచే హతము చేయబడితివా? నీకు నేను బ్రియురాలను గాను. ఇక నేమన వంశనాశకురాలను. నీ పాలిట మృత్యువు నయితిని; ఇది నిజము.

ఏతస్మి న్సమయే ప్రహస్తదనుజః పంక్త్యాననస్యాంతికం
సంప్రాప్యా ఽహ వచోవిభో! సపది తే కార్యాంతరం వర్తతే,
తస్మా దాశు సభాం ప్రతి త్వ మధునా నిర్గచ్ఛతా న్మంత్రిణ
స్సర్వే తత్ర వసంతి మంత్రణకృతే హ్యావశ్యకం మంత్రణమ్. 54

ఈ విధముగ సీత విలపించు సమయమున ప్రహస్తుడు రావణుని సమీపమునకు వచ్చి యటులఁబలికెను. నాథా! యిపుడు కార్యాంతర మున్నది. అందువలన మీరు సభకు శీఘ్రముగ రావలయును. మంత్రణమునకై మంత్రు లందఱు నచ్చట నున్నారు. ఆలోచన మవసరము గాన బయలుదేరుడు.

ఇత్యుక్త స్సో ఽప్యగా త్తూర్ణం దశాస్య స్తేన సంయుతః,
విద్యుజ్జిహ్వో ఽప్యగా త్పశ్చాద్దశాస్యగమనోత్తరమ్. 54

ఇట్లు ప్రహస్తుఁడు చెప్పుటతోడనే రావణుఁడును ప్రహస్తునితోఁగూడ బయలుదేరి సభకు వెంటనే వెళ్ళెను పిమ్మట రావణునివెంట వచ్చిన విద్యుజ్జిహ్వుఁడును రావణుఁడు వెళ్లుటతోడనే తానుగూడ వెళ్ళెను.

ఆశ్చర్యరామాయణే యుద్ధకాండే ఏకాదశ సర్గ స్సమాప్తః
ఆశ్చర్యరామాయణమున యుద్ధకాండమున పదునొకటవ సర్గము సమాప్తము.
****

ద్వాదశస్సర్గః - పండ్రెండవసర్గ

అంతర్ధాన మవాప రాఘవశిర శ్చాపంచ పశ్చాద్గతే
పంక్త్యాస్యే సరమా సమేత్య శనకై స్సంమోహితాం భూమిజామ్,
ప్రాహైవం మృదుభాషిణీ ప్రియసఖీ మాశ్వాసయంతీ ముహుః
ప్రాణేశస్తవ నో హతో ధ్రువమిదం మాయామయం రక్షసః. 1

రావణుడు వెళ్ళిన పిదప రాక్షసమాయచేఁ గల్పింపఁబడి సీత యొద్దకు దీసికొనిరాఁబడిన రాముని శిరస్సు ధనుస్సుకూడ నంతర్ధాన మయ్యెను. సరమయను విభీషణుని భార్య సీతయొద్ద కేతెంచి మూర్ఛితురాలయి యున్న సీతనుగూర్చి యోదార్చుచు నిటులఁ బలికెను ఓప్రియసఖీ! నీ ప్రాణేశుఁడగు రామచంద్రమూర్తి మృతి నొందలేదు. రావణుఁడు రాముని శిరమును నీకు జూపించిన దంతయు రాక్షసమాయ యని తెలిసికొనుము.

శ్రీరామేణ సురక్షితా స్తు కపయ స్తిష్ఠంతి వారాంనిధే
స్తీరే దక్షిణ ఏవ సోదరయుతో భర్తా తవాఽర్యే ధ్రువమ్,
జీవత్యేవ న సంశయోఽత్ర మహీజే నో రక్షసాఽయం హతో
మాయావి ద్దశకంధ రేణ సహజా మాయా ప్రయుక్తా త్వయి. 2

వానరు లందఱు రామచంద్రమూర్తిచే సురక్షితులయి యున్నారు. వారలందఱు సముద్రము దాటి యివతలి యొడ్డునకు వచ్చియున్నారు. రామలక్ష్మణులు జీవించియున్నారు. సందియము లేదు. రామచంద్రమూర్తిని రాక్షసు లెవ్వరును జంపలేదు. మహా మాయికుడగు రావణుడు తన సహజ మయిన రాక్షసమాయను నీదగ్గర ప్రయోగించెను. కాని సత్యము కాదు.

నూనం తే శుగితఃపరం న భవితా దేవి ధ్రువం రాఘవో
లంకా మాగతవా న్ప్లవంగమ మహానీకాన్విత స్సానుజః,
మా రోదీ శ్శృణు మద్వచోఽద్య సుభగే దృష్టో మయా రాఘవ
స్సుగ్రీవాదిసమన్వితోఽద్రిశిఖరే తిష్ఠంతు సౌధాగ్రతః. 3

దేవి! నిశ్చయముగ నిటుపిమ్మట నీకు దుఃఖ ముండబోదు. రామచంద్రమూర్తి వానరసైన్యముతోడను సోదరునితోడను లంక కేతెంచెను. నీవు దుఃఖింపకుము. నామాట వినుము. నేను మేడమీదనుండి పర్వతముపై నున్న వానరసమేతుఁడయిన రామచంద్రమూర్తిని జూచితిని.

యోద్ధుం సిద్ధవ దాస్థితో రఘుపతి శ్శాఖామృగై రన్విత
స్తస్మాదేవ దశాననోఽపి సచివై రాహూతఏవాఽశ్వగాత్
భేరీనాద మిమం శృణు ప్రియసఖి ప్రాసాసిహస్తా హయా
నారుహ్యాఽశు పదాతయోఽపి బహవో యాంత్యద్య రాజా ధ్వని. 4

ఓ సఖి! రామచంద్రమూర్తి వానరసేనలతోగూడ యుద్ధమునకు సన్నద్ధుడై వచ్చుచుండెనని తెలిసియే రావణుడు మంత్రులచే నాహ్వానింపబడి వెంటనే యిచటనుండి వెళ్ళెను. భేరీలు మ్రోగుచున్నవి, వినుము. ఓ ప్రియసఖీ! ప్రాసము కత్తి మొదలగు నాయుధములను ధరంచి గుఱ్ఱపు రౌతులు కాల్బలము గూడ రాజమార్గమునఁ బోవు చున్నారు.

ఘంటానాం శృణు నాద మద్య సుభగే ఘోషం హయానాం తథా
సన్నాదం తుములం శృణు త్వ మధికం రాత్రించరాణాం పునః
యుద్ధోద్యోగ మయం నిశాచరపతి ర్నూనం కరోత్యద్యత
చ్ఛ్రీస్త్వాం శోకహరీ వ్రజే దపివచ భీరాగాద్ధ్రువం రక్షసామ్. 5

ఓ సఖి! రథములయందలి చిఱుఘంటలధ్వని వినుము. మఱియు గుఱ్ఱముల సకిలింతలు రాక్షసుల గల్లంతును గూడ వినుము. దీనిని బట్టి చూచినను రాముడిప్పుడు యుద్ధప్రయత్నమును జేయుచుండెను. అందువలన శోకానాశకమగు లక్ష్మి నిన్ను బొందును. రాక్షసులకు భయకాలము సంభవించెను.

రామోఽత్యంతపరాక్రమోఽసురపతిం హత్వాఽఽహ వే తే పతి
ర్నూనం త్వాం పున రేష్యతి ధ్రువమహం సీతేఽచిరాత్త్వాం పునః,
ద్రక్ష్యా మ్యంకగతాం రఘూత్తమవిభో ర్వేణిం చ తే రాఘవో
నూనం మోచయితా భవే త్తదధునా శోకం వృథా మా కురు. 6

దేవి! యపార పరాక్రమము గల నీభర్త యగు రామచంద్రమూర్తి రావణుని సంహరించి శీఘ్రములో నిన్ను దీసికొని పోగలడు. నీవు రామచంద్రమూర్తియొక్క యొడిలోఁ గూర్చుండగా నేను జూడగలను.

చిరకాలమునుండి జడగా నల్లుకొని పోయిన నీవేణిని (నీజడను) రామచంద్రమూర్తి విప్పగలడు అందువలన నీ విప్పుడు దుఃఖింపకుము

నూనం తావక పద్మసన్నిభముఖే వైధవ్యహేతూన్యలం
చిహ్నాన్యేవ న సంతి కి న్ను విఫలం రోది ష్యలం త్వం పునః,
కిం చ త్వం శృణు రాజపట్టమహిషీ సౌఖ్యాన్వితా త్వం పున
శ్శీఘ్రం వై భవితాసి లక్షణమిదం సందృశ్యతే త్వన్ముఖే! 7

దేవి! నిజముగ పద్మమువలె శోభిల్లుచున్న నీముఖమునందు వైధవ్య హేతువులగు లక్షణములు గూడ గనిపింపవు. నీవు వ్యర్థముగ నేల దుఃఖించెదవు? ఇదియునుం గాక, ఇంకొక సంగతిని జెప్పెదను వినుము. రాణి పొందదగిన సౌఖ్యములను శీఘ్రకాలములోఁ బొందగల లక్షణములు గూడ నీముఖమునందు గనుపడుచున్నవి.

ఏవం సుసాంత్వితా సీతా మహాహర్ష మవాప్య సా,
సరమా మాహ తా మేత ద్వచశ్శోకాపనోదినీమ్. 8

ఇట్లు సరమ యోదార్చగా సీతాదేవియు మిగుల సంతసించి తన శోకమును బోగొట్టిన యా సరమతో నిటులఁ బలికెను.

ఏతస్మి న్సమయే తు రామకుశలం తూక్త్వా సఖి! త్వం ధ్రువం
మా మానందయసి త్వదీయవచసోఽహం జీవితాశాం పునః
ప్రాప్నోమి ప్రియవాదిని ధ్రువ మహం వర్తే ఋణస్థా తవ
ప్రాయ స్త్వత్సదృశీ న చాస్తి భువనే క్షేమంకరీ మేఽపరా. 9

ఓ ప్రియసఖి! ఇట్టి దుఃఖసమయాన శ్రీరామచంద్రమూర్తి క్షేమముగా నుండిన శుభవార్తను జెప్పి నన్నానందింప జేసితివి. నీ మాట వలననే నేను దిరిగి జీవితాశ గలదాననైతిని. ఓ ప్రియవాదిని! నీవు చేసిన యుపకారమునకు నీకు సర్వదా నేను ఋణస్థురాలనై యుండ వలసినదే; ముల్లోకములలో నా క్షేమమును గోరునది నీ సమానురాలు మఱియొకతె లేదని చెప్పగలను.

సంశ్లాఘ్య బహుధా సీతాం సరమా తదనంతరం,
ఆపృచ్ఛ్య తాం యయౌ రాజ్ఞో జ్ఞాతుం త్వాత్యయికీం కృతిమ్.
రావణోఽపి సభాం గత్వా మంత్రయిత్వా చ మంత్రిభిః,
పూర్వద్వారే ప్రహ స్తం చ ద్వారే దక్షిణదిక్స్థితే. 10-11

మహోదరం మహాపార్శ్వం పశ్చిమద్వారి మాయినం
పుత్త్ర మింద్రజితం చాపి హ్యాదిదేశా ఽవితుం పురీం,
ఉత్తరస్యాం పురద్వారి వ్యాదిశ్య శుకసారణౌ
స్వయం చాపి దశగ్రీవః పాతుం హ్యా దియేష సః.
మహావీర్యం విరూపాక్షం మధ్యమే ఽస్థాపయత్తదా, 12-13½

పిమ్మట సరమయును సీతాదేవిని బహువిధముల గొనియాడి యామె యాజ్ఞను బడసి రావణుడు తొందరగా సభకు వెళ్ళిపోయిన యత్యావశ్యక కార్యమేదియో తెలిసికొని వచ్చుటకై వెళ్ళెను. రావణుడు సభకు శీఘ్రముగం బోయి మంత్రులతో నాలోచనము చేసి పురరక్షణమునకై పూర్వద్వారమున ప్రహస్తుని, దక్షిణ ద్వారమున మహాపార్శ్వ మహోదరులను, పశ్చిమద్వారమున మహామాయికుడును తన పుత్త్రుడు నయిన ఇంద్రజిత్తును, పెక్కురక్షసులతో నుండునట్లు నియమించి యుత్తరద్వారమున శుక సారణులను మంత్రులను గూడ తనతో నుండుటకు నిశ్చయించి మహాబల పరాక్రమము గల విరూపాక్షుని మధ్య గుల్మమున నుండునట్లు నియమించెను.

ఏవం నిధాయ నగరీరక్షణం రాక్షసేశ్వరః,
ఆత్మానం తు కృతార్థం చ మత్వా ఽంతఃపుర మవ్రజత్. **14 ½**

ఇవ్విధముగా రావణుడు లంకారక్షణమునకై యేర్పాటు చేసి తన యంత కృతార్థుడు మఱియొక డెవ్వడును లేడని తలంచి పిమ్మట తన యంతఃపురమున కేగెను.

ఆశ్చర్యరామాయణే యుద్ధకాండే ద్వాదశ స్సర్గ స్సమాప్తః
ఆశ్చర్యరామాయణమున యుద్ధకాండమున పండ్రెండవ సర్గము సమాప్తము.

****

త్రయోదశస్సర్గః - పదమూడవ సర్గ

పశ్చా ద్రాఘవ మేవ మాహ దనుజాధీశానుజ స్ప్రాంజలి
ర్గత్వా మే సచివా విభో! శకునయో భూత్వా తు లంకాపురీమ్,
పంక్త్యాస్యస్య గృహే ప్రవిశ్య నితరాం జ్ఞాత్వా విధానం పున
స్త్వాగత్యేహ మమాబ్రువం శ్చ సకలం శత్రో ర్విధానం శృణు. 1

పిదప విభీషణుడు చేతులు జోడించి రామచంద్రమూర్తితో నిటులఁ బలికెను. రామచంద్ర ప్రభూ! నా మంత్రులు నలువురు పక్షిరూపముతో లంకలోని రావణ సైన్యములో బ్రవేశించి వారల విధానము నంతను దెలిసికొని యిచటకు వచ్చి శత్రు పన్నాగము నంతను నాకుఁ జెప్పిరి.

పూర్వద్వార ముపాశ్రితో ఽసురచమూయుక్తః ప్రహస్తో ఽవస
ద్ద్వారం దక్షిణ మాశ్రితో ఽస్తి చ మహాపార్శ్వో ఽన్వితః కైశ్చన
ద్వారం పశ్చిమ మింద్రజి త్త్వవతి వై రాత్రించరై రన్వితో
ద్వారం తూ త్తరమాస్థితో దశముఖో నైకైర్వృతో రాక్షసైః. 2

ఆ విధానమును చెప్పెదను, రామచంద్రా! వినుము. గొప్ప రాక్షస సైన్యముతో సేనానాయకుడుగు ప్రహస్తుడు తూర్పు ద్వారమును గాచుచున్నాడు. మహాపార్శ్వుడు, మహోదరుడు మొదలగు కొందఱి రక్కసులతో దక్షిణద్వారమున నున్నారు. పడమర ద్వారమును ఇంద్రజిత్తు రక్కసులతో గూడి కాపాడుచున్నాడు. అనేక రాక్షసవీరులతో గూడి రావణుడే యుత్తరద్వారమును రక్షింపఁబూనెను.

మధ్యగుల్మం విరూపాక్షో బలేన మహతావృతః
ఆస్థితో ఽభూ దుదీక్ష్యైతా నాయయు స్సచివా మమ. 3

విరూపాక్షుడు గొప్పసైన్యముతో గూడి నగర మధ్య ప్రదేశమును గాపాడబూనెను. ఆ ప్రకారము శత్రువు లుండగా నా మంత్రులు చూచివచ్చిరి.

విక్రాంతా బలిన శ్చ తత్ర దనుజాః పంక్త్యాననస్య ప్రియాః
సర్వే యుద్ధవిశారదా నిరుపమా వీర్యే చ తేజ స్యలమ్,
ఏతస్మిన్బలవర్ణనేతు భవతా మన్యు ర్న కార్యో విభో!
భీత్యై తే కథితం న హి ధ్రువ మిదం శక్తో భవా న్సంగరే. 4

రామచంద్రా! లంకలోని యారక్కసు లందఱును గొప్ప పరాక్రమము గలవారలును, బలవంతులును. రావణుని మెప్పుబడసిన వారలును, యుద్ధములో నాఱితేరిన వారలును బలమునందును తేజస్సునందునను నిరుపమానులునై, యున్నారు. శత్రుబలమును వర్ణించుచుంటినని నీవు కోపింపకుము. నిన్ను భయపెట్టుటకై నేనిటుల జెప్పుటలేదు. నీవు దేవతలనుగూడ యుద్ధమున జయింపగలవు.

యత్కార్యం భవతా ౽ద్య వచ్మ్యహ మిదం శ్రీరామచంద్రప్రభో!
వ్యూహ్యేదం కపిసైన్య మద్య తు భవాన్యోద్ధుం వ్రజే ద్రావణమ్,
ఇత్యుక్తో రఘునందనో ౽ర్క తనయా ప్రాహైవ మద్యైవ త
చ్ఛత్రూణాం ప్రతిఘాతకర్మ భవతా చింత్యం సఖే సత్వరమ్. 5

రామచంద్రా! నీ విపుడు చేయవలసిన పనిని జెప్పెదను వినుము. ఈ వానరసైన్యము నంతను నాలుగువిధములుగ విభజించి (నాలుగు ద్వారములయందు నుండునట్లు చేసి) పిదప రావణునితో యుద్ధమునకు వెడలుము. ఇట్లు విభీషణుడు చెప్పగా రామచంద్రమూర్తి యాలోచించి సుగ్రీవునితో నిటులఁ జెప్పెను. సుగ్రీవా! శత్రువుల నెదుర్కొనుటకుఁ దగినసాధనము మిత్రమా! నీ వాలోచింపుము.

పూర్వద్వారి తు నీల మంగద మథో ద్వారే తథా దక్షిణే
ద్వారే పశ్చిమ ఏవ వాయుతనయం ప్రావేశయ త్వం ద్రుతమ్,
యత్ర స్థాస్యతి రక్షసా మధిపతి స్తద్ద్వార ఏవోత్తరే
స్థాస్యామ్యాశరనాయకేన సహ వై యోద్ధుం త్వహం సానుజః. 6

సుగ్రీవా! గొప్పసేనలతో నలుడు తూర్పుద్వారమున నండునట్లును, దక్షిణద్వారమువద్దను అంగదుడు వానరసైన్యముతో నుండునట్లు నేర్పరచి, మహాపరాక్రమశాలి యయిన ఆంజనేయుని పడమటి ద్వారమునందును, వెంటనే ప్రవేశపెట్టుము. రావణుని జంపు వంతు నాది కాన వాడుండెడి యుత్తరద్వారమున లక్ష్మణసమేతుడనై నే నుండగలను.

సుగ్రీవ! త్వ మయం దశాస్యసహజో గుల్మే తథా మధ్యమే
వృద్ధో జాంబవదాహ్వయో౽పి చ తథా ఋక్షేశ్వర స్తిష్ఠతాత్,
కార్యం మానుషరూప మాహవతలేనాపి ప్లవంగైః కదా
నూనం సప్త వయం తదాకృతిధరా యోత్స్యామహే వై రిపూన్. 7

సుగ్రీవా! నీవును, విభీషణుడును, ఋక్షరాజయిన జాంబవంతుడును సేనామధ్యభాగమునందుండి రక్షింపవలయును. ఇదియునుంగాక వానరు లెవ్వరును యుద్ధ సమయమున మనుష్యరూపమును ధరింపరాదని చెప్పవలయును. ఎవ్వడైనను, ఈ నియమము తప్పరాదు. నేను, లక్ష్మణుడు, విభీషణుడు, అతని నలుపురు మంత్రులు మొత్తము మే మేడుగురు మాత్రము మనుష్యరూపముతో యుద్ధము చేసెదము

ఇత్యుక్త్వా పున రేవ మాహ రవిజం శ్రీరామచంద్ర ప్రభు
స్సుగ్రీవాద్య సువేలపర్వత మిమం త్వారోఢు మిచ్ఛాఽస్తి మే,
వత్స్యామోఽత్ర నిశా మిమాం వయ మమీ సర్వేఽపి లంకా మిమాం
ద్రక్ష్యామో దశకంధరస్య నిలయం రమ్యం తథాఽద్రిం వయమ్. 8

ఇట్లు చెప్పి తిరిగి సుగ్రీవునితో రామచంద్రమూర్తి యిటులఁ బలికెను. సుగ్రీవా! లంకను జూచుటకై సువేలపర్వతము నెక్కుటకు గుతూహలముగా నున్నది. ఈ పర్వతమును మనమెక్కి యీరాత్రి యిచటనే యుండుదము. లంకను జూచుటయు రావణుని నిలయమును పర్వతమును జూచుటయుగూడ సంభవించును.

ఏవం తేన నిగద్య రాఘవవిభు ర్నామ్నా సువేలం గిరిం
సౌమిత్ర్యర్కసుతాశరేశసహజై రారోఢుమైచ్ఛత్తదా,
పశ్చా దంగద వాయునందన గజా నీలో గవాక్షో హరో
రంభో ఋక్షపతిః పరేచ బహవ శ్చక్రు స్తదారోహణమ్. 9

ఇట్లు సుగ్రీవునితోఁ జెప్పి రామచంద్రమూర్తి వెంటనే లక్ష్మణుని తోడను సుగ్రీవ విభీషణులతోడను సువేలపర్వతము నెక్కెను. వారలిటుల నెక్కుచుండగా వారి వెంట అంగదుడు, హనుమంతుడు, గజుడు, నీలుడు, గవాక్షుడు, హరుడు, రంభుడు, జాంబవంతుడు ఇంక మఱి కొందఱుగూడ పర్వతము నెక్కిరి.

ప్రాకారైః పరివారితాం చ దనుజైః పూర్ణాం శుభాం తత్పురీం
సర్వే తచ్ఛిఖరస్థితాస్తు దదృశు స్తాం రాఘవోఽవేక్ష్య సః,
ప్రాసాదావళి మాశ్వలంకృతతమాం రత్నై ర్నిబద్ధాం తథా
త్రైకూటే శిఖరే స్థితాం చ నగరీం సంప్రాప్తవా న్విస్మయమ్. 10

ఇట్లు కొండ యెక్కిన పిమ్మట రామచంద్రమూర్తియు, వానరులును త్రికూటపర్వత శిఖరమునం దనేక ప్రాకారములతో గూడి రక్కసులతో నిండియున్న యా లంకాపురిని జూడఁగలిగిరి. లంకాపురియందలి మేడలు వరుసగ మిక్కిలి యలంకరింపఁబడి రత్నముల చేతను కట్టబడిన గోడలు గలదియై యుండెను. త్రికూట పర్వతశిఖరమునం దొప్పుచుండిన నగరమును, అట్టి ప్రాసాదములను రామచంద్రమూర్తి చూచి యాశ్చర్యపడెను.(లంకాపట్టణము నూరామడల పొడవు. మూడామడల వెడల్పు గలదని తెలియదగినది)

లంకాగోపురశృంగసంస్థిత మలం రత్నాంచితాభూషణం
శ్వేతచ్ఛత్రసుశోభితం దశముఖం సంవీక్ష్య సూర్యాత్మజః,
తచ్ఛైలాగ్రతలా త్తు గోపురతలే త్వాప్లుత్య తస్యోపరి
ప్రాహైవం దనుజేశ్వరం ప్రతి తదా నిర్భీక మేవ ద్రుతమ్. 11

లంకయం దొక గొప్పమేడ గొపురముమీద నున్న వాడును, రత్నాభరణములచే నలంకరింపబడిన వాడును, శ్వేతచ్ఛత్రముచే శోభిల్లుచున్న వాడు నగు రావణుని, సుగ్రీవుడు పర్వతముమీదనుండి చూచి యా పర్వతశిఖరమునుండి రావణుడున్న గోపురముమీదికి నురికి రావణునితో నిటుల నిర్భయముగ వెంటనే పలికెను. (సుగ్రీవుడు రావణుని మీదికి దుమికిన కారణ మేమనగా, రాముని యెదుట రాజోపచారములతో రావణు డుండుటకు సహింపలేక యట్లు దుమికెనని తెలియదగినది).

రేరే రాక్షస! రాఘవస్య తు సఖా దాసోఽస్మి నామ్నా త్వహం
సుగ్రీవోఽస్మి న మోక్ష్యసే త్వ మధునా నూనం మయా రావణ!
ఇత్యుక్త్వా మకుటం తదీయ మధికం చాఽఽకృష్య తం చావనా
వృత్థాప్యాశు చ పాతయ న్కరయుగేనాఽతాడయ త్తం ముఖే. 12

ఓరీ క్రూరుడా! రామచంద్రప్రభువునకు, ఆయన యభిప్రాయమున నేను మిత్రుడను, నా యభిప్రాయమున నేనాయనకు దాసుడను. నా పేరు సుగ్రీవుడని చెప్పుదురు. ఓరీ రావణా! నీవు కంటబడితివి కాన నానుండి నీవు విముక్తుడవు కాలేవు- అని పలుకుచు వాని మీద దుమికి వాని రత్న కిరీటము లాగి నేలపై కొట్టి తన రెండు చేతులతో వానినిపట్టి క్రిందపడవేసి వాని ముఖమునందు చెంపదెబ్బలు విసిరికొట్టెను.

పరస్పరం ముష్టితలప్రహారైః కరాగ్రఘాతైరపి బాహుయుద్ధమ్,
కపీంద్ర రాత్రించరనాయకౌ ద్వౌ ముహూర్త మేవాఽకురుతా మలం తౌ. 13

పిదప సుగ్రీవుడు, రావణుడు నిర్వురును, బరస్పరము, కలియబడి పిడికిలిపోట్లు పొడుచుకొనుచు, చేతులతో చీరుకొనుచు, ముహూర్తకాలము బాహుయుద్ధముకూడ జేసిరి.

పశ్చా త్సూర్యసుతప్రహారవివశో నిష్పిష్ట దేహ స్తదా
పఙ్క్త్యాస్యో హృది భీతిమా న్నిజ మథాఽరబ్ధుం చ మాయా బలమ్,
సుగ్రీవోపరి వై యదాఽయతత త ద్విజ్ఞాయ తూర్ణం హరిః
ఖం చోత్ప్లుత్య జగామ రామసవిధం ప్రాప్యాఽహవే స ద్యశః. 14

ఇట్లు వీరలిరువురును కొంతసేపు యుద్ధము చేసిన పిదప సుగ్రీవుని యొక్క పిడికిలి పోట్లచేతను, దెబ్బలచేతను, రావణుడు పరవశుడై శరీరమంతయు పిండిపిండిగ జేయబడినవాడయి మనమునందు భీతినొందియు, నిక బాహుయుద్ధముతో సుగ్రీవుని జయింపలేనని తలచి వానిపయి తన మాయాబలము నుపయోగింప యత్నింపగా, నా సంగతిని సుగ్రీవుడు తెలిసికొని యంతదనుక యుద్ధములో తనకే కీర్తి లభించి యుండుటచే, అచ్చోటునుండి యొకగంతులో రాముని సన్నిధికి వచ్చి చేరెను.(యుద్ధమునందు కీర్తియనగా రావణుని జంపుటకు సుగ్రీవుడొకడే చాలునను కీర్తిని సుగ్రీవుడే పొందెనని తెలియదగును)

గతవృత్తం తు సుగ్రీవః ప్రాహ రామాదిభి స్తతః,
పరిష్వజ్య రవే స్సూను మువాచ రఘునందనః. 15

పిదప సుగ్రీవుడు జరిగిన వృత్తాంతమును రామచంద్రమూర్తి మొదలగు వారితో జెప్పగా, రామచంద్రమూర్తి సుగ్రీవుని గౌగలించుకొని యీ విధముగ బలికెను.

సుగ్రీవాద్య మయాఽనిగద్య భవతా నూనం కృతం సాహసం
నైత త్సాహసకర్మ రాజభి రలంకార్యం కదాఽపి ధ్రువమ్,
ఆపన్నే త్వయి సీతయా మమ పునః కార్యం కి మన్యై రితి
ప్రోక్తే తేన తతోఽబ్రవీ ద్రఘుపతిం సూర్యాత్మజ స్తం పునః. 16

సుగ్రీవా! నేనివ్విధముగఁ జేయదలచితినని నాతోఁజెప్పకయే, నీవిట్టి సాహసపు పని చేయుట మంచిపని కాదు. రాజులగు వార లిట్టి సాహసపు పని నెప్పుడును జేయగూడదు. ఏమి సాహస మందువా? నీకేమైన నచట ఆపద సంభవించిన యెడల నాకు సీతతో గాని యితరులతో గాని యేమిపని? తుదకు నా దేహమయినను నాకేల? (మిత్రుని శత్రువుపాలుచేసి నేనేమని జీవింతునని భావము) ఇట్లు రామచంద్రమూర్తి పలుకగాఁ దిరిగి సుగ్రీవుడు రామచంద్రమూర్తితో నిటుల ఁబలికెను.

శ్రీరామచంద్ర! తవ శత్రు మహం నిరీక్ష్య
భార్యాపహారక మముం దశకంధరం తు,
జాన న్స్వశక్తి మధికాం పర దుస్సహాం చ,
తూష్ణీం భవామి చ కథం కిల మర్షయామి. 17

రామచంద్రా! నీ భార్య నపహరించి నీయెదుట తీవితో నుండుటను జూచి నాశక్తి సామర్థ్యములు శత్రువులకు సహింప శక్యముకాని వని తెలిసియుండియు. నే నెటుల నుపేక్షించి యుండగలను? నేనెట్లు సహింపగలను? (అని సుగ్రీవుడు చెప్పెను.)

ఇత్యేవం నిగదంత మర్కతనయం సంశ్లాఘ్య రామ స్తతః
ప్రాహైవం సహజం తు లక్ష్మణ! మహ త్ప్రాప్తం భయం రక్షసామ్,
వాతా వాంత్యతిదుస్సహా జలధరాః క్రూరాః క్షితిః కంపతే,
కిం చాస్యాం నిశి చంద్రమాశ్చ నితరాం నో శోభతే పూర్వవత్. 18

ఇట్లు చెప్పుచున్న సుగ్రీవుని రామచంద్రమూర్తి కొనియాడి, పిదప లక్ష్మణునితో నిటుల బలికెను. లక్ష్మణా! రాక్షసులకు నాశనము గలిగించు ప్రలయచిహ్నములు కన్పించుచున్నది. వానిని జెప్పెదను వినుము. వాయువు దుమ్ము రేపుచున నతిదుస్సహమై వీచుచున్నది. మేఘములు రక్తమును వర్షించుచు నతిక్రూరములై యున్నవి. భూమి కంపించుచున్నది. ఇదియునుంగాక యీ రాత్రి భాగమున చంద్రుడు పూర్వమువలె ప్రకాశించుట లేదు.

శ్వఃప్రభాతే వయం సర్వే వ్యూహ మాశ్రిత్య సత్వరమ్,
అభియామ దశాస్యస్య పురీం వానర సంవృతాః. 19

లక్ష్మణా! రక్కసుల కరిష్ట చిహ్నములు కన్పడుచున్నందున వెంటనే రేపటి యుదయముననే మనము వానరసేనలతో బోయి లంకను ముట్టడింప వలయును.

ఇత్యుక్త్వా తన్నిశాం తత్ర యాపయిత్వా సుహృజ్జనైః,
ప్రభాతే హరిభి స్తస్మాద్రాఘవో ఽవతతార సః. 20

ఇట్లు రామచంద్రమూర్తి లక్ష్మణునితోఁజెప్పి సుగ్రీవుడు మొదలగు మిత్రులతో గూడ నచ్చటనే యారాత్రి గడపి ప్రాతఃకాలమున వానరులతో గూడ సువేల పర్వతమునుండి క్రిందికి దిగెను.

తత శ్శాఖామృగ బలం సన్నహ్య రఘునందనః,
అచోదయ త్తదైవా ఽ జే స్ససుగ్రీవో మహాబలః. 21

పిమ్మట రామచంద్రమూర్తి సుగ్రీవాదులతోఁ గూడి వానరసైన్యము నంతను లంకను ముట్టడించుటకు ప్రేరేపించెను.

పశ్చా ద్రామవిభు ర్బలేన మహతా లంకాపురీం ప్రస్థిత
స్తం యాంతం త్వనుయాంతి సూర్యతనయో రాత్రించరేశానుజః,
సౌమిత్రి ర్హనుమా న్న లో ఽంగదముఖా వీరా స్తదా రాఘవమ్
వృద్ధా న్భూమిరుహాం స్తు కేచన శిలా స్సంగృహ్య యాంతి స్మ తే! 22

అనంతరము రామచంద్రప్రభువు గొప్ప సైన్యముతో లంకకుఁబ్రయాణమై బోవుచుండగా, శ్రీరామచంద్రుని వెంట సుగ్రీవుడు, విభీషణుడు, లక్ష్మణుడు, హనుమంతుడు, అంగదుడు మొదలగు వానర వీరులును. జాంబవంతుడు మెదలగు నెలుగుబంట్లును, గొప్ప గొప్ప చెట్లను, గొండలను, పర్వత శిఖరములను గొందఱు తీసికొని సంతోషము కొలది రామునికంటె ముందు నడచుచుండిరి.

స్వం స్వం స్థాన ముపాశ్రితా శ్చ కపయో ఽతిష్ఠం స్తదా రాఘవో
లంకాద్వార మథోత్తరం తు బలవా నాసాద్య సౌమిత్రిణా,
సంయుక్త స్తు రురోధ యత్రదనుజాధీశ స్స్వయం సంస్థిత
స్తద్ద్వారం పరిరక్షితుం న హి పరో రామా త్సమర్థో భవేత్. 23

పిమ్మట వానరులు తమ తమ స్థానములం బ్రవేశించిరి (అనగా వారివారి నియమిత స్థానముల కేగియుండిరి) రామచంద్రమూర్తి లంక యుత్తరద్వారమును లక్ష్మణునితోం గూడ జేరి రావణుడు స్వయముగ నుండు నా ద్వారమును నిరోధించెను రామచంద్రమూర్తి తనకంటె నితరు డెవ్వడు నుత్తరద్వారమును గాపాడలేడు కాన తానే స్వయముగ నచటకు వెళ్ళెను

పూర్వద్వార ముపాశ్రితో హరిచమూనాథ స్తు నీల స్తదా
మైందేన ద్వివిదేన సాక మవస ద్వారం తతో దక్షిణమ్,
తారేయ స్తు రురోధ పశ్చిమమహాద్వారం హనూమాం స్తథా
సుగ్రీవ స్త్వవతిస్మ కైశ్చన యుతో గుల్మం తథా మధ్యమమ్. 24

వానరసేనా నాయకుడగు నలుడు మైందద్వివిదులతో గూడి తూర్పు ద్వారము నడ్డగించెను. అంగదుడు తన సేనలతో దక్షిణద్వారము నడ్డగించెను. సుగ్రీవుడు కొందఱు వానరవీరులతో గూడి మధ్యభాగమునుం గాపాడుచుండెను

కేచి త్తత్ర దశద్విపాధికబలాః కేచి త్తతోఽప్యుచ్ఛ్రితాః
కేచి న్నాగసహస్ర సద్బలయుతా స్తాదృక్ప్లవంగైః పురీ,
లంకాదుష్టసహాపి సాఽఽవృతతమాఽభూ త్సర్వతో వై మహాన్
శబ్దోఽభూ చ్చ తదా నిశాచరచమూహృద్దేశ నిర్భేదకః. 25

ఆ వానరులలోం గొందఱు పది యేనుగుల బలము గలవారును, మఱి కొందఱంతకంటె నెక్కువ బలము గలవారును. కొందఱు వెయ్యి యేనుగుల బలముగలవారును నయియుండిరి. అట్టి వానరులు కోట్ల కొలది లంకాపురము నంతటను ముట్టడించి గొప్ప కోలాహలము జేయుచుండిరి. ఆ ధ్వని వినుటతోడనే రక్కసుల గుండె లవియుచుండెను.

ఏవం తన్నిజసైన్య మాశరవధే రామో నివేశ్య క్రమా
త్సమ్మంత్ర్యాథ విభీషణాదిభి రలం నిశ్చిత్య కార్యక్రమమ్,
సంస్మృత్యాపిచ రాజధర్మ మవదత్తారేయ మాహూయ తం
గత్వా సౌమ్య! దశాననం వదతు మే వాక్యాద్భవా న్నిర్భయమ్. 26

ఇవ్విధముగ దమ సేనలన్నిటిని రామచంద్రమూర్తి వారి స్థానము లందు ప్రవేశపెట్టిన పిమ్మట, ముందుజేయవలసిన కార్యమును విభీషణాదులతో నాలోచించి, రాజధర్మము ననుసరించి, రాయబారముగ రావణుని యొద్దకు

నేమనిషినినైనఁ బంపుటకు నిశ్చయించి పిదప వీరుడయిన యంగదుని జూచి యిటులఁ బలికెను. అంగదా! కోటదాటి లంకలోఁ బ్రవేశించి రావణుని సమీపించి నిర్భయముగా నేను జెప్పితినని నా మాటలుగా నిట్లు చెప్పుము.

రేరే రావణ నష్టచేతన! గతశ్రీక! త్వయా య త్కృతం
పాపం పూర్వ మభూ న్మహర్షిషు తథా దేవేషు యక్షేష్వపి,
తస్య త్వం ద్రుత మేవ భోక్ష్యసి ఫలం దారాహృతేః కర్శితం
ధృత్వా దండ మహం వసామి నగరీద్వారే త్వదీయేఽధునా. 27

ఓరి బుద్ధిహీనుడా! రాజ్యభ్రష్టుడా! రావణా! నీవు పొగరుచేఁ బూర్వము దేవతలకు, యక్షులకు, మహర్షులు మొదలగు వారికిని ద్రోహము చేసితివి. ఆ పాపఫలములను శీఘ్రముగనే నీ వనుభవింపగలవు. వారి కపకారము చేయగా. నీవేల వచ్చితివందువా? నీవు నా భార్య నపహరించుటచే నా శోకముచే నిన్ను దండించుటకై నీ లంకాద్వారమున యమునివలె దండము ధరించి వచ్చి నిలిచియున్న వాడను.

చౌర్యా ద్స్వామిసుతాహృతౌ తు భవతా పూర్వం ప్రయుక్తా చ యా
మాయా తా మధునా ప్రదర్శయ శరై ర్లోకం త్విమం మామకైః,
కుర్యాం నూన మరాక్షసం ద్రుత మహం సీతాం సమర్ప్యాఽశు మే
నో చే న్మాం శరణం వ్రజే ద్యది భవా న్యాస్యంతకస్యాంతికమ్. 28

ఓరి రావణా! సీతను దొంగతనముగ నపహరించి తీసికొని వచ్చుటలో నే మాయ నుపయోగించితివో, ఏ బలమును నమ్మి మోసగించి తెచ్చితినో, ఆ మాయను బలమును నిపుడు నాయందు జూపింపుము. నీవు సీతను దిరిగి నాకు సమర్పించి నన్ను శరణము నీవు పొందుము. అట్లు చేయవేని నా బాణములచే లోకమున రాక్షసు లనువారు లేకుండ జేయుదును, ఇంతియే కాక నీవు చచ్చుట కూడ నిక్కము.

ధర్మాత్మా తు విభీషణో మమ పున స్సంప్రాప్తవా న్సన్నిధిం
లంకైశ్వర్య మయం హ్యకంటక మతః పూర్వం మయా ప్రాపితః,
శక్యం రాఽజ్య మధర్మతో నుభవితుం నూనం క్షణం నో త్వయా,
యుద్ధే త్వం నిహతో మయాఽఽశు భవితాఽస్యత్యంతపూతః పునః. 29

(నీకు లంకారాజ్యమెట్లనో దక్కదని చెప్పుచుండెను.) ఓరీ ధర్మాత్ముడయిన విభీషణుడు నా సన్నిధికిఁ జేరెను గాన, లంకారాజ్యము నింతకు పూర్వమే యతనికి వాగ్దత్తము చేసితిని. అది నీ కెట్లయినను దక్కదు, ఎలననగా, ధర్మాత్ముడుగా నుండువాడే రాజ్యమును బాలింప నర్హుడుకాని, యధర్మపరుడగు నీ వొక క్షణ మయినను అనుభవింపదగవు. నీవు శరణు పొందనిచో నాచే జంపబడిన వాడవై నీవు చేసిన పాపమునకు శిక్ష నిచటనే యనుభవించుటచేఁ బవిత్రుడవై వీరస్వర్గమునకు బోగలవు.

పూర్వం రావణ! మే పరోక్షవిషయే సీతా హృతాఽభూ త్త్వయా
మౌర్ఖ్యాద్వా యదివాఽఽధిపత్యరభసా త్కర్మాతినీచం కృతమ్,
భూజాతా పరిముచ్యతాం చ భవతా భూయో మమాద్యాపి వా
నోచే త్పుత్రశతాన్వితోఽంతక పురం యాస్య స్యరం త్వం పునః. 30

ఓరీ రావణా! మూర్ఖత్వముననో, రాజు ననియెడి పొగరుచేతనో, నా పరోక్షమున నీవు సీత నపహరించితివి. ఆ చేసినపని కడు నీచపుపని. ఇప్పుడైనను సీతను నాకు దిరిగి పంపివేయుము. అట్లు చేయవేని నీ నూరుగురు పుత్రులతో నీవు తొందరలో నాచే జచ్చుట నిక్కము.

ఇత్యుక్త శ్శక్రపౌత్రో గగన మతిలఘూత్ప్లుత్య గత్వా చ లంకాం
నిర్భీకో రాక్షసేశాలయ మపిచ గత స్తత్ర మంత్ర్యావృతం తమ్,
పంక్త్యాస్యం వీక్ష్య సర్వం రఘుపతి కథితం వక్తుకామోఽవద త్తం
దూతోఽహం రాఘవ స్యాంగద ఇతి చ జనా మాం వదం త్యాశరేశ. 31

ఇట్లు రామచంద్రమూర్తి చెప్పగా, అంగదుడు వెంటనే యాకసమున కెగిరి లంకలో బ్రవేశించి నిర్భయుడై రావణుని గృహమున కరిగి యచ్చట మంత్రిపరివారముతో గూడియున్న రావణునితో రామచంద్రమూర్తి చెప్పిన మాటలను చెప్పఁదలచి వానితో నిట్లనియెను. రావణా! నేను రామచంద్ర ప్రభువుయొక్క దూతను. నన్నంగదుడని జనులు చెప్పుదురు.

ఏవం త్వాం రఘునందనోఽవద దిదం శ్రావ్యం త్వయా త ద్వచో
మౌర్ఖ్యా ద్వాఽప్యథవాఽఽధిపత్యరభసా దజ్ఞానతో వా త్వయా,

రేరే రావణ భూమిజా త్వపహృతాఽభూన్మే పరోక్షే పురా
విజ్ఞానం సముపేత్య భూమితనయా త్వద్యాపి వా ముచ్యతామ్. 32

రామచంద్రమూర్తి నీతో నిటులఁ దనమాటలుగాఁజెప్పుమనియెను, ఆయన చెప్పినదానిని చెప్పెదను వినుము. ఓరీ రావణా! నీవు మూర్ఖత్వముననో, యజ్ఞానముచేతనో, లేక రాక్షస ప్రభువు ననియెడి పొగరుచేతనో, నా పరోక్షమున సీత నపహరించితివి ఇప్పటికైనను, తెలివి తెచ్చుకొని సీతను విడిచి పెట్టుము.

నో చేత్త్వాం సుత బంధుమిత్ర సచివైర్హంతాఽ స్మ్యహం సత్వరం
లోకా శ్చాపి హతే త్వయి ధ్రువ మరం ప్రాప్స్యంతి నిర్భీకతాం,
వైదేహీం యది చేన్న దాస్యసి భవేన్నాశో ధ్రువం తే ద్రుతమ్
కించైషా నగరీ నిశాచరయుతా త్వన్మూలతో నశ్యతి. 33

నేను జెప్పినట్లు సీతను విడిచిపెట్టక పోయినచో నిన్ను పుత్రమిత్ర సహితముగా నేను జంపివేయుదును. నీవు చచ్చినయెడల లోకము నిర్భయముగ నుండగలదు. నీవు సీతను విడువని పక్షమున నీకు నాశనము నిజము. ఇంతియే కాక నీమూలకముగా లంకయు, రక్కసులు గూడ నశింపగలరు.

పశ్చా దంగద మేవ మాహ దనుజాధీశోఽభ్యసూయాన్వితో
యోఽదాహ్యత్ర పురా కపిః ప్లవగ! తల్లాంగూలతో య శ్చమే,
బద్ధోఽభూ త్తనయేన నో భవసి కిం నూనం త్వ మేవాద్య సః
పృష్ట స్త్వేవ మథాంగదో దశముఖం ప్రాహాతిరోషాన్వితః. 34

పిమ్మట రావణుడు కోపముతో, అంగదుని గూర్చి యిటులఁ బలికెను. ఓ వానరా! పూర్వ మే కోతితోక కాల్చబడెనో, మఱియు, ఏ కోతిని నాకుమారుడగు నింద్రజిత్తు బంధించెనో, వాడే నీవు కాదుగదా? అని రావణు డడుగగా, అంగదుడు కోపాతిశయముతో నిట్లు పలికెను.

యస్తు త్వత్పురదీపనం తు కృతవా న్యోఽక్షం సుతం తేఽ వధీత్
సోఽన్యో హి ధ్రువ మాశరేశ! హనుమన్నామా నచాహం తు సః,
ఇత్యుక్తో దశకంధరోఽతికుపిత స్త్వం కోన్వితి ప్రాహ తం
సోఽప్యేవం నిజగాద రామభవనే వార్తాహరోఽహం త్వితి. 35

రావణా! నీలంకనంతను దగులపెట్టి నీయక్షకుమారుని జంపి వెళ్ళిన కోతిని నేను కాదు. అతడు మఱియొకడు అని అంగదుడు పలుకుటచే రావణుడు మిక్కిలి కోపగించి నీ వెవ్వడవని యడుగగా, రామచంద్ర మహారాజుగారి యింటిలో నుత్తరములు మోసికొను దూతను నేనని యంగదుడు సమాధానము చెప్పెను.

తచ్ఛ్రుత్వా వచనం తతో దశముఖః ప్రాహాంగదం తం పునః
పూర్వం త్వత్ర సమాగత స్స హనుమా న్కుత్ర స్థితో బ్రూహి మే,
ఇత్యుక్తో ఽవద దాశరేశ్వర మిదం తారాసుతో నిర్భయం
త్వత్పుత్రేణ నిబద్ధ ఇత్యల మభూ త్సంతాడ్య నిష్కాసితః. 36
బహుధా వానరై ర్మానం పరాభూతో మరుత్సుతః,
గతవా న్యత్ర కుత్రా ఽభూ దస్మాభి ర్జ్ఞాయతే న హి. 37

ఆ మాటలు విని రావణు డంగదునితోఁ దిరిగి యిటులఁ బలికెను. అంగదా! పూర్వ మిచ్చటకు వచ్చిన యా వానరు డిపుడెచ్చట నుండెనో నీకు తెలియునా? యని యడుగగ నిర్భయముగ, అంగదు డిటుల జెప్పెను. రావణా! ఆ వానరుడు నీ కొడుకుచే బంధింపబడెనని తెలిసికొని వానరు లందఱు వానిని జావ చితుకకొట్టి యనేక విధముల భయపెట్టి వెడలగొట్టిరి. అందువలన హనుమంతుడు వానరులచే నవమానింపబడి యెచ్చటికి వెళ్ళిపోయెనో నాకు తెలియదని యంగదుడు పలికెను. (అనగా నిపుడిచ్చటకు వచ్చినవాడు వాని కంటె నెక్కువవాడు సుమా యని భావము.)

కించైత చ్ఛృణు రాక్షసేంద్ర! నగరీం యో దగ్ధవాం స్తే వనం
యే నోత్థాత మభూ త్తవాక్ష మవధీ త్సూనుంచ యో వానరః,
సో ఽస్మద్వీరవరేషు రావణ! కదా సంభావ్యతే నో ధ్రువం
దౌత్యే కర్మణి తత్ప్లవంగహతక శ్చేత స్తతః ప్రేష్యతే. 38

ఓ రావణా! మఱియు నీ విషయము వినుము. ఏ హనుమంతుడు పట్టణము నంతను దగ్ధము చేసెనో, ఎవడు నీ కుమారుని జంపెనో, ఎవడు నీయశోకవనము నంతను బెల్లగించివైచెనో - ఆ వానరుని మా సైన్యములో

నెప్పుడును వీరులను గణన చేయునప్పుడు వీరునిగా భావింపము. నిరంతర మాయల్ప వానరుని దూతనుగా మాత్రము పంపుచుందుము.

కించేదం శ్రుణు యోఽంబుధిం సమతర ద్రక్షాంసి యోఽపీపిష,
ద్యోఽపశ్య జ్జనకాత్మజాం చ కుశలం యోఽవీవద త్తత్పతేః,
సోఽయం మారుతనందన స్తు న కదా ప్యాదిశ్యతే సంగరే,
కిం త్వస్మాభి రయం ప్రవృత్తికథనా యేత స్తతః ప్రేష్యతే. 39

మఱియు దీనిని వినుము. రావణా! ఏ వానరుడు శతయోజన విస్తీర్ణ మయిన సముద్రమును దాటెనో, ఏ వానరుడు సీతను జూచి భర్త యొక్క కుశలవార్తను నామెకుఁ జెప్పెనో. ఆ వానరుని మే మెప్పుడును యుద్ధము చేయుటకై యాజ్ఞాపింపము. ఇక నేమనగా దూరమేగి వార్తలను జెప్పుటకై యిటు నటు పంపుచుందుము.

రేరే వానర! కో భవా న్కపిపతే స్సూనుః కపీశ స్తు కః,
మౌహూర్తే సమయేఽంబుధీన్ప్రతిగతో భూయ స్సమాగాచ్ఛ యః,
తం జానా మ్యధునాఽస్తికిం సుఖయుత శ్శ్రీరామ చంద్రప్రభో
రుష్టే స్వస్తియుత స్తు కోను భవితా భూమ్యా ముతాన్యత్ర వా. 40

(ఈ క్రింది తాత్పర్యము ప్రశ్నోత్తర రూపకముగా చదువదగినది) అప్పుడు రావణుడిట్లనెను. ఓరీ నీ వెవ్వడవు? అంగదు డిట్లనెను. నేను వానరరాజయిన వాలియొక్క కుమారుడను. రావణుడు - ఆ వాలి యెవడు? అంగదుడు - ఎవడొక దినమున పగటిభాగముననే సప్త సముద్రములకు వెళ్ళి తిరిగి రాగలిగెనో, యతడు. రా - అతడైతే నేనతని నెరుగుదును కాని యతడిపుడు సుఖముగ నుండెనా? అం - రామచంద్రమూర్తికి ఆగ్రహమును గలుగజేసిన వాడెవడును భూమి మీద సుఖముగ నుండడు?

పశ్చా దేవ మువాచ వాలితనయం రాత్రించరాధీశ్వర
స్సాధిక్షేప మహో కిమస్తి సుమహ త్కార్యం తదీయం భువి,
సంకేతా ద్ధతవా న్హి వాలిన మతిప్రాచీనచాపం స్వయం
శైవం భగ్న మభూ త్పరం తు నిహతా వృద్ధాఽసురీ కాచన. 41

పిమ్మట రావణు డంగదునితో నాక్షేపణ పూర్వకముగ నిటుల బలికెను. నీ ప్రభువగు రాముడు చేసిన ఘనకార్య మేమున్నది? నీవు రామునిఁ బొగడెదవు. వాలిని చెట్టుచాటునుండి చంపినందున నందులో గొప్పతనమేమియు లేదుగదా! శివధనువు ముట్టుకొనుట తోడనే తానంత నదియే విరిగెను. ఇందులో మాత్రము రాముని మహిమ యేమున్నది?

సప్తాంభోధి పరీత భూధర మహాశేషం భుజాభూషణం
యో లీలార్థ మలంచకార తమహం తస్యాలయం చాచలమ్,
యోఽహం తూ ద్ధృతవా న్పురా భుజయుగే నైతస్య మే విక్రమం
నూనం వేద్మ్యహ మేవ కేవల మలం జానాతి నాఽన్యః కపే. 42

ఓ వానరా! సప్తసముద్రములచే వ్యాప్తమయిన యీభూమినంత నే శేషుడు ధరించుచుండెనో. ఆ శేషుని బాహుభూషణముగా జేసికొనిన శంకరునకు నివాసస్థాన మయిన కైలాసపర్వతమును విలాసముగా రెండు చేతులతో నెత్తిన నాయొక్క భుజపరాక్రమము సంగతి కేవలము నా కొకనికే తెలియునుగాని రెండవ వానికిఁ దెలియదు.

తచ్ఛ్రుత్వా వచనం తతో దశముఖం ప్రాహాంగద స్సస్మితో
వాలీ త్వాం తు పురా కదాచన తు యః కృత్వాఽఽత్మకక్షాంతరే,
*సంధ్యా మర్చయతిస్మ సప్తసు మహత్స్వబ్ధిష్వరం భ్రామయన్,
సోఽప్యేకేన శరేణ యేన నిహత స్తం మన్యసేఽల్పం త్వహో. 43

*ఆ మాటలు విని యంగదుడు నవ్వుచు రావణునితో నిటుల బలికెను. రావణా! యే వాలి పూర్వము నిన్నొకప్పుడు తన చంకలో బెట్టుకొని ముహూర్త

సంధ్యామర్చయతిస్మేతి.

*వాలినో రావణస్య పరాభవవృత్తాంతోఽయ మన్యత్ర ప్రపంచితోఽత్రానుసంధేయ. తథాహి "తతోఽతి బల మాసాద్య జిఘాంసు రరిపుంగవం, సాగరే ధ్యాన మాసీనం పశ్చా ద్భాగే శనై ర్యయౌ, ధృతస్తేనైవ కక్షేణ వాలినా దశకంధరః, భ్రామయిత్వా చ చతు స్సముద్రా న్రావణం హరిః, కిష్కింధాం స్వాం యయౌ వేగా దగ్రే కృత్వాఽంగద శిశుం, ప్రీత్యా తం చుంబనం దాతుం దోర్భ్యాం కట్యాం న్యవేశయత్, తదా బాహ్వో శ్చంచలత్వా త్కక్షా త్స పతితో భువి, ప్రేంఖస్యోపరి పుత్రస్య బబంధాఽథ చిరం తు తం, ఆసీ త్సోఽంగదమూత్రస్య ధారాధౌతానన శ్చిరం, స్వయ మేవ తతో వాలీ చిర కాలే గతేసతి, దదావాజ్ఞాం దశాస్యాయ తేన సఖ్యం చకార సః" ఇతి

మాత్రములో సప్తసముద్రములు తిరిగి సంధ్య వార్చి వచ్చెనో, ఆ వాలి నొక బాణముచే జంపిన రామచంద్రమూర్తిని సామాన్య మానవునిగా నీవు తలంచుచుంటిని. ఎంత యాశ్చర్యముగా నున్నది.

కిం చేదం శృణు వారిధిం సమతర ద్యద్దూత ఏవాఽశ్రమం
గోష్పదేన సమం వివేశ చ పురీం లంకాం స్వగేహం యథా
భూజాతాం చ దదర్శ తే వన మనామాఽరూపమ ప్యాచర
త్సైన్యం చాపి జఘాన తాదృశ మహం కిం వచ్మి రామం పునః. 44

రావణా! మఱియొక సంగతినిఁ జెప్పెదను వినుము. ఏ రామచంద్రమూర్తి యొక్క దూతయే శతయోజన విస్తీర్ణమయిన సముద్రమును గోష్పదముతో సమానముగ దాటి, తనయింటిలోఁ బ్రవేశించునట్లు లంకలోఁ బ్రవేశించి, సీతను సందర్శించి, నీ యశోకవనమును నామరూపములు లేకుండజేసి, నీ సైన్యమును హతము చేసెనో, ఆ రామునిగూర్చి యిక జెప్పవలసిన దేమియున్నది?

తచ్ఛ్రుత్వా క్రోధ సంయుక్తో వానరం ప్రాహ రావణః,
లోకరావణ మప్యద్య త్వం మాం కిం భీషయ స్యహో,
అర్భక స్త్వం న జానాసి విక్రమం మే ధ్రువం కపే! 45½

ఆ మాటలు విని రావణుడు మండిపడి యంగదునితో నిటులఁ బలికెను. ఓరీ! లోకము లన్నిటిని గగ్గోలుపెట్టిన నన్నుగూడ నీవు భయపెట్టుచుంటివా? ఎంత యాశ్చర్యము? నీవు పిల్లవాడవు గాన నా పరాక్రమము నెఱిగియుండవు, నేను జెప్పెదను వినుము.

---

*వాలి తన చంకలో నిన్ను బెట్టుకొని-వాలివలన రావణునకుఁగలిగిన పరాభవ వృత్తాంత మితరత్ర యెక్కువగా విస్తరించి చెప్పబడియున్నది. అది యెట్లన- "రావణు డొకప్పుడు శత్రుజయమును గోరి బయలు వెడలి సముద్రపు టొడ్డున సంధ్యావందనము చేసికొనుచున్న వాలి వెనుక భాగముగ వెళ్ళి కలియబడగా, వాలి రావణుని తన చంకలో నిమిడ్చుకొని చతుస్సముద్రములను ద్రిప్పి కిష్కింధకు రాగా, అంగదుడు తండ్రి కెదురు వచ్చెను. వాలి యంగదుని దన రెండు చేతులతో నెత్తుకొనబోవగా నతని చంకలో నున్న రావణుడు క్రిందపడెను. పిమ్మట వాలి తన పుత్రుని యుయ్యెల తొట్టిపైన బుట్టబొమ్మనుగా రావణునిఁగట్టెను. ఇట్లు కట్టగా అంగదుని మూత్రధారలచే రావణుడు తడుపబడిన ముఖముగల వాడగుచు నిట్లు కొంత కాలముండెను. ఇట్లు చిరకాలము గడచిన పిదప రావణునకు వెళ్ళిపోవుట కాజ్ఞ నిచ్చెను. అంతటితో నప్పటి నుండియు రావణుడు వాలితో సఖ్యము చేసికొనెను.

శక్రం మాల్యకరం తథా మమ గృహే సమ్మార్జకం మారుతం
సూర్యం తు ప్రతిహారిణం హుతవహం గేహే సదా పాచకమ్,
సోమం ఛత్రధరం తథా వరుణ మప్యాసేచకం వేశ్మని
ప్రాయో దాస్యకృత స్సురాన్కృతవతో మేఽగ్రే వరం స్తౌషి కిమ్. 46½

ఓరీ! దేవేంద్రుడు ప్రతినిత్యము నాకు పుష్పమాలికలు తీసికొని వచ్చి యిచ్చుచుండును. వాయుదేవుడు నాగృహమునందు కసవూడ్చుచుండును. సూర్యుడు ద్వారపాలకుడుగా నుండును. అగ్నిహోత్రుడు నాయింటిలో వంటవాడుగా నుండును. చంద్రుడు నాకు గొడుగుపట్టువాడుగా నుండును. వరుణదేవుడు నీళ్ళు చల్లువాడుగ నుండును. ఇట్లే తఱుచుగ దేవత లందఱును నాకు దాస్యము చేయుచుండగా, నాపరాక్రమము తెలిసికొనకుండగా, సామాన్య మానవుని నాముందు స్తుతించెదవేమి?

దేవా శ్చాపి జితా మయా శివగిరి ర్ద్వాభ్యాం కరాభ్యాం పురా
కైలాసోఽపి సముద్ధృతోఽభవ దలం యేనాశ్రమం వానర!
తస్యాగ్రే మమ కత్థసే కిము ముధా తౌ రాఘవౌ తు క్షణే
హత్వా సూర్యసుతం విభీషణ మహం త్వత్స్యామి శేషా న్కపీన్. 47 ½

ఇదియునుంగాక దేవతలను పలుమార్లు జయించితిని. కైలాసపర్వతమును రెండు చేతులతోనే యవలీలగా నెత్తితిని. అట్టి పరాక్రమశాలినగు నాముందు వ్యర్థముగా రామలక్ష్మణులను గూర్చి యేమి పొగడెదవు? ఆరామలక్ష్మణులను, సుగ్రీవుని, విభీషణుని హతమార్చి మిగిలిన వారలనందరను భక్షించెదను.

శ్రుత్వా తద్వచనం ప్రహస్య నితరాం ప్రాహాఽంగద స్తం పున
ర్నానం వేద్మి దశాస్య!తే బల మహం పాతాళలోకం గతః
*ప్రాశైరేవ బలేర్బవా నతితరాం సంచూర్ణితో భూత్పురా,
కించ త్వం**కృతవీర్యనందన సుతక్రీడా మృగో భూః పురా.* 48½

---

*ప్రాశైరేవ బలే రిత్యత్ర పౌరాణికీ కథేయ మత్రాఽను సంధేయా తథాహి= "ఏకదా జైత్రయాత్రార్థం వినిర్గత్య దశాననః, పశ్య న్నానావిధా న్వీరా న్యయౌ పాతాళ ముత్తమం, తత్ర దృష్ట్వా పురం రమ్యం బలేః కోటిరవి ప్రభం తత్తేజోహత తేజ స్తు పుష్పకం న చచాల వై, తత స్స యం యయౌ తూష్ణీ మేక ఏవ దశాననః, పురం ప్రవిశ్య తద్వారి సందదర్శచ వామనం, కోటి సూర్య ప్రతీకాశం పీతకౌశేయ వాససం, చతుర్భుజం సపత్నీకం ద్వారరక్షణ తత్పరం, ప్రాహ తం తు దశగ్రీవం కోఽత్ర రాజాఽస్తి మే వద, ఇత్యుక్త స్తద్దశాస్యేన నోత్తరం ప్రాహ

*ఆ రావణుని మాటలను విని యంగదుడు నవ్వుచు రావణునితో నిటుల బలికెను. రావణా! నీ బలపరాక్రమములు నాకుఁ దెలియును. నీ వొకప్పుడు 1*బలిచక్రవర్తితో యుద్ధము చేయఁ గుతూహలముతో వెళ్ళి యతని దగ్గర నిల్వబడగా బలిచక్రవర్తి పాచికలాడుచు క్రిందపడిపోయిన పాచికను నిన్ను తెమ్మనగా, ఆ పాచిక నెత్తబోయి దాని కిందను వ్రేళ్ళునలిగి నీ వేడ్చుచుండగా, వాని దాసీలు వచ్చి నిన్ను రక్షించిరిగదా! ఇదియునుంగాక నీవు2 *కార్తవీర్యార్జునునితో యుద్ధముచేయబోవగా, అతడు నిన్ను బంధించి తనకొడుకునకు క్రీడామృగమునుగా జేసె ననుసంగతిగూడ నాకుఁదెలియును.

వామనః, తదా తు బధిరం మత్వా స వివేశ బలే ర్గృహం, తత్ర దృష్ట్వా బలిం పత్న్యా పారి క్రీడన తత్పరం, తస్థౌ తత్ర క్షణం తూష్ణీం బలేర్లక్ష్మీం విలోకయన్ తదా బలేః కరా ద్దూరం క్రీడాపాశో పతద్భువి, త మానేతుం దశాస్యం తం బలి రాజ్ఞాప యత్తదా, రావణోఽపి త మానేతుం యయౌ పాశాంతికం జవాత్, ప్రోచ్చచాల భువః పాశం కరేణ న చచాల సః. వింశద్దోర్భిః క్రమేణాసౌ యావ త్పాశ మచాలయత్, తావ దంగుళయ స్తస్య పాశ భారేణ పీడితాః,న నిష్క్రము పాశతలా చ్చూర్ణితా రుధిరా ప్లుతాః, తదా చుక్రోశ దీర్ఘం స చిరకాలం దశాననః, తతో విహస్య దాస్యా తం పాశ మానాయ్య వై బలిః, ధిగ్గికృత్వా రావణం తం గృహా న్నిష్కాస య ద్బహి, తతో ధృత్వా రాజదూతై స్తదుచ్ఛిష్టైస్తు పోషితః, అశ్వానాం శకృతం నీత్వా ప్రాక్షిప త్ప్రత్యహం బహిః, నర్తనం కారయిత్వా తం కబళించ దదు స్స్త్రియః, ఏకదా ద్వారపం నత్వా ప్రార్థయామాస తం పునః, తేన స్వపాదలగ్న స్స న్పాదాంగుష్ఠేన ఖేఽర్పితః, తదాఽతిముదితో లంకాం, చిరకాలేన రావణః, యయౌ మేనే నిజం జన్మద్వితీయ మివ రావణః, ఇతి.

**కృతవీర్యనందనసుత క్రీడామృగ ఇత్యత్రాపీయం పౌరాణికీ గాథానుసంధేయా- "ఏకదా రావణో దర్పాద్యయౌ హైహయ పత్తనం. బహిర్గతం నృపం జ్ఞాత్వా సహస్రార్జుననామకం, మధ్యాహ్నే రావణ శ్చక్రే రేవాయాం శివపూజనం, అథస్తస్మా న్నర్మదాయా భుజపాశై శ్చసేతువత్, స్తంభయామాస నీరౌఘం జలక్రీడాం గతోఽర్జునః, వేష్టితోఽయుతనారీభి స్తత్తోయం రావణం తదా, ధ్యానస్థం ప్లావయామాస జ్ఞాత్వా తత్కర్మ రావణః. ముక్త్వా ధ్యానాదికం సర్వం యుద్ధం చక్రేర్జునేన సః, తేన బద్ధో దశగ్రీవః కంఠే రంతుం సుతాయ తం, దదౌ దశాననం ప్రీత్యా కాష్ఠనిర్మితహ స్తివత్. కియత్కాలాంతరేణైషః పులస్త్యేన విమోచితః. ఇతి.

1 *దీనివిషయమై యీ పురాణగాథ యిచ్చట ననుసంధేయము. (ఎట్లన)ఒకప్పుడు రావణుడు దిగ్విజయార్థము బయలుదేరి యనేక వీరులను జయించుచు పాతాళలోకమునకు వెళ్ళెను. కోటిసూర్య ప్రకాశమానమైన యా నగరమును జూచి యా తేజస్సుచేత వాని పుష్పకము ని స్తేజస్కమై కదలకపోగా, మెల్లగా తాను పాదచారియై బలిచక్రవర్తి యింటికి బోవుచుండెను. ఆయన గృహము యొక్క బహిర్ద్వారమున ద్వారపాలకుడుగా నున్న వామనమూర్తి కోటి సూర్యప్రకాశమానుడై పీతాంబరమును ధరించి చతుర్భుజములు గలిగి సపత్నీకుడై ద్వారమును గాపాడుచుండెను. అట్టి వామనమూర్తిని జూచి రావణుడు"ఇచ్చట రాజెవ్వడని"వామనుని బ్రశ్నించెనుగాని యతడు వీనికి ప్రత్యుత్తర మీయకపోయెను రావణు డాద్వారపాలకుని చెవిటివానినిగా భావించి తాను బలిచక్రవర్తి సమీపమున కేగెను. ఆ సమయమున బలిచక్రవర్తి

కించాఽహం తవ పూర్వవృత్త మధికం జనామి తే విక్రమమ్
1* శ్వేతద్వీపగతాంగనా కరయుగై స్సంతాడితాస్యో భవాన్,
2** కించేశప్రపదాతిభారవినమత్కైలాసశైలార్దితః
కించాబద్ధ్య 3* పురాఽద్రిణా చిర మభూ ద్రాజ్ఞా భవా న్పీడితః. 49½

పాచికలాడు చుండెను. అతని చేతిలోని పాచిక యొకటి యరుగుక్రింద పడగా, దానిని తీసికొనిరమ్మని రావణునితో జెప్పెను. రావణుడు పాచికను దీసికొని వచ్చుటకై వెళ్లి తన యొక్క చేతితో నెత్తగా పైకి లేవనందున నిరువది చేతులతో నెట్టకేలకు బలాత్కారముగా పాచిక నెత్తెను. కాని యా పాచిక బరువయి దానిక్రింద రావణుని వ్రేళ్ళు పడి నలిగి చేతులు బయటికి తీసికొనలేక యేడ్చుచుండగా బలిచక్రవర్తి రావణుని బలపరాక్రమములకు నవ్వి తన దానిచేత నా పాచికను దెప్పించి "ఓరీ రావణా పాచిక నెత్తలేని నీవా నా మీదకు యుద్ధమునకు వచ్చితివని, రావణుని చివాట్లు పెట్టి తన దాసీలచేతను రావణుని తన గృహమునుండి బయటకు గెంటించెను. ఇట్లు బయటకు గెంటింపబడిన రావణుడు ప్రాణములతో బయటపడెను. కాని రాజదూతలు వానిని బట్టుకొని వానిచేత సేవ చేయించుకొనుచు ఎంగిలియన్నమును పడవేసి పోషించుచు వానిచే గుఱ్ఱపులద్దెలను బయట పారవేయించుచుండిరి -మరియు బలిచక్రవర్తి దాసీలు బుట్టబొమ్మవలె నున్న రావణునిచే నృత్యము చేయించుచు మాధవ కబళము వేయుచుండిరి. ఇట్లు కొంతకాలము బలిచక్రవర్తి దాసీలచే బాధింపబడుచు నొకదినమున ద్వారపాలకుడుగ నున్న వామనుని దగ్గరకు వచ్చి నమస్కరించి తన్నెట్లయిన లంకకు బంపుమని ప్రార్థింపగా, ఆ వామనమూర్తి కరుణించి రావణుని తన కాలిబొటన వ్రేలుసందున నిరికించి యాకసముమీదికి నెగురవేయగా లంకలో వచ్చి పడెను. అప్పుడు రావణుడు తనది రెండవ జన్మగా భావించెను. 2*రావణుడు కార్తవీర్యార్జునునితో యుద్ధము చేయుటకై వాని పట్టణమునకై పోయెను. ఆ సమయమున కార్తవీర్యార్జునుడు నర్మదా నదికి జలక్రీడల నిమిత్తము వెళ్లెనని తెలుసుకొని మధ్యాహ్న సమయ మైనందున దాను శివపూజ చేసికొనుటకై యా నర్మదానదికే రావణుడు వెళ్ళెను. ఇట్లు వెళ్ళి రావణుడు శివపూజ చేసికొనుచుండగా, అతడున్న ప్రదేశమునకు దిగువభాగములో పదివేలమంది స్త్రీలతో జలక్రీడలాడుచున్న కార్తవీర్యార్జునుడు తన సహస్రబాహువులతో నదిలోని నీరును ఆనకట్టవలె నరికట్టగా నీరు పొంగి ధ్యాననిష్ఠుడై యున్న రావణుని ముంచి వేయగా పిదప రావణుడు ఆ కృత్యమును కార్తవీర్యార్జుననిదిగా తెలిసికొని ధ్యానమును వదలి కార్తవీర్యార్జునునితో యుద్ధము చేయుటకై వెళ్ళెను. కార్తవీర్యార్జునుడు రావణుని బంధించి కుమారునకు క్రీడా మృగమునుగా జేసెను. పిదప పులస్త్యు డా సంగతిని తెలిసికొని కార్తవీర్యార్జునుని వద్దకు వచ్చి వానిని బ్రతిమాలి తన మనుమడైన రావణుని విడిపించి తీసికొని పోయెను.

1*శ్వేతదీపగతాంగనాకరయుగైరితి-తద్వీపగత ప్రమదాకరతాడనవృత్తాంతోఽ న్యత్ర ప్రపంచితోఽయ మత్రానుసంధేయః-తథహి-ఏకదా నారదం దృష్ట్వా నత్వా పప్రచ్ఛ రావణః, భగవన్బ్రూహి మే తత్త్వం కుత్ర సంతి మహాబలాః, యోద్ధు మిచ్ఛామి బలిభి స్త్వం జానాసి జగత్త్రయం, ధ్యాత్వా ముని శ్చిరం ప్రాహ శ్వేతద్వీపనివాసిన మహాబలా. మహాకాయా స్తత్ర యాహి మహామతే, విష్ణుపూజారతా యే వై విష్ణునా నిహతాశ్చ యే, త ఏవ తత్ర సంజాతా అజేయాశ్చ సురాసురైః, తచ్ఛ్రుత్వా రావణో వేగా న్మంత్రిభిః పుష్పకేణ సః, యోద్ధుకామో యయౌ గర్వా చ్ఛ్వేతద్వీపాంతికం ముదా, తత్ప్రభాహత తేజస్కం పుష్పకం న చచాల తత్ త్యక్త్వా విమానం ప్రయయౌ స్వయమేవ దశాననః,

*రావణా! మరియు నీ పూర్వవృత్తాంతమును, నీ పరాక్రమమును నేను బాగుగ నెరుగుదును. చెప్పెదను వినుము. ఒకప్పుడు నీవు 1*కైలాసపర్వతము నెత్తినపుడు దానిపైనున్న శంకరు డాగ్రహించి తన పాదాంగుష్ఠముచే కైలాసమును నదుమగా దాని భారముచే కైలాసముక్రిందపడి నలిగిపోబడితివిగదా? ఇదియుంగాక, పూర్వము *అద్రియను వానిచే నీవు కారాగృహమున బంధింపబడితివిగదా!నీ పరాక్రమము నాకు తెలియదాఅని అంగదుడు హేళన చేసెను.

ప్రవిశన్నేవ తద్ద్వీపం ధృతో హస్తేన యోషితా, గచ్ఛంత్యా కస్యచి ద్దాస్యా పుష్పా ణ్యానయితుం వనాత్, తయా పృష్టః కుతః కోఽసి కేన వా ప్రేషితో భవాన్, ఇత్యుక్త్వా లీలయా స్త్రీభి ర్హసంతీభి ర్ముహుర్ముహుః, ముఖేషు తాడితో హస్తై ర్భ్రమితోఽధోముఖం చిరం, ధృత్వైకం తత్పదం తాభిః క్షిప్తఃకందుకవ న్ముహుః, పరస్పరం తు క్రీడంత్యో రావణేన స్థితా స్తతః, ఏతయా లీలయా క్షిప్తః పదేన దశకంధరః, పపాత పరలంకాయాం క్రౌంచాయా శ్చాచకందరే, కృచ్ఛ్రా త్తాభి ర్వినిర్ముక్తోమహాశ్చర్య ముపేయివాన్, చింతయామాస మనసా దుర్మతి స్త్వాశరాధిప, విష్ణునా యే హతా యుద్ధే తేషా మేతాదృశం బలం, తథాఽత్ర నిహత స్తేన శ్వేతద్వీపం వ్రజా మ్యహం, మయి విష్ణు ర్యథా కుప్యే త్తథా కార్యం కరో మ్యహమ్, ఇతి నిశ్చిత్య మనసా వైదేహిం తు జహార సః, ఇతి.

2 *కైలాసశైలార్దిత ఇతి-అత్రేయం కథాఽనుసంధేయా-ఏక దా దశాననః పుష్పక మారుహ్య స్వర్గాదిలోకేభ్య స్సమాగచ్ఛతిస్మ తద్విమానే క్రమా ద్వినిర్గత్య కైలాసశిఖరోపరి తపస్యతో గిరిశస్యోపరి సతి సమాగతే, విలోక్య నందీ విచార్య మనసా తద్గర్వపరిహారాయ తదీయం విమానం తతో నిశ్చలం చకార-కించ హ్యాత్తదుపసారయ నేద మగ్రే చలతీతి దశకంధరో నందినా ప్రోచ్యమానోఽపి తద్వచన మనాదృత్య"కైలాసమేవ దూరే సంస్థాప్య పుష్పక మనేనైవ పథా చాలయేయ మిత్యుదీర్య తథా కర్తుమనా దోర్భి రచలం సముద్ధృతవాన్, తత శ్శంకరోఽపి సర్వం విదిత్వా తద్గర్వపరిహారం కర్తుకామో నిజపాదాంగుష్ఠవినమితం త మకరోత్-తస్యాధస్థ్సితో దశాననో భృశం నిపీడిత శ్చిరం తత్రైవ స్థితవా నంతతఃపర మనేకధా స్తుతిభి స్తోషయిత్వా తత స్తేన విమోచిత ఇతి.

3*అద్రిణా నిపీడిత ఇతి-అత్రేయం కథాఽనుసంధేయా. పురా కదాచి దద్రినామకం కశ్యపాత్మజ మతిబలినం విజాన న్దశానన స్తేన యోద్ధు మగాత్, సోఽపి రావణ మాబధ్య కారాగృహే పాతయిత్వా బహుధా సంపీడ్య తత స్తజ్జనకేన పరిసాంత్విత స్తం విముక్తవా నితి.

1*శ్వేతద్వీపమునందున్న స్త్రీలచే-శ్వేతద్వీపవాసులగు స్త్రీలు రావణుని చెంపదెబ్బలు కొట్టిరను విషయము క్రింది కథవలన విస్తృతముగా తెలియదగినది (అదియెట్లన) ఒకప్పుడు రావణుడు నారదుని జూచి నమస్కరించి మునీంద్రా! నీవు త్రిలోకసంచారివి కాన త్రిలోకములందలి సర్వమును నీకు తెలిసియుండును. నేను యుద్ధము చేయుటకు దగిన బలశాలు రెచ్చటనుండిరో, యథార్థము నాకు చెప్పుమని యడుగగా, నారదుడు కొంచెె మాలోచించి రావణునితో నిటుల చెప్పెను. రావణా! నీతోయుద్ధము చేయదగిన మహా బలశాలురు శ్వేతద్వీపమునందున్నారు. వారలెవ్వరనగా పూర్వజన్మములో విష్ణుపూజచేసిన వారలును, విష్ణుమూర్తిచే చంపబడినవారలును, ఉత్తరజన్మలో శ్వేత ద్వీపములో పుట్టి యున్నారు. ఆ ద్వీపవాసులు సురాసురులకు గూడ

రేరే హీన దశాస్య! రాఘవ మపి త్వ మ్మన్యసే వా సరమ్
కిం గంగా౽పి నదీ శత(క్రతుగజో౽ప్యల్పో గజః కిం భవేత్,
కిన్మార్వ శ్యబలా త్రిలోకవిజయీ వాతాత్మజః కిం కపిః
రేరే మూఢమతే ప్రగల్భవచనైః కాలం వృథా మా కురు 50½

నజేయులు, నీ వచ్చుటకి వెళ్ళుమని నారదుడు చెప్పగా, రావణుడు సంతసించి వేగముగా మంత్రులనుగూడ గొందరను తీసికొని పుష్పకవిమానము నెక్కి యుద్ధకాముడై శ్వేత ద్వీపమును సమీపించెను. కాని యా ద్వీపప్రభావము చేతను తేజోహీనమై విమానము కదలకపోగా విమానము నచ్చట వదలి స్వయముగ పాదచారియయి పట్టణములో ప్రవేశింపబోగా, పూల కోసము పోవుచున్న యొక స్త్రీ వానిని చేతితో బట్టుకొని 'నీ వెవ్వడవు? ఎవడు పంపగా నిచటకు వచ్చుచుంటివి? చెప్పుమని యడుగుచుండగా, మఱికొందఱు స్త్రీలుకూడ వచ్చి ముట్టడించి విలాసముగ రావణుని కాలితో బంతిని తన్నినట్లు తన్నుచు బంతులాటక్రిందబెట్టిరి. మఱికొందరు చెంపదెబ్బలు కొట్టుచుండిరి. కొందరు వాని కాళ్ళుబట్టి గిరగిర త్రిప్పుచు బంతివలె విసరి వేయుచుండిరి. ఇట్లు పరస్పరము రావణుని బంతిగా చేసి యాటలాడుచుండ, వారి చేతులలో నుండి తప్పించుకొను విధములేక విచారపడుచుండ నంతలో నొక స్త్రీ రావణుని తన కాలితో విసరి తన్నగా నా రావణు డాతన్నుతో తనలంక సమీపములో నున్న పరలంకలో క్రౌంచయను తన తోబుట్టువుయొక్క పాకీదొడ్డిలో వచ్చిపడెను. దాని కాశ్చర్యపడి రావణుడు తనమనము నందిటులఁ జింతించెను. విష్ణుమూర్తి చేతులలో జచ్చినవారలు కాన శ్వేతదీపవాసుల కిట్టి బలము చేకూరెను. కాన నేనుకూడ విష్ణుమూర్తి చేతిలో జచ్చితినేని శ్వేత ద్వీపములో బుట్టగలను కాన నిపుడు చేయవలసిన పని యేమనగా విష్ణుమూర్తికి నా మీద నాగ్రహము వచ్చునట్టి పనులను జేయవలయు నని తాను మనస్సులో నిశ్చయించుకొని సీతను హరించె ననియెడి పురాణగాథ యిచ్చట ననుసంధేయము.

2*రావణుడు కైలాసపర్వతము క్రిందపడి పీడింపబడెనను దాని విషయమున క్రిందికథ యనుసంధేయము. ఒకప్పుడు రావణుడు పుష్పకవిమానము నెక్కి స్వర్గాదిలోకములనుండి వచ్చుచుండెను. ఆ విమానము కైలాసపర్వతము మీద తపస్సు చేయుచున్న శంకరుని మీదుగా వచ్చుచుండగా, నందీశ్వరుడు చూచి యావిమానమును గదలకుండజేసెను. ఇంతియేకాక నీ విమానమును దూరముగా దీసికొనిపొమ్మని రావణునితోఁజెప్పెను. కాని రావణు డామాటలను లక్ష్యపెట్టక కైలాసపర్వతమునే దూరమునందు పెట్టి యీ మార్గముననే పోయెదనని బదులు చెప్పి తాను దిగివచ్చి కైలాసపర్వతమును తన భుజముతో నెత్తగా, శంకరు డాసంగతిని దెలిసికొని రావణుని గర్వపరిహారము చేయదలచి తన కాలి బొటన వ్రేలితో కైలాసము నదిమి పెట్టగా, దాని క్రిందనున్న రావణుడు నలిగిపోవుచు కొంత కాలమటులుండి యనేకవిధముల శంకరుని స్తుతించి యెట్టకేలకు వాని వలన విముక్తుడై తన లంక కేగెననియెడి కథ యిచ్చట ననుసంధేయము.

3*అద్రి యను వానిచేఁబీడింపబడెనను విషయమున నీ కథ యను సంధేయము. పూర్వము నందొకప్పుడు కశ్యపుని కుమారుడయిన అద్రియను నతడు మహాబలశాలి యని రావణుడు విని వానితో యుద్ధము చేయుటకై వెళ్ళెను. అతడు రావణుని గట్టిగా బంధించి కారాగృహములోఁబడవేసి యుంచగా, రావణుని తండ్రి యయిన విశ్రవసు మొదలగు వారలు అద్రిని బ్రతిమాలి రావణుని విడిపించుకొని తీసికొని వెళ్ళిరను కథ యిచ్చటఁ దెలిసికొనదగినది.

ఓరీ రావణా! రామునిగూడ నీవు సామాన్య మానవునిగా దలచు చుంటివా? గంగ కూడ నొక సామాన్య నది వంటిదేనా? దేవేంద్రుని యైరావతము కూడ నొక సామాన్య గజమేనా? సర్వలోకములను జయింపగల హనుమంతుడుకూడ నొక కోతిగా నెన్నబడవలసిన వాడేనా? ఓరీ మూఢా! ఇక వ్యర్థపు మాటలచేఁ గాలమును గడపకుము.

సువేలా దాగతో ఽస్యద్య రామ దూతో ఽహ మంగదః,
భూమిజాం వా శిరోవా తే ముంచతా త్స్వరం భవాన్. 51½

నేను సువేల పర్వతమునుండి వచ్చిన రామదూతను. న న్నంగదు డందురు. ఇక మాటలతోఁ బ్రయోజనము లేదు. సీతనైనను విడిచి పెట్టుము. లేక నీ శిరస్సులైనను విడిచి పెట్టుము.(అనగా సీతను విడువక పోయిన నీ శిరస్సును రామచంద్రమూర్తి ఛేదించు నని భావము)

రేరే మూఢమతే! కథన్ను భవతా రామో ఽప్యభూ ద్విస్మృతో
యద్రామస్య శర స్త్వదీయ సహజానాసావసాపంకిలః,
పశ్చాత్తత్ఖర దూషణ త్రిశిరసాం సంక్షాళిత శ్శోణితై
రద్యాపి త్వ మహో న ముంచసి భవన్మౌఢ్యం వచో మే శృణు. 52½

మఱియు నిటుల బలికెను.

ఓరీమూఢా? ఏ రాముని బాణము నీ చెల్లెలిముక్కు చెవులను దెగనరికి పిదప నీ సోదరులగు ఖరదూషణాదులగు పదునాలుగువేల రక్కసులను క్షణములో దెగటార్చెనో, ఆ రాముని గూడ మరచితినా? ఏమి యాశ్చర్యము! ఇప్పటికిని నీవు మూఢత్వమును వదలి పెట్టకపోతివి. నేను జెప్పెడుమాటలను వినుము.

సీతాం ముంచతు సత్వరం రఘుపతి స్సంసేవ్యతాం వై త్వయా
లంకారాజ్య మిదం చిరం భవతు తే భోజ్యం తదైవ ధ్రువమ్.
రేరే రావణ దుర్దశాం తవ పురీ లంకేయ మాప్నోతు మా
మద్వాక్యం న శృణోషి చే త్కపిహతః ప్రాప్స్య స్యరం తత్ఫలమ్. 53½

(నేను జెప్పున దేమనగా) నీవు సీతను వెంటనే విడిచి పెట్టుము. రాముని సేవింపుము. నేను జెప్పినట్లు నీవు చేసితివేని, లంకా రాజ్యము నీకు చిరకాల మనుభవనీయమై యుండును. ఓరీ రావణా! నీ లంకాపురి దుర్దశపాలు కాకుండ నుండునట్లు చూచుకొనుము. నా మాటలు నీవు వినకపోయినచో, వెంటనే వానరులు నిన్ను హతమార్చెదరు. దుష్కృతి ననుభవించెదవు.

రే రక్షఃకులఘాత! మామక మిదం వాక్యం శ్రుతం నో యది
ప్రాయ శ్శీర్ష మిదం త్వదీయ మఖిలం చాజౌ మహీజాపతేః,
నారాచై ర్నిహతం ద్రుతం క్షితితలే త్వాపాతితం సత్వరం
భూతైః కాకశివాదిభిః కబళితం నూనం భవే దాశర! 54½

ఓరీ రాక్షసకులాంతకా! నామాటల నీవు వినకపోతివేని జరుగబోవుదానిని జెప్పెదను వినుము. రామబాణముచే నీ తలలు ఛేదింపబడి భూమిపైఁబడి కాకులు, గ్రద్దలు మొదలగు భూతములచే కబళింపబడుట నిక్కము.

రే పఙ్క్త్యానన! రాఘవో నహి పురా దృష్ట శ్శ్రుతో వా న కిమ్
భూజాతాపహృతౌ విలంబ మవిధాయై వాగతః కిం భవాన్,
కించాధ్వన్యపి విశ్రమం క్షణ మపి త్వం ప్రాప్య కిం నాగత!
స్సంచింత్యాత్మని సర్వ మప్యసుర!తే సంరక్షణీయం కులమ్. 55½
రే నిశాచరనాథ! త్వం మైథిలీం ముంచ సత్వరమ్
కిం త్వయారభ్యతే మిథ్యా పౌరుషస్య ప్రగల్భతా. 56½

ఓరీ రావణా!శ్రీరామచంద్రప్రభువును నీ వెపుడైనను జూచి యుండలేదా?చూడకపోయినను వినియయిననుండ లేదా?సీతను నీవపహరించి తీసికొనివచ్చు నపుడు నీ వాలస్యము చేయకుండగ నెందులకై పరుగిడి వచ్చితివో, యాలోచించుకొనుము. ఇదియునుంగాక, సీతనెత్తుకొని వచ్చునపుడు మార్గములో గూడ నొకక్షణమయిన నెచ్చటను, విశ్రమింపకుండగ నెందున కైవచ్చితివి? ఇదంతయు రామచంద్రమూర్తి చూచినచో చంపివేయునని భయముచేత నేగదా! కాన నీవిదియంతయు బాగుగ నాలోచించుకొని రాక్షస కులమును గాపాడుకొను ప్రయత్నములో నుండుము. ఓ రాక్షసనాయకా! నామాట విని సీతను విడిచిపెట్టుము. నీవు వ్యర్థముగ మిథ్యా పౌరుషమును బ్రకటించుట కారంభించెదవు?

పశ్య వానరరాజస్య సేనాం త్వ మ్మహతీ మిమామ్,
కిన్నరోద్గీత దో స్త్సంభ విక్రమాం సక్రమం పునః. 57½
శ్రుత్వా తద్వచనం నిశాచరపతిః క్రుద్ధో౽బ్రవీ దంగదమ్
రేరే ధిగ్ధి గలం వచోభి మ్మధునాయేనా౽హత స్తే౽పి తా,
తస్యాహో పితృహంతకస్య భవతా దౌత్యం కి మంగీకృతం
నిర్మానా తవ వీరవృత్తి రభవ త్కిం భాషసే త్వం వృథా. 58 ½

లంకను ముట్టడించియున్న యీ గొప్పవానరసైన్యము నొకమాఱు చూడుము. ఆ సైన్యము కిన్నరులచే గొనియాడబడిన బహు పరాక్రమము గలది కాని సామాన్య మయినది కాదు. ఆలసించిన ప్రయోజనము లేదు. ఇట్లు చెప్పుచున్న యంగదుని మాటలను రావణు డాగ్రహించి యంగదునితో నిటుల బలికెను. ఓరీయంగదా? పౌరుషహీనమగు నీ మాటలను కట్టిపెట్టుము. నీదియు నొక బ్రతుకేనా? నీ తండ్రి నే రాముడు చంపెనో, నీ పితృవును జంపిన యా రామునకు దూతత్వము నెటుల నంగీకరించితివి? నీ జీవితము పౌరుషహీన మయినది. వ్యర్థముగ నేల ప్రేలెదవు?

దూత స్స్యా న్నహి భూతలే నృపతినా వధ్యః కదాపీత్యముమ్
ధర్మం సంశ్రితవా నహం కటువచస్సంభాషిణం త్వాం పునః,
నోహ న్మ్యంగద రే కపే! మమ పున ర్ధర్మస్వభావో౽ధునా
నూనం త్వా మవతిస్మ గచ్ఛతు భవా న్శీఘ్రం త్వితో దుర్మతే! 59½

ఓరీ వానరా! రాజగువాడు దూతను జంపగూడదను ధర్మము నమసరించి కర్ణకఠోరముగా మాట్లాడుచున్నను నిన్ను జంపకుండగ విడిచిపెట్టితిని -నిశ్చయముగా నా కుండెడి ధర్మస్వభావమే నిన్నిపుడు రక్షించెను. నీవిక నిచ్చట ప్రేలక యిచ్చటనుండి శీఘ్రముగ నడువుము.

శ్రుత్వా తద్వచనం దశానన మిదం ప్రాహాంగద స్సస్మిత
స్తే౽హో ధర్మపరత్వ మాశరపతే సీతాహృతౌ యత్పునః,
నాశ్రా వ్యద్య త దేత దాశరవిభో స్సందృశ్యతే తే మయా
ధర్మః కిం పరదారకాంక్షిణ మహో మౌర్ఖ్యం త్వదీయం ధ్రువమ్. 60½

ఆ మాటలు విని యంగదుడు తిరిగి రావణునితో నిటుల నవ్వుచు బలికెను. రావణా! నీ ధర్మబుద్ధి మిక్కిలి యాశ్చర్యకరముగా నున్నది. ఏలనన, సీతను దొంగిలించి తీసికొనివచ్చునపుడు నేను వినని యీ ధర్మబుద్ధి యిపుడు నా విషయమై నీకు కలుగుట యాశ్చర్యమే. పరదారాపహరణము ధర్మము కాబోలు. నీ మూర్ఖత్వము నిశ్చయముగ మిక్కిలి యాశ్చర్యకర మయినది సుమా?

ఇత్యంగదవచో ఘాతపీడితో ఽథ దశాననః,
భృత్యా నాజ్ఞాపయామాస ముఖే ఽయం తాడ్యతా మితి. 61½

ఇట్లంగదుడు పరుషముగ మాట్లాడుచుండ నా వాక్యము లనియెడి శరాఘాతములచే రావణుడు మిక్కిలి పీడింపబడి యంగదుని నచట నుండి చెంపదెబ్బలు కొట్టి గెంటివెయ్యమని దూతల కాజ్ఞాపించెను.

తథేతి రాక్షసా స్తే ఽపి నై కే శస్త్రాస్త్రధారిణః.
తారేయం దుద్రువు స్సో ఽపి రాక్షసా న్వీక్ష్య తా న్భృశమ్,
క్రుద్ధ స్సమ్మర్దయామాస పుచ్ఛేన క్షణమాత్రతః,
కించ రాత్రించరేశస్య సంతాడ్య చ ముఖే ష్వలమ్,
ముహు ర్ముహుః కరాభ్యాం తు కరపాదౌ తదీయకౌ.
పుచ్ఛేన పూర్వ మాబధ్య తత స్తూడ్డీయ వేగవాన్,
ప్రాసాదమస్తక శ్శైలే సువేలే రాఘవం యయౌ. 62-65

రావణు డట్లాజ్ఞాపింపగా, నటులనే చేయుదు మని రక్కసులు చెప్పుచు వెంటనే శస్త్రధారులయి యంగదునిమీదఁ గలియబడగా, అంగదుడు వారలను జూచి యాగ్రహించి తనతోకను బెంచి యారక్కసులను జావచితుక కొట్టుటయేగాక రావణుని రెక్కలు గట్టిగ పట్టుకొని యతనిని చెంపదెబ్బలు గూడ గొట్టి వేగముగ పైకెగురుటలో నచటి మేడగూడ పునాదులతో గదలెను. పిమ్మట, అంగదుడు, రామచంద్రమూర్తి యొక్క సమీపమునకు వచ్చుచుండ మేడకూడ నతనిమీద నుండెను గాని యతని కా సంగతియే తెలియదయ్యె. ఇట్లు నెత్తిమీద మేడతో గూడ రామచంద్రమూర్తి సమీపమునకు వచ్చి నమస్కరించెను

ప్రాసాదమస్తకం వీక్ష్య తారేయం రాఘవ స్తదా,
ప్రాహ తం కిం కృతం బాల ప్రాసాదోఽయం కథం త్వయా.
లంకాపురా త్సమానీతః పూర్వమేవ మయా పురీ,
లంకేయ మర్పితా చాభూ న్మిత్రాయాస్మై తతో ధ్రువమ్,
మిత్రవ స్త్విద మద్యాహం తదిదం న స్పృశామి వై. 66-67½

ఇట్లు నెత్తిమీదను బెట్టుకొని వచ్చి నమస్కరించి నిల్వబడియున్న యంగదునిఁజూచి యాశ్చర్యపడి రామచంద్రమూర్తి వానితో నిట్లు పలికెను. ఓరీ! బాలకా నీ నెత్తిమీద బంగరుమేడ యేమిటి! లంకాపురమునుండి యీ మేడ నెట్లు తీసికొని రాగలిగితివి? లంకారాజ్యము నంతను నే నిదివరకే విభీషణున కిచ్చితిని గదా; అందువలన మిత్రుని వస్తువగు దీనిని స్పృశింపను.

ఇత్యుక్తశ్చకిత స్సోఽపి నిరీక్ష్యోర్ధ్వాక్షి మాం స్తుతమ్,
విస్మయం పరమం ప్రాప్య ప్రాహ తం రాఘవం వచః.
రామచంద్ర! మయాఽప్యేత న్నజ్ఞాతం మస్తకేన మే,
సముత్పాటిత ఏవాయ మానీతోఽభూ త్త్వవాంతికమ్.
పునర్నీత్వా పురే తస్మి న్ప్రాసాదం తు యథా స్థితమ్,
సంస్థాప్య పున రాయామి దేవేత్యుక్త్వా నివృత్య చ.
రాఘవానుజ్ఞయాఽఽగత్వా పునర్లంకాం యథాస్థితమ్,
ప్రాసాదం స్థాపయిత్వా చ తత్క్షణే రాఘవం ప్రతి,
సమాగత్య నమస్కృత్య సర్వం తస్మై న్యవేదయత్. 68-72

అని యిట్లు రామచంద్రమూర్తి పలుకగా, కన్నులు పైకెత్తి తన తలమీద నున్న మేడను జూచి యంగదు డాశ్చర్యపడి చేతులు జోడించి శ్రీరామునితో నిటులఁ బలికెను. రామచంద్రా! నే నెగిరి వచ్చుచున్నప్పుడు వేగమున నీ మేడ కూడ వచ్చిన సంగతియే నాకుఁ దెలియదు. నా శిరమునకు దాకి పెల్లగిల్లి వచ్చినది కాబోలు. నేను దీనిని లంకకుఁ దిరిగి తీసికొనిపోయి పూర్వ మున్నచోటుననే పెట్టివచ్చెద నని చెప్పి యచటనుండి మేడతోగూడ లంకకు వెళ్లి పూర్వమున్న చోటుననే పెట్టి క్షణములో దిరిగి రాముని సన్నిధికి వచ్చి నమస్కరించి తిరిగి మేడను లంకలోఁ బెట్టివచ్చిన సంగతిని జెప్పెను.

యుద్ధకాండే ఆశ్చర్యరామాయణే త్రయోదశస్సర్గ స్సమాప్తః
ఆశ్చర్యరామాయణమున యుద్ధకాండమున పదమూడవ సర్గము సమాప్తము
****

చతుర్దశ స్సర్గః - పదునాల్గవ సర్గ

పశ్చాద్రామవిభుః ప్లవంగమయుతో యోద్ధుం వినిష్క్రాంతవా
న్రామాజ్ఞావశతోఽథ వానరవరా స్సర్వేఽపి లంకాపురీమ్,
రుద్ధ్వా దుష్ప్రసహం మహానినద మప్యబ్ధే ర్ద్వినాదం యథా
కుర్వంతోఽపి చ పాదపై స్తు దనుజాన్సంతాడయంత స్త్వితాః. 1

అనంతరము రామచంద్రమూర్తి సర్వవానర సమేతుడై యుద్ధమునకు బయలుదేరెను. పిదప శ్రీ రామచంద్రుని యానతిచే లంకాపురము నంతను ముట్టడించిరి. ఆ వానరుల కోలాహలము రెండవ సముద్రధ్వని యనునట్లుండెను. వానరులు పెద్ద పెద్ద చెట్లను బెల్లగించి తీసికొనివచ్చి చెట్లతో ద్వారములయొద్ద నున్న రక్కసులను జావజితుక గొట్టుచుండిరి.

సర్వద్వారతతిం రురోధ చ తత శ్శాఖామృగాణాం గణః
ప్రాకారంప్రతి దుద్రువుశ్చ హరయః కేచిత్తు భేత్తుం చ తమ్,
దృష్ట్వా తత్కపి చేష్టితం తు దనుజా స్త్రాసం పరం విస్మయం
ప్రాపుః కేచన హర్ష మాపు రధికం యుద్ధోత్సుకా దానవాః. 2

పిమ్మట వానర సమూహము లంకాద్వారము లన్నిటిని ముట్టడించెను. కొందఱు ప్రాకారములను బడగొట్టుటకై బరుగిడుచుండిరి. ఈ వానరచేష్టలను జూచి రాక్షసు లాశ్చర్యమును భయమునుగూడ బొందిరి. యుద్ధకాములగు కొందఱు రక్కసులు మాత్రము తమకు యుద్ధముచేయు సమయము దొరికినది గదాయని సంతసించుచుండిరి.

దృష్ట్వా వానరవాహినీం పున రలం భీత్వా తు హాహాకృతిం
చక్రుః కేచన రాక్షసా స్త్వపసృతాః కేచి త్తత శ్చాపరే,
గత్వా రావణమందిరం సవినయా స్త్వావేదయ న్రావణం
రుద్ధాం వై నగరీం ప్లవంగమబలై శ్శ్రీరాఘవాభ్యా మపి. 3

రెండవ సముద్రమా యనునట్లంతము లేకుండ నుండిన యావానర సైన్యమును గొందఱు రక్కసులు చూచిన మాత్రముననే భయపడి హాహాకారములు

చేయుచుండిరి. మఱికొందఱు పాఱిపోవుచుండిరి. మఱికొందఱు రావణుని సమీపించి లంకను వానరులు ముట్టడించిన విషయములను విన్నవించిరి.

శ్రుత్వా తద్వచనం నిశాచరపతిః క్రుద్ధ ప్లవంగైః పురీం
దుద్ధాం వీక్ష్య చిరం విచింత్య హృదయే ధైర్యం సమాలంబ్య చ,
క్షిప్రం వై ప్రబలాం నిశాచరచమూ మాజ్ఞాపయామాస సా,
నిర్గత్యాఽశు దిశో దశాపి నినదై స్సన్నాదయంతీ గతా. 4

ఆరక్కసులిట్లు చెప్పగా రావణుడు మండిపడుచు వారలు తనకు, జెప్పినది నిజమో కాదో యని స్వయముగఁ దెలిసికొనుటకై మేడపైకివెళ్ళి లంకను వానరులు ముట్టడించినట్లు చూచి తన హృదయమున గొంతతడవు చింతించి పిదప ధైర్యము పూని ప్రబలులగు రాక్షసులను యుద్ధమునకై యాజ్ఞాపింపగా వారలు వెంటనే బయలుదేరి దశదిశలు ప్రతిధ్వని యిచ్చునట్లు సింహనాదములు చేయుచు యుద్ధమునకై వెళ్ళిరి.

కేచి త్త్రేషు హయైః పరే వరగజైః కేచి ద్రథైర్నిర్గతాః
ద్యౌ శ్చాపి పృథివీ తదీయనినదై స్సంపూరితాఽభూద్ధ్రువమ్,
రామార్థే నిజజీవితాన్యపి పరం సంత్యక్తు కామా రణే,
వృక్షైరద్రిభి రాశు తేఽపి హరయో మృత్పాంసుభి స్సంస్థితాః. 5
పూరయంతశ్చ పరిఘా న్నాదయంతో దిశో దశ
ప్రాకారం భేదయంత శ్చ తాడయంతోఽసునా న్స్థితాః. 6

రాక్షసులలో గొందఱు గుఱ్ఱములమీదను, మఱి కొందఱు ఏనుగుల మీదను, కొందఱు రథములమీదను బయలుదేరిరి. ఆ రక్కసుల సింహనాదములచే భూమ్యంతరక్షములు పూరింపబడెను. ఆపక్షమునందున్న వానరులు రాముని విషయమై తమ జీవితములను గూడ విడిచిపెట్టుటకు సంసిద్ధులై యుండిరి. పిమ్మట వానరులు పెద్ద పెద్ద కొండలతోను, చెట్లతోను, మట్టితోను కందకమును బూడ్చి వేయుచుండిరి. మఱియు దశదిశలు మ్రోగునట్లు వానరులు కేకలు వేయుచు ప్రాకారమును బడగొట్టుచు, అడ్డము వచ్చిన రక్కసులను జావచితుక గొట్టుచుండిరి.

ఏతస్మి న్సమయే మహాహవ మభూ చ్ఛాఖామృగాణాం తథా
తద్రాత్రించర సంచయస్య కలహో దైవాసురో వై యథా,
శ్రీరామో జయతీ త్యుదీర్య హరయో రాత్రించరాం స్తాం స్తతో
వృక్షై రద్రి శిలాభిరప్యవిరళం జఘ్ను ర్నఖై ర్ముష్టిభిః. 7

ఈ సమయమున వానరులకును రక్కసులకును గొప్ప పోరాటము జరుగుచుండెను. వానరుల, రక్కసుల పోరాటము చూడ పూర్వము దేవదానవుల పోరాటము జ్ఞప్తికి వచ్చుచుండెను. వానరులు రక్కసులను చెట్లతోను పెద్ద బండలతోను, గోళ్లతోను నశింపజేయుచుండిరి.

రాత్రించరాశ్చ దీప్తాభి ర్గదాభిశ్చ పరశ్వధైః,
ఆత్మనామకథా ముక్త్వా ఘ్నంతిస్మ బహుధా కపీన్. 8

రక్కసులుకూడ వానరులకు తీసిపోకుండ గదలచేతను గండ్రగొడ్డళ్ళచేతను తమ బిరుదు నామములను జెప్పుచు వానరులను దునుమాడుచుండిరి.

సుగ్రీవః ప్రఘసేనాపి హనూమా న్జంబుమాలినా,
విరూపాక్షేణ సౌమిత్రి ర్మైందో వై వజ్రముష్టినా.
తథా ప్రతపనాఖ్యేన నళశ్చాజావయుధ్యత,
యుయుధేఽథ సుషేణ శ్చ విద్యున్మాల్యసురేణ చ.
సుప్తఘ్నయజ్ఞకోపాద్యాః పంచ రామేణ సంగతాః,
అయుధ్యంత మహాకాయా నిశాచరవరా స్తదా. 9-11

అంగదు డింద్రజిత్తుతోడను, విభీషణుడు మిత్రఘ్నుడను రక్కసునితోడను, సుగ్రీవుడు ప్రఘసుడను రక్కసుతోడను, లక్ష్మణుడు విరూపాక్షుడను రక్కసునితోడను, మైందుడు వజ్రముష్టి యనువానితోడను, నళుడు ప్రతపను డనువానితోడను యుద్ధము చేయుచుండిరి. సుప్తఘ్నుడు యజ్ఞకోపుడు మొదలగు బలవంతులైన వారలయిదుగురు రామునితో యుద్ధము చేయుచుండిరి.

గదయా మేఘనాదేన తాడితో వాలినందనః,
జఘాన పాదపేనైవ రథం సాశ్వం ససారథిమ్,
నళః ప్రతవనం చాఽశు పాతయామాస భూతలే. 12½

ఆద్వంద్వయుద్ధములో నింద్రజిత్తు గదతో వాలిపుత్తు డయిన యంగదునిఁ గొట్టగా, ఆ దెబ్బను సహించుకొని యంగదుడు గొప్ప చెట్టును విసరివేయగా, ఇంద్రజిత్తురథము గుఱ్ఱములు, సారథియుగూడ నొక దెబ్బతో నుగ్గునుగ్గయ్యెను. ఆ సమయముననే నళుడు ప్రకంపనుడను రక్కసుని నేలఁగూల్చెను.

తలేన ప్రమమాథాఽశు హనూమా న్జంబుమాలినం
సుప్తఘ్నాదీని రక్షాంసి రామేణ నిహతాని చ,
మైందోఽపి ముష్టినైవాఽశు వజ్రముష్టిం నిహత్య సః
అశ్వాం శ్చ సారథిం చాపి ముష్టినైష జఘాన సః. 13-14½

హనుమంతుడు జంబుమాలియు చేయు యుద్ధములో హనుమంతుడు బంబుమాలిని నొకవ్రేటున హతము చేసెను. శ్రీరామచంద్రమూర్తితో యుద్ధము చేయు సుప్తఘ్నుడు మొదలగు నైదుగురు రక్కసులు శ్రీరామచంద్రుని బాణాగ్నిలో రూపుమాసిరి. మైందుడు వజ్రముష్టియను రక్కసుని నొక పిడికిలి పోటుతోఁ జంపుటయే కాక పిడికిలిపోట్లతోనే యతని గుఱ్ఱములను రథమును సారథినిగూడ హతము చేసెను.

రథచక్రేణ నీలోఽపి నికుంభస్య శిర స్తథా,
సారథే రపి చిచ్ఛేద ద్వివిదోఽప్యశనిప్రభమ్,
సాలేన తాడయామాస తేన సోఽపి మృతిం గతః,
సుషేణో గిరిశృంగేణ విద్యున్మాలిన మాహవే,
పాతయామాస మహతా భిన్న హృచ్చ మమార సః. 15-17

నీలుడు తనతోఁ బోరాడుచున్న నికుంభుని శిరస్సును, అతని రథచక్రముతోనే బ్రద్దలుగొట్టి పిదప దానితోనే యతని సారథినిఁగూడఁ దెగటార్చెను. ద్వివిదుడు తనతోఁ బోరాడుచున్న శనిప్రభుడను రక్కసుని నొక చెట్టుతోఁగొట్టి తెగటార్చెను, సుషేణుడు తనతో యుద్ధము చేయుచున్న విద్యున్మాలి యను వానిని పర్వత శిఖరముతో నొక దెబ్బగొట్టగా, వా డాదెబ్బతో గుండె బ్రద్దలయి చచ్చెను.

తదాఽఽసీ త్తుములం యుద్ధం కపీనాం రక్షసా మపి
రక్షసాం వానరాణాం చ శరీరేభ్యోఽసృగాపగాః,
కేశ శాద్వల భూయిష్ఠా ప్రస్రవంతిస్మ విశేషతః. 18½

అప్పుడు రక్కసులకును, వానరులకును సంకుల యుద్దము జరిగెను, రక్కసులయొక్క వానరులయొక్క శరీరములనుండి రక్తనదులు ప్రవహించుచుండెను. ఆ నదులలో రక్కసుల కేశములే యొక నీటి నాచుగ నుండెను.

రక్షసాం చ ప్లవంగానాం యుధ్యతా మస్తగో రవి,
నిశాయుద్ధ మభూ త్తేషా మన్యోన్యం బద్ధవైరిణామ్.
ఏతస్మి న్సమయే ఘోరే రాక్షసోఽసీతి వానరాః
హరి శ్చాసీతి రక్షాంసి జఘ్ను రన్యోన్య మాహవే. 19-20½

ఇవ్విధముగ వానరులు, రక్కసులు సంకుల సమరము చేయుచుండ సూర్యాస్తమయ మయ్యెను, కాని వారలు యుద్ద మాపక రాత్రి భాగమునగూడ యుద్దము చేయుచునే యుండిరి. పరస్పరము బద్ధవైరు లయి చేయుచున్న యీ ఘోరనిశాయుద్ధమున నొకరి నొకరు గుర్తించుకొనలేక రక్కసులను భ్రాంతితో వానరులే వానరులను జంపుకొనుచుండిరి. ఇట్లే వానరులను భ్రాంతితో రక్కసులే రక్కసులను జంపుకొనుచుండిరి.

క్రమా చ్ఛాఖామృగా ఏవ రాక్షసా న్దశనై స్తతః
వ్యదారయ న్విశేషేణ క్షోభయామాసు రాశరాన్. 21½

ఆ రాత్రి యుద్ధములో క్రమముగా వానరులే రక్కసులను పండ్లతోఁ గొరికి, గోళ్ళతో జీరి నెక్కువగ హతమార్చుచుండిరి.

దృశ్యాదృశ్యతయాస్థితా న్రఘుపతి స్సౌమిత్రి రప్యాహవే
బాణైః పన్నగ సన్నిభై ర్వినిహతాన్ ద్వౌ చక్రతు శ్చాశరాన్,
దుర్ధర్షో యమశత్రు సారణ శుకా స్తద్వజ్రదంష్ట్ర శ్శరై
శ్శ్రీరామేణ హతాః, పరేత్వపసృతా శ్శేషాయుషి శ్చాఽహవే. 23

రామలక్ష్మణు లిరువురుకూడ యుద్ధములో జీకటిలో కన్పడి గన్పడకుండ నుండిన రక్కసుల నందఱను తమ వాడి బాణపరంపరలచే హతము చేయుటయేగాక తమతో బోరాడుటకు వచ్చి యుద్ధము చేయుచున్న దుర్ధర్షుడు, యమశత్రువు, శుకసారణులు, వజ్రదంష్ట్రు డను నీ యైదుగురిని శరపరంపరలచే హతమార్పగా మిగిలినవారు తొలగి పారిపోయిరి.

తదా వాలిసుత శ్చాఽపి మేఘనాదస్య సారథిమ్,
తురంగా న్నిజఘానాఽశు హతాశ్వో రావణి ర్రుతమ్.
సంత్యజ్య తు రథం సద్య స్తతోఽంతర్ధాన మాప్తవాన్,
అంగదస్య తు తత్కర్మ తుష్టువు శ్చ సురా అపి. 23-24½

ఇంద్రజిత్తుతో అంగదుడు యుద్ధము చేసి వాని రథమును, గుఱ్ఱములను, సారథిని హతమార్చగా, ఇంద్రజిత్తు విరథుడైనను తన మాయాప్రభావముచే నంతర్ధానము నొందెను. అంగదుని శౌర్యమును పనిని దేవతలుకూడ కొనియాడిరి.

ఏవం దశాస్యతనయో వాలిపుత్రేణ నిర్జితః,
దారుణం క్రోధ మాపన్న శ్శరవర్షం వవర్ష సః.
అదృశ్య ఏవ భూతానా మంతరిక్షే స్థిత స్తతః,
రాఘవౌ వానరాం శ్చాపి పీడయ న్నిశితై శ్శరైః. 25-26½

ఇవ్విధముగ నింద్రజిత్తు అంగదునిచే యుద్ధములో పరాభవింపబడుటచే విశేషముగ క్రోధము గలవాడై యెవరికిఁ గన్పడకుండ నంతరిక్షమునం దుండి వానరులమీదను, రామలక్ష్మణులమీదను శరవర్షమును వర్షించుచుండెను. ఆ బాణములచే వారలు కడుబాధలు పడుచుండిరి. నాగాస్త్రమును రామలక్ష్మణుల మీదను బ్రయోగించెను.

శరపాతాంతరే రామః పతితోఽభూ త్తతఃపరమ్,
లక్ష్మణోఽపి పపాతాఽశు శరబంధేన మూర్ఛితః.
నిశ్చేష్టౌ రాఘవౌ తత్ర శయానౌ హరయోఽఖిలాః,
పరివార్య స్థితాః ప్రాప్య విషాదం పరమం తదా. 28½

ఆ బాణవర్షము తమమీద నెక్కువగ వర్షించుచుండుటచేతను, ఇంద్రజిత్తు నాగాస్త్ర ప్రయోగము చేయుటచేతను, రామలక్ష్మణు లిరువురుకూడ మూర్ఛితులై భూమిపైఁబడిరి ఇట్లు భూమియందు నిశ్చేష్టులయి పడియున్న రామలక్ష్మణులను వానరులందఱు చుట్టుకొనియుండిరి, వానరు లందఱు మిక్కిలి విచారముతో నుండిరి.

పౌనః పున్యత ఏవ మా శరపతే స్సూనుశ్శరై ర్మర్మసు
ద్వావేతౌ నృపపుత్రకౌ నిహతవాం స్తద్రాఘవౌ మూర్ఛితౌ,
నిశ్చేష్టౌ పరివార్య తస్థు రనఘౌ శాఖామృగా రాఘవౌ
కుర్వంతః పరిదేవనం తు బహుధా త్యక్త్వా రణం చింతయా. 29½

ఇంద్రజిత్తు శరపరంపరలచే నెడతెగకుండ రామలక్ష్మణులను గొట్టుటవలన మూర్ఛితులై, నిశ్చేష్టులయి పడియున్న వారలను (రామలక్ష్మణులను) వానరు లందరు చుట్టుకొని యుద్ధమును విడిచి విచారముతో విలపింప దొడగిరి.

ఈక్షంతో ఽపి దిశో ఽంతరిక్షమపి తే వాతాత్మజాతాదయో
మాయాచ్ఛన్న మలం నచైవ దదృశు పఙ్క్త్యాననస్యాత్మజమ్,
పశ్చా దింద్రజితా ఽఽత్మన శ్శరచయై ర్బద్ధౌ రణే రాఘవౌ
దృష్ట్వా హృష్టమనా నిశాచరవరా నుచ్చై స్స్వరేణాహ సః. 30½

హనుమంతుడు మొదలగు వానరులు శత్రువగు నింద్రజిత్తు కన్పడు నేమో చంపివేయుదుమని నలుదిశలను ఆకసమును బరిశీలించి చూచిరి. కాని రాక్షసమాయచే ప్రచ్ఛన్నుడై యున్న యతడు కన్పడకపోయెను. పిదప ఇంద్రజిత్తు తన నాగపాశములచే పైవిధముగ రామలక్ష్మణులను బంధించిన హేతువుచే సంతోషపడుచు దన యనుచరులగు రక్కసులతో నీక్రింది విధముగ బలికెను.

ఏతస్మా చ్ఛరబంధనా త్తు దనుజా నేమౌ పున ర్భ్రాతరౌ
శక్యౌ మోక్షయితుం సురైరపి పరైర్వాపి ధ్రువం వానరాన్,
యూథేశా నపి సత్వరం మమ శరై ర్విద్ధా న్విధాతుం యతే
ఇత్యుక్త్వా నిశితైశ్శరై స్తు నితరాం వివ్యాధ శాఖామృగాన్. 31½

ఓరక్కసులారా! సోదరులగు రామలక్ష్మణు లిరువురును నాశరబంధములచే బద్ధులయిరి. బద్ధులయి యున్న వీరి శరబంధమును ఇంద్రాది దేవతలు సయితము వదిలించలేరు. ఇది నిక్కము. ఇంక కొందఱు వానరయూథపతు లుండిరి. వారలనుగూడ హతము చేయుటకు ప్రయత్నించుచున్నానని చెప్పి వానర సేనానాయకులను గూడ మిక్కిలిగా తన బాణ వర్షముచే ముంచివేసెను. (అనగా చావగొట్టెను.)

నీలం వాలిసుతం గవాక్షశరభౌ వాతాత్మజం ఋక్షపం
మైందం చ ద్వివిదం చ యూథపవరా నన్యాంశ్చ సంతాడ్య సః,
లంకాం తు ప్రవివేశ చాఽహ పితరం సంప్రాప్య తస్మై హతౌ
నాగాస్త్రేణ తు రాఘవా వథ సుతం త్వాలింగ్య తుష్టావ సః 32½

పిదప ఇంద్రజిత్తు నీలుని, అంగదుని, గవాక్షుని, శరభుని, హనుమంతుని, జాంబవంతుని, మైందద్వివిదులను, ఇతర యూథనాయకులను గూడ తన బాణపరంపరలచేఁ జితుకగొట్టి లంకకుఁ దిరిగివెళ్ళి తండ్రిని సమీపించి వానితో రామలక్ష్మణులు తన నాగాస్త్రముచే బద్ధులయి మూర్ఛిల్లి పడియుండిరను విషయము చెప్పగా, రావణుడు సంతోషపడి కొడుకును గౌగలించుకొని పొగడెను.

సంప్రహృష్టో దశకంధరో౽థ మహిజాసంరక్షిణీం రాక్షసీ
మాహూయైవ మువాచ తౌ నృపసుతౌ ద్వౌ రాఘవౌ త్వాహవే,
నూనం మత్సుతమేఘనాదనిహతౌ మత్పుష్పకే భూమిజా
మారోప్య త్రిజటే త్వ మాశు మహిజాం నీత్వా తు తౌ దర్శయ. 33½

పిమ్మట రావణుడు సంతోషముతో నుండి సీతాదేవినిఁ గాపాడుటకై యశోకవనమునం దుంచిన త్రిజట మొదలగు వారిని రప్పించి యిట్లు చెప్పెను. రామలక్ష్మణు లిరువురు యుద్ధభూమిలో నా కుమారుడగు నింద్రజిత్తుచేఁ జంపబడిరి. ఓ త్రిజటా! సీతను పుష్పకవిమానముమీదను గూర్చుండబెట్టుకొని తీసికొని వెళ్ళి రామలక్ష్మణుల నామెకుఁ జూపింపుము. (అని చెప్పెను.)

ఏవం రావణచోదితా ద్రుత ముపాదాయా౽థ తత్పుష్పకం
నీత్వా౽శోకవనస్థితాం తు మహిజా మారోప్య తత్పుష్పకే
తస్యై దర్శయితుం నినాయ సవిధం రామస్య తద్రాక్షసీ
దృష్ట్వా తౌ జనకాత్మజా౽పి పతితౌ భూమ్యాం రురోదాధికమ్. 34½

ఇట్లు రావణునిచేఁ బ్రేరేపింపబడిన త్రిజట వెంటనే పుష్పక విమానమును దీసికొనివెళ్ళి యశోకవనమునందున్న సీతాదేవిని దానిమీద నెక్కించుకొని రామలక్ష్మణుల నామెకు జూపించుటకై తీసికొని వెళ్ళగా, నిశ్చేష్టులయి పడియున్న గాయములతో నిండియున్న రామలక్ష్మణులను సీతాదేవి చూచెను.

పరివార్య తు తౌ తత్ర సంస్థితాం శ్చింతయా౽న్వితాన్,
నిరీక్ష్య శోకసంతప్తా మూర్ఛితా౽భూత్ క్షణం తు సా. 35½

ఇదియుం గాక నిశ్చేష్టులయి పడియున్న రామలక్ష్మణులను చుట్టుకొని యచట విచారముతో నిండియున్న వానరులనుగూడ జూచి రామలక్ష్మణుల కపాయ మేదియో కలిగినదని నిశ్చయించి యనేకవిధములుగ విలపింప దొడగెను. (సీత యీ క్రిందివిధముగ విలపించెను)

కన్యాలక్షణవి ద్ద్విజైర్మమ పురా యద్దీర్ఘ సౌభాగ్యకం
ప్రోక్తం తద్వితథం కథ న్ను భవితా కేశా స్సమా స్సంస్థితాః.
స్నిగ్ధా శ్చాంగుళయ స్సమా మమ పున, ర్దంతా స్త్వలం సంగతా
జంఘేఽరోమశ ఏవ మే కథ మహో దౌర్భాగ్య మిద్భ గ్భవేత్. 36½

కన్యాలక్షణములను బాగుగ గుర్తెరిగిన జ్యోతిష్కులు పూర్వము నాకు దీర్ఘ సౌమంగల్య సౌభాగ్యములు చెప్పియుండిరి. ఆదియంతయు వ్యర్థమెట్లగును? (త్రికాలజ్ఞులు చెప్పినవి యనృతము లెట్లయ్యెనని భావము) ఇదియునుం గాక. సాముద్రిక శాస్త్ర ప్రకారము దీర్ఘసౌమంగల్యము గలవారి కుండవలసిన లక్షణము లన్నియు నాకుండెను గదా? కేశముల కొన లెచ్చుతగ్గు లేకుండనుండెను. వ్రేళ్ళు వంకర లేకుండ నుండెను. మరియు కలియకుండ నుండెను. పలువరుస కలసి యెడము లేకుండ నుండెను. పిక్కలు రోమరహితములుగా నుండెను. ఇట్టి దీర్ఘ సుమంగలీత్వ లక్షణము లుండగా నాకిట్టి దౌర్భాగ్య మెటుల వచ్చెనని విలసించెను.

లోకే దృష్టిపథం గతో రఘుపతే స్సంగ్రామభూమౌ పున
ర్జీవ న్నైవ నివర్తతే హి నితరాం కాలోఽప్యజేయః కిల,
నో శోచామి పతిం త్వహం న చ పున స్సౌమిత్రిముఖ్యానపి
ప్రాయ స్త్ర జ్జననీం తథా మమ పున శ్శ్వశ్రూం తు శోచా మ్యహమ్. 37½

మఱియు సీత యిటుల విలపించెను. (ఏమన) రణరంగములో నా భర్త కంటబడిన శత్రువు తిరిగి బ్రతికి యవతలకుఁ బోలేడుకదా? కాలమహిమ యేమి? దీనినిబట్టి విచారించిన కాల మజేయము. నేను నా భర్తను గూర్చికాని, నా మరదియగు లక్ష్మణుని గూర్చికాని యంతగ దుఃఖపడుటలేదు. ఇక నేమన నా భర్తగారికి తల్లియును, నాకత్తయు నగు పెద్దదైన కౌసల్య పుత్రదుఃఖము నెట్లు సహింపగలదో? యని యామెను గూర్చి విశేషించి దుఃఖపడుచుంటినని విలపించు చుండెను.

ఇత్యేవం పరిదేవనం కృతవతీం భూమ్యాత్మజాతాం ప్రతి
ప్రాహైవ త్రిజటా విషాద మధునా మా గాస్త్వ మబ్జాననే,
భర్తాఽయం తవ జీవతి ధ్రువ మిదం తత్కారణం వచ్మ్యహం,
యద్యేవం సుభగే విమాన మధునా త్వాం ధారయేన్నైవ హి. 38½

ఇట్లు విలపించుచున్న సీతాదేవిని నోదార్చుచు త్రిజట యామెతో నిటులఁ బలికెను. తల్లీ! నీవు దుఃఖింపకుము. నీ భర్త జీవించియే యున్నాడు. ఇది నిక్కము. దానికిఁ గారణమును జెప్పెదను వినుము. నిజముగా నీ భర్త కపాయము సంభవించునెడల దౌర్భాగ్యురాల వగు నిన్ను పుష్పక విమానము మోయదు. (అనగా, ఇట్టి నీ వెక్కిన పక్షమున విమానము కదలనేరదని భావము).

సంగ్రామే నిహతే విభౌ క్షితిసుతే!యోధా స్తదానీం పున
ర్నో పర్యుత్సుకతాం వ్రజంతి విగతోత్సాహో భవేయు శ్చ తే,
ఉద్విగ్నా న భవ త్యసౌ కపిచమూ స్తస్మాదిమౌ నోహతౌ,
పశ్య త్వం పరిశీలనేన న మయాఽప్యుక్తం తవాగ్రేఽనృతమ్. 39½

ఓదేవి!నిజముగా తమ ప్రభువున కపాయము వాటిల్లినచో యోధు లగువారలు సంతసముగ నుండరు. వారలుత్సాహరహితులై యుందురు. ఇచ్చట వానరసైన్యము తొందరపాటుతో నుండుట లేదు. అందువలన గూడ రామలక్ష్మణులు హతులు కాలేదు. నీవు కూడ పరిశీలించి చూడుము. నేనెప్పుడు నీముందు అనృతమును జెప్పియుండలేదు.

కిం చేదం శృణు దేవి తౌ తు మహతీ లక్ష్మీ శ్శ్రితై వాధునా
నూనం దేవి గతాయుషాం తు భవితా వైరూప్యమాస్యేష్వలమ్,
శోకం సంత్యజ వచ్మి హేతు మపరం నో రాఘవౌ సంగరే,
శక్యౌ జేతు ముభా వపి త్రినయన బ్రహ్మాదిభి ర్వాసురైః. 40½

దేవీ! మఱియొక సంగతినిఁ జెప్పెదను వినుము. రామలక్ష్మణుల ముఖశోభ యేమాత్రముకూడ తగ్గలేదు. నిజముగ మృతినొందిన వారల ముఖమునందు వికార రూపమేర్పడును అందువలన నీవు శోకింపకుము. నీకు మఱియొక కారణముకూడ జెప్పెదను, రామలక్ష్మణులను యుద్ధములో చతుర్ముఖములు గల బ్రహ్మకాని మూడు నేత్రములు గల శంకరుడు కాని జయింపలేరు. ఇతరుల సంగతి యేమి చెప్పవలయును?

శ్రుత్వా త ద్వచనం ముదం హ్యుపగతా సీతా తతో ఽభూత్పురీం,
లంకాం పుష్పక మప్యరం త్రిజటయా ప్రావేశితం వై పునః
తస్మా త్సాఽప్యవరుహ్య త త్త్రిజటయా పశ్చా దశోకే వనే,
మందం రాత్రిచరీభి రేవ మహిజా ప్రావేశితాభూ త్క్రమాత్. 41½

ఆ త్రిజట చెప్పిన మాటలను సీత విని యామె మనశ్శాంతి సంతోషములు కలది కాగా, త్రిజట తిరిగి యామెను విమానములో నశోకవనమునకుఁ దీసికొని వెళ్ళెను. సీత విమానమునుండి దిగుటతోడనే రాక్షసస్త్రీలు వచ్చి యామెను దీసికొని వెళ్ళి యథాస్థానమున ప్రవేశపెట్టిరి.

ఆశ్చర్య రామాయణే యుద్ధకాండే చతుర్దశ స్సర్గ స్సమాప్తః
ఆశ్చర్య రామాయణమున యుద్ధకాండమున పదునాల్గవ సర్గము సమాప్తము

****

పంచమదశ స్సర్గః - పదునైదవ సర్గ

పశ్చా త్తచ్ఛరబంధ బద్ధవిగతజ్ఞానౌ తు తౌ రాఘవౌ
శ్రుత్వా పజ్క్తిముఖానుజ శ్శుచ మవాప్యాగత్య తత్సన్నిధిమ్,
దృష్ట్వా తచ్ఛరతల్పగౌ నృపసుతా వేవం శుశోచాఽధికం
యౌ ద్వా వాశ్రితవా నహం త్వగతిక స్తౌ ద్వౌ ప్రసుప్తా వితి. 1

పిదప రామలక్ష్మణులు శరబంధముచే బద్ధులై తెలివిలేకుండ పడియుండిరని విభీషణుడు విని మిక్కిలి దుఃఖపడుచు వారల సమీపమునకు వచ్చి శరతల్పమునందున్న వారలను చూచి యీ విధముగ విలపించెను. (ఏమన) ఏ రామలక్ష్మణులను దిక్కులేని నేనాశ్రయించితినో, ఆ రామలక్ష్మణులకే యిట్టి యాపద సంభవించెను గదా (యని విలపించెను.)

కించైవం విలలాప సోఽహ మధునా జీవన్నపి క్ష్మాతలే
నూనం స్యాం మృతకల్ప ఏవ రిపు రద్యాభూ త్సకామో ధ్రువమ్,
ఇత్యేవం విలపంత మాశరపతే ర్భ్రాత్వాస్య వై సోదరం
సుగ్రీవోఽథ సుషేణ మాహ వచనం కర్తవ్య మాలోచ్య సః. 2

మఱియు విభీషణు డిటుల విలపించెను. ఎట్లన నేనిక భూమిమీద జీవించియున్నను నిశ్చయముగ మృతప్రాయుడనే. నాశత్రువగు రావణుడు నిజముగ చరితార్థు డయ్యెను అని యిట్లు విలపించుచున్న విభీషణుని సుగ్రీవు డోదార్చి పిదప తన మామయైన సుషేణునితో నిటులఁ జెప్పెను.

హత్వా రావణ మాహవే సహసుతం శక్రో యథా స్వశ్రియం
భూజాతామహ మానయేయ మధునా తౌ రాఘవౌ మత్పురీమ్,
నీత్వా తత్ర సుషేణ!రక్షతు భవా నేవం తదావేదితః
ప్రాహైనం శ్వశురోఽపి తస్య మనసా సంచింత్య సుర్యాత్మజమ్. 3

సుషేణా! నీవు రామలక్ష్మణులను నానగరమునకు (కిష్కింధకుఁ) దీసికొని పోయి యచటఁ గాపాడుచుండుము. నేను రావణునితో యుద్ధము చేసి వాని నెట్లయినను జంపి సీతాదేవినిఁ దీసికొని వచ్చెదను. పూర్వము దేవేంద్రుడు

రాక్షసులచే నపహరింపబడిన స్వర్గలక్ష్మిని దిరిగి తీసికొని వచ్చినటులనే నేను దెచ్చెదను. సందియము లేదని చెప్పుచున్న సుగ్రీవునితో సుషేణుడు చక్కగ నాలోచించి యిటుల బలికెను.

పురా దైవాసురే యుద్ధే నిహతా న్రాక్షసై స్సురాన్,
నిరీక్ష్యాఽంగీరసః పశ్చా దోషధీభి శ్చికిత్సితాన్.
అకరో దోషధీ రాశు తా ఏవాఽనయితుం భవాన్,
ద్రోణాచలస్థితా స్సర్వాః ప్రేషయే ద్వానరా న్విభో.
తాసు సంజీవినీ ముఖ్యా విశల్యకరణీ తథా,
తే ద్వేచాఽనయితుం క్షిప్రం ప్రేషయేతి జగాద సః. 4-5-6

వానరరాజా! పూర్వము దైవాసుర యుద్ధము జరిగినపుడు రాక్షసులు దేవతులను హతము చేయగా, బృహస్పతి (దేవగురువు) విచారించి సంజీవిని మొదలగు నోషధులచే దేవతలకు చికిత్సచేసి జీవింపజేసెను. ఆ యోషధులు ద్రోణగిరియందున్నవి. వానిని తీసికొని వచ్చుటకు వెంటనే తగిన వానరులను నీవు పంపవలసినది. తుదకు ఓషధు లన్నిటిలోను సంజీవిని, విశల్యకరణి, అనునోషధులు రెండును ముఖ్యములు. ఆ రెండిటిని వానరులను బంపి తెప్పింపుమని సుషేణుడు చెప్పెను.

ఏతస్మి న్సమయే మహీధ్రచయం సంచాలయ న్సాగరే
పర్యస్య న్జలమబ్ద మంబరగతం క్షిప్యం స్తదా మేదినీం,
వృక్షాం శ్చాపి చ కంపయ న్నిజగతే ర్వేగేన తార్క్ష్యస్తదా
తత్రాగత్యాతు రాఘవౌ నిజకర ద్వంద్వేన సంస్పృష్టవాన్. 7

ఈ సమయమున తన గమనవేగముచే, పర్వతములు సైతము నూగు లాడునట్లు చేయుచు సముద్రజలము నల్లకల్లోలము చేయుచు మేఘములను చెల్లాచెదరు చేయుచు భూమిని కంపింపజేయుచు నిట్టి మహావేగముతో గరుత్మంతు డచటకు వచ్చి రామలక్ష్మణులను తన చేతులతో దాకెను.

పశ్చా త్తే శరభూతపన్నగవరా శ్శ్రీరాఘవాంగస్థితా
స్తత్తార్క్ష్యాగమనం నిరీక్ష్య చకితా దూరం తదా దుద్రువుః,
యై స్తౌ రాఘవలక్ష్మణౌ తు నితరాం బద్ధా వభూతాం పురా
కిం చ స్పర్శత ఏవ తస్య నితరాం స్నిగ్ధావభూతాం చ తౌ. 8

ఆ గరుత్మంతుని రాకను జూచియే భయపడి రామలక్ష్మణుల శరీరములయందు బాణములుగా గుచ్చుకొని యున్న నాగాస్త్రములు (సర్పములు) పారిపోయెను. (ఏ నాగాస్త్రములచే రామలక్ష్మణులు బద్ధులై యుండిరో ఆ నాగాస్త్రములు పారిపోయెను) ఇంతియేకాక గరుత్మంతుడు రామలక్ష్మణుల శరీరములను స్పృశించుటచేతను వారి శరీరములు పూర్వముకంటె శోభిల్లుచున్నవై వ్రణరహితములయి యొప్పుచుండెను.

వైనతేయ కరస్పర్శా ద్యథా సుప్తోత్థితౌ తథా,
రాఘవా వుత్థితౌ సద్య స్తయో స్తేజోఽప్యభూన్మహత్,
వీర్యం బలం తథోత్సాహో బుద్ధి శ్చ ద్విగుణం త్వభూత్. 9½

గరుత్మంతుని హస్తస్పర్శచేతను రామలక్ష్మణులు నిద్రనుండి లేచిన వారలవలె దిగ్గున లేచిరి. గరుత్మంతుని స్పర్శచేతను వారలకు తేజస్సు బలము, వీర్యము, ఉత్సాహము, బుద్ధి మొదలగునవి ద్విగుణము లయ్యెను.

పశ్చా దేవ మువాచ తార్క్ష్య మనఘ శ్శ్రీరామచంద్రోఽపి తమ్
శ్రీమ న్నో దశకంధరాత్మజభవం కష్టం ప్రసాదా త్తవ,
దూరాపేత మభూ ద్యథా దశరథం తాతం తు మే త్వాం పున
ర్దృష్ట్వా మే హృదయం ప్రసీదతి మహా న్దివ్యాకృతిః కో భవాన్. 10½

పిమ్మట శ్రీరామచంద్రమూర్తి గరుత్మంతునితో నిటుల బలికెను. శ్రీమంతుఁడా! రావణుని వలన మాకుఁగలిగిన కష్టము నీ యనుగ్రహమువలన నివృత్తి యయ్యెను. ఓ మహాత్మా! నిన్ను జూడ మా తండ్రియగు దశరథుని జూచినట్లుగనే నా హృదయము సంతోషపడు చున్నది. దివ్యపురుషుడవగు నీ వెవరవో నాకుఁ జెప్పవలయును. (అని రామచంద్రమూర్తి యడిగెను.)

శ్రుత్వా తద్వచనం ప్రహృష్టహృదయ స్తార్క్ష్యోఽబ్రవీద్రాఘవం
శ్రుత్వా వాం శరబంధ మాశు యువయో స్సాహ్యం విధాతుం త్వహమ్,
సంప్రాప్తోఽస్మి యువాం శ్రితా న హి శరా మాయా బలా ద్రావణే
స్సర్పా ఏవ శరా బభూవు రపరే నో మోచయిష్యం త్వమూన్. 11½

ఆ మాటలు విని గరుత్మంతుడు సంతోషించినవాడై రామచంద్రమూర్తితో నిటులఁ బలికెను. రామచంద్రప్రభూ! మీరలు నాగాస్త్రబద్ధు లయిన సంగతిని విని మీకు సహాయము చేయుటకై నేనిచ్చటకు వచ్చితిని. మీశరీరముల

నా(శయించినవి కేవలబాణములు కావు. అవి సర్పములే. ఇం(దజిత్తుయొక్క మాయా(పభావముచేతను బాణరూపములతో మీ శరీరము నా(శయించినవి. వీనిని నాకంటె నితరు లెవ్వరును వదిలింపలేరు.

ఏతస్మా చ్ఛరబంధనా త్సున రిమౌ మన్మోచితౌ వై యువామ్
కర్తవ్యో న హి నిత్యమాహవతలే నూనం (ప్రమాద స్త్వయా,
సర్వే రా(త్రిచరా స్స్వభావకుటిలా మాయావిన స్తే త్వయా
విశ్వాస్యా న హి రావణం సహసుతం హత్వా (ప్రియాం (ప్రాప్స్యసి. 12½

రామచం(ద్రా! యీ శరబంధమునుండి పై కారణమువలన నేను స్వయముగ వచ్చి మిమ్ములను నాగాస్త్రబంధనమునుండి విడిపించితిని. నీ వెప్పుడును రాక్షసుల విషయమై పరాకుగా నుండకుము. ఎందువలన ననగా, రాక్షసులు కుటిలస్వభావము గలవారును, మాయికులును గాన వారి నెప్పుడును, నమ్మియుండగూడదు. నేను దివ్యదృష్టితో జెప్పుచున్నాను. నీవు తప్పక రావణుని పు(త్రమి(త్ర పరివారయుతునిగా౯ జంపి సీతను దిరిగి పొందగలవు.

దాసభూతే మయి విభో (ప్రసాదం కర్తు మర్హసి,
అనేన దాస్యవిధినా కృతార్థో ఒహం న సంశయః.
*మదభీష్టం చ భవతా పూరితం పౌర్వికం స్మర,
ఇతః పరం న సంభాష్యం మయా ఒత్ర రఘునందన!
అనుజ్ఞాం దేహి మే స్వామి స్సమయే మా మనుస్మర,
ఇత్యుక్త్వా రాఘవౌ నత్వా (ప్రవిశ్య గగనే యయౌ. 13-15½

---

*మదభీష్టమితి - తదభీష్ట మనేన కిం పూరిత మిత్యాశంకా సముదేతి - అ(త్రేదం సమాధేయమ్-కించ, అ(త్రేం(దజితా నాగాస్త్ర(ప్రయోగే కృతే రామలక్ష్మణా వజ్ఞాతగారుడాస్త్రౌ వా, ఆహోస్వి ద్విస్మృతతదస్త్రౌ వా, నాద్యః తస్యకౌశిక (ప్రసాదలబ్ధనిఖిలశస్త్రాస్త్రత్వాత్, న ద్వితీయ, సకలశస్త్రాస్త్ర స్మృతిమతో రామస్య తస్యైతస్య విస్మృతే రసంభవాత్, కథ మనాహూతో ఒయ మాగత ఇత్యాశంకాయా అపి అగ్రే వక్ష్యమాణ మేవ సమాధేయం-అ(త్రేదం రహస్యం-పురా ఒవతితీర్షౌ రామాదిత్వేన మహావిష్ణౌ వైనతేయ మంతరా శంఖచ(క్రాదీ నప్యాత్మనా సహా ఒవతారాయా ఒ ఒజ్ఞాపయతి సతి"తతో మమాప్యాగంతు మాజ్ఞాం దేహీతి"వైనతేయేనాపి సం(ప్రార్థిత స్త మేవం భగవా నువాచ మమైతావతైవాలమితి, తతో న హి క్షణ మపి వినా త్వయా ఒత్ర వస్తు మిచ్ఛామీతి పున రుక్తో నిర్బంధిత శ్చ భగవా నేవ మనుజగ్రాహ, యదా శ(త్రుభి ర్నాగాస్త్రం (ప్రయుజ్యతే తదా గారుడాస్త్ర మహం న (ప్రయోక్ష్యే, త్వమేవతదవసర మవేక్ష్య మదంతికమాగత్య నాగాస్త్ర మవధూయ త(ద్రూపేణ సేవాం మమ విధాతు మర్హసీతి, తదాజ్ఞప్తత్వాద్వైనతేయ స్స్వయ మేవ సాక్షాదిహాగత ఇతివేద్యం -వాల్మీకిరామాయణే" న చ కౌతూహలం కార్యం సఖిత్వం (ప్రతీత్యాదినాపీద మేవ సూచితమితి వేద్యమ్.

*రామచంద్రప్రభూ! నేను నీ దాసుడను. నాయందు నీ వనుగ్రహమును జూపింపుము. ఈ విధముగా నేను నీకు దాస్యము చేయుటచేఁ గృతార్థుడనైతిని, సందియము లేదు. నా కుండెడి కోరికను నీ వీ విధముగఁబూర్తిచేసినందుకుఁ గృతజ్ఞుడను. పూర్వపు సంగతిని జ్ఞప్తికి తెచ్చుకొనుము. ఇంతకంటె నెక్కువగ నేను మాట్లాడుటకు వీలులేదు. నాకిక ననుజ్ఞ నిమ్ము. అవసరము కలిగినపుడు నన్ను స్మరింపుము అని చెప్పి రామలక్ష్మణులకు నమస్కరించి యంతరిక్షమునుఁ బ్రవేశించి వెళ్లెను.

ద్వష్ట్వా తౌ విరుజౌ ప్రహృష్టమనస శ్శాఖామృగా యూథపాః
లాంగులా న్దుధువు శ్చ కేచన పరే నేదు శ్చ భేరీః పరే
ఆజఘ్ను శ్చ మహీరుహా న్సుమహత స్తూత్పాట్య చాఽస్ఫోట్య తే,
లంకాద్వార ముపాయయుః పున రలం యుద్ధోత్సుకాస్తేఽఖిలాః. 16½

---

*నా కోరికను బూర్తిచేసితివి-ఇచ్చట నొక యాశంక కలుగును (ఏమన) గరుత్మంతున కుండిన కోరిక యేమి? రామచంద్రమూర్తి యా కోరిక నెటులఁబూర్తిచేసెను? అను విషయమున క్రింది గాథ యనుసంధేయము- ఇచ్చట నింద్రజిత్తు రామలక్ష్మణులను నాగాస్త్రముచే బంధించినపుడు రామలక్ష్మణులు గారుడాస్త్రమును బ్రయోగించినచో వెంటనే నాగాస్త్రబంధము తొలగిపోవును. కదా! యటుల చేయకపోయిన కారణమేమి? 1రామలక్ష్మణులకు గారుడాస్త్ర విషయము తెలియదా? 2లేక, మొదట గారుడాస్త్ర విషయము తెలిసినను, పిదప మరచిరా? అను ప్రశ్నకలుగును. కాని రెండు ప్రశ్నలు సమంజసములు కావు. విశ్వామిత్రుని యనుగ్రహముచే రామలక్ష్మణులు సకల దివ్యాస్త్రప్రయోగోప సంహారములను దెలిసికొనినవారలుగాన గారుడాస్త్ర ప్రయోగ విషయము తెలియదని చెప్పుట సరికాదు. సమస్త శస్త్రాస్త్రముల స్మృతి గల రామలక్ష్మణులు గారుడాస్త్ర విషయము మరచినారనుట యంతకంటె సరికాదు. కాన రామచంద్రమూర్తి గరుడాస్త్రమునేల ప్రయోగింపలేదనియు ఆహ్వానము లేకుండగ గరుత్మంతుడెట్లు వచ్చెనను నా శంకకు సమాధానముగ నీ రహస్య విషయ మిచటఁదెలిసికొనదగినది. పూర్వము శ్రీ మహావిష్ణువు భూమియందవతరింపదలచి శంఖచక్రములకు, తన పాన్పయిన శేషునకు, భూమియందు అవతరించవలసినదిగాఁజెప్పుచుండగా, వాహన మయిన గరుత్మంతుడు "నేను భూమియందవతరించి నీ సేవచేసికొను నవకాశము గలుగజేయుమని నిన్నువిడిచి క్షణమైన నుండలేనని"భగవంతుని బ్రార్థింపగా, భగవంతుడిటుల ననుగ్రహించెను. (ఏమన) శత్రువులవలన నాగాస్త్ర ప్రయోగము జరిగినప్పుడు నేను దానికిఁబ్రతిక్రియ గారుడాస్త్రమును ప్రయోగింపను, నీవే యా సమయమును గనిపెట్టి నాయొద్దకు వచ్చి నాగాస్త్రబంధమును దొలగింపజేసి యవ్విధముగ నా సేవను జేయుము అని యాజ్ఞాపింపబడినందున గరుత్మంతుడే సాక్షాత్తుగ నిచటకు వచ్చెనని తెలియదగును. వాల్మీకిరామాయణమునగూడ గరుత్మంతుడు రామునితో జెప్పుటలో "మనకుండెడి సఖ్యము విషయమిచ్చట సంభాషింపదగినది కాదు" అని సూచనము చేయబడెను.

రామలక్ష్మణులు తిరిగి యారోగ్యవంతు లగుటవలన వానరులు వానరసేనాధిపతులుగూడ మిక్కిలి సంతోషించిన వారలైరి. వారిలో గొందఱు సంతసముతో తమ తోకల నాడించు వారలును, మఱి కొందఱు సింహనాదములను జేయువారలును, మఱికొందరు భేరీలను మ్రోగించువారలయి యుండిరి. కొందఱు పెద్ద పెద్ద చెట్లను బెల్లగించి భుజములు చరుచుకొనుచు యుద్ధాభిలాషులయి లంకా ద్వారమునకుఁ దిరిగి వచ్చిరి.

వానరాణాం మహానాదా న్నిశమ్య సదసి స్థితః,
దశాననోఽబ్రవీ త్తత్ర సంస్థితా న్సచివా న్నృపః.
నినాదోఽయం సుమాఽఽశంకాం రాక్షసా జనయ త్యలమ్,
రామలక్ష్మణయో ర్నాగబద్ధయో ర్వనచారిణామ్.
దుఃఖకాలే కథం హర్ష స్సంభూతో జ్ఞాయతాం ద్రుతమ్,
ఇత్యుక్తా స్తే ద్రుతం గత్వా ప్రాకార మధిరుహ్య తే.
విముక్తౌ రాఘవౌ వీక్ష్య సమేత్యాఽఽహు ర్దశాననమ్. 17-20

వానరుల కోలాహలమును సభలో నున్న రావణుడు విని యచ్చట నున్న మంత్రులతో నిటులఁ బలికెను. ఈ వానర కోలాహలము నాకు సంశయమును గలుగజేయుచున్నది. (ఏలనన) రామలక్ష్మణులు నాగపాశబద్ధులై యుండ వానరు లందఱును దుఃఖముతో నుండవలసిన ఈ సమయమున వీరలకు సంతోషమెట్లు కలిగెనో, మీరలు కారణమును దెలిసికొనుడని చెప్పగా వారలు ప్రాకారము నెక్కి రామలక్ష్మణులు నాగపాశ విముక్తు లయినట్లు చూచి తిరిగి రావణుని యొద్దకు వచ్చి రామలక్ష్మణులు నాగపాశ విముక్తులయి నట్లు వారలు చెప్పిరి.

తతో విషణ్ణో దశకంధరోఽథ
ధూమ్రాక్ష మాహోఽమిత విక్రమం తమ్,
బలేన యుక్తో మహతా వధాయ
రామస్య నిర్యాహి రణాయ శీఘ్రమ్. 21

పిదప రావణుడు విషాదము నొంది ధూమ్రాక్షునిఁ బిలిచి యిట్లు చెప్పెను. ధూమ్రాక్షుడా! నీవు బహుపరాక్రమశాలివి, కావున తగిన రాక్షససైన్యమును వెంటబెట్టుకొని యుద్ధములో వానర సహితముగా రామలక్ష్మణులను వధించుటకు బయలుదేరుము.

దశాననవచ శ్శ్రుత్వా నమస్కృత్య చ రావణమ్
బలేన మహతా యుక్తో రథారూఢో యయౌ చ సః. 22

ఇట్లు రావణుడు చెప్పగా ధూమ్రాక్షుడు సంతోషించి వెంటనే గొప్ప రాక్షససైన్యమునుగూడ వెంటబెట్టుకొని రథారూఢుడై యుద్ధభూమికి వెళ్ళెను.

స సైన్యం వీక్ష్య ధూమ్రాక్షం వానరా యుద్ధకాంక్షిణః,
వినేదుః పాదపై ర్ఘోరం యుద్ధం చక్రు ర్నిశాచరైః.
రాక్షసా దారితాః కేచి త్పరే రాశీకృతా ద్రుమైః,
దన్తై ర్విదారితాః కేచి చ్చూర్ణితా శ్చ పరేఽద్రిభిః,
వానరైర్నిహతా స్సర్వే కేచి ద్భ్యో విప్రదుద్రువుః. 23-24½

యుద్ధకాము లయిన వానరులు సైన్యసమేతుడై వచ్చుచున్న ధూమ్రాక్షునిఁ జూచి సింహనాదములు చేయుచు వృక్షములు తీసికొని వానితో రాక్షసులను జావకొట్టుచు ఘోరయుద్ధమును జేయుచుండిరి. వానరులు కొందరు రక్కసులను గోళ్ళతో చీల్చివేయుచుండిరి. కొందఱు రక్కసులను చెట్లతో గొట్టి రాశిగాఁ బడవేయుచుండిరి. కొందరు రక్కసులను పండ్లతో గొరికి చంపుచుండిరి. కొందఱు వానరులు కొండలు విసిరి రక్కసులను చూర్ణము చేయుచుండిరి. మొత్తము మీద రక్కసు లందఱు వానరులచే హతము చేయబడిరి మిగిలినవారలు కొందఱు పారిపోయిరి.

స్వసైన్యం విద్రుతం వీక్ష్య ధూమ్రాక్షో ముసలై స్తథా,
పట్టసై ర్భిండివాలై శ్చ దారయామాస వానరాన్.
శిలాం తు మహతీం పశ్చా దానీయామితవిక్రమః,
హనూమా న్పాతయామాస ధూమ్రాక్షస్య రథోపరి.
పపాత తత్ప్రహారేణ రథో భువి హయై స్సహ,
గిరిశృంగ మథాఽఽనీయ ధూమ్రాక్షస్య శిరోఽంతరే.
పాతయామాస హనుమాం స్తేన భూమ్యాం పపాత సః. 25-28

ఇట్లు తన వెంటవచ్చిన రక్కసుల గుంపు చెల్లాచెదరయి పోగా, ధూమ్రాక్షుడు క్రుద్ధుడై ముసలములతోనుఁ పట్టసము లను నాయుధములతోను, భిండివాలములను శస్త్రములతోను వానరులను జీల్చిచెండాడెను. ఈ సమయమున హనుమంతుడు పెద్దబండ నొకదానినిఁదీసికొనివచ్చి ధూమ్రాక్షునిరథముమీదను విసరిపడవేయగా, ఆ దెబ్బతో రథము గుఱ్ఱములు సారథియునుగూడ

హతమయ్యెను. పిమ్మట హనుమంతుడు పర్వతశిఖరమును పెకలించుకొని వచ్చి ధూమ్రాక్షుని తలమీదను గొట్టగా, ఆ దెబ్బతో ధూమ్రాక్షుడు భూమి పై తుత్తునియలై పడి మృతినొందెను.

శ్రుత్వా తం నిహతం దశాననవిభుః క్రుద్ధో భుజంగో యథా
నిశ్వస్యోష్ణమథాంతికస్థ మసురం తం వజ్రదంష్ట్రం పునః,
ప్రాహైవం ద్రుత మద్య గచ్ఛతు భవా న్రాత్రించరై రన్వితః
ప్రోక్తస్త్వేవ మథో నిశాచరయుతో యోద్ధుం తు వవ్రాజ సః. 29

ఇట్లు ధూమ్రాక్షుడు హతు డయినట్లు రావణుడు విని తోక త్రొక్కిన త్రాచుపామువలె బుసకొట్టుచుఁ బిదప తన సమీపములో నున్న వజ్రదంష్ట్రునితో నిటులఁ బలికెను. వజ్రదంష్ట్రా! నీవు రాక్షస సైన్యముతో గూడి యుద్ధమునకై బయలుదేరుము అని చెప్పగా వజ్రదంష్ట్రుడు తథా స్తని చెప్పి వెంటనే రక్కసులను వెంటబెట్టుకొని యుద్ధమునకు వెళ్ళెను.

వజ్రదంష్ట్రో భృశం క్రుద్ధః కాలానల ఇవ స్థితః,
శర వర్షం వవర్షాఽశు వానరేషు విశేషతః.
తత శ్శాఖామృగాః క్రుద్ధా స్తలైశ్చ చరణై రపి
ముష్టిభి ర్జానుభి శ్చాపి ద్రుమై శ్చాఽజఘ్ను రాశరాన్,
హరి ర్యథా క్షుద్రమృగాం స్తథాఽంగద
శ్చకార యుద్ధం పితృతుల్యవిక్రమః,
ప్రగృహ్య శైలం విపులం త్వథాఽశరే
నిపాతయామాస తతో హతోఽసురః. 29-32

వజ్రదంష్ట్రుడు కాలాగ్నివలె మండిపడుచు వానరులమీదను బాణవర్షము కురిపించుచుండెను. కాని వానరులంతకంటె క్రుద్ధులయి చెంపదెబ్బలతోను పాదతాడనములతోను పిడికిలి పోట్లతోను మోకాలి పోట్లతోను చెట్లతోను వాని వెంటవచ్చిన రక్కసులను హతము చేయుచుండిరి. "సింహము క్షుద్రమృగములను హతముచేసి నట్లు" రక్కసులగుంపును అంగదుడు హతముచేయుచు నొక పెద్ద కొండను దీసికొనివచ్చి వజ్రదంష్ట్రుని మీద బడవేయగా దానితో వజ్రదంష్ట్రుడు హతుడయ్యెను.

హతశేషా స్తు దనుజా దుద్రువూ రాక్షసేశ్వరమ్,
వజ్రదంష్ట్రం హతం ప్రాహూ ర్విభవే తే నిశాచరాః. 33

చావగా మిగిలిన రక్కసు లచ్చట నిలువలేక రావణుని సమీపము నకు బరుగిడి వజ్రదంష్ట్రుడు కూడ జచ్చెనను వార్తను రావణునకుఁ జెప్పిరి

విషణ్ణో రావణః పశ్చా దకంపన మువాచ సః,
భవా న్నేష్యతి కాకుత్స్థౌ వానరాం శ్చ రవే స్సుతమ్.
రథ మాస్థాయ నిర్యాహి యోద్ధు మాశరసంయుతః,
ఇత్యుక్తో ఽకంపన శ్చాపి రథారూఢో బలాన్వితః.
నిర్యయౌ తస్య సవ్యం తు నయనం వ్యస్ఫుర త్తదా,
మహోత్పాతా వినిష్క్రాంతా స్తానాదృత్య సో ఽవ్రజత్. 34-36

రావణుడామాట విని చాల విషాదము నొంది పిదప దగ్గర నున్న యకంపనుడను వానితో నిటులఁ బలికెను - అకంపనా! వానరులను వానరరాజును రామలక్ష్మణులను గూడ నీవు జయింప సమర్థుడవు. కావున రక్కసులతో గూడి రథారూఢుడవై యుద్ధమునకు బయలుదేరుము - అని చెప్పుటతోడనే అకంపనుడు రాక్షససైన్యముతో గూడి రథారూఢుడై యుద్ధభూమికి బయలుదేరెను. కాని యతని యెడమకన్ను బయలుదేరుట తోడనే యదరుటయే కాక యనేకములగు నుత్పాతములు (అరిష్ట చిహ్నములు) బయలుదేరెను. వాని నన్నిటిని లక్ష్యపెట్టక శీఘ్రముగ వెళ్ళెను.

గత్వా రణభువం సో ఽపి శరై రాశీవిషోపమైః,
క్రోధా దభ్యహన త్తీవ్రం వానరా న్యూథపా న్రణే. 37

ఇట్లు వెళ్ళి యకంపనుడు సర్పతుల్యము లయిన బాణములతో తీవ్రముగా వానరులను వానరయూథ నాయకులను గూడ గొట్టుచుండెను.

హరయ స్తత్ర న స్థాతుం శక్తా యోద్ధుం తు కిం పునః,
భగ్నా స్తస్య శరై స్సర్వే దిశో దశ విదుద్రువుః,
ఏతస్మి న్నంతరే వీరో మారుతి శ్శృంగ ముత్తమమ్,
ఉత్పాట్య తం గృహీత్వా ఽఘువేగేనా ఽగత్య రక్షసః,
చిక్షేప తస్య శిరసి పపాత చ మమార సః. 38-39½

వానరులెవ్వరు నకంపనుని ముందు యుద్ధము చేయుటకు సమర్థులు కాకపోవుటయే కాక నుండుటకు గూడ సమర్థులు కాకపోయిరి. వానరులు పదిదిక్కులకుఁ బారిపోవుచుండిరి. ఈ సమయమున మహావీరుడగు హనుమంతుడు గొప్ప పర్వతశిఖరము నొకదానిని బెల్లగించి తెచ్చి యకంపనుని నెత్తిమీద విసరివేయగా దానితో నతడు చచ్చెను.

చమూపతిం హతం వీక్ష్య రాక్షసా వ్యథితా స్తతః,
త్యక్తప్రహరణా శ్శేషా లంకా మేవ ప్రదుద్రువుః. 40½

సేనానాయకు డయిన యకంపను డిట్లు హతుడగుట తోడనే పిదప నచటనున్న రక్కసులు దుఃఖపడుచు దమ యాయుధములను గూడ నచటనే విడిచి చావగా మిలిగినవారలు లంకకుఁ బారిపోయిరి.

తతో దేవగణా స్సర్వే సుగ్రీవప్రముఖా శ్చ తే,
రాఘవౌ చ మహాబాహుం మారుతిం తుష్టువు స్తదా. 41½

పిమ్మట దేవతలు సుగ్రీవుడు మొదలగు వానరులు రామలక్ష్మణులను మహాబల పరాక్రమశాలి యగు హనుమంతునిఁ బొగడిరి.

హతశేషా స్తతో గత్వా రాక్షసా స్తు దశాననమ్,
అకంపనవధం ప్రాహు రభూ ద్దీనముఖ స్తు సః. 42½

హతశేషులగు రక్కసులు పిదప రావణుని యొద్దకేగి యకంపనుడు చచ్చిన వృత్తాంతమును జెప్పగా, నతడు విచారగ్రస్తు డయ్యెను.

ఆశ్చర్యరామాయణే యుద్ధకాండే పంచదశ స్సర్గ స్సమాప్తః
ఆశ్చర్యరామాయణమున యుద్ధకాండమున పదునైదవ సర్గము సమాప్తము
****

యుద్దే వినిహతం శ్రుత్వా రాక్షసేశ స్త్వకంపనమ్,
విచార్య బహుధా ప్రాహ ప్రహస్తం నికటస్థితమ్. 1

అకంపనుడు యుద్ధములోఁ జచ్చిపోయినట్లు దూతలవలన రావణుడు విని మిక్కిలి విచారపడి, పిదప సమీపములో నున్న ప్రహస్తునితో నిటులఁ బలికెను.

నూనం త్వద్య భవా నహం మమ సుతో భ్రాతా కనిష్ఠ స్తథా
తత్పుత్రౌ రిపుణాఽఽహవే పున రలం యోద్ధుం సమర్థా స్త్విమీ,
తస్మా ద్వానరవాహినీభి రధునా యోద్ధుం వ్రజ త్వాం పున
ర్వీక్ష్యైవాశ్వభివిద్రుతా స్స్యు రథవా మోక్ష్యంత్యసూ న్వానరాః. 2

ఓ ప్రహస్తా! యిపుడిక శత్రువుతో యుద్ధము చేయదగిన సమర్థత గల వారము మన మైదాఱుగురము మాత్రమే యుంటిమి. (వారలెవరన) నీవు, నేను ఇంద్రజిత్తు, కుంభకర్ణుడు, కుంభకర్ణుని పుత్రులగు కుంభనికుంభులునై యుండిరి. అందువలన నీవిపుడు యుద్ధమునకై బయలు దేరుము. నిన్ను జూచుటతోడనే భయపడి వానరులు పరుగులిడుదురు. లేక గుండెలు బ్రద్దలయి చచ్చిపోదురు.

శ్వోవాఽప్యద్యతు వా ధ్రువం హి భవితా జాతస్య మృత్యుస్తతో
గేహే వై మరణా ద్గదేన శుభదా శూరస్య యుద్ధే మృతిః,
శ్రుత్వా తద్వచనం ప్రహస్తతనుజోఽ ప్యాహాథ పఙ్క్త్యాననం
రాజ న్పూర్వగతం ప్రతి త్వ మధునా చింతాం విముంచ ధ్రువమ్. 3

ప్రహస్తా! మనమిక మరణమునకును భయపడవలదు (ఏలనన)" జాతస్య హిమరణం ధ్రువ"మ్మను న్యాయముచే పుట్టినవానికి నేడో రేపో యెప్పుడో యొకప్పుడు మరణము తప్పదు-శూరుడైనవాడు రోగముతో తీసికొని యింటిలో చచ్చుటకంటె యుద్ధములో చచ్చుట శ్రేయస్కరము అని చెప్పగా ప్రహస్తుడు రావణునితో నిట్లు పలికెను. రాజా! పూర్వము జరిగినదానికి నీవు వగవకుము.

పూర్వం పఙ్క్తిముఖాధ్య! మే బహు ధనం దత్వాచ సన్మాన్య మామ్,
సంతృప్తం త్వకరో ధ్రువా నవసరే మత్తః ఫలాకాంక్ష్యలమ్,
*కాలేఽస్మి నృణమోచనం మమ పున ర్యుక్తం తతోఽహం పున,
ర్దారా న్పుత్రహితాం స్త్వదర్థ మధునా త్యక్త్వాఽఽజి మేష్యా మ్యరమ్. 4

రావణప్రభూ! నీవింతకు పూర్వము ధనకనక వస్తువాహనములను విశేషముగ నాకిచ్చుటయు, నన్ను బహువిధముల గౌరవించుటయు, నా వలన సమయము వచ్చినపుడు ఫలమును గోరియే కదా చేసితివి. ఇట్టి

*కాలేఽస్మి నృణమోచనంత్వితి - అత్రేదమవధే యమ్-అత్ర దశాననం ప్రతి త్వదీయధనానుభవా త్త్వదర్థ మఖిలం సంత్యజ్యాఽంతతః ప్రాణా నపి వితీర్య త్వదీయ ఋణం విమోచయేయ మితి ప్రహస్తేన ప్రతిపాదితం-భారతయుద్ధే ప్యేవం సంధృశ్యతే-తథాహి దుర్యోధనేన"స్వపక్షే యోద్ధు మాగచ్ఛత మితి"

భీష్మద్రోణౌ సంప్రార్థితౌ తావేవ మూచతుః" "అర్థస్య పురుషో దాసో దాసోర్థోనాస్తికస్యచిత్" ఇతి న్యాయ మనుసృత్య త్వద్ధనభోగేన వయం త్వదీయాఏవేతి. కించ, తే తథైవ చక్రుః- పరంతు స్వయ మధర్మపక్షే యోత్స్యామోవయ మితి తే విదం త్యేవ, కించ యుద్ధకాలే ప్రతిదినం ధర్మరాజస్య జయోస్త్వితి ధ్యాత్వైవ యోద్ధుం తే వవ్రజుః, ప్రకృతే రావణ స్త్వధర్మే ప్రవ ర్తత ఇతి జానన్నపి ప్రహస్త"స్తస్య ధర్మాధర్మవిచారేణ మమ కిం ఫల మితి, సంచింత్య తత్పోషిత మదీయ దేహస్య తత్కార్యావసరే వినియోగ ఏవ ధర్మ ఇతి నిశ్చిత్య చ, స్వధర్మం స్వయ మాచరతిస్మ-ఏవంచ రాజ్ఞా క్రియమాణానాం పాపానాం తదనుచరా నోత్తరవాదిన ఇతి ధర్మోఽనేన వేద్యతే-నన్వేవం స్థితే విభీషణకృతం కార్య మసమీచీన మేవేతి ద్యోత్యతే నహి విభీషణస్య స్వార్జిత మస్తి, నాపి పిత్రార్జితం, సర్వమపి రావణార్జిత మేవ, తతో భీష్మద్రోణావివ విభీషణోఽపి కథం న ప్రావర్తత? న హి సమయే కేవలం ముఖపరావృత్తి రేకైవ, కింతు శత్రుపక్షప్రవేశేన స్వామి ద్రోహశ్చేత్యాశంకా సముదేతి - తథాపీద మత్ర సమాధేయమ్. భీష్మద్రోణౌ ధర్మస్వభావావపి రజోగుణభూయిష్ఠావేవేతి తదీయచర్యయైవ విస్పష్టం భవతి, శ్రీకృష్ణ స్త్వవతారమూర్తి రితి జ్ఞాత్వాపి పుష్పైః పూజనీయం భగవంతం నిరాయుధం బాణై ర్బాధితవా న్భీష్మ?, నేదం సాత్త్వికలక్షణం భవితు మర్హతి. విభీషణస్తు జాత్యా రాక్షసోఽపి ప్రకృత్యా సాత్వికః ధర్మనిష్ఠశ్చ, తత ఏవ సీతాపహరణక్షణ మారభ్య రావణతిరస్కార పర్యంతం నయభయాభ్యాం యావత్కథనీయం తావద్దశాననం ప్రతి కథితవానేవాయమ్, పరంతు తత్కథనం వ్యర్థ మభూత్. "గురో రవ్యవలిప్తస్య కార్యాకార్య మజానతః, ఉత్పథం ప్రతిపన్నస్య పరిత్యాగో విధీయత, ఇతి వచన మనుసృత్య అంతత స్తం విసృజ్య రాఘవం శరణం యయౌ, సామాన్యవిశేషయో ర్విరోధే విశేషస్యైవ గ్రాహ్యత్వా దితివేద్యమ్.

*నీ ఋణమును నేను దీర్చుట నాకు న్యాయము - ఇచ్చట నీ క్రింది విషయము గమనింపదగియున్నది. (ఏమన) నీ ధనమును నే ననుభవించుటవలన నీ కొఱకై సర్వమును విడిచి తుదకు ప్రాణములను గూడ నిచ్చి నీ ఋణ విమోచనము చేసెదనని ప్రహస్తుడు చెప్పెను.

స్థితిలో నీకీ కిష్టసమయమున*నీ ఋణమును నేను దీర్చుకొనుట నాకు న్యాయము కావున దారపుత్రాదులను తుదకు ప్రాణముల మీద నాశను విడిచి యిప్పుడే యుద్ధమునకుఁ బోవుదును.

ఇత్యుక్త్వా దశకంధరం బలయుత స్తూర్ణం ప్రహస్త స్తతో
నిర్గత్యాఽశు రథం సువర్ణరచితం చాఽరుహ్యా సేనాపతిః,
వ్యూఢేనైవ బలేన మంత్రిభి రపి ద్వారా త్తు పూర్వాత్తతో
నిష్క్రాంతో మహతా సువాద్యనినదేవాబ్ధిం యథా పూరయన్. 5

ఇటులనే భారతయుద్ధమునగూడ గన్పడుచున్నది (ఎట్లన) తన పక్షమున యుద్ధము చేయుటకు రమ్మనమని దుర్యోధనుడు భీష్మద్రోణులను ప్రార్థింపగా వారలు దుర్యోధనునితో నిటుల బలికిరి. దుర్యోధనా! అర్థమునకు పురుషుడు దాసుడు కాని అర్థము పురుషునకు దాసుడు కానేరదు."ఈ న్యాయము ననుసరించి నీ ధనమును మే మనుభవించుట వలన మేము నీకు దాసులమై యుండవలసినదేయని చెప్పి యటులనే చేసిరి, కాని తాము అధర్మపక్షములో యుద్ధము చేయబోవుచున్నామని వార లెరిగి యుండియు ప్రతిదినము ధర్మరాజునకు జయము గలుగ వలయునని తలంచుచునే యుద్ధమునకుఁబోవుచుండెడి వారలయి యుండిరి ప్రకృతమున రావణు డధర్మముగఁ బ్రవర్తించుచుండెనని ప్రహస్తుడు తెలిసికొనినవాడై యుండియు, రావణుని ధర్మాధర్మములను విచారింప నాకేమిపని యని యాలోచించి యతనిచేఁబోషింపబడిన తన దేహమును అతనికి పనిబడినప్పుడు వినియోగించుటయే తన ధర్మమని నిశ్చయించి తన ధర్మమును దా ననుష్ఠించెను. ఇందువలనఁదెలియబడు ధర్మమేమనగా రాజుచేసిన పాపములకు భృత్యులు ఉత్తరవాదులు కారని తెలియబడుచున్నది. ఇట్లుండ, విభీషణుడు చేసిన పని యేమాత్రము సమంజసముగ లేదని కొంద ఱాశంకించెదరు. (ఏలనన) విభీషణునకు స్వార్జితము కాని, పిత్రార్జితము కాని యేమియు లేదు. సర్వము రావణార్జితమే, కావున భీష్మద్రోణులవలె విభీషణుడు గూడ నేలఁబ్రవర్తింపలేదు? సమయము వచ్చినప్పుడు ముఖము చాటువేయుటయేకాక శత్రుపక్షమున జేరి స్వామిద్రోహమునుగూడ జేసెనని యాశంకించెదరు. కాని యా యాశంకకు నీ విదముగ సమాధానము చేసికొనదగినది. (ఎట్లన) భీష్మద్రోణులు ధర్మస్వభావము గలవార లయినను రజోగుణ భూయిష్ఠులయి యుండిరని వారల చర్యచేతనే స్పష్టపడును. (ఎట్లన) పూలచేఁ బూజింపదగిన శ్రీకృష్ణభగవానుడు నిరాయుధుడై యుండినను నతనిని బాణముచే భీష్ముడు బాధించెను ఇది సాత్త్వికలక్షణము కాదు. విభీషణుడో జాతిచే రాక్షసుడైనను స్వభావముచే సాత్వికుడును, ధర్మ నిష్ఠుడు నైయుండెను. అందువలననే సీతను రావణుడపహరించి లంకకుఁదీసికొనివచ్చిన క్షణము మొదలు, రావణుడు తనను దూషించి వెడలగొట్టు పర్యంతము నయ భయములచే నెంత వరకుఁజెప్పవలయునో, అంతవఱకుఁ జెప్పిచూచెను కాని ధర్మోపదేశమంతయు వ్యర్థమయ్యెను. "గురువైనను కార్యాకార్యములను గుర్తెఱుంగక యధర్మములోఁబ్రవేశించిన యెడల వానిని విసర్జించుట న్యాయ"మను మనువచనము ననుసరించి తుదకు విభీషణుడు రావణుని విడిచి రాముని శరణుపొందెను సామాన్య విశేషధర్మములకుఁబరస్పర విరోధము గలిగినపుడు విశేషధర్మమునే గ్రహింపవలయునని తెలియదగినది.

ఇట్లు ప్రహస్తుడు రావణునితోఁ జెప్పి వెంటనే తన సైన్యము నాయత్తము చేసికొని రథారూఢుడై సైన్యమును వ్యూహముగా నేర్పరచుకొని మంత్రిపరివారములతో గూడి తూర్పు ద్వారము నుండి బయలుదేరి సముద్రము ప్రతిధ్వనించునటుల వాద్యఘోషములు సింహనాదములు చేయుచుండ యుద్ధభూమికి వెళ్ళుచుండెను.

ఏతస్మి న్సమయే వవౌ చ పరుషో వాయుస్తదా ఽ ఽ కాశత
స్తూల్కాశ్చాప్యపత న్శివాశ్చ ననదం చక్రు స్తదా సారథేః,
హస్తా త్తోత్ర మరం పపాత తురగా స్స్కాలిత్య మాపుశ్చ తే
కించాస్యోపరి దక్షిణాముఖతయా గృధ్రో నిలీనో ధ్వజే. 6

ఈ సమయమున సుడిగాలి వీచుచుండెను. ఆకాశమునుండి పిడుగులు పడుచుండెను. నక్కలు కూయసాగెను. ఇంతియేకాక సారథిచేతిలో నుండి గుఱ్ఱములను తోలునట్టి కొరడా క్రింద పడిపోయెను. మఱియు గుఱ్ఱములు తొట్రుపడుచుండెను. మఱియు ప్రహస్తుని రథము మీదను గ్రద్ద వ్రాలెను.

యథా ఽనలం తు శలభ స్సో ఽపి వానరవాహినీమ్,
వివేశా ఽశు ప్రహస్తో ఽయం కాలేనైవ ప్రచోదితః. 7

ఇట్టి దుశ్శకునములు కలిగినను వానిని లక్ష్యముచేయక ప్రహస్తుడు మిడుత యగ్నిలోఁ బ్రవేశించునట్లు మృత్యువుచేఁ బ్రేరేపింపబడి వానరసైన్యములోఁ బ్రవేశించెను.

మహాశైలసమాకారం ప్రహస్తం వీక్ష్య రాఘవః,
విభీషణ మువాచేదం వచనం సస్మిత స్తదా. 8

పిదప రామచంద్రమూర్తి గొప్ప పర్వతాకారము గల ప్రహస్తునిఁ జూచి మందహాసము చేయుచు విభీషణునితో నిటులఁ బలికెను.

కో ఽయం భీమమహాతను ర్వదతు మే రాత్రించరేశానుజే
త్యుక్తః ప్రాహ విభీషణో రఘుపతిం సో ఽయం ప్రహస్తాహ్వయః,
సైన్యే త్వస్య బలం త్రిభాగ మవస శ్శస్త్రాస్త్ర పాండిత్య వా
న్విఖ్యాతశ్చ పరాక్రమే రఘుపతే సో ఽయం పరై ర్దుర్జయః. 9

ఓ విభీషణా! మహాభయంకరమయిన గొప్ప శరీరముగల యీ రక్కను డెవ్వడు? అని యడుగగా, విభీషణుడు రామచంద్రమూర్తితో నిటుల జెప్పెను.

ఓ రామచంద్రా! ఈ రక్కసుడు ప్రహస్తుడను పేరుగల సర్వసేనాపతియయి యున్నాడు. లంకలో నున్న రాక్షససైన్యములో మూడు వంతులు సైన్యము ఇతని యధీనములో నున్నది. ఇతడు శస్త్రాస్త్రములలో నాఱితేరిన వాడును పరాక్రమములో ప్రఖ్యాతి గలవాడును శత్రువులకు దుర్జయుడునై యున్నాడు. (అని విభీషణుడు చెప్పెను.)

గర్జంత మాపతంతం తం సమీక్ష్య చ బలం మహత్,
పుష్పితా న్పాదపా న్ధృత్వా శిలా శ్చ మహతీ స్తదా,
యోద్ధుకామాః ప్లవంగా స్తే దనుజా న్పర్యవారయన్. 10½

పిదప గర్జించుచు వచ్చుచున్న యా ప్రహస్తుని, ప్రహస్తుని వెంటవచ్చుచున్న సైన్యమును, వానరులు చూచి కొందఱు పెద్ద పెద్ద బండలను మఱికొందఱు పుష్పించియున్న గొప్పచెట్లనుఁ జేతపుచ్చుకొని యుద్ధకాములై రక్కసుల నందఱను జుట్టడించిరి.

పశ్చా ద్వానరరక్షసాం తు తుములం యుద్ధం ప్రవృత్తం తదా
చత్వార స్సచివాస్తు తస్య బలిభి స్తారాదిభి స్సంహృతాః,
తత్కర్మాఽఽశు నిరీక్ష్య రాక్షసచమూనాథ శ్శరై ర్వానరా
న్సంగ్రామేఽర్దితవా న్ప్లవంగరుధిరవ్యాప్తా బభూవ క్షితిః. 11½

అనంతరము వానరులకును రక్కసులకును ఘోరమయిన సంకుల యుద్ధము జరిగెను. ఆ యుద్ధములో ప్రహస్తుని మంత్రుల నలువురను తారుడు మొదలగు వానరయూథపతులు గోళ్ళతోఁ జీల్చి చెండాడిరి. వానరులు రక్కసులను హతము చేయుచుండ ప్రహస్తుడు చూచి సహింపలేక తన బాణవర్షముచే వానరులను హతము చేయుచుండెను. యుద్ధభూమి యంతయు వానరుల రక్తముచే తడుపబడెను.

ప్రహస్తా ద్భీతి మేత్యాఽఽశు ప్లవంగా స్తు దిశో దశ,
విదుద్రువు స్తదా నీలః ప్రహస్త మభినిర్యయౌ. 12½

పిదప వానరులు ప్రహస్తునివలన భయపడి దశదిశలకుఁ బారిపోవు చుండిరి. నీలుడు పిమ్మట ప్రహస్తునితో యుద్ధము చేయ మొదలిడెను.

నీల స్తేన గదాయుధై ర్వినిహతః క్రుద్ధో భుజంగో యథా
నిశ్వస్యాఽఽశు గత శ్శిలాం సుమహతీం చాఽఽనీయ తస్యోపరి,
చిక్షేపాఽఽశరవాహినీపరిబృఢ స్తేన ప్రహారేణ వై
క్షిత్యామాశు పపాత చాఽప చ మృతిం సోఽయం ప్రహస్తః పునః. 13½

ప్రహస్తుడు నీలుని గదాయుధముతోఁ గొట్టఁగా నీలుడు తోక త్రొక్కిన త్రాచుపామువలె పగబట్టి నిట్టూర్పు విడుచుచు వెంటనే యొక గొప్ప రాతిబండను దీసికొనివచ్చి ప్రహస్తునిమీద విసిరివేయగా, ఆ దెబ్బతో ప్రహస్తుడు భూమిపైఁబడి మృతి నొందెను.

తస్మిం శ్చాపి హతే నిశాచర చమూనాథేఽవశిష్టా ద్రుతం
గత్వా రావణ మాశరా వినిహతం ప్రాహుః ప్రహస్తం తతః,
క్రుద్ధః ప్రాహ నిశాచరా న్దశముఖో గత్వాఽహ మేవ స్వయం
బాణౌఘౌ ర్విపినం యథాఽగ్నిభి రలం శత్రూ న్దహేయం ధ్రువమ్. 14½

చావగా మిగిలిన రాక్షసులు రావణుని యొద్దకు వెళ్ళి రాక్షస సర్వసేనాధిపతి యగు ప్రహస్తుడుకూడ హతు డయ్యెనని చెప్పగా, నా వార్తను రావణుడు విని విచారమును కోపమునుగూడ బొంది యచ్చటి రక్కసులతో నిటులఁ బలికెను. రక్కసులారా! యిక మీ వలన లాభము లేదు. నేనే స్వయముగా యుద్ధమునకుఁ బోయి, దావాగ్ని వనములను గాల్చినట్లు వానరసైన్యమును నా బాణాగ్నిచేఁ గాల్చివచ్చెదను.

రామం సానుజ మద్య వానరచయం హత్వా తు తచ్ఛోణితై
ర్భూమిం తర్పయితుం వ్రజామ్యనుచరై స్త్వానీయతాం వాహనమ్,
ఇత్యుక్త్వాఽనుచరైర్ద్రుతం పునరథాఽనీతం సమారుహ్య తం
సౌవర్ణం రథ మాశరైః పరివృతో నిష్క్రాంతవా న్సంగరమ్. 15½

రక్కసులారా! వానరసేనలనే కాక రామలక్ష్మణులను గూడ నేను హతము చేసి వారల రక్తధారచే సమరభూమిని సంతృప్తి పరచెదను. అనుచరులతో రథమును దీసికొనిరమ్మని చెప్పవలయుననని చెప్ప, వారలు వెంటనే రథము నాయత్తపరచి తీసికొని రాగా, ఆ సువర్ణరథము నెక్కి రక్కసులచే నావృతుడై యుద్ధమున కేగెను.

ఏవం హైమరథం నిశాచరపతి స్త్వారుహ్య భేరీరవైః
క్రవ్యాదానుచరారవ స్తవచయై స్సంపూజ్యమానస్తదా,
దుష్ప్రేక్షోఽంశుభి రర్యమేవ దనుజైర్ముఖ్యై ర్వృతస్సత్వరం
భూతైశ్శంభురివాఽఽవృతో ద్రుత మగా త్సంగ్రామ భూమిం పునః. 16½

ఇట్లు బంగరు రథము నెక్కి రావణుడు రణబేరీలు ఘోషిల్లుచుండ రక్కసులు, అనుచరులును స్తోత్రపాఠములు చేయుచుండ, సూర్యుడు కిరణములచే దుష్ప్రేక్షు డయినటుల, తేజఃపుంజములచే దుష్ప్రేక్షుడయి రక్కసులచే నావరింపబడి, భూతలముచే నావరింపబడిన రుద్రుడో యనునటుల యుద్ధభూమికి జేరెను.

దృష్ట్వా తం రఘునందనో దశముఖం జ్ఞాత్వాఽఽగతం తం పునః
ప్రాహైవం సహజం నిశాచరపతి ర్దిష్ట్యాఽద్య దృష్టో మయా,
భూజాతాహరణోత్థరోష మధునా మోక్ష్యామి తస్మి న్నితి
ప్రోక్త్వాఽఽదాయ ధను శ్శరేణ సహితం సంగ్రామభూమౌ స్థితః. 17½

రామచంద్రమూర్తి యా వచ్చుచున్నవాడు రావణుడని తెలుసుకొని లక్ష్మణునితో నిటులఁ బలికెను. లక్ష్మణా! యీ రావణుడు దైవవశమున నాకంటబడెను. సీత నపహరించుటవలన నాకు గలిగిన రోషమునంతను నిపుడు వీనిమీద విడిచెదను, చూడుమని చెప్పి వెంటనే ధనువునందు బాణముల నెక్కుపెట్టి రావణునితో యుద్ధముచేయ సిద్ధముగ నుండెను.

పశ్చాత్సంక్త్రిముఖోఽపి బాణనివహై శ్శాఖామృగాన్దారయన్
సుగ్రీవం తు నిరీక్ష్య దారుణశరై స్సంతాడయామాస తమ్,
సుగ్రీవోఽప్యచలాగ్ర మున్నత మథాఽఽనీయాశరేశోపరి
క్షిప్రం పాతితవా న్శరైస్తమచలం చిచ్ఛేద పఙ్క్త్యాననః. 18½

పిమ్మట రావణుడు శరవర్షముచే వానరులను జీల్చి చెండాడుచు దూరములో గన్పడుచున్న సుగ్రీవునిఁజూచి దారుణమయిన బాణములచే నతనిని గొట్టెను. అ దెబ్బకుఁ గనలి సుగ్రీవుడు పరుగెత్తుకొని వెళ్ళి యొక పర్వతశిఖరమును దీసికొనివచ్చి రావణునిమీద విసిరివేసెను. కాని దానిని రావణుడు తుత్తునియలు చేసెను.

రాత్రించరేశ నిశితాశుగ భిన్న గాత్రా
శ్శాఖామృగా భువి నిపేతు రపేతసంజ్ఞాః,
కేచి ద్దిశో దశ విదుద్రువు రార్తనాదాః
కేచి చ్ఛరణ్యా మనఘం ప్రయయు శ్చ రామమ్. 19 ½

పిదప రావణుని శరవర్షముచే వానరులలో గొందఱు ఛిన్నగాత్రులయి భూమియందు చైతన్యము లేక పడియుండిరి. మఱికొందఱు దశదిశలకుఁ బరుగులిడిరి. కొందరు ఆర్తనాదముల చేయుచు రాముని శరణు పొందిరి.

ఏతస్మి న్సమయే సమీరణసుతో గత్వాఽఽహ పఙ్క్త్యాననం
రేరే రావణ! భూమిజాపహృతిజం భుంక్ష్వాఽద్య పాపం ఫలమ్,
ఇత్యుక్త్వాఽఽశు తదీయవక్షసి తలేనాఽతాడయ త్తేన వై
మూర్ఛాం ప్రాప్య రథేఽపత త్పున రసా వాశ్వాస్య, యోద్ధుం గతః 20½

ఈ సమయములో హనుమంతు డెచ్చటనుండియో పరుగులిడుచు వచ్చి రావణునితో నిటులఁ బలికెను. రావణా! సీత నపహరించుటవలన సంభవించిన పాపఫలము నంతను నిపుడనుభవించుమని పలుకుచు హఠాత్తుగ వచ్చి పిడికిలితో దృఢముగ రావణుని రొమ్ముమీద పొడువగా, ఆ దెబ్బతో రావణుడు రథముమీదను బడి కొంతవడి మూర్ఛిల్లెను. కాని వెంటనే తెప్పరిల్లుకొని యుద్ధమునకు మరల దిగెను.

తతో దశాననః ప్రాహ మారుతిం విస్మయాన్వితః.
శ్లాఘనీయో భవా న్నూనం వీర్యేణ మమ మారుతే,
ఇత్యుక్తః ప్రాహ తం వాక్యం సస్మితః పవనాత్మజః.
ప్రహారేణ మదీయేన య స్త్వం జీవసి రావణ!
ధి గస్తు మా మితి ప్రోక్త శ్శనై రపససార సః. 21-23

పిమ్మట రావణుడు హనుమంతుని బలపరాక్రమముల కాశ్చర్యపడి యతనితో నిటులఁ బలికెను. హనుమంతా! నీ బలపరాక్రమములకు నేను మెచ్చితిని. నీవు కొనియాడ దగినవాడవే యని చెప్పగా, హనుమంతుడు నవ్వుచు రావణునితో నిటులఁ బలికెను. ఓరీ రావణా! నా దెబ్బకు నీవింకను బ్రతికి యుండుటచే నా పరాక్రమము కడు నింద్య మయినది. నీచే పొగడ

తగినంతది కాదని చెప్పు. రావణుడు హనుమంతునకు భయపడి మెల్లగా నచ్చోటునుండి తొలగి మఱి యొక చోటునకు పోయెను.

తతో నీల స్సముత్పాట్య గిరిశృంగం చమూపతిః,
సమానీయ తు చిక్షేప దశగ్రీవరథోపరి.
శరై ర్భిన్నం తు త త్కృత్వాఽశ రేణాఽతాడయ త్కపిమ్,
తత్ప్రహారేణ నీలోఽపి పపాత భువి మూర్ఛితః.
నచ ప్రాణై ర్వియుక్తోఽభూ త్పితుః పుణ్యా చ్చమూపతిః. 24-25½

పిదప నీలుడు పర్వతశిఖరము నొక దానిని బెల్లగించి తెచ్చి రావణునిమీద విసిరివేయగా, ఆగిరిశృంగమును రావణుడు బాణములచే మధ్యనే తుత్తునియలుగా ఛేదించుటయే కాక వాడిగల బాణముచే నీలుని గొట్టగా, ఆ దెబ్బతో నీలుడు భూమిపైఁబడి మూర్ఛితు డయ్యెను. ఆతనితండ్రి పుణ్యమువలన నతడు ప్రాణములను మాత్రము బాయలేదు.

శరవర్షం వవర్షాఽథ దశాస్యోపరి లక్ష్మణః,
ఛిత్వా తా న్నిశితై ర్బాణై ర్నిశాచరపతి స్తతః.
ఉత్ససర్జ మహాశక్తిం మయదత్తాం విభీషణే,
ఆపతంతీం మహాశక్తిం సౌమిత్రి స్తు నిరీక్ష్య తామ్.
భ్రాతృదత్తాభయ స్సోఽయ మిత్యాలోచ్య మహామతిః,
తస్యాఽగ్రే సంస్థిత స్తస్య తనుం శక్తి ర్వివేశ సా. 26-28½

లక్ష్మణుడు పిదప రావణునిమీద శరవర్షమును గురిపించెను. కాని రావణుడు తన బాణములచే వాని నన్నిటిని మధ్యనే ఛిన్నభిన్నములుగా జేసెను. ఇంతలో విభీషణు డచటకు రాగా మయుడు తన కిచ్చిన శక్తియను నాయుధమును విభీషణుని మీదఁబ్రయోగింపగా, మహాజ్వాలతో మండిపడుచు విభీషణుని మీదకు వచ్చుచున్న మహాశక్తిని జూచి లక్ష్మణుడు వెంటనే విభీషణుని ముందు తాను నిలబడెను. అట్లు నిలువబడుటకుఁ గారణ మేమనగా, తన యన్నయ రామచంద్రమూర్తి విభీషణున కభయమిచ్చి యున్నందున శక్తిచే నతడు చచ్చునని వెరచి తన ప్రాణము నడ్డము వేసెను. ఆ శక్తి లక్ష్మణుని మీదను బడి వెంటనే యతనిని బడవేసెను. (మయుడు రావణున కిచ్చిన శక్తి యొకనిని మాత్రమే చంపగలదని తెలియదగును.)

యావంత్యో భువి సంస్థితా ధ్రువ మహో మాయోద్భవా శ్శక్తయ,
స్తాసా మీశ్వరతాం గతస్య భగవ చ్ఛేషాంశ భూతస్య తు,
శక్త్యా కిం న్వనయా తథాఽప్యయ మలం మానుష్యభావస్థితే,
స్తచ్ఛక్త్యాఽఽశు పపాత మూర్ఛిత ఇవ ప్రాణై ర్వియుక్తో యథా. 29½

లోకములో మాయవలన బయలుదేరు శక్తులెన్ని యుండునో, ఆశక్తుల కన్నిటికిఁ బ్రభువయిన శేషాంశ సంభూతుడగు లక్ష్మణుని రావణునిచేఁ బ్రయోగింపబడిన శక్తిమాత్ర మేమి చేయగలదు? ఏమియు చేయలేనిమాట నిజమేకాని మనుష్యవేషముతో లక్ష్మణుడుండి నందునను, ఆశక్తిచే పడి మూర్ఛితుడై ప్రాణముపోయిన వానివలె నుండెను.

ఆదాతుం పతితం దశాస్యహతకో హస్తై స్సుమిత్రాసుతం
యత్నం వైకృతవాం స్తథాఽపి దనుజాధీశోఽప్యశక్త స్త్వభూత్,
సర్వేషాం జగతాం నిదాన మసుర స్త్వల్పః కథం తోలయే
త్స్వాక్షా ద్విష్ణు మిమం తతో గతమద స్తూష్ణీం స్థితో రావణః. 30

పిమ్మట రావణుడు భూమియందు బడియున్న లక్ష్మణుని, తనచేతులతో నెత్తి దీసికొనిపోవుటకుఁ బ్రయత్నించెను, కాని కొంచెమైనను లక్ష్మణుని నట నుండి కదల్పలేకపోయెను. (ఎందువలన ననగా) సమస్తలోకములను భరించెడి విష్ణ్వంశసంభూతుడగు లక్ష్మణుని, అల్పుడగు రావణు డెట్లు కదల్పగలడు? తుదకు రావణుడు కదల్పలేక సిగ్గుపడి యూరక యుండెను.

సౌమిత్రిం పతితం నిరీక్ష్య హనుమా న్క్రుద్ధ స్తదాఽఽగత్య త
త్ప జ్ఞ్యస్యోరసి వజ్రముష్టిభి రలం సంతాడయామాస సః,
తేనాస్యై శ్శ్రవణై ర్వమంస్తు నయనై శ్చాసృగ్దశాస్యో బహు
ప్రాయోఽసౌ విగతస్మృతి ర్న్యపతత స్తస్మి న్రథే మూర్ఛితః. 31½

పిదప భూమిపైఁబడియున్న లక్ష్మణుని హనుమంతుడు చూచి మండిపడి వేగముగ బోయి వజ్రతుల్య మయిన తన పిడికిలితో రావణుని రొమ్ములోఁ బొడిచెను. ఆ పోటుతో రావణుడు నవరంధ్రముల వెంట రక్తము వెడలఁగ్రక్కుచు స్మృతిలేక రథముమీదనే మూర్ఛిల్లి పడిపోయెను.

పశ్చా దాదాయ సౌమిత్రిం బాహుభ్యాం మారుతి స్తతః
రామాంతికం త మనయ తణేనాఽకులమానసః. 32½

పిమ్మట హనుమంతుడు తన బాహువులతో లక్ష్మణుని నెత్తుకొని రామునియొద్దకుఁదీసికొనిపోయెను.

సౌమిత్రి మాశ్రితా శక్తి ర్విసృజ్యాఽథ తు లక్ష్మణమ్,
దశాననరథం ప్రాగా ద్దశాస్యోఽపి క్రమా త్తతః. 33½
ప్రాప్య సంజ్ఞాం తు దుద్రావ రాఘవం యోద్ధు మిచ్ఛయా,
దశాననం రథస్థం తం నిరీక్ష్య రఘునందనః,
సమారుహ్య మరుత్సూను మభిదుద్రావ రావణమ్. 34-35

పిమ్మట లక్ష్మణుని నాశ్రయించియున్న మహాశక్తి యతనిని విడిచి రావణుని రథమును జేరెను. పిదప రావణుడు క్రమముగా దెలివి నొంది రాముని మీదికి యుద్ధము చేయఁబోగా, రామచంద్రమూర్తియు రథారూఢుడయి వచ్చిన రావణునిఁజూచి తాను హనుమంతు నెక్కి రావణునితో యుద్ధము చేయసాగెను.

కాల రుద్ర ఇవ క్రుద్ధో రాఘవో నిశితై శ్శరైః,
తథాఽశ్వధ్వజసూతాం శ్చ వివ్యాధ చ్ఛత్రచామరాన్.
కిం చ తం వజ్రకల్పేన శరేణ దశకంధరమ్,
యథా మరుత్వా నచలం వివ్యాధ క్రుద్ధమానసః. 36-37

రామచంద్రమూర్తి కాలరుద్రునివలె మండిపడుచు మిక్కిలి తీక్ష్ణమయిన బాణములచే రావణుని రథమును గుఱ్ఱములను ధ్వజమును సారథిని హతముచేసి రావణుని ఛత్రచామరములను గూడ తుత్తునియలుగాఁజేసి పిదప, దేవేంద్రుడు తన వజ్రాయుధముచే పర్వతమును గొట్టినట్లు, రావణుని వజ్రతుల్య మయిన బాణముచే గొట్టెను.

శ్రీరామాశుగతాడితో దశముఖో మూర్ఛాం గత స్స్యందనే
నిస్సంజ్ఞో నిపపాత తస్య తు కరా చ్చాపః పపాత క్షితౌ,
కించైతస్య కిరీట మాశు విశిఖై ర్నైకేన రామస్తత
శ్ఛిత్వా ప్రాహ దశాననం ప్రతి వచ స్సాశ్వాసపూర్వం తదా. 38

ఇట్లు రామబాణముచేఁ గొట్టబడి వెంటనే రావణుడు మూర్ఛిల్లి తెలివిలేనివాడై పడిపోయెను. అతని చేతిలోనుండి ధనుర్బాణములు కూడ క్రిందపడెను. మఱియు రామబాణములచే నతని కిరీటముగూడ దెగగొట్టబడియెను. పిదప రావణునితో సాంత్వనపూర్వకముగా రామచంద్రమూర్తి యిటులఁ బలికెను.

రేరే రావణ! మచ్ఛరేణ నితరా మాపీడిత స్త్వం తతో
లంకా మధ్య గతోఽసి చే న్మమబలం శ్వో ద్రక్ష్యసి త్వం ధ్రువమ్
ఇత్యుక్తో దశకంధరో హతమహాదర్పో గృహం ప్రాప్తవా
నాత్మన్యేవ మచింతయచ్చ బహుధా నిర్విణ్ణచేతా స్తదా. 39

ఓరీ రావణా! నా బాణముల దెబ్బలచే నీవు మిక్కిలి బాధింప బడితివి. నీ విప్పటికి లంకకు పొమ్ము. నా బలపరాక్రమములను రేపటి దినమునఁ జూడఁగలవు అని చెప్పగా నా రావణుడు తన దర్పమును విడిచి చేయునది లేక తన గృహమున కేగి మనస్సులో పరిపరివిధముల నాలోచింపసాగెను.

తద్ఘోరం విధివాక్య మద్య ఫలితం మర్త్యా ద్భయం స్యా దితి
ప్రాయో దేవనిశాచరాదిభి రవధ్యత్వం మయా ప్రార్థితమ్,
నో మర్త్యా దనరణ్యభూపహతక శ్శాపం దదౌ మే పురా
శప్తోఽహం కిల రంభయాఽపి చ పురా శప్తోఽస్మ్యహం నందినా. 40

రావణుడు తన మనస్సులో నిట్లు తిరిగి తలచెను. పూర్వము బ్రహ్మదేవుడు చెప్పినవాక్యము (మనుష్యునివలన మాత్రము భయము నీకు గలదని చెప్పిన విధివాక్యము) నేటికి సఫల మయ్యెను. దేవతలు మొదలగు వారివలన చావులేకుండ వరమును బొందకపోతినిగదా? ఇదియునుం గాక సూర్యవంశీకుడైన అనరణ్యుడు "నా వంశములో బుట్టిన వాని వలన నీకు జావు తప్పదని" శాపమిచ్చెను. రంభా నందికేశ్వరుల వలన గూడ నిట్లే శపింపబడితిని.

ఇతి సంచింతయ న్నాసీ త్స్వగృహాభ్యంతరే పునః,
దశాననో మృతిం తస్మా ద్రాఘవా న్నిశ్చికాయ సః. 40½

ఇట్లు రావణుడు తన గృహములో విచారపడుచుండి తుదకు రాముని వలన తనకు మరణము తప్పనిదే యని నిశ్చయించుకొనెను.

తతో రామ స్సమాగత్య మూర్ఛితం పతితం చ కౌ,
దృష్ట్వాఽనుజం స్వభావం తు సమాశ్రిత్య శుశోచసః 42

పిదప రాముడు వచ్చి మూర్ఛితుడై పడియున్న సోదరుని జూచి మనుష్యభావము నాశ్రయించి బహువిధముల దుఃఖించెను.

సుషేణో రాఘవం ప్రాహ శీఘ్రం ద్రోణగిరిస్థితామ్,
సంజీవినీం సమానేతుం ప్రేషయ త్వం మరుత్సుతమ్,
సూర్యోదయా త్పూర్వ మేవ స్థాతవ్యోఽత్ర మరుత్సుతః. 43½

సుషేణుడు పిదప రామునితోఁ నిటుల బలికెను. రామచంద్రా! లక్ష్మణునకు వచ్చిన భయము లేదు. ద్రోణగిరియందున్న సంజీవిని మొదలగు నోషధులను దీసికొనివచ్చుటకు వెంటనే హనుమంతునిఁ బంపుము. సూర్యోదయము కాకపూర్వము హనుమంతు డోషధులను దీసికొని రావలయును సుమా!

పశ్చా న్మారుతనందనం రఘుపతిః ప్రాహైవ మద్య ద్రుతమ్
గత్వా ద్రోణగిరిం సమానయతు తచ్ఛైలస్థితా స్త్వోషధీః,
త్వత్తో నాస్త్యపరస్సఖా మమ భవా న్పిత్రాసమోఽభూద్గతౌ
వత్సే మం సహజం భవా న్మమ పున స్సంజీవయ త్వంజసా. 44½

పిదప రామచంద్రమూర్తి హనుమంతునితో నిటుల జెప్పెను. ఆంజనేయా! నీవు ద్రోణగిరికి వెళ్ళి యచ్చటనున్న సంజీవిని మొదలయిన యోషధులను వెంటనే తీసికొని రావలయును. నీకంటె పరమ మిత్రుడు నాకిం కెవ్వడును లేడు. ఇదియునుంగాక వేగముగ బోవుటలో నీవు నీ తండ్రితో సమానుడవు. నాయనా! నీ వెట్లయినను నా సోదరుని బ్రతికింపుము.

సూర్యోదయా త్పురై వాత్ర స్థాతవ్యం చ పున స్త్వయా,
సుషేణకథితం వాక్యం త్వయాఽపి శ్రుతమేవ హి. 45½

హనుమంతా! నీకింకొక సంగతి చెప్పవలయును. సూర్యోదయము కాకపూర్వము నీవిచటకు రావలయును సుమా! సుషేణుడు చెప్పిన మాటను నీవుకూడ వినియే యుంటివి గదా!

శ్రుత్వా త ద్వచనం తథేతి మరుత స్సూను ర్వినిష్క్రాంతవా
న్పృష్ట్వాన్యోఽపి నిశమ్య తద్వికలహ్వా త్తత్కాలనేమ్యాలయమ్,
గత్వా తేన సదర్ఘ్య పాద్యవిధినా సంపూజితః ప్రాహ తమ్
కష్టం కాలవశా న్మమాపి సమభూ త్పుత్రా శ్చ భృత్యా హతాః. 46½

ఇట్లు రామచంద్రమూర్తి చెప్పగా విని హనుమంతుడు రామచంద్రా! అది యెంతపని, అట్లనే చేయుదునని చెప్పి వెంటనే బయలుదేరుచుండెను. రావణుడు గూఢచారుల వలన హనుమంతు డోషధులకై ద్రోణగిరికిఁబోవుచున్నట్లు విని వికలమనస్కుడై వెంటనే కాలనేమి గృహమునకు వెళ్లి యతనిచేఁ బూజింపబడి యిట్లు పలికెను. ఓ కాలనేమీ! కాలవశముచే నాకు గూడ కష్టము సంభవించెను. నా పుత్రులు భృత్యులు అందరు హతులైరి.

సౌమిత్రి స్తు నిపాతతో భువి మయా శక్త్యా రిపు స్సంగరే
తస్యోజ్జీనన హేతవేఽద్య మరుత స్సూను స్తు సంజీవినీమ్,
ఆనేతుం వ్రజతి ద్రుతం త్వ మధునా మధ్యే మహర్షి ర్యథా
భూత్వా తస్య సమాచారాఽఽశ్రమతలే ప్రత్యూహకాలాత్యయౌ. 47½

నా శత్రువయిన లక్ష్మణుని నేను మయు డిచ్చిన మహాశక్తిచే నేలఁ బడగొట్టితిని కాని యతనిని బ్రతికించుటకై సంజీవిని మొదలగు నోషధులను దెచ్చుటకై హనుమంతుడు ద్రోణగిరికిఁ బోవుచున్నాడు. నీవు నాకిపుడు చేయవలసిన సహాయ మేమనగా, అతడు బోవు మార్గమధ్యమున నీవొక యాశ్రమమును రాక్షసమాయచే గల్పించి నీవు మహర్షి వలె వేషము వేసికొని హనుమంతుని కెట్లయినను కాలవిలంబమును విఘ్నమును గలుగజేయవలయును.

శ్రుత్వా త ద్వచనం దశాననవిభుం తత్కాలనేమి స్తతః
ప్రాహైవం శృణు మే వచోఽసురపతే!కార్య త్వదీయం పునః,
నూనం తు క్రియతే మయా నచ పునస్త్వాం దర్శయిష్యామ్యహమ్
మారీచస్య గతి ర్మమాపి భవితా శీఘ్రం న చ ద్వాపరః. 48½

ఇట్లు రావణుడు చెప్పగా విని కాలనేమి రావణునితో నిటులఁ జెప్పదొడగెను, రాక్షసరాజా! నీవు నామాట వినుము. నీవు చెప్పిన పనిని జేయుదును. కాని నిన్ను నేను దిరిగి చూడను. పూర్వము నీచేఁ బంపబడిన మారీచుని గతియే నాకు గూడ వెంటనే పట్టును. సందియము లేదు.

పశ్చాత్త్వాస్యాఽంజలిపూర్వకం సవినయం త్వాం ప్రార్థయామి ప్రభో
పుత్రా స్తే నిహతా స్తథైవ సుహృదః పౌత్రా స్తథా బంధవః,
నైకే రాత్రిచరా హతా స్త్వ మధునా తా న్ఘాతయిత్వాఽశరాన్,
కిం జీవస్యనయా తు భూమి సుతయా కిం రాజ్యభోగై శ్చ కిమ్ 49½

రావణప్రభూ! చేతులు జోడించి వినయపూర్వకముగా ప్రార్థించి చెప్పుచున్నాను వినుము. నీపుత్రులు పౌత్రులు బంధువులు రక్కసులు నీ మూలకముగా హతులైరి. నీవిందఱను జంపించి జీవించిన ప్రయోజన మేమి యున్నది? ఇదియునుగాక యీ సీతతో కాని రాజ్య భోగములతో కాని యిక ప్రయోజన మేమి యుండును?

సారం తేఽద్య వదామి రాక్షసవిభో భూమ్యాత్మజాతాం భవా
న్నీత్వా యచ్ఛతు రాఘవాయ విభవే రాజ్యం త్వదీయం పునః,
దేహి త్వం తు విభీషణాయ సహజాయాథో వనం సంశ్రితః
ప్రాహైకాంత మనన్యమానసతయా రామం భజస్వాఽత్మని. 50½

రావణా! నీకు సారాంశమును జెప్పెదను వినుము. నీవు సీతను దీసికొని వెళ్ళి రామచంద్ర ప్రభువునకు సమర్పించి లంకారాజ్యమును నీ సోదరుడైన విభీషణునకు సంతోష పూర్వకముగా నిచ్చి నీవు వనమున నేకాంతముగా నితర చింత లేకుండగ రామచంద్రమూర్తిని మనస్సులో ధ్యానము జేసికొనుచు జక్కగా కాలము గడుపుము. వైరభావమును విడిచిపెట్టుము.

ఏవం చేత్కృతపూర్వపాపనివహో నశ్యే ద్యథాఽగ్నేః పున
స్తూలౌఘస్తదలం భజస్వ త మరం, పూర్వం తత స్త్వం పునః,
ముక్తిం ప్రాప్స్యసి భూమిభారహరణార్థాయావతీర్ణం హరిం
రామం విద్ధి పరాత్పరం చ దనుజోన్మూలక్షమం చాధిప! 51½

రావణా! నేను జెప్పినట్లు నీవాచరించినచో నీవు పూర్వము చేసిన పాపము లన్నియు, అగ్ని సంపర్కముచే తూలరాశి(దూది)దగ్ధమయి నట్లు దగ్ధమయి పోవును. కావున శ్రీరామచంద్రమూర్తిని భజింపుము. శ్రీరాముని భజించుటవలన నీకు ముక్తి చేకూరును. రాముడు సామాన్య మానవుడని భావింపక భూభారహరణార్థమై భూమియం దవతరించిన శ్రీమహావిష్ణువని తెలిసికొనుము. రాక్షసులను సమూలముగా నశింపజేయుటకై యిత డవతరించెను.

శ్రుత్వా తస్య వచోఽమృతేన సదృశం జజ్వాల పఙ్క్త్యాననః
ప్రాహైవం మమ శాసనం త్వ మధునా ధిక్కృత్య సంభాషసే
త్వామద్యైవ నిహన్మి దుర్మతి మరం శత్రో స్తు కించి ద్భవా
నాదాయ ప్రలప త్యలం త్వితి దశాస్యోక్త స్తమాహాఽశరః. 52½

ఇట్లు కాలనేమి యమృతతుల్య మయిన మాటలు చెప్పగా విని రావణుడు మండిపడి యిట్లతనితోఁ బలికెను. ఓరీ! కాలనేమి! నా శాసనమును ధిక్కరించి మాట్లాడుచుంటివా? ఇప్పుడే నిన్ను జంపివేయుదును. నీవు నా శత్రువువలనఁ గొంచెమేదియో ఫలమును బొంది యిట్లు ప్రేలుచుంటివని తలచెదనని పలుకగా కాలనేమి యిట్లు తిరిగి చెప్పెను.

క్రోధేనాల మధీశ్వరాద్య కథితం వాక్యం మయా తే పున
ర్నూనం నో యది రోచతేఽహ మధునా గత్వా కరిష్యామి తత్,
ఇత్యుక్త్వా ప్రయయౌ ద్రుతం తు దనుజః పార్శ్వం హిమా ద్రేర్గత
స్తత్ర చ్ఛాత్రవృతోఽసురో మునిరివాఽసీ దాశ్రమే కల్పితే. 53½

మహాప్రభూ? నీవు కోపగింపకుము. నేను జెప్పినమాట నీకు రుచింపక పోయినచో నేనిప్పుడే వెళ్ళి నీవు చెప్పిన ప్రకారము నేనాచరించెదను అని చెప్పి వెంటనే కాలనేమి క్షణమాత్రములో హిమాలయ ప్రాంతమునకు వెళ్ళి యొక యాశ్రమమును మాయచే గల్పించి తానొక మునివేషమును ధరించి శిష్యపరివృతుడై యాశ్రమములో నుండెను.

గచ్ఛ న్మారుతనందనోఽధ్వని మహారమ్యం తదీయాశ్రమం
దృష్ట్వాఽచింతయ దాత్మనా నహి పురా దృష్టో మయాఽత్రాఽశ్రమ,
మార్గో భ్రంశిత ఏవ నాత్ర విశయో యద్వా ప్రవిశ్యాఽశ్రమం
దృష్ట్వైత న్మని మంబు చాత్ర నితరాం పీత్వా వ్రజేయం గిరిమ్. 54½

హనుమంతుడు ద్రోణగిరికి వెళ్ళుచు మధ్యమార్గమున రమ్యముగా నున్న యొక గొప్ప యాశ్రమమును జూచి మనస్సులో నిటుల నాలోచించెను. నేను బూర్వము ద్రోణగిరికి వెళ్ళినపుడు మార్గమధ్యమున నీ యాశ్రమము గన్పడలేదు. నే నే మైనను మార్గము తప్పితి నేమో, యిందుకు సందియము లేదు. ఎట్లయినను నే నీ యాశ్రమములో బ్రవేశించి యిందులో నున్న మహర్షిని జూచి యుదకమేమైన నిచ్చట నుండినచోఁద్రాగి ద్రోణగిరికిఁబోవుదునని తలంచెను

ఇత్యాలోచ్య తదాశ్రమంప్రతి గతో నత్వా మునిం ప్రాహ తమ్
భో బ్రహ్మం స్తృషయాఽర్దితోఽ హ మిహచే దస్త్యంబు మే కథ్యతామ్,
తస్యైత ద్వచనం నిశమ్య ముని రప్యాహానిలస్యాఽత్మజం,
తోయం మే త్వ మిదం కమండలుగతం పీత్వా ఫలం చాద్య తామ్. 55½

ఇట్లు మనస్సులో హనుమంతు డాలోచించి యా కాలనేమి యాశ్రమములోనికి వెళ్ళి మునివేషముతో నున్న కాలనేమిని బ్రశ్నించెను. ఓ మునీశ్వరా! నాకు దాహముగా నున్నది. ఇచ్చట జలముండినచో నాకుఁ జెప్పుమని యడుగగా, నతని మాటవిని ముని యిట్లు చెప్పెను. నాయనా! జలము నాకమండలములో నున్నది. నీవు నీరు త్రావి ఫలమును గూడ భుజింపుము.

భూతం భావి చ వేద్మ్యహం స్వతపసా సౌమిత్రి రద్యోత్థిత
స్సర్వేఽపి ప్లవగా స్తదత్ర మధురం నీరం నిపీయాఽపి చ
భుక్త్వా త్వం చ ఫలాని చాఽప్నుహి సుఖం నిద్రా త్వరా మాస్తు తే,
త చ్ఛ్రుత్వా హనుమా న్మునిం ప్రతి తతః ప్రాహోర్దిత స్తృష్ణయా. 56½

ఓ మార్గస్థుడా! నా తపోబలముచే భూతభవిష్యద్వర్తమానములను గుర్తెరుగుదును. ఇప్పుడు లక్ష్మణుని నిమిత్తము ఓషధికొఱకు నీవు వెళ్ళుచుంటివియని కూడ నాకు దెలియును. కాని యతడు లేచెను. వానరులు కూడ లేచిరి కావున తొందరలేదు. నీరు త్రాగి మధురమైన ఫలములను భుజించి సుఖముగాఁ గొంతతడవు నిద్రించుము, తొందరపడకుము- అనుటతోడనే హనుమంతుడు తిరిగి పలికెను.

నో శామ్య త్యధునా కమండలుజలే నేయం తృషా మే మునే
తస్మాద్దర్శయ మే జలం బహుమునే యత్రాస్తి వాచ్యం త్వయా,
ఇత్యుక్తో ముని రాత్మశిష్య మవద న్నీత్వా తటాకం త్విమం
త్వం సందర్శయతా దముష్య తృషయా సంపీడితస్య ద్రుతమ్. 57½

ఓ మునీశ్వరా! నీకమండలు జలముతో నాకు దాహము తీరదు. అందువలన నెచ్చట విశేషముగా నుండునో, ఆ ప్రదేశమును జూపుము అని చెప్పుటతోడనే మునీశ్వరుడు తన శిష్యునితో నిటులఁ జెప్పెను. శిష్యా! తటాకమునకు నీ వితనినిఁ దీసికొని వెళ్ళి జలమును జూపింపుము. ఇతడు చాల దాహముతో నున్నాడని చెప్పెను,

పశ్చా దేవ మువాచ మారుతసుతం తత్కాలనేమిః పున
ర్గత్వా తత్ర నిమీల్య నేత్రయుగళం పీత్వా జలం మేఽంతికమ్,
తూర్ణం త్వం సముపైహి మంత్ర మపి తే సర్వార్థసిద్ధిప్రదమ్
వక్ష్యామీతి మరుత్సుతో నిగదితః ప్రాగా త్తటాకాంతికమ్. 58½

పిదప కాలనేమి హనుమంతునితో గూడ నిటులఁ బలికెను, నీవు కొలను దగ్గరకు వెళ్ళి కన్నులు మూసికొని కొలనులోని నీరును ద్రాగుము. ఆలస్యము చేయక వెంటనే యిటకు రమ్ము. నీవు వచ్చిన పిదప నీకొక సిద్ధమంత్రమును గూడ నుపదేశించెదను. ఆ మంత్రము సర్వార్థసిద్ధికర మైనది అని చెప్పగా, వెంటనే యతని శిష్యుని వెంట హనుమంతుడు కొలని దగ్గరకు వెళ్ళెను.

ప్రావిశ్యాథ జలాశయం పవనజే తోయం పిబ త్యాగతా
కాచి ద్వై మకరీ తు తత్పద మరం జగ్రాహ సోఽప్యాఽశు తామ్,
హస్తాభ్యాం మకరీం వ్యదారయ దలం ప్రాణైర్వియుక్తాఽథ సా,
ముక్త్వా శాప మదృశ్యతాఽథ మకరీ దివ్యాంగనారూపిణీ. 59½

పిదప హనుమంతుడు కాలనేమి చెప్పిన విధముగనే కన్నులు మూసికొని కొలనిలో దిగి నీరు త్రాగుచుండగా, ఒక మొసలి హనుమంతుని కాలుపట్టుకొని లోపల కీడ్చుకొని పోవుచుండగా, హనుమంతుడు తన రెండు చేతులతో బట్టుకొని దానిని జీల్చిజంపెను. ఆ మొసలి ప్రాణములను విడిచిన పిదప దివ్యరూపమును ధరించి యొక దివ్యాంగనగా నయ్యెను.

పశ్చా దేవ మువాచ తం పవనజం సా దివ్యరూపాంగనా
పూర్వం మారుతనందనాహ మభవం వై ధాన్యమాలిన్యహమ్,
శప్తా కేనచి దీదృశీ తు మకరీ జాతా ప్రసాదా చ్చ తే
ముక్తాఽద్యాస్మ్యహ మాశ్రమే తు భవతా దృష్టో ముని ర్నో ధ్రువమ్. 60½

పిదప హనుమంతునితో నా దివ్యాంగన యిట్లు పలికెను. హనుమంతా! నేను పూర్వము ధాన్యమాలిని యను నొక గంధర్వ స్త్రీ నై యుంటిని. ఒకానొకని శాపముచే నిట్లు మొసలి నైతిని. నీ యనుగ్రహముచే శాపవిముక్తి నొందితిని. నీచే నిపుడాశ్రమములో జూడబడినవాడు మునీశ్వరుడు కాడు సుమా!

కాలనేమి ర్మహామాయో దనుజాధిపనోదితః,
మార్గమధ్యేఽంతరాయం తే కర్తుం తు మునిరూపధృత్.
కల్పయిత్వాఽఽశ్రమం త్వేకం మాయయా తత్ర తిష్ఠతి
జహి దుష్టమతిం శీఘ్రం కాలనేమిం త్వ మాశరమ్. 62½

ఇత్యుక్త్వా సాఽప్యగా త్స్వర్గం మారుతి శ్చాఽఽశ్రమం గతః
నిరీక్ష్య మారుతిం సోఽపి దేహి మే గురు దక్షిణామ్,
ఇత్యుక్తో మారుతి శ్శీఘ్రం ముష్టినా హతవా న్మునిమ్
తేన ముష్టి ప్రహారేణ కాలనేమి ర్మమార సః. 63-64½

అతడెవ్వడో చెప్పెదను వినుము. మహామాయికుడైన కాలనేమియే యిట్లు మునివేషముతో నున్నాడు. రావణుడు పంపగా మధ్య మార్గమున నీకు విఘ్నము చేయుటకై మునివేషమును ధరించి యొక యాశ్రమమును గూడ గల్పించుకొని యిచ్చట నున్నాడు. వాడు దుర్మార్గుడు, రాక్షసుడు, వానిని వెంటనే చంపుము. ఇట్లు చెప్పి యా దివ్యాంగన (దేవతా స్త్రీ) స్వర్గమున కేగెను. హనుమంతుడును కాలనేమి యొద్దకు రాగా, హనుమంతుని జూచి కాలనేమి యిట్లనెను. మంత్రము నుపదేశించెదను కాన గురుదక్షిణ నిమ్మనగా, ఇదిగో యిచ్చుచుంటినని చెప్పి హనుమంతుడు పిడికిలితో వాని బొమ్మలో నొకపోటు పొడవగా, ఆ పోటుతో వాడు చచ్చెను.

పశ్చా త్క్షీరనిధిం గతః పవనజో దృష్ట్వా చ తస్యాంతికే
ద్రోణాద్రిం త్వనిరీక్ష్య తత్ర మహతీం సంజీవినీ మోషధీమ్,
ఉత్పాట్యాచలమేవ మూర్ధని వహ న్నృత్యూహకృత్పాలకాన్
జిత్వాఽభ్రేణ పథా సమేతి చ పున స్సా కేతమార్గా ద్రుతమ్. 65½

పిదప హనుమంతుడు క్షీరసముద్రమున కేగి యా సమీపములో నున్న ద్రోణగిరినిఁ జూచెను. కాని సంజీవిని మొదలగు నోషధు లచ్చట నతనికెంత వెదకినను గన్పడనందున, ఆ పర్వతమునే పెకలించి నెత్తి మీదఁబెట్టుకొని తీసికొని రాబోవు నంతలో, అచ్చటఁ గావలియున్న కోట్ల కొలది గంధర్వులు హనుమంతుని మీదను గలియబడగా, పర్వతమును నెత్తియందే యుంచుకొని వాలమును బెంచి యాతోకతో గంధర్వులనుఁ జితుకకొట్టి గగన మార్గముగా హనుమంతుడు వేగముగా, అయోధ్యా పట్టణము మీదుగా వచ్చుచుండెను.

కైకేయీతనయో రాత్రౌ దుస్స్వప్నం వీక్ష్య సత్వరమ్,
బహి రాగత్య గగనం పశ్యతి స్మ తదంతరే
ఆయాంతం గిరిణా వీక్ష్య మహాభూత మితి భ్రమాత్,
శరేణ పాతయామాస తచ్ఛిరస్థం గిరిం పునః. 66-67½

ఆరాత్రి సమయమున నందిగ్రామములో నున్న భరతుడు దుస్స్వప్న మును గని లేచి బయటకు వచ్చి యాకసము వంక చూచుచుండ నా సమయమున గగనమార్గముగ కొండ నెత్తిమీద బెట్టుకొని వచ్చుచున్న హనుమంతునిజూచి యేదియో యది పెనుభూతమని భ్రమించి వెంటనే ధనుస్సునందు బాణ మెక్కుపెట్టి కొట్టగా, ఆ ధెబ్బతో హనుమంతుని నెత్తిమీదనున్న కొండ క్రిందబడెను.

మారుతి శ్చాపి తం వీక్ష్య రాఘవో௨య మితి భ్రమన్,
ప్రాహ తం భరతం రామ! కథ మత్రా௨గత స్త్వితి.
కించైవం ప్రాహ తం భూయో దశాస్యేన జితో భవాన్,
నాగతః కిన్న్వితి ప్రోక్తో భరత స్తం నిశాచరమ్.
మత్వా ధనుషి సంధాయ శరం త్యక్తుం సముద్యతః,
శరహస్తం తు భరతం నిరీక్ష్య పవనాత్మజః,
భుభుక్కుర్వం స్తదా ప్రాహ భరతం వినయాన్వితః. 68-71

హనుమంతుడును, ఆ భరతుని జూచి రాముడని భ్రమపడి "రామచంద్రా! నీ విచటి కెట్లు వచ్చితివని భరతుని ప్రశ్నించుటయే కాక, నీవేమైన రావణునిచే జయింపబడి రాలేదుగదా! యని పలుకగా, భరతు డతనిని రక్కసునిగాఁదలచి మఱియొక బాణమును ధనువునందెక్కు పెట్టి యతనిని గొట్ట నుద్యమించు నంతలో, హనుమంతుడు భుభుక్కారము చేసి వినయపూర్వకముగా భరతునితో నిటులఁ బలికెను.

నా௨హం రాత్రిచర స్సమీరణసుతో నామ్నా హనూమా న్విభోః,
దూతో భూమిసుతాపతే ర్మమ బలం పశ్యేతి వాచం పునః,
శ్రుత్వా తం భరత స్తదా௨௨హ తవ తద్రామేణ జాతః కథం,
సంబంధో వద మే సవిస్తర మితి ప్రోక్త స్తమాహా௨ఖిలమ్. 69

నేను రాక్షసుడను కాను. వాయునందనుడను హనుమంతు డను పేరు గలవాడను. మఱియు రామచంద్రమూర్తికి దూతను. నామీదికి నీవేమో దూకుచున్నావు. నాబలమును జూపించెదను చూడుమని చెప్పినంతలో భరతుడు హనుమంతునితోఁ దిరిగి యిట్లనియెను నాయనా! నీకును మా రామచంద్రమూర్తికిని సంబంధ మెట్లు కలిసెనో చెప్పుమని యడుగగా హనుమంతుడు జరిగిన వృత్తాంతము నంతను సంక్షిప్తముగా జెప్పెను.

శ్రుత్వా తన్ముఖతోఽఖిలం తు భరత స్సంప్రాప్య హర్షం శుచం
పశ్చా ద్భూపతితం గిరిం నిజశరేణాఽదా న్మరుత్సూనవే,
సామీరి శ్చ గిరిం వహ న్స్వశిరసా గత్వా పురాఽర్కోదయా
త్సౌమిత్రిం ప్లవగా నజీవయ దరం సంజీవినీమూలతః. 73½

హనుమంతుని ద్వారా రామచంద్రమూర్తి వృత్తాంతము నంతను విని విచారపడి భూమిపై బడిపోయిన ద్రోణగిరిని తన బాణముచేతనే హనుమంతునకు దిరిగి యందిచ్చెను. హనుమంతుడు పిదప ద్రోణగిరిని నెత్తిన బెట్టుకొని సూర్యోదయమునకు బూర్వమే రాముని సన్నిధి కేగి సంజీవిని మొదలగు నోషధులచే లక్ష్మణుని వానరులనుగూడ బ్రతికించెను.

భరతస్య నివేద్యాఽశు చరితం రాఘవాయ సః
తదీయానుజ్ఞయా శైలం పునర్నీత్వా యథాస్థలే,
సంస్థాప్య పున రాగచ్ఛ న్లక్ష్మణో జీవిత స్త్వితి
సంశ్రావ్య భరతాయాఽశు లంకాం ద్రుత ముపాయయౌ.
సర్వా న్నాకార్యచ తతో భరతోఽథ నృపోత్తమాన్,
రాఘవస్య సహాయార్థం లంకాం గంతుం చ త్వై స్సహ,
సమాలోచయతిస్మాఽశు మంత్రిభి శ్చ తదా పునః. 74-76½

భరతుని చరిత్రనుగూడ హనుమంతుడు రామచంద్రమూర్తికి జెప్పి రామాజ్ఞచేఁ దిరిగి యా పర్వతమును దీసికొని వెళ్ళి యథాస్థలమున బ్రవేశపెట్టి వచ్చుచు మధ్యమార్గములో, అనగా అయోధ్య దగ్గరకు వచ్చి 'లక్ష్మణుడు బ్రతికినాడని'భరతునితో కేక వేసి చెప్పి క్షణకాలములో లంకకుఁ దిరిగివచ్చెను. భరతుడు పిదప సామంతరాజుల నందఱను బిలిపించి రామునకు సహాయమునకై మీరు సైన్యములతో వెంటనే బయలుదేరవలయునని తన మంత్రులతో నాలోచించుచుండెను.

ఇత్యాశ్చర్య రామాయణే యుద్ధకాండే షోడశస్సర్గ స్సమాప్తః

ఆశ్చర్యరామాయణమున యుద్ధకాండమున పదునాఱవ సర్గము సమాప్తము

****

సప్తదశస్సర్గః - పదునేడవసర్గ

పశ్చా త్త్వాహ దశాననోఽప్యనుచరా నేత ద్వచః ఖిన్నహృ
ద్గత్వా యూయ మరం మహాబలయుతౌ మైరావణైరావణౌ
సంశ్రావ్యాఖిలవృత్త మానయత తా వేవం ప్రభూక్తాస్తు తే
గత్వా తా వవద ద్దశాననవచ స్సప్రశ్రయం రాక్షసాః. 1

పిదప రావణుడు ఖిన్నుడయి తన యనుచరులతో నిట్లు పలికెను. ఓ రక్కసులారా! మీరలు తొందరగా పాతాళ లోకమునకు వెళ్లి మహాబల శాలురగు నైరావణ మైరావణులకు నిచటి నా కష్టమును వివరించి యిచ్చుటకు వారలను దీసికొని రండని రావణుడు చెప్పగా, వారలు వెంటనే యచటి కేగి వారలతో సవినయముగ రావణుని కష్టదశను జెప్పిరి.

శ్రుత్వా త ద్వచనం తు విహ్వలహృదౌ ప్రావోచతాం తాన్వచో
లంకా మేత్య నిశి ధ్రువం తు సహజా వావాం తు తౌ రాఘవౌ,
హృత్వాఽఽనీయ బలిం దదాన త దిదం గోప్యం దశాస్యం వినా
నాన్యేషాం కథనీయ మిత్యభిహితా గత్వాఽవదం స్తే ప్రభుమ్. 2

రక్కసులు చెప్పిన మాటలను విని యైరావణ మైరావణులు విచార పడి వారలతో నిటులఁ బలికిరి. ఓ దూతలారా! యీ రాత్రికి మేమిర్వురము లంకకు వచ్చి రామలక్ష్మణుల నిర్వురను మా మాయా బలముచే నపహరించి యిచ్చుటకుఁదీసికొనివచ్చి దేవికి బలి యిచ్చెదము. ఈ రహస్యము రావణునకుఁ దప్ప నితరులకుఁ దెలియగూడదని చెప్పగా, వారలు తిరిగి లంకకు వచ్చి రావణున కాసంగతి జెప్పిరి.

విభీషణస్య సచివా భూత్వా శకునయ స్తదా,
రావణాలోచితం కార్యం విజ్ఞాయ ద్రుత మాగతాః.
విభీషణాయ త త్ప్రాహు స్తత స్సంచింత్య తే పునః,
సుగ్రీవప్రముఖా స్సర్వే ప్రాకార మివ వానరాన్.
పరికల్ప్య ముఖద్వారే హనూమంతం నివేశ్య చ,
సేనామధ్యస్థితౌ రామలక్ష్మణౌ తౌ న్యవేశయన్,
జాగరూకా శ్చ పశ్యంతో దిశో దశ తు తే స్థితాః. 3-5½

విభీషణుని మంత్రులు నల్వురును గూఢచారులుగా నుండి పక్షివేషములతోఁదిరుగుచు, రావణు డాలోచించిన యీ రహస్య కార్యమును వారలు తెలిసికొని వెంటనే విభీషణుని యొద్దకు వచ్చి రావణుని పన్నుగడను జెప్పిరి పిమ్మట విభీషణుడు సుగ్రీవుడు మొదలగు పెద్ద లందఱు నాలోచించి వానరుల నందఱను నొక ప్రాకారమునువలె వ్యూహము నేర్పరచి యా వానరసైన్యముయొక్క ముఖద్వారమున హనుమంతుని గావలి యుంచి, రామలక్ష్మణులను సేనామధ్యభాగమున నొక శిలాఫలకమున గూర్చుండబెట్టి సుగ్రీవుడు మొదలగు వారలు జాగరూకులై నలుదిక్కులను బరికించుచు నారాత్రి వేళ జాగ్రత్తగ నుండిరి.

పాతాళా దథ నిర్గతౌ నిశి పున ర్మైరావణైరావణౌ
లంకా మేత్య దశాననం పున రవేక్ష్యాఽశ్వాస్య కార్యక్రమమ్,
తస్మై సర్వ మనూద్య సంగరభువం గత్వా ప్లవంగైః కృతమ్
వ్యూహం వీక్ష్య సువిస్మితౌ న్యపతతాం మధ్యేఽంబరా త్తౌ పునః. 6½

పిమ్మట రాత్రివేళ ఐరావణ మైరావణు లిరువురును పాతాళమునుండి బయలుదేరి లంకకు వచ్చి రావణుని జూచి యోదార్చి తాము చేయబోయెడి కార్యక్రమము నతనికిఁ జెప్పి వెంటనే యుద్ధ భూమికి వెళ్ళి వానరులచే నేర్పరుపబడిన వానర ప్రాకారమును జూచి విస్మయ మంది గగనమార్గముగా వారలెగిరి సేనా మధ్యభాగములోనికి పైనుండి దిగిరి.

ఏవం ద్వా వవరుహ్య మోహకరజ స్సైన్యే వికీర్య ద్రుతం
కృత్వా మోహవశం ప్లవంగమబలం పశ్చా చ్ఛిలాభ్యంతరే,
తిష్ఠంతౌ రఘుపుంగవా వపి తథా కృత్వాఽథ తౌ రాఘవౌ
హస్తాభ్యాం పరిగృహ్య చాంబరతలం తూత్ప్లుత్య తౌ జగ్మతుః.
తతోఽవరుహ్య గగనా ద్రాక్షసౌ తౌ తు రాఘవౌ,
పాతాళ మాత్మనో స్థానం నిన్యతు స్తౌ క్రమాన్నిశి. 7-8½

ఇట్లైరావణ మైరావణు లిరువురును దిగి సైన్యముమీద మచ్చుచల్లి వానరసైన్యము నంతను మూర్ఛిల్లజేసి రాతిమీద గూర్చుండియున్న రామలక్ష్మణులనుగూడ నట్లే చేసి పిమ్మట రామలక్ష్మణు లిరువురను చేతులతో నెత్తుకొని పైకెగిరి కొంతదూరము గగనమార్గమున వెళ్ళి పిదప భూమిమీదకు దిగి, క్రమముగా రామలక్ష్మణులను తమ నివాస స్థాన మయిన పాతాళలోకమునకుఁ దీసికొనిపోయిరి.

పశ్చా ద్విముక్తమోహా స్తే వానరా రాఘవౌ తు తౌ.
అదృష్ట్వా ఖిన్న మనస శ్చింతయంతిస్మ నైకధా.
తా వన్వేష్టుం మరుత్సూనుః పాదచారేణ నిర్గతః,
విచిన్వ న్క్రమశః పశ్చాదాగతో ఽభూ న్నికుంభిలామ్. 9-10½

పిమ్మట గొంతసేపటికి వానరు లందఱు మత్తు నుండి విడువబడిన వారలై రామలక్ష్మణులను జూడగా వారు కన్పడరైరి. అందుచే వానరులు కడు ఖిన్నులయి యనేక విధముల కర్తవ్య మాలోచించుచుండిరి. ఈ సమయములో హనుమంతుఁడు రామలక్ష్మణులను వెదకుఁచు గాలినడకతో బయలుదేరి నికుంభిలను వెదకుటకై వచ్చెను.

తత్రైకా స్వపతిం కపో త్యథ మిథః ప్రాహ ప్రసన్నం వచో
నాథాఽహం ఖలు గర్భిణీ త దధునా వాంఛా నృమాంసేఽస్తి మే,
మద్వాంఛాం పరిపూరయేతి కథితో జాయాం కపోతో ఽవద
త్ప్రాణేభ్యోఽపి గరీయసీ త్వ మబలే వాంఛాఽద్య తే పూర్యతే. 11½

ఆ నికుంభిలయను రహస్య స్థానములో నొక యాడుపావురము మగపావురముతో నిటులఁ బలుకుచుండెను. (ఏమన) నాథా! నేను గర్భవతిని గానుంటి గాన క్రొత్తవస్తువుల మీదను ప్రేమ కలుగుచుండును. నాకిపుడు నరమాంసముమీద వాంఛ కలుగుచున్నది. నా కోరికను పూర్తి చేయుమని పలుకగా, మగపావురము తన భార్యతోనిటులఁబలికెను. నాకు నీవు ప్రాణములకంటె నెక్కువగ నిష్టురాలవు. కాన నీకోరికను నేను దప్పక తీర్చెదను.

పాతాళాధిపదైత్యాభ్యాం సమానీతౌ హి రాఘవౌ,
దేవ్యాలయే ధ్రువం దేవీప్రీతయే తౌ వధిష్యతః.
తస్మి న్న వసరే గత్వా నరమాంసం తు కించన,
సమానీయ ప్రదాస్యామి చింతాం సంత్యజ మానసే.
శ్రుత్వా తద్వచనం తుష్ట స్సమీరణసుత స్తదా,
పాతాళ మగమ త్క్షిప్రం ద్వారపో మకరధ్వజః.
ధృత్వా పవనజం ప్రాహ కస్త్వ మాగా త్కుతో భవాన్,
ఇత్యుక్తః ప్రాహ హనుమా న్వచనం మకరధ్వజమ్. 12-15½

వెంటనే నీకోరిక నెరవేరును సుమా! పాతాళలోకమున కధిపతులయిన యైరావణ మైరావణులు రామలక్ష్మణులను కాళికాలయములో బలియిచ్చెదరు. ఆ సమయమున నేను వెళ్ళి కొంచెము నర మాంసమును దీసికొనివచ్చి నీకిచ్చెదను. నీవు విచారపడకుము అని చెప్పుచుండ, ఆ మాటలను హనుమంతుడు విని సంతోషించి తొందరగా తాను పాతాళలోకమున కేగెను. అచ్చట ద్వారపాలకుడుగా నున్న మకరధ్వజుడు లోపలికిఁబోవుచున్న హనుమంతుని చేతిని గట్టిగ పట్టుకొని "నీ వెవ్వడవు? నీ వెక్కడనుంచి వచ్చుచుంటివి?" అని యడుగగా హనుమంతుడు మకరధ్వజునితో నిటులఁబలికెను.

రామలక్ష్మణనామానౌ దానవాభ్యా ముభావపి.
పాతాళం తు సమానీతౌ వేత్సి తౌ యది మే వద,
ఇత్యుక్త స్తం పునః ప్రాహ మారుతిం మకరధ్వజః. 16-17

ఓ ద్వారపాలకా! యిచ్చట ప్రభువుగా నున్న రక్కసులు రామలక్ష్మణులను పాతాళలోకమునకుఁదీసికొనివచ్చినట్లు తెలిసి వచ్చితిని, నీ కేమయినను దెలిసినచోఁ జెప్పు మనగా, మకరధ్వజుడు తిరిగి హనుమంతునితో నిటులఁ బలికెను.

తాతో మే హనుమాం స్తు తస్య నికటే క్షేమేణ కిం వర్తతే
బ్రూహీ త్యస్య వచో నిశమ్య మరుత స్సూను స్తదా విస్మితః,
ప్రాహైవం మకరధ్వజం హనుమతః పత్న్యేవ నాసీ త్కుతః
పుత్రో ఽభూ ద్వచనం తు తే న హి మయా విశ్వాసయోగ్యం ధ్రువమ్. 18½

మా తండ్రియయిన హనుమంతుడు రాముని సమీపమున దూతగా నుండెను. అతడు క్షేమముగా నుండెనా? అని ప్రశ్నించుటతోడనే హనుమంతు డాశ్చర్యపడి మకరధ్వజునితో నిటుల బలికెను. ఓరీ! హనుమంతునకు భార్యయే యింతదనుక లేదే!అతనికి కుమారుడెట్లు పుట్టెను? ఇది యాశ్చర్యముగా నున్నదే. నీమాట విశ్వసింపదగినదిగా లేదనియెను.

ఇత్యుక్తో మకరధ్వజః పవనజం ప్రాహైవ మార్య!ధ్రువమ్
దగ్ధ్వా మే జనకో దశాననపురీం వాలం నిజం సాగరే
కర్తుం శీతల మాశు సాగర మథో గత్వా స్వవాలం జలే
నిక్షిప్యా ఽత్మగళస్థ మక్షిప దరం శ్లేష్మా ఽపి తత్సాగరే. 19

మాతా మే మకరీ తు భక్షితవతీ త చ్ఛ్లేష్మ గర్భిణ్యభూ
త్సంభూతో ऽస్మ్యహమేవ మద్య సకలం సత్యం మదుక్తం విభో,
ఇత్యుక్తః పవనాత్మజో ऽవద దిదం సో ऽహం న చ ద్వాపర
స్త్విత్యుక్తః ప్రణనామ సో ऽపి పితరం వృత్తం చ తస్యావదత్. 20

ఇట్లు చెప్పుటతోడనే మకరధ్వజుడు హనుమంతునితో నిటులఁ బలికెను. మా తండ్రియయిన హనుమంతుడు సీతాన్వేషణమునకై లంక కేగినపుడు లంకను దగులబెట్టి తన తోకను జల్లార్పుకొనుటకై సముద్రమున కేగి యచ్చట తోకను చల్లార్చి తన గొంతుకలో నున్న శ్లేష్మమును సముద్రములో నుమియగా, దానిని నా తల్లియగు మకరి (ఆడు మొసలి) మ్రింగెను. వెంటనే నా తల్లి గర్భవతియై నన్ను గనెను. నేను జెప్పిన దంతయు సత్యము అని చెప్పగా, నిజమని నమ్మి"నాయనా! నేనే యతనిని" అని చెప్పగా, వెంటనే మకరధ్వజుడు తండ్రికిఁ బ్రణమిల్లి యిట్లు పలికెను.

కించైవం త మువాచ సో ऽథ పితరం తద్రాఘవౌ శ్వః పునః
కామాఖ్యాస్తు బలిం ప్రదాతు మసురౌ నిశ్చిత్యతు స్తౌ ధ్రువమ్,
గత్వా త్వం ద్రుత మద్య తత్ర రహసి స్థిత్వా చ తద్రాఘవౌ
హృత్వా త్వం వ్రజ చేతి తేన కథితో వవ్రాజ సూక్ష్మాకృతిః. 21

తండ్రీ! రామలక్ష్మణులను కామాక్షిదేవికి బలియిచ్చుటకై యైరావణ మైరావణులు నిశ్చయించిరి. కాన నీవు ముందుగనే యా దేవ్యాలయమున కేగి దానిలోపల రహస్యముగా నుండి యా రామలక్ష్మణుల నచటకు వారలు బలియిచ్చుటకై తీసికొని వచ్చినపుడు వారలను సంహరించి పొమ్ము అని చెప్పగా వెంటనే హనుమంతుడు సూక్ష్మరూపముతో దేవ్యాలయమునకు వెళ్ళెను.

తద్దేవ్యాలయసంస్థితో ऽథ మరుత స్సూనుః కవాటం పున
ర్బధ్వాతిస్మ తతో ऽసురా వపచితిం దేవ్యా విధాతుం శనైః,
ఆగాతాం పవనాత్మజో ऽపి దనుజౌ దేవీ స్వరేణా ऽహ తౌ
కార్యా మే ऽపచితి ర్గవాక్షవివరేణై వా ऽశరాభ్యాం ద్రుతమ్. 22½

పిదప హనుమంతుడు దేవ్యాలయములోపల బ్రవేశించి లోపల కవాటమును బంధించి కూర్చుండెను. పిమ్మట, ఐరావణ మైరావణులు

దేవినిఁ బూజించుటకై మెల్లగా నచ్చటకు వచ్చిరి. హనుమంతుడును దేవి పలికినట్లుగా వారల నుద్దేశించి యిట్లు పలికెను. ఓ రాక్షసులారా!మీరలు నాకుఁ జేసెడి పూజయంతయు కిటికీలోనుండి చేయవలయును.

కోదండాశుగధారణౌ చ కుసుమై స్సంపూజితౌ రాఘవా
వానీయాఽశు సజీవ మత్ర తు యువాం కించిత్సముద్ఘాట్య వై,
ద్వారం ప్రేషయతం శనై ర్నరవరౌ మా పశ్యతం మాం యువాం,
కించ ద్వా వపి శస్త్రవర్జితకరౌ స్థేయౌ యువా మాలయే. 23

ఓ రక్కసులారా! మీరలు రామలక్ష్మణులను పుష్పాదులచేఁ బూజించి కొంచెముగా తలుపుతెరచి వారల నిరువురను సజీవులనుగానే లోపలకు బంపవలయును. వారలను లోనికి బంపునపుడు వారలచేతులలో ధనుర్బాణము లుండవలయును. మీరలు నన్ను మాత్రము చూడగూడదు. ఇదియునుగాక మీరలిరువురు ధనుర్బాణములను ధరింపగూడదు సుమా!

తద్దేవీవచనేన తా వపి పరం తుష్టౌ గవాక్షేణ త
త్పూజా మాశు విధాయ భక్ష్య నివహాంశ్చాముంచతా మాలయే,
కిం చ స్వాదుఫలాని తత్ర దనుజౌ దేవ్యంతి కేఽముంచతామ్
దృష్ట్వా తన్మరుదాత్మజోఽపి దనుజౌ దేవీస్వరేణాఽహ తౌ. 24

ఇట్టి మాటలు విని యా రక్కసులు దేవి తమయందు బ్రసన్నురాలయి మాట్లాడినదని తలంచి మిక్కిలి సంతోషముగల వారలయి కిటికీ చువ్వలలోపల నుండియే దేవినిఁ బుష్పాదులచేఁ బూజించి, పిదప భక్ష్యరాసులను నివేదనమునకై లోపలకు వారలు గుట్టలు గుట్టలుగాఁ బడవేయుచుండిరి. మఱియు, ననేకవిధము లయిన ఫలములను గూడ లోపల పడవేయుచుండ హనుమంతుడు వాని నన్నింటిని భక్షించుచుండెను.

వారలు తిరిగి ఫలములను బడవేయుచుండిరి. దేవి పలికి నట్లుగ హనుమంతుడు పిదప రక్కసులతో నిటులఁ బలికెను.

క్రుద్ధ్వా న్మే ఫలభక్ష్యభోజ్యనివహో దత్తో భవద్భ్యామయం
స్వల్పోఽభూ న్మమ తృప్తి రస్తి నహి త్వై రేతైః పదార్థై ర్ధ్రువమ్.
ఇత్యుక్తౌ దనుజౌ ద్రుతం త్వనుచరై స్సర్వా న్పదార్థాన్ పురా,
దానాయ్యాఽపి వితీర్య తృప్తి మధికాం దేవీం శ్రమా న్నిన్యతుః. 25

ఓ రాక్షసులారా! మీరలు కష్టపడి భక్ష్యభోజ్యరాసులను ఫలములనుగూడ నాకు సమర్పించితిరి. కాని నాకుఁ దృప్తి గలుగ లేదు. ఈ స్వల్పపదార్థములవలన లాభము లేదు. ఎచ్చటనైనను వెదకి యింకను భక్ష్యభోజ్యాదులను దెప్పింపుడని పలుకగా, రక్కసు లాశ్చర్యపడి పట్టణములలో నున్న రక్కసుల యిండ్లలోని తినుబండారముల నన్నిటిని క్షణములో దూతలచేఁ దెప్పించి కిటికీల గుండ లోపల బడవేసి దేవిని దృప్తినొందించిరి.

పశ్చా ద్రాఘవలక్ష్మణౌ తు కుసుమై ర్దైత్యా వలంచక్రతు,
స్తూద్ఘాట్యాఽథ కవాట మీష దనఘౌ వంతః ప్రవేశ్యానుజౌ,
ద్వారా త్తౌ దనుజౌ బహి ర్వ్యవసతాం భృత్యాదిభి ర్వేష్టితౌ
పశ్చాద్దాశరథీ సమీరణసుతో నత్వా మిథః ప్రాహ తౌ. 26

పిదప దేవి చెప్పిన రీతిగ రామలక్ష్మణులను బూలచేఁ బూజించి యలంకరించియు కొంచెముగ తలుపు దెరచి రామలక్ష్మణులను లోపలికి బంపి తాము బయటనే యుండిరి. హనుమంతుడు రామలక్ష్మణులకు నమస్కరించి రహస్యముగ నిట్లు పలికెను.

విలంబేన విభో తేఽలం బహి రాగచ్ఛ సత్వరమ్,
శరచాపాసిధారీ త్వం సహ సౌమిత్రిణా ద్రుతమ్,
ఇతి తత్కర్ణయో రాహ సమీరణసుతః పునః. 27½

రామలక్ష్మణులారా! యిక నాలస్యమేల? వెంటనే బయటికి రండు, ధనుర్బాణధారు లయియే యుంటిరికదా! అని మెల్లగా జెప్పెను.

నిర్గత్యాఽశు బహి స్తుతౌ నృపసుతౌ దైత్యౌ తదీయాన్ శరై
ర్విచ్ఛిన్నా న్కిల చక్రతు స్తదను తౌ దైత్యౌ పునర్జీవితౌ,
ఏవం తౌ శతవార మాశరవరౌ హత్వాపి నాఽభూన్మృతి
స్తస్మా ద్విస్మయసంయుతః పవనజో జ్ఞాతుం చ బీజం త్వగాత్. 28½

ఆ రామలక్ష్మణులు వెంటనే బయలుదేరి యైరావణ మైరావణులను వారి సంబంధికులగు రక్కసులనుకూడ శరపరంపరలచే హతులనుగా జేయుచుండిరి. కాని యైరావణ, మైరావణులు మాత్రము తిరిగి జీవించుచుండిరి. అనేక పర్యాయములు రామలక్ష్మణులు వారలను జంపిరి కాని వారలకు మృతి కలుగనందున హనుమంతు డందులకు విస్మయ మొంది వారలు

చావకపోవుటకు గారణ మేదియో యుండి యుండునని దానిని దెలిసికొనుటకై పురములోనికి బయలు దేరెను.

కాంచి ద్వారతలే స్థితాం పవనజోఽప్యన్వీక్ష్య పప్రచ్ఛ తామ్
దైత్యౌ నో మృతి మాప్నుతో బహుశరై స్సంఛిద్యమానా వపి,
నో పశ్యా మ్యహ మత్ర హేతు మబలే జానాసిచే త్త్వం ద్రుతం
మహ్యం బ్రూహి కృపాం విధాయ భవతీ సంప్రార్థితం దీయతే. 29½

హనుమంతుడిట్లు బయలుదేరి పురవీథులవెంట దిరుగుచుండగా, ఐరావణుని యుంపుడుక త్తె యొకతె తన యింటి బహిర్ద్వారమున నిలిచి చూచుచుండెను. ఆమెను జూచి హనుమంతుఁడు నిటులఁ బలికెను, ఐరావణ మైరావణులను రామలక్ష్మణులు శరపరంపరలచే జావకొట్టినను జచ్చుటలేదు. కారణము గోచరించుట లేదు. అమ్మా! నీ కేమైనను దెలిసినచో దయయుంచి నాకుఁజెప్పుము. నీవు కోరిన దాని నిచ్చెదను. (అని హనుమంతుడు పలికెను.)

ఐరావణసమానీతాం భోగపత్నీం చ తస్య తు,
మైరావణః ప్రతిదినం బాధతే మా మయం ధ్రువమ్.
ద్వయోః క్రీడాం ప్రదాతుం మే శక్తి ర్నాస్తి తతోఽధునా,
ద్వయో ర్వధే రాఘవం తం వృణోమీతి విచింత్య సా.
మారుతిం ప్రాహ రామో మాం స్వస్త్రియం చే ద్విధాస్యతి,
తయో ర్మృత్యు ర్యత శ్శీఘ్రం భవే ద్వచ్మి న సంశయః. 30-32½

ఐరావణుని యుంపుడుకత్తె తన మనస్సులో నిటులఁ జింతించెను. ఐరావణునిచే దీసికొని రాబడి యతనికి భోగపత్నిగా నున్న నన్ను మైరావణుడు కూడ తనతో భోగింపమని బాధించు చుండెను. వానితో గూడ భోగించుటకు నాకు శక్తి లేకపోయెను. వీరల నిర్వురను జంపించినచో రామునే నేను వరింపవచ్చు నని మనస్సులోఁదలంచి హనుమంతునితో నిట్టుల నామె పలికెను. నేను గోరినదాని నిచ్చెదనని చెప్పితివి గదా! రాముడు నన్ను దన భార్యనుగా గ్రహించెడి పక్షమున వారలు చచ్చు రహస్యమును జెప్పెదను. సందియము లేదు.

ఇత్యుక్తో మారుతి శ్చాపి సంచింత్యాఽత్మని తాం పునః
ప్రత్యువాచ యదా రామో మంచకం త్వధిరోహతి,
తదా భగ్నో యది నచే న్మంచక స్తే పతి ర్ధ్రువం
భవితా రాఘవో దేవి వద తన్మృత్యు కారణమ్. 33-34½

ఇట్లు చెప్పుటతోడనే హనుమంతుడు తన మనస్సులో గొంత తడ వాలోచించి యామెతో నిటులఁ బలికెను. రామచంద్రమూర్తి నీ మంచముమీద గూర్చుండినపుడు నీ మంచము విరుగకుండ నుండినచో నీ కోరికను రామచంద్రమూర్తి సఫలము చేయును. నీ మంచము విరిగిపోయినచో రామునివలన నీ కోరిక సఫలము కానేరదు. కాన నీవు వెంటనే రక్కసుల మృత్యురహస్యమును జెప్పుమనియెను.

ఇత్యుక్తా సా తథే త్యుక్తా. తద్రహస్య మువాచ తం
పురైకదాఽర్భకై ర్నిత్యం షట్పదాన్ కంటకైః పునః,
రోపితా న్వీక్ష్య దనుజౌ మోచయామాసతు స్త్విమౌ
తత స్తుష్టౌ ద్విరేఫా శ్చ రాక్షసౌ ప్రాహతు స్తదా,
యువాం మరణకాలే తు రక్షిష్యామో వయం ధ్రువమ్. 35-37

పిదప నామెకూడ నందుల కంగీకరించి యా రహస్యమును హనుమంతున కిట్లు చెప్పదొడగెను. పూర్వ మొకప్పుడు పిల్లలు తుమ్మెదలను బట్టుకొని ముళ్ళకు గ్రుచ్చి వానిని బాధించుచుండగా, ఐరావణ మైరావణులు చూచి పిల్లలవలన బాధ లేకుండ తుమ్మెదలను విడిపించిరి. పిమ్మట తుమ్మెదలు సంతోషించి ఐరావణ మైరావణులతో నిటుల జెప్పినవి. ఓ రక్కసులారా! మీరు మా ప్రాణరక్షణమును జేసితిరి గాన మీకుఁ బ్రాణాపాయము సంభవించు కాలమున మిమ్ములనుగూడ మేము రక్షింపగలమని చెప్పినవి.

ఇత్యుక్త్వా భ్రమరా స్త్వత్ర స్థితా శ్చానీయ తేఽమృతమ్
దైత్యాసృగ్బిందుసంస్పర్శం విధాయ సుధయా త్వమీ,
హతౌ చాప్యసురా వేతౌ కుర్వంతి చ సజీవితౌ.
నిద్రాస్థానే తయో రద్య కోటిశ షట్పదా స్థితాః,
తా న్మారయసి చే త్త్వం తు రాక్షసౌ చ మరిష్యతః. 38-39½

ఇట్లు చెప్పి తుమ్మెద లప్పటి నుండియు నిచ్చటనే యుండెను. ఆ తుమ్మెద లిపుడు రక్కసులకు మృత్యువు గలుగకుండ తమయొద్ద నిలువయుంచిన యమృత బిందువులను రాక్షసుల రక్త బిందువులలో జేర్చుచుండుటవలన వారలు సజీవు లగుచుండిరి. ఆ తుమ్మెదలను నీవు చంపివేసితి వేని రక్కసులుగూడ వెంటనే చచ్చెదరు.

ఇత్యుక్తః పవనాత్మజోఽపి నితరాం తుష్ట్వాఽఽశు గత్వా తయో
ర్నిద్రాస్థానగతా నమర్దయ దరం నైకా న్ద్విరేఫాన్పునః,
తత్రైకం శరణం గతం పవనజః ప్రాహ ద్విరేఫం ప్రతి
త్వం తావ త్కురు మంచకస్య వివరం త్వైరావణస్య ద్రుతమ్. 40½

ఇట్లు చెప్పుటతోడనే హనుమంతుడు సంతోషించి యామె పడక గదిలో నున్న తుమ్మెదల నన్నిటిని దనకాళ్ళతో మర్దించి చంపుచుండగా, నొక తుమ్మెద హనుమంతుని శరణు పొందెను. శరణార్థి యయిన యా తుమ్మెద నొకదానిని జంపకుండగ వదలి దానితో నిటులఁ బలికెను. ఓ భృంగమా! నిన్ను జంపకుండ నేను వదలి పెట్టినందుకు నొక యుపకారమును నీవు చేయవలయును. (అదియేదన) ఐరావణుని యుంపుడుకత్తెయొక్క మంచమును నీవు తొలచి డొల్లగా జేయవలయును (ఇదియే నీవు చేయు నుపకార మనియెను).

తదా భవా న్జీవిత స్స్యాదిత్యుక్త షట్పదోఽపి సః,
తథే త్యుక్త్వా ద్రుతం గత్వా గజభుక్తకపిత్థవత్.
తద్దైత్య మంచకం చాపి చకారాంతస్తు దుర్బలమ్. 41-42

నేను చెప్పినట్లు చేసిననే నీవు బ్రతుకగలవని చెప్పగా, ఆ తుమ్మెదయు నందునకు వల్లెయని చెప్పి యొప్పుకొని వెంటనే యా మంచమును, ఏనుగు వెలగపండులోని గుజ్జునంతను దిని దానిని డొల్లగా జేసినట్లు, డొల్లజేసెను.

తతో రామాంతికం గత్వా ప్రేరయామాస మారుతిః,
తదా రామేణ నిహతౌ న పున ర్జీవితౌ మృతౌ.
పశ్చా దాహూయ రామోఽపి మకరధ్వజ ముత్తమమ్,
దైత్యరాజ్యేఽభిషిచ్యాఽథ యదా గంతు మియేష సః.
మారుతిస్తు నతిం కృత్వా రాఘవం ప్రాహ తం మిథః,
గతం ప్రతి వయం పశ్చా ద్యాపయేమ ద్రుతం భవాన్.
మయా సహ సమాగచ్ఛే న్నాగకన్యాగృహం ప్రతి,
ఇత్యుక్త స్సోఽపి నిష్క్రాంతో నాగకన్యాగృహం యయౌ. 43-46

పిమ్మట హనుమంతుడు రాముని సమీపమున కేగి జరిగిన సమాచారము (రక్కసుల మృత్యురహస్యమును) జెప్పి యిక వారలను జంపు డనియెను. పిదప రామచంద్రమూర్తి బాణ మెక్కుపెట్టి వారల నిర్వురను గొట్టగా

వారలు వెంటనే మృతి నొందిరి. తిరిగి పూర్వమువలె జీవింపక పోయిరి. పిమ్మట రామచంద్రమూర్తి మకరధ్వజుని రప్పించి యా రక్కసుల రాజ్యమున నతనిని నభిషిక్తుని జేసి బయలుదేరి తిరిగి లంకకు వచ్చు ప్రయత్నములో నుండగా, హనుమంతుడు రామచంద్రమూర్తితో నిటుల బలికెను. రామచంద్రా! నా వెంట నొక చోటునకు నీవు రమ్మని పలుకగా రామచంద్రమూర్తియు హనుమంతుని వెంట ఐరావణుని యుంపుడుకత్తెయొక్క యింటకి బయలుదేరి వెళ్ళెను.

గత్వా మారుతినా ప్రోక్తో మంచకే తూపవిష్టవాన్,
సోఽపి రాఘవ భారేణ భగ్నోఽభూ న్మంచకస్తదా,
నాగాంగనా నిరాశాఽఽహ రాఘవం సాంజలి స్తదా,
మదీయం వాంఛితం రామ సఫలం కర్తు మర్హసి. 47-48

ఇట్లు రామచంద్రమూర్తి యచటకు వెళ్ళి హనునంతుడు చెప్పిన రీతిగ నామె మంచముమీదను గూర్చుండెను. ఆ మంచ మంతకు బూర్వమే తుమ్మెదచే డొల్లగా జేయబడియుండుటచే రామచంద్రమూర్తి కూర్చుండినతోడనే యది మధ్యకు విరిగిపోయెను. ఐరావణుని యుంపుడుకత్తె నిరాశురాలయి చేతులు జోడించి రామచంద్రమూర్తిని తన కోరికను సఫలము చేయుమని ప్రార్థించెను.

ఇత్యుక్తః ప్రాహ తాం రామో ద్వాపరే త్వదభీప్సితమ్,
సఫలం భవితా త్వం మే భవితా ప్రేయసీ ధ్రువమ్.
ఇత్యుక్త్వాఽథ వినిర్గత్య రాఘవో మారుతే ర్భుజమ్,
సమారూఢో యయౌ పశ్చా ల్లక్ష్మణో మకరధ్వజమ్.
సమారుహ్య యయౌ లంకాం రాఘవౌ వీక్ష్య వానరాః,
సుగ్రీవ ప్రముఖా స్సర్వే ముముదుః పవనాత్మజమ్.
అనేకధా స్తువంతి స్మ పున స్తే యుద్ధ కాంక్షిణః,
సంస్థితా రావణ శ్శ్రుత్వా తదుదంతం శుశోచ సః,
పురా బ్రహ్మవచ స్సత్యం మనుతే స్మ దశాననః. 49-52½

ఇట్లు ప్రార్థింపగా, రామచంద్రమూర్తి కరుణించి యామెతో నిట్లు చెప్పెను. జన్మాంతరమున నీ కోరిక సఫల మగును. నీవు నాకు బ్రియురాలవు కాగలవు. ఇది నిజము అని చెప్పి రామచంద్రమూర్తి హనుమంతుని

భుజముమీదను గూర్చుండి లంకకుఁ బ్రయాణ మయ్యెను. లక్ష్మణుని మకరధ్వజుడు తనభుజముమీదను గూర్చుండబెట్టుకొని తీసికొని వెళ్లెను. రామలక్ష్మణు లిరువురు నిట్లు తిరిగి లంకకు రాగా, సుగ్రీవుడు మొదలగు వానరోత్తము లందరు రామలక్ష్మణులను జూచి సంతసించుటయే కాక హనుమంతుని ననేక విధముల గొనియాడిరి. పిదప వానరు లందఱు యుద్ధాంక్షులయి సింహనాదములు చేయుచుండ, నా కోలాహలమును రావణుడు విని రామలక్ష్మణులు తిరిగి వచ్చినట్లు తెలిసికొని దుఃఖపడుటయే కాక, పూర్వము బ్రహ్మ చెప్పిన వచనము (మానవునివలన నీకు మృత్యు వున్నదని చెప్పినమాట) సత్యమని మనస్సులో దలంచెను.

ఇత్యాశ్చర్య రామాయణే యుద్ధకాండే సప్తదశ స్సర్గ స్సమాప్తః

ఆశ్చర్య రామాయణమున యుద్ధకాండమున పదునేడవ సర్గము ముగిసెను.

****

అష్టాదశ స్సర్గః - పదునెనిమిదవ సర్గ

గేహే పఙ్క్తిముఖః ప్రవిశ్య మనసా సంచింతయామాస వై
యత్తప్తం తు పురా మయా తదధునా మోఘం మమాఽభూత్తలు!,
హా మర్త్యేన జితోఽస్మి సత్య మభవత్త్రైతామహం తద్వచో
మర్త్యా దేవ భయం తవే త్యపి చ మే శాపోఽనరణ్యస్య చ. 1

రావణుఁడు పిదప గృహములో బ్రవేశించి మనస్సులోఁ బరిపరివిధముల నిట్లు చింతించెను. నేను బూర్వము చేసిన తపస్సంతయు వ్యర్థమయ్యెఁ గదా! ఓహో! నే నొక మానవునిచే జయింపబడితిని. బ్రహ్మవాక్యము సత్యమయ్యెను. మఱియు, ఇక్ష్వాకువంశస్థు డయిన యనరణ్యుడు నా కిచ్చిన శాపముగూడ (నా వంశస్థునివలన నీకు మరణము గలుగును అనియెడి శాపము)గలదు.

తత్త చ్ఛాపవచోఽన్యథా న భవితా మిథ్యా న తద్భాషితం
సంచిం త్యైవ మథాఽహ రాక్షసవరా నేవం దశాస్యః పునః,
నిశ్చింత స్స్వపితి స్స్వకీయ శిబిరే తత్కుంభకర్ణోఽధునా
ప్రాప్తం కష్టమిదం మమాద్య దనుజా వాచ్యం భవద్భి ర్ద్రుతమ్. 2

పుర్వము వారు వారిచ్చిన శాపవచనములు మిథ్య కాలేదు అని ఇట్లు తలపోసి పిదప రక్కసులతో నిట్లు రావణుడు పలికెను. నా తమ్ముడయిన కుంభకర్ణుడు నాకు గలిగిన కష్టమును దెలిసికొనక సుఖముగ నిద్రాశిబిరములో నిద్రించుచుండెను. మీర లతనిని లేపి నా కష్టదశను వానికిఁ జెప్పవలయును.

విబోధయత శీఘ్రం త మిహానయత సత్వరమ్,
భక్ష్యభోజ్య సురారక్త కుంభా నాదాయ గచ్ఛత. 3

ఓ రక్కసులారా! శీఘ్రముగ వానిని లేపి యిచటకు దీసికొనిరండు. మీరలు కుంభకర్ణుని లేపుటకు వెళ్ళునపుడు భక్ష్యరాసులను, సురా కుంభములను, రక్తకలశములను గూడ దీసికొని పొండు.

తస్మి న్జాగ్రతి నో భవే న్మమ పున శ్శోకో ధ్రువం రక్షసా
మిత్త్యుక్తా దశకంధరేణ దనుజా స్త్వానీయ భక్ష్యాన్బహూన్,
మాంసం శోణిత కుంభరాశి మపి తే తాం కౌంభీకర్ణీం గుహా
జగ్ముస్తాం చ గుహాం ప్రవిశ్య దదృశు స్తస్యాం శయానం చ తమ్. 4

ఓ రక్కసులారా! కుంభకర్ణుడు మేల్కొనినచో నిశ్చయముగ నాకు దుఃఖ ముండదని రావణుడు చెప్పగా, రక్కసులు భక్ష్యభోజ్యాది రాసులను, మాంసపురాసులను, సురారక్త కుంభములను వెంటదీసికొని కుంభకర్ణుని గుహకు వెళ్లిరి. ఇట్లుచటఁ బ్రవేశించి యా గుహలో నిద్రించుచున్న కుంభకర్ణునిఁగూడ జూచిరి.

పశ్చాత్తస్య నిబోధనార్థ మధికం చక్రుః ప్రయత్నం తు తే
భేరీకాహళశంఖ నాదమపి తే చక్రు శ్చ తత్సమ్ముఖే,
సో௨యం నో బుబుధే తథాపి దనుజాః పశ్చా త్తలై ర్ముష్టిభి
ర్వృక్షై శ్చాథ గదాభి రద్రిశిఖరై ర్జఘ్ను స్తదా తం పునః. 5

పిదప కుంభకర్ణుని లేపుటకై రక్కసులు భేరీలను అతని చెవులదగ్గరగ మ్రోగించుచుండిరి. కొందఱు శంఖముల నూదుచుండిరి. కాహళ ధ్వనులు చేయుచుండిరి. కాని కుంభకర్ణుడు మాత్రము లేవలేదు. పిదప జేయునది లేక రక్కసు లందఱు పిడికిళ్ళతో నతనిని బొడుచు చుండిరి. చేతులతో జఱచుచుండిరి. కాని లాభము లేనందున పెద్ద పెద్ద చెట్లతోను, పర్వత శిఖరములతోను, గదలతోను నతనిని బాదుచుండిరి.

నిఃశ్వాసేన తు తస్య తే௨పి బలినో రాత్రించరా స్తత్ర తు
స్థాతుం న ప్రబభూవు రాశరవరాః పశ్చా న్నిబోధాయ తే,
తప్తం ద్రావక మాయసం పున రథో తత్కర్ణయో రక్షిపన్
కించా௨నేకగజై స్తదంగ మధికం సమ్మర్దయంతిస్మ తే. 6

ఆ కుంభకర్ణు డొక్కొకమాఱు నిట్టూర్పువాయువు విడుచుచుండ బలవంతు లయిన రక్కసులుసైతము అచ్చట నిలువలేక యుండిరి. పిదప రాక్షసోత్తము లందఱు నాలోచించి సీసము కాచి వాని చెవులలోఁబోయుచుండిరి. ఇదియునుంగాక కొందఱు మదపు టేనుగులను వానిమీద నెక్కించి త్రొక్కించుచుండిరి.

పశ్చా త్పఙ్క్తిముఖానుజ స్తు శనకై ర్విక్షిప్య బాహూ క్రమాత్,
వక్త్రం చాపి వివృత్య జృంభణమలం దీర్ఘంచకారాఽశరః,
ఉన్మీల్యా క్షియుగం రసాతల నిభం తత్కుం భకర్ణ శ్శనై,
రుత్థాయాఽ గతవా న్బహిస్తు శనకై స్స్వాపాలయా దాశరః. 7

ఇట్లు వారలు చేయుచుండ గొంతసేపటికి కుంభకర్ణుడు మెల్లగా (జేతులు చాచి ముఖము నిటు నటు త్రిప్పి యావులించి తుదకుఁ గన్నులు తెరచి యిటు నటు చూచెను అతని కన్నులు పాతాళ సదృశము లయి యుండెను. పిదప మెల్లగా కుంభకర్ణుడు లేచి తన నిద్రాగుహనుండి బయటికి మెల్లగా వచ్చెను.

ఏవం తచ్ఛయనోత్థితస్య బహి రప్యాగచ్ఛత స్తస్య తే
వారాహా న్మహిషాం శ్చ రక్తకలశా న్మద్యాని భక్ష్యా న్బహూన్,
మేదః కుంభ సహస్రమాశరవరా స్సందర్శయంతి స్మత,
త్సర్వం వీక్ష్య బభక్ష రాక్షసవర స్తత్కుంభకర్ణో ద్రుతమ్. 8

ఇట్లు నిద్రలేచి బయటకు వచ్చుచున్న కుంభకర్ణున కెదురుగా నడవి పందులను, దున్నపోతులను, రక్తకలశములను, సురాకుంభసహస్రమును భక్ష్యభోజ్యాది రాసులను, మెదడుతో నిండిన కలశములను వెయ్యింటిని, ఆహారమునకై చూపించిరి, వాని నన్నిటినిఁగ్రమముగా కుంభకర్ణుడు భక్ష్యములను భక్షించెను సురను, రక్తమును త్రావెను.

దూతా న్ప్రాహ దశాననస్య సహజః కస్మా దహం బోధితః
కచ్చిద్వో కుశలం దశాననవిభో ర్యద్వాఽఽగతం చేద్భయమ్
కస్మాద్బ్రూత మహేంద్ర మప్యనల మప్యాహోస్వి దన్యాపిచ
ప్రాయోఽద్యైవ గత స్త్వితోఽహ మసురా స్తాన్నాశయేయం ద్రుతమ్. 9

పిదప కుంభకర్ణుడు దూతలతో నిటుల బలికెను. ఓ రక్కసులారా మీరు నన్నేల లేపితిరి? రావణునకు కుశలమా! ఏదైనను మన ప్రభువునకు భయహేతువు తటస్థింపలేదు గదా? ఒకవేళ కలిగినచో నెవనివలన గలిగెనో చెప్పుడు. మహేంద్రునివలన కలిగెనా? లేక యగ్నిహోత్రునివలననా? లేక యితరుల వలననా? మీరు చెప్పినచో నిచటి నుండియే వెళ్ళి వారలను హతము చేయుదును.

యూపాక్ష స్తముపాచ నోభయ మభూత్త్తేభ్యో దశాస్యానుజ!
ప్రాప్తం హ్యద్యభయం దశాననవిభో ర్మర్త్యా దభూ ద్రాఘవాత్,
ఏకేనైవ పురా ప్లవంగహతకేనాఽదహ్యా తేయం పురీ
కించాఽహన్యత తేవ రావణసుత స్త్వక్షః కుమారః పురా. 10

పిమ్మట యూపాక్షుడు కుంభకర్ణునితో నిటులఁ బలికెను కుంభకర్ణా! మీ యన్నయగు రావణునకు నీవు పైనచెప్పిన వారివలన భయ మేమియు గలుగలేదు. కాని మానవమాత్రు డయిన రామునివలన మాత్రము భయము కలిగెను ఇంతకు బూర్వమొక క్రోతివచ్చి లంకను గాల్చి యక్షకుమారుని జంపెను.

రాఘవోఽద్య తు సంగ్రామే సుగ్రీవాదిభి రన్వితః,
లంకాపురే స్థితా న్సూరా నఖిలాం శ్చాప్యనాశయత్. 11

ఇప్పుడు రామచంద్రమూర్తి సుగ్రీవాది వానరులతో గలిసి యుద్ధమునకు వచ్చి లంకలోనున్న శూరుల నందఱను జంపెను.

ఇత్యుక్త స్తముపాచ సోఽపి కపిభి స్సౌమిత్రిణా రాఘవం
హత్వా రాత్రిచరా నసృగ్భి రధికం సంతర్పయిష్యా మ్యహమ్,
ఇత్యుక్త్వా దనుజై స్సమం నృపసథా దాయాంత మాధ్యాలయం
దృష్ట్వా తం బహి రాస్థితా వనచరా స్తే తత్రసుశ్చాధికమ్. 12

ఇట్లు యూపాక్షుడు చెప్పగా కుంభకర్ణుడిట్లు పలికెను. యూపాక్షా! నేను యుద్ధమునకు వెళ్లి వానరసహితముగా రామలక్ష్మణులను జంపి వారల రక్తముచే రాక్షసులకు సంతర్పణము చేసెదనని చెప్పి యచటనుండి బయలుదేరి రావణుని గృహమునకు కోటలోని రాజమార్గమునుండి వచ్చుచున్న యా కుంభకర్ణుని జూచి వెలుపల నున్న వానరులు భయపడిరి.

కేచి చ్ఛైల నిభకృతిం త మసురం త్వన్వీక్ష్య శాఖామృగా
భీతా రాఘవ మాపురాశు శరణం పేతు శ్చ కేచి త్క్షితౌ,
కేచి ద్వవ్రజు రార్త నిఃస్వనకృత స్సర్వా దిశో వానరాః
దృష్ట్వా విద్రుత మాత్మసైన్య మవద ద్రామోఽసురేశానుజమ్. 13

పర్వతాకారము గల యా కుంభకర్ణునిఁ జూచి వానరులలోఁ గొందఱు భయముచే రాముని శరణు పొందిరి. అతనిని జూచియే కొందఱు భూమిమీదఁ

బడిపోయిరి. మఱికొందఱు ఆర్తనాదముల జేయుచు దశదిశలకుఁ బరుగులిడిరి. ఇవ్విధముగా వానరసైన్య మంతయు చెల్లాచెదరు కాగా రామచంద్రమూర్తి విభీషణునితో నిటుల బలికెను.

కోఽసా వద్రినిభో దశాస్య సహజ! ప్రాయోఽబ్దవ ద్దృశ్యతే
దృష్ట్వా యం ప్లవగా స్తత స్తత ఇమే భీతా స్త్వలం విద్రుతాః, —
ఆచక్ష్వేతి నృపాత్మజస్య వచనం శ్రుత్వాఽఽహ తం రాక్షస
స్సోఽయం రామ! దశాననస్య సహజోఽభూ త్కుంభకర్ణాభిధః 14

విభీషణా! వీడెవడో పెనుగొండవలెను వర్షాకాలపు మేఘము వలెను గన్పడుచుండెను. ఇప్పుడెవ్వనిని జూచి వానరు లందఱు భయపడి నలుదిక్కులకుఁ బరుగు లిడుచుండిరో వీ డెవ్వడై యుండును? చెప్పుమని యడుగగా, రామచంద్రా! వీడు కుంభకర్ణుడను రావణుని సహోదరుడే యని విభీషణుడు చెప్పెను.

పూర్వం యేన పరాజిత శ్చ మఘవా వైవస్వత శ్చాఽఽహవే
జాతేనైవ తు భక్షితాని భువనే సత్త్వాని యేనాఽధికమ్,
యస్యాగ్రే వసితుం న శేకు రమరా యస్యాతిభారం క్షితి
స్సోఢుం న ప్రభవే చ్చ యద్భుజయుగాధారో దశాస్యో ధ్రువమ్. 15

రామచంద్రా!ఆ కుంభకర్ణుని పరాక్రమమును జెప్పెదను వినుము. యుద్ధములో నతడు దేవేంద్రుని యముని జయించెను. ఇదియునుంగాక, యతడు పుట్టుటతోడనే లోకములోని జంతువులను భక్షింపగడంగెను. దేవతలు సైతము నితనిముందు నిలువలేరు. మఱియు నతని భారమును భూదేవి సహితము భరింపలేకపోయెను, రావణుడు కూడ నతని భుజయుగము నాధారము చేసికొని యున్నాడు.

తస్మి న్పీడయతి ప్రజా స్తు శరణం జగ్ము ర్మహేంద్రం పురా
సోఽప్యాగత్య జఘాన తం త్విమ మలం వజ్రేణ రుష్టో ద్రుతమ్,
తద్వజ్రోఽపి బభూవ కుంఠితతమ స్తద్గాత్రసంస్పర్శత
శ్శూలేనాఽశు జఘాన తం పున రయం సోఽభూ త్పరం మూర్ఛితః. 16

అట్టి కుంభకర్ణుడు పుట్టినప్పుడే ప్రజలను బాధించుచుండగా, ప్రజలు దేవేంద్రుని శరణు పొందిరి ఆ దేవేంద్రుడు వజ్రాయుధముతో కుంభకర్ణుని

గొట్టగా, వజ్రాయుధమే మొక్కపోయెను, కాని యితని కేమియు బాధ గలుగలేదు. వెంటనే యతడు తన శూలముతో దేవేంద్రునిఁ బొడువగా దేవేంద్రుడు మూర్ఛిల్లి పడిపోయెను.

పశ్చా త్స్వాస్థ్య మపేయివాం స్తు మఘవా గత్వా విరించింప్రతి
ప్రాహ స్వస్య పరాభవం తు దనుజాధీశా ద్విరించి స్తతః,
నిర్గత్యాంతిక మస్య భీకరమహాశ్శైలాకృతిం వీక్ష్య తమ్
ప్రాహైవం సతతం త్వ మాశర మృతిం ప్రాప్తో యథా స్వప్స్యసి. 17

పిమ్మట దేవేంద్రుడు కొన్ని దివములకు స్వస్థతను జెంది బ్రహ్మదేవుని యొద్దకేగి తనకుఁ గలిగిన పరాభవమును జెప్పుకొనగా బ్రహ్మ స్వయముగా కుంభకర్ణుని జూచుటకు వచ్చి పర్వతము వలె నున్న యతనిని జూచి కుంభకర్ణునితో నిట్లు శాపపూర్వకమయిన వాక్యమును బలికెను(ఏమనగా)ఓరీ రాక్షసా!నీ వెప్పుడును మేల్కొని యుండినచో నీముందు లోకము లాగలేవు గాన నెల్లప్పుడును నిద్రలో నుండు మని పలికెను.

తత్పైతామహ శాప మాశరపతి శ్శ్రుత్వా గతః ప్రాహ తమ్
ఛేత్తుం త్వం భగవ న్మహీరుహ మలం సంవర్ధితం నార్హసి,
త్వద్వంశే జనితం తు పూరుషవరం శప్తుం భవాన్నార్హతి
త్వం తావ త్పరిచింత్య నప్తృ విషయే శీఘ్రం ప్రసన్నో భవ. 18

బ్రహ్మదేవుడు తన తమ్ముని నిటుల శపించినట్లు రావణుడు విని వెంటనే బ్రహ్మయొద్ద కేగి యిటుల బలికెను. ఓ పితామహా! శాఖోపశాఖలుగ బెరిగిపోవుచున్న చెట్టును సమూలముగాఁ దెగగొట్టునట్లు నీ వంశములో బుట్టి యభివృద్ధిలోనికి రానున్న యొక పురుషశ్రేష్ఠుని (కుంభకర్ణుని) ఇట్లు శపించుట న్యాయము కాదు. కావున నీ వాలోచించి నీకు మునిమనుమ డయిన కుంభకర్ణుని మీద ననుగ్రహ ముంచి శాపమును మరలింపు మనియెను.

ఇత్యుక్తో విధి రాహ తం మమ వచో నో జాతు మిథ్యా భవే
త్కాల స్తు క్రియతేఽద్య కింతు శయనే వా జాగృతౌ వా మయా,
షణ్మాసా న్నయితా తతః పున రయం జాగర్తి చైకం దినం
నిద్రాభంగ కృతౌ బలా త్త్వదనుజ శ్శీఘ్రం వినాశం వ్రజేత్. 19

ఇట్లు రావణుడు ప్రార్థింపగా బ్రహ్మ యిట్లు చెప్పెను. రావణా! నా నోటినుండి వచ్చినమాట యనృత మెప్పుడును గానేరదు. కాని యతని

నిద్రకుగాని, మేల్కొని యుండుటకు గాని కాలము నేర్పరచెదను, వినుము, ఆఱుమాసములు నిద్రయు నొకదినము మేల్కొనుటయు నిట్లు జరుగుచుండును. నీవిందునకు సంతోషింపుము. నిద్రాభంగము కలుగజేసినచో వెంటనే యితడు నశించిపోవును (అని చెప్పెను).

ఇత్యుక్త్వాఽగా ద్విధి స్తస్య శాపా దేవాఽశర స్త్వయమ్,
చిరా ద్గుహాయాం స్వపితి దశాస్యాపి నిజాపదమ్
నిరీక్ష్య బోధయామాస విస్మృత్య వచనం విధేః. 20½

ఇట్లు చెప్పి బ్రహ్మ తన లోకమునకు వెళ్ళెను. రామచంద్రా! బ్రహ్మ శాపమువలననే యా కుంభకర్ణుడు సుఖముగా నొక గుహలో నిద్రించుచుండెను. రావణుడు తన కిట్టి యాపద తటస్థింపగా విధివాక్యమును మరచి రక్కసులను బంపి తన తమ్ముని నిద్రనుండి లేపించెను.

సోఽయం స్వాపగృహా ద్దశాస్యనికటం త్వాయాతి దృష్ట్వా తు తమ్
శైలాకారతనుం ప్లవంగమబలం భీత్వా దిశో విద్రుతమ్,
బ్రూహి త్వం ప్లవగా న్న చాయమసురః కింత్వేత దేకం మహ
ద్యంత్రం చేతి తథేతి వానర చమూం ప్రత్యాహ తాం రాఘవః. 21½

ఆ యీ కుంభకర్ణుడు నిద్రాస్థానమునుండి బయలుదేరి రావణుని సమీపమునకుఁ రాబోవుచుండెను. పర్వతాకారము గల యతనినిఁ జూచి వానరసైన్య మంతయు భయపడి దశదిశలకుఁ బరువు లిడుచుండిరి, రామచంద్రా! నీవు వానరులతో నిటులఁజెప్పుము. (ఏమనగా) ఆ కనబడెడివాడు రాక్షసుడు కాడు. ఇక నేమనగా యంత్రముతో తయారుచేయబడిన యొక బొమ్మయని వానరులకు జెప్పుమనగా రామచంద్రమూర్తియు నట్లే జెప్పుదునని చెప్పి పిదప వానరులతో నీది యొక మహాయంత్రపు బొమ్మ గాని రాక్షసుడు గాడు. కాన మీరు భయపడవద్దని చెప్పెను.

పశ్చా న్నీల మువాచ వానరచమూనాథం మహీజాపతి
శ్శీఘ్రం వ్యూహ్య సమస్త వానరచమూ మగ్రే భవాం స్తిష్ఠతాత్,
ఇత్యుక్త స్త్వనలాత్మజోఽపి సకలాం సేనాం సమీకృత్య తాం,
వ్యూహ్యాగ్రే వసతిస్మ భూరుహకర స్సేనాం తదాభీషయన్. 22½

పిమ్మట రామచంద్రమూర్తి సర్వవానర సేనానాయకు డయిన నీలుని బిలిచి యిట్లు చెప్పెను ఓ నీలుడా! వానరులు నిర్భయముగా నుండుటకై వానరుల ముందుభాగమున నీవు నిలిచియుండుమని చెప్పగా, నీలుడు సమస్త వానరులను నొక వ్యూహముగా నిలువ బెట్టి వారలు పారిపోకుండగ నుండునట్లు నొక పెద్ద చెట్టును జేతి యందుంచుకొని వారల నదల్చుచు వారిముందు నిల్వబడెను

పశ్చా దాత్మసమీప మాగత మరం తం కుంభకర్ణం పున
ర్వీక్ష్యోత్థాయ త మాసనే దశముఖ స్తత్రోపవేశ్యాఽహ తమ్,
వత్స! త్వం తు న వేత్సి మేఽద్య మహిజాజానే రుపాత్తం భయమ్
సోఽయం సూర్యసుతాదిభిః పరివృతో లంకాం చకా రాఽవిలామ్. 23½

పిమ్మట తన సమీపమునకు వచ్చుచున్న కుంభకర్ణునిఁజూచి రావణుడు లేచి యెదురుగ వెళ్ళి తీసికొనివచ్చి యతనికి దగిన యాసనమున గూర్చుండబెట్టి యిటులఁ బలికెను. తమ్ముడా! సీతాపతివలన నాకు గలిగిన భయమునుగాని కష్టమునుగాని నీ వెరుగవుకాని గొప్ప యాపద వాటిల్లెను. ఆ రాముడు సుగ్రీవాది వానరులతో లంకను ముట్టడించి యల్లకల్లోలము చేసివైచెను.

కిం చాఽస్మిన్నగరే ప్రధానపురుషా యే సంస్థితా స్తే పున
స్సర్వే తే నిహతా బభూవు రధునా లంకాం భవా న్రక్షతాత్,
భూతే ష్వద్య న తే సమోఽస్తి బలవా న్దైవాసురే సంయుగే
పూర్వం త్వద్విజితా బభూవు రమరాః కార్యం న తే దుష్కరమ్. 24½

సోదరా! యింకను జెప్పెదను వినుము. లంకలో నున్న ప్రధాన పురుషుల నందఱను హతము చేసెననియే చెప్పవచ్చును. కావున నీవు లంకను రక్షింపవలయును. భూతలములో నీకు సమానుడయిన బలవంతుడు లేడనుట నిక్కము-పూర్వము దేవదానవ యుద్ధములో నీవొకడవు సర్వదేవతలను జయించితివి గదా! నీకు దుష్కరకార్య మనునది లోకములో లేదనుట నిక్కము.

ఇత్యుక్త స్త మువాచ రాక్షస పతిం తత్కుంభకర్ణో వచః
ప్రా గస్మాభి రదర్శి మంత్రసమయే దోషస్తు యోఽద్య త్వయా,
సోఽయం సాధిత ఏవ దుష్కృతఫలం భోక్తవ్య మేవ త్వయా
భ్రాత స్త్వం త్వధునాఽపి వా జనకజాం రామాయ దేహి ద్రుతమ్. 25½

ఇట్లు రావణుడు చెప్పగా, కుంభకర్ణుడు తిరిగి రావణునితో నిట్లు పలికెను. అన్నా! నీవు మంత్రులతో మంత్రాలోచనము చేయు సమయమున నేదోష మున్నదని తలచితినో, ఆదోషమే (అనగా రాముడు వానరులతో లంకను ముట్టడివేయుట) యిపుడు సంప్రాప్త మయ్యెను. పాపఫలము ననుభవింపక తీరదు. అన్నా! నీవు గతమునకు వగవక యిపుడైనను సీతను దీసికొని వెళ్ళి రామునకు సమర్పించుట మంచిది. (శత్రుపక్షము బలముగ నుండెను గాన జేయవలసిన పని యిది యనెను.)

అవశిష్టా స్తు జీవేయు ర్లంకాయాం దనుజా విభో,
ఇత్యుక్తః ప్రాహ రోషేణ దశాస్యోఽప్యనుజం వచః.
నోత్థాపితో భవారన్మ ముపదేష్టుం గురు ర్యథా,
నిద్రాగుహాం ద్రుతం గత్వా స్వపిహి త్వం పురా యథాత్.
ఇత్యుక్తః కుంభకర్ణోఽపి ప్రాహైవం తం దశాననమ్. 26-28

అన్నా! నేను జెప్పినట్లు నీవు చేసితివేని లంకలో మిగిలిన వారలైనను బ్రతుకుదురు అని యిట్లు చెప్పుటతోడనే రావణుడు మండిపడి కుంభకర్ణునితో నిటులఁ బలికెను. ఓరీ! గురువువలె నీవు ధర్మోపదేశమును నాకుఁ జేయుదువని నిన్ను నిద్రనుండి లేపలేదు. యుద్ధమునకు వెళ్ళెదవని లేపితిని. నీవిట్టి పిఱికిపంద వైనచో, వెంటనే పూర్వమువలె నీ నిద్రాగృహమున కేగి సుఖముగా నిద్రింపుము అని రావణుడు కోపముతో పలుకగా, కుంభకర్ణుడు తిరిగి రావణునితో నిట్లు పలికెను.

భ్రాత స్తవ హితాయైవ మయైవం ప్రతిపాదితమ్,
న చే దిచ్ఛసి మద్వాక్యం వ్రజా మ్యద్యైవ సంగరమ్! 29

అన్నా! నీ హితమును గోరి నేనిటులఁ జెప్పితిని కాని వేరుకాదు. నీకు నామాటలు రుచింపక పోయినచో నిపుడే నేను యుద్ధమునకుఁ బోవుచుంటిని.

భ్రాత శ్చిరా త్ప్రసుప్తస్య విక్రమం మమ సత్వరమ్,
ద్రక్ష్యసి త్వం చ భూతాని పశ్యంతు మమ విక్రమమ్. 30

అన్నా! చిరకాలమునుండి నిద్రించుచు విశ్రాంతిని గొనియున్న నా యొక్క బలపరాక్రమములను నీవు భూతములుగూడ జూడగలరు.

ఆదిత్యం భువి పాతయేయ మనలం వాఽత్స్యామి శక్రం తు వా
హన్యాం తద్వరుణాలయం పున రహం పాస్యామి చాఽద్రీ నపి,
ప్రాయ శ్చూర్ణయితుం దశాననవిభో! శక్నోమి భూమిం తథా
క్రుద్ధోఽహం కిల దారయేయ మధికం సంభాషణేనాఽద్య కిమ్. 31

అన్నా! నేను కోపగించితినేని సూర్యమండలములో నున్న సూర్యుని గూడ భూమిమీదకు బడవేయగలను. ఇంక నాగ్రహించితినేని యగ్ని నైనను మ్రింగివేయగలను. మఱియు దేవేంద్రునిగూడ హతము చేయగలను. మఱియు సముద్రునిఁ బీల్చివేయగలను, కొండలను బిండిచేయుదును. నేను గోపగించితినేని భూమిని బ్రద్దలు చేయగలను. వేయిమాటలేల! అని చెప్పి మఱియు నిట్లనియెను.

అద్య రామం వధిష్యామి ససౌమిత్రిం ససూర్యజమ్,
అవశిష్టా నహం క్రుద్ధో భక్షయిష్యామి సత్వరమ్. 32

అన్నా! ఆలస్య మేల? ఇప్పుడే నేను యుద్ధమునకు బోయి రామలక్ష్మణులను సుగ్రీవుని ముప్పురనుగూడ వధించెదను. మిగిలిన వానరుల నందఱను నొక పర్యాయమే భక్షించివేసెదను.

తచ్ఛ్రుత్వాఽఽహ మహోదర స్త మసురాధీశానుజం యత్త్వయా
ప్రోక్తం సాధు న యేన రామవిభునా నైకే బలిష్ఠాహతః,
కించానేక సహస్రరాక్షసవరా మౌహూర్తకాలే జన
స్థానే యేన హతా స్త మద్య తు భవా నేకః కథం జేష్యతి. 33

ఇట్లు రావణునకు సంతోషము గలుగునట్లు కుంభకర్ణుడు పలుకగా మహోదరు డా మాటలను విని కుంభకర్ణునితో నిటులఁ బలికెను. కుంభకర్ణా! నీమాటలంతగ యుక్తముగా గనుపడుట లేదు. (ఏలనన) ఏరామునివలన బలిష్ఠులయిన యనేక రక్కసులు హతులయిరో, ఇదియుంగాక, జనస్థానమున పదునాలుగువేల రక్కసులు ముహూర్త మాత్రమున నేరామునిచె జంపబడిరో, అట్టి రాముని నీవొక్కడవు ఎట్లు జయింపగలవో తెలియకుండ నున్న దని యాక్షేపించెను.

శ్రుత్వా తద్వచనం మహోదర మథ ప్రాహోఽసురేశానుజో
యుద్ధే కాపురుషై ర్భవద్భి రధిప స్త్వైతావ దాసాదితమ్,
శూరో నైవ వృథా ప్రగర్జతి యథా మేఘోఽమల స్త్ర ధ్రువం
శ్రుత్వా తద్వచనం త్వథాఽహ సహజం రాత్రించరేశ స్తదా. 34

వాని మాటలు విని కుంభకర్ణుడు మహోదరునితో నిటుల(గోపముతో(బలికెను. మహోదరా! నీవంటి దుర్మార్గులందఱు రావణుని యొద్ద జేరుటచేతనే యితని కింత చేటు వాటిల్లెను. శూరుడైనవాడు శరదృతువునందలి మేఘ మాడంబరము లేక యుండునట్లు నిరాడంబరుడుగా నుండుగాని గర్జింపడు అని పలుకగా రావణుడు విని కుంభకర్ణునితో నిటుల(బలికెను.

త్రస్తోఽయం తు మహోదరో రఘుపతే రేవం బ్రవీతి ధ్రువమ్
వత్సాథాపి బలాన్వితో వ్రజ నచే దేకాకినం త్వాం పునః,
సంవేష్ట్య ప్లవగా స్తలైశ్చ దశనై స్తీక్ష్ణై ర్నఖై ర్ఘ్నంతి త
త్సైన్యే నాన్విత ఏవ గచ్ఛతు భవాన్మాత్వం ప్రమత్తో భవ. 35

సోదరా? నిక్కముగా మహోదరుడు రామునివలన భయపడి యిట్లు పలికెను. నీ బలపరాక్రమము లతనికి దెలియవు. కాని నీవు యుద్ధమున కొక్కడవే వెళ్ళక సైన్యమును గూడ వెంటబెట్టుకొని పొమ్ము. అట్లు నీవు చేయకపోతివేని యొంటరిగా యుద్ధము చేయుచున్న నిన్ను క్రోతిమూక నలువైపుల జుట్టుకొని పండ్లతోను గోళ్ళతోను పిడికిలి పోట్లతోను బాధించును. అందువలన సైన్యముతోనే వెళ్ళుట మంచిది. పరాకుగా మాత్ర ముండకుము.

ఇత్యుక్త్వా మణిహారం చ కిరీట మపి రావణః,
విభూషణాని చాన్యాని దదౌ తస్మై తథాఽఽశిషమ్. 36

ఇట్లు రావణుడు చెప్పి యతనికి సంతోషము కలుగజేయుటకై మణి హారమును, గిరీటమును మఱికొన్ని యాభరణముల నిచ్చుటయే కాక యాశీస్సులను గూడ నిచ్చెను,

పశ్చాత్తం దశకంధరం తదనుజో నత్వా త మాలింగ్య వై
నిర్గత్యాఽహవభూమి మాశు దనుజానీకై స్తురంగైర్గజైః
సౌవర్ణై శ్చ రథై ర్వృతో బహువిధై స్తద్వాద్యఘోషైస్తథా
గచ్ఛ న్నధ్వని మంగళాక్షతసుమై స్సంపూజ్యమానో యయౌ. 37

పిదప కుంభకర్ణుడు రావణునకు నమస్కరించి యతని నొకమాఱు కౌగలించుకొని యుద్ధభూమికి సైన్యసమేతుడై బయలుదేరెను. వాని వెంట(బోవు వారలలో గొందఱు గజారూఢులును, మఱికొందఱు అశ్వారూఢులును, కొందఱు రథారూఢులును కొందఱు పాదచారులుగూడ నుండిరి, ఇట్టి

చతురంగబలముతోడను, వాద్యఘోషములతోడను బయలుదేరిపోవుచు బురజనులచే మంగళద్రవ్యములచే బూజింపబడుచు వెళ్లెను.

వ్రజతో ఽస్యాస్ఫుర ద్వామం నయనం రక్షసో ఽధ్వని,
వామబాహు స్తదా తస్య ప్రాస్ఫుర ద్భాస్కర స్తదా.
నిష్ప్రభో ఽభూ త్సమీరో ఽపి ప్రతికూలో వవౌ తదా,
తథాపి దుష్టశకునా న్యనాదృత్య నిశాచరః.
సింహనాదం ప్రకుర్వాణో యయౌ యోద్ధుమనా ద్రుతమ్. 38-39½

ఇట్లు బయలుదేరి వెళ్ళుచున్న కుంభకర్ణుని యెడమకన్ను మధ్య మార్గములో నదుర నారంభించెను. మఱియు నతనియెడమ బాహువు కూడ నదరెను. మఱియు సూర్యుడు తేజోహీను డయ్యెను. వాయువు ప్రతికూలముగా వీచుచుండెను. ఇట్లనేకము లయిన దుష్టశకునములు సంభవించినను వాని నన్నిటిని లక్ష్యపెట్టక సింహనాదము చేయుచు యుద్ధకాముడై వెళ్ళెను.

శ్రుత్వా తన్నినదం ఘోరం పేతుః కేచన మూర్ఛితాః,
నిపేతు శ్చావనౌ కేచి త్కుంభకర్ణం నిరీక్ష్యతు,
గతాసనో బభూవు శ్చ కేచి ద్దశదిశో గతాః.
విద్రుతాం స్తా న్కపీ న్వీక్ష్య ప్రాహాథో వాలినందనః,
నేదం విద్రవణం శూరకార్యం భవతి వానరాః.
వ్యూహ్యా సర్వే భవంత స్తు తిష్ఠంతు తరుపాణయః,
ఇత్యుక్తా స్తే తథా చక్రు ర్వానరా శ్చ తదాజ్ఞయా. 40-43

ఆకుంభకర్ణుని పెడబొబ్బలను విని వానరులలో గొందఱు మూర్ఛిల్లుచు బడిపోవుచుండిరి, కొందఱు కుంభకర్ణుని భీకరాకారమును జూచి ప్రాణములే విడుచుచుండిరి. కొందఱు వానరులు దశ దిశలకు బారిపోవుచుండిరి. ఇట్లు చెల్లాచెదరై పాఱిపోవుచున్న వానరులను అంగదుడు మందలించుచు నిటుల బలికెను. ఓ వానరులారా! యిట్లు పాఱిపోవుట శూరులు చేయుపనికాదు. కావున మీరలందఱు నొక వ్యూహముగా నుండుడు. మఱియు చెట్ల నాయుధములుగా బెట్టుకొనుడు అని అంగదుడు చెప్పగా, వారలట్లు చేసిరి.

కుంభకర్ణ బలస్యాపి వానరాణాం తదా పునః,
పరస్పరం చ తుముల మభూ దాహవ మప్యథో.

పశ్చా చ్ఛూల ముపాదాయ కుంభకర్ణో౽తిరుష్టవాన్,
నిజఘాన కపీన్కాం శ్చి త్కాంశ్చి చ్ఛాఖామృగా న్పునః,
పాదాభ్యాం మర్దయామాస తలేనాన్యాంశ్చ కాంశ్చన
ముష్టినా తాడయిత్వాన్యా న్నిజఘాన కపీ న్బహూన్. 44-46

పిదప కుంభకర్ణుని వెంటవచ్చిన రక్కసులకును వానరులకును పరస్పరము సంకులయుద్ధము జరిగెను. పిమ్మట కుంబకర్ణుడు శూలము చేతబట్టుకొని మహాకోపముతో వానరులను బొడిచి చంపుచు, కొందఱను తన కాళ్లతోఁ ద్రొక్కిచంపుచు, కొందఱిని దనచేతితోఁ జరచి హతముచేయుచు, కొందఱిని పిడికిలి పోట్లతోఁ బరిమార్చుచు లక్షలకొలది వానరులను సంహరించెను.

పశ్చా న్మారుతనందనో౽ద్రిశిఖరా ణ్యానీయ దూరా త్క్షణే
చిక్షేపోపరి తస్య తేన రుధిరోద్గారీ క్షణం మూర్ఛితః,
పశ్చా త్స్వస్థ్య ముపేయివాంశ్చ దనుజాధీశానుజః క్రుద్ధవాం
స్తద్బాహ్వో ర్నిజఘాన తేన హనుమా న్మూర్ఛాం గతో౽భూ త్క్షణమ్. 47

పిదప హనుమంతుడు పర్వతశిఖరములను బెకలించుకొనివచ్చి కుంభకర్ణుని మీద బలము కొలది విసరి వేయగా, ఆ దెబ్బలకు కుంభకర్ణుడు క్షణమాత్రము మూర్ఛిల్లి పిదపఁదెప్పరిల్లి మిక్కిలి రోషము గలవాడై శూలముతో హనుమంతుని బాహువుల సందున బొడువగా, హనుమంతుడు క్షణకాలము మూర్ఛిల్లి పిదప స్వస్థత గలవాడయ్యెను.

పశ్చా దశ్మభి రాశు ముష్టిభి రలం శాఖా మృగా స్తే పున
స్తస్యా౽రుహ్య భుజౌ తు వివ్యధు రథో తత్కుంభకర్ణం పునః,
క్రుద్ధ స్స న్నసురో౽పి తా న్నిజకరేణా౽దాయ చాత్తిస్మ తే,
తద్ఘ్రాంతరగా స్తు కర్ణవివరా దాగు ర్బహి ర్వానరాః, 48

పిదప వానరులు కుంభకర్ణుని భుజములమీది కెక్కి వెంటనే రాళ్ళతోను. పిడికిలిపోట్లతోను కుంభకర్ణుని గొట్టుచు పొడుచుచు బాధించు చుండిరి. కుంభకర్ణుడు మిక్కిలి కోపముతో తనపై కెక్కిన వానరులను చేతులతో లాగి నోటిలో బడవేసికొని మ్రింగుచుండెను. కాని యా వానరు లందఱు లోపలనుండి కర్ణరంధ్రములనుండి తిరిగి బయటకు వచ్చుచుండిరి.

సంగరే జానునా నీలం గవాక్షం గంధమాదనమ్,
పాదేన నిజఘానాఽఽశు తేఽపి భూమ్యాం తు మూర్ఛితాః.
నిపత్య క్షణమాత్రే తు పున స్సంజ్ఞాం గతా స్తతాః,
సహస్రశ స్తత శ్శాఖామృగా స్తం దశనై ర్నఖైః.
వివ్యధుః కుంభకర్ణోఽపి క్రమా త్తా న్పరిగృహ్య సః,
అపాతయ త్క్రమా దాశు స్వీయాననగుహాంతరే.
నాసారంధ్ర పుటాభ్యాం తే వివరాభ్యాం చ కర్ణయోః,
పునర్బహి స్సమాయాతా బభూవుః ప్లవగా స్తతః. **48-49-50**

ఇట్లు కుంభకర్ణుడు సామాన్య వానరులను చేతులతో లాగి కొండగుహవలె నున్న నోటిలో పడవేసికొని మ్రింగుటయేకాక సర్వసేనా నాయకుడగు నీలుని మోకాలితో గవాక్షుని గంధమాదనుని కాలితోను తన్నగా వారలు భూమిపై మూర్ఛితులయి పడిపోయిరి; కాని వెంటనే వారలు తెలివి నొంది వేలకొలది వానరులతో కలసి కుంభకర్ణుని మీద పడి దంతములతోను గోళ్ళతోను పీకుచుండిరి. కాని వారల నందఱను చేతులతో లాగి తన ముఖగుహలో బడవేసికొనుచుండ వారలు ముక్కురంధ్రముల నుండియు కర్ణరంధ్రముల నుండియు దిరిగి వెలుపలికి వచ్చుచుండిరి.

బభక్ష వానరాన్కాంశ్చి త్కేచిత్పాదవిమర్దితాః,
కేచి చ్ఛూలేన నిహతాః కేచి ద్భీత్వా దిశో గతాః. 53

కుంభకర్ణుడు వానరులను కొందఱను నమలుచును, మఱికొందఱిని కాలితో రాచివేయుచు, కొందఱిని చేతిచరుపులతో హతము చేయుచుండగా చావగా మిగిలినవారలు నలుదిక్కులకుఁ బరుగులిడుచుండిరి.

ఏవం తే ప్లవగా దశాస్యసహజేనావధ్యమానా స్తతో
రామం తం శరణం యయు స్త్వథ సుతః క్రుద్ధోఽచలం వాలినః,
ఆనీయోపరి తస్య బాహుయుగళస్యాఽభ్యంతరేఽపాతయ
త్తేనాభూ ద్భువి పాతితః క్షణ మయం మూర్ఛా మవాపాఽఽశు సః. 54

ఇట్లు కుంభకర్ణుడు వానరులను నిహతులనుగా చేయుచుండ కొందఱు పారిపోయి రాముని శరణు పొందిరి. ఈ సమయమున వాలి పుత్త్రుడయిన యంగదుడు మిక్కిలి క్రుద్ధుడై యొక పర్వతమును బెకలించి తీసికొనివచ్చి

కుంభకర్ణుని బాహువులమీదఁ బడవేయగా నా దెబ్బతో కుంభకర్ణుడు భూమిపై మూర్ఛిల్లి పడెను. కాని క్షణములో దిరిగి లేచెను.

పశ్చా చ్ఛూలధరోఽసురేశసహజో దుద్రావ సూర్యాత్మజమ్
శైలాగ్రం తు ముమోచ వక్షసి పున స్తస్యార్కసూను స్తతః,
తస్యాఽఘాతవశా త్క్షితౌ తు దనుజో మూర్ఛా మవాప్యాఽపత
ద్దృష్ట్వా తం ప్లవగాః ప్రహృష్టమనసో నేదు ర్విశేషేణ తే. 55

పిదప కుంభకర్ణుడు శూలము పుచ్చుకొని సుగ్రీవుని మీదికి బరుగిడగా సుగ్రీవుడు తన చేతియందున్న పర్వతశిఖరమును కుంభకర్ణుని వక్షస్స్థలము మీదికి విసరెను. ఆ దెబ్బతో కుంభకర్ణుడు మూర్ఛిల్లి భూమి పైబడగా, వానరులందఱు సంతోషముతో కేక లిడుచుండిరి.

పశ్చా త్స్వాస్థ్య ముపాగతోఽసురపతేర్భ్రాతా కనిష్ఠ స్తు తం
సుగ్రీవం పరిగృహ్య హస్తయుగళే నాథో భుజస్కంధకే
సంస్థాప్యాఽశరనాయకస్య నికటం యాతిస్మ సూర్యాత్మజ
స్తస్మాత్సోఽపి చ కర్ణయుగ్మ మసురస్యాథో నఖై శ్ఛిన్నవాన్ 56

పిదప కుంభకర్ణుడు స్వస్థచిత్తుడై లేచి సుగ్రీవునిమీదికి పరుగిడి సుగ్రీవుని బట్టుకొని తన భుజముమీద వేసికొని రావణునకు జూపింప వలయునని యతని సమీపమునకుఁ బోవుచుండ సుగ్రీవుడు కుంభకర్ణుని ముక్కును చెవులను తన పండ్లతోను గోళ్ళతోను బెరికి శూర్పణఖగతి పట్టించెను.

కించ తద్బాహుయుగళం దశనై స్సూర్యనందనః,
దష్ట్వా తద్బాహుమూలా త్తు సముత్ప్లుత్యాంబరం తతః.
నిపత్య దూరతః క్షిత్యాం జగామ హరివాహినీమ్,
ఏతస్మి న్నంతరే తస్య శూలం పాణితలే స్థితం.
ఆకృష్య మారుతి శ్చాపి ద్విధా భగ్నం చకార సః. 57-58½

ఇంతియేగాక సుగ్రీవుడు కుంభకర్ణుని రెండుచేతులను పండ్లతో దృఢముగ గొరుకగా నతడు సుగ్రీవుని తన చేతులలోనుండి విడిచి పెట్టగా నతడు పైకెగిరి దూరముగా వానరసైన్యములో దుమికెను. ఈ సందులో కుంభకర్ణుని చేతిలో నున్న శూలమును హనుమంతుడు లాగివేసి రెండు తునియలుగా జేసెను.

కింకర్తవ్య విమూఢధీ ర్దశముఖభ్రాతా కనిష్ఠః పురీం
లంకాం గంతు మనీప్సితోఽంగవికృతే ర్నాసాపుటాభ్యాం తథా,
కర్ణాభ్యాం చ వినిర్గతేన మహతా రక్తప్రవాహేన వై
సంసిక్త స్త్రపయాఽశుచా పరభియా యుక్తోఽప్యగా త్సంగరమ్. 59½

పిదప కుంభకర్ణుడు చేయునది లేక వికారరూపముతో లంకకు దిరిగి వెళ్ళుట కిష్టపడక తిరిగి యుద్ధభూమికి వచ్చుచుండెను. కాని యతని ముక్కు చెవుల రంధ్రములనుండి రక్తప్రవాహము బయలు వెడలగా దానిచే తడుపబడుచు సిగ్గుచేతను శత్రుభయముచేతను నూగులాడుచు యుద్ధభూమికి వచ్చెను.

కుంభకర్ణోఽప్యతో రుష్టో భక్షయ న్వానరా న్పునః,
చరణాభ్యాం చ హస్తాభ్యాం మర్దయ న్కదనం మహత్.
కుర్వ స్తమా ద్రఘూత్తంస నికటం ప్రతి విద్రుతః,
రామచంద్రోఽపి నిశితై ర్నారాచై స్తత్కరౌ పునః.
చిచ్ఛేద ఛిన్న బాహు శ్చ రాక్షసో రాఘవం పునః,
అత్తుం జగామ సోఽప్యర్ధచంద్రాకృతిశరౌ పునః,
సమాదాయ పదద్వంద్వం తస్య చిచ్ఛేద రాఘవః. 60-63

కుంభకర్ణుడిట్లు రణభూమికి తిరిగివచ్చి శూలము లేనందువలన వానరులను చేతులతో లాగి పట్టుకొని భక్షించుచు గొందఱను కాళ్ళక్రిందఁ బడవేసి చూర్ణము చేయుచు, మఱి కొందఱను చేతులతో జరిచి హతము చేయుచు, క్రమముగా రాముని యొద్దకుఁ బరుగిడుచు వచ్చెను. రామచంద్రమూర్తియును తన వాడి బాణములచే నతని బాహువుల ఛేదింపగా, నతడు ఛిన్నబాహుడై బొబ్బలిడుచు రాముని భక్షించుటకై పైకి వచ్చుచుండగా, రామచంద్రమూర్తియును, అర్ధచంద్రాకారముగల రెండు బాణములను బ్రయోగించి కుంభకర్ణుని పాదములనుగూడ దెగనరికెను.

ఏవం ఛిన్న పదద్వయోఽపి దనుజో వ్యాదాయ వక్త్రం తదా
ఘోరం వై నినద న్నభ్యుజం శ్చ శనకై ర్వక్షస్థలేనాఽవనౌ,
ఆయాతిస్మ తదంతికం రఘుపతి స్సంవీక్ష్య రాత్రించరం
ముక్త్వైంద్రాస్త్ర మథో త్తమాంగ మపి వై చిచ్ఛేద తస్య ద్రుతమ్. 64

ఇట్లు శ్రీరామచంద్రునిచే గాలుచేతులు తెగనరుకబడిన వాడయు, కుంభకర్ణుడు పొట్టతో ప్రాకుచు నోరు తెరచి ఘోరమైన నాదమును జేయుచు రాముని మ్రింగుటకై వచ్చుచుండెను. రామచంద్రమూర్తియు వెంటనే ఐంద్రాస్త్రమును బ్రయోగించి దానిచే నతని శిరస్సునుగూడ ఛేదించెను.

ఏతస్మి న్సమయే ఽంబరే తు దివిజా శ్శ్రీరాఘవస్యోపరి
పుష్పాణి వ్యకిర న్ముదా బహూ తదా నేదు శ్చ వాద్యా న్యలమ్,
శ్రుత్వా తం నిహతం దశాననవిభు శ్శోకేన యుక్త స్తదా
మూర్ఛాం ప్రాప తదేంద్రజిత్తు పితరం తం సాంత్వయామాస సః. 65

ఈ సమయమున దేవతలు ఆకసమునందుండి రామచంద్రమూర్తి మీదఁ బుష్పవర్షము కురిపించుచుండిరి. ఇదియునుం గాక, దుందుభులు మ్రోగించుచుండిరి. అప్సరసలు నృత్యగీతముల జేయుచుండిరి. పిదప కుంభకర్ణుడు కూడ హతు డయినట్లు రావణుడు విని మిక్కిలి దుఃఖపడి మూర్ఛిల్లి నేలబడి పోయెను. అప్పుడు ఇంద్రజిత్తు వచ్చి తండ్రి నోదార్పసాగెను.

ఆశ్చర్య రామాయణే యుద్ధకాండే అష్టాదశ సర్గ స్సమాప్తః.

ఆశ్చర్య రామాయణమున యుద్ధకాండమున పదునెనిమిదవసర్గము సమాప్తము.

****

ఏకోనవింశ స్సర్గః - పందొమ్మిదవ

పశ్చాద్రాత్రిచరాధిపో నిజసుతా నేత ద్వచః ప్రాహ తా
న్యే మే దక్షిణబాహు రేవ నిహత స్సోఽయం నరేణాద్య హా,
ఆరోహంతి యథేష్ట మాశు హరయో దుర్గాణి సర్వాణ్యపి,
ప్రాయో మే రతి రస్తినో ధ్రువ మిదం మజ్జీవితే కిం పరైః, 1

పిమ్మట రావణుడు తన పుత్రులతో నిటుల జెప్పి విలపించెను. "పుత్రులారా! నాకు కుడిభుజముగా నెవడుండెడివాడో, అతడొక మానవునిచే హతు డయ్యెను. ఎంతకష్టము కలిగెను. ఇంక వానరులు యథేష్టముగా బ్రాకారముల నెక్కి లోపలఁ బ్రవేశించెదరు. ఇక నా జీవితమునందు నాకేమాత్ర మిచ్ఛ లేదు. ఇక ఇతరులతో నాకుఁ బ్రయోజన మేమి యుండును?

శ్రేయో మే మరణం మదీయ సహజో వవ్రాజ యత్రాధునా
యాస్యా మ్యద్య త మాశు పూర్వవచనం వైభీషణం మాం పునః,
నూనం వ్రీడయతీతి తస్య వచనం శ్రుత్వాఽఽహు రస్యాఽత్మజా
శ్శక్తి స్తే పరమేష్ఠినా రిపుహరీ దత్తాఽస్తి కిం శోచసి. 2

నేను వానరులచే నిట్లు పరాభవింపబడి బ్రతుకుటకంటె మరణమే శ్రేయస్కరము. నాతమ్ము డయిన కుంభకర్ణు డెచ్చటి కేగెనో అచ్చటకి నేనుగూడఁ బోవుదును. అన్నిటికంటె విభీషణుని మాటలు తలచుకొనినచో నాకు లజ్జ కలుగుచున్నది "అని చెప్పుచుండ నతని పుత్రులగు నింద్రజిత్తు, నరాంతకుడు మొదలగు వారలు తండ్రితో నిటులఁ బలికిరి. నీకు బ్రహ్మ యిచ్చిన శక్తియను నాయుధముండగా నీ విట్లేల శోకించెదవు.

యద్వా పిత స్సుఖం తిష్ఠ వయ మేవ గతా రణమ్
శత్రూం స్తే నాశయిష్యామో దేయాఽనుజ్ఞా త్వయాఽద్య నః. 3

తండ్రీ! నీవు సుఖముగ నింటిలో నుండుము. మేమే యిపుడు సమరమున కేగి నీ శత్రువుల నందఱను నశింపజేసి వచ్చెదము. వెంటనే మాకు ననుజ్ఞ నిమ్ము.

ఇత్యుక్త్వా పితరం ప్రణమ్య సహసా యోద్ధుం వినిర్గచ్ఛతః
పుత్రా న్దేవనరాంతకత్రిశిరసః కించాతికాయం ముహుః,
ఆశీర్భి స్త్వభినంద్య రక్షణకృతే తేషాం బలం రక్షసామ్
సద్యః ప్రేషయతిస్మ రాక్షసవిభు స్సంగ్రామ భూమిం ప్రతి. 4

ఇట్లు నరాంతకుడు మొదలగు రావణ పుత్రులు తండ్రితోఁ జెప్పి యతనికి నమస్కరించి యుద్ధమునకు బయలుదేరిన నరాంతక దేవాంతక త్రిశిరసులను, అతికాయుని ఆశీర్వదించి వారల రక్షణమునకై కొంత చతురంగబలమును గూడ వారివెంట బంపించెను.

గత్వా తే శరవర్షం తు వవర్షు ర్వానరోపరి,
న శేకు స్సమరే స్థాతుం రక్షసాం పురత స్తు తే.
హనూమా న్వజ్రకల్పేన ముష్టినా క్రోధసంయుతః,
దేవాంతకస్య శిరసి నిజఘాన ద్రుఢం తతః,
ముష్టి నిష్పిష్ట మూర్ధా౽ సౌ గతాసు శ్చ పపాత కా. 5-6½

ఇట్లు దేవాంతక నరాంతక త్రిశిరసులు నతికాయుడును యుద్ధమునకు వెళ్ళి శరవర్షమును గురిపించుచుండ. వారలముందు వానరులు నిలువలేకుండ నుండిరి. అట్టి సమయమున హనుమంతు డచటకు వచ్చి మహాకోపముతో వజ్రతుల్యమైన తన పిడికిలితో దేవాంతకుని శిరస్సు మీదఁబొడువగా నాదెబ్బతో తల బ్రద్దలయి దేవాంతకుడు చచ్చెను.

నీలో౽పి శైల ముత్పాట్య సమానీయ నరాంతకమ్,
జఘాన తేన వజ్రేణ హతో౽ద్రి రివ దానవః,
నిపపాతా౽శు భూమ్యాం తు మమార చ నిశాచరః. 7-8

పిదప నీలుడొక పర్వతమును బెల్లగించి తెచ్చి దానితో నరాంతకుని గొట్టగా నతడు వజ్రాయుధముచే నరుకబడిన రెక్కలు గల కొండవలె భూమిపైబడి వెంటనే మరణించెను.

ఉత్ప్లుత్యా౽శు మరుత్సుత స్త్రిశిరసం త్వాదాయ తత్పాణిగమ్.
హృత్వా౽సిం తు బలేన తేన నితరాం చిచ్ఛేద శీర్ష త్రయమ్,
పశ్చా ద్వీక్ష్య హతం సహోదరమథో మత్తో౽సురః క్రుద్ధవా
నాదాయా౽శు గదాం తయా హరిచమూం వివ్యాధ బాణై రపి. 9

పిదప హనుమంతు డొక గంతువేసి త్రిశిరసుడను రక్కసుని చేతిలో నున్న ఖడ్గమును లాగి దానితో వాని మూడు తలలను దెగనఱికెను. ఇట్లు తన సోదరులు హతులయిరని తెలిసి మత్తుడనువాడు మిక్కిలి క్రుద్ధుడై వెంటనే గదను జేతఁబట్టి వానరులను హతము చేయసాగెను.

యద్ధోన్మత్త స్తథోన్మత్తో మత్త శ్చాప్యనుజా స్త్రయః,
నిహతా వానరై స్తూర్ణం మరుత్సుత ముఖై స్తదా. **10**

పైన చెప్పబడిన మత్తునకు సహాయముగా, ఉన్మత్తుడు యుద్ధోన్మత్తుడును రాగా మత్తోన్మత్త యుద్ధోన్మత్తులను ముప్వురను హనుమంతుడు మొదలగు కపివీరులు క్షణములో హతమార్చిరి.

అతికాయో మహావీరో హరిసేనోపరి ద్రుతమ్
శరవర్షం వవర్షాఽథో సౌమిత్రి ర్ద్రుత మాగతః,
అతికాయోరసి క్రుద్ధో ముమోచ శర ముత్తమమ్
తదస్త్ర నిహతో భూమ్యాం పపాత చ మమార సః. **11-12**

పిమ్మట, అతికాయుడు మండిపడుచు వచ్చి వానరసైన్యము మీదను శరవర్షమును గురిపించుచుండ లక్ష్మణు డతని నెదుర్కొని దివ్యాస్త్రము నతనిమీదఁ బ్రయోగింపగా దానిచే, అతికాయుడు హతు డయ్యెను.

నరాంతకం త్రిశిరసం దేవాంతక మథాఽహవే,
అతికాయం హతం శ్రుత్వా రావణోఽప్యతిదుఃఖితః.
ధూమ్రాక్షం ప్రేషయామాస యోద్ధుం సహ నిశాచరైః,
గత్వా తే శరవర్షేణ వివ్యధుః ప్లవగా న్బహూన్.
అంగదాద్యైర్హతా స్తేఽపి శైలపాతేన వానరైః,
అవశిష్టా హతాః కేచి త్కేచి ద్దశముఖం యయుః. **13-15**

ఇట్లు దేవాంతకుడు, నరాంతకుడు, త్రిశిరసుడు, అతికాయుడును హతులయినట్లు రావణుడు విని మిక్కిలి దుఃఖపడి ధూమ్రాక్షుని యుద్ధమునకు రాక్షస సైన్యముతో గూడఁబంపెను. ధూమ్రాక్షుడును, అతని వెంటవెళ్ళిన రక్కసులుగూడ వానరసైన్యమును జీల్చి చెండాడుచుండ, అంగదుడు మొదలగు వానరవీరులు తారసిల్లి పర్వతశిఖరములను ధూమ్రాక్షునిమీదను విసరివేయగా ధూమ్రాక్షుడు హతుడయ్యెను. మిగిలిన రక్కసులలో గొందఱు వానరులచే జంపబడిరి. మఱికొందఱు రావణునికి చావుకబురు చెప్పుటకు పరుగులిడిరి.

తత స్తేషాం వధం శ్రుత్వా దశాస్యో బహుదుఃఖితః,
ఇంద్రజి త్సాంత్వయిత్వా తం పితరం ప్రాహ దుఃఖితమ్.
అద్య మే పశ్య తాత త్వం విక్రమం దేహి మే పునః,
అభ్యనుజ్ఞాం తు యుద్ధాయ హనిష్యామి రిపూం స్తవ. 16-17

ధూమ్రాక్షుడు మొదలగువారు గూడ హతులయినట్లు రావణుడు విని మిక్కిలి దుఃఖపడుచుండగా, ఇంద్రజిత్తు వచ్చి దుఃఖ సముద్రములో మునిగియున్న తండ్రి నోదార్చుచు నిటుల ఁబలికెను. తండ్రీ!యీ తడవ నా పరాక్రమమును జూడుము. నాకు యుద్ధమునకు వెళ్ళుట కనుజ్ఞ నిమ్ము. నీ శత్రువుల నందఱను బరిమార్చి వచ్చెదను.

ఇత్యుక్త్వా పితరం నత్వా మేఘనాథో ఽతిదుఃఖితమ్,
క్రోధేన మహతా ఽఽవిష్టః ప్రతస్థే సమరం ప్రతి.
పశ్చా దింద్రజితా తే తు వధ్యమానా శ్శరై స్తతః,
సంగతా వానరా స్సర్వే విద్రుతా రావణిం ప్రతి.
ద్రుమై స్తథా ఽచలాగ్రై శ్చ రావణిం త ఘతాడయన్,
పశ్చా త్సునిశితై ర్బాణై స్సమరే వానరాం స్తు సః,
ప్రమమాథ మహావీరో విచకర్త శరై స్తు తాన్. 18-20½

ఇంద్రజిత్తు తండ్రితో నిటుల ఁజెప్పి నమస్కరించి మిక్కిలి క్రుద్ధుడై యుద్ధభూమికి వెళ్లి శరవర్షముచే వానరులను హతమార్చుచుండ, వానరు లందరును గుంపుగా చేరి చెట్లతోను, పెద్ద బండలతోను ఇంద్రజిత్తునుగొట్టగా, వాని నన్నిటిని తన బాణములచే దుత్తునియలు చేయుచు శరపరంపరలచే వానరులను దునియలుగా జేసివేయుచుండెను.

సర్వే తే ప్లవగా విభిన్న తనవ స్తద్బాణ వర్షార్దితా
స్త్యక్త్వా సంగర మాశు దుద్రువు రథో వాతాత్మజం చాంగదమ్,
సుగ్రీవం చ సుషేణ మృక్షపతి మప్యేవం గవాక్షం తథా,
మైందం నీల మలం శరైః కపివరాన్వివ్యాధ సో ఽంతర్హితః. 21½

ఇంద్రజిత్తు యొక్క బాణములచే బ్రద్దలయిన శరీరములు గల వానరులు తచ్ఛరవర్షమును సహింపలేక సమరమును విడిచి నలుదిశలకుఁబారిపోవుచుండిరి, పిదప ఇంద్రజిత్తు గగనమార్గమున నంతర్హితు డయి (యెవరికిని గన్పడకుండగ

నుండి) హనుమంతుని మీదను, అంగదుని మీదను, సుగ్రీవుని మీదను, సుషేణుని మీదను, జాంబవంతుని మీదను; నీలుడు, గవాక్షుడు, మైందుడు మొదలగు వానరవీరుల మీదను శరవర్షము గురిపించుచు, వారలను మూర్ఛిల్లఁ జేయుచుండెను.

ఏవం రావణి రంబరే తు నివస న్నంతర్హితో వానరాన్
సంపాత్యావనిజాపతిం తదనుజం కృత్వా విషణ్ణౌ శరైః,
తుష్టో రావణపాలితాం తు నగరీం శీఘ్రం వివేశానుజౌ
దివ్యాస్త్రేణ నిపాతితౌ పున రుభౌ చైతన్యహీనౌ స్థితౌ. 22½

ఇవ్విధముగా, ఇంద్రజిత్తు ఆకాశమున నంతర్హితుడై యుండి వానరులను యూథపతులను తన శరపరంపరాఘాతములచే మూర్ఛితులనుగా జేసి భూమిపైఁ బడునట్లు చేయుటయే కాక, రామలక్ష్మణులను గూడ తన శరాఘాతములచే విషణ్ణులనుగా జేసి మిక్కిలి సంతోషముతో లంకకు వెళ్లెను. రామలక్ష్మణులు దివ్యాస్త్రములచే భూమిపై నతనిచే పడవేయబడి చైతన్యరహితులయి యుండిరి.

తస్మి న్నిశీథే హనుమద్విభీషణౌ సైన్యే ప్రవిష్టౌ మృతిమ త్ప్లవంగమాన్,
అన్వేషమాణౌ వసుధారి వానరా న్విచేరతు స్తత్ర రణే శనై శ్శనైః. 23½

ఆయర్ధరాత్రి సమయమున హనుమంతుడును విభీషణుడు నిర్వురును సైన్యములోఁ బ్రవేశించి యెవరెవ్వరు చచ్చిరో, యెవరెవ్వరు బ్రతికి యుండిరో వెతుకుచుండిరి.

తతో రణా న్నివృత్యాఽశు మేఘనాదోఽతిహర్షితః,
గత్వా దశముఖం తస్మై ప్రాహ చాత్మ జయం పునః. 24½

పిదప నింద్రజిత్తు రణరంగమునుండి మరలి సంతోషముతో రావణునకు వానరులను రామలక్ష్మణులను గూడ భూమిమీద బడవేసి వచ్చిన సంగతిని జెప్పి సంతోషపెట్టెను.

ఏతస్మి న్సమయే తత్ర జాంబవా న్మారుతిం పునః,
నిరీక్ష్య తం సమాలింగ్య ప్రాహైవం మారుతిం ప్రతి. 25½

హనుమద్విభీషణులు సైన్యములోఁ బ్రవేశించి వెతుకుచున్న సమయమున జాంబవంతుడు కన్పడెను జాంబవంతుడు హనుమంతుని జూచి కౌగిలించుకొని యిట్లు పలికెను

సప్తషష్ఠిర్హతాః కోట్యో మేఘనాదేన మారుతే,
అంతర్హితేన తేనాద్య గత్వా తత్ర మహౌషధీః.
సమానీయ ప్లవంగాం శ్చ రాఘవా వపి జీవయ.
ఇత్యుక్తో మారుతి శ్చాఽపి గత్వా ద్రోణగిరిం ద్రుతమ్,
మహౌషధీ స్సమానీయ వానరాం స్తా నజీవయత్.
తదాఘ్రాణ వశాత్సద్యో రాఘవావపి తత్క్షణే,
విశల్యా వుత్థితౌ రామో ధను స్సజ్యం చకార సః. 26-29

హనుమంతా! యీ రాత్రి యుద్ధములో, ఇంద్రజిత్తు అఱువదియేడు కోట్ల వానరులను హతము చేసెను అత డంతరిక్షమున గన్పడకుండ నుండి శరవర్షములచే నిట్లు హతము చేయగలిగెను నీవు వెంటనే వెళ్ళి సంజీవిని మొదలగు నోషధులను దీసికొనివచ్చి వానరులను రామలక్ష్మణులను గూడ బ్రతికింపుము - అని కోరగా వెంటనే హనుమంతుడు క్షణములో ద్రోణగిరి కేగి యోషధులను దెచ్చి వాసనవలననే రామలక్ష్మణులు విశల్యులయి లేచి ధనుస్సు నెక్కు పెట్టి యుద్ధసన్నద్ధులయి యుండిరి

తతో నిశీథకాలే తు లంకా మభిముఖా శ్చ తే,
సోల్కా శ్శాఖామృగా స్సర్వే దహంతి స్మ పురీం క్రుధా. 30

ఆ యర్ధరాత్రముననే వానరు లందఱు కొఱవులు చేతబట్టుకొని లంకలో బ్రవేశించి లంకను దగులబెట్టుచుండిరి

దశాననోఽతిరుష్ట స్కుంభకర్ణ సుతౌ పునః,
యుద్ధాయ ప్రేషయామాస రాక్షసై స్సహ సత్వరమ్.
తద్యుద్ధ మభవద్ఘోరం వానరాణాం చ రక్షసామ్,
సుగ్రీవేణ హతః కుంభో నికుంభోఽనిలజేన చ,
రామేణ మకరాక్ష శ్చ నిహతో రణమూర్ధని. 31-32½

ఇట్లు వానరులు లంకలో బ్రవేశించి యల్లకల్లోలము చేయుచుండ, రావణుడు సహింపలేక కుంభకర్ణుని పుత్త్రులగు కుంభనికుంభులను యుద్ధమునకు

బంపెను. కుంభ నికుంభులకును వానరులకును ఘోరయుద్ధము జరిగెను. ఇట్టి సమయమున సుగ్రీవుడు కుంభునితో యుద్ధము చేసి వానిని హతునిగా జేసెను. పిదప హనుమంతుడు పర్వతశిఖరమును దెచ్చి నికుంభుని మీదం బడవేయగా నికుంభుడు గూడ హతుడయ్యెను. ఖరునికొడు కయిన మకరాక్షుని రామచంద్రమూర్తి హతము చేసెను.

కుంభకర్ణ సుతౌ చాపి నిహతౌ ఖరనందనమ్,
మకరాక్షం హతం శ్రుత్వా రావణః క్రోధమూర్ఛితః.
ప్రేషయామాస తనయం యోద్ధు మింద్రజితం పునః,
ఇంద్రజి న్మాయయా సీతాం కల్పయిత్వా పరాం పునః,
సంస్థాప్యాత్మరథే తాం తు రణభూమిం జగామ సః. 33-35

కుంభనికుంభులు మకరాక్షుడును గూడ హతులయి రనువార్తను విని రావణుడు మిక్కిలి శోకమును, క్రోధమునుగూడ నొంది యింద్రజిత్తును దిరిగి యుద్ధమునకుం బంపెను. ఇంద్రజిత్తు మాయా సీతను కల్పించి తనరథమున గూర్చుండబెట్టుకొని రణభూమికి వెళ్ళెను.

గత్వా తేషాం ప్లవంగానాం పశ్యతాం రావణి స్తదా,
మాయాసీతాం సమాదాయ చిచ్ఛేదాస్త్రేణ తచ్ఛిరః.
వానరేషు ప్రమత్తేషు సంప్రాప్య తు నికుంభిలామ్,
తత్ర హోమ విధానాయ స ఏవం కృతవాంశ్చ హా. 36-37

ఇట్లు రణభూమికి నింద్రజిత్తు వెళ్లి వానరులు చూచుచుండగనే, మాయాసీతను జేతబట్టుకొని తన దివ్యాస్త్రముచే నామె యొక్క శిరస్సును ఛేదించెను. అట్లు ఛేదించుటలో నతని యుద్దేశ మేమనగా, సీత చచ్చిపోయెగదా యను విచారముతో వానరులు ప్రమత్తులయి యుండగా, దాను వెళ్ళి తనకు దివ్యాస్త్రలాభము కలుగుటకై నికుంభిలలో హోమపూర్తి చేయ వీలగునని తలంచి యిట్లు చేసెను.

మారుతి ర్మూర్ఛితో భూయ స్సముత్థాయ గతో ద్రుతమ్,
రావణే శ్చేష్టితం ప్రాహ రాఘవం ప్రతి దుఃఖితః. 38

సీతను మేఘనాదుడు ఛేదింపగా, హనుమంతుడు చూచి మూర్ఛితుడై కొంతతడవు పడిపోయి, పిదప లేచి వెళ్లి రామచంద్రమూర్తితో, ఇంద్రజిత్తుయొక్క దుండగమును దుఃఖించుచు జెప్పెను.

విలపంతం తతో రామం ప్రాహ పజ్క్తిముఖానుజః,
జీవతో రావణస్యేదం కృత్యం సీతావధాత్మకమ్.
న భవే ద్రామచంద్రాద్య కృతం మాయామయం ధ్రువమ్,
ఇత్యుక్త్వా సాంత్వయిత్వాఽఽహ పున రేవం విభీషణః. 39-40½

హనుమంతుడిట్లు చెప్ప, రామచంద్రమూర్తియు విలపించుచుండ, విభీషణుడు రామునితో నిటులఁ జెప్పెను. రామచంద్రా! నీవు దుఃఖింప వలసిన పనిలేదు. (ఏలనన) రావణుడు బ్రతికియుండగా, సీతావధాత్మక మయిన కార్యము జరుగదు. ఇది యంతయు నింద్రజిత్తుచేఁ గల్పింపఁబడిన మాయ కాని నిజము కాదని చెప్పి యోదార్చి, తిరిగి రామచంద్రమూర్తితో విభీషణు డిటుల బలికెను.

ఇంద్రజిన్మాయయా సీతాకల్పనం వాఽథ తద్వధః,
మోహనార్థం ప్లవంగానాం నాత్ర కార్యా విచారణా,
తచ్ఛ్రుత్వా రాఘవో హృష్ట శ్చింతాం సంత్యక్తవా నభూత్. 41½

రామచంద్రా! ఇంద్రజిత్తు మాయాసీతను గల్పించుట కాని, యా సీతను వధించుట కాని, వానరులను మోసగించుటకుఁగాని వేఱు గాదు. ఇవ్విషయమున విచారణతోఁ బనిలేదు అని చెప్పగా రామచంద్రమూర్తి సంతోషించినవాడై యా విచారమును విడిచెను.

దివ్యాస్త్రరథలాభార్థీ మేఘనాదో నికుంభిలామ్,
హవనార్థం జగామాఽశు నివృత్త స్సమరాంగణాత్. 42½

ఇంద్రజిత్తు మాయాసీతను రణరంగమున ఛేదించిన పిదప నికుంభిలకు వెళ్ళి యచట దివ్యరథము, దివ్యాస్త్రములు సంపాదింపవలెనని యొక యాభిచారిక హోమమును జేయ నారంభించెను.

గత్వా తత్రేంద్రజి త్తూర్ణం పురోహితపురస్సరః,
రక్తాంబరధర స్తత్ర హవనా యోపచక్రమే,
యోగినీవటవృక్షస్య స్థితోఽధ స్త్వాభిచారికమ్.
కర్తుం సర్పాదిభి స్సప్త దుర్గమా న్వరిత స్తదా,
సర్పఖండై శ్చ మండూకై ర్హోమం కర్తుం సముద్యతః. 43-45

ఇంద్రజిత్తు హోమము జేయుట యెట్లనగా, పురోహితుని ముందుంచుకొని రక్తాంబరమును దరించి యోగినీవటవృక్షము క్రింద నున్న యొక పాతాళ గుహాలో హోమము జేయుచుండెను, ఎవరు నా స్థలమునకు రాకుండ నుండుటకై చుట్టును పెద్ద పులులు, సర్పములు మొదలగు వానిచే సప్తప్రాకారములను గల్పించుకొనియెను. మఱియు హోమము జేయు వస్తువు లేవియన? రక్తపుష్పములు, కప్పలు, అనవాలు, బొమికలు, సర్పఖండములు మొదలగునవియై యుండెను.

విభీషణో నిరీక్ష్యాఽథ హోమధూమం సముత్థితమ్,
మేఘనాదసమారంభం ప్రాహైనం రాఘవం ప్రతి.
భూప! సీతాపతే! నూన మింద్రజి ద్ధవనం పునః,
కరోతి తత్సమాప్తం చే దజేయోఽయం భవే ద్ధ్రువమ్,
తస్మా త్ప్రేషయ సౌమిత్రిం ఘాతయిష్యామి తేన తమ్. 46-47½

ఇట్లింద్రజిత్తు నికుంభిలలో హోమము చేయుచుండగా, హోమధూమముపైకి వ్యాపించెను. ఇట్లు నికుంభిలలో నుండి బయలు దేరిన ధూమమును విభీషణుడు చూచి యింద్రజిత్తు హోమ మేదియో చేయుచుండెనని నిశ్చయించి రామచంద్రమూర్తితో నిటుల జెప్పెను. రామచంద్రా! ఇంద్రజిత్తు నికుంభిలలో హోమము చేయుచున్నాడు. ఆ హోమము సమాప్తి నొందినచో నతనిని నెవ్వడును జయింపలేడు. అందువలన వెంటనే లక్ష్మణుని నా వెంటఁ బంపుము లక్ష్మణునిచే నతనిని జంపించెదను.

య శ్చతుర్దశవర్షాణి నిద్రాహార వివర్జితః,
తేనైవ మృత్యు రాదిష్టా పురా కంజభువాఽస్య తు.
సౌమిత్రి స్తు యదాఽయోధ్యాపురా త్స్వాఽనుససార సః,
తదాది రామచంద్రాఽయం నిద్రాహారవివర్జితః,
ఉదంతోఽయం మయా జ్ఞాత స్తత్సంభాషణమూలతః. 48-49

లక్ష్మణుని బంపుమని నేనేలఁ గోరితి ననగా జెప్పెదను వినుము. ఎవడు పదునాలుగు సంవత్సరములు నిద్రాహారములు లేకుండ నుండునో, అతనిచేతగాని యింద్రజిత్తు చావడు. ఇట్లు పూర్వము బ్రహ్మ వర మిచ్చియుండెను. లక్ష్మణుడు అయోధ్యనుండి బయలు దేరినది మొదలు నేటివఱకు నిద్రాహారములు లేకుండ నున్నాడనియెడి సంగతి నేను లక్ష్మణునితో నిష్టాగోష్ఠిగ మాట్లాడుటలో నాకు దెలిసినది. (అని చెప్పెను.)

పశ్చా త్త్రద్రఘునందనోఽపి నితరాం తుష్టోఽవద త్తం పున
స్సౌమిత్రిం హరిభి ర్మరుత్సుత ముఖై స్సాకం ద్రుతం త్వం పునః,
నీత్వా మారయ తం విభీషణ! భవాన్నిర్యాత్వరం తై స్సమం
ప్రోక్త స్త్వేవ మరం దశాస్యసహజో నిష్క్రాంతవాం స్తైస్సహ. 55½

పిదప రామచంద్రమూర్తి మిక్కిలి సంతోషించి విభీషణునితో నిటులఁజెప్పెను. విభీషణా! హనుమంతుడు మొదలగు వానరవీరులను వెంటబెట్టుకొని లక్ష్మణుని దీసికొని వెళ్ళుము. తొందరగ వీరితో బయలుదేరుము అని రామచంద్రమూర్తి చెప్పగా, విభీషణుడు లక్ష్మణుడు మొదలగు వారితో బయలుదేరెను.

ద్రుతం నికుంభిలాం గత్వా సౌమిత్రిప్రముఖా స్తతః,
వ్యాఘ్రసర్పముఖా న్సప్త ప్రాకారా నాశుగై ర్ద్రుతమ్.
భిత్వా ప్రవిశ్య చాంత స్తే తత్రాన్విష్యాపి రావణిమ్,
కుత్రచి త్తం న దదృశు స్తతః క్రుద్ధోఽనిలాత్మజః.
యోగినీవట మన్వీక్ష్య త ముత్పాట్య తదంతరే,
దదర్శ సంస్థితాం గుప్తాం మహతీం యోగినీగుహామ్. 52-54

ఇట్లు లక్ష్మణుడు మొదలగు వారలు నికుంభిలకు వెళ్ళి యచ్చటి వ్యాఘ్ర సర్పాది రూపకములగు సప్తప్రాకారములను ఛేదించుకొని లోపలికి వెళ్లి యింద్రజిత్తును వెతుకుచుండిరి. కాని యెచ్చటను మేఘనాదుడు కన్పింపకపోయెను. ఇట్లతడు కన్పింపనందున హనుమంతుడు క్రుద్ధుడై యచ్చట నున్న యోగినీ వటవృక్షమును బెల్లగింపగా, దానిక్రిందనున్న గుహ కన్పడెను.

తతో మరుత్సుత స్తత్ర తత్పిధానశిలాం పునః,
యోగినీసంజ్ఞయైవాఽశు పాదఘట్టనమూలతః.
చూర్ణీకృత్య గుహాసంస్థం తర్జయామాస రావణిమ్,
తత్ర స్థితానృత్విజ శ్చ మేఘనాద మతాడయన్,
త్యక్త్వా హోమం బహి స్త్వేత్య యోద్ధుం సిద్ధో బభూవ సః. 55-56½

పిదప హనుమంతుడు గుహద్వారమున కడ్డుగానున్న శిలను తన పాద ఘట్టనముచే దుత్తినియలు చేసి గుహలోఁ బ్రవేశించి యచ్చట హోమము

చేయుచున్న యింద్రజిత్తును నతని ఋత్విజులనుగూడ పిడికిలి పోట్లతో పొడువ నారంబించెను పిదప మేఘనాదుడు హోమము విడిచి బయటికి వచ్చి యుద్ధసన్నద్ధు డయ్యెను

సౌమిత్రి శ్చ శరై ర్ధను ర్ధ్వజరథా నశ్వాం శ్చ సూతం తథా
చిచ్ఛేదాఽశరపాత్మజస్య కవచం చాపి క్రమా ద్రక్షసః,
ధృత్వా న్యద్ధనురాశు రావణి రపి స్థిత్వా క్షితౌ తద్రిపో
శ్చిచ్ఛేదాఽశు తనుత్ర మాశరవరే తత్క్రుద్ధవా న్లక్ష్మణః. 57½

లక్ష్మణుడు మేఘనాదునితో యుద్ధము కొంతసేపు చేసి పిదప నతని ధనువును, ధ్వజమును, రథమును, గుఱ్ఱములను, సారథిని తన బాణములచే ఛేదింపగా, విరథుడయి యుండెను. పిదప లక్ష్మణుడు మేఘనాదుని గవచమునుగూడ ఛేదించెను. ఇంద్రజిత్తు మఱియొక ధనువును వెంటనే గ్రహించి భూమిపై నిల్వబడియే యుద్ధము చేయుచు లక్ష్మణుని కవచమును బాణములచే ఛేదింపగా, నతని మీద లక్ష్మణుడు మిక్కిలి యాగ్రహము గలవా డయ్యెను.

సౌమిత్రి స్తు సహస్రశ శ్చ విశిఖాం స్తస్మి న్ముమోచాఽశరే
సర్వాం స్తా న్విశిఖా న్బిభేద శతశ స్సోప్యాశరోఽప్యాశుగైః,
ఆగ్నేయాస్త్ర మథో ప్రయుజ్య సహసా తద్రావణే ర్దక్షిణం
బాహుం తేన శరాన్వితం తు తరసా చిచ్ఛేద రామానుజః. 58½

లక్ష్మణు డాగ్రహము గలవాడై వేలకొలది బాణములను, ఇంద్రజిత్తు మీదను బ్రయోగింపగా, ఇంద్రజిత్తు వాని నన్నిటిని తన బాణములచే మధ్య నే తుత్తునియలుగా జేసెను. ఇతరము లయిన యస్త్రములచే బ్రయోజనము లేకపోయినందున లక్ష్మణుడు వెంటనే యాగ్నేయాస్త్రమును బ్రయోగించి బాణసహితమయిన యతని కుడి భుజమును ఛేదించెను.

తద్బాహు స్సశరో దశాననసుత ప్రాసాదమధ్యేఽపత
త్పశ్చా ద్వామకరేణ రావణి రలం క్రుద్ధో నిహంతుం తతః,
సౌమిత్రింప్రతి విద్రుత స్సునిశితం శూలం గృహీత్వా తతో
వామం చాపి కరం స శూల మపి తేనాస్త్రేణ చిచ్ఛేద సః. 59½

లక్ష్మణునిచేఁ దెగగొట్టబడిన యింద్రజిత్తుయొక్క కుడిభుజము శరసహితముగా వెళ్ళి యింద్రజిత్తుయొక్క మేడలోపలఁ బడెను ఇంద్రజిత్తు కుడిభుజము తెగగొట్టబడినను, అత డూఱుకొనక, యెడమ చేతితో యుద్ధము చేయుచు లక్ష్మణుని మీదకు రాగా, ఆ యాగ్నేయాస్త్రముచేతనే యతని యెడమ భుజమునుగూడ లక్ష్మణుడు చేదించెను

స తు వామకర స్తస్య గత్వా రావణ సన్నిధౌ,
పపాత మేఘనాదస్య త దద్భుత మివాఽభవత్.
పశ్చాద్రాత్రిచరేశసూను రపి తం వ్యాదాయ వక్త్రం ద్రుతమ్,
దుద్రావాథ తు లక్ష్మణోఽపి విశిఖం శ్రీరామనామాంకితమ్.
తస్మి న్నాశు ముమోచ సత్యవచనే భ్రాతుః ప్రతిజ్ఞాం పునః,
కృత్వా సోఽపి శిర స్సకుండల మథో చిచ్ఛేద తద్రావణేః. 60-62½

లక్ష్మణునిచేఁ దెగగొట్టబడిన యింద్రజిత్తుయొక్క యెడమ భుజము శూలాయుధసహితముగా, రావణుని సమీపమునఁ బడెను. అది యాశ్చర్యకరమైన విషయము-పిదప మేఘనాదుడు రెండు చేతులు పోయిన వాడయ్యు నుపేక్షింపక నోరుతెరచి లక్ష్మణుని మీదకు మ్రింగుటకుఁ బోగా, లక్ష్మణుడు "రాముడు సత్యసంధుడే యయినయెడల" ఓ బాణమా! నీవు వెళ్ళి యింద్రజిత్తుయొక్క శిరమును ఛేదింపుమా యని ప్రతినజేసి రామనామాంకితమైన శరమును విడువగా, ఆశరము వెల్లి యింద్రజిత్తుయొక్క శిరస్సును ఛేదించి వేసెను.

పశ్చాత్తే ముదితా స్సురా బహువిధం తం తుష్టువు ర్లక్ష్మణం
పుష్పాణి వ్యకిరం శ్చ చక్రు రథ తే నీరాజనం తస్య తు,
పశ్చాత్సోఽపి గతశ్రమో దర మలం సంపూరయామాస త
చ్ఛ్రుత్వా తాం త్రిజటా మథాఽహ మహిజా శంకాన్వి తైతద్వచః 63-64½

పిదప దేవతలు సంతోషపడి లక్ష్మణుని ననేక విధముల స్తుతించుట యే కాక పుష్పవర్షములను గూడ నతనిమీదను వర్షించి నీరాజనము నిచ్చిరి. పిదప లక్ష్మణుడు శంఖమును విజయచిహ్నముగఁ బూరింపగా, ఆ శంఖధ్వనిని సీత విని సందేహము గలదియై త్రిజటతో నిట్లు పలికెను.

తచ్ఛంఖనాదస్య తు హేతు మద్య
జ్ఞాత్వా సమేత్య త్రిజటే వద త్వమ్,
ఇత్యేవ ముక్తా త్రిజటాఽఽశు గత్వా
జ్ఞాత్వా సమే త్యాఖిల మాహ తస్యై. 66½

ఓ త్రిజటా! శంఖనాదము గొప్పగా వినబడెను, దానికి గారణ మేదిమో యుండియుండును. నీవు తెలిసికొని వచ్చి నాకుఁ జెప్పుమని యడుగగా, త్రిజట వెంటనే వెళ్ళి కారణమును దెలిసికొని వచ్చి యామెకుఁ జెప్పెను.

త చ్ఛృత్వా మేఘనాదస్య మరణం జానకీ భృశమ్,
ముదితాఽభూ త్తత స్తత్ర మేఘనాదస్య తచ్ఛిరః.
గృహీత్వా మారుతి స్సద్య స్సౌమిత్ర్యాదిభి రన్వితః,
నానావాద్యస్వనై స్సాకం రాఘవాంతిక మాయయౌ,
సమేత్య రావణిం ప్రాహ లక్ష్మణేన హతం చ సః. 67-69½

ఇట్లు త్రిజట వలన నింద్రజిత్తుయొక్క మరణవార్తను సీత విని మిక్కిలి సంతోషించెను. అచ్చట లక్ష్మణునిచే దెగగొట్టబడిన మేఘనాదుని శిరమును హనుమంతుడు చేతఁబట్టుకొని లక్ష్మణుడు మొదలగు వారితో గూడి వాద్యధ్వనులతో గూడ శ్రీరాముని సమీపమునకు వచ్చెను. వచ్చి యింద్రజిత్తు లక్ష్మణునిచే జంపబడి నట్లుగూడ రాముని కిట్లు విన్నవించెను.

నత్వాఽథో రఘునందనం పవనజ స్తన్మేఘనాదస్య త
చ్ఛీర్షం దర్శయతిస్మ సోఽపి నితరాం తుష్ట్వాఽనుజం ప్రాహ తమ్,
సౌమిత్రే బహుమాయికం తు దనుజాధీశాత్మజం త్వాం వినా,
హంతుం కోఽప్యపరో న శక్యతి మహ త్కర్మ త్వయా సాధితమ్. 70½

మఱియు హనుమంతుడు రామచంద్రమూర్తికి నమస్కరించి యిటులఁ జెప్పెను. రామచంద్రా! యిదిగో మేఘనాదుని శిరము దీనినిఁ జూడుమని చెప్ప రామచంద్రుడు తచ్ఛిరమునుఁజూచి మిక్కిలి సంతోషించి లక్ష్మణునితో నిటులఁ బలికెను. లక్ష్మణా! బహుమాయికు డయిన యింద్రజిత్తును నీవు తక్క నితరు లెవ్వరును జంపజాలరు. నీవు గొప్ప కార్యమును సాధించితి వనెను.

పశ్చాత్తద్భుజ మన్వవేక్ష్య చ తత శ్శ్రుత్వాఽఽత్మసూనోర్మృతిం,
త త్రైవాఽశు పపాత రాక్షసవిభు స్సమ్మూర్ఛితస్తు క్షితౌ,
పశ్చా ద్వైస్మృతి మేత్య సోఽపి నిశితం ఖడ్గం గృహీత్వా ద్రుతం,
సీతాం హంతుమనా వ్రజన్నప రథో తన్మంత్రిభి ర్వారితః. 71

పిదప రావణుడు తన సమీపమున బడిన మేఘనాదుని చేతిని జూచి యింద్రజిత్తుకూడ హతు డయినట్లు విని తెలిసికొనియు మూర్ఛిలి భూమిపై పడిపోయెను. కొంతసేపటికిఁ దిరిగి యతడు తెలివి నొంది ఖడ్గము చేతబట్టి సీతను దెగనరికెదనని బయలుదేరగా నచ్చట నున్న మంత్రులు మొదలగు వారలు రావణుని నాకృత్యము నుండి మరలించుచు నిటుల బలికిరి.

కించైవం త మథాఽబ్రువంశ్చ సచివాః పఙ్క్త్యాసన! త్వం పునః
కర్తుం స్త్రీవధ మద్య కిన్ను యతసే దోషో మహాం స్త ద్భవేత్,
అస్మాభి స్సహితో భవా న్రిపువధం కర్తుం యతేతాఽహవే
హత్త్వైవం రిపు మాప్స్యసే మహిసుతాం నూనం దశాస్యప్రభో. 72

రావణా! స్త్రీహత్య చేయుటకై నీ వేల బ్రయత్నించుచుంటివి? అది మహాదోషము గదా! కావున నీవు ఆ కృత్యమునుండి మరలి మమ్ములను వెంట నిడుకొని యుద్ధమునకు వెళ్ళి శత్రువును జంపి పిదప సీతను బొందుము - అని చెప్పిరి.

ఇత్యుక్తో రావణ స్తస్మా ద్విరరామ వధా త్స్త్రియాః,
తత స్సులోచనా తత్ర నిజభర్తు ర్భుజం పునః.
భూషావిభూషితం దృష్ట్వా సశరం భువి పాతితమ్,
విలలాపాథ సంస్మృత్య సాఽంగనా పతివిక్రమమ్. 73-74

ఇట్లు మంత్రులు చెప్పగా రావణుడు స్త్రీహత్యను జేయకుండ మరలెను. ఇంద్రజిత్తుయొక్క భార్యయగు సులోచనాదేవి తన సమీపములో బడిన భర్తయొక్క శరసహిత మయిన కుడిచేతిని జూచి భర్తయొక్క పరాక్రమాదులను దలంచికొని మిక్కిలి విలపింపదొడగెను.

పశ్చాత్తద్భుజ ఏవ తాం పున రలం త్వాశ్వాస్య భూమ్యాం తదా
రక్తైనైవ లిలేఖ చైన మనఘే రామాంతికం త్వం గతా,
దృష్ట్వా మచ్ఛిర ఆశు తత్రభవతీ సాకం మయాఽగ్నిం విశ
త్వం తావ త్సుగతిం ప్రజిష్యసి వృథా కిం రోదిషి త్వం త్వివహ 75

ఇట్లు భర్తమరణముచే దుఃఖించుచున్న యా సులోచనాదేవిని నింద్రజిత్తుయొక్క కుడిభుజము ఆమె నోదార్చుచు రక్తాక్షరములను బాణముచే "దుఃఖింప వలదు" అని వ్రాసి యింకను ఇటుల నచట వ్రాసెను. "కాంతా! ప్రత్యక్షమూర్తి యయిన శేషుని బాణఘాతముచే నేను ముక్తి నొందితిని. రాముని సన్నిధికి నీవు వెళ్ళి నాశిరము నడిగి. తెచ్చుకొని నాతోగూడ నగ్నిప్రవేశము చేయుము. నీవుగూడ ముక్తి" నొందగలవు. వ్యర్థముగ నేలశోకించెదవు? అని వ్రాసెను.

సంపఠ్యాఽశు సులోచనా పతికరన్యస్తాక్షరాణి క్షితౌ
సంతుష్యాఽశరనాయకం ప్రతి గతా నత్వా చ తస్మై పునః,
స్వాభీష్టం వినివేద్య తచ్ఛ్వశుర మప్యాపృచ్ఛ్య మండోదరీం
సర్వాలంకృతిభూషితా శిబికయా రామాంతికం త్వాగతా. 76

సులోచనాదేవి యా యక్షరములను జదువుకొని సంతోషపడి రావణుని సమీపమున కేగి తన సహగమనమున కనుజ్ఞను వేడి యతని యనుజ్ఞను మండోదరి యనుజ్ఞను గూడ బడసి సర్వాభరణ భూషితురాలయి మేనా నెక్కి తన భర్తశిరమును బ్రార్థించుటకై రాముని సమీపమునకు వచ్చుచుండెను.

ఆయాంతీం తు సులోచనాం తు శిబికారూఢాం ప్లవంగాః పున
స్సంవీక్ష్యాఽశరనాయకే న తు భయా త్త్యక్తాం మహీజాం పునః,
మత్వా తన్మహీజాం నిరీక్షితు మరం తే విద్రుతా వీక్ష్య తాం
విజ్ఞాయాఽథ సులోచనాం తు కపయః పశ్చా న్నివృత్తాః పునః. 77

ఇట్లు మేనాలో గూర్చుండి వచ్చుచున్న యామెను దూరమునుండి వానరులు చూచి సీతను రావణుడు పంపివేయగా నామె వచ్చుచున్నది. యని భ్రమించి యామెను జూచుటకై పల్లకిని ముట్టడించి యందున్న స్త్రీనిం జూచి సీత కాదనియు సులోచన యనియు దెలిసికొని వెనుకకు మరలిరి.

పశ్చా త్సాఽపి సులోచనా రఘుపతిం గత్వాఽథ నత్వా చ తం
భర్తుం శ్శీర్ష మయాచతావనిపతిం శ్రీరాఘవం సాంజలిః,
ప్రాహైనం రఘునందనోఽపి నితరా మాశ్వాస్య తా మంగనాం
భర్తారం తవ జీవితం పున రహం కుర్యాం శుచం మాగమః. 78

పిదప సులోచనాదేవి రాముని సమీపమునకు వెళ్ళి నమస్కరించి తన భర్తృశిరమును సహగమనము తాను చేయుటకై తన కిప్పింపు మని ప్రార్థింపగా, రామచంద్రమూర్తి యామె నోదార్చి యిటుల బలికెను. అమ్మా! నీవు దుఃఖింపకుము నీ భర్తను తిరిగి జీవింపజేసెదనని చెప్పగా, సులోచన రామచంద్రమూర్తితో నిటుల బలికెను.

ఇత్యుక్తాఽఽహ సులోచనా రఘుపతిం శేషాంశభూతా ద్విభో
సౌమిత్రేః పున రాఢ్య! మత్పతిమృతి ర్భాయః కథం సంభవేత్,
తస్మాన్మత్పతి మద్య జీవయతు మా దేవో భవాం స్తచ్ఛిరో
దేహి త్వం మమ రాఘవాద్య కృపయా దీనావనే దీక్షితః. 79

రామచంద్రా! శేషాంశసంభూతుడగు లక్ష్మణుని చేతిలో నా భర్తకు మరణము తిరిగి యెట్లు లభించును? నా భర్త శిరమును మాత్రము నా కిప్పించిన జాలునని వేడెను.

తద్వాక్యశ్రుతిమాత్ర మందహసితస్మేరాననం తచ్ఛిర
శ్శ్రీరామార్పిత మాశరేశతనయప్రేయ స్యథాఽఽదాయ సా,
లంకాయాః పతిబాహుయుగ్మ మసురై రానాయ్య భృత్యైర్వృతా
పద్భ్యా మేవ నికుంభిలాం గతవతీ భర్త్రాఽనలం ప్రావిశత్. 80

ఆ వాక్యమును విని మందహాసము చేయుచున్న మేఘనాదుని శిరమును రామచంద్రమూర్తి సులోచన కీయగా, ఆ శిరము నామె తీసికొని లంకలో నున్న తన భర్తృ బాహుయుగళమును గూడ దూతలచే వెంటనే తెప్పించుకొని పాదచారిణి యయి తన భర్తృ శరీరము పడియున్న స్థలమునకు (నికుంభిలకు) వెళ్ళి భర్తృ శరీరముతో గూడ తానుగూడ నగ్ని ప్రవేశము చేసెను.

పశ్చా ద్దివ్య శరీరిణీ స్వపతినా స్వర్గం గతా ఽభూ త్తతః
పఙ్క్త్యాస్యోఽపి చిరం విచార్య బహుధా భ్రాత్రాత్మజానాం మృతేః,
నిశ్చిత్యాఽత్మమృతిం ద్రుతం రఘుపతే స్తూర్ణం సమస్తాశరై
స్సాకం యోద్ధు మగా త్సువర్ణ ఖచితం త్వారుహ్య దివ్యం రథమ్. 81

పిదప సులోచన దివ్యశరీరధారిణి యయి స్వర్గమున కేగెను. పిమ్మట రావణుడు తన సోదర మరణమునకును, పుత్రుల మరణమునకును గొంతతడవు విచారపడి, రామునివలన దనకుకూడ మరణము తప్పనిదే యని నిశ్చయించి వెంటనే లంకలో నున్న రక్కసులను వెంటనిడుకొని బంగరురథము నెక్కి యుద్ధమునకు వెడలెను.

సర్వే తే యుధి రాక్షసా రఘువరేణైకేన వై సంహృతా
వాయవ్యేన శరేణ పఙ్క్తివదనః క్షిప్తః పురే చాఽపతత్,
మూర్ఛాం ప్రాప్య ముహూ ర్తమాత్ర మథ సోఽప్యుత్థాయ మాయామయం
సీతాం దర్శయితుం శిరో రఘుపతేః కృత్వా వినిష్క్రాంతవాన్. 82

ఇట్లు రావణుడు తన రక్కసులతో గూడ యుద్ధమునకు వచ్చి శరవర్షమును గురిపించుచుండగా, రామచంద్రమూర్తి వాయవ్యాస్త్రముచే రావణుని లంకలో బడునట్లు చేసెను. రావణుడిట్లు లంకలో వచ్చిపడి కొంతతడవు మూర్ఛిల్లి పిదప లేచి తన మాయచే రాముని శిరమును నొకదానినిఁ గల్పించి సీతకుఁ జూపింప బయలుదేరెను.

ఏతస్మి న్సమయే గతోఽవనిసుతాం బ్రహ్మాఽవద త్తాం పున
ర్భద్రే పఙ్క్తిముఖేన కృత్రిమశిరోమాయామయం కల్పితమ్,
సోఽప్యాయాస్యతి తేఽంతికం రఘుపతే శ్శీర్షం గృహీత్వాఽద్యత
న్మాభైషీ స్త్వ మవేక్ష్య భూమితనయే మాగా విషాదం పునః. 83

ఈ లోపలనే బ్రహ్మ సీతకు దర్శనమిచ్చి యిట్లు చెప్పెను. తల్లీ! రావణుడు నిన్ను మోసగించుటకై తనమాయచే రాముని శిరమును గల్పించి తీసికొని వచ్చును. నీవు నమ్మవలదని చెప్పెను. నీవు భయమును, విషాదమును బొందకుమనియుఁ జెప్పెను.

ఇత్యుక్త్వాఽఽశు తిరోహితో విధి రభూ త్పశ్చా ద్దశాస్యో ద్రుతం
భూజాతాంతిక మేత్య రాఘవశిర స్తద్దర్శయామాస సః,
ప్రాహైవం మహిజాం పరాక్రమవతా భర్తా హత స్తే మయా,
త్యక్త్వాఽఽశాం రఘునందనోపరి సుఖం మత్త స్త్వయా ప్రాప్యతామ్. 84

ఇట్లు బ్రహ్మ చెప్పి యంతర్ధాన మయ్యెను. పిదప రావణుడు రాముని శిరమును వెంటదీసికొని సీతాసమీపమునకు వచ్చి రాముని శిరమును జూపి యిటులఁ బలికెను. ఓ జానకీ! నేను యుద్ధములో నీ భర్తను జంపగలిగితిని. ఇదిగో యతని శిరము, ఇంక నతని యాశను విడిచి నావలని సుఖములను బడయుము (అని పలికెను.)

శ్రుత్వా తద్వచనం దశానన మిదం ప్రాహాథ సా జానకీ
రేరే మత్పతిబాణ పాతితభవ చ్ఛీర్షాణి శీఘ్రం త్వహమ్,
ద్రక్ష్యా మ్యేవ రణాంగణే వ్రజ కరేణాఽస్యం పిధాయ ద్రుతమ్
త్వన్మాయాపరికల్పితం త్విద మితిప్రాయో మయా వేద్యతే. 85

పిదప రావణుని మాటలను సీత విని యిటులఁ బలికెను. ఓరీ! కొలది కాలములోనే నా భర్తయొక్క బాణములచేఁ దెగనరుకబడు నీ శిరములను నేను జూచెదను. నోరుమూసికొని రణరంగమునకు బొమ్ము. ఇదియంతయు నీ మాయచే గల్పింపబడిన దని దెలిసికొంటిని.

ఏవం తదీయవచనాఽశుగతాడితస్స
న్వ్రజ్యాననో వికలహృత్త్రపయాన్వితశ్చ,
గత్వా నికేతన మలం హృది భావికార్యం
సంచింతయ న్నివసతిస్మ సుతార్తిఖిన్నః. 86

ఇట్లు సీత పలుకగా, ఆమె యొక్క వాక్శరాఘాతముచేఁ బీడింపబడి వికలమనస్కుడై, లజ్జచేఁ దలవంచుకొని, తిరిగి తన గృహమున కేగి భావికార్యమును గూర్చి తన మనమునం దాలోచించుకొనుచుండెను.

ఆశ్చర్యరామాయణే యుద్ధకాండే ఏకోనవింశ స్సర్గస్సమాప్తః
ఆశ్చర్య రామాయణమున యుద్ధకాండమున పందొమ్మిదవ సర్గము సమాప్తము

****

వింశ స్సర్గః - ఇరువదవ సర్గ

పశ్చా ద్రాత్రిచరాధిపో నిజసభాం గత్వాఽబ్రవీ ద్దానవా
న్నిర్యాం త్వద్య రథైర్గజైశ్చ తురగై స్సర్వే భవంతోఽన్వితాః,
పాదాతై ర్మహిజాపతిం తు సమరే హంతుం యతధ్వం గతా
ఇత్యుక్త్వా శ్చతురంగసైన్యసహితా యోద్ధుం గతా స్తేఽసురాః. 1

తరువాత రావణుఁడు సభకేగి దానవులతో "మీరందఱును రథగజ తురగ పదాతులతోఁ గలసిపోయి సీతాపతిని వధింప యత్నింపుఁ"డని చెప్పెను. అట్లు చెప్పగాఁ జతురంగ బలములతో దైత్యులు యుద్ధము సేయ వెడలిరి.

గత్వా వానరవాహినీం తు దనుజా స్సర్వే ద్రుతం సంగతా
బాణై ర్జఘ్నురథో వవర్షు రధికం నారాచవర్షం తదా,
సర్వేఽపి ప్లవగా ద్రుమై రపి శిలాపాతై ర్నిజఘ్నుశ్చ తాన్.
తద్దైత్యాశుగపాతభిన్న తనవ శ్శాఖామృగా విద్రుతాః 2

రాఘవం శరణం జగ్ముః కేచి ద్దశ దిశో గతాః.

వెడలి రాక్షసు లందఱును వానరసైన్యమును సమీపించి బాణములను వేయుచు నారాచవర్షముల నధికముగా వర్షించిరి. వానరులును చెట్లను ఱాళ్ళనువైచి వారిని భేదించిరి. రాక్షసబాణ భిన్న శరీరులయి పరుగులిడి రాముని శరణు చొచ్చిరి. కొందఱు పది దెసలకుఁ బరుగులిడిరి.

తతో రామో ధనుస్సజ్యం కృత్వా సంధాయ చాఽశుగాన్
శరవర్షం వవర్షాథ దహంత మరివాహినీమ్,
కాలరుద్రనిభం వీరం ద్రష్టుం శక్తా న చాఽశరాః. 3-4

అంత రాముఁడు ధనుస్సు నెక్కుపెట్టి బాణముల సంధించి శరవర్షమును వర్షించెను. శత్రుసైన్యముల దహించు కాలగ్నిరుద్రుని వంటి యారాముని దానవులు తేరిచూడలేకపోయిరి.

అపశ్య న్నామచక్రం తు కాలచక్రం మివాఽశరాః,
ఏకేనైవ హతా స్సర్వే రాక్షసాః కోటిశ శ్శరైః 5

దానవులు రామచక్రమును గాలచక్రమునుగాఁ జూచిరి. కోట్ల కొలది దైత్యులు రామునొకని చేతనే శరములచేఁ జంపబడిరి.

హతశేషా స్తదా లంకా మభిపేతు ర్నిశాచరాః,
దేవా స్సర్షిగణా రామవిక్రమం తుష్టువు స్తదా. 6

హతశేషులగు నిశాచరులు లంక కేగిరి. దేవతలును ఋషులును రామవిక్రమమును వర్ణించిరి.

లంకాం ప్రతి గతా శ్శేషా దానవా స్త్రీభి రన్వితాః,
ఏవం తే విలపంతిస్మ దీనా శ్చింతాపరిప్లుతాః. 7

లంక కేగిన హతశేషులు సతులతోఁగూడి దీనులై విచారించుచు నిట్లు విలపించిరి.

వృద్ధా శూర్పణఖా వికారసహితా రామం సురూపం వనే
దృష్ట్వా కామవశా బభూవ హి కథం తన్మూలతో నాశనమ్,
లంకాయా స్సమభూ దిహాఽద్య పురుషాస్సర్వే హతా దానవా
నార్య స్సంతి సహస్రశ స్తు విధవాః కార్యం కి మస్తి ప్రభోః! 8

ముదుసలి చుప్పనాతి కామవికారముచే సురూపుడగు రాముని జూచి కామించుటచే నీవిధముగా లంకకు నాశనము వచ్చెను. నేడు లంకలో మగవాండ్రందఱును మరణించిరి. విధవలు వేలకొలఁదిగ నున్నారు. వీరివలన బ్రభువున కేమిలాభము.

ధర్మాత్మా హి విభీషణో బహువిధం ప్రాహాఽసురేశం పురా
మోహా త్తస్య వచః పురాఽమృతనిభం నాఽశ్రావ్యనేవ ప్రియమ్,
తద్వాక్యాశ్రవణేన పఙ్క్తివదనో నష్టాత్మజోఽభూత్తథా,
నష్టశ్రీర్హతబంధుమిత్రపరివారోఽభూ త్కులోన్మూలకః. 9

పుణ్యాత్ముఁడగు విభీషణుఁడు రావణున కెన్నియో విధములఁజెప్పెను. అట్టి ప్రియవాక్యములను మోహముచే నతఁడు వినలేదు. ఆమాటలు వినకయే పుత్రులను, సంపదను, చుట్టపక్కములను, కులమును నాశము చేసికొనెను.

నూనం భూమిసుతాపతి స్తు కరుణాసింధు స్తతోఽద్యాపి వా
సీతా మాశు సమర్ప్య తస్య చరణద్వంద్వే పతే చ్చే దయమ్,
పఙ్క్త్యాస్యో యది రాఘవో భయ మరం దత్వా దశాస్యం పునః
రక్షిష్య త్యసురేశ్వరస్య సుమతి ర్నో దేత్యభాగ్యాత్తు హా. 10

నిజముగా రాముఁడు కరుణాసముద్రుఁడు కావున నిప్పుడైనను రామునకు సీత నిచ్చి యతని పాదములపై రావణుఁడు పడిన రాఘవుఁడు అభయమిచ్చి దశాస్యుని మఱల రక్షించును. కాన రావణునకు మంచి బుద్ధి పుట్టుటలేదు అయ్యో! మన దురదృష్టము.

ఇత్యేవం విలపంతీనాం రాక్షసీనాం తు రోదనమ్,
రాక్షసానాం తు సర్వేషాం వధం శ్రుత్వా రురోద సః. 11

ఇట్లు రాక్షసస్త్రీల రోదనమును, రాక్షసులందరి మరణమును విని రావణుఁడు దుఃఖించెను.

పశ్చా ద్భార్గవ మేత్య పఙ్క్తివదనోఽవస్థాం స్వకీయాం పున
స్త్వుక్త్వా శత్రుజయస్య సాధన మథో పప్రచ్ఛ తం భార్గవమ్,
దృష్ట్వా దీనదశాం దశాననవిభోః ప్రాహాథ తం భార్గవో
భోలంకేశ్వర! తే బ్రవీమి పరమం గుహ్యం జయార్థం రిపోః. 12

అంత రావణుఁడు శుక్రాచార్యునికడ కేగి తన యవస్థను విన్నవించి యతనిని శత్రుజయ సాధనము నడిగెను. అప్పుడతఁడు "లంకానాయకా! శత్రుజయమునకై మంచి రహస్యమును జెప్పుదును."

లంకాద్వార కవాటసంచయ మరం బద్ధ్వా ద్రుఢం త్వం గుహాం
గత్వా మౌనముపాశ్రితో రిపుహరై ర్మంత్రైస్తు హోమం కురు,
తత్పూర్తౌ విజయో భవిష్యతి తవ ప్రాయో దశాస్య! ధ్రువమ్
గత్వైవం కురుతా ద్భవా నితి గురుప్రోక్తో దశాస్యోఽప్యగాత్. 13

తొందరగా లంకతలుపులను మూసి గుహలోఁజేరి మౌనివై శత్రుహరములగు మంత్రములతో హోమము చేయుము. అది పూర్తియైన నీకు తప్పక జయము కలుగును. వెళ్ళి అట్లు చేయుము "అని చెప్పగా రావణుఁడు వెళ్లెను.

గత్వా స్సోఽపి గుహాం ప్రవిశ్య దనుజాధీశ స్సదారో ద్రుతమ్
హోమద్రవ్య పురస్సరం రిపుజయాకాంక్షీ తత శ్శోణితే,
స్నాత్వా బాలశిరోభి రస్థిభి రథో మాంసై స్తథా శోణితై
ర్హోమం త్వాచరతిస్మ తత్ర రహసి ప్రాచార్య కల్పాశ్రితః. 14

ఇట్లు రావణుఁడు వెళ్ళి భార్యయు, హోమద్రవ్యములతో దానును శత్రుజయమును గోరి గుహలోఁజేరి రక్తముతో స్నానము చేసి బాలుర తలలతోను, అస్థులతోను, మాంసముతోను, రక్తముతోను గురువు చెప్పినట్లు రహస్యముగా హోమము చేయుచుండెను.

తత్రోత్థితం ధూమ మవేక్ష్య రామం, విభీషణః ప్రాహ రహస్యవేదీ,
హోమం కరో త్యద్య దశానన స్తు, పూర్ణే చ తస్మి న్విజయీ భవేత్సః. 15

పిదప హోమస్థానమునుండి బయలుదేరిన యా ధూమమును విభీషణుడు చూచి రక్కసుల గుట్టు తెలిసినవాడు గాన రామచంద్రమూర్తితో నిట్లు చెప్పెను. రామచంద్రా! రావణు డిపుడు శత్రు జయమును గోరి హోమము చేయుచున్నాడు. ఆ హోమము పూర్తి యయినచో నతనికిఁ దప్పక జయము చేకూరును. (అని చెప్పెను)

శ్రుత్వా తద్వచనం ద్రుతం రఘుపతి శ్శాఖామృగాంస్తా న్బహూ
న్కర్తుం తస్య విఘాత మంగదముఖా న్సంప్రేషయామాస సః,
ప్రాకారం తు విలంఘ్య తేఽపి హరయో రాత్రించరేశాలయమ్
గత్వాఽప్యాశరహోమభూమి మథవాఽపశ్య న్న రక్షోఽధిపమ్. 16

ఆ మాట విని రామచంద్రమూర్తి వెంటనే రావణుని హోమమునకు విఘాతము చేసి రండని యంగదుడు మొదలగు వానరుల నాజ్ఞాపించెను. వారలు వెంటనే ప్రాకారములను దాటి రావణుని భవనమునకు వెళ్లి వెదకిరి కాని యా హోమస్థానము కాని, హోమము చేయుచున్న రావణుడు కాని యెచ్చటను గన్పింపకపోయెను.

హరీణాం సరమా పశ్చా ద్ధోమస్థాన మసూచయత్,
హస్తసంజ్ఞాం విధాయాఽథ తత్పిధానశిలాం పునః.
తారేయః క్షోదయామాస పాదఘట్టనమూలతః,
హోమం చరంత మాలోక్య రావణం ముష్టినా ద్రుఢమ్.
తాడయామాస బహుధా న చచాల దశాననః,
పశ్చా చ్ఛాఖామృగా స్సర్వే ముష్టిభి శ్చ తలై రపి,
ఆతాడయ న్దశాస్యం తం న చచాల తథాపి సః. 17-19½

సరమాదేవి (విభీషణుని భార్య) వానరులకు హోమస్థానమును చేతితో సంజ్ఞచేసి చూపింపగా, వెంటనే హోమగుహకు బైభాగమున నెవరికిఁ దెలియకుండగాఁ గప్పబడియున్న రాతిబండను అంగదుడు కాళ్ళతోఁ దన్ని ముక్కలుగాఁ జేసి లోపలకు వానరులతో గూడఁ బ్రవేశించి హోమము చేయుచున్న రావణుని జూచి యతనినిఁ బిడికిళ్ళతో తాను బొడువ నారంభించెను. కాని యతడు కదలనందున వానరు లందరు పిడికిళ్ళతో బొడుచుచుఁ జేతులతోఁ జఱచుచుండిరి. కాని దానికి గూడ రావణు డేమాత్ర మచటనుండి కదలకపోయెను.

పశ్చా ద్వాలిసుతో విచార్య సహసామండోదరీం తత్ప్రియామ్
ధృత్వా *మూర్ధజపాశమూల మవనౌ సంపాతయామాస సః,
నీవీమోచన కంచుకాపహరణోద్యుక్తం తమాలోక్య సా
భర్తారం తు విలోక్య విహ్వలమనా శ్శోకాకులా ప్రాహ తమ్. 20 ½

---

*మూర్ధజపాశమూల మితి నను"మహాపతివ్రతాం స్పృష్టుం బిభే త్యగ్ని రపి ధ్రువమితి వచనపరిశీలనే మహాపతివ్రతా శిరోమణి భూతాయా మండోదర్యాః కేశపాశగ్రహణ మంగదేన కథ మాచరితం? కథం వా ఽయ మంగద స్తదంగస్పర్శతో న దగ్ధః? త దేత దన్యైః కుతో వా న కృత మిత్యాశంకా సముదేతి-అత్రైవం సమాధేయం-తథాహి-పురా కదాచన దశాననః కైలాసం గతో బహుధా పరమేశ్వరం ప్రార్థయామాస, తదాపి సాక్షా త్ప్రత్యక్షభూతో హైమవత్యా దశాననస్య వరం వృణీష్వే త్యవోచత్, పార్వతీం నిరీక్ష్య మోహితో దశానన స్తా మేవ స్వస్మై దేహీ త్యవోచత్, తథైవ సో ఽపి తస్మై దదౌ, తదానయనావసరే మార్గమధ్యే తయా సంస్మృతో మహావిష్ణు ర్దశాననమిత్ర రూపేణాగత్య"కేయ మిత్యఽనభిజ్ఞాత మపృచ్ఛత్, సేయం పార్వతీతి దశాననో ఽ ప్యవదత్, రే మూఢ లోకే స్వభార్యా మన్యస్మై ప్రదాతా కః? తా మహం దర్శయేయ మిమాం తస్మై పునర్దత్వా సమేహీతి కథనే, తన్మాయామోహిత స్తథా ఽకరోత్, తత స్తన్మిత్రరూపేణ స్థితవా న్భగవానపి దశాననం మయగుహాం ప్రతి నీత్వా తత్రత్యాం మండోదరీం దర్శయిత్వా ఇయ మేవ యథార్థభూతా హైమవతీత్యుదీర్య గతవాన్. తస్మిన్దశాననో ఽపి మండోదరీం సమానీయాగచ్ఛతిసతి మార్గమధ్యే దేహబాధా గమనావసర స్తస్య సంబభూవ, తత్రైకస్మి న్భూరుహమూలే తూపవిష్టం వాలినం సమీక్ష్య సేయం మండోదరీ మదాగమన పర్యంతం త్వయా ద్రష్టవ్యే త్యుదీర్య దశాననో యయౌ, వాలినా రతయే బలాత్కృతాయా స్తస్యా స్సద్యోగర్భ స్సంబభూవ, తదైవాంగదో ఽపి సముద్భూత స్తస్యాః, రావణాగమనం నిరీక్ష్య వాలీ సుత మానీయ గతవాన్, తదేతత్తేనానభిజ్ఞాత మేతయా నో క్తం చ, తస్యాఅయోనిజత్వా న్న పాతివ్రత్యభంగో బభూవేతి, మాతృభూత మండోదరీ స్పర్శా దంగదస్య న దోష ఇతి. మాతృగుప్త రామాయణ కథాత్రానుసంధేయా.

*మండోదరిని జుట్టుపట్టుకొని యంగదు డీడ్చుచుండెను,"మహాపతివ్రతను దాకుట కగ్ని కూడ భయపడునను"స్మృతి వాక్యమును బరిశీలించినచో, మహాపతివ్రతాశిరోమణి యయిన మండోదరిని అంగదు డెట్లు జుట్టుపట్టుకొని యీడ్చెను? ఆమెను దాకుటచే నిత డెట్లు దగ్ధుడు

పిదప వాలి పుత్రుడయిన అంగదు డాలోచించి (అనగా తన భార్యను అవమానించుచు నపుడు భర్తకుఁ గోపము వచ్చి లేచునేమో యని యాలోచించి) రావణుని ధర్మపత్ని యగు*మండోదరిని జుట్టు పట్టుకొని యవతల కీడ్చుచుండెను. అప్పటికిని రావణుడు కదల నందున మండోదరి నవమానింప ప్రయత్నించుచుండ, భర్తతో మండోదరి యేడ్చుచు నిట్లు పలికెను.

తవాగ్రే త్వహితే నాథ! పాతయిత్వాఽవనౌ తు మామ్,
కేశపాశం సమాదాయ బహుధా పీడయత్యలమ్.
హవనేన ఫలం కిన్ను జీవితేన చ కిం ఫలమ్,
ఇత్యుక్తో రావణ శ్చాపి త్యక్త్వా హోమం త్వరాన్వితః.
బహి రాగా త్తత స్సర్వే ప్లవగా రాఘవాంతికమ్,
గత్వా నివేదయామాసు ర్హోమవిఘ్న కృతిం పునః. 21-23½

కాలేదు? మండోదరిని ఇతరు లెవ్వరును స్పృశింపకుండగ నంగదుడే యేల స్పృశించెను? ఈ యాశంకలకు సమాధాన మిట్లు చెప్పబడినది. (ఏమన) ఒకప్పుడు రావణుడు కైలాసమున కేగి పరమేశ్వరు నారాధింపగా, శంకరుడు పార్వతితో బ్రత్యక్షమయి, నీ యభీష్టమును గోరికొనుమని రావణునకుఁ జెప్పగా రావణుడు పార్వతీ సౌందర్యమునకు మోహితుడై యామెను దన కిప్పింపుమని శంకరునిఁబ్రార్థింప శంకరుడు నటులనే యామె నిచ్చెను. రావణు డామెను దీసికొని వచ్చుచుండ పార్వతి శ్రీమహా విష్ణుని మనమున స్మరించి తనకష్టమును గట్టెక్కింపుమని ప్రార్థించెను. శ్రీహరియును రావణుని మిత్రుని వేషముతో మధ్య మార్గమున రావణుని గలిసికొని యీమె యెవ్వతె? యని ప్రశ్నింపగా పార్వతి యని రావణుడు ప్రత్యుత్తర మిచ్చెను. అప్పు డతడు రావణునితో నిటులఁ జెప్పెను. ఓరి వెఱ్ఱివాడా! లోకములో నెవ్వడైనను తన భార్య నితరుని కిచ్చువాడుండునా? ఈమె పార్వతి కాదు. ఈమె నతని కిచ్చిరమ్ము. నీకు యథార్థమైన పార్వతిని జూపించెదనని చెప్ప, మాయామోహితుఁడై రావణుడామెను దిరిగి శంకరున కిచ్చివచ్చెను. అప్పుడు మిత్రరూపముతో నున్న భగవానుడు రావణుని మయుని గుహయొద్దకుఁదీసికొనిపోయి యచటనున్న మండోదరినిఁజూపించి యీమెయే పార్వతియని చెప్ప నమ్మి యామెను దీసికొనివచ్చు చుండెను. మిత్రరూపముతో వెంటవచ్చిన భగవానుడు కన్పడకుండగఁబోయెను.

రావణుడు మండోదరిని దీసికొని వచ్చుచుండ మధ్యమార్గములో దాను దేహబాధకు వెళ్ళవలసివచ్చి యచ్చటఁనొక చెట్టు మొదటఁగూర్చుండియున్న వాలినిజూచి యమెను దాను వచ్చుదనుక చూచుచుండుమని చెప్పి రావణుడు దేహ బాధకు వెళ్ళెను. వాలి పిదప నామెను బలాత్కరించి భోగింపగా వెంటనే యామెకు సద్యోగర్భమై కుమారుడు కూడ నప్పుడే పుట్టెను. రావణుడు వచ్చుచున్న జాడ కని పెట్టి వాలి తన కొడుకు నెత్తికొనిపోయెను. ఈ జరిగిన సంగతి రావణునకుఁ దెలియదు. మండోదరి భయముచేఁ జెప్పలేదు. మండోదరి యోనిసంభూతురాలు కానందున నామెకు పాతివ్రత్యభంగము గలుగలేదు. ప్రకృతమున. ఇవ్విధముగా మండోదరికి అంగదుడు కుమారుడు గాన నతడు తన తల్లిని దాకినవాడు గాన పైయాశంకలకు తావులేదు. ఇతరు లామెను స్పృశించినచో వెంటనే దగ్ధు లగుదురు, సందియము లేదు- అను మాతృగుప్త రామాయణకథ యిచ్చట ననుసంధేయము.

నాథా! నీ శత్రువు నీ ముందరనే నన్ను భూమిమీదఁ బడవేసి జుట్టుపుచ్చుకొని యీడ్చుచు బాధించుచుండగా, నీ హోమమేల కాల్పనా! నీ బ్రతుకేల? అని మండోదరి పలుకగా, రావణుఁడు వెంటనే హోమమును విడిచి తొందరగా, వెలుపలికి వచ్చెను. వెంటనే వానరులును రామచంద్రుని సమీపించి రావణుని హోమమునకు విఘాతమును జేసివచ్చితిమని చెప్పిరి.

పశ్చా న్మండోదరీ ప్రాహ రావణం సాంజలి ర్వచః,
మదుక్తం వచనం పూర్వం త్వయేషదపి న శ్రుతమ్.
అద్యవా భూమిజాం నీత్వా రాఘవాయ సమర్పయ,
విభీషణం భవా న్రాజ్యే త్వభిషిచ్య మయా సహ.
గత్వావనం తపశ్చర్యాం కర్తు మర్హసి సువ్రత! 24-26

పిదప మండోదరి ప్రాంజలియై రావణునితో నిటుల జెప్పెను. నాథా! నేను జెప్పిన మాటలను నీవింతదనుక వినకపోయి నందుకు ఫలమనుభవించితిని. ఇక నైనను సీతను దీసికొని వెళ్లి రామచంద్రమూర్తికి సమర్పింపుము విభీషణునకు రాజ్యాభిషేకము చేసి నాతో గూడ వనమున కేగి తపస్సు చేసికొనుము. ఇంక గృహస్థాశ్రమమున జేయదగినది లేదుకదా! యని చెప్పెను.

శ్రుత్వా తద్వచనం దశాననవిభు స్తామాహ మండోదరీం
రామం వేద్మి జనార్దనం తు మహిజాం లక్ష్మీం తథా వేద్మ్యహమ్,
తద్ధస్తా ద్వధ మాప్తు మేవ మహిజా నీతా వనాద్వై మయా
త్యక్త్వా దేహమరం కరాద్రఘుపతే ప్రాప్స్యామి విష్ణోః పదమ్. 27

ఆమాట విని రావణుడు మండోదరితో దన మనస్సులోని మాటను జెప్పెను. ఓ ప్రేయసీ! రాముడు భగవంతుడగు విష్ణువనియు, సీత లక్ష్మి యనియు, నా కిదివరకే తెలియును, రాముని చేతిలో మృతి నొంద దలచియే సీతను లంకకు దెచ్చితిని. రాముని చేతిలో, ఈ దేహమును విడిచి సద్గతి నొం గలను.

క్రియైకాఽద్య త్వయా కార్యా ప్రవిశ త్వం మయాఽనలమ్
మయా సహ ద్రుతం త్వం చ పరం పద మవాప్స్యసి,
ఇత్యుక్త్వాఽఽశరనాథోఽపి రథ మారుహ్య సత్వరమ్
రాక్షసై రావృతో యోద్ధుం ప్రతస్థే రాఘవేణ సః. 28-29

ప్రేయసీ! నీ వొకపని చేయవలయును. (అదియేమన) నేనెటులనో చచ్చుట నిక్కము, నీవుగూడ నాతో సహగమనము చేయుము. నీవుకూడ సద్గతిని బొందెదవు అని చెప్పి రావణుడు వెంటనే బంగరు రథమునెక్కి రక్కసులచే నావరింపబడి రామునితో యుద్ధముచేయఁ బయనమయ్యెను.

ముం ద్యగ్రే ప్రవిలోకితో నిజగృహా న్నిర్గచ్ఛతా తేన వై
కించి ద్దూరగతస్య తస్య మకుటో భూమౌ పపాత ద్రుతమ్,
తస్మా ద్భీతి ముపాగతోఽపి హృదయే పఞ్చాననో వై బహి
ర్ధైర్యం ప్రాప్య రణాంగణం ద్రుత మగాద్యోద్ధుం బలై రన్వితః. 30

రావణుడు మిక్కిలి యాగ్రహము గలవాడై వానరసైన్యముపై బాణ వర్షమును గురిపింపగా. కొందఱు వానరు లచ్చటనే మడిసిరి. కొందఱు గుండెలు బ్రద్దలై పడిరి. మఱికొందఱు ఛేదింపబడిన పార్శ్వభాగములు గలవార లయిరి. కొందఱు తెగిపోయిన చెవులు గలవారును, మఱికొందఱు శిరస్సులు తెగినవారలునై యుండిరి.

క్రుద్ధో రాత్రిచరాధిప స్తు సమరే శాఖామృగాణాం బలే
నారాచాంస్తు వవర్ష కేచన తదా శాఖామృగా స్సంహృతాః,
కేచి ద్భిన్నహృదో బభూవు రపరే పార్శ్వేష్వలం దారితాః
కేచి త్కర్ణవివర్జితాః కిల కృతాః కేచి చ్ఛిరోవర్జితాః. 31

రావణుడు మిక్కిలి యాగ్రహము కలవాడై వానరసైన్యముపై బాణవర్షమును గురిపింపగా. కొందఱు వానరు లచ్చటనే మడిసిరి. కొందఱు గుండెలు బ్రద్దలై పడిరి. మఱికొందఱు ఛేదింపబడిన పార్శ్వభాగములు గల వారలయిరి. కొందరు తెగిపోయిన చెవులు గలవారును, మఱికొందఱు శిరస్సులు తెగినవారలునై యుండిరి.

కేచి చ్ఛాఖామృగా స్తూర్ణం రాఘవం శరణం యయుః,
కేచి ద్దశ దిశో జగ్ము ర్దశాననభయా త్తదా. 32

మఱి కొందఱు వెంటనే పరుగు లిడుచు రాముని శరణు పొందిరి. కొందఱు వానరులు వాని భయముచే దశదిశలకుఁ బారిపోయిరి.

రాఘవో ముదితో యోద్ధుం రావణేన సమాగతః,
శరవర్షం వవర్షాఽథ నిశాచరపతౌ పునః. 33

పిదప రామచంద్రమూర్తి రావణునితో యుద్ధము చేయు నవకాశము దొరికెను గదా యని సంతోషించి యుద్ధమునకై వచ్చి రావణునిమీద శరవర్షము కురిపించు చుండెను.

పర్జన్యేన తు రాఘవో ఽనల మథో సార్పం తు సౌపర్ణత
స్సంఛిద్యా ఽశరనాయకోపరి తదా దివ్యాస్త్రజాలం పునః,
తత్యాజా ఽశరనాయకో ఽస్త్రనిచయం రామస్య చిచ్ఛేద వై
పశ్చా ద్రామదశాస్యయో స్తు సమరం ఘోరం బభూవాద్భుతమ్. 34

రావణుడు కూడ వెనుదీయక వెంటనే యాగ్నేయాస్త్రమును బ్రయోగింపగా, రామచంద్రమూర్తి పర్జన్యాస్త్రముచేతనే దానిని మరలించెను. రావణుడు సార్పాస్త్రమును బ్రయోగింపగా, రామచంద్రమూర్తి గారుడాస్త్రముచే దానిని హతమార్చెను. ఇట్లు రావణుడు ప్రయోగించెడి యస్త్రములకు బ్రత్యస్త్రములను బ్రయోగించుటయే కాక వానిమీదను దివ్యాస్త్రముల నన్నియు బ్రయోగించు చుండెను. కాని రావణు డా యస్త్రములను తన శస్త్రములచే ఛేదించు చుండెను. ఆ రామరావణుల యుద్ధము మహాఘోరము గాను, అద్భుతముగాను జరుగుచుండెను.

రామరావణయో ర్యుద్ధం ద్రష్టుకామా స్తదా ఽంబరే,
విమానేషు స్థితా దేవాః పశ్యంతి స్మ మహర్షయః.
సిద్ధవిద్యాధరాశ్చాపి గంధర్వా శ్చ సమాగతాః,
విమానసంస్థితా స్సర్వే కౌతుకా ద్దదృశు శ్చ తత్. 35-36

రామరావణ యుద్ధమును జూచుటకై దేవతలు మహర్షులుకూడ గగనమునందు విమానములలో నుండి చూచుచుండిరి. మఱియు సిద్ధులు విద్యాధరులు గంధర్వులు మొదలగువారు కూడ విమానముల మీద నుండి రామరావణ యుద్ధమును గుతూహలముతో జూచుచుండిరి.

రావణో నైకరూపాణి ధృత్వా మాయాబలా త్తదా,
ఏకైకం వానరం నైకే రావణాః పర్యవారయన్.
దశదిక్షు ప్రదృశ్యంతే రావణాః కోటిశ స్తదా,
అంతరిక్షస్థితా దేవా దృష్ట్వా తా న్విప్రదుద్రువుః. 37-38

రావణుడు పిదప తన మాయాబలముచే, అనేక రూపములను ధరించి యొక్కొక వానరునియొద్ద నొక్కొక రావణుడు ముట్టడించెను. ఎచ్చట చూచినను

యుద్ధభూమి యంతయు రావణ మయముగా నుండెను. కోట్లకొలది రావణులు కన్పడుచుండ దేవతలు కూడ భయపడి పారిపోవుచుండిరి.

యే రామస్య తు శక్తి మద్భుతతమాం జానంతి తే నిర్భయా
స్సంస్థాయే న విదంతి తే దశముఖా ద్భీత్వా ద్రుతం విద్రుతాః,
సద్యో భూమిసుతాపతి ర్దశముఖా న్నైకాంస్తు మాయామయా
నేకేనైవ శరేణ నాశ మనయ త్తం తుష్టువుః ఖే సురాః. 39

రామచంద్రమూర్తి యొక్క శక్తి సామర్థ్యములను దెలిసిన వారుమాత్రము నిర్భయులుగా నచటనుండి కదలకుండ నుండిరి. రాముని మహిమము దెలియని వారలు పారిపోవుచుండిరి. దేవతలు గూడ పరుగు లిడుటను జూచి రామచంద్రమూర్తి రాక్షసమాయను నశింప జేయు బాణమును విడువగా, అది మాయారావణుల నందఱను హతము చేసెను. అప్పుడు రామచంద్రమూర్తిని దేవతలు గగనమున స్తుతించు చుండిరి. (ఏమని స్తుతించుచుండి రనగా)

సూర్యోదయే యథా త్వంధతమ స్సర్వం వినశ్యతి,
రామబాణోదయే నష్టం దశానన సహస్రకమ్.
ఇత్యేవం తుష్టువు ర్దేవా వవర్షుః కుసుమా న్యలమ్,
రాఘవం స్తువతో దేవా న్హంతుం సద్యో దశాననః.
ఉత్పపాతాంబరం దేవా భీత్వా చక్రుః పలాయనమ్,
తదా వాలిసుతః క్రుద్ధో గగనం తు సముత్పతన్,
దశాననపదం ధృత్వా పాతయామాస భూతలే. 40-42½

సూర్యోదయ మగుటతోడనే గాఢతమస్సంతయు నెటుల నశించి పోవునో, రామబాణ ముదయించుట తోడనే మాయారావణులు నశించిరి అని స్తోత్రములు చేయుచు దేవతలు రామచంద్రమూర్తి మీద పుష్పవర్షము కురిపించుచుండ రావణుడు చూచి సహింపలేక దేవతలను జంపివేసెదనని పైకి గగనమున కెగురుచుండగా, దేవతలు భయపడి పారిపోవుచుండిరి. అప్పు డంగదుడు రావణునితో గూడ దానుగూడ పైకెగిరి రావణుని కాలిని బట్టుకొని క్రిందకు లాగి భూమిమీదఁ బడవైచెను.

తస్మా ద్దుఃఖ ముపేయివా న్దశముఖః క్రుద్ధో భుజంగో యథా
ని శ్శ్వస్యాఽశు సముత్థితో ఽధికశరాసారేణ శాఖామృగాన్,
భిన్నాంగా న కరోత్తథా రఘుపతిం బాణై ర్విషణ్ణం పునః
కుర్వ న్నుస్సహ తేజసా తు విలస న్నాసీ ద్రణస్యాంగణే. 43½

రావణుడు తనకొక వానరుని వలన గలిగిన పరాభవమునకు దుఃఖపడుచు తిరిగి లేచి రథారూఢుడై తొక్కత్రొక్కిన పాముచందమున బుసగొట్టుచు బాణవర్షముచే వానరుల నందఱను భిన్నాంగులనుగా జేయుచు, రామచంద్రమూర్తిని గూడ బాణవర్షములో ముంచుచు దుస్సహమయిన తేజస్సుతో రావణుడు రణరంగమున నొప్పుచుండెను.

దశాననం రథస్థం త మథోభాగే తు సంస్థితమ్
రాఘవం వీక్ష్య శక్రో౽పి రథం ప్రేషయతిస్మ సః. 44½

దేవేంద్రుడు పైనుండి చూచుచుండెనుగాన, రావణుడు రథముమీద నుండి యుద్ధము చేయుచుండగా, రామచంద్రమూర్తి నేలమీద నుండి యుద్ధము చేయుట బాగుగా లేదని యాలోచించి వెంటనే తన రథమును, తన గుఱ్ఱములను తన సారథిని, తన దివ్యాస్త్రములను రామచంద్రమూర్తికిఁ బంపెను.

శక్రప్రేషితరత్న భూషితరథం త్వారుహ్య రామో ద్రుతం
పఙ్త్క్యాస్యేన యుయోధ భైరవమభూ ద్యుద్ధం తదానీం ద్వయోః,
జేతవ్యం త్వితి రాఘవో దశముఖో మర్తవ్య మిత్యాత్మనా
తౌ కృత్వా దృఢనిర్ణయం తు సమరం ద్వ్యాచక్రతు ర్దుస్సహమ్. 45½

పిదప దేవేంద్రుడు పంపిన రత్నభూషితమైన దివ్యరథమును రామచంద్రమూర్తి యెక్కి రావణునితో యుద్ధము చేయుచుండెను. ఆ యిరువురకు ఘోరయుద్ధము జరుగుచుండెను. ఎట్లయినను రావణుని జయింపవలెనని రామచంద్రమూర్తియును, ఎట్లయినను రాముని చేతిలో జావవలయునని రావణుడును, దృఢనిశ్చయములతో వారలిరువురును దుస్సహమైన యుద్ధమును జేయుచుండిరి.

అభ్రం త్వభ్రనిభం సరిత్పతి రపి ప్రాయో౽బ్ధితుల్య స్తథా
శ్రీరామస్య చ రావణస్య చ తయో ర్యుద్ధం యథా౽భూత్తయోః,
ఇత్యేవం గగనే స్థితా దివిషదం ప్రాహు స్తదైవం పునః
స్వస్తి బ్రాహ్మణగోకులస్య వసతా ల్లోకో ప్యయం శాశ్వతః. 46½

గగనమునకు గగనమే యెట్లు సాటియో, సముద్రమునకు సముద్రమే యెట్లు సాటియో, అటులనే రామరావణుల యుద్ధమునకు రామరావణుల యుద్ధమే సాటిగాని మఱియొకటి సాటిలేదని గగనమున దేవతలు

తలంచుచుండిరి. మఱియు గోబ్రాహ్మణులకు శుభము చేకూరుగాక యనియు, రావణవధచే లోకము లన్నియు శాశ్వతముగా సుఖముగా నుండుగాత యనియు దేవతలు విమానముల యందుండి జపించుచుండిరి.

పశ్చా త్పజ్క్తిముఖ శ్శరై రనుపమై స్సూతం తు వివ్యాధ తం
కించ స్యందన ఏవ మాతలి రభూ త్సంపాతిత స్తచ్ఛరైః,
రథ్యాం స్తస్యఘానవై దశముఖః క్రుద్ధ స్తదీయం ధను
శ్చిచ్ఛేదాఽశు తదీయలాంఛన మథో సంతాడయామాస సః. 47½

పిదప రావణుడు తన శరవర్షముచే సారథియగు మాతలిని గొట్టగా, రాముని రథసారథి యయిన మాతలి రథముమీదను బడెను. పిదప రావణుడు గుఱ్ఱములను గూడ గొట్టుటకాక రాముని చేతిలో నున్న యైంద్రధనువును గూడ తన బాణములచే తుత్తునియలు చేసెను. ఇంతియేగాక, రథముమీదను లాంఛనముగా నున్న హనుమంతుని గూడ బాణముల దెబ్బలచే విషణ్ణునిగాఁ జేసెను.

తస్మా దాశ్వవరుహ్య మారుతి భుజా వారుహ్య సీతాపతౌ
యుధ్య త్యాశరనాయక స్తుపరిఘే నైవానిలస్యాఽత్మజమ్,
సంతాడ్యాశ్వకరో త్సుమూర్ఛిత మథో సస్మార రామో నిజమ్
దివ్యం స్యందన మాశు సోఽపి గగనా ద్రామాంతికం త్వాగతః. 48½

ఇట్లు సారథిని గుఱ్ఱములను గూడ రావణుడు పడునట్లు చేయగా వెంటనే రామచంద్రమూర్తి హనుమంతుని భుజములమీదను గూర్చుండి యుద్ధము చేయుచుండ, రావణుడు పరిఘాయుధముతో హనుమంతుని నొక వ్రేటు వేయ, హనుమంతుడును మూర్ఛితు డయ్యెను. పిదప రామచంద్రమూర్తి వైకుంఠములో నున్న తన దివ్య రథమును స్మరింపగా, వెంటనే వైకుంఠమునుండి దివ్యరథము గగన మార్గమున క్షణములో రామచంద్రుని సమీపమునకు వచ్చెను.

సూతో యత్ర తు దారుకోఽస్తి విశిఖా యత్ర స్థితా వైష్ణవాః
పద్మం యత్ర గదా స్థితే చ గరుడో యత్ర ధ్వజే సంస్థితః
యస్మి న్శైబ్యవలాహకాది తురగా శ్శార్ఙ్గం ధను ర్యత్ర వై
ఛత్రం చామర మప్యువాస చ రథే యస్మిం స్తు సౌవర్ణకమ్. 49½

దివ్యం తం రథ మన్వవేక్ష్య మహిజాజానిః ప్రణమ్యాఽఽశు తం
త్వారుహ్యాఽథ ముదాఽథ ముదాఽన్వితో ధనురలం ధృత్వాచ శార్ఙ్గం తతః
సంధాయాఽపి చ వైష్ణవాం స్తు విశిఖా న్ముక్త్వాఽఽశరాధీశ్వరే
చిచ్ఛేదాఽఽశు దశాస్యశీర్షదశకం శ్రీరామచంద్రప్రభుః. 50½

ఏ దివ్యరథమునకు దారుకుడు సారథిగా నుండునో, ఏరథమునందు వైష్ణవాస్త్రము లమర్చబడియుండునో, ఏ దివ్యరథమున గదా పద్మములు విలసిల్లుచుండునో, ఏ వైష్ణవరథమున గరుడధ్వజ ముండునో, ఏరథమున శార్ఙ్గ మను దివ్యధనుస్సు ఛత్రచామరములు నొప్పుచుండునో, ఆదివ్యరథమును రామచంద్రమూర్తి చూచి వెంటనే నమస్కరించి సంతసముతో దానిమీద నెక్కి వైష్ణవధనువును జేతపట్టి దివ్యాస్త్రముల నందు సంధించి రావణుని మీది కా దివ్యాస్త్రములను విడువగా వెళ్ళి రావణుని పదితలలను వెంటనే క్రమముగా ఛేదించెను.

తచ్ఛిన్నాని శిరాంసి చాంబర మరం తూ త్ప్లుత్య సీతాపతేః
పాదద్వంద్వసమీప ఏవ నమనం కర్తుం యథాఽథాఽపతన్,
భూయోఽప్యాశరనాయకస్య సహసోద్భూతాని శీర్షా ణ్యథో
తుల్యాన్యేవ నవాని తా న్యపి పున శ్చిచ్ఛేద రామ శ్శరైః. 51

ఇట్లు రామబాణములచే ఛేదింపబడిన యారావణుని తలలు గగనమున కెగిరి తిరిగివచ్చి రామచంద్రుని పాదారవిందములకుఁ బ్రణమిల్లుచున్నవి వలె రామపాదముల సమీపమున బడుచుండెను. కాని రావణుని శిరస్సులు వెంటనే క్రొత్తవి బయలు దేరుచుండెను. రామచంద్రమూర్తి వానిని దెగ నరుకుచుండెను.

ఏవం తస్య శిరాంసి చైకశతశ శ్చిచ్ఛేద రామ స్తదా
తుల్యాన్యేవ సముద్భవంతి చ పున శ్శీర్షాణి తస్యాద్భుతమ్,
నాపశ్య ద్రఘునందనో దశముఖస్యాంతం తతశ్శాంతవా
న్నామోఽనేకవిధం హృదా పునరలం సంచింతయ న్సంస్థితః. 52

ఇవ్విధముగా రావణుని తలలను నూటయొకమాఱు రామచంద్రమూర్తి ఛేదించెను గాని సమానమైన క్రొత్త తలలు మొలుచుచుండుటవలన రావణుని కంతము కన్పడక పోయెనని రామచంద్రమూర్తి యనేక విధముల మనస్సున నాలోచించుచుండెను.

ఏతస్మి న్సమయే మహర్షి రగమ త్తస్యాంతికం కుంభజో
రామేణాఽథ సుపూజితోఽవద దిదం వాక్యం మహర్షి స్తతః,
శ్రీరామోపదిశామి తేఽర్కహృదయం సర్వాహితోన్మూలకం
త్విత్యుక్త్వోపదిదేశ సూర్యహృదయం త్వేవం మునీ రాఘవమ్. 53½

ఈ సమయమున రామచంద్రమూర్తి సమీపమునకు అగస్త్యమహర్షి వచ్చి రామచంద్రమూర్తిచేఁ బూజింపబడి యిటుల శ్రీరామునితోఁ బలికెను. రామచంద్రా! శత్రువిజయమునకై నీకు ఆదిత్యహృదయము నుపదేశించెదను. అది సర్వశత్రునాశకర మయినది యని చెప్పి వెంటనే రామచంద్రమూర్తికి అగ స్త్యమునీంద్రు డీ విధముగ నుపదేశించెను.

ఆదిత్య స్సవితా ఖగ శ్చ తపన స్త్వష్టా రవి ర్భాస్కరో
మార్తాండ శ్చ మరీచిమాం స్తిమిరహృద్భాను ర్గ్రహాణాం ప్రభుః,
విష్ణు శ్శంభు రయం ప్రజాపతి రయం కాలో మరుత్వా నయం
ధ్యాత్వైవం మనుజో ధ్రువం తు లభతేఽభీష్టస్య సిద్ధిం ద్రుతమ్. 54½

ఆదిత్యుడు, సవిత, ఖగుడు, తపనుడు, త్వష్ట, రవి, భాస్కరుడు, మార్తాండుడు, మరీచిమంతుడు తిమిరహృత్తు, భానుడు, గ్రహరాట్ అని యీనామములచే నాదిత్యుని. స్తుతించి యితడే విష్ణువు, ఇతడే శివుడు, ఈయాదిత్యుడే బ్రహ్మ, ఈయాదిత్యుడే యింద్రుడు, ఈతడే కాలుడు అని యితనిని సర్వాత్మకునిగా ధ్యానించుచున్న మనుజు డభీష్టసిద్ధిని దప్పక పొందగలడు.

హర్యశ్వాయ నమో నమోఽస్తు రుచయే సూరాయ తస్మై నమః
శత్రుఘ్నాయ నమో నమోఽస్తు రవయే సప్తార్చిషే వై నమః,
ఏవం త్వాపది కీర్తయం స్తు మనుజో ముక్తో భవే దాపదో
యుద్ధేఽల్పోపి జగత్పతేస్తు హృదయం జప్త్వా జయం ప్రాప్స్యతి. 55½

మఱియు హర్యశ్వునకు నమస్కారము, రుచికి నమస్కారము, సూర్యునకు నమస్కారము, శత్రుసంహారకునకు నమస్కారము, రవికి నమస్కారము, సప్తార్చిషునకు నమస్కారము అని యాదిత్యుని, నమస్కరించిన మానవుడు ఆపదలనుండి విముక్తు డగును. మఱియు, యుద్ధములో నెంత యల్పుడుగా నుండిన వాడైనను పైవిధముగ ఆదిత్యహృదయమును జపించినచో, యుద్ధములో శత్రువును జయింపగలడు.

తస్యైవం హ్యుపదిశ్య సూర్యహృదయం ప్రాగా న్మని స్స్వాశ్రమమ్
పశ్చా ద్భూమిసుతాపతి స్త్రిగుణితం తద్వై జజాప ద్రుతమ్,
ఏతస్మి న్సమయేఽవద ద్రఘుపతిం రాత్రిం చ రేశానుజ
*స్తన్నాభా వమృతాన్వితోఽస్తి కలశ స్తం శోషయ త్వం విభో. 56½

ఇట్లు రామచంద్రమూర్తికి అగస్త్యుడు ఆదిత్య హృదయము నుపదేశించి తన యాశ్రమమునకు వెళ్ళిపోయెను-పిదప రామచంద్రమూర్తియును ఆదిత్య హృదయమును మూడు పర్యాయములు జపించెను. ఈ సమయమున విభీషణుడు రామచంద్రమూర్తియొద్దకు వచ్చి యిటులఁ జెప్పెను. రామచంద్రా! నాకుగూడ నిపుడు స్మృతికి వచ్చెను. రావణుని *నాభియందు అమృతకలశ మొకటి యున్నది. దానిని నీవు లాగివేసినగాని యితడు చావడు, కావున వెంటనే దానిని శోషింప జేయుమనియెను.

---

*తన్నాభావమృతకలశ ఇతి-అత్రేయం పౌరాణికీ గాథానుసంధేయా, పురా కదాచన దేవాః పూర్వదేవా శ్చ వారిధిం మమంథుః, అంతత స్సుధాభాండ స్సముద్భూత స్తదానయనావసరే తస్మా త్స్రవంతీ రమృతధారాః పరానభిజ్ఞాత మదితి స్స్వావర్ణకలశే సంస్థాప్య తదగ్రం చైలాగ్రేణ దృఢ మాబధ్యైకత్ర తం స్థాపయామాస. తత శ్చిరాయ సోఽప్యమృత కలశః కైకస్యా స్సంప్రాప్తో బభూవ, సాఽపి త మాత్మజాయ దశాననాయ క్రీడార్థ మేకదా దదౌ సచ ఫల భ్రాంత్యా త మంతర్గత మాచచార త మేత ముదంతం విశ్రవసే కథయంత్యాః కైకస్యాః గర్భే స్థితో విభీషణ శ్శృత వాన్, తద్రహస్య మధునా రామచంద్రాయ విభీషణః ప్రోక్తవా నితి పౌరాణికీ గాథాఽనుసంధేయా.

*నాభియం దమృత కలశ మొకటి యున్నది-అమృతకలశ మెట్లు రావణుని నాభియందున్నదని యాశంక కలుగును దానికి కీ పురాణ గాథ యనుసంధేయము. పూర్వ మొకప్పుడు దేవతలును పూర్వదేవతలును రాక్షసులును క్షీరసముద్రమును అమృతోత్పాదనమునకై మథింపగా, తుదకు దానిలో నుండి కలశము పుట్టెను. దానినివతలకు దీసికొని వచ్చుచుండ నమృత కలశములోనుండి యమృతధారలు క్రిందఁబడగా, అదితి చూచి సువర్ణకలశములో అమృతబిందువుల నెత్తి పెట్టి యాసువర్ణకలశము యొక్క మూతిని గుడ్డతో గట్టి పదిలముగా నొక చోట దాచెను. పిమ్మటఁ గొంతకాలమునకు రావణుని తల్లయిన కైకసి యాకలశమును సంగ్రహించెను. ఆ కైకసికూడ నొకదినమున పిల్లవాడుగా నున్న రావణునకు క్రీడార్థమై (ఆడుకొనుటకై) దానినివ్వగా రావణుడు పండను భ్రాంతితో దానిని మ్రింగెను. రావణు డమృత కలశమును మ్రింగెనను సంగతి కైకసి తనభర్తయగు విశ్రవసునితో జెప్పుచుండగా, కైకసిగర్భములో నున్న విభీషణుడు, రావణుడమృత కలశమును మ్రింగిన సంగతిని వినియుండెను. ఆ రహస్యమిప్పుడు స్మృతికి వచ్చి రామచంద్రమూర్తికి విభీషణుడు చెప్పెనను పురాణగాథ యిచట ననుసంధానము చేసికొనదగి యున్నది.

శ్రుత్వా తద్వచనం ముదన్వితమనాః జాజ్వల్యమానం తథా
లోకానాం భయనాశనం రఘుపతి స్సమ్మంత్ర్య చాస్త్రం తదా,
సంధాయాఽఽశు ధను ష్యలం దశముఖస్యోరస్స్థలే పాతయ
ద్గత్వా తద్ధృదయం ప్రవిశ్య కలశం సౌధం తదాఽశోషయత్. 57½

ఆ మాట విని రామచంద్రమూర్తి మిక్కిలి సంతోషించి లోకముల భయమును దొలగించు దేదీప్యమాన మయిన పావకాస్త్రమును ధనువునందుంచి యభిమంత్రించి యాయస్త్రమును రావణుని వక్షస్స్థలమునందు విడువగా, ఆ పావకాస్త్రము రావణుని హృదయములో బ్రవేశించి నాభియందున్న యమృత కలశమును శోషింపజేసెను.

కించ తత్కలశం తస్య చాంత్రై స్సహ బహిర్గతమ్,
చకార పావకాస్త్రం త త్త్రత్రస్థాశ్చ *చతుర్దశ.
ద్విరేఫా బహి రాగత్య నత్వా రామం తదాఽఽత్మనామ్,
పూర్వవృత్తం నివేద్యాఽఽశు గతా స్స్వర్గం తదాజ్ఞయా. 58-59

---

*చతుర్దశద్విరేఫా ఇతి-చతుర్దశద్విరేఫా అమృతకలశే కథ మవసన్-తేకే-ప్రతిమాదహనం కి మిత్యత్రేయం పౌరాణికీ గాథానుసంధేయా-తత్ర్భ్రమ రేష్వేక ఏవం రామ మవదత్-అహం మృత్యు స్సర్వేఽప్యేతే మదీయానుచర్య స్సంధి దేవతాః. సర్వేఽపి వయం నిజరూపైః కస్య చి త్స్థలస్య గతాః పున రాగమనసమయే కుత్రచి త్త్రైకసీ త్వమృతకలశస్య సంధి బంధ మాచరతిస్మ, నిరీక్ష్య తం సర్వేపి వయం ద్విరేఫాకృతయ స్తదంతఃప్రవిష్టాః, తదేత దవిజ్ఞాయ సాపి ద్రుఢం సంధిబంధ మమృతకలశస్యాకరోత్, త దుత్తరక్షణ ఏవ దశాననోఽపి మాత్రా క్రీడార్థం వితీర్ణ మమృతకలశం హృదంతర్గత మకరోత్, తతో బహిరాగంతు మశక్తా స్తత్రైవ స్థితా వయ మేతావత్, అధునా త్వత్ప్రసాదా ద్విముక్తాశ్చాభూమ, అస్మాకం నిజశరీరాణి దశాననేన నిజగృహద్వార పార్శ్వయోః ప్రతిమారూపేణ స్థాపితాని ధృత్వా చ తాని నిజలోకం వ్రజామ. ఇత్యుక్త్వా తత్ప్రతిమారూప నిజశరీరాణి విధృత్య నిజలోకం యదా వవ్రజు స్తత్ప్రతిమా శ్చ దగ్ధా ఇవ బభూవు రితి నారదీయశ్రీరామకథాతరంగిణీకథాఽత్రానుసంధేయా -

*పూర్వవృత్తాంతము-అమృతకలశములో పదునాలుగు తుమ్మెద లెట్లుండెను. ఆ తుమ్మెదలెవ్వరు? రావణుని గృహమున స్థాపింపబడిన ప్రతిమలు దగులబడుట యేమిటి? అవి తమ పూర్వ వృత్తాంత మేమని చెప్పెను? అను విషయమున నీ పురాణగాథ యిచట ననుసంధేయము. పూర్వవృత్తాంతమును రామచంద్రమూర్తితో నొకతుమ్మెద యీ క్రింది విధముగాఁ జెప్పినట్లు తెలియబడుచున్నది. ఆ తుమ్మెదలలో నొక తుమ్మెద రామచంద్రునితో నిటుల జెప్పెను. రామచంద్రా! నేను మృత్యుదేవతను. వీరలందరు నాపరిచారికలగు సంధిదేవతలు. మేము

ఇదియునుంగాక, రామచంద్రమూర్తిచే విడువబడిన పావకాస్త్రము రావణుని నాభియందున్న యమృతకలశమును వాని ప్రేగులతోగూడ బయటకు లాగి పడవైచెను ఆ కలశము దూరముగా నెగిరిపడుటలో దాని మూత విడిపోయెను ఆ యమృతకలశములో నున్న *పదునాలుగు తుమ్మెదలు బయటకు వచ్చి రామచంద్ర మూర్తికి నమస్కరించి తమ పూర్వవృత్తాంతమును జెప్పి రామానుజ్ఞ నొంది నిజరూపములతో స్వర్గమున కేగెను

తత్కాలే రావణగృహే స్థాపితాః ప్రతిమా అపి,
దగ్ధా బభూవు రాశ్చర్యం కి మతః పర మస్తి వై. 60

ఆసమయమున రావణుని గృహద్వారమున స్థాపింపబడిన పదునాలుగు ప్రతిమలు దగ్ధము లయ్యెను ఇంతకంటె పరమాశ్చర్య మేమి యున్నది

పశ్చా ద్రాఘవముక్తదివ్యవిశిఖచ్ఛిన్నోత్తమాంగో పత
ద్భూమ్యాం పజ్క్తి ముఖో యథా కులిశభృత్సంఛిన్నపక్షో ఽచలః,
పశ్చా ద్రాత్రిచరా హతాధిపతయ స్తే దుద్రువు స్సర్వతః
కేచిద్రావణ మందిరం ప్రతిగతా వక్తుం మృతిం రక్షసః. 61½

పిదప రామచంద్రమూర్తి దివ్యాస్త్రముల నెక్కుపెట్టి కొట్టగా నవి వెళ్ళి రావణుని శిరస్సులను ఛేదించివైచెను వజ్రాయుధముచే దేవేంద్రునిచే దెగగొట్టబడిన

పదునలుగురము కలిసి యొక తావునకు వెళ్ళి తిరిగి వచ్చుచున్న సమయములో నొకచోటను కైకసి యీ యమృతకలశమునకు సంధి బందము (మూతిని బిగించుట) చేయుటకు మూతిని విప్పి తిరిగి బాగుగ సంధి బంధము చేయు ప్రయత్నములో నుండ మేమందఱము దానిని జూచి తుమ్మెదల రూపములను ధరించి మాశరీరముల నొక చోటనుంచి యాయమృతకలశములో బ్రవేశించితిమి మేము లోపల నుండగనే యాకైకసి యమృతకలశమును దృఢముగా సంధిబంధము చేసి కుమారుడయిన రావణున కాడుకొనుటకై యిచ్చెను రావణుడు దానిని మ్రింగెను అందువలన మేము వెలుపలికివచ్చు నవకాశము లేక యచ్చటనే యింతదనుక యుండిపోతిమి ఇప్పుడు నీ యనుగ్రమువలన మేము విక్తుల మైతిమి మానిజ శరీరములను రావణుడు తీసికొని పోయి తన గృహద్వారమునకు నిఱుపార్శ్వముల యందున నలంకారమునకై పాతిపెట్టెను బొమ్మలుగా నచ్చట మాశరీరములు స్థాపింపబడియున్నవి మా నిజరూపములను మేము ధరించి మా లోకమునకు వెళ్ళెదమని చెప్పి యచ్చట రావణమందిరమున ప్రతిమారూపములుగా నున్న తమ శరీరములను ధరించి వారలెప్పుడు వెళ్ళిరో, అచ్చటి ప్రతిమలు దగులబడినట్లు అదృశ్యము లయ్యెను అనియెడి నారదీయ శ్రీరామకదాతరంగిణి కథ యిచట ననుసంధేయము

పర్వతము నేలగూలినట్లు రావణుడు కూడ ఛిన్న శిరస్కుడై భూమిమీదఁ బడెను. ఇట్లు తమ ప్రభువగు రావణుడు హతుడగుటతోడనే నాథుడు లేనివారలై మిగిలిన రక్కసులు నలుదిశలకు బరుగులిడి పారిపోయిరి. కొందఱు రక్కసులు రావణుని మరణవార్తను జెప్పుటకై రావణ మందిరమున కేగిరి.

పశ్యతాం సర్వభూతానాం తేజ స్తస్య దురాత్మనః,
రాఘవం ప్రవివేశాఽ*శు సురా స్సర్వేఽతి విస్మితాః,
విస్మితా న్నారదః ప్రాహ సురర్షి ర్ద్విజా న్త్రతి.
ద్వేషా త్సదా రామమేవ హృది రాత్రించరాధిపః,
భావయ న్త్రత్యహం స్వప్నే పశ్యంస్తం ముక్తి మాప సః. 62-64½

అందఱు చూచుచుండగనే రావణుని బొందిలో నున్న తేజస్సు వచ్చి రామచంద్రమూర్తిలోఁ బ్రవేశింపగా, దేవతలు కడు విస్మితు లయిరి. (ఈ పాపిష్ఠున కెట్లు సద్గతి కలిగెనని యాశ్చర్య పడిరి.) అప్పుడు నారదమహర్షి దేవతలతో నిట్లు చెప్పెను. ఓ దేవతలారా! మీర లాశ్చర్యపడవలసిన పనిలేదు.(ఏలనన)ఈ రావణుడు రాముని యందలి ద్వేషముచేతను, శ్రీరామునే యెప్పుడు హృదయమునందు భావన చేయుచుండెను. స్వప్నములో గూడ రామునే చూచు చుండెడివాడు.*అందువలన (సదా శ్రీరామస్మరణాదుల వలన) అతడు ముక్తి నొందగలిగె (నని నారదుడు దేవతలకుఁ జెప్పెను.)

---

*అత్రేద మనదేయమ్ "పాపిష్ఠో వా దురాత్మా పరధన పరదారేషు సక్తో యది స్యా న్నిత్యం స్నేహా ద్భయాద్వా రఘుకులతిలకం బావయ న్సంపరేతః, గత్వా శుద్ధాంత రంగో భవశతజనితానేకదోషై ర్విముక్త, స్సద్యో రామస్య విష్ణో స్సురవరవినుతం యాతి వైకుంఠ మాద్యమ్. ఇతి కౌశి కోక్తేః.

*అందువలన నతడు ముక్తినొందకలిగెను-ఇటులనే విశ్వామిత్రప్రోక్తమయిన రామాయణమున జెప్పబడినది. (ఎట్లన) "పాపిష్ఠుడైనను, దురాత్ముడైనను, పరధన పరదారాసక్తు డైనను, ఎట్టి వాడైనను, స్నేహముచేతనుగాని, బయముచేతనుగాని యెట్లయినను రఘుకుల తిలకమగు శ్రీరామచంద్రుని స్మరణము కలిగియుండిన యెడల, వాడు మృతినొందు సమయమున నిర్మలచిత్తుడై యనేక కోటిజన్మార్జిత పాపసంచయమునుండి కూడ విముక్తుడయి వైకుంఠమును బొందగలడని (చెప్పెను)

పశ్చా దృక్షపతి స్తు దుందుభి మథాఽఽదా యైక ముత్సాహతో,
నిర్గత్య క్షణమాత్ర ఏవ తు దిశో గత్వాఽభితో రావణమ్,
శ్రీరామేణ హతం నివేద్య మహతా ఘోషేణ తద్దుందుభే
శ్శ్రీరామస్య జయం చ భూమితనయాప్రాప్తిం సమాగా త్పునః. 65½

పిదప జాంబవంతుడు దుందుభిని దీసికొని మెడకు దగిలించుకొని డప్పు వేయుటకై యుత్సాహముతో బయలుదేరి క్షణములో సకలదిక్కుల యందును, శ్రీరామునిచే రావణుడు చంపబడె ననియు, రామచంద్రమూర్తికి జయము కలిగె ననియు, సీతను రామచంద్రమూర్తి తిరిగి పొందగలి గెననియు, చాటింపుచేసి తిరిగి క్షణములో శ్రీరాముని సన్నిధి కేతెంచెను.

కించాభ్రే సురదుందుభి శ్చ నితరా మాఘోషితోఽభూ త్సురై
స్తత్కాలే సుమవృష్టి రంబరతలా ద్రామ ప్రభౌ చాఽపతత్,
సిద్ధా స్తుష్టువు రాశు రాఘవ మలం దేవా స్తథా కిన్నరాః
గంధర్వాశ్చ జగు స్తదీయచరితం ప్రాపు ర్ముదం తాపసాః, 66½

జాంబవంతుడు దుందుభి మ్రోగించుచు బయలుదేరినపుడు దేవతలు కూడ దేవదుందుభులను మ్రోగించిరి. పుష్పవర్షము కూడ దేవతలు కురిపించిరి. దేవతలు సిద్ధులు మహర్షులు మొదలగు వారందఱును శ్రీరామచంద్రుని స్తుతించుచుండిరి. గంధర్వులు గానము చేయుచుండిరి. తాపసు లానందముతో నుండిరి.

దేవాః ప్రాహు రథో విరించిపురుహూతాద్యాస్తు సీతాపతిమ్
స్వామి న్మార మిమం దశాస్యహతకం దేవద్విజాపీడకమ్,
హత్వా త్వం సమరే సమస్తజగతామచ్యాఽకరో శ్శం ధ్రువమ్
లోకక్షేమకరస్య తే నమ ఇదం దైవం త్వయా గృహ్యతామ్. 67½

పిదప బ్రహ్మేంద్రాది దేవతలు శ్రీరామచంద్రమూర్తితో నిటుల విన్నవించిరి. స్వామీ! దేవబ్రాహ్మణులను హింసపెట్టిన దుర్మార్గుడగు రావణుని జంపి త్రిలోకములకు సుఖము నొనగూర్చితివి. ఇట్టి లోకక్షేమంకరుడవగు నీకు మేము వందనము లర్పించుటకంటె వేఱొండు చేయజాలము గాన మావందన మిదిగో గ్రహింపుమనిరి.

ఇతి దేవాదయ స్సర్వే తుష్టచిత్తా స్తదా పునః
రామచంద్రం విమానస్థా స్తుష్టువు ర్బహుధా తదా,
గంధర్వాశ్చ జగు స్సద్యో ననృతు శ్చాప్సరోగణాః,
రాఘవస్య యశస్తత్ర బహుధా ఒకీర్తయ న్బుధాః. 69½

ఇట్లు దేవతలు విమానములయందుండి సంతుష్టాంతరంగములతో ననేకవిధములుగ స్తుతించి నుతించిరి. గంధర్వులు సంగీతము పాడుచుండిరి. అప్సరసలు నృత్యముల జేసిరి. బుధులు రాముని చరిత్రమును గొనియాడిరి.

ఆశ్చర్య రామాయణే యుద్ధకాండే వింశసర్గ స్సమాప్తః

ఆశ్చర్య రామాయణమున యుద్ధకాండమున నిఱువదియవ సర్గము సమాప్తము.

****

ఏకవింశ స్సర్గః - ఇఋవది యొకటవసర్గము

తతో భర్తృమృతిం శ్రుత్వా రాక్షసీభి స్తు వేష్టితా,
మండోదరీ సమేత్యాఽశు వీక్ష్య తం బహుధా రుదత్. 1

పిదప రావణవధను మండోదరి విని కొంతతడవు దుఃఖించి రాక్షస స్త్రీలనుగూడ వెంటనిడుకొని రావణుని మృత కళేబరమున్న చోటునకు వచ్చి నేల (బడియున్న రావణుని(జూచి యిట్లు విలపింప దొడగెను.

పూర్వం యేన సముద్ధృత శ్శివగిరి ర్యేన త్రిలోకీజితా
దోర్భ్యా మన్యభుజై ర్న జా త్వవసర శ్శస్త్రస్య యస్యాఽప్యభూత్,
తం త్వాం కశ్చన మానవో భుజయుగం లబ్ధ్వా జఘానాధునా
హా త్వం వ్యర్థభుజోఽసి రాక్షసపతే*దైవేబలే దుర్బలే. 2

పూర్వమెవ్వ డనాయాసముగా రెండుచేతులతో కైలాసపర్వతము నెత్తివైచెనో, ఎవడు త్రిలోకములను జయించెనో, ఎవ్వని శస్త్రమునకు రెండు భుజములు తప్ప నితర భుజముల యవసర మింతదనుగ కలుగక పోయెనో, అట్టి యిఋవది భుజములు గల నిన్ను ద్విభుజుడగు నొక మానవుడు చంపెనా! *దైవబలమొకటి లేనందువలన నివన్నియు నెన్నియుండినను వ్యర్థభుజములు గలవాడవైతివి గదా! అని విలపించెను.

---

*దైవే బలే దుర్బలే-ఏవ మన్యత్రాపి సంద్పశ్యతే- "జాతి ర్బ్రహ్మకులేఽగ్రజో ధనపతి ర్యః కుంభకర్ణోఽనుజః, పుత్ర శ్శక్రజయీ స్వయం దశశిరాః పూర్ణా భుజా వింశతిః దైత్యాః కామచరా రథ శ్చ విజయీ పారే సముద్రం గృహం సర్వం నిష్ఫలితం బభూవ విధినా దైవే బలే దుర్బలే.

దుర్గం త్రికూటం పరిఘా సముద్రః రక్షాంసి యోధాః ధనద శ్చ విత్తం
సంజీవినీ యస్య ముఖాగ్రవిద్యా సరావణః కాలవశా ద్వినష్టః. ఇతి-

*దైవబలమొకటి లేనందువలన-

ఇటులనే మఱియొకఋగూడ వర్ణించి యుండిరి. "జననమా బ్రహ్మవంశము అన్నయా నవనిధులుగల కుబేరుడు యుండెను, తమ్ముడా త్రిలోకములను జయించిన కుంభకర్ణుడు,

విలపంత్యాం తదా తస్యాం దుఃఖిత స్స న్విభీషణః,
ఏవం రురోద నితరాం శిరస్తాడనపూర్వకమ్. 3

ఇట్లు మండోదరి విలపించుచుండగా, విభీషణుడుకూడ భ్రాతృ మరణమునకు దుఃఖించుచు నెత్తి బాదుకొనుచు నిటుల విలపింప దొడగెను.

సిద్ధవిద్యాధరస్త్రీణాం పరిష్వంగం విహాయ కిమ్,
భువ మాలింగతి భ్రాతః భవా న్స్వర్గాతిగం పురమ్.
త్యక్త్వా స్వర్గం ప్రయాతో వా శిరఃపుష్పై శ్శివార్చనమ్,
త్యక్త్వా సమర దేవ్యా స్తు పూజా మద్య కరోషి వా.
దిక్పాలకార్చితాంఘ్రి స్త్వం కంకగృధ్రార్చితో ఽసి వా,
భ్రాత ర్మే హితవాక్యాని తృణీకృత్య భవాం స్తు నః,
కృత్వా దుఃఖాంబుధౌ మగ్నా నేవం స్వర్గం గతో ఽసి వా. 4-6½

అన్నా! విద్యాధరస్త్రీలు మొదలగు స్త్రీల యాలింగనమును విడిచి రణభూమి నిటుల నాలింగనము చేయుచుంటివా? స్వర్గ పురమును మించియున్న లంకాపురమును విడిచి స్వర్గపురి కేగితివా? శిరస్సు లనియెడి పూవులచే శివార్చనము మాని నేడు సమర దేవతా రాధనము చేయుచుంటివా? దిక్పాలకులచేఁబూడింపబడిన పాదములు గల నీ విపుడు గద్దలు మొదలగు వానిచే సేవింపబడుచుంటివా? అన్నా! నేను జెప్పిన మాటలను తృణీకరించి మమ్ముల నందఱను దుఃఖసముద్రములో ముంచివేసి స్వర్గమున కేగితివా? (యని విభీషణుడు విలపించుచుండెను.)

ఇత్యేవం విలపంతం తం తథా మండోదరీ మపి,
రాఘవ స్సాంత్వయ న్నేవ మువాచ వచనం తతః. 7½

పుత్త్రుని విచారింతుమా యింద్రుని జయించిన యింద్రజిత్తు ఆలోచనమునకు బుద్ధిలేదా యనిన నీవు పదితలలు గలవాడవు, చేతులా యిరువది పరివారమును విచారింతుమా కామచారు లగు దైత్యులు, నీరథమా జయశీలమయిన రథము, నీ నివాసమా సముద్రపు టవతలియొడ్డునందుండెను. ఇన్నియు దైవబలము తక్కువగుటచే నిష్ఫలముల య్యెనని (వర్ణింపబడెను.)

మఱియు నిటుల వర్ణింపబడెను. ఏ రావణుని పురమునకు దుర్గమా త్రికూటపర్వతము, కోటకందకమా సముద్రము, యోధులా రక్కసులు, ధనమా కుబేరుడు, విద్యయా సంజీవినీవిద్య, అట్టి రావణుడు కూడ కాలవశమున మృతి జెందెనని వర్ణింపబడెను.

ఇట్లు విలపించుచున్న విభీషణుని మండోదరినిగూడ రామచంద్రమూర్తి యోదార్చి యిట్లు శాంతివాక్యములను జెప్పదొడగెను.

అవిద్యామూలతో జాతా దారాః పుత్త్రాశ్చ బంధవః,
విచారే కస్య కో నూనం సర్వం మాయామయం ధ్రువమ్. 8½

మండోదరి! దారపుత్రాదులు కాని బందుగులుగాని తత్త్వ విచారము చేసినచో, అవిద్యామూలకముగా నేర్పడిరి. విచారించినచో నొకనికి నింకొకనికి నెట్టి సంబంధమునులేదు. ఇది యంతయు మాయామయము, ఈ సంసారమంతయు కల్ల (యని చెప్పెను)

ఇతి మండోదరీ తేన బోధితా ప్రాహ రాఘవమ్,
కష్టా త్కష్టతమం స్త్రీణాం వైధవ్యం మహిజాపతే,
కథం సహిష్యే త దిద మితి శోచా మ్యహం పునః. 9-10½

ఇట్లు మండోదరి శ్రీరామునిచే నోదార్పబడి పిదప నంజలి ఘటించి యిట్లు పలికెను. స్వామి! నీకుఁ దెలియని ధర్మము లేదు. కాని స్త్రీలకు వైధవ్య మనునది కష్టములలో కెల్లకష్టమైనది. దానిని నేనెట్లు సహింపగలనా యని దుఃఖపడుచుంటిని.

ధన్యా రామ! త్వయా మాతా ధన్యో రామ త్వయా పితా,
ధన్యో రామ త్వయా వంశః పరదారా న్న పశ్యసి.
సాధు సాధు మహాదేవ! సాధు రామ నమోఽస్తు తే,
అనుజ్ఞాం దీయతాం మహ్యం భర్త్రా సహగతే స్త్వయా.
హృదయే మమ తిష్ఠ త్వం శాంతరూపయుతః ప్రభో!
యావ ద్దేహం త్యజేయం చ పత్యా సహ చితౌ స్థితా. 11-13

రామచంద్రా! పరస్త్రీని గన్నెత్తి నీవు చూచి యెరుగనందున నిట్టి నిన్నుగన్న నీ తల్లిదండ్రులు ధన్యాత్ము లగుటయే కాక నీ వంశము గూడ ధన్య మయ్యెను. రామచంద్రా! నీకు నమస్కారమ్ము భర్తతో గూడ సహగమనమునకు ననుజ్ఞ నిమ్ము. నాకొక వరము నీయవలయును. (ఏమన). నే నీ దేహమును వదలుటకై భర్తృచితియందు నేను బ్రవేశించబోవునపుడు నీవు శాంతరూపముతో నా హృదయ పుండరీకమున నివసింపవలయును. ఇదియే నా కోరిక యని చెప్పెను.

ఇతి త ద్వచనం శ్రుత్వా రాఘవం ప్రాహ సాదరమ్,
దేవి! తే వర మద్యాహం దదామి శృణు సువ్రతే.
*సదా దశాననచితి ర్జ్వలితా స్యా ద్యథా తథా,
కరిష్యామి న వైధవ్యం భవతా త్తే తతో ధ్రువమ్.
విభీషణ గృహే స్థిత్వా మండోదరి! మహాశయే,
చిరం రాజ్యసుఖం భుంక్ష్వ మా శోకం కురు సువ్రతే,
ఇత్యుక్త్వా సాంత్వితా దేవీ జగామ నిజ మందిరం. 14-16½

*మండోదరి చెప్పిన మాట విని రామచంద్రమూర్తి యామె విషయమై కరుణించి యిటులఁ బలికెను. "అమ్మా! నీకు వైధవ్యము లేకుండ నొక యుపాయము జేసెదను. (అది యేమనగా) రావణుని కాష్ఠము చల్లారకుండ నుండునట్లును, ఎల్లప్పుడు మండుచునే యుండునట్లును నేనేర్పాటు చేసెదను.

---

*అత్రేయం గౌతమసంహితాకథాఽనుసంధేయా-తథాహి- "రావణవధానంతరం మండోదరీ విలపంతీ రాఘవాంతిక మేత్య పూర్వసువాసినీత్వ మహం కథం సహిష్యే? ఇతి రుదంతీం తా మేవ మువాచ రాఘవః, త్వద్భర్తృకళేబరస్య దహనేపి తద్దక్షిణ పదాంగుష్ఠమాత్రం దగ్ధం న స్యా త్తత స్తత్కాష్ఠనిచయోపి శాంతో న భవేత్, తదగ్ని శాంతౌ తవ వైధవ్యం సంభవేత్, పరంతు సర్వదా మారుతిః కాష్ఠనిచయ మానీయ తస్యాం చితౌ నిక్షిపేత్, యథా తదగ్ని ర్న శామ్యేత్ తథా మారుతినాఽకరణే తవ పతిః పున స్సజీవో భవే దితి వరం దదౌ, పున రేవ మహోచత్. జన్మ సదా కర్మబద్ధ మేవ, తతో యదా జన్మాఽభూ త్తదా మృతి రవశ్యంభావినీ త్యుక్త్వా తదగ్ర ఏవ మారుతిం సమాహూయ యథోక్త ముక్తవా నితి.

*రావణుని కాష్ఠము చల్లారకుండగ నుండునట్లు -

ఈ విషయమున గౌతమ సంహితా కథ యనుసంధేయము! (అది యెట్లన) రావణవధానంతరము మండోదరి విలపించుచు రాముని సమీపించి నే నెట్లు పూర్వసువాసినీత్వమును (వైధవ్యమును) భరింపగలనని మొరపెట్టగా, రామచంద్రమూర్తి నీ భర్తృశరీరమంతయు చితి యందు దగ్ధమయినను పాదాంగుష్ఠము దగులబడకుండ నుండును. అందువలన భర్తృకాష్ఠముకూడ చల్లారకుండగ నుండును. చితియందలి నిప్పుచల్లారి పోయినచో నీకు వైధవ్యము సంభవించును. (అనగా దహనకర్మ పూర్తియైన పిదప కాని వైధవ్యము రాదు) ఎప్పుడును రావణుని కాష్ఠ మారిపోకుండగ మా హనుమంతుడు చితిమీదను కట్టెలను బడవేయుచు జూచుచుండును. అందువలన అగ్ని చల్లారదు. హనుమంతుడు కట్టెలను దీసికొని వచ్చి చితిని పడవేయక పోయినచో నీ భర్త తిరిగి సజీవు డగునట్లు నేను వరమునుగూడ నిచ్చు చుంటిని అని చెప్పి తిరిగి యిట్లు చెప్పెను. అమ్మా! "జాతస్య మరణం ధ్రువ"మ్మను న్యాయముచే పుట్టిన వాడు చావక మానడు. కావున నీవు బాగుగ విచారించి దుఃఖింపకుమని చెప్పి యామె యెదుటకు హనుమంతుని బిలిపించి తాను జేసిన ప్రతినను హనుమంతునకుఁ జెప్పి రావణ కాష్ఠమును జూచుచుండుమని చెప్పెను. అని.

(పూర్తిగ నతని కళేబరము దహన మయినచో నీకు వైధవ్యము వచ్చును. అట్లు పూర్తిగ దగులబడకుండగ జేసెదను) నీవు విభీషణుని గృహమునందుండి రాజ్యసుఖము ననుభవింపుము. దుఃఖింపకుము" అని రామచంద్రమూర్తి చెప్పి యోదార్చగా నామె తిరిగి గృహమున కేగెను.

పశ్చా ద్విభీషణం ప్రాహ రాఘవో ధర్మవత్సలః,
మరణాంతాని వైరాణి భ్రాతు ర్దహనసంస్థియాం.
విధాతుం వ్రజతా దేవ ముక్త స్సోఽపి గతో ద్రుతం,
చకార విధినా పశ్చా ద్దహనాదిక్రియాః పునః.
వితీర్య చోదకం తస్మైసాంత్వయిత్వా వధూశ్చ తాః,
రాఘవస్యాంతికం ప్రాప్య వినీత స్యాంజలిస్థ్సితః. 17-19½

పిమ్మట ధర్మతాత్పర్యము గల రామచంద్రమూర్తి విభీషణునితో నిటులఁ జెప్పెను. మిత్రమా! "వైరము మరణము వరకే"యను న్యాయము ననుసరించి యిక విరోధభావమును మరచి మీ యన్నకు దహనాది సంస్కారములను జేయఁ బ్రయత్నింపుము - అని చెప్ప వెంటనే విభీషణుడు వెళ్ళి రావణుని దహనాది క్రియలను జరిపెను. విభీషణుడు రావణునకు దిలోదక పిండప్రదానముల నిచ్చి రావణుని యంతః పుర స్త్రీల నోదార్చి తిరిగి శ్రీరాముని సన్నిధికి వచ్చి వినీతుడై యంజలి ఘటించి నిల్వబడియుండెను.

మాతలి శ్చ తతో రామం ప్రణమ్యాఽజ్ఞా మవాప్య చ,
సరథ స్స్వర్గ మగమ ద్గగనేన పథా తదా. 20½

దేవేంద్రుని రథసారథియు కొంచెము స్వస్థత చెంది శ్రీరామచంద్రునకు నమస్కరించి తన రథముతో గగనమార్గముగా స్వర్గమున కేగెను.

తదా సౌమిత్రి మాహేదం వచనం రాఘవః పునః,
పూర్వ మేవ మయా దత్తం లంకారాజ్య మిదం పునః
విభీషణాయ తు భవా న్గత్వా తం చ విభీషణమ్,
యథావిధి సమాయుక్తః ప్లవగై రభిషేచయ. 21-22½

పిమ్మట రామచంద్రమూర్తి లక్ష్మణునిఁ బిలచి తమ్ముడా! యింక నాలస్యమేమి? లంకారాజ్యమును విభీషణున కిదివరకే నేనిచ్చి యున్నాను విభీషణుని దీసికొనివెళ్ళి సుగ్రీవాది వానరసహితుడవై యథావిధిగా పట్టాభిషిక్తునిఁ జేయుమని చెప్పెను.

ఇత్యుక్త స్సోఽపి గత్వాఽశు వానరై స్సహితో ముదా
అభిషేకం చకారాఽశు లంకారాజ్యే విభీషణమ్,
విభీషణోఽపి సౌమిత్రిం సుగ్రీవాదీం శ్చ వానరాన్
సత్కృత్య చింతయామాస రాఘవం ప్రతి మానసే. 23-24½

ఇట్లు రామచంద్రమూర్తి చెప్పుటతోడనే వెంటనే సుగ్రీవాది వానరులతో గూడ వెళ్లి విభీషణుని లంకారాజ్యమునకు పట్టాభిషిక్తుని జేసెను. విభీషణుడు పట్టాభిషిక్తుడయి పిదప సుగ్రీవాది వానరులతో సౌమిత్రిని గూడ బాగుగ సత్కరించి తనమనమునం దిటుల నాలోచింప దొడగెను.

ఇహాఽగతస్య రామస్య య ద్దాస్యామి న మేఽస్తి తత్,
ఇయం లంకా ఇమే దారా అమీ పుత్రా స్తథా హ్యహమ్,
సర్వ మేత త్సతా దత్తం రాఘవేణ న సంశయః. 25-26

సుగ్రీవాది వానరులను సత్కరించుట కేమి కాని మన లంక కేతెంచి యిట్టి మహోపకారము చేసియున్న రామచంద్రమూర్తి కేమి యిచ్చి వారిని సంతోషపెట్టుదునాయని మనమునం దాలోచింప దొడగెను. ఈ లంకారాజ్య మా రామచంద్రమూర్తియే నాకిచ్చెను. ఈ దారపుత్త్రాదులు కూడ దిరిగి నాకాయన యిచ్చినవే. నేనుగూడ రామచంద్రునిచే నీయబడినవాడనే. సర్వము శ్రీరామచంద్రునిచే నీయబడినదే. సందియము లేదు. ఏమి యివ్వగలనని యాలోచించెను.

ఇతి సంచింత్య సోఽప్యాశు సౌమిత్రిప్రముఖాన్వితః,
కాంచి చ్ఛిలాం మారకతీం రాఘవస్యాఽసనాయ తామ్.
సమానీయాఽగత స్తూర్ణం రాఘవాంతిక మాశరః,
ఆగత్య ప్రణిపత్యాఽహ రాఘవం సాంజలిః పునః.
శిలాఫలక ఏవాస్మి న్నృవా నుపవిశే త్త్వభో! 27-28½

ఇట్లు విభీషణు డాలోచించి యేమియు నీయలేనని నిశ్చయించి లక్ష్మణుడు మొదలగు వారితో గలసి రామచంద్రమూర్తి సమీపమునకుఁ దాను వచ్చుచు రామచంద్రమూర్తికి ఆసనముగా వేయవచ్చునని మరకతశిల నొకదానిని వెంటబెట్టించుకొని రాముని యొద్ద కేగి నమస్కరించి యిటులఁ బలికెను. రామచంద్రప్రభూ! ఈ మరకతశిలమీదను తాము కూర్చొని నన్ను ధన్యుని

జేయుమని వేడి దాని నీయగా, రామచంద్రమూర్తి యామరకత శిలయొక్క ప్రకాశమును జూచి తమకు గూడ నిట్టివి యుండిన బాగుండునని మనస్సులో నభిలాష యుండినట్లు మరకతశిలను బరికించి చూచుచుండ, జాంబవంతుడు రాముని హృద్గతాభిప్రాయమును గనిపెట్టి రామచంద్రమూర్తితో నిటులఁ బలికెను.

ఇత్యుక్త్వా సోఽదదా ద్రామో భాస్వంతీం తాం శిలాం పునః
సాభిలాషం దదర్శాథ జాంబవా నాహ రాఘవమ్. 28

ఇంద్రం నేత్రయుగాన్వితం ప్రథమతః పంచాస్య మబ్జోద్భవం
గోత్రా న్పక్షయుతాం శ్చ వేద్మి మదనం చాంగాన్వితం వారిధేః,
నీరం వై మధురం శివం సితగళం దామోదరం పింగళం
నూనం వేద్మి రఘూత్తమాహ మఖిలం దత్తాపహారం వినా. 29-31½

రామచంద్రా! యింద్రుడు రెండుకన్నులతో నుండుటను నేనెరుగుదును. బ్రహ్మదేవుడు పంచముఖుడుగా నున్న సంగతి నాకుఁ దెలియును, పర్వతములకు ఱెక్కలుండుటను నేను గుర్తెరుగుదును, మన్మథుడు శరీరధారిగా నుండుటకూడ నాకుఁ దెలియును, సముద్ర జలము మధురముగా నున్న సంగతి నాకు దెలియును. శంకరుడు నీలకంఠుడుగా గాక శ్వేతకంఠుడుగా నుండుట నెరుగుదును. విష్ణుమూర్తి పింగళవర్ణము గలవాడుగా నుండుట నెరుగుదును. నేనిన్నిటి నెరుగుదునే కాని ఇచ్చిన వస్తువుమీద తిరిగి యాశ కలవానిని మాత్ర మెరుగ ననియెను. (అనగా విభీషణునకు నీవిచ్చినదియే కదా యీ యైశ్వర్యము, ఈ మరకతశిలమీదను నీ కెందు కీ యాశ యని భావము).

తదాశయం రఘూత్తంసో విదిత్వా తం పునః పునః,
సంశ్లాఘ్య మారుతిం ప్రాహ వచనం రాఘవ స్తతః. 32½

జాంబవంతుని యభిప్రాయమును రామచంద్రమూర్తి తెలిసికొని యతనిని గొనియాడి పిదప హనుమంతునితో నిటుల బలికెను.

అశోకవనికాం గత్వా రావణస్య వధం పునః,
సీతాయై కథయిత్వా మే ప్రతివాక్యం నివేదయ. 33½

హనుమంతా! నీవశోకవనమున కేగి రావణవధను సీతకుఁ జెప్పి యామెయొక్క ప్రత్యుత్తరమును నాకు వెంటనే వచ్చి చెప్పు మనియెను.

ఏవం రాఘవచోదితః పవనజో లంకాం గతో రాక్షసై
స్సమ్య క్పూజిత ఏవ భూమితనయాభ్యాశం సమాగత్య తామ్,
నత్వా ప్రాహ మహీసుతే రఘుపతి ర్హత్వా దశాస్యం పున
స్సామాత్యం ససుతం ససైన్య మనుజేనాస్తే సుఖీ సార్కజః. 34½

ఇట్లు రామచంద్రమూర్తి చెప్పగా, వెంటనే హనుమంతుడు లంకకు వెళ్ళి రక్కసులచే గౌరవింపబడుచు, అశోకవనమున నున్న సీతయెద్ద కేగి యామెకు నమస్కరించి యిట్లు చెప్పెను. దేవి! రామచంద్రమూర్తి రావణుని సంహరించెను. ఇదియునుంగాక రావణుని పుత్రులను మంత్రులను భృత్యులను వాని సైన్యము నంతను హతమార్చి లక్ష్మణసమేతుడై సుగ్రీవాది వానరులతో సుఖముగ నున్నాడు.

ప్రాహ తే కుశలం రామో లంకారాజ్యే విభీషణమ్,
అభ్యషించ దితి శ్రుత్వా మారుతిం ప్రాహ జానకీ. 35½

రామచంద్రమూర్తి నీకుఁ గుశలమును జెప్పు మనియెను. మఱియు రామచంద్రమూర్తి విభీషణుని లంకారాజ్యమునకుఁ బట్టాభిషిక్తుని గాఁ జేసెను. ఇట్లు చెప్పగా విని సీత హనుమంతునితో నిటులఁ జెప్పెను.

మారుతే! తే ప్రియం కర్తుం న పశ్యామి జగత్త్రయే,
న చాస్తి ప్రియవాక్యస్య తవ తుల్యం తు కించన. 36½

ఆంజనేయా! యిట్టి ప్రియవార్తను జెప్పిన నీకుఁ దగిన ప్రియవస్తువు నిచ్చుటకు ముల్లోకములలో వెదకినను గన్పడదు. నీ ప్రియవాక్యమునకు సదృశమయిన వస్తువే లేదు.

ద్రష్టుం రఘుపతిం శీఘ్ర మిచ్ఛా మ్యహ మిదం వచః,
రాఘవాయ నివేద్యాఽఽశు త దాజ్ఞాం మే నివేదయ. 37½

శ్రీరామచంద్రుని నెప్పుడు చూతునాయని కోరికతో నుంటిని హనుమంతా! యీసంగతిని రామచంద్రమూర్తితో జెప్పి యాయన యాజ్ఞను నాకు జెప్పుము.

ఇత్యుక్తో మారుతి స్సద్యో గత్వా రామం న్యవేదయత్,
విభీషణ మథ ప్రాహ రాఘవో దూరదృష్టిమాన్. 38½

ఇట్లు చెప్పుట తోడనే హనుమంతుడు రామచంద్రమూర్తి యొద్దకేగి సీతయొక్క కోరికను దెలియజేసెను. రామచంద్రమూర్తి విభీషణునితో నిటులఁ బిదపఁ బలికెను.

స్నాతాం నూతనచేలభూషణయుతాం కృత్వా మహీజాం పున
శ్శీఘ్రం మత్సవిధం సమానయ మరుత్సూనుం చ నీత్వా వ్రజ,
ఇత్యుక్త స్స విభీషణోఽపి సహితో వాయ్వాత్మజేన ద్రుతం
గత్వా రాత్రిచరీభి రాశు మహిజాం తాం స్నాపయామాస సః. 40½

విభీషణా! వెంటనే నీవు హనుమంతుని గూడ దీసికొనివెళ్ళి సీతకు మంగళస్నానము చేయించి సర్వాలంకార భూషితురాలనుగా జేయించి నా సమీపమునకు దీసికొనిరమ్ము- అని చెప్పుటతోడనే విభీషణుడు హనుమంతుని గూడ వెంటనిడుకొని వెళ్ళి రాక్షస స్త్రీలచే సీతకు మంగళస్నానము చేయించెను.

సర్వాలంకృతిచేలభూషితతనుం భూమ్యాత్మజాతాం తదా
సౌవర్ణే శిబికాభిధే సురుచిరే యానే సమారోప్యతామ్,
గుప్తాం వేత్రధరై ర్విధాయ దనుజాధీశానుజ స్త్వరం
యుక్తో మారుతినా సమానయ దరం శ్రీ రాఘవస్యాంతికమ్. 41½

పిదప సీతను నూతన వస్త్రాలంకార భూషితురాలనుగా జేయించి బంగరు పల్లకీనిఁ దెప్పించి దానియందుఁ గూర్చుండ బెట్టించి పల్లకి వెంట వేత్రధారులుగూడ నుండునట్లు నియమించి తాను గూడ హనుమంతునితో గూడి శ్రీరాముని సన్నిధికి బయలుదేరెను.

ఏతస్మి న్సమయే సీతాం ద్రష్టుకామాః ప్లవంగమాః,
శిబికాం పరివార్యాఽథ స్థితా స్తా న్వేత్రధారిణః,
న్యవారయం స్తదన్వీక్ష్య రామ స్సౌమిత్రి మాహ సః. 42-43

ఈ సమయమున రాముని సమీపమునకు వచ్చుచున్న సీతను జూచుటకై వానరు లందఱును గుతూహలము గలవారయి యామె యెక్కిన పల్లకిని ముట్టడింపగా, పల్లకి వెంటవచ్చుచున్న వేత్రధారులు (బంట్రోతులు) వానరులను దగ్గరకు రాకుండగ దరిమివేయు చుండుటను దూరమునుండి శ్రీరామచంద్రమూర్తి చూచి లక్ష్మణునితో నిట్లు చెప్పెను.

సౌమిత్రే ప్లవగా స్త్వమీ మహిసుతాం పశ్యంతు తస్మాద్భవా
న్నత్వా భూమిసుతాం వదే త్త్వ మనుజ త్వం పాదచారేణ వై,
శ్రీరామాంతిక మేహి సర్వహరయో ద్రక్ష్యంతి చేతి ద్రుఢం
ప్రోక్త స్సోఽపి తథాఽకరో చ్చ హరయ స్తుష్టా స్తథా తత్కృతేః, 44

లక్ష్మణా! వానరులు సీతనుజూడ గుతూహలముతో ఁబల్లకిని జుట్టడింప వేత్రదారులు వానరులను దూరముగ వెడలగొట్టు చుండిరి. కాన నీవు వెళ్ళి సీతను పాదచారిణిగానే రమ్మనమని చెప్పి రమ్ము. అప్పుడు వానరు లందఱు సీతను జూచుట కవకాశము గలవారగుదు రని చెప్ప, వెంటనే లక్ష్మణుడు వెళ్ళి పాదచారిణిగా సీత రామసమీపమునకు రావలసినదని కబురుచేయ, సీతకూడ వాహనమునుండి దిగి పాదచారిణిగా వచ్చుచుండ, వానరులు, సీతను జూచి సంతోషించిరి. లక్ష్మణు డట్లు చేయించి నందున నతనిని గొనియాడిరి.

రామాంతికం సమాగత్య పాదచారేణ భూమిజా,
నత్వా ప్రాంజలిసంయుక్తా స్థితా తూష్ణీం త్రపాన్వితా. 45

సీత పాదచారిణి యయి రాముని యొద్దకు వచ్చి నమస్కరించి సిగ్గుచే దలవంచుకొని నిల్వబడి యుండెను.

దృష్ట్వా తాం దివిజార్థసిద్ధివిషయే మాయామయీం కల్పితామ్
రామః ప్రాహ తదా త్వవాచ్య వచనా న్యాకర్ణ్య సా జానకీ,
సౌమిత్రేఽనల మాశు వై జ్వలయతా త్త్వత్త్వయార్థం తథా
విశ్వాసార్థ మహం సమస్తజగతా మగ్నిం ప్రవేక్ష్యామ్యరమ్. 46

రామచంద్రమూర్తి యామెను జూచి యామె దేవకార్యమును సాధించుటకై కల్పిత మయిన మాయాసీత గావునను, నిజమయిన సీత యగ్నియందు దాచబడియున్నది గావును, నిజమయిన సీతను గ్రహింపవలయును గావును, మాయాసీతను దుర్భాషణములు మాట్లాడగా, ఆమె లక్ష్మణునితో నిటులఁ బలికెను. లక్ష్మణా! రామచంద్రమూర్తికిని లోకములకు గూడ విశ్వాసము గలుగుటకై యగ్ని ప్రవేశము చేయుదును. నీవు అగ్నిని బ్రజ్వలింప జేయుమని కోరెను.

జ్ఞాత్వా రామమతం తు కాష్ఠనిచయం కృత్వాఽనలం లక్ష్మణో
నిక్షి ప్యాఽశు తు తత్ర తం పున రలం ప్రజ్వాలయిత్వా స్థితః,
పశ్చా ద్భూమిసుతాఽఖిలేషు నితరాం పశ్యత్సు బద్ధాంజలి
ర్నత్వా దేవగణం తతోఽవద దిదం వాక్యం తు ధర్మాశ్రితా 47

లక్ష్మణుడు రాముని యభిప్రాయమును దెలిసికొని వెంటనే కట్టెలను బ్రోగుచేసి దానియందగ్ని నుంచి ప్రజ్వలింప జేసి యూరకుండెను. పిదప సీతాదేవి అందఱును జూచుచుండగా బద్ధాంజలియై దేవతలకును శ్రీరామచంద్రునకు గూడ నమస్కరించి యగ్ని హోత్రు నుద్దేశించి యిటులఁ బలికెను.

నూనం మే హృదయం సదా రఘుపతే శ్చే న్నావసర్పే త్తదా
సద్యో మా మనలో ఽవతా దితి నిగద్యైవానలం ప్రావిశత్,
దృష్ట్వా భూమిసుతా ప్రవేశ మనలే హాహేతి చోక్త్వా ముహు
స్త్రత్యా రఘునందనం బహు మిథ స్సందూషయంతిస్మ తమ్. 49

ఓయగ్నిహోత్రుడా! నాహృదయము నిశ్చయముగా శ్రీరామచంద్రమూర్తి నుండి యెప్పుడును దొలగకుండ నుండినదే యైనచో నన్ను నీవు దగ్ధము చేయకుండగఁ గాపాడెదవుగాక యని పలికి వెంటనే యగ్ని ప్రవేశము చేసెను. సీత యగ్ని ప్రవేశము నిటుల జేయుచుండుటను జూచి సహింపలేక వానరులందఱు రామచంద్రమూర్తిని మెల్లగా దూషింప మొదలిడిరి.

అంబరే సంస్థితా దేవాః ప్రాహు స్తా మైకకంఠ్యతః,
పరిశుద్ధాం తతో ఽశ్చ శుద్ధసత్త్వమయీం శుభామ్,
ధృత్వా కరేణ రామాయ స్వయ మేవ దదౌ పునః. 49

అప్పుడు గగనమున విమానములో నున్న దేవత లందఱును సీత మహాపతివ్రత యనియు పరిశుద్ధురాలనియు ఐకకంఠ్యముగా జెప్పిరి. పిదప శుద్ధసత్త్వ ప్రధానురాలుగఁ నిజమైన సీతను అగ్నిహోత్రుడు నిజరూపముతోఁ జేతితో నామెను దీసికొనివచ్చి రామచంద్రమూర్తి యొక్క తొడపై గూర్చుండబెట్టెను.

పశ్చా త్తే తు విమానగా హరిహరబ్రహ్మాదయో దేవతా
గంధర్వోరగకిన్నరాశ్చ పితరో దేవర్షయో గుహ్యకాః,
సర్వే ప్రాంజలయో ఽబ్రువ న్రఘు పతిం కర్తా చ భర్తా భవా
న్సంహర్తా జగతాం స్త్వ మసి త్వద్బ్రహ్మ త్వమీశో భవాన్. 50½

పిదప నంతరిక్షమున విమానములలో నున్న బ్రహ్మేంద్రాది దేవతలు గంధర్వులు నాగులు కిన్నరులు పితృదేవతలు దేవర్షులు గుహ్యకులు వీరందఱును

ప్రాంజలులై శ్రీరామచంద్రమూర్తి నిటుల స్తుతించిరి. రామచంద్రా! సమస్త జగత్తులకుఁ గర్తవు భర్తవు సంహర్తవు గూడ నీవే యయియుంటివి. బ్రహ్మవు నీవే శివుడవు నీవే, సుమా!

త్వన్మాయావృతచేతసాం త్వ మధికం దృష్టో౽సి మర్త్యాకృతి
స్త్వన్నామస్మరతాం భవా న్రఘుపతే సంధృశ్యతే చిన్మయః,
మాయాతీత మనంత మాదిరహితం యోగీశసంసేవితం
నిత్యం శుద్ధ మధీశ మీశ మనఘం శ్రీరామచంద్రం స్తుమః. 51½

రామచంద్రా! నీ మాయచే నావరింపబడిన వారలకు నీవు మానవుడవుగాఁ గన్పడుదువు. నీ నామమును సర్వదా స్మరించు వారలకు నీవు సచ్చిదానందమయుడవై గోచరించెదవు. నీవు మాయాతీతుడవును, అద్యంతరహితుడవును, యోగీంద్రసేవితుడవును, నిత్యశుద్ధబుద్ధముల స్వరూపుడవును, సర్వలోకేశ్వరుడవు నయియుంటివి. ఇట్టి నిన్ను మేము స్తుతించుచున్నాము.

స్తుత్వైవ మాత్మభూ ముఖ్యా యయుః కేచి త్పదం నిజమ్,
విమానసంస్థితం వీక్ష్య పితరం రఘునందనః,
ప్రణనామ తత స్సో౽పి రాఘవం ప్రాహ తత్పితా. 52-53

ఇవ్విధముగా బ్రహ్మదులు స్తుతించి రాముని సెలవునొంది తమ తావుల కేగిరి. విమానముమీదను దేవతలతో గూడ రామరావణ యుద్ధమును జూచుటకై దశరథుడు గూడ వచ్చి యంతరిక్షమున నుండెను గాన, రామచంద్రమూర్తి తండ్రియయిన దశరథుని పైన విమానమునఁ జూచి నమస్కరించెను. అప్పుడు దశరథుడు రామచంద్రమూర్తితో నిటులఁ బలికెను.

తారితో౽హం త్వయా వత్స! దుస్తరా ద్భవసాగరాత్,
కులం ధన్య మభూ ద్రామ! ధన్యా మాతా త్వయా ధ్రువమ్.
ఇత్యుక్త్వా సో౽ప్యగా త్పశ్చా ద్వాసవం ప్రాంజలిం తదా,
రాఘవః ప్రాహ శక్ర! త్వం సుధావృష్ట్యా ప్లవంగమాన్.
నిహతా న్జీవయ క్షిప్రమిత్యుక్తో మఘవాపి సః,
సుధావృష్ట్యా మృతా న్సర్వా న్జీవయామాస వానరాన్. 54-55½

రామచంద్రా! నీ వలన నేను దుస్తరమయిన భవసాగరము నుండి తరింపజేయబడితిని. నీ వలన వంశమంతయు ధన్యమయ్యెను. మీ తల్లి ధన్యురాలయ్యెను అని చెప్పి ధశరథుడు సంతోషముతో విమానములో దిరిగి

స్వర్గమున కేగెను. తన కెదురుగాఁ బ్రాంజలి యైయున్న దేవేంద్రునితో రామచంద్రమూర్తి యిటులఁ జెప్పెను. దేవేంద్రా! యమృతవర్షమును నీవు కురిపించి యుద్ధములో చచ్చిఽపోయిన వానరుల నందరను బ్రతికింపు మనగా, దేవేంద్రుడు సంతోషముతో అమృతవర్షమును గురిపించి హతులయిన వానరుల నందఱిని బ్రతికింపజేసెను. (వానరులను జచ్చిపోయిన వారిని నందఱను నొక గుట్టగా బడవేసి యుంచిరనియు, చచ్చిపోయిన రక్కసుల నందఱను దీసికొనిపోయి సముద్రములో బారవేసిరనియు, అందువలననే రక్కసు లెవ్వరును అమృతవర్షముచే బ్రతుకలేదనియు దెలియదగినది)

అదృష్ట్వైకం కపిం రామో మారుతిం ప్రాహ సాదరమ్,
న దృశ్యతే కపి స్త్వేకో వానరేషు భవాన్పునః.
జానాతి చే ద్వదే త్యుక్తః ప్రాహ తం మారతిః పునః,
కుంభకర్ణేన తు పురాఽభక్షితోఽభూత్సవానరః.
తం హరిం ప్రేషయేత్యాజ్ఞాం దదౌ రమో యమం త్వథ
తథాసోఽప్యకరో ద్రామశక్తిం తే తుష్టువు ర్భహు. 57-58½

వానరులందఱు బ్రతికిరి కాని యొక వానరుడు మాత్రము కన్పడనందున శ్రీరామచంద్రమూర్తి యా కన్పడని వానరుని విషయమై హనుమంతుని బ్రశ్నింపగా, ఆ వానరుడు కుంభకర్ణునిచే నమల బడినందున గన్పడలేదని హనుమంతుడు చెప్పగా, ఆవానరుని బంపుమని యమునకు రామచంద్రమూర్తి యాజ్ఞయివ్వగా, యముడును రామాజ్ఞను శిరసావహించి వెంటనే యా వానరుని బంపగా, రాముని శక్తి సామర్థ్యములనుగూర్చి యా వానరు లందఱును బహువిధముల స్తుతించిరి.

తత స్సర్వే సురా నత్వా రాఘవం తు తదాజ్ఞయా,
స్వం స్వం పద మవాపు స్తే కీర్తయంతో రఘూత్తమమ్. 59½

పిదప, ఇంద్రాదిదేవతలు రామునకు నమస్కరించి యనుజ్ఞ నొంది రామచంద్రమూర్తిని గొనియాడుచు దమదమ పదవుల కేగిరి.

ఇత్యాశ్చర్య రామాయణే యుద్ధకాండె ఏకవింశ స్సర్గ స్సమాప్తః

ఆశ్చర్య రామాయణమున యుద్ధకాండమున ఇరువది యొకటవ సర్గము సమాప్తము

****

ద్వావింశ స్సర్గః - ఇఱువది రెండవ సర

రాఘవో మంగళస్నానం విధాతుం ప్రార్థిత స్తతః,
విభీషణేన సంస్మృత్య భరతం నేచ్ఛతిస్మ సః. 1

పిదప విభీషణుడు మంగళస్నానము చేసి బయలు దేరుడుని రామచంద్రమూర్తిని బ్రార్థించెను. కాని భరతుడు దీక్షాస్నాతుడు కానిదే తాను దీక్షాస్నానమును జేయుట కంగీకరింపకపోయెను.

విభీషణో ఽపి ధర్మాత్మా రాఘవప్రేరిత స్తతః,
ఆనయామాస సచివైః పుష్పకం సమలంకృతమ్. 2

పిదప రామచంద్రమూర్తి విభీషణునితో విమానమును దెప్పింపుమని చెప్ప, వెంటనే మంత్రులను బంపి విమానమును రప్పించెను.

తత స్తేన సమాజ్ఞప్తా స్సర్వే తే ప్లవగాః పునః,
విమానం పుష్పకం దివ్యం సమారురుహు రద్భుతమ్. 3

పిమ్మట రామచంద్రమూర్తి సుగ్రీవాది వానరు లందఱితోఁ బుష్పక విమానము నెక్కుడని చెప్పగా వెంటనే వానరు లందఱును అపూర్వమయిన యా దివ్య విమానము నెక్కిరి.

విభీషణో ఽపి తద్యాన మారురోహ తదాజ్ఞయా,
ఆరురోహ తత శ్శీఘ్రం రాఘవో ఽపి ముదా ఽన్వితః,
సీతయా లక్ష్మణేనాపి సుగ్రీవప్రముఖై రపి. 4 ½

అటుపిమ్మట విభీషణుడు కూడ రామునిచేఁ బ్రేరేపింపబడి పుష్పక విమానము నెక్కెను. పిదప రామచంద్రమూర్తి సీతాలక్ష్మణుల తోడను సుగ్రీవ హనుమ జ్జాంబవ దంగదాదులతోను పుష్పక విమానము నెక్కెను.

పశ్చా ద్రాఘవ మేవ మాహ మహిజా నత్వా వచః ప్రాంజలి
ర్జ్ఞానం మే త్రిజటా ఽకరో దుపకృతిం తస్యై ఋణస్థాహ్యహమ్,
ఏతస్యై భగవా న్దదాతు వర మిత్యుక్తో ఽదదా ద్రాఘవ
స్తస్యై నైకవరా న్ప్రసన్న హృదయ స్సీతావచో గౌరవాత్. 5½

పిమ్మట సీతాదేవి రామచంద్రమూర్తితో ప్రాంజలియై యిటుల జెప్పెను నాథా! యీ త్రిజట నే నశోకవనమునం దున్నప్పుడు రక్కసుల వలన బాధలు లేకుండజేసి మహోపకారమును జేసెను. కావున నీమె కేమైన వరములను మీ రీయవలయునని చెప్పగా సీత యొక్క మాటయందలి గౌరవముచే నామెకు (త్రిజటకు) అనేకము లయిన వరముల నిచ్చెను

వైశాఖేఽపి చ కార్తికేఽపి చ తథా మాఘేఽపి తే ప్రీతయే
ఆదౌ తు త్రిదినం కరిష్యతి జన స్స్నానం తథా తర్పణమ్,
తత్పుణ్యేన కృతార్థతా ముపగతా త్వం సద్గతిం ప్రాప్స్యసి
ప్రాయ శ్శ్రాద్ధకృత స్త్వదక్షిణతయా పుణ్యం తవ స్యా ద్ధ్రువమ్. 6½

ఆ వరము లేవియన జెప్పబడు చున్నవి. ఓ త్రిజటా! మాఘమాసమున వైశాఖమునందున, కార్తీకమునందున మొదటి మూడు దినములలో నిన్ను నుద్దేశించి జనులు స్నానదానాదులను నదీతీరములయందుఁ జేయుదురు. ఆ పుణ్యము వలననే నీవు కృతార్థురాలవై సద్గతి నొందగలవు-ఇదియునుంగాక దక్షిణ నివ్వకుండగ శ్రాద్ధము చేసిన వాని పుణ్యముకూడ నీకు వచ్చునట్లు వరమిచ్చుచున్నాను.

ఇత్యుక్త్వా త్రిజటాం సతీం చ సరమా మారోప్య తత్పుష్పకే
పశ్చా త్పుష్పకనిర్గమాయ మహిజాజాని స్త్వనుజ్ఞాం దదౌ,
నిర్యాతిస్మ తతస్తు పుష్పక మరం రామోఽపి భూమ్యాత్మజామ్
తత్తత్కౌతుక వేదనేచ్ఛు రవద ద్వాక్యం త్విదం సాదరమ్.
సీతే పశ్య పురీ మిమాం రణభువం పశ్యాత్ర యుద్ధే మయా
పఞ్చ్యాస్యో నిహత స్తదీయ సహజ స్తత్కుంభకర్ణో మయా.
తత్రాహన్యత తత్సుతోఽత్ర నిహత స్సౌమిత్రిణాత్వింద్రజిత్,
తత్రాఽభూత్ఫణిపాశబంధన మపి ప్రాయ స్తు నావాహవే. 7-10½

ఇట్లు చెప్పి త్రిజటనుగూడ తమతో పుష్పక విమానము నెక్కుమని చెప్పగా, నామెకూడ పుష్పక విమానము నెక్కెను. వెంటనే రామచంద్రుని యాజ్ఞచే సరమకూడ పుష్పక విమానము నెక్కిన పిదప, విమానము బయలుదేరుట కాజ్ఞనిచ్చెను. పిమ్మట రామచంద్రమూర్తి సీతనుగూర్చి యాయా కౌతుకములను (వినోదములను) దెలియజేయ నిచ్చతో నిటుల బలికెను. ఓ జానకీ! లంకాపురము నంతను జూడుము. ఇదిగో రణభూమి. యుద్ధములో

నిచ్చటనే రావణుని జంపితిని. ఆ స్థలమున రావణ సోదరుడగు కుంభకర్ణుని జంపితిని. ఇదిగో యీ స్థలమున లక్ష్మణుడు రావణుని సుతుడగు నింద్రజిత్తును జంపెను. అదిగో అచట సోదరులము మేమిరువురము నాగపాశ బద్ధులమైతిమి.

తత్రాబధ్యత సేతుబంధన మపి స్వప్రేయసీం దర్శయ
న్నబ్ధే రేత్య పరం తు పార మసురేశస్యానుజే నేరితః,
తస్మా దా శ్వవరుహ్య భూమితనయాజాని ర్గృహీత్వా ధను
స్తస్యాగ్రేణ తు తత్ర కృతవాం స్తత్సేతు భేదం పునః. 11½

అదిగో సముద్రములోని సేతువు, ప్రేయసీ చూడుమని చెప్పునంతలో సముద్రపు టవతలి యొడ్డునకు విమానము చేరెను. అప్పుడు విభీషణుడు సేతువును తెగకొట్టుమని తనను ప్రేరేపింప, రామచంద్రమూర్తి పుష్పకమునుండి దిగి ధనుస్సును చేతబట్టి యాధనుష్కోటితో(ధనుస్సుయొక్క అగ్రముతో) సేతువు నచ్చటచ్చట భేదించెను.

తత ఏవ ధనుష్కోటి రితి లోకే ప్రథా హ్యభూత్
తత్తీర్థే మజ్జనం నృణాం సాక్షాత్కైవల్యదాయకమ్,
ఇతి తస్మై వరం చాపి దదౌ సీతాపతి స్తతః
ఏతస్మి న్నంతరే తత్ర సంపాతి శ్చ సమాగతః. 12-13½

కావుననే ధనుష్కోటియని యిప్పటికిని లోకమున ప్రసిద్ధి గలిగెను. ఆ తీర్థమున స్నానము చేసిన వారలకు కైవల్యము చేకూరునని యా ధనుష్కోటికి రామచంద్రమూర్తి వరమును గూడనిచ్చెను. ఈ సమయమున సంపాతి యచ్చటికి వచ్చెను.

సంపాతిం రఘునందనోఽపి నితరా మాలింగ్య తం ప్రాహ తం
సేతా వత్ర సమాఖ్యయా తవ కురు త్వం తీర్థ మేకం సఖే!
ఇత్యుక్తః ఖగరాట్ తథేతి నిగదన్భ్రాతుర్విధాతుం ముదం
తన్నామ్నా త్వకరోజ్జటాయు రితి త త్తీర్థం పవిత్రం తు సః. 14½

రామచంద్రమూర్తి సంపాతిని కౌగలించుకొని యిట్టుల బలికెను. ఓ పక్షిరాజమా! నీ పేరుతో నిచట నొక తీర్థమును గల్పింపుమని చెప్ప సంపాతియు "తథా స్తని"చెప్పి తన సోదరునకు సంతోషము కలుగుటకు నతని పేరుతో జటాయుతీర్థమను నొక పవిత్ర తీర్థమును గల్పించెను. (ఇప్పటికిని జటాయుతీర్థమని యచట కన్పించును)

సంపాతిం త్వథ పుష్పకే రఘుపతి స్త్వారోప్య సీతాం పున
స్తత్రత్కౌతుక దృశ్యజాత మపి తాం సందర్శయం స్తత్క్షణే,
రామేశాంతిక మాగతో ఽవనిజయా సాకం శివం సేవితుం
తస్మా దాశ్వవరుహ్య భూమితనయాముఖ్యై ర్వృతో ఽగా చ్ఛివమ్. 15½

పిదప రామచంద్రమూర్తి సంపాతినిగూడ పుష్పకమునం దెక్కించి పూర్వమునందువలె సీతకు నాయా కౌతుకములను జూపించుచు రామేశ్వరమునకు వచ్చెను. అచ్చట పుష్పకమునుండి దిగి రామచంద్రమూర్తి సీతా లక్ష్మణ సమేతుడై రామలింగేశ్వర సన్నిధానమున కేగెను.

గత్వా మారుతినా సుగోపిత మథో విశ్వేశలింగం తు త
ద్రామేశాంతిక ఏవ భూమి తనయాయుక్తో ఽప్రతిష్ఠాపయత్,
రామేశం త్వభిషిచ్య పుష్పక మథా ఽరుహ్యాఖిలై రన్వితః
కిష్కింధాం సముపాగతో ఽవనిసుతాం తాం దర్శయామాస సః. 16½

ఇట్లు వెళ్ళి హనుమంతునిచే పూర్వము దాచియుంచబడిన విశ్వేశ్వర లింగమును రామలింగేశ్వర సన్నిధిని రామచంద్రమూర్తి సీతాసమేతుడై ప్రతిష్ఠించి రామలింగేశ్వరుని కభిషేకము చేసి పుష్పక విమానము నెక్కెను. విమాన మతివేగముగ కిష్కింధాపురమునకు రాగా, సీత కా పట్టణమును జూపించెను.

తదా తా న్రాఘవః ప్రాహ సుగ్రీవాదీం స్తు వానరాన్
యూయం ద్రుతం గతా స్సర్వే దారపుత్త్రాదిభి స్సహ,
సమాగచ్ఛత చేత్యుక్తా స్తథా చక్రుః ప్లవంగమాః
మానవాకృతయ స్తే ఽథ యాన మారురుహు స్తదా. 17½

పిదప రామచంద్రమూర్తి సుగ్రీవాది వానరులతో నిటులఁ బలికెను. ఓ వానరులారా! మీరు గృహముల కేగి దారపుత్రాదులను దీసికొని త్వరగా రావలయునని చెప్పగా, వానరులు పుష్పక విమానమునుండి దిగి తమ గృహముల కేగి తమ దారపుత్రాదులను దీసికొని వెంటనే తిరిగివచ్చి పుష్పక విమానము నెక్కిరి. ఆ వానరులు, వానర స్త్రీలును మానవరూపములతోనే బయలుదేరి వచ్చుచుండిరి.

పశ్చా త్తాం ప్రతి దర్శయ న్జనకజాం కౌతూహలాని క్రమా
ద్గత్వా పంచవటీం ముదా ఽవనిసుతాం తాం దర్శయిత్వా చ సః,
ప్రాప్యాగస్త్యమునే రథా ఽఽశ్రమ మరం తత్పుష్ప కాద్రాఘవః
ప్రాప్యాగస్త్యమునిం విదేహసుతయా నత్వా ఽబ్రవీ త్తం మునిమ్. 18½

వారలందఱు నెక్కిన పిదప విమానము వెళ్ళుచుండగా, పూర్వమువలె రామచంద్రమూర్తి సీతకు వినోదములను జూపించుచుండెను. ఇంతలో విమానము క్షణమాత్రములో పంచవటికి రాగా సీతకు పంచవటిని జూపించెను. ఇంతలో అగస్త్యాశ్రమమునకు పుష్పకము రాగా, అమ్మహర్షిని సందర్శింపదలచి వెంటనే సీతాసమేతుడై రామచంద్రమూర్తియందుండి దిగి యాశ్రమములోని కేగి అగస్త్యమహామునిని సందర్శించి నమస్కరించియు నిటుల నమ్మునితో బలికెను.

నూనం తాపసవర్య! తే కరుణయా శత్రు ర్హతో ఽభూ న్మయా
ప్రాప్తా ఽభూన్మహిజా పున స్తదఖిలం చా ఽభూత్త్వదాశీర్బలాత్,
ఇత్యేవం రఘునందనే తు మునినా సంభాషయ త్యాశు సా
సీతా ఽగస్త్యకళత్రదర్శనకృతే త్వంతః ప్రవిష్టా తదా. 19½

లోపాముద్రా ఽపి భూజాతాం సంపూజ్యా ఽహ సువిస్మితా,
భర్త్రా తే విహితే కార్యజాతే సీతే మహద్వద. 20½

ఓ తాపసోత్తమా! నీ కరుణాకటాక్షముచే నేను రావణసంహారము చేయగలిగితిని. సీతను దిరిగి పొందగలిగితిని. ఇంతయేల? ఇతరులు చేయలేని పనుల నన్నిటిని నేను చేయగల్గుట యనునది నీ యాశీః ప్రభావమే యని రామచంద్రమూర్తి యగస్త్యునితో సంభాషించుచుండ, సీతాదేవి లోపలికి వెళ్ళి యగస్త్యుని ధర్మపత్నియగు లోపాముద్రను గలిసి సంభాషించుచుండ, ఆమె "నీ భర్తచేసిన పను లన్నిటిలోను గొప్ప ఘనకార్యము నొక దానిని చెప్పు"మని యడిగెను.

ఇత్యుక్త్వా మహిజా తదా ఽఽత్మమనసా సంచింత్య సా ప్రాహ తామ్
మన్నాథేన కృతేషు కర్మసు మహద్వారాంనిధౌ బంధనమ్,
సేతో రన్యసుదుష్కరం త్విద మితి ప్రోక్తా విహస్యా ఽహ సా
మన్నాథం ప్రతి రాఘవో ఽవద దిదం చే దా శ్వయం తం పిబేత్. 21½

ఇట్లు లోపాముద్ర యడుగగా సీత కొంత తడవాలోచించి (రావణసంహారము చేసెనని చెప్పినచో నా భర్త యచటకు వచ్చి యాదిత్య హృదయము నుపదేశించుటవలననే కదా యాపనిని నీభర్త చేయగలిగెనని యామె యనునేమో యని యాలోచించి) ఇతరులు చేయలేని సేతుబంధనమును సముద్రమున నా భర్త చేసెను ఇది ఘన కార్యము కాదా! యని సీత యనగా లోపాముద్ర నవ్వి"నీ మగడెంత తెలివితక్కువవాడమ్మా! నా భర్తతో మాటమాత్రము చెప్పితే సముద్రము నాపోశనము పట్టివేయును గదమ్మా! ఈ భాగ్యమున కింత ప్రయాసపడెనా" యని యామె నవ్వెను

కుంభజానుజ్ఞయా పశ్చా ద్రాఘవో భూమిజాన్వితః,
పుష్పకారోహణం భూయ శ్చకార చ చచాల తత్. 22½

పిదప రామచంద్రమూర్తి యగస్త్యునియొద్ద సెలవుతీసికొని సీతాసమేతుడై పుష్పక విమానము నెక్కగా నది తిరిగి బయలుదేరెను.

భూయోఽప్యాహ వచో రఘూత్తమవిభు స్సీతాం ప్రియాం పశ్యతా
దేతం త్వాశ్రమ ముత్తమస్య మహత శ్శాంతం సుతీక్ష్ణస్య తమ్,
పశ్యాఽత్రే రిమ మాశ్రమం త మచలం శ్రీ చిత్రకూటం శుభమ్,
జానీహీతి వద న్క్షణే ముని మగా ద్వాచస్పతే రాత్మజమ్. 23½

తిరిగి పూర్వమునందువలె రామచంద్రమూర్తి సీతకు వినోదములను జూపించుచు నిటులఁ బలికెను. ప్రేయసి! యిదిగో చూడుము;ఇది యగస్త్య శిష్యుడయిన సుతీక్ష్ణమహర్షి యొక్క యాశ్రమము సుమా! ఈ యాశ్రమము కడు రమ్యమైనదియును, శాంతమయినది యునై యున్నదని చెప్పుచుండగనే విమానము చిత్రకూటమునకు రాగా రామచంద్రమూర్తి చిత్రకూటపర్వత మిదిగో! చూడుమని సీతతో జెప్పుచుండగనే విమానము భరద్వాజాశ్రమమునకు వచ్చెను.

పుష్పకా దవరుహ్యాఽథ రాఘవో భూమిజాన్వితః,
సౌమిత్రిణా చ సహితో మునిం ద్రష్టుం సమాగతః. 24½

పిదప రామచంద్రమూర్తి సీతాలక్ష్మణులతో గూడ పుష్పక విమానమునుండి దిగి భరద్వాజమహర్షిని సందర్శించుట కయి యాశ్రమములోనికి వచ్చెను.

భరద్వాజమునిం నత్వా సీతయా లక్ష్మణేన సః,
ఆతిథ్యాయా ఽర్థిత స్తేన తదా పరిజనై స్సహ. 25½

రామచంద్రమూర్తి సీతాలక్ష్మణసహితుడై భరద్వాజమునిని సందర్శించి నమస్కరింపగా, అమ్మహర్షియును సపరివారముగా రామచంద్రమూర్తిని ఆతిథ్యమున కాహ్వానించెను.

పూర్ణే చతుర్దశే వర్షే పంచమ్యాం రఘునందనః
తన్మునే రాశ్రమం త్వాగా త్సో ఽపి నిర్మాయ భూతలే,
స్వర్గభోగాం శ్చకారా ఽయ మాతిథ్యం రాఘవస్య త
త్పరివారస్య చాథా ఽహ రాఘవ స్తన్మునిం వచః. 26½

రామచంద్రమూర్తి భరద్వాజాశ్రమమునకు చేరిన దినమునకు పదునాలుగు సంవత్సరములు పూర్తియయ్యెను. చైత్రశుద్ధ పంచమీ దినమునకు భరద్వాజాశ్రమము చేరెనని తెలియదగును. భరద్వాజమహర్షి తన తపస్సును గొంత వ్యయము చేసి స్వర్గభోగముల నన్నిటిని తన యాశ్రమమున గల్పించి రామచంద్రమూర్తికి వారి పరివారమునకు నాతిథ్యమును జేసెను. పిదప రామచంద్రమూర్తి భరద్వాజమునీంద్రునితో నిటులఁ బలికెను.

భ్రాతా మే కుశలీ కి మద్య భరత స్తత్క్షేమవార్తా త్వయా
జ్ఞాతా కిన్ను యదాకదాచి దపివా మహ్యం వద త్వం మునే
ఇత్యుక్తో ముని రాహ తం రఘుపతిం క్షేమాన్వితో ఽస్త్యేవ నః
త్వ య్యత్యుత్తమభక్తిభా జ్మని రివాతిష్ఠ త్సదా త్వన్మనాః. 27½

ఓ భరద్వాజమునీంద్రా! నా సోదరుడగు భరతుడు సుఖముగా నున్నట్లు వాని కుశలవార్త యేమైన మీకు, దెలియునా? ఎప్పుడైనను మీకు వాని కుశలవార్త తెలిసియున్నచో నాకు జెప్పుమని యడుగగా, భరతుడు నీయందత్యుత్తమమయిన భక్తితో నున్నాడనియు నీవలె తాపసవేషముతోనే జటావల్కలములను ధరించియున్నాడననియు, క్షేమముగా నున్నాడనియు జెప్పెను.

శ్రుత్వా తద్వచనం ద్రుతం పవనజం త్వాహూయ తం ప్రాహ సః
స్మృత్వా భ్రాతృవచస్త్వ మద్య గతవా న్మత్సోదరస్యాంతికమ్,
నత్వా బ్రూహి మదాగతిం త్విహ జయం సర్వత్ర తం ప్రత్యరం,
కైకేయీతనయస్య తస్య వదతా త్ప్రత్యుత్తరం మే పునః. 28½

భరద్వాజుని మాట విని రామచంద్రమూర్తి పూర్వము భరతుడు తనతో చిత్రకూటమున జెప్పిన మాట (రామచంద్రా! పదునాల్గవ సంవత్సరము చివరిదినమున నీవు అయోధ్యకు రానిచో నేనగ్ని ప్రవేశము చేసెదని చెప్పిన భరతుని మాట) జ్ఞప్తికి వచ్చి తనరాక యతనికి దెలియపరుపక పోయినచో నగ్నిప్రవేశము చేయునేమో యని భయపడి వెంటనే హనుమంతుని బిలిచి నీవయోధ్యకేగి నేనిచటకు వచ్చినట్లును, సర్వత్రవిజయము గలిగినట్లును భరతునకు వెళ్ళి చెప్పి యతడు చెప్పెడి ప్రతివచనముగూడ నాకు జెప్పు మనియెను.

కించాఽధ్వ న్యపి శృంగిబేరనగరే దృష్ట్వా గుహం మత్సఖమ్
క్షేమం మే వదతా త్సమాగతి మిహప్రోక్త్వా గుహేన ద్రుతమ్,
సాకేతం ప్రతిగచ్ఛతా త్త్వ మితి తత్ప్రోక్తో ద్రుతం నిర్గత
స్స్వామిరిస్తు పథాఽంబరేణ గతవాం స్తచ్ఛృంగిబేరం పురమ్. 29½

మఱియు రామచంద్రమూర్తి హనుమంతునితో నిటులఁ జెప్పెను. హనుమంతా! నీ వయోధ్యకుఁ బోవు మార్గములో శృంగిబేరపురమనునది కన్పడును. ఆ పురములో గుహుడను నా స్నేహితుడు కలడు. అతనిని నీవు కలిసికొని నాక్షేమమును ఇచ్చటకు నారాకనుగూడ. జెప్పి యటుపిమ్మట నయోధ్యకుఁ బొమ్ము అని చెప్పగా, వెంటనే హనుమంతుడు బయలుదేరి గగన మార్గముననే పోవుచు క్షణములో శృంగిబేరపురమునకు వచ్చెను.

స్థిత్వా చాంబర ఏవ తద్గుహ మథాఽహూయాఽహ తం మారుతి,
శ్రీరామః కుశలీ సఖా తవ భరద్వాజాశ్రమే తిష్ఠతి,
త్వా మేవం కథనీయ మిత్యభిహితో వచ్మీ త్యుదీర్యాఽశు త,
త్సాకేతం ప్రతి సత్వరం పవనజ స్త్వేక క్షణేఽగాద్ద్రుతమ్. 30½

హనుమంతు డంతరిక్షమున నుండియే గుహుని కేక వేసి యిట్లు చెప్పెను. ఓ గుహుడా! నీ మిత్రుడగు రామచంద్రమూర్తి కుశలముగా నున్నాడు. ఇప్పుడు సీతాలక్ష్మణులతోడను, మిత్ర పరివారముల తోడను, భరద్వాజాశ్రమమునకు వచ్చి కుశలముగా నున్నాడు. నీతో నిట్లు చెప్పవలసినదిగా రామచంద్రమూర్తి చెప్పెను గాన నేను జెప్పుచున్నానని చెప్పి క్షణములో నచటినుండి యయోధ్యకు వెళ్ళెను.

య త్రైతావ దువాస రాఘవపదద్వంద్వార్చనాస క్తిమా
న్కైకేయీతనయో జటాజినధరో రామో యథా తాపసః
నందిగ్రామ ముపేత్య తత్పురసమీపస్థం తు తం మారుతి
ర్దృష్ట్వా కోటిజనాం శ్చ తత్రమిళితా న్వేత్తుం తు తత్రాఽగతః. 31½

ఏ నందిగ్రామమున భరతుడు శ్రీరామపాద సేవాసక్తుడై జటావల్కలములను ధరించి రామునివలె తాపసుడై యుండెనో. ఆ నందిగ్రామమునకు హనుమంతుడు వచ్చుసరికి కోట్లకొలది ప్రజలొకచోట మూగియుండ, ఆ సంగతిని దెలిసికొనుటకై హనుమంతుడు గగనమునుండి క్రిందికి దిగెను.

పూర్ణేఽబ్దేఽపి చతుర్దశే రఘుపతే రాగత్యభావా ద్ద్రుతం
కైకేయీ తనయోఽపి పూర్వవచసో భంగా ద్భియా సోఽనలే,
దేహం త్యక్తుమనా శ్చితిం చ నితరాం కాష్ఠై ర్విధాయానలం
నిక్షిప్యాథ నిశాముఖస్య సమయం వీక్ష న్న థాఽ హానుజమ్. 32½

(ఆ జనమంతయు నచట మూగియున్న కారణము చెప్పబడు చున్నది.) పదునాలుగు సంవత్సరములు పూర్తి యయినను రామచంద్రమూర్తి రాకపోవుటవలన భరతుడు తాను చిత్రకూట పర్వతమున రామునితో జెప్పియున్న మాటకు (నీవు పదునాలుగు సంవత్సరముల చివరిదినమున రానియెడల నగ్నిప్రవేశము చేసెదనని చెప్పిన మాటకు) భంగము వచ్చునని భయముచే అగ్నిప్రవేశము చేయదలచి కట్టెలతో చితినిగూడ నేర్పరచి యగ్నిని బ్రజ్వలింపజేసి సూర్యాస్తమయమునకై యెదురు చూచుచు శత్రుఘ్నునితో నిటుల జెప్పుచుండెను.

మన్యేఽహం నిహతౌ దశాస్యహతకేనాఽర్యౌ రణే రాఘవౌ
సర్వే రాజసుతా స్తదర్థమనుజ! ప్రాయ స్త్విహాకారితాః,
సైన్యై స్సాక మరం భవాన్సహ నృపై ర్లంకాం గత స్త్వరం
సాహ్యం రాఘవయోః కరోతు నితరాం శత్రుఘ్న? తూర్ణం వ్రజ. 33½

శత్రుఘ్నా! మన రామలక్ష్మణు లింతదనుక రాని కారణము నాలో చింపగా వారలు దుర్మార్గుడగు రావణునిచే హతు లయిరేమో యని తలచుచుంటిని. రామునకు సహాయముగా బంపదలచియే యీ రాజుల నందఱిని నిచటకు రప్పించితిని. నీవు వచ్చిన రాజపుత్త్రులను సైన్యములను

వెంటబెట్టుకొని వెంటనే లంక కేగి రామలక్ష్మణులకు సాహాయ్యము చేయవలయును. వెంటనే వెళ్ళుము.

శాంతం పాప మథాన్యథాఽపి సమరే హత్వా దశాస్యం భవా
న్స్వాజాతాం తు విమోచ్య చైత్య చ పురీం పశ్చాత్తయోః కర్మ తత్,
కర్తుం త్వర్హతి పారలౌకిక మహం సూర్యేఽ స్తగే చానలం
శత్రుఘ్న! ప్రవిశామి చేతి వచనం శ్రుత్వా విషణ్ణా జనాః. 34½

శివశివా! తమ్ముడా! ఒకపక్షమున రామలక్ష్మణులు రావణునిచే హతులేయైన పక్షమున రావణుని మీర లెట్లయినను జంపి సీతను నచటనుండి విడిపించి పురమునకు తీసికొనివచ్చి పిమ్మట వారి పారలౌకిక క్రియలను నీవు జరుపవలయును. సూర్యుడ స్తమించుట తోడనే నే నగ్ని ప్రవేశము చేయుదును. అని భరతుడు చెప్పుచుండ జనులందఱు విషణ్ణులై యుండిరి.

పౌరా జానపదా నృపాశ్చ జననీ బంధుస్త్రియో మంత్రిణో
భృత్యా స్తం పరివేష్ట్య ఖేదవికల స్వాంతా స్థితాస్తాన్క్రమాత్,
ఆశ్వాస్యాథ నదీం గతస్తు భరత స్స్నాత్వా సమేత్యానలం
మాతశ్చాపి నతిం విధాయ చ గురూ నగ్ని ప్రవేశోద్యతః. 35½

ఆసమయమున పురజనులు, సామంతరాజులు, పల్లెలనుండి వచ్చిన జనులు, తల్లులు, బందుగులు, స్త్రీలు, మంత్రులు, భృత్యులు వీరలందరు భరతుని జుట్టుకొని వికలమనస్కులై విచారముతో నుండ, వారలనందఱను భరతు డోదార్చి, సరయూనది కేగి స్నానముచేసి వచ్చి గురువులకు, తల్లులకు నమస్కరించి యగ్ని ప్రవేశముచేయఁ బ్రయత్నములో నుండెను. జనులందఱు కోలాహలము చేయుచుండిరి.

ఏతస్మి న్సమయే సమీరణసుత శ్శృత్వా తు కోలాహలం
కైకేయీ తనయోద్యమం చ గగనే స్థిత్వైవ సోచ్చై స్స్వరం,
ప్రాహైవం భరత! ప్రవేశ మనలే త్వం మా కురు త్వం శృణు
భ్రాతా తే రఘునందనోఽవనిసుతాయుక్త స్సమాగా ద్ధ్రువమ్. 36½

ఇట్టి సమయమున హనుమంతుడు నందిగ్రామమునకు వచ్చి జనులందరు నొక చోట మూగియుండుటను జూచియు వారల కోలాహలమును వినియు

దాని కారణమేమని జనుల నడుగగా రామచంద్రమూర్తి రాని కారణమున భరతుడగ్ని ప్రవేశము చేయుట కుద్యమించుచుండెనని చెప్పగా విని యచట నుండియే గద్గదస్వరముతో నుచ్చైస్స్వరముతో భరతునిగూర్చి బొబ్బరిల్లునట్లు నిటులఁ బలికెను. ఓ భరతా! ఆగుమాగుము. అగ్ని ప్రవేశమును జేయకుము. నామాట వినుము. నీయన్న రామచంద్రమూర్తి సీతాలక్ష్మణ సమేతుడై వచ్చెను. ఇది నిజము.

సీతా లక్ష్మణసంయుతో రఘుపతి శ్శాఖామృగై స్సంయుత
శ్చాఽఽగత్యాద్య తు రాజనందన! భరద్వాజాశ్రమే తిష్ఠతి,
అతిథ్యాయ నిమంత్రిత స్తు మునినా తత్రాస్తి సోఽస్మిన్దినే
శ్వ స్తం ద్రక్ష్యసి రాఘవోఽపి నితరా ముత్కంఠితో వీక్షితుమ్. 37½

సీతాలక్ష్మణ వానరసహితుడై రాముడువచ్చి భారద్వాజాశ్రమమున నున్నారు. ఆముని ఆతిథ్య మిచ్చుటకై వారల నచట నీ దినమున నాపెను. నేడు రాని కారణ మిదియే. రేపటి దినమున నీవు రామచంద్రమూర్తిని జూడగలవు. నీ వెంత కుతూహలముతో నుంటివో నీకంటె వెయ్యిరెట్లెక్కుడుగ, రామచంద్రమూర్తి నిన్నెప్పుడు చూతునా యని కుతూహలముతో నున్నాడు.

తత్స్వామీరివచోఽమృతేన భరత స్సిక్త స్తదా విజ్వరో
నత్వాగ్నిం భరత స్తదుద్యమపరావృత్తిం విధాయాఽఽశు తమ్,
నత్వా వాయుసుతం జగాద వచనం వాక్యం ప్రియం త్వీదృశం
వక్తుస్తేఽద్య ఋణీ భవామి సదృశం వస్త్వేవ నాభూద్యతః. 38½

ఇట్లు హనుమంతుడు చెప్పగా భరతుడు తద్వాక్యామృతముచే దడుపబడి సంతాపవిముక్తుడై యగ్నికిఁ దిరిగి ప్రదక్షిణ నమస్కారముల నొనర్చి యగ్ని ప్రవేశోద్యమమునుండి మరలి హనుమంతునితో నిటులఁ బలికెను. 'ఓ మహాత్మా! ఇట్టి యాపత్సమయమున నిట్టి ప్రియవార్తను జెప్పి కాపాడిన నీకు దగినటుల నీయదగిన వస్తువేదియూ నాకు గన్పడనందున నీకు తప్పక ఋణస్థుడనై యుంటి' నని పలికెను.

ఇత్యుక్తః పవనాత్మజోఽపి భరతం నత్వాఽఽహ తం ప్రాంజలిః
సంశ్లాఘ్యా వౌ రఘూత్తమే తవ పునర్భక్తి స్థ్సితా మాదృశైః,
ఇత్యుక్త్వా రఘునందనస్య చరితం తం శ్రావయిత్వాఽ థ తం
పృష్ట్వా రామ సమీప మేత్య సకలం తం శ్రావయామాస సః. 39½

ఇట్లు భరతుడు పలుకగా, హనుమంతుడును, భరతునకు వందన మాచరించి యంజలి ఘటించి యిటులఁ బలికెను. భరతా! రామచంద్రమూర్తి యందు నీకున్న భక్తివిశేషమును జూచి మాబోంట్లు దానిని నేర్చుకొనవలసి యున్నది. నీ భక్తియే కడుశ్లాఘనీయము అని చెప్పి పిదప రామచంద్రమూర్తి సమాచారమును సవిస్తరముగా భరతునకు వినిపించి యచటనుండి తిరిగి భరద్వాజాశ్రమమున కేతెంచి హనుమంతుడు రామచంద్రమూర్తితో భరతుని భక్తిని తదుద్యమునంతను వినిపించెను.

పశ్చా దాహ నిజానుజం తు భరత శ్శత్రుఘ్న మేనం పున
స్సాకేతేఽనుజ! దైవతాని తు పురే యావం త్యతిష్ఠ న్స్రుతమ్,
తేషాం పూజన మాచరంతు బలిభి ర్నానోపహారై ర్బుధా
స్సర్వత్రాపి పురే త్వలంకృతి మరం కుర్వంతు రాత్రౌ జనాః, 40½

పిదప భరతుడు సోదరుడగు శత్రఘ్నునితో నిటులఁ జెప్పెను. సోదరా! మన పట్టణములో, ఎన్ని దేవాలయములుండెనో వానిలోని దేవతలకు దెలిసిన బ్రాహ్మణులచే పూజలు చక్కగఁ జేయించ వలయును. ఇదియునుంగాక, పురజనులు పురము నంతను జక్కగ నలంకరింపవలయును. ఇది యంతయు నీ రాత్రిభాగముననే కావలయును.

సర్వే భృత్యజనా శ్చ వారవనితాః పౌరా స్తథా బ్రాహ్మణా
రాజాన స్స్తుతిపాఠకా శ్శశినిభం శ్రీరాఘవస్యాఽననమ్,
ద్రష్టుం మంగళవాద్యపూర్వక మరం నిర్యాంతు రాజ్ఞ స్తథా
శ్రీరామస్య చ మందిరం వితనుతా త్సంశోభితం సత్వరమ్. 41½

మఱియు, మంత్రిపరివారాది సమస్త సేవకజనులును వేశ్యలు వంది మాగధులు పౌరులు బ్రాహ్మణులు రాజులు శ్రీరామచంద్రుని సందర్శింప మంగళవాద్య ఘోషపూర్వకముగా వెంటనే బయలుదేరవలయును. మఱియు దశరథమహారాజు పూర్వము నివసించిన రాజభవనమును, వెంటనే శ్రీరామచంద్రుని సౌధమును సర్వాలంకార శోభితమగు నట్లలంకరింపవలయును.

ముక్తాతోరణ మాలికా నృపపథే కుర్వంతు వీథ్యో ఽప్యరం
సిచ్యంతాం చ సుగంధివారిభి రలంకుర్వంతు రాజ్ఞో గృహమ్,
శత్రుఘ్నా ఽధికరత్న దీపనివహై శ్శోభాయమానాం పురీం
కుర్వంతు ప్రతిగేహ మప్యతులితం సంశోభతా ముత్సవైః. 42½

సోదరా! రాజమార్గములయందు ముత్యాలతోరణములను రత్నతోరణములను గట్టింపుడు, మఱియు వీథు లన్నియు సుగంధిజలములచే దడుపబడు గాక, రాజభవనమును రత్నదీపములచే శోభిలునట్లు జేయింపుము. పురమునంతను రత్నదీపములచే ప్రకాశింప జేయింపుము. ప్రతి గృహమునందును గూడ నుత్సవములతో శోభిల్లునట్లు చేయింపుము.

శ్రుత్వా తద్వచనం తతః పరిజనా శ్శత్రుఘ్న సంచోదితాః
గత్వా తన్నగరం తదా భృశ మలంచక్రు స్సమంతా త్పునః,
ముక్తారత్నమయోజ్జ్వలై ర్బహువిధై శ్చిత్రై ర్ధ్వజై స్తోరణైః
రాజ్ఞో మందిర ముత్తమం రఘుపతే స్సార్ధం తథైవా ఽచరన్. 43½

ఆ మాటలు విని శత్రుఘ్నుడు పరిజనులను ప్రోత్సహింప, వారలు వెంటనే నగరములకు వెళ్ళి పురమునంతను జక్కగ నలంకరింపజేసిరి. ముత్యాల తోరణములచేతను, రత్నతోరణములచేతను, జండాల చేతను తోరణములచేతను పురమునంతను శోభాయమానముగా జేసి రాజభవనమును రామమందిరమును గూడ నెక్కుడుగ నలంకరింపజేసిరి.

నిర్యాంతిస్మ తతో ముదా పురజనా శ్శ్రీరామ మన్వీక్షితుమ్
విప్రా శ్చాపి నృపాలకాశ్చ సచివా భృత్యా స్తథా ఽన్యే జనాః,
అశ్వానా మయుతం తథా రథగజా శ్చాలంకృతా బృందశో
నిర్జగ్ము శ్శిబికాభి రాశు చ తతో రాజాంగనా శ్చ క్రమాత్. 44½

పిదప పౌరులందరు మహాసంతోషము నొంది రామచంద్రమూర్తిని సందర్శింపఁ గుతూహలముతో బయలుదేరిరి. బ్రాహ్మణులు రాజులు మంత్రులు భృత్యులు, ఇతరులు (పల్లెలనుండి వచ్చిన వారలు) - వీరలందఱు గుంపులు గుంపులుగ బయలుదేరిరి. రథగజతురగ పదాతులు పదివేలకు పైగా బయలుదేరిరి. పిదప రాజస్త్రీలు శిబికారూఢలై క్రమముగా బయలుదేరిరి.

నందిగ్రామ ముపాగతా శ్చ సకలా స్తే తత్క్షపాయాం పున
శ్శిష్టాయాం కిల కించిదేవ భరతోఽప్యన్వీక్ష్య తా న్సత్వరమ్,
ప్రత్యూషే సరయూం గతోఽనుజయుతో విప్రైశ్చ సాకం ద్రుతం
స్నాత్వాఽఽగత్య విధాయ చాహ్నిక మరంనిర్గంతు ముద్యుక్తవాన్. 45½

ఇట్లు వారలందఱు బయలుదేరి నందిగ్రామమునకు కొంచెము రాత్రి యుండగనే వచ్చి చేరిరి. ఇట్లు వచ్చిన వారలందఱిని భరతుడు చూచి యుషఃకాల మయినదని తెలిసికొని వెంటనే బ్రాహ్మణులతో గూడ సరయూనదికి స్నానమున కేగి స్నానము చేసి వచ్చి ప్రాతః కాలకృత్యములను నెరవేర్చుకొని రామచంద్రమూర్తి కెదురుగా, వెళ్ళుటకుఁ బ్రయత్నములో నుండెను.

ఆశ్చర్యరామాయణే యుద్ధకాండే ద్వావింశ స్సర్గ స్సమాప్తః.

ఆశ్చర్యరామాయణమున యుద్దకాండమున ఇరువది రెండవ సర్గము సమాప్తము.

****

త్రయోవింశ స్సర్గః - ఇఱువది మూడవ సర్గ

శ్రీరామో ఽపి వినిర్గతో ఽథ సహసా ప్రాతః పరస్మిన్దినే
సీతాలక్ష్మణసూర్యనందనముఖై స్తస్మాన్మునే రాశ్రమాత్,
ఆరుహ్యైవ విమాన ముత్తమ మథా ఽగచ్ఛ న్పథా ఽ భ్యంతరే,
గ్రామం వీక్ష్య గుహస్య సో ఽప్యవతతారా న్వీక్షితుం తం తతః. 1

శ్రీరామచంద్రమూర్తి మఱుదినము ప్రాతః కాలముననే సీతా లక్ష్మణ సమేతుడై సుగ్రీవాది వానరులతో గూడ పుష్పకవిమానము నెక్కి భరద్వాజా శ్రమమునుండి బయలుదేరి వచ్చుచు మధ్యమార్గమున శృంగిబేరపురము గన్పడగా, గుహుని జాచుటకై తాను పుష్పకవిమానము నుండి దిగెను.

ఏవం సో ఽప్యవతీర్యపుష్పకతలా ద్దృష్ట్వా సఖాయం గుహం
తం త్వాశ్లిష్య నివేద్య చా ఽత్మవిజయం త్వారోప్య తం వాహనే,
కైకేయీ తనయాశ్రమం ప్రతి తతో నిర్గత్య సీతాపతి
స్త్వాయాతిస్మ విమానతో ఽంబరతలే తత్పుష్పకాగ్రే స్థితః. 2

ఇవ్విధముగా రామచంద్రమూర్తి పుష్పకమునుండి దిగి తన మిత్రుడయిన గుహుని జూచి కౌగలించుకొని రావణ సంహారము మొదలగు తన విజయవార్తలను సంక్షిప్తముగా నతనికిఁ జెప్పి యతనిని గూడ దన పుష్పకవిమానమం దెక్కించుకొని నందిగ్రామమునకు వచ్చుచుండెను. ఆ విమానము ముందుభాగమున రామచంద్రమూర్తి కూర్చొనియుండెను.

కైకేయీతనయో ఽపి మూర్ధని నిజే నిక్షిప్య తత్పాదుకే
శత్రుఘ్నేన చ మంత్రిభిః పురజనై ర్మిత్రై స్తథా బంధుభిః,
సంయుక్తో మహిజాపతే రభిముఖం త్వాగచ్ఛతిస్మాఖిలైః
కించి ద్దూర ముపాగత శ్చ భరత శ్శుశ్రావ యానధ్వనిమ్. 3

భరతుడును రామపాదుకలను తన శిరమునం దిడుకొని శత్రుఘ్నుడు, మంత్రులు, పురజనులు, మిత్రులు, బందుగులు వెంట బయలుదేర; తాను

రామచంద్రమూర్తి కెదురుగా వచ్చుచుండెను, కొంచెము దూరము భరతుడు వచ్చుసరికి పుష్పక విమానము యొక్క శబ్దము వినబడెను.

పశ్చాచ్చంద్రనిభం విమాన మపి సోఽపశ్యన్మహ చ్చాంబరే
భూత్వా సోఽంజలిసంయుతోఽంబరతలే తత్పుష్పకాగ్రే స్థితమ్,
రామం వీక్ష్య ననామ పుష్పక మథో రామాజ్ఞయా భూతలే
మందం తు ప్రవివేశ రాఘవపదద్వంద్వం ననామాథ సః. 4

పిదప పూర్ణచంద్రునివలెఁ బ్రకాశించుచు వచ్చుచున్న పుష్పకవిమానము, అందున్న రామచంద్రమూర్తియు కూడ కనబడగా భరతుడు వెంటనే అంజలి ఘటించి, యావిమానముయొక్క ముందు భాగమున గన్పడుచున్న శ్రీరామచంద్రునకు నమస్కరింపగా రామచంద్రమూర్తియును భరతుని జూచి వెంటనే విమానము నాపించెను. ఆవిమానము మెల్లగా భూమిమీదకు దిగగా, వెంటనే భరతుడు వెళ్ళి రామచంద్రుని పాదారవిందములయందు పడెను. (నమస్కరించెను.)

పశ్చా ద్భూమిసుతాభివందన మరం కృత్వాఽనుజం లక్ష్మణమ్
పృష్ట్వాఽథోకుశలం చ తత్కథనతో జ్ఞాత్వా ప్లవంగోత్తమాన్,
సుగ్రీవ ప్రభృతీ నథాఽహ భరత స్సూర్యాత్మజం సాదరమ్
భ్రాతా మే రఘునందనోఽర్కసుత! తే సాహ్యాజ్జయం ప్రాప్తవాన్. 5

పిమ్మట భరతుడు సీతాదేవికి వందన మాచరించి, తమ్ముడగు లక్ష్మణుని కుశల మడిగి సుగ్రీవుడు మొదలగు కపివీరుల సంగతి లక్ష్మణుని వలన దెలిసికొని వారల కుశల మడిగి పిదప సుగ్రీవునితో నిటులఁ బలికెను. సుగ్రీవా! నా యన్నయగు రామచంద్రమూర్తి నీ సహాయము వలననే రావణ సంహారము చేసి జయమును బొందగలిగెను.

అస్మాకం ధ్రువ మర్కనందన! భవా న్భ్రాతా భవేత్పంచమ
-స్సశ్లాఘ్యైవ మథో విభీషణ మరం సంశ్లిష్య తం ప్రాహ సః,
దుత్తూరేషు తు కల్పవృక్ష ఇవ భో రాత్రించరేశానుజ!
త్వం త్వేకః పరిదృశ్యసేఽధికగుణో దైత్యేషు ధర్మాశ్రితః. 6

సూర్యనందనా! (సుగ్రీవా) నీతో గూడ మేమయిదుగురు సోదరులము. నీవు మా కైదవసోదరుడవు అని కొనియాడి పిదప విభీషణునితో నిటులఁ

బలికెను ఓ విభీషణా! ఉమ్మెత్త చెట్లలోఁ గల్పవృక్షము బయలుదేరినటుల రాక్షసులలో నీవొక్కడవే సద్గుణభూయిష్ఠుడువగు ధార్మికుడుగా గన్పడుచుంటివి- అని స్తుతించెను

శత్రుఘ్నో ఽపి మహీసుతాం రఘుపతి ర్నత్వా స్థితః ప్రాంజలి
స్తం చాప్యంకతలే నివేశ్య భరతం చా ఽశ్వాస్య పశ్చాదుభౌ,
ఆరోప్యాపిచ పుష్పకే రఘుపతి స్తత్పుష్పకేణ ద్రుతం
నందిగ్రామ ముపేత్య సో ఽప్యవతతా రా ఽథ స్సమస్తైస్తతః. 7

పిదప శత్రుఘ్నుడు సీతారాములకు నమస్కరించి ప్రాంజలియై నిల్వబడి యుండెను. రామచంద్రమూర్తి భరతశత్రుఘ్నుల నిరువురను తన రెండుతొడలమీదను గూర్చుండబెట్టుకొని వారలను, బుజ్జగించి పిదప వారలను గూడ విమానముమీద నెక్కించుకొని క్షణములో నందిగ్రామమున నందఱితో గూడ నచట దిగెను.

ఏవం సో ఽప్యవరుహ్య భూమిసుతయా సాకం గతో మాతరం
నత్వా ఽన్యామపి మాతరం రఘుపతి ర్నత్వా చ తాం కైకయీమ్,
నత్వా చా ఽత్మగురూ న్ప్రణమ్య సకలా న్వృద్ధా న్ద్విజాం శ్చ క్రమా,
దాలింగ్యాథ సుహృజ్జనాంస్తు కుశలం ప ప్రచ్ఛ నైకాకృతిః 8

రామచంద్రమూర్తి యిటుల దిగి సీతాసమేతుడయి కౌసల్య మొదలగు తల్లులకు నమస్కరించి పిదప వసిష్ఠాది గురువులకు వందనం బాచరించి పిదప పెద్దలకు బ్రాహ్మణులకు నమస్కరించి, మిత్రులను గుశల మడిగి తానసేక రూపములతో నందఱిని గౌరవించెను.

రాఘవానుజ్ఞయా తత్ర సమంతా దాసనేషు తే,
సుగ్రీవప్రముఖా స్సర్వే హ్యుపవిష్టా స్సభాస్థలే. 9

పిదప శ్రీరాముని యనుజ్ఞచే సుగ్రీవాది కపివీరు లందఱు వారి వారికి దగిన యాసనములయందు సభాస్థలమున గూర్చుండి యుండిరి.

కైకేయీతనయ స్సువర్ణరచితే తత్పాదుకే పాదయో
ర్న్యాతు ర్యోజయతిస్మ భక్తివివశః ప్రాహాథ తం ప్రాంజలిః,
పూర్వం రాజ్య మిదం త్వయా మయి పునర్న్యస్తం ప్రసాదాత్తు తే,
త న్ని ర్యాతిత మేవ రాఘవ మయా ధన్యా హ్యభూ న్మే జనిః. 10

ఇట్లు వారలందఱు కూర్చుండిన పిదప భరతుడు స్వర్ణరత్న భూషిత ములయిన రామపాదుకలను దీసికొనివచ్చి రామచంద్రమూర్తి పాదములకు దొడిగి భక్తిపారవశ్యమున నిటుల బలికెను. అన్నా నీవు కోసలరాజ్యమును నీవిచటకు వచ్చువరకు నాయందు న్యాసభూతముగా నుంచితివి. నీయనుగ్రహముననే యాపనిని నిర్వర్తించితిని. నాజన్మ సార్థక మయినది.

య త్పశ్యామి సమాగతం పుర మిదం త్వాం రాఘవాహం పున
స్త న్మే జన్మ బభూవ సార్థక మిదం కోశం బలం చ ధ్రువమ్,
పూర్వస్మా దధికం కృతం దశగుణం త్వత్తేజ సేతః పరమ్
త్వం తావ త్పరిపాలయాఽద్య భగవ న్రాజ్యేఽభిషిక్తః ప్రజాః. 11

అన్నా! తిరిగి యిచ్చటకు వచ్చిన నిన్ను జూడగలిగినందువలన నాజన్మ మిమ్మాటికి సార్థకమైన దని తలచుచుంటిని. అన్నా! ధనాగారములు చతురంగ సైన్యము కూడ పూర్వముకంటె పదిరెట్లెక్కువగ నేను జేసితిని కాని వేఱుగా జేయలేదు. ఈ వృద్ధిని జేయుట యంతయు నీ తేజస్సువలన జరిగెను గాని నా ప్రభావ మేమియు లేదు. ఇటు పిమ్మట రాజ్యాభిషిక్తుడవై ప్రజలను బరిపాలింపుము.

భ్రాతర్మే జననీ త్వయా రఘుపతే! నూనం త్వభూ త్సత్కృతా
దత్తం రాజ్య మిదం దదామి భవతే భూయో యథా మేఽదదాః,
భర్తవ్యం వృషభేణ భార మధికం వత్సో యథాఽహం విభో
కార్యం భూపరిపాలనం తు భవతా కర్తుం న శక్నోమ్యహమ్. 12

అన్నా! రామచంద్రా! నా తల్లియగు కైకను నీవు సర్వవిధముల సత్కరించితివి. నాకు నీవిచ్చిన రాజ్యమును తిరిగి నీకిచ్చుచున్నాను. గ్రహింపుము. నీవు నా కెట్లప్పగించితివో. అటులనే యప్పగించెదను. నీ వీ

రాజ్యము చేయకూడదాయని నీవనియెదవేమో, ఆబోతుమోయ దగిన బరువును లేగదూడ మోయలేనట్లు నీచే మోయబడదగిన యీ రాజ్యపాలన భారమును నేనుగూడ మోయుటకు సమర్థుడను గాజాలను.

కృచ్ఛ్రానీతసువర్ధితావనిరుహ శ్శాఖోపశాఖాన్వితః
పుష్పా ణ్యాశు వితీర్య నోఫలతి చే త్తత్స్థాపకస్య ధ్రువమ్,
యాదృక్కష్ట మలం భవే ద్రఘుపతే! త్వద్భూరుహస్థాపక
స్తాత స్తే ధ్రువ మాప్నుతే త దధునా కష్టం న చ ద్వాపరః. 13

అన్నా! యింకొక సంగతిని జెప్పెదను వినుము. (ఏమన) లోకములో ఫలాపేక్షచే నతి కష్టముచే నెచ్చటనుండియో మొక్కలను దెచ్చి దొడ్డిలో వేసి పెంచి పెద్దదిగా జేయబడిన వృక్షము శాఖోపశాఖలుగా బెరిగి పుష్పించికూడ ఫలింపకపోయినచో, ఆ చెట్టు వేసినవాని కెంతకష్టమో యాలోచింపుము. అట్లనే మన తండ్రి యయిన దశరథుడుకూడ నీవనే చెట్టును వేసెను. అభివృద్ధి చెందితివి"రాజ్యపరిపాలన మనెడి ఫలమును నీవు కలుగజేయకపోతివేని నిన్ను బెంచి పెద్దచేసిన నీ తండ్రికి కూడ నట్టి కష్టము గలుగును సుమా:

ఇత్యుక్త్వా ప్రణిపాతపూర్వక మరం తత్కైకయీనందనో
జగ్రాహాథ పదారవింద యుగళం శ్రీరామచంద్రప్రభోః,
ఇత్యేవం భరతం బ్రువాణ మనఘం శాఖామృగా స్తే పున
స్సుగ్రీవప్రముఖా స్తథా పురజనా శ్చాపి స్తువంతిస్మ తమ్. 14

ఇట్లు చెప్పి భరతుడు రామచంద్రమూర్తి పాదములను నమస్కార పూర్వకముగా బట్టికొనెను. ఇట్లు శ్రీరామునితో జెప్పుచు రామచంద్రమూర్తికిఁ బ్రణమిల్లుచున్న భరతుని సుగ్రీవుడు మొదలగు వానరోత్తములు వేనోళ్ళతో గొనియాడిరి.

కైకేయ్యా గురుణాఽర్థితో రఘుపతిః పశ్చా త్తథేత్యుక్త్వా
న్రాజ్యం త ద్భరతాత్పునః ప్రతిసమాదాతుం త్వియేష ద్రుతమ్,
మాయామానుషవేష ధారణవశా చ్చేష్టాం తదీయాం శ్రిత
శ్శ్రీరామోఽప్యురరీచకార యదినో రాజ్యం స్వరాజః కియత్. 15

ఇట్లు భరతుడు రామచంద్రమూర్తినిఁ బ్రార్థించుటయే కాక కైకయు వసిష్ఠుడుకూడ, పట్టాభిషిక్తుడవై ప్రజలను బరిపాలింప వలసినదిగా గోరగా,

రామచంద్రమూర్తియు "తథాస్తు"ని చెప్పి భరతునివలనఁ దిరిగి రాజ్యమును స్వీకరించుట కంగీకరించెను. శ్రీరామచంద్రమూర్తి మాయామానుష వేషమును ధరించియుండుటచే మానవచేష్ట ననుసరించి యీ రాజ్యపాలనము నంగీకరించెను. కాని లేకపోయినచో స్వారాజ్యసుఖ మనుభవించు రామునికీ రాజ్య సుఖమన నెంత! (యనిభావము) (దానిని గూర్చియే క్రిందిశ్లోకము)

సర్వేషాం జగతా మధీశితు రిదం రాజ్యం కియ ద్యస్య తు
భ్రూభంగేన జగ ద్వినశ్యతి తథా యస్య ప్రసాదా జ్జనః,
ప్రాప్నోతీంద్రపదం తథాపి భజతా మర్థేఽనువర్తేత వై
ప్రాయో మానవచేష్టితం శ్రితజనాభీష్టప్రదానాయ సః, 16

సర్వజగములకుఁ బ్రభువయిన యా రామచంద్రమూర్తికి, ఈ కోసల రాజ్యమన నిజముగా నెంత? ఏ మహనీయుని భ్రూభంగ మాత్రముచే సమస్తజగంబులు నశించునో, ఏ మహాత్ముని యనుగ్రహమున జనులు మహేంద్ర పదవిని సయితము పొందగలుగుదురో, అట్టి సకల జగదీశ్వరుడగు రామచంద్రమూర్తికి కోసల రాజ్యమన నెంత? అయినను దనను భజించువారల కొర్కై మానవలీలలను ధరించు చుండును. వారి యిష్టములను నెరవేర్చుచుండును.

శత్రుఘ్నవచసా పశ్చా న్నిపుణా శ్శ్మశ్రువర్ధకాః,
సుఖహస్తా స్సమేత్యాఽశు రామాదీన్పర్యుపాసత. 17

పిదప శత్రుఘ్నుడు చెప్పగా నిపుణులను, సుఖహస్తులు నగు శ్మశ్రువర్ధకులు (మంగలులు) రామచంద్రమూర్తి మొదలగు వారికి క్షురకర్మ నాచరించిరి.

స్నాతేఽగ్రే భరతే తథా తదను తత్సౌమిత్రి సూర్యాత్మజ
క్రవ్యాదాంగద వాయుసూనుషు తథా స్నాతే ష్వథో రాఘవః,
స్నాత శ్చిత్రసువర్ణ భూషణధర స్స్వర్ణాంబరాలంకృతో
బాభాతిస్మ నృపాలవేషవపుషా రాజ్యశ్రియే వార్థితః. 18

భరతుడు ముందు దీక్షాస్నానము చేసిన పిదప లక్ష్మణుడు, సుగ్రీవుడు విభీషణుడు, అంగదుడు హనుమంతుడును మంగళస్నానముల జేసిరి. పిమ్మట రామచంద్రమూర్తి మంగళస్నానము నాచరించి చీనాంబరముల ధరించి స్వర్ణరత్నాభరణాద్యలంకృతుడై రాజ్యలక్ష్మిచే వరింపబడెనా యన్నట్లు రాజవేషముతో బ్రకాశించుచుండెను.

కౌసల్యా తనయప్రేమ్ణా భూమిజాం వానరాంగనాః,
స్నాపయిత్వా స్వయం తాసాం ప్రతికర్మ చకార సా. 19

పిదప కౌసల్యాదేవి పుత్రునియందలి ప్రేమచే సీతాదేవికే కాక మానవ స్త్రీరూపములను దరించిన వానరస్త్రీలకు గూడ మంగళస్నానములను జేయించి తాను స్వయముగ వారల కలంకారముల నలంకరించెను.

తత శ్శత్రుఘ్నవచసా సుమంత్రో రథ ముత్తమమ్,
అనీయ రాఘవస్యాగ్రే స్థాపయామాస సత్వరమ్. 20

పిదప శత్రుఘ్నుడు చెప్పగా, సుమంత్రుడు దివ్యమైన రథమును సిద్ధముచేసి తీసికొనివచ్చి రామచంద్రమూర్తి సమీపమున నుంచెను.

తత స్త్వయోధ్యాగమనాయ రామః, ప్రచోదిత స్తద్భరతేన సద్యః,
తథేతి జగ్రాహ వచ స్తు తస్య, సర్వేఽ ప్యయోధ్యా గమనాయ సిద్ధాః. 21

పిదప నయోధ్యకు బయలుదేరుటకై భరతుడు రామచంద్రమూర్తిని బ్రేరేపింపగా, అట్లనే కానిమ్మని రామచంద్రమూర్తి పలికెను. వానరు లందఱు నయోధ్యకు బయలుదేర సంసిద్ధులయి యుండిరి. .

సాకేతం ప్రతి నిర్యయౌ రఘుపతి స్త్వారుహ్య తత్స్యందనం
కైకేయీతనయ స్తు రశ్మియుగళం జగ్రాహ తస్యానుజః,
ఛత్రం తత్ర సమాదదే వ్యజనద్భ త్సౌమిత్రి రాసీ త్తత
స్థిత్వాఽగ్రే వ్యజనం దశాస్యసహజోఽప్యన్యద్దధారాఽశు సః. 22

పిదప రామచంద్రమూర్తి సుమంత్రునిచేఁ దీసికొనిరాబడిన దివ్యరథము నెక్కెను, బరతుడు సారథ్యము చేయుటకై పగ్గములను చేత బట్టెను. ఛత్రమును శత్రుఘ్నుడును, చామరమును, లక్ష్మణుడును, విభీషణుడు మఱియొక చామరమును బుచ్చుకొని రథముమీద నిల్వబడిరి.

ఆరుహ్యార్కసుత స్తదోత్తమగజం నిష్క్రాంతవా న్వానరాః
నిర్జగ్ముః క్రమశ స్తతోఽయుతమదోన్మత్తద్విపై శ్చాంబరే,
దేవాః కిన్నరసాధ్యచారణ మరుద్గంధర్వముఖ్యా స్తత
శ్శ్రీరామస్యగుణా న్కృపారసముఖాం స్తే తుష్టువు ర్నైకధా. 23

సుగ్రీవుడు మదపుటేనుగు నెక్కి యారథము వెంట బోవుచుండెను. వానరోత్తములుగా నున్న వారలు పదివేల యేనుగుల నెక్కి యతని వెనువెంట బోవుచుండిరి. ఆ సమయమున, ఆకసమున దేవ కిన్నర సిద్ధ సాధ్యచారణులు గంధర్వులు దేవర్షులు మొదలగు వారలు రామచంద్రమూర్తిని బహువిధముల స్తుతించుచుండిరి.

పశ్చా త్పైతృగృహే ప్రవిశ్య భరతం శ్రీరాఘవో ఽప్యాహ తమ్
నీత్వా మద్భవనం విభీషణ మిమం సూర్యాత్మజం చానుజ,
సౌధే స్వర్ణమయే ప్రవేశయ తయో ర్దారాం స్తథా బాంధవా
నిత్యుక్తో భరతో ఽపి తౌ రఘుపతే స్సౌధం నినాయ ద్రుతమ్. 24

పిదప రామచంద్రమూర్తి పితృభవనమున బ్రవేశించి భరతునితో నిటులఁ బలికెను. సోదరా! సుగ్రీవ విభీషణుల నిరువురను దీసికొని వెళ్ళి నా బంగరు మేడలోఁ బ్రవేశపెట్టుము. వారి దారలను బంధుగులను నచటనే ప్రవేశపెట్టుము అని చెప్పగా భరతుడు వెంటనే సుగ్రీవ విభీషణులను శ్రీరాముని యాదివ్యసౌధమున బ్రవేశపెట్టెను.

యచ్చా ఽభూ న్మణిబద్ధభిత్తివిలస త్సౌవర్ణ పంకాన్వితా
భూమి ర్యత్ర విరాజతే ఽపిచ వనం పుష్పద్రుమైశ్శోభితమ్,
యత్ర స్తంభసహస్ర మున్నత మభూ ద్యస్మి న్పున స్స్ఫాటికం
ముక్తాతోరణరత్న దీపనివహై స్సంశోభితం యత్స్థితమ్. 25
యస్మి న్పంజర సంస్థితా శ్శుకముఖా శ్శ్రీరామచంద్రప్రభో
ర్గాయంతిస్మ ముదా ఽపదాన మధికం సౌధే తు తస్మి న్పునః
సుగ్రీవ శ్చ విభీషణ శ్చ భరతే నోభౌ తు నీతౌ క్రమా
త్సర్వత్రాపి చ దర్శితా వథ పునః ప్రావేశితౌ తౌ ద్రుతమ్. 26

ఏ దివ్యసౌధము మణులచేఁ గోడలు గలదియై విలసిల్లు చుండెనో, కట్టబడిన ఏ సౌధమునందలి ప్రదేశమంతయు బంగరు పూతతో విరాజిల్లుచుండెనో, ఇదియునుగాక! యే దివ్యసౌధము పుష్పవాటికలచే శోభిల్లుచుండెనో, ఏ సౌధమునందలి ముందుభాగము స్ఫటికపు సహస్ర స్తంభములచే విలసిల్లుచుండెనో, ఏ సౌధమున ముత్యాల తోరణములు

రత్నదీపములు శోభిల్లుచుండెనో, ఏ దివ్యసౌధమునందు బంగరు పంజరములలో నున్న రామచిలుకలు మొదలగునవి శ్రీరామచంద్ర ప్రభుని*పూర్వచరిత్రమును గీతములచే గానము చేయుచుండెనో, అట్టి దివ్యసౌధమున సుగ్రీవ విభీషణులను భరతుడు తీసికొనివెళ్ళి ప్రవేశపెట్టెను.

కైకేయీతనయో విచింత్య గురుణా శీఘ్రం పరస్మిన్దినే
సీతాపత్యభిషేక కార్యకరణం నిశ్చిత్య సూర్యాత్మజమ్,
ప్రాహైవం వచనం శ్వ ఏవ భవితా పట్టాభిషేకోత్సవో
దూతా న్ప్రేషయ వార్ధితీర్థ మపిచాఽనేతుం నదీవారి చ. 27

భరతుడు వసిష్ఠునితో నాలోచించి మరుదినముననే రామాభిషేక ముహూర్తమును నిశ్చయించి పిదప సుగ్రీవునితో నిటులఁ బలికెను. ఓ మిత్రమా! రేపటిదినముననే పట్టాభిషేకము జరుగును. కాన నీవు దూతలను బంపి చతుస్సముద్రోదకములనుఁ దెప్పింపుము అని చెప్పెను.

ఇత్యుక్త స్తు తథేతి సూర్యతనయోఽప్యుక్త్వా చతుర్ణాం పున
స్సౌవర్ణా న్కలశా న్వితీర్య వచనం ప్రాహోఽథ తద్వానరాన్,
ప్రత్యూషస్య జలం భవద్భి రిహ చాఽనేతవ్య మబ్ధి ష్వరం
త్వితృుక్తా హరయోఽపి హేమకలశా నాదాయ తే నిర్యయుః. 28

ఇట్లు భరతుడు చెప్పగా, సుగ్రీవుడు తథాస్తని చెప్పి నలుగురు వానరులను బిలిచి వారలకు నాలుగు సువర్ణ కలశముల నిచ్చి యిటులఁ జెప్పెను. మీరలు నలుగురు ప్రత్యేకముగా నొక్కొక సముద్రమునకు వెళ్ళి యాసముద్రోదకమును తెల్లవారు సమయమునకు నిచటకుఁ దీసికొని రండని చెప్పగా, వారలు సువర్ణకలశములను దీసికొని బయలుదేరిరి.

---

*శుకముఖాఇతి- "జయతు కౌశిక స్యాధ్వరం గతో, జయతు రక్షసాం, మారకో హరిః జయతు గౌతమాహల్యయా స్తుతో, జయతు జానకీ తాతమా వేనితః ఇత్యాది గీతాః గాయంతి త ఇతి వేద్యమ్.

చిలుకలు మొదలగు నవి గానము చేయుచుండెనో- (ఏమని గానము చేసెననగా) విశ్వామిత్ర యాగరక్షకునకు జయమగు గాక, రాక్షసమారకునకు జయమగుగాక, అహల్యాశాపనిమోచకునకు జయమగుగాక, జనకసన్మానితునకు జయమగుగాత యని.

పూర్వాబ్ధేర్జల మాహర్తుం సుషేణో గతవా న్ద్రుతం,
ఋషభో దక్షిణం వార్ధిం పశ్చిమం గవయో౽౦బుధిమ్.
నళ స్తూత్తరవారాశిం జగామ క్రమశో ద్రుతమ్,
సుగ్రీవప్రేరితౌ పశ్చా జ్జాంబవన్మరుదాత్మజౌ.
నిష్క్రాంతౌ జల మానేతు మాపగాభ్య స్తు సర్వశః. 29-30½

(ఆ వెళ్ళిన వానరుల విషయమే యిచట చెప్పబడుచున్నది) సుషేణుడు తూర్పుసముద్రమునకు జలమును దీసికొని వచ్చుటకై వెళ్లెను ఋషభుడను వానరోత్తముడు దక్షిణసముద్రమునకును, గవయుడు పశ్చిమసముద్రమునకును, నళుడు ఉత్తరసముద్రమునకును గ్రమముగా వెళ్ళిరి పిదప సుగ్రీవుడు మహానదీజలములను దీసికొని వచ్చుటకై జాంబవంతుని హనుమంతునిఁ బ్రేరేపింపగా, వారలిరువురును అయిదువందల మహానదులనుండి జలమును దీసికొని వచ్చుటకు బయలుదేరి వెళ్ళిరి

గత్వైవం వానరా స్తే౽పి సమానీయ జలం దదుః,
వసిష్ఠం ప్రతి శత్రుఘ్నో జలాగతి మువాచ సః
రామస్య మంగళస్నానం కారయిత్వా ద్రుతం మునిః,
అభిషేక ప్రయత్నే తు స్థితవా న్మునిభి స్సహ. 31-32½

ఇవ్విధముగ వానరులు వెళ్ళి సముద్రోదకమును నదీజలములను గూడ తీసికొని వచ్చిరి. పిదప శత్రుఘ్నుడు సముద్రోదకము వచ్చిన సంగతి గురువయిన వసిష్ఠునితో జెప్పగా వసిష్ఠుడు శ్రీరామచంద్రమూర్తికి మంగళస్నానము చేయించి యభిషేకము చేయు ప్రయత్నములో మునులతో సిద్ధముగ నుండెను

పశ్చా న్మంగళసర్వవాద్యనినదే నిర్గచ్ఛతి ప్రాయశో
దేవే ష్వంబరసంస్థితేషు సకలే ష్వాలోకితుం తూత్సవమ్,
ముక్తాభూషిత రత్నదీప విలస త్సన్మంటపాభ్యంతరే
ప్రావే శ్యావనిజాయుతం రఘుపతిం సద్యో౽భ్యషించ ద్గురుః. 33½

పిదప సమస్త మంగళవాద్యధ్వనులు బయలుదేరగా, సమస్తదేవతలు రామాభిషేకమును జూచుటకై యంతరిక్షమున విమానములయందుండ, ముత్యాలతోరణముల చేతను, రత్నదీపములచేతను విలసిల్లుచున్న రత్నమంటపమున వసిష్ఠుడు సీతాసమేతుడయిన రామచంద్రమూర్తినిఁ గూర్చుండబెట్టి యభిషేకము చేసెను.

ఋత్విగ్భి శ్చ తతో ద్విజై శ్చ సచివైః కన్యాభి రప్యంబుభి
ర్దివ్యై రోషధిసద్రసై ర్నృపసుత స్తత్రాభిషిక్త స్తదా,
తత్పార్శ్వే పరివారతా ముపగతా స్తే తే క్రమా న్మారుతి
స్సీతాలక్ష్మణకైకయీతనుభవా శ్శత్రుఘ్ననామా తథా. 34½

పిమ్మట జాబాలి వామదేవుడు గౌతముడు మొదలగు ఋత్విక్కులును, పిదప బ్రాహ్మణులును, అటు పిమ్మట మంత్రులును, కన్యకలును, సముద్రోదకముచేతను, నదీజలములచేతను ఓషధీరసములచేతను శ్రీరామచంద్రమూర్తి కభిషేకము చేసిరి. రామచంద్రమూర్తిని పార్శ్వములయందు సీతాలక్ష్మణభరత శత్రుఘ్నులును హనుమంతుడును పరివారముగా నుండిరి.

ఏతస్మి న్సమయే కిరీట మతులం రత్నాంచితం సర్వతః
పూర్వం త్వాత్మభువా వినిర్మిత మిదం రామోత్తమాంగే పునః,
న్యస్తం మంత్రివరై స్తదా యదధిపై ర్మన్వాదిభి స్తు క్రమా
త్పూర్వై శ్చాఽపి ధృతం బభూవ శిరసా రాజ్యాభిషేకోత్సవే. 35½

ఈ సమయమున, పూర్వము బ్రహ్మచే నిర్మించబడి మనువు మొదలు నాటివరకు గల సూర్యవంశపు పూర్వరాజులచే పట్టాభిషేక సమయమున తమ శిరస్సుచే ధరింపబడుచు వచ్చుచున్న రత్నకిరీటమును శ్రీరామచంద్రమూర్తి యొక్క శిరస్సునందు మంత్రులు తీసికొని వచ్చి పెట్టిరి.

ఆతపత్రం తు సౌమిత్రి శ్శత్రుఘ్నో వ్యజనం తథా,
సౌరిస్తు వాలవ్యజనం హనుమా న్పాదుకే శుభే.
విభీషణో ఽపరం శ్వేతం వ్యజనం వాలినందనః,
తాంబూలపాత్రం జగ్రాహ భరత స్తు తదా పునః.
బ్రహ్మానందరసే మగ్న స్సాంజలిః పార్శ్వతః స్థితః. 36-38

ఈ సమయమున లక్ష్మణుడు బంగరుగొడుగును, శత్రుఘ్నుడు చామరమును, సుగ్రీవుడు వాలవ్యజనమును, హనుమంతుడు పాదుకలను, విభీషణుడు తెల్లని వింజామరమును, అంగదుడు తాంబూలపాత్రమును ధరించి యచట నిల్చబడి యుండిరి. భరతుడు చేతులు జోడించి బ్రహ్మానందరసమున నిమగ్నుడై యుండెను.

పశ్చా చ్చోదిత ఏవ దేవవిభునా వాయు స్తదా కాంచనీం
మాలాం తాం మణిశోభితాం సురుచిరాం శ్రీరాఘవాయా౽దదాత్,
గంధర్వాస్తు జగు స్తదా౽౦బరతలే తద్దేవ వేశ్యా స్తదా,
నృత్యం చక్రు రథా౽మరా స్సుమచయం దివ్యం వవర్షు స్తదా. 39½

పిదప దేవేంద్రుడు వాయుదేవునిచే నొక రత్నహారమును బంపగా, వాయుదేవు డా హారమును దెచ్చి శ్రీరామచంద్రమూర్తి కంఠమునం దుంచెను. ఆ సమయమున దేవగంధర్వులు గగనమున గానము చేయుచుండిరి. అప్సరసలు నృత్యము చేయుచుండిరి. దేవతలు పుష్పవర్షమును గురిపించుచుండిరి.

భూమి స్సస్యవతీ ద్రుమా శ్చ ఫలినః పుష్పాణి సౌగంధ్యత
స్సంశోభీని బభూవు రుత్తమగుణే రామే౽భిషి క్తే సతి,
తత్కాలే రఘునందనో౽యుత మహాధేనూ స్సహస్రం వృషాన్
త్రింశత్కోటిహిరణ్యమప్యథ దదౌ పూర్వం ద్విజేభ్యస్తు సః. 40½

ఇట్లు రామచంద్రమూర్తి పట్టాభిషిక్తుడు కాగా భూమి సస్యవంత మయ్యెను. వృక్షములు పుష్పములచే ఫలములచే నొప్పుచుండెను. పుష్పములు సుగంధము గలవి యయ్యెను. ఆ సమయమున శ్రీరామచంద్రమూర్తి పదివేల గోవులను వెయ్యివృషభములను, ముప్పదికోట్ల రామమాడలను (ఆ కాలపు బంగరు నాణెములను) బ్రాహ్మణులకు దానము చేసెను.

తత్కాలే౽౦బరవాసినాం దివిషదాం మధ్యే౽జపుత్రస్స్థితః
పుత్రం రాఘవ మన్వవేక్ష్య తు తదా రాజ్యాభిషిక్తం పునః,
ప్రాహైవం రఘునందనం రఘుపతే! ధన్యో౽హ మద్య ధ్రువమ్
య త్త్వాం హ్యభిషి క్త మద్య తనయం త్వాం రాఘవాహం పునః. 41½

ఆసమయమున గగనమార్గమున విమానములయందున్న దేవతలమధ్యను దశరథుడుకూడ నుండెను. ఆ దశరథుడు కుమారుని పట్టాభిషేకమును జూచి సంతోషించి రామచంద్రమూర్తి నుద్దేశించి యిటుల బలికెను. రామచంద్రా! పట్టాభిషిక్తు డయిన నిన్ను గన్నులతో నిపుడు చూచుటవలన నేనిపుడు ధన్యాత్ముడ నయితిని (అని పలికెను).

ఇత్యుక్త్వా రఘునందనేన నితరాం సత్యాదిభి ర్మానితో
దేవై స్సాక మగా త్తతో దశరథ స్స్వర్గం విమానేన సః,
పశ్చా త్తద్రఘునందనో౽పి సకలై స్సన్మానిత స్సర్వథా
నానోపాయనపాణిభి ర్నృపతిభిః పౌరై స్తథా బంధుభిః. 42

ఇట్లు పలుకగా. రామచంద్రమూర్తియు దశరథునకు వందన మాచరించి స్తుతింప, పిదప దశరథుడు దేవతలతో గూడ విమానముమీద స్వర్గమున కేగెను పిమ్మట రామచంద్రమూర్తిని సామంతరాజులు, పౌరులు, బందుగులు మొదలగువారలు ధన కనక వస్తు వాహనాదులచే సన్మానించిరి.

పశ్చా దాశిష మేత్య భూమిసుతయా సాకం ద్విజేభ్య స్తతో
నత్వోత్థాయ తదా௨ంగదాయ తు దదౌ తన్నామభూషాయుగమ్,
సౌవర్ణం మణివజ్ర భూషిత మథో భూమ్యాత్మజాయై పున
శ్శక్రప్రేషిత హేమరత్న విలస న్మాలాం దదౌ సస్మితః. 43
జ్ఞాత్వా భూమిసుతా తదాశయ మరం తాం వాయుసూనో ర్గళే,
ప్రీత్యా న్యస్తవతీ బభూవ హనుమాం స్తత్రత్యరత్నా న్యరం,
ఏకైకం ప్రతిగృహ్య చాద్మదశనై ర్భింద న్నిరీక్ష్యాథ త,
ద్దూరే పాతయతిస్మ తస్య చరితం దృష్ట్వా௨హసం స్తే௨ఖిలాః. 44

రామచంద్రమూర్తి బ్రాహ్మణులవలన ఆశీర్వాదమును బొంది లేచి వానరులకు నమస్కరించిన పిదప తనమిత్రులను సత్కరింప మొదలిడెను. మొదట అంగదునకు రత్నభూషితములగు బంగరు బాహుపురులను రెంటినిచ్చి సత్కరించెను. పిదప దేవేంద్రుడు వాయుదేవుని ద్వారా తనకుఁ బంపిన రత్నహారమును సీతకు సాభిప్రాయముగా నివ్వగా ఆమె రామచంద్రమూర్తియొక్క అభిప్రాయమును దెలిసికొని వెంటనే యా రత్నహారమును హనుమంతుని కంఠము నందుంచెను. హనుమంతు డాహారమును మెడనుండి తీసి దానిలోని రత్నముల నొక్కొక్కరత్నమును దంతములతో గొరికి యిటునటు లోపల పరీక్షించి చూచి యవతల బారవేయుచుండగా, అతని చేష్టను జూచి సభ్యులందఱు పకపక నవ్వుచుండిరి.

కిమర్థమేవం క్రియతే త్వయా కపే, పృష్ట స్తద్దైవం సదసి స్థితైర్జనైః,
మరుత్సుతో ప్యాహ చ రామనామవిహీన, మేతన్న మయా ధృతం స్యాత్.44½

ఆ సభ్యులలో నొకడు లేచి హనుమంతుని నిటులఁ బ్రశ్నించెను. హనుమంతా! నీ కపిచేష్టలు పోనిచ్చితివి కాదుకదా! ఏల నీవిటుల రత్నములను కొరికి పారవేయుచుంటివి? అని ప్రశ్నింప, రామనామము లోపల నున్నదేమో యని పరీక్షించి చూచితిని, లోపల రామనామము లేదు. రామనామము లేని యీ రత్నమును ధరింప నిష్టము లేక పారవేయుచుంటి ననియెను.

రామనామవిహీనం హి తావకం దేహ మద్య తత్
కథం ధరసి చేత్యుక్తో హనుమా నాత్మన స్తదా,
హృదయం తు నఖై శ్చిత్వా దర్శయామాస తా న్ప్రతి
రామనామాంచితం తస్య హృదయం వీక్ష్య తే జనాః.
ప్రశశంసు స్తదా భ క్తిం మారుతే ర్బహుధా పునః. 46-47½

ఓ హనుమంతా! నీ దేహము లోపల రామనామము లేదు గదా! నీ దేహమును నీ వెట్లు ధరించుచుంటివని ప్రశ్నింపగా, హనుమంతుడు తన వక్షఃస్థలమును గోళ్ళతోఁజీల్చి యాసభ్యులకుఁజూపింప, అతని హృదయము లోపల రామనామముతో నిండియుండెను. దానిని జూచి యందఱు నాశ్చర్యపడి యతని భక్తిని వేనోళ్ళ గొనియాడిరి.

తద్భక్తే ర్ముదితోఽవద ద్రఘుపతి స్తం కాంక్షితం తే వరం
బ్రూహి త్వం తు దదా మ్యహం పవన జేత్యుక్తో మరున్నందనః,
ప్రాహైవం రఘునందనం మమ మనస్త్వన్నామ సంకీర్తనాత్
తృప్తిం నోలభతే తతో రఘుపతే దేహిత్వ మేకం వరమ్. 48½

హనుమంతుని భక్తికి సంతోషించి రామచంద్రమూర్తి యిటుల హనుమంతునితోఁ బలికెను. హనుమంతా! నీ యభీష్టమయిన వరమును గోరుకొనుము నేనిచ్చెదనని చెప్ప, హనుమంతుడు రామచంద్రమూర్తితో నిటుల బలికెను. రామచంద్రా! నీ నామమును నేనెంత గీర్తించినను తృప్తిలేకుండ నున్నది. కావున నా కొక వరము నిమ్ము. (అది యేదన)

యావ త్స్థాస్యతి తే కథా మహితలే తావ న్మదీయం విభో
దేహం తిష్ఠతు రామ! మే వర మిమం దేహీతి పృష్టస్తతః
ప్రాహైవం రఘునందనః పవనజం తేఽభీష్టసిద్ధి ర్భవేత్
కల్పాంతే మమ సన్నిధిం పవనజ! త్వం ప్రాప్స్యసే చ ధ్రువమ్. 49½

రామచంద్రా! నీకథ యెంతపర్యంతము భూమియందుండునో అంతపర్యంతము నా దేహముండునట్లు వరము నిమ్మని యడుగగా రామచంద్రమూర్తి సంతోషించి నీ యభీష్టము సిద్ధించుగాక యని వరమిచ్చెను. హనుమంతా! నీవు కల్పాంతమువరకు దేహధారివై పిదప నా సాయుజ్యమును బొందగలవని చెప్పెను.

సీతా ప్రాహ మరుత్సుతంప్రతి వచో లోకే మరున్నందన!
త్వన్మూర్తిం కిల పూజయంతి నితరాం భక్త్యాతు యే మానవాః,
భూతప్రేత పిశాచవిఘ్నజభయం నశ్యేచ్చ తేషాం ధ్రువమ్
సర్వత్రాపి జయో భవే త్పవనజ త్వం పూజిత స్స్యాస్యసి. 50½

పిదప సీతాదేవికూడా హనుమంతున కీ క్రిందివిధముగ వరముల నిచ్చెను. వాయుపుత్రా! నీమూర్తిని భక్తితో నెవ్వరు పూజించెదరో వారలకు భూతప్రేత పిశాచాదులవలన గాని విఘ్నములవలన గాని భయముండదు. ఇదియునుంగాక నిన్ను బూజించినవారలకు సర్వత్రజయము చేకూరును. నీవు సర్వజనులచే బూజింపబడు చుండగలవు. (అని వరముల నిచ్చెను.)

తత శ్శాఖామృగా స్సర్వే రామచంద్రేణ సర్వధా,
అమూల్యాభరణై ర్వస్త్ర ర్మానితా స్తే ముదం గతాః. 51½

పిదప రామచంద్రమూర్తి వానరుల కందఱకు వారివారికిఁ దగినట్లు వస్త్రాలంకారముల నిచ్చి సన్మానింపగా వారలు మిక్కిలి యానందభరితు లయిరి.

*శ్రీరామోఽథ విభీషణాయ తు దదౌ మూలం ధనం స్వాన్వయే
శ్రీరంగేశ్వర సంపుటం ప్రతిదినం సంపూజితం స్వాలయే,
పూర్వైః పూర్వతమైశ్చ పూజితతమం చేక్ష్వాకు కష్టార్జితం
నత్వా రాఘవ మాశు రాక్షసవరోఽప్యాదాయ తుష్టావ తం. 52½

---

*ఇదమత్రావధేయమ్

"విభీషణ ముపాగతం దశరథాత్మజ స్సార్ద్రధీ స్స్వకీయకులసద్ధనం దిశతి భక్తవృన్మందిర, నిషయ నిజమస్తకే నిశిచరోపి రంగస్థలే నిధాయ సముపాగమ ద్భహుళమాత్రపీడార్దితః తదోభయఘురీస్థలే స్థిరమభూ ద్దశాస్యానుజో; విలోక్య నిజతద్ధనం హృదితతాప దుఃఖార్దితః, హరిం శరణ మీయివాన్ సపది రంగనాథోఽబ్రవీ, న్న తేఽస్తు శు గహం భవా న్కురు మదీయ పూజాం సదా. ఇతి.

*విభీషణునకు రంగనాయక సంపుటము నిచ్చినట్లు మఱియొకచోట గూడ గన్పడును. (ఎట్లన) భక్తజనుల హృదయ పుండరీకముల యందు నివసించు శ్రీరామచంద్రమూర్తి విభీషణునియందు దయారసము గలవాడై తమ యిక్ష్వాకు వంశీకులకు కులధనముగా వచ్చుచున్న రంగానాయకస్వామి సంపుటమును విభీషణున కిచ్చినట్లును. ఆ సంపుటమును నెత్తిమీదను

*శ్రీరామచంద్రమూర్తి విభీషణున కేమి సత్కరింతునా యని యాలోచించి తమ వంశీకుల కందరకు మూలధనముగా నున్నట్టియు, తమ పూర్వులచేతను ప్రపూర్వులచేతను పూజింపబడుచు వచ్చుచున్నట్టియు, ఇక్ష్వాకుమహారాజు తపస్సు చేసి విష్ణుమూర్తిని సాక్షాత్కరించికొని యాయనయొక్క యనుగ్రహముచే సంపాదించి నట్టిదియు నగు రంగనాయకస్వామి సంపుటమును బూజించుకొనుచుండుమని విభీషణున కివ్వగా నతడు గ్రహించి రాముని స్తుతించెను.

సుగ్రీవో రఘునందనం ప్రతివచః ప్రావోచ దేవం ప్రభుమ్
జన్మ న్యుత్తర కే తు దేహి భగవద్భక్తిం కళత్రం మమ,
ఇత్యుక్తో రఘునందనో ఽర్కతనయం ప్రాహాన్యజన్మ న్యలం
భక్తా మయ్యనురాగిణీ భవతు తే జాయా తు రాధాహ్వయా. 53½

తన్మూలా త్త్వం కృతార్థ స్స న్ముక్తిం ప్రాప్స్యసి మా శుచః,
ఇతి రామో ఽర్కజాయా ఽథ దదౌ వర మనుత్తమమ్. 54½

ఆసమయమున సుగ్రీవుడు రామచంద్ర ప్రభువుతో నిటులఁ బలికెను. రామచంద్రా! నాకొక వరము నిమ్ము. (అదియేదన) ఈజన్మములో నాకోరిక నెరవేరదుగాన, ఉత్తరజన్మమునందైనను నీ యందునురాగము భక్తియు గల భార్యను నాకు కలుగజేయుము అని వేడగా నీ కోరిక నాకు దెలియును గాన వచ్చెడి జన్మమున రాధ యను నీ భార్య నాయందు ప్రేమానురాగములు భక్తియు గలది యగును. అందువలననే నీవుకూడ తరింపగలవు. ఇపుడు విచారపడకుమని ఈవిధముగ వరము నిచ్చెను. సుగ్రీవున కుండిన కోరిక యేమన తన భార్యను రామచంద్రమూర్తికి కానుకగా నీయవలెనని యుండెను. కాని రాము డేకపత్నీ వ్రతస్థుడు గాన నంగీకరింపడని యుత్తరజన్మమున నైనను తన కోరిక దీర్చుమని కోరెనని తెలియదగును.

బెట్టుకొని లంకకు విభీషణుడు పోవుచుండగా, చోళదేశములో జేరిన శ్రీరంగము వద్దకు వెళ్ళునరికి మూత్ర విసర్జనమునకు వెళ్ళ నవసరము కలుగగా, ఆదేవతార్చన సంపుటము నచటనుంచి మూత్రవిసర్జనము చేసి తిరిగివచ్చి విభీషణుడు లేవనెత్తగా నచటనుండి రంగనాయకస్వామి కదలనందున మిక్కిలి దుఃఖించుచు, అనేక విధముల స్తుతింపగా, రంగనాయకస్వామి ప్రత్యక్షమయి నాయనా నీవు దుఃఖింపక యిచ్చటికే వచ్చి ప్రతి దినము పూజించి వెళ్ళుమని చెప్పినట్లును, (రాక్షసుల కొక దినము మనుష్యుల కొక సంవత్సరము గాన)ముక్కోటికి విభీషణుడు వచ్చి పూజించుననియు జెప్పబడినది.

జాంబవా న్త్రాహ రామం తం ప్రాంజలిః పురత స్థ్సితః,
వృద్ధోఽహ మైహికాపేక్షా నా స్తి మే రఘునందన!
దేహి మే ముక్తి మీశ! త్వ మిత్యుక్తో రఘునందనః,
ప్రాహ తం త్వన్మనస్సంస్థ మాశయం వేద్మ్యహం ధ్రువమ్.
తస్మా త్త్వ మన్యజన్మాంతం పూజయ న్వసమాం తతః,
తవ ముక్తిం ప్రదాస్యామి విచారం మాగమ స్సఖే. 55-57½

జాంబవంతుడు పిదప ప్రాంజలియై రామచంద్రమూర్తితో నిటులఁ బలికెను. రామచంద్రా! నేను పెద్దవాడనైతిని. ఐహికభోగములయందిక నాశ నాకు లేదు. నాకు ముక్తిని దయచేయుమని ప్రార్థింపగా రామచంద్రమూర్తి జాంబవంతునితో నిటులఁ బలికెను. నేను రావణునితో యుద్ధము చేయునపుడు నీవు మనస్సులో నిట్లు తలంచితివి. (ఏమన) రావణుడు బాణముతో యుద్ధము చేయకుండగా రామునిమీద గలియబడితే రాము డేమి చేయగలడని తలంచిన నీతలంపు నాకు దెలియును. అందువలన నేను బాహుయుద్ధము చేయగలుగుదునో లేనో నీకు జూపించినగాని నేను నీకు ముక్తినివ్వను. వచ్చే జన్మముతుదివరకు నీవు నన్ను బూజించుకొనుచుండుము. నీతో యుద్ధము చేసి నా దేహబలమును నీకు జూపి యపుడు ముక్తి నిచ్చెదను. విచారపడకు మనియెను.

మకరధ్వజసంపాతిగుహానా మన్యదుర్లభామ్,
రామచంద్రో దదౌ భక్తిం వైష్ణవీం తా మచంచలామ్.
సర్వేఽపి వానరా స్తత్ర తేన సంపూజితా ముదా,
రామచంద్రం కృపాసాంద్రం తుష్టువు ర్బహుధా తదా.
మహర్షయోఽఖిలా స్సమ్య క్పూజితా స్తేన రాఘవమ్,
తదా ప్రాంజలయ స్సర్వే తుష్టువు శ్చైవ ముత్తమమ్. 58-60½

మకరధ్వజుడు, సంపాతి, గుహుడు, అను ముప్వురకును రామచంద్రమూర్తి యచంచల మయిన వైష్ణవభక్తి ననుగ్రహించెను. వానరు లందఱు నిట్లు

రామచంద్రమూర్తిచేఁ బూజింపఁబడినవారలై పరమకృపాసాంద్రుడగు శ్రీరామచంద్రమూర్తిని బహు విధముల స్తుతించిరి, మహర్షు లందఱును రామచంద్రమూర్తిచే సత్కరింపబడి ప్రాంజలులయి యుత్తమ శ్లోకుడగు శ్రీరామచంద్రు నీవిధముగా స్తుతించిరి.

మిత్రం సూర్యసుతస్య భూరికరుణాపాత్రం పవిత్రం తథా
జానక్యాఖ్యకళత్ర మబ్జవిలసద్గాత్రం సునేత్రం స్తుమః,
క్రవ్యాదాన్వయకాల మబ్జవిలసన్మందారమాలం తథా
రామం వాచి రసాల మాశ్రిత వచఃపాలం విశాలం గుణైః. 61½

సుగ్రీవ మిత్రుడును, కరుణాపాత్రుడును, పద్మ నేత్రుడును, రాక్షసకులమునకు కాలుడును, సువర్ణమందారమాలుడును, వాక్కున రసాల భూతుడును, గుణములచే విశాలుడు నగు శ్రీ రామచంద్రమూర్తిని స్తుతించుచుంటిమి.

సౌందర్యేణ గుణై ర్వాపి రామచంద్రస్య సన్నిభః
త్రిలోక్యాం మృగ్యమాణోఽపి నా స్తి దేవోఽపరో ధ్రువమ్,
ఏవం మహర్షయ స్స్తుత్వా రామచంద్రం తతః పరం
స్వం స్వం స్థానం గతా స్తస్య కీర్తయంతో గుణా న్పునః. 62½

సౌందర్యమున గాని, గుణములలో గాని శ్రీరామచంద్రమూర్తితో సమానుడగు మఱియొకడు ముల్లోకములలో వెదుకబడినను లేడు. ఇట్లు మహర్షులు రామచంద్రమూర్తిని స్తుతించి యాయన యనుజ్ఞ నొంది రామచంద్రమూర్తి యొక్క గుణములను గూర్చియే చెప్పుకొనుచుఁ దమతమ తావుల కేగిరి.

తత స్సర్వే సముత్థాయ రాఘవాహ్వానితా ద్రుతమ్
ఉపవిష్టా భోజనాయ రాఘవేణ సమం ముదా,
అర్ధభుక్తాన్న పాత్రం తు రాఘవస్య మరుత్సుతః
స్వయ మాదాయ తద్భుక్త శేషాన్నం త దద న్ద్రుతమ్.
సర్వేషాం కించి దాదాయ పాత్రేషు వ్యకిర న్ముదా. 63-65½

పిదప రామచంద్రమూర్తి సుగ్రీవాది వానరు లందఱిని భోజనమునకై యాహ్వానింపగా వారలందఱును, శ్రీరామచంద్రమూర్తి యొక్క సహపఙ్క్తిని గూర్చుండి భోజనములు చేయుచుండిరి. రామచంద్రమూర్తి సగమన్నము భుజించిన పిదప హనుమంతుడు శ్రీరాముని భోజనపాత్రను లాగికొని రాముని యుచ్ఛిష్టాన్నమును దాను భుజించుటయే కాక శేషించిన యన్నమును సుగ్రీవవిభీషణాదుల పాత్రలలో జల్లెను.

త్వయా సమ్యక్కృతం చేతి స్తుత్వా తం మరుదాత్మజమ్
విభీషణముఖా స్సర్వే బుభుజు శ్చాదరేణ తత్. 66

అప్పుడు విభీషణుడు మొదలగు వారలందఱును, హనుమంతా! నీవు మంచిపని చేసితివని యతనిని గొనియాడి శ్రీరాముని యుచ్ఛిష్టాన్నము నందఱును భక్తితో భుజించిరి.

పుష్పకస్య దదా వాజ్ఞాం రాఘవో ధర్మవత్సలః,
కుబేరం ప్రతి గచ్ఛ త్వ మిత్యు క్తం త ద్గతం ద్రుతమ్
నిరీక్ష్య త త్కుబేరోఽపి ప్రాహ త ద్రామభక్తితః
యావ ద్రామో వసే న్మహ్యాం తావ త్త్వం చ తదంతికే.
స్థిత్వా తతఃపరం శీఘ్రం మదంతిక ముపైహి చ,
ఇత్యుక్తం పున రాగత్య తదంతికతలేఽవసత్. 67-69

పిదప శ్రీరామచంద్రమూర్తి పుష్పకవిమానమునకు కుబేరుని దగ్గరకు బోవలసినదని యాజ్ఞ నిచ్చెను. వెంటనే పుష్పకము కుబేరునివద్ద కేగి శ్రీరామచంద్రమూర్తి పంపినట్లు చెప్పగా కుబేరుడు పుష్పకవిమానముతో నిటుల జెప్పెను. పుష్పకమా! రామచంద్రమూర్తి యెంతవరకు భూమియందు నివసించియుండునో, అంతదనుక నీవచట నుండి పిమ్మట నిచటకు రమ్మని చెప్పగా: వెంటనే విమానము రాముని సన్నిధికేగి కుబేరుని మాటలను జెప్పి యచటనే యుండెను. (ఈ విమానము బ్రహ్మదేవుడు మొదట కుబేరున కివ్వగా, రావణుడు కుబేరుని జయించి విమానము హరించెనని తెలియదగును)

యౌవరాజ్యే తు భరత మభిషి క్తం తదాఽకరోత్,
సౌమిత్రి శ్చ స్థితో రామసేవాతత్పరమానసః.
శ్రీరామః పరమాత్మాఽపి లోకానా ముప దేశకృత్,
ఆచర న్వివిధా న్ధర్మాన్గార్హస్థ్యసుఖభు క్తతః.
ఏకాదశసహస్రాణి ధర్మేణాఽబ్దాని తు క్షితిమ్,
న్యాయేన పాలయామాస నాపి వ్యాధికృతం భయమ్.
న వ్యాళజభయం వాపి రామరాజ్యే త్వభూ ద్ధ్రువమ్,
న చాపి విధవా దృష్టా పుత్రశోకః పితు ర్న చ. **70-73**

రామచంద్రమూర్తి యౌవరాజ్యమున భరతుని నభిషిక్తునిగాఁజేసెను. లక్ష్మణుడు రామసేవాతత్పరుడయి యుండెను. శ్రీరామచంద్రమూర్తి పరమాత్మ యయినను నిర్వికారు డైనను మాయామానుషవేషము నాశ్రయించి యుండుటచే లోకములకుఁ దనప్రవర్తనచే నుపదేశమును జేయుచు, సమస్త దర్మముల నాచరించుచు గృహస్థ సౌఖ్యముల ననుభవించుచు పదకొండువేల సంవత్సరములు రాజ్యపాలనము చేసెను. రామరాజ్యకాలమున వ్యాధిభయము కాని, ఘాతుక మృగముల భయము కాని లేదు. మఱియు స్త్రీలలో వైధవ్యమును బొందిన వారుగాని, పుత్త్రదుఃఖము గల తండ్రికాని లేరు.

ఆత్మజా నివ రామోఽపి రరక్షాఖిలమానవాన్,
ప్రజా శ్చ రాఘవం త్వాత్మపితరం దదృశు స్తదా.
బంధుభి స్సీతయా సాక మయోధ్యాయాం రఘూత్తమః,
సుఖ మాసీ త్తదా సర్వే రాఘవస్య కథా మిథః,
కథయంతోఽవస న్సర్వం జగ ద్రామమయం హ్యభూత్. **74-75½**

రామచంద్రమూర్తియును ప్రజల నందఱను తన పుత్త్రులనువలె గాపాడుచుండెను. ప్రజలుకూడ శ్రీరామచంద్రమూర్తిని తమ తండ్రినిగాఁ జూచుకొనుచుండిరి. రామచంద్రమూర్తి సీతతోడను బంధువులతోడను సుఖముగా నుండెను. ప్రజలందఱును రామచంద్రమూర్తియొక్క కథలను జెప్పుకొనుచుండిరి. ఇంతయేల జగమంతా రామమయముగా నుండెను.

రామరాజ్యే తు పర్జన్యో కాలే కాలే వవర్ష సః,
స్వధర్మనిరతా స్సర్వే నిత్యపుష్పా మహీరుహాః,
తథా నిత్యఫలా స్సంస్థా స్సుఖస్పర్శ స్సమీరణః. 76-77

శ్రీరామచంద్రమూర్తి రాజ్యపాలనము చేయుకాలమున నెలకు మూడువానలు కురియుచుండెను. అందఱును స్వధర్మనిరతులయి యుండిరి. వృక్షములు నిత్యపుష్పములు నిత్యఫలములు గలవియై యుండెను. వాయువు సుఖస్పర్శ గలదియై వీచుచుండెను.

ఇదం రామాయణం కృత్స్నం యః పఠే చ్ఛృణుయా చ్చ యః
సర్వపాపవినుర్ముక్తో దుర్లభాం ముక్తి మేష్యతి. 78

ఈ రామాయణము నెవరు పఠించెదరో, ఎవరు వినియెదరో, వారలు సర్వపాప విముక్తులయి దుర్లభ మయిన ముక్తిని గూడ పొందగలరు.

పుత్రార్థీ లభతే నూనం సుపుత్రం మనుజ స్తు సః,
ధనార్థీ పుష్కలధనం ప్రాప్నుతే నాఽత్ర సంశయః,
రాఘవస్యాభిషేకం తు శృణోతి మనుజ స్తు యః. 79½

పుత్రార్థియయి రామచంద్రపట్టాభిషేకమును వినినచో సుపుత్రుని బొందుదురు. ధనార్థియై వినినచో పుష్కలమయిన యైశ్వర్యమును బొందగలరు. ఇందునకు సందియము లేదు.

పఠతాం శ్రుణ్వతాం చాఽపి రామాయణ మిదం పునః,
సతతం రాఘవ స్తుష్ట స్సర్వాభీష్టాని దాస్యతి.
కిం చ దాస్యతి దీర్ఘాయు ర్ముక్తిం చాప్యన్య దుర్లభామ్,
శ్రవణా త్పఠనా త్సర్వే దేవా శ్చ పితర స్తథా,
తుష్యంతి సతతం తస్య దాస్యంతి చ సుఖం భువి. 80-81

ఈ రామాయణమును పఠించిన వారలయందునను, . వినినవారల యందునను రామచంద్రమూర్తి ప్రసన్నుడై వారలకు సమస్తమయిన యభీష్టముల నివ్వగలడు. దీర్ఘాయువును, అంత్యకాలమున దుర్లభమయిన ముక్తిని గూడ

నివ్వగలడు. ఇదియునుంగాక ఈ రామాయణమును పఠించుటవలనను శ్రవణము చేయుటవలనను పితృదేవతలు కూడ సంతోషించి సుఖమును గలుగజేయుదురు.

స్వస్త్యస్తు క్షితిమండలే జనిమతాం న్యాయేన భూపాలకో భూమిం
పాలయతా చ్ఛుభంతు భవతా ద్గోబ్రాహ్మణేభ్యస్సదా,
లోకా శ్చాపి భవంతు సౌఖ్యసహితాః కాలేఽంబుదో వర్షతా
ద్భూమి స్సస్యవతీ తథాఽస్తు భవతా ద్దేశోఽప్యయం నిర్భయః. 82

భూమియందలి ప్రజలకు శుభము గలుగుగాక, రాజులు న్యాయముగా భూమిని బరిపాలించెదరుగాక, గోబ్రాహ్మణులకు శుభము గలుగుగాక, లోకము లన్నియు సుఖానందములయి యుండుగాక, నెలకు మూడు వానలు గురియుగాక, భూమి సస్యసమృద్ధి గలది యగుగాక, దేశము క్షోభరహితమయి యుండుగాక!

అహం బాలచాపల్యతో రామచంద్ర!
త్వదీయే కథాబ్ధా వనంతే ప్రవిష్టః,
ధ్రువం మందబుద్ధి స్త్వహం త్వత్కటాక్షా,
త్పరం పాద మద్యాగమం తే నమోఽస్తు. 83

రామచంద్రా! మందబుద్ధిగల నేను బాలచాపల్యముచే నపారమైన నీ కథాసముద్రమునఁ బ్రవేశించి దరిగానక యుండ నెట్లో నిప్పటికి నీ కటాక్ష వీక్షణముచే నొడ్డునకు జేరగలిగితిని. ఇట్లు దరిజేర్చిన నీకు నమస్కారము తప్ప వేఱొండు చేయజాలను.

స్తోతుం త్వాం న హి రాఘవాహ మభవం శేష స్సహస్రాననో
గాతుం వా చరితం ప్రభో తవ న చాభూవం సురర్షిస్త్వహమ్,
నిర్దుష్టం చరితం విధాతు మపి వా తేఽహం న వల్మీకజో
దోషస్స్యాద్యది మత్కృతౌ రఘుపతే క్షంతవ్య ఏవ త్వయా. 84

రామచంద్రా! నిన్ను స్తుతించుటకు నేను సహస్రముఖములు గల శేషుడనుగాను, నీ గుణములను గానము చేయుటకును నేను నారదుడను గాను, ప్రభూ! నీ చరిత్రను నిర్దుష్టముగా వ్రాయుటకైనను నేను వాల్మీకిని గాను, అందువలన నీ యందలి భక్తిచే నేను వ్రాసిన చరిత్రము నందు దోషము లుండినను వానిని నీవు మన్నింపవలయును.

ఆశ్చర్య రామాయణే యుద్ధకాండే త్రయోవింశ స్సర్గః సర్వం సమాప్తః

ఆశ్చర్యరామాయణమున యుద్ధకాండమున ఇరువది మూడవసర్గ సర్వము సమాప్తము

****

ఇతి శ్రీరామచంద్రచరణకమల సేవాసమాసాదిత కవితా
విలాసేన రామాయణ కేసరీత్యాదిబిరుదాంకితేన విశ్వా మిత్ర
గోత్రజేన లక్కావఝ్ఝల వంశముక్తాఫలేన సుబ్బమాంబా
వేంకటకృష్ణశాస్త్రిణా విరచితే ఆశ్చర్యరామాయణే
యుద్ధకాండ స్సమాప్తః
శ్రీ భద్రాచల రామార్పణమస్తు.

ఇట్లు శ్రీరామచంద్ర చరణకమల సేవాసమాసాదిత కవితా విలాసుడును,
రామాయణకేసరీత్యాది బిరుదాంకితుడును, లక్కావఝ్ఝల వంశ
ముక్తాఫలభూతుడును, సుబ్బమాంబా సుబ్రహ్మణ్య
సిద్ధాంతి తనూజుడునగు వేంటకృష్ణశాస్త్రిచే
రచింపబడిన ఆశ్చర్యరామాయణమున
యుద్ధకాండము సమాప్తము
ఇది శ్రీ భద్రాచల రామార్పణ మగుగాక!

మంగళం

మంగళం కోసలేంద్రాయ మహనీయగుణాత్మనే।
చక్రవర్తితనూజాయ సార్వభౌమాయ మంగళమ్॥
శ్రీరామచంద్ర శ్శ్రితపారిజాత స్సమస్త కల్యాణ గుణాభిరామః।
సీతాముఖాంభోరుహచంచరీకో నిరంతరం మంగళమాతనోతు॥

మంగళం

కోలసదేశ ప్రభువును, మహనీయగుణ గరిష్ఠుడును దశరథచక్రవర్తి తనూజుడును, సార్వభౌముడును నగు శ్రీరామచంద్ర ప్రభువునకు మంగళ మగుగాక!

ఆశ్రితపారిజాతము సమస్త కళ్యాణగుణాభి రాముడును సీతాముఖకమల భృంగమును నగు శ్రీరామచంద్రమూర్తి నిరంతరము మంగళము కలుగజేయు గాక.

ఫలశ్రుతిః

వధం రాక్షసరాజస్య రావణస్య మహాత్మనః
శ్రుత్వా నరః పాపబంధా న్ముచ్యతే జన్మకోటిజాత్,
భరద్వాజాశ్రమం ప్రాప్య వవందే నియతో మునిం
ఇత్యాదిశ్రుణ్వతాం నృణాం యావ త్పట్టాభిషేచనం
సర్వకార్యాణి సిద్ధ్యంతి పాపరాశి శ్చ నశ్యతి,
సాన్తం రామాయణఫలం వింద త్యేవ న సంశయః
పట్టాభిషేచనం శ్రుత్వా రాఘవస్య మహాత్మనః
రాఘవస్య ప్రసాదేన మోక్షరాజ్యే ఉభిషేక్ష్యతే ఇతి.

ఫలశ్రుతి

రావణవధను వినినవారలు కోటి జన్మార్జితములయిన పాపములనుండి విముక్తు లగుదురు. శ్రీరామచంద్రమూర్తి భరద్వాజాశ్రమమునకు వచ్చినది మొదలు పట్టాభిషేకాంతమగు నీ కథను వినినవారలకు సర్వ కార్యములు సిద్ధించును. పాపము లన్నియు నశించును. సాంగముగా రామాయణమును వినిన ఫలము పొందుదురు. పట్టాభిషేకమును వినినవారలు శ్రీరామచంద్రుని ప్రసాదమున మోక్షరాజ్యమున నభిషిక్తు లగుదురు - అని.

T.T.D. Religious Publications Series No. 682

Price : Rs. 35-00



శ్రీ లక్కావఝ్ఝుల
వేంకట కృష్ణశాస్త్రి
(1887 - 1963)

"జయంతి తే సుకృతినో ...."

కవి పండిత కుటుంబంలో జన్మించి తన సాధన, దీక్షతో సామాజిక శ్రేయస్సు కొరకు కావ్యాన్ని రచించి కీర్తిని గడించిన శ్రీ లక్కావఝ్ఝుల వేంకట కృష్ణశాస్త్రిగారు ధన్యులు. వీరు చిన్నతనంలోనే పంచ కావ్యాలు, చంపువులు, వేదం, తర్కం, వాస్తు, జ్యోతిషశాస్త్రాలను అధ్యయనంచేసి గురువుల ఆశీస్సులను పొందినారు. భారతదేశమంతటా తీర్థయాత్రలు గావించి జనజీవన నాడిని గ్రహించినారు. సంస్కృత భాషావ్యాప్తికి, వేద పరిరక్షణకొరకు తన శక్తిమేరకు ప్రయత్నాలు గావించి సఫలీకృతులైనారు. 'రామాయణ కేసరి', 'రామాయణ తీర్థ' అనే బిరుదులతో ఖ్యాతి గడించారు. కేవలం సంస్కృతంలో కావ్యాన్ని రచించిన, సామాన్యజనానికి అందుబాటులో ఉండదని గ్రహించి, చక్కటి తెలుగు వచనంలో కూడ విషయాలను సమగ్రంగా వివరించారు.

రామాయణ కథకు మూల రచయిత మహర్షి వాల్మీకియే. శ్రీ శాస్త్రిగారు సుమారు నలభైరామాయణాలను అధ్యయనంచేసి, వీటన్నిటిసారాన్ని ఈ 'ఆశ్చర్య రామాయణము' గా పొందుపరిచారు. ధర్మసూక్ష్మాలను పాఠకులకు బోధించారు. తిరుమల తిరుపతి దేవస్థానము ఈ కావ్యాన్ని ధార్మిక ప్రచురణగా స్వీకరించి ప్రస్తుతం ఏడు కాండలను మొత్తం తొమ్మిది సంపుటాలుగా ప్రచురిస్తున్నది. రామాయణ జిజ్ఞాసువులు కవులు, పండితులు, విద్వజ్జనులు సహృదయతతో ఆదరిస్తారని ఆకాంక్ష.

Published by Sri A.P.V.N. Sharma, I A S Executive Officer,
Tirumala Tirupati Devasthanams , Tirupati and Printed
at Nageswara Binding Works, Kovvur, on behalf of T T D